# శ్రీరుద్రాభిషేక మహాత్మ్యము

Vol. — 2

Q23:4196
35 M82

# శ్రీరుద్రాభిషేక మాహాత్మ్యము

[నమక చమకాంధ్ర భాష్యము]

అర్థపంచక సహితము

[యజ్ఞ, శివ, విజ్ఞానశాస్త్ర, శాక్తాద్వైతపరము]

శ్రీ విద్యారణ్యాది భాష్య విషయ సహితము

## రెండవ భాగము


గ్రంథకర్త

సాహిత్య విద్యాప్రవీణ, భాషాప్రవీణ

**శ్రీ తెలికిచెర్ల రాజేశ్వరశర్మ**

వేదశాస్త్ర పండితుడు. విశ్రాంత ప్రధానాంధ్రోపాధ్యాయుడు

మునిసిపల్ హైస్కూల్ శ్రీకాకుళం (జిల్లా)



ప్రకాశకులు :

**తెలుగు సారస్వత సంఘము**

శ్రీహరికోట.



కాపీరైటు



వెల: రూ. 45-00

(రెండుభాగములు కలిసి)

సర్వస్వామ్యములు : గ్రంథకర్తవి

ప్రథమముద్రణము : 1982

కాపీలు : 1200

[ఇందు ఉచితముగ నొసంగబడునవి 300]

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE
Acc. No 7671
Date
TIRUPATI.

సంకేతములు :

1. సౌ. భా. : విద్యారణ్యభాష్యము

2. శ్రీ. భా. భా. } భట్టభాస్కరభాష్యము
శివ

3 విష్ణు }
4. బీజాక్షరసంపుటి } స్వతంత్రరచనలు
విజ్ఞానశాస్త్రపరము }

5. వి. సూ. భా. విష్ణుసూరిభాష్యము

6. వివరణము స్వతంత్రము

Q23:4196
35M82

ప్రాప్తిస్థానము :
T. RAJESWARA SARMA
Phase II. House No. 1005
SRIHARIKOTA 524 124
Nellore Dist [A.P.]

ముద్రణ:
కళాచిత్ర ప్రింటర్స్
సూళ్ళూరుపేట - నెల్లూరుజిల్లా.

This book is published with the financial assistance of Tirumala Tirupati Devasthanams under their scheme aid to publish religious books.



ఋక్కపట్నం
తిరుమల ఆనందరామాచార్యులు
T. R. T. విద్యానగరము
హైదరాబాదు-500 044

# భక్తి నివేదనము

అస్మత్ శ్రీ గురుభ్యోనమః

శ్రీమాన్ వేంకటనాథార్య కవితార్కిక కేసరీ
వేదాంతాచార్య వర్యోమే సన్నిధత్తాం సదాహృది
లక్ష్మీనాథ సమారంభాం నాథయామునమధ్యమాం
అస్మదాచార్య పర్యంతాం వందేగురుపరంపరాం॥

తల్లితండ్రులు జీవికి భౌతికకాయమును ప్రసాదించగా ఆచార్యులవారు శిశువునకు క్రమేణ విద్యలనుబోధించి అనేక పారమార్థిక విషయములను యుక్తసమయమున తెలిపి పరమేశ్వరసాన్నిధ్యమునుచేరుటకు వలయు సుస్థిర అనాయాసమార్గమునుచూపి యీ జీవికి విజ్ఞానకాయము నొసగుదురు, అట్టి గురుతుల్యులగు శ్రీయుతులు తెలికిచెర్ల రాజేశ్వరశర్మగారికి నా అభివాదనములు వారు రచించిన శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యము అను గ్రంథరాజము ముద్రణకుగాను నేను బాధ్యతవహించుటలో గల పరమార్థమును నా మిత్రమండలి

తెలుగు సారస్వతసంఘముకోరగ సాహసించిన వా యీ కార్యదీక్షకు కార
ణము తెలుపుచున్నాను

నాకు శ్రీయుతులు శర్మగారితో పరిచయమునకు కారణము వారు భగవ
ద్గీతా ప్రవచనము శ్రీహరికోటలోని శ్రీ వి. రామకృష్ణరావుగారి యింట చేయు
చున్న సందర్భమున అప్పుడప్పుడు వెళ్ళుచుండుట. శ్రీహరికోటలో పనిచేయు
చున్న ఉద్యోగస్థుల తల్లితండ్రులలో కొంతమంది శర్మగారిచేత, భగవద్గీత,
భాగవత, పురాణము, తదితరములు చెప్పించి వారురచించిన శ్రీ రుద్రాభి
షేకమహాత్మ్యము ముద్రణకుగాను ధనము సమర్పించవలెనని తలంచిరి కాని
గ్రంథముద్రణ చాలా వ్యయముతోకూడుకొనినది కావున ఎట్టుల యీ పుస్తక
ముద్రణ జరుగునా అని చింతించుచుండనా అదృష్టము కొద్ది నాకీబృహత్
కార్యమును అప్పగించవలయునని కోరిక వారికి కలిగినది.

“యజ్ఞో, దానంతపశ్చైవ పావనానిమనీషిణాం” అనిగీతాచార్యుడైన
శ్రీ కృష్ణపరమాత్మ యీ జీవి పరమేశ్వరసాన్నిధ్యమును అనాయాసముగా
చేరుటకు ఆచరింపవలసిన విషయములను తెలుపుచునుడివెను కావున భగ
వంతుని అపారకృపాకటాక్షవిశేషమునగాని లభించని యీ సదవకాశమును
పరమేశ్వరప్రసాదముగాభావించి అక్షరశూన్యుడనైన నేను ఈ కార్యక్రమము
నకు కేవలము నిమిత్తమాత్రుడనై విద్యాతపస్సుగా స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞ
ముగా భావించి పూనుకొంటిని ఈ తపస్సుకేవలము ఈగ్రంథముద్రణతోనే
నిలబడకుండా ఎందరో మహాపండితులు రచించిన గ్రంథములుకూడా వీలైన
అచ్చువేయుటకు వీలుకల్పించుటకై తెలుగుసారస్వత సంఘము అను దానిని
వృద్ధులచేతనే స్థాపింపజేసి నాందిగా శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యమునకు
వలయు ధనసేకరణ ప్రారంభించి ముద్రణ అరంభించుట అయినది సంకల్ప
సిద్ధి పొందుటకు కదా అటులనే సత్సంకల్పముతో చేయు యజ్ఞయాగాదులకు అంత
రాయము కలుగకుండ కావలయు అంగ, అర్థబలమును సర్వేశ్వరుడైన
శ్రీ వెంకటాచలపతియే సమకూర్చువాడు వేదాంతదేశికస్వామివారు గీతా
చార్యులు శ్రీకృష్ణుడు ఉపదేశించిన శరణాగతితత్వము చక్కగా వక్కాణించి

యున్నారు ఆమార్గమును అనుసరించి భగవంతునిమీద భారమువేసి ధనమాశించగా దానికదే సమకూరినది ఈ గ్రంథము వెలువడుట యావదాంధ్రావనికి ముదావహము అదృష్టము.

శివార్చన మంత్రములకు యజ్ఞపరముగను శాక్తాద్వైతపరముగను ఇతర భాషలలో భాష్యములు కలవు కాని యీ భాష్యములను తెనుగులో అతివిస్తరముగా వెలికితీసికొనివచ్చుటయేకాక ఎవ్వరూ ఇంతవరకూ తలబెట్టని విశిష్టాద్వైతపరముగనూ, ఇప్పటితరమువారికి విజ్ఞానపరముగా తెలిపినగాని ఒప్పుకొనరుగాన బీజాక్షరనిఘంటువును ఆధారముగాతీసుకొని విజ్ఞానపరముగను ఈ శివార్చన మంత్రములకు భాష్యమును వ్రాసి శ్రీ శర్మగారు కృతకృత్యులయిరి అంతేకాక నాబోటి యుద్యోగులచే వేదాధ్యయనము చేయించు మాకు గురువులైరి

వారికి సహస్రపాదాభివందనములు

***B. T. A.*** రామాచార్యులు

# విషయసూచిక

## రెండవ భాగము


| | | |
|---|---|---|
| 104. | నమకచమకప్రార్థనావశ్యకత | 695 To 697 |
| 105. | వాజాదులనువిశ్వతైజసప్రాజ్ఞులొసగువిధము | 698 To 700 |
| 106. | ధీతి, క్రతు, చిత్తపదముల వివరణము | 701 To 708 |
| 107. | అయువనగా సుషుమ్నానాడి | 713 |
| 108. | చమకమున ప్రథమానువాకమునఁగల 36 తత్త్వములు | 695 To 717 |
| 109. | ద్వితీయానువాకమునఁగల ఐహికవాంఛలు | 719 To 735 |
| 110. | దుఃఖసంపర్కములేకుండుటయే భద్రము | 739 |
| 111. | భగశబ్దవాచ్యములు | 741 |
| 112. | పంచకోశ + షట్చక్రములవిషయములు! | 742 To 745 |
| 113. | తృతీయానువాకమునగల శరీరత్రయశమాదుల విషయములు | 736 To 755 |
| 114. | చతుర్థానువాకము—లౌకికాహారపదార్థవివరణము | 756 To 773 |
| 115. | రాజ్యాంగముల విషయము | 764 To 767 |
| 116. | నవగ్రహప్రీతికరములు | 769 To 773 |
| 117. | పంచమానువాకము—రత్నరజతాదిద్రవ్యవిషయములు | 774 To 786 |
| 118. | షష్ఠానువాకము—20 ఇంద్రశక్తులు | 786 To 804 |
| 119. | సరస్వతీస్వరూపము | 791 |
| 120. | విశ్వేదేవులనెవరు? వారిశక్తియేమి? | 800 |
| 121. | సప్తమానువాకము—27సోమయాగగ్రహములు | 805 To 828 |
| 122. | ప్రాణోత్క్రాన్తి—మనోరశ్మి | 806 To 808 |
| 123. | అష్టమానువాకము—22 యజ్ఞాంగములు | 828 To 845 |
| 124. | చమసాదియజ్ఞాంగములు | 832 To 835 |

125. ద్రోణకలశము - పూతభృత్తులు 835 To 36
126. అవబృథస్వగాకారములందలి వింతలు 843 To 845
127. అర్కపదవాచ్యములు - సూర్యోపాసన 848 To 50
128. నవమానువాకము - సమష్టివ్యష్టిదేహములచరిత్ర 845 To 860
129. రోగారోగ్యదేవతలచరిత్ర (10 అనువాకము) 861 To 865
130 ఋషభవిశేషములచరిత్ర ఇందలి అంతరార్థము 866 To 874
131. సంఖ్యావాచకములచే దెలియు ప్రకృతి విశేషములు 875 To 882
132 షోడశవిద్యలు 881
133. గోరూపిణి యగు బ్రహ్మవిద్యాప్రభావము 886 To 887

-: నమకచమకవిషయములకు జెందిన విషయసూచిక సమాప్తము :-

## -: శ్రీ శాక్తాద్వైతభాష్యస్థ విషయసూచిక :-

1. ఉపోద్ఘాతము 890 To 902
2. ఆత్మపదవ్యుత్పత్తి - నామరూపకల్పన 890 To 892
3 ఆత్మా - అవిద్యలస్వరూపము జాగ్రదాద్యవస్థలు 892 To 895
4. రుద్రాధ్యాయమననేమి? రుద్రభేదమననేమి? 896 To 902
5. వియదుపసంహారన్యాయము 897
6. పరమాత్మ సోపాధికుడా? నిరుపాధికుడా 899
7 శుద్ధచైతన్యవిచారము 904
8. సంవాదిన్యాయము - ప్రబలదుర్బలన్యాయము 906 To 908
9. ఈశ్వరవిషయము పరోక్షమా? అపరోక్షమా? 910
10 లీలాకైవల్యన్యాయము 913
11. విద్యావిద్యలు రుద్రునిశరీరములు 913 To 914
12 స్వభావము మాయ-కాలశక్తి 914 To 917
13. అంతఃకరణము నిరవయవమా? సావయవమా? 917 To 920
14 వనవృక్షన్యాయ 919
పరమాత్మనిర్వికల్పుడు 920 To 923

| | | |
|---|---|---|
| 15. | సత్త్వరజస్తమోగుణముః స్థితి విక్షేపావరణశక్తులప్రభావం | 925 To 928 |
| 16. | శుద్ధచైతన్యము ఈశ్వరుడు పరమాత్మప్రమాత | 929 To 932 |
| 17. | పునర్జన్మ | 933 To 934 |
| 18. | విక్షేపావరణదోషనివృత్తి | 935 |
| 19. | బిందుస్వరూపము-కామకలాస్వరూపము | 938 To 939 |
| 20. | త్రికోణచక్రము-వసుకోణచక్రము | 941 To 942 |
| 21. | దశారయుగ్మము | 943 ,, 944 |
| 22. | మన్వస్రము | 945 |
| 23. | వృత్తత్రయము | 947 |
| 24. | జీవేశ్వరసంబంధము-మాయాత్మసంబంధము | 950 |
| 25. | సాక్షి-ప్రమాత; అననెవరు? | 953 ,, 957 |
| 26. | కర్మేంద్రియాధిష్ఠానదైవము | 962 ,, 966 |
| 27. | సభాసభాపతి స్వరూపుడు శివుడు | 966 |
| 28 | యోగినిర్మితబహుకాయులు ఎట్టివారు? | 970 ,, 971 |
| 29. | నానేశ్వరత్వవాదము శ్రుతిస్మృతివిరుద్ధము | 972 ,, 976 |
| 30. | యావదధికారన్యాయము | 974 ,, 975 |
| 31. | జీవన్ముక్తిస్థితి | 976 |
| 32. | శక్తిచక్రము-సైన్యము-సమాధి | 976 ,, 979 |
| 33. | స్థాన్యుపనిమంత్రణసూత్రార్థము | 980 ,, 981 |
| 34. | శాఖాచంద్రన్యాయము | 986 |
| 35. | స్వప్నసృష్టిఎవరిది? భ్రమ, ప్రమ, ఉపాధిఅనునవేవి? | 983 ,, 992 |
| 36. | సద్యోజాతాది మంత్రార్థము | 993 ,, 995 |
| 37. | మోక్షమునంగల విశేషజ్ఞానము | 995 ,, 998 |
| 38. | అభియుక్తులైన పెద్దలుచెప్పినవిషయము | 998 ,, 1001 |
| 39 | తదధిగమ — తద్వ్యపదేశాత్ మున్నగుసూత్రముల వివరణము | 1002 |
| 40. | జీవేశ్వరాభేదము | 1000 ,, 1003 |

| | | |
|---|---|---|
| 41. | వ్యక్తకేశనామార్థము | 1005 |
| 42. | యోగిభూమికారోహక్రమము | 1007 ,, 1017 |
| 43. | యాజ్ఞ్యవల్క్యుడుచెప్పిన శరీరస్థానములు | 1008 ,, 1011 |
| 44 | మనోవిజయము | 1012 ,, 1013 |
| 45. | మధుమతీభూమివిజయము | 1014 |
| 46 | స్థాన్యుపనిమన్త్రణసూత్రార్థము | 1014 ,, 1017 |
| 47 | ప్రత్యగాత్మస్వరూపము | 1017 ,, 1018 |
| 48. | మాయోపాధిక - ఈశ్వరస్వరూపము | 1023 ,, 1025 |
| 49 | దశవిధధ్వనులు (హంసోపనిషత్తు) | 1025 |
| 50 | "క్లేశకర్మవిపాకైః" సూత్రార్థము | 1033 ,, 1034 |
| 51 | తామ్రారుణనామార్థవివరణము | 1036 ,, 1038 |
| 52 | హాటకేశవృక్షస్వరూపము | 1040 |
| 53 | గాడపాదాచార్యులవారిసూతి | 1057 |
| 54. | సంప్రజ్ఞాతసమాధి | 1045 |
| 55 | ఉలవ్యనామార్థము | 1053 |
| 56. | నరమేధగజమేధాశ్వమేధములు | 1063 ,, 1065 |
| 57. | శివప్రార్థన | 1066 ,, 1069 |
| 58 | "ప్రకృతిశ్చ" అను సూత్రవివరణము | 1073 |
| 59 | వినాయకాదులు విశ్వరూపప్రదర్శకులు | 1075 ,, 1076 |
| 60 | పంచదశసూక్తివివరణము | 1080 |
| 61 | శివస్వరూపము | 1079 |
| 62 | రాక్షసరూపపక్షిబాధావిముక్తి | 1081 ,, 1085 |
| 63 | విశ్వతైజసాదులస్థానములు | 1084 |
| 64 | శాక్తాద్వైతభాష్యపఠనఫలము | 1087 ,, 1088 |

# గ్రంథకర్త తల్లిదండ్రులు




బ్రహ్మశ్రీ తెలికిచర్ల కామేశంశాస్త్రి గారు



మ. స. లక్ష్మీకాంతమ్మగారు

★ శ్రీ చమకకావ్య స్మారక చిహ్నము ★



శ్రీ ఈశ్వర వేంకట సూర్యనారాయణశర్మ గారు,

వీరి సతీమణి శ్రీమతి సావిత్రమ్మగారు

---

★ శ్రీ శాక్తాద్వైతకావ్య స్మారక చిహ్నము ★



బ్రహ్మశ్రీ శివయానందనాథులు ఈశ్వరసత్యనారాయణశర్మగారు



# శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యము

## :: శ్రీ చమక ఆంధ్ర భాష్యారంభము ::

శ్రుతి:— అగ్నావిష్ణూసజోషసే మావర్ధన్తువాంగిరః
ద్యుమ్నైర్వాజేభిరాగతమ్॥

★ ★ ★

శ్లో॥ యస్యనిశ్వసితం వేదాయోవేదేభ్యోఽఖిలంజగత్।
నిర్మమే తమహంవందే విద్యాతీర్థమహేశ్వరమ్॥

తాత్పర్యము:-

విద్యలనన్నింటిని ఉపదేశించిబోధించువాఁడే విద్యాతీర్థుఁడు. అతడే మహేశ్వరుఁడు. అతని ఉచ్ఛ్వాస నిశ్వాస స్వరూపములే వేదములు. ఆతడు వేదములనుండియే సకల జగంబులను సృష్టించెను. అందుచే ఆతనిని నమస్కరించుచున్నాను.

**మంత్రార్థము:-**

అగ్నావిష్ణూ = ఓయగ్నిదేవుడా! ఓవిష్ణూ! యువాం = మీరిరువురును, సజోషసా = సమానమైన ప్రీతికలవారు, భవతం = అగుదురుగాక, వాం = మీయొక్క, ఇమాః = ఈ, గిరః = స్తుతిరూపములైన వాక్యముల, వర్ధన్తు = వృద్ధినిబొందునుగాక; యువామపి = మీరును, ద్యుమ్నైః = ధనములతోడను వాజేభిః = అన్నములతోడనుగూడినవారై, ఆగతం = ఇక్కడకువచ్చెదరుగాక.

రుద్రమున నమకమునకు సాయనాచార్యులవారు, భాస్కరాచార్యుల వారు, విష్ణుసూరిగారు వ్రాసిన భాష్యములుకలవు అమూడింటిలో భాస్కర భాష్యానువాదమున, అనువాద కర్తనగు నేనుజేర్చి వ్రాసిన విషయములు సగమునకుపైగాఁగలవు నమార్థ ప్రకరణమున, నేను ప్రతినామమునకు విష్ణు పరమగు నర్థమును బీజాక్షరనిఘంటువు ననుసరించి విజ్ఞానశాస్త్రవిషయమును సూచించెడి యర్థమును గ్రొత్తగావ్రాసిచేర్చితిని. పైమూడు భాష్యములేకాక నమకమునకు సుమారుగా మఱి యెనిమిది భాష్యములుకలవు వానిలో గొన్ని తమిళమున, కన్నడమునను గలవు. ఆభాషలు తెలియనికారణమున వానియందలి విషయములు వ్రాయబడలేదు. సంస్కృతమునఁగల మిగిలిన భాష్యములు పైమూడింటిలో గతార్థములగుటచేఁ బ్రత్యేకముగా అనువదింప బడలేదు. చమకమునకు నేను జూచినంతవరకు సాయన విష్ణుసూరి భాష్యములు మాత్రమేకలవు. అందునను సాయన భాష్యము అతిక్లుప్తము. అందుచే సాయనభాష్యముననుసరించి యర్థమువ్రాసి, నేను దానివివరణముగ వ్రాసితిని. చమకమునఁ బ్రతిమంత్రమునకును విష్ణు సూరిగారి భాష్యముకలదు. దానిని బ్రత్యేకముగాఁ జూపివ్రాయుచున్నాను.

"నమః" అనగా నమస్కారము.

"మత్తస్త్వముత్కృష్టః త్వత్తోఽహమపకృష్టః।
ఇత్యాకారకాంగుళి సంపుటీకరణం నమస్కారః॥"

అను సూక్తిచే, రెండుచేతుల వ్రేళ్ళుజోడించి, నాకంటె నీవు గొప్పవాడవు; నీకంటె నేను తక్కువవాఁడనని, మనసాభావించిచేయుక్రియ, నమస్కారమని తెలియుచున్నది. అనగా అహంకారమునువీడి, మనస్సును అడంచుటయే నమస్కారమన్నమాట. మనశ్శబ్దమును వర్ణవిపర్యయముచేసి పల్కుటయే నమస్కారము. అని తెలియుచున్నది. శివునెదిరింపవచ్చిన రావణుఁడు, కైలాసముక్రిందఁబడి, ఆతనిచే అడంపఁబడి, కిచకిచలాడుచు, పరమాత్మవైన పరమేశ్వరుడా! ఈకానవచ్చుచేతనాచేతనవస్తుజాలమంతయునీవే. అహంకారముచే నీవింతవాఁడవని తెలియక ఎదిరింపవచ్చితిని. క్షమింపుమని "నమస్తే రుద్ర!" అను వేదమంత్రములతోఁ బ్రార్థించెను. అదియే నమకము.

మహాదేవ! నీవు శివకేశవస్వరూపుడవు. పరమాత్మవు. నేను జీవుఁడను బ్రహ్మాండమునఁగల సమస్తమును జీవునకొఱకేర్పడినదే. కావున దాని నంతటిని నాకొసంగుమని "వాజశ్చమేప్రసవశ్చమే" అను మంత్రములతోఁ బ్రార్థించెను. దక్షప్రజాపతి ప్రథమపుత్రిక సతీదేవి. ఆమె పరమశివుని భార్య అందుచే దక్షుకు మామయు, శివుఁడల్లుఁడునాయెను నేను ప్రజాపతిని; మామను; శివా! నీవు నాకంటెఁ దక్కువవాడవు; అను సహంకారముతో నిరీశ్వరముగా యాగముచేయుదునని తలంచి, గర్వించి, శివునాహ్వానింపక యాగముచేయమొదలిడెను. యాగమండపముచెంతకదుదెంచిన అంతకుమున్నె తనచే ఆహ్వానింపబడిన పుత్రిక సతీదేవి నాదరింపడాయెను. అందుచే నామెయోగాగ్నికాహుతిఅయెను. అందుచే శివుడాగ్రహించి, వీరభద్రరూపమునవచ్చి తన త్రిశూలముతో ఆతని తల ద్రుంచియు, దేవప్రార్థనచే ఆతనికి మేకతలనదికెను. అపుడు దక్షుడు అహంకారహీనుఁడై మహానుభావా! నేను అల్పుడను. నన్నుబ్రతికించితివి కావున, నీరూపముతోనన్ను చేతనాచేతవస్తువులను, వానిశక్తిని నాకొసంగుమని చమక మంత్రములతోఁ బ్రార్థించెను మేకకంఠస్వరమే మంత్రోచ్చారణలో, మంత్రములందలి చకారముచే వ్యక్తమగుచున్నది. చమకమనగాఁ బ్రకాశము బ్రహ్మాండమంతయును జీవునకుఁ జెందునట్లు ఇందుఁ బ్రకాశించును గాన ఇది చమకమాయెను.

ఇందు మొదటిమంత్రమున "అగ్నావిష్ణూ" అను పదముకలదు. అగ్ని = అంతటను వ్యాపించియున్నవాడు విష్ణువు = అంతటా వ్యాపించి యుండువాడు. ఇద్దఱును సమప్రాధాన్యముకలవారే నారాయణులే. శివ స్వరూపులే. కావుననే ఉభయపదార్థ ప్రధానమైన ద్వంద్వసమాసమున వారు పేర్కొనబడిరి అగ్నిబాహ్యప్రకాశరూపమున అంతటను వ్యాపించియుండగా విష్ణువు సర్వాంతర్వ్యామియైయున్నాడు. ఆ విషయమే "అంతర్బహిశ్చతత్సర్వం వ్యాప్యనారాయణ స్థితః" అను మంత్రమున పేర్కొనబడెను వారిని స్తుతించునవే ఈ చమక మంత్రములు. వారు ధనాన్నరూపులై బ్రహ్మాండమున వచ్చియుండవలెనని ఈ తొలిమంత్రమున ప్రార్థింపబడిరి నమకమునందు వలె ఇందును ఏదునొకండనువాకములు కలవు. ఇవి ఏకాదశ రుద్రుల ప్రభావమును సువ్యక్తముచేయును.

## విష్ణుమూర్తి ప్రాశస్త్యము—

రుద్రమునందలి ప్రథమాధ్యాయమగు నమకమున, భక్తానుగ్రహము నకై పరమేశ్వరునియొక్క నానామూర్తులు ఆవిష్కరింపబడినవి. పరమేశ్వరుడే సర్వజగత్తులకును గారణము. అతడే పరిపూర్ణుడైన పరమాత్మ, అతడు నానా రూపములు దాల్చుటకు మాయయే ఉపాధి; అను విషయములను నమకమున నిరూపించి, ఇపుడు:-ఈ చమకమున సకలలోకముల బాహ్యాభ్యన్తరములందును సకల చేతనాచేతనముల బాహ్యాభ్యన్తరములందును గలవారు అగ్నావిష్ణులే. వారికే వరుసగా ఈశ్వరుడు, బ్రహ్మ అను సంజ్ఞలు కలవు. వారిని స్తుతించి, వారి యనుగ్రహము సంపాదించి, ప్రతి జీవుడును వారినుండి నానావిధము లైన ఆశీస్సులను ఒసంగుడని ప్రార్థించుచున్నాడు.

"అగ్నావిష్ణూవచోషసే" విరాట్స్వరూపుడు ఈశ్వరుడు. అతడు విశ్వాదిరూపములుదాల్చి, నానావిధములైన భోగ్యవస్తువులను, అత్తి = తినుచున్నాడు. అనగా అనుభవించుచున్నాడు. అతడే అగ్నియను నామముకలవాడు.

పరమాత్మ సత్తాప్రకాశముచే అనగా సకల వస్తువులందుండి, వానిని ప్రకాశింపఁజేయుటచే అంతటను వ్యాపించియున్నాడు. అందుచేతనే విష్ణునామకుడైనాడు. ఓ అగ్నావిష్ణునామకులారా! మీరు ఇరువురను సకలలోకములందును సమానప్రీతితోఁగూడియుందురుగాక. స్తుతిరూపములైన మావాక్కులచే మీరు సంతోషించెదరుగాక. మీరు మాకు ద్రవ్యములను, అన్నములను ఒసంగి, మాసంతోషమునకై ఇటకు విచ్చేయుదురుగాక. తండ్రి తన సంతానమునకు ఏదోకొంచెమొసంగి సంతోషపడుచునట్లు అగ్నావిష్ణు స్వరూపుడవగు పరమేశ్వరుడా! నీవును మాకవసరమగు దానినొసంగి సంతోషపడుచెదవుగాక.

# శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యము

## -: ప్రథమానువాకము :-

*శ్రుతి:- "వాజశ్చమే ప్రసవశ్చమే ప్రయతిశ్చమే ప్రసితిశ్చమే"*

అర్థము-

సా. భా:— ఇందలి "చ" అను పదము, ముందుచెప్పఁబోవు ద్రవ్యముల యొక్క, సముచ్చయమునుదెల్పును. 10 వ అనువాకమునఁగల "కల్పతామ్" అను పదమును 10 అనువాకములందలి పదములతోను జోడించి అర్థమును జెప్పవలెను.

ఓయగ్నా విష్ణులారా! వాజశ్చ = అన్నమును, ప్రసవశ్చ = అన్నభోజనమునకు అనుమతియును, ప్రయతిశ్చ = శుద్ధియును, ప్రసితిశ్చ = బంధనమును అనగా అన్నవిషయకమైన ఔత్సుక్యమును, మే = నాకు, కల్పతామ్ = సంపాదించెదరుగాక.

*వివరణము:-*

(1) (2 (3) (4) "వజ-గతౌ" అను ధాతువునుండి యేర్పడిన వాజ పదమునకు, "అన్నము, నీరు, యుద్ధము, రెక్క" అని అనేకార్థములు గలవు. అగ్ని స్వరూపుడైన శివుఁడు, అగ్ని నిధానములగు సూర్య చంద్ర రూపములతో, వర్షము కురిపించి. సస్యములను బెంచి, వానిలో బోషక పదార్థము చేర్చి, సకల లోకములకు అన్నము నొసగుచున్నాడు. ఇట "మే = నాకు," జీవుఁడనగు నాకు అన్నము నొసంగుము, నీటి నొసంగుము అని శివుని బ్రార్థించు చున్నారు. అటులనే రక్షణ కర్తయైన విష్ణువు బాణమై; శివ ధనుస్సునుండి, త్రిపురాసురునిసంహరించి లోకములను గాబాడుటచే, లోక రక్షకులైన ప్రభువులు, ఆయుధములందు దనతేజస్సును జొనిపి యుద్ధమున విజయము చేకూర్చుము తండ్రీ! యని విష్ణువును బ్రార్థించుచున్నారు. అటులనే ప్రతి ప్రాణియును సంసారయుద్ధమునుండి దరిచేరుటకు, ముక్తుడగుటకును దమలోఁ బక్షులకు రెక్కలవలెనున్న, సూర్య చంద్ర నాడులను వాజులను శక్తివంతములు, గావించి యనంగుమని ప్రార్థించు చుండెను అట్లైన చంద్ర రూపమగు మనస్సు చాంచల్యమునువీడి ఆదిత్యరూప బుద్ధితోగూడి పరమాత్మలో లగ్నమగును. జీవుడు తరించును.

ఓ అగ్నా విష్ణులారా! జీవుడనగు నాకుఁ బ్రసవమును అన్న భోజనాను మతి నొసగుడు ॥

"ప్రసూయత ఇతిప్రసవః" అను వ్యుత్పత్తిచేఁ బ్రసవ పదమునకు జన్మ, సంతానము, పుష్పము అను నర్థములు గలవని తెలియుచున్నది. ఓ విష్ణూ! అన్నమగు నిన్ను చేకుటకు ప్రస్తోమ[illegible] నాకు త్తము జన్మ నొసంగుము.

"అపుత్రస్యగతిర్నాస్తి" అని పెద్దలందురు. కావున పరమ శివా! పంచ మహాత్మకుఁడవైన నీవు నాకుమార్కండేయుని బోలిన ఉత్తమ సంతానము

నొసంగుము. "చంద్రమావా అపాంపుష్పమ్" అను శ్రుతిచే జలరూప ప్రకృతిలోగల పుష్పము చంద్రుడని తెలియుచున్నది. ఆ చంద్రుడే జీవులందు మనోరూపముననున్నాడు. అందుచే శివ, కేశవులారా! నాకు నిశ్చలమైన మనోరూప పుష్పమునొసంగుడు.

ప్రపూర్వకమైన "యతీ = ప్రయత్నే" అను ధాతువునుండి, యేర్పడిన ప్రయతి పదమునకు శుద్ధియని యర్థము జీవుడు అహంకార పరిపూర్ణుడు. అహంకార నాశమే శుద్ధి. అట్టి శుద్ధిని శివకేశవులారా! నాకు ఒసంగుడు; దక్షుడు అహంకారనాశరూపమగు ప్రయతిని బరిశుద్ధిని బొందియేకదా తరించినాడు ప్రసితి అనగా అన్నమునకు జెందిన ఔత్సుక్యము, జీవునకు అతడు తినెడి యన్నమునందు ఔత్సుక్యము కల్గించి, మీరు సంసారమున బంధించుచున్నారు. ప్రపూర్వకమైన" షిఞ్ = బంధనే" అను ధాతువునుండి యేర్పడిన ప్రసితి పదమునకు అదియే అర్థము. ఓ దేవులారా! మీరు ఆ సంసారబంధము నుండి జీవుని, తొలగించి, అన్న స్వరూపులైన మీయందు ఔత్సుక్యముతో నున్నట్లు చేయుదురుగాక. అ ద్య తే ఇ తి అన్నం = జీవునిచే తినబడు నాహారము. అత్తీతి అన్నం = కర్మక్షయముకాగానే జీవుని మ్రింగి, తనలోనికి దీసికొను పరమాత్మ; అని అన్న పదమునకు రెండర్థములుగలవు. కాన అన్న మనగా బరమాత్మయనియు దెలిసికొనవలసియున్నది.

"అద్యతేఽత్తిచ భూతాని, తస్మాదన్నంత దుచ్యత ఇతి" అను శ్రుతిచే పై విషయము తెలియచున్నది అట్టి ప్రసితిని నాకు జేకూర్పుడు.

విష్ణుసూరి:-

ఓ అగ్నా విష్ణులారా! నాకు లౌకికమైన వాజమును, అన్నమును ఒసంగుడు. ఆధ్యాత్మకుజెందిన అన్నము మూడు విధములుగా గలదు. దానినే భోగము అందురు. వానిలో (1) స్థూల శరీరమునకు జెందిన అన్నమును

విశ్వపురుషుడు ఒసంగి తృప్తిచేయును (2) సూక్ష్మ శరీరమునకు జెందిన అన్నమును ప్రవిక్తము అందురు. దానిని తైజసపురుషుడు ఒసంగును. (3) కారణ శరీరమునకుఁ జెందిన అన్నమును ఆనందమందురు. దానిని ప్రాజ్ఞ పురుషుడు ఒసంగును. విశ్వ పురుషుడు స్థూలభుక్కు. తైజస పురుషుడు ప్రవివిక్త భుక్కు. ప్రాజ్ఞపురుషుడు ఆనంద భుక్కు. కావున భోగము మూడు విధములుగాఁ గలదని యెఱుంగుడు.

"స్థూలం తర్పయతే విశ్వః। తైజసః ప్రవివిక్తభుక్।
ఆనందభుక్ తథా ప్రాజ్ఞః। త్రిధాభోగం నిబోధత॥

అను సూక్తిచే అధ్యాత్మ పక్షమునకుఁ జెందిన అన్నవిషయము తెలియును. కావున దేవులారా! నాకు అధ్యాత్మికాన్నమును సైతము ఒసంగుడు.

వివరణము:-

"శాంతోదాంతః" అను శ్రుతిలో చెప్పిన "శమము, దమము, ఉపరతి, తితిక్ష, సమాధానము, శ్రద్ధ" అను నారింటిని శమ దమాది షట్కము అందురు. ఇదియే ప్రసవము. ఇది ఉన్ననాడే జీవుల బాహ్యజీవనము చక్కగా నుండును. ముక్తినొందుటకును ఈ ప్రసవమే ముఖ్యము. కావున దానిని నాకు ఒసంగుడు.

"నహిజ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే" అను గీతా సూక్తిలోఁ జెప్పినట్లు జ్ఞానముతో సమానమగునది కాని, దానివలెఁ బవిత్రమైనది కాని వేరొకటిలేదు. జ్ఞానముచేఁ గల్గు శుద్ధినే ప్రయతిఅందురు. ప్రయతియే జన్మ రాహిత్యమునకు ముఖ్యము. కావున ప్రయతిని నాకొసంగుడు.

"తస్యతావదేవం చిరం యావన్నవిమోక్ష్యేఽథసం పత్స్యతే॥"

అను శ్రుతివలన ముక్తినొందువరకును గల దేహబంధముతొలగదు అనితెలియుచున్నది. "బంధనం కర్మ మోక్షయోః" అను సూక్తిలో చెప్పినట్లు కర్మలు

చేయుటకును, మోక్షము పొందుటకును దేహబంధనమే ముఖ్యము. దేహబంధనమనే ప్రసితిని నాకొసంగుడు అని ప్రార్థింతురు.

"ధీతిశ్చమే క్రతుశ్చమే స్వరశ్చమే శ్లోకశ్చమే"

అర్థము:-

సా. భా:— ధీతిశ్చ = అన్న ధారణమును, క్రతుశ్చ = అన్న హేతువైన యజ్ఞమును, స్వరశ్చ = ఉదాత్తాది మంత్ర స్వరమును, శ్లోకశ్చ = స్తుతిని, మే = నాకు, ఒసంగుము.

లో. వివరణము:-

ధీతి అనగా అన్నధారణము. దేవులారా! వైశ్వానరులు అగుమీరు భౌతిక దేహము నిల్చుటకు ప్రతిజీవుడు తినెడి యన్నమునుదాను ధరించుట కును, జీర్ణముచేసికొనుటకును తగిన శక్తిని ఒసంగుడు. ప్రతిజీవునిలో మీరు వైశ్వానరరూపులై వానిదేహమునాశ్రయించినవారై, ప్రాణాపానయుక్తులై, చతుర్విధమైన వారియాహారమును పచనముచేయుదురని

"అహంవైశ్వానరో భూత్వాప్రాణినాం దేహమాశ్రితః
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్॥"

అను గీతాసూక్తివలనతెలియుచున్నది. కాన మిమ్ములను ప్రార్థించుచున్నాను. "మమైవాంశోజీవలోకే జీవభూతస్సనాతనః" అను గీతాసూక్తిలో పర మాత్మని అంశము జీవభూతమును, సనాతనమునై జీవలోకమునఁగలదని చెప్పఁబడెను. ఆయంశమే అన్నపదముచే చెప్పబడిన పరమాత్మ. దానిని సమాధిస్థితిలో జ్ఞానిసహస్రారమునధరించును. అట్టి ధారణశక్తిని నాకు ఒసంగుడు అని ప్రార్థించుచున్నాను.

విష్ణుసూరి—

"ముక్తోఽపితావత్ బిభృయాత్ స్వదేహమ్" అను సూక్తిచే ముక్తిపగు వరకును జీవుడు తన దేహమును దాల్చవలెను. కానదేవా! దీని అనగా దేహధారణసామర్థ్యమును నాకొసంగుము.

వివరణము:—

అన్న హేతువైన యజ్ఞమును క్రతువు అందురు. దేవాన్ భావయతానేనతేదేవా భావయంతువః" అను గీతాసూక్తిలో జీవులు యజ్ఞాదులుగావించి దేవతలను పూజింపగా, వారు జీవులకవసరమైన అన్నమునొసంగుదురని చెప్పబడెను.

"అన్నాద్భవన్తిభూతాని, పర్జన్యాదన్నసంభవః" అనుగీతాసూక్తిలో అన్నమైన పరమాత్మచే భూతములు (ప్రాణులు) ఆవిర్భవించుచున్నవి. వానికి కావలసిన అన్నము (ఆహారము) శివకేశవ స్వరూపుడైన పర్జన్యుని వలన సంభవించుచున్నది. కాన వివిధముగా చూచినను అన్న హేతువు యజ్ఞమే. అది శివకేశవాత్మకమే అదియే క్రతువు. కావున ఆక్రతువునాకు గాను అగుగాక యనిప్రార్థింపబడుచున్నది.

విష్ణుసూరి:—

"క్షణమాత్రం బ్రహ్మాకారవృత్త్యాక్రతుశతుస్సప్తత్యా,యత్పుణ్యం తదవాప్నోతి" అను పాతంజలయోగసూత్రములో యోగి సమాధిస్థితిలోనున్నపుడు బ్రహ్మాకార వృత్తిసంభవించును. ఆవృత్తిచే, యోగికి అరువదినాలుగు (64) క్రతువులు చేయగానగు పుణ్యము పొందుననిచెప్పబడెను. కాన సమాధిస్థితిచే జేకూరు పుణ్యము క్రతువనియు, దానిని తనకు జేకూర్పుము అని జీవుడుప్రార్థించును.

వివరణము:—

వేదములు బ్రహ్మసాక్షాత్కారజ్ఞానమునొసంగును. వానిని ఉదాత్తాది స్వరములతో స్పష్టముగా పఠింపవలెను. లేకున్నచో "ఇంద్రశత్రుర్వర్ధస్వ" అను మంత్రమును దోషభూయిష్ఠముగా నుచ్చరించిన వృత్రాసురుడువలె నశింతురు. అందుచే దేవతలారా! ఉదాత్తాది స్వరజ్ఞానమును నాకొసంగుడని శ్వేతాశ్వతరోపనిషత్తులోఁజెప్పినట్లు వేదమంత్రములతోకొనియాడు నాకు ఉద్గీథస్వరమును (అశ్వకంఠధ్వనివంటి స్వరమును) ఒసంగుడని ఇందు ప్రార్థింపఁబడెను.

విష్ణుసూరి:—

స్వయముగా రాజిల్లునవి స్వరములు అవియే అకారోకారాదులు. అయ్యకారోకారమకారముల కలయికచే నేర్పడిన ప్రణవము ఓంకారము అది త్రిమూర్తి స్వరూపము అదియే స్వరము. అట్టి ప్రణవస్వరూపమైన సారూప్యముక్తి నాకుఁ జేకూరుగాక యనిప్రార్థింపఁబడెను.

వివరణము:—

శ్లోకమనగాస్తుతి ప్రతిప్రాణియును, ఐశ్వర్యకాంక్షియై శివుని, రక్షణకాంక్షియై కేశవుని స్తోత్రముచేయును. కావున నాకు స్తుతిచేయుశక్తినొసగుము శివకేశవ పద్యములను వ్రాయుశక్తినొసగుము.

విష్ణుసూరి:—

శ్లోకమనగా జగత్తులందు వ్యాపించినకీర్తి మార్కండేయాదులవలెను, ప్రహ్లాదాదులవలెను శివకేశవులను స్తోత్రముచేసి, శాశ్వతమైన కీర్తినార్జించు శక్తినొసంగుము. "కీర్తిఃపృష్ఠంగిరేరివ" అను శ్రుతిలో గిరిపృష్ఠమువలె గొప్పదగుకీర్తిని సంపాదించవలెననిచెప్పెను. కాన అట్టి కీర్తినొసగుము.

"శ్రావశ్చమే శ్రుతిశ్చమే జ్యోతిశ్చమే సువశ్చమే"

**అర్థము:-**

సా. భా:— శ్రావశ్చ = విని, వినిపించెడిశక్తిని, శ్రుతిశ్చ = శ్రవణ సామర్థ్యమును, జ్యోతిశ్చ = ప్రకాశమును, సువశ్చ = స్వర్గమును, మే = నాకు ఒసగుము.

*9. వివరణము:-*

శివకేశవుల మహిమ, చేతనాచేతనములందంతటనుగలదు. కాన శివకేశవుల మహిమను వినుశక్తిని, ఇతరులకు వినిపించెడి శక్తిని నాకుఒసంగుము భగవద్గీత, విష్ణుగీత, శివగీతమున్నగువానిలో జెప్పిన విధానములను వినుట ముఖ్యముకదా! కాన శ్రావమును శ్రవణ సామర్థ్యమునొసంగుడు.

**విష్ణుసూరి:-**

భగవన్మహిమను ఇతరులకుపదేశించు శక్తినొసంగుము.

*10. వివరణము:—*

ధర్మాధర్మాదులనుగూర్చి, వేదములందుగలదు. వేదములను శ్రుతులందురు. వానియందు జ్ఞానమువలె నాదమహిమయుగలదు నాదము వినుటకు శ్రుతి, (చెవి) ముఖ్యము. ధర్మాధర్మములను వినుటకును శ్రుతియే ముఖ్యము. కావున శివకేశవులారా! శ్రుతిని నాకొసంగుడు.

**విష్ణుసూరి:—**

"శ్రోతవ్యః" మున్నగువేదమంత్రములలో శ్రవణము ముఖ్యమని కలదు. కావున వేదోక్తపరబ్రహ్మమహిమను ఆలకించు శక్తినొసంగుడు.

*11. వివరణము:-*

జ్యోతి అనగా ప్రకాశము, నక్షత్రములను, సూర్యుడును, అగ్నియును ప్రకాశమునొసంగుదురు. ప్రకాశము రూపమున పరమాత్మ, జీవులయొక్క పద్మకోశమువంటి హృదయాధోభాగమున గలడు. కావున ఆ జ్యోతిని నాకొసంగి, నాలో వెల్గునట్లుచేయగోరుచున్నాను.

విష్ణుసూరి —

శుద్ధ సత్త్వముగా పరిణమించిన లింగదేహముయొక్క ప్రకాశమును జ్యోతియందురు అజ్యోతి జీవులదేహమునందుగల సర్వద్వారములందును గలదు; అను విషయము

"సర్వద్వారేషు దేహేఽస్మిన్ ప్రకాశ ఉపజాయతే" అను గీతాసూక్తిలో గలదు. అట్టి జ్యోతిస్సును జూచుటకు తగిన శక్తినొసంగుము.

*12. వివరణము;—*

సువసునగా స్వర్గము. "స్వర్ + గః = స్వర్గః" అని పద విభాగము చేయవలెను. స్వర్ అనగా "భూఃభువఃసువః" అను వ్యాహృతులు మూడింటిలో నొకటియగు సువము. అది సామవేదమునందలి ముఖ్యబీజము "వేదానాం సామవేదోఽస్మి" అనెడి విభూతి సూక్తిచే సామవేదమూలమైన సువమున భగవంతుడు గలడని తెలియుచున్నది. అట్టి సువమును, భగవద్విభూతిని శివకేశవులారా! నాకు ఒసంగుడు.

*విష్ణుసూరి;—*

*"తస్యాంహిరణ్మయఃకోశః స్వర్గలోకో జ్యోతిషావృతః"*

అను శ్రుతిచే ప్రకృతిలోగల హిరణ్మయకోశమే స్వర్గలోకము అది ఆత్మజ్యోతిస్సుచే ఆవరింపబడినది ఆ స్వర్గమే సువము అది జ్ఞానులకు నిలయము కావున ఆసువమును నాకు ఒసంగుడు అని ప్రార్థింపబడెను.

"ప్రాణశ్చమేఽపానశ్చమే వ్యానశ్చమేఽసుశ్చమే"

**అర్థము:-**

సా. భా:— ప్రాణశ్చ = ప్రాణవాయువును, అపానశ్చ = అపాన వాయువును, వ్యానశ్చ = వ్యానవాయువును, అసుశ్చ = ప్రాణాపానాది వృత్తులుకలవాయువును, మే = నాకు ఒసంగుము.

## *13. వివరణము;—*

ప్రతిజీవుని దేహమున ఐదుప్రాణవాయువులుండును. వానిలో ప్రాణమను వాయువొకటి. ఇది జీవుని బ్రతికించునుగాన ప్రాణమాయెను. ప్రతి జీవునిదేహమందును ప్రాణనామముగల్గి జఠరాగ్నిరూపమున పరమాత్మ యుండును అది చల్లారెనచో ఈభౌతికదేహమునశించును. అట్లునశింపనీయక దేహమును నిల్పుప్రాణమును శివకేశవులారా! నాకొసంగుడు.

**విష్ణుసూరి—**

ప్రాణశబ్దమునకు శక్తియను నర్థముగలదు. శక్తి అష్టవిధప్రకృతులుగా జీవునిలోనుండును. దానిచే నేర్పడిన శరీరము నిల్చుటకు అవసరమగు ప్రాణమును నాకొసంగుము.

14. వివరణము:—

భౌతిక దేహమున మలమూత్రాదులుండును. అవి బైటికి దొలంగకున్నచో దేహము నిలుపదు. వానిని విసర్జకావయవములద్వారా తొలగించి రక్షించు అపానవాయువును నాకొసంగుడు.

విష్ణుసూరి:—

"ఊర్ధ్వం ప్రాణమున్నయత్యపానమ్" అను శ్రుతిలో చెప్పినట్లు ప్రాణాయామక్రియకు ప్రాణమువలె అపానమును ముఖ్యమే వాని నూర్ధ్వాధో భాగములకు వరుసగానెట్టి హృదయస్థవామనుని విశ్వేదేవులుచూచుచున్నారు. ఇదియే దధివామనస్తుతి "వామనస్తుతి పరత్వమునలేచి" అను మనుచరిత్ర పద్యమున ఇదికలదు. అందుచే ప్రతిప్రాణియును హృదయస్థ పరమాత్మను దర్శించుటకును మలనిర్మోచనముచేయుటకును ముఖ్యమైన అపానమును నాకొసంగుడు.

15. వివరణము:—

శరీరమునందంతటను చక్రభ్రమణముచేయువ్యానవాయువుచేతనే ప్రతి ప్రాణియును చక్కగా తనపనులుచేయుచున్నది. వ్యానవాయువు సర్వశరీరమున సంచరించుచు మహాభాగ్యమైన ఆరోగ్యమును జీవులకు చేకూర్చుచున్నది ఆరోగ్యవంతమైన శరీరమేకదా సకల ధర్మసాధనము శరీరమాద్యంఖలు ధర్మసాధనమ్" అను సూక్తిలో ఇదికలదు. కావున వ్యానమును నాకుచేకూర్చుడు.

విష్ణుసూరి:—

"విశేషేణ నయతీతివ్యానః" అను వ్యుత్పత్తిచేయోగసాధనలో ధ్యానమునకు అనుకూలముగా శరీరమును, మనస్సును, బుద్ధిని, జీవునకు చేకూర్చుచున్నది. కాన వ్యానమును నాకుచేకూర్పుము.

16. వివరణము:—

"అసుక్షేపణే" అను ధాతువునుండియేర్పడిన కారణమున అసువులు, జీవుల శరీరమును సర్వకార్యాచరణకు అనుకూలముగా విమ్మును కర్మానుసారిణియైన బుద్ధిని సత్కార్యములపట్ల విమ్మును. కావున అసువులను నాకొసంగుడు.

విష్ణుసూరి:—

'అసు' పదముచే సమానోదానములు సూచింపఁబడును. సమాన వాయువు నాభిచెంతను, ఉదానవాయువు కంఠమునను సంచరించును. పూర్వజన్మకర్మలచే నేర్పడిన దేహము పతనము చెందుటకు పైరెండు వాయువులును ముఖ్యములు. కావున అయసువులను పతనముచెందనీయక నాకు చేకూర్చుము

"చిత్తంచమ ఆధీతంచమే వాక్చమే మనశ్చమే"

**అర్థము:-**

సా. భా:- చిత్తంచ = మనస్సున జనించిన జ్ఞానమును, ఆధీతంచ = మనోజన్యజ్ఞానముచే సర్వదా ఇంద్రియములకు గోచరించు ద్రవ్యమును, వాక్చ = వాక్కును, మనశ్చ = మనస్సును, మే = నాకు, ఒసంగుము.

17. వివరణము:—

చిత్తమనగా మనోజన్యజ్ఞానము. మోక్షమునకు చెందినబుద్ధిని జ్ఞాన మందురు "మోక్షేధీః జ్ఞానమ్" అనికలదు. మనస్సున జనించిన సంకల్ప వికల్పములను విడినాడి జననమరణరూపసంసారమునుండి ముక్తిని (విడుదలను) గోరుటనే చిత్తమందురు. శివకేశవులారా! అట్టి చిత్తమునునాకొసంగుడు.

విష్ణుసూరి:—

మనోబుద్ధి చిత్తాహంకారములను అంతఃకరణములందురు. అంతఃకరణ వృత్తులను లౌకిక వ్యవహారములనుండి వెడలించి, పరమాత్మను స్మరించు శక్తినే చిత్తమందురు. అట్టి చిత్తమును నాకుజేకూర్చుము.

18. వివరణము:—

"అధి + ఇతము = అధీతము". అధీతమేవ ఆధీతము. వేదములందు జీవులకవసరమగు, చేతనాచేతన విషయము లన్నియునుగలవు. వానిని చక్కగా తెలుసుటకు వేదాధ్యాయనముచేయవలెను. వేదజ్ఞానముచే సకల ద్రవ్యములును, సర్వదా ఇంద్రియగోచరములగును. దానినే ఆధీతము అందురు. అట్టి ఆధీతమును నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:—

"త్రైగుణ్యవిషయావేదాః" అను సూక్తిచే వేదములందు, సత్వరజస్తమో గుణములకుఁ జెందిన విషయములు కలవని తెలియుచున్నది. ఆత్రిగుణము లును ప్రకృతియైన శక్తికి చెందినవని

"అజామేకాంలోహిత శుక్లకృష్ణాం"

అను శ్రుతివలన తెలియుచున్నది. అందుచే శక్తికిని, త్రిగుణములకును జెందిన విషయములుగల వేదములను అభ్యసించుటయే అధ్యయన జన్యజ్ఞానము. ఆదియే ఆధీతము దానిని నాకు జేకూర్పుము.

19. వివరణము:—

"వచ — పరిభాషణే" అనుధాతువునుండి యేర్పడిన "వాక్" పదము నకు ఉచ్చరించుటయని అర్థము ఉచ్చరింపఁబడినవాక్కు "పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరి" అని నాల్గురకములుగాఁగలదు. అట్టి వాక్కును నాకు ఒసంగుదు.

విష్ణుసూరి:—

వాక్కు అనగా యథార్థభాషణము. అది సరస్వతికిచెందినది. సరస్వతీ కరుణచేతనే విద్యావంతులగుదురు. కావున వాక్కును, సరస్వతీరూప విద్యను నాకుఁజేకూర్పుము.

20. వివరణము:—

"మన — జ్ఞానే" అను ధాతువునుండి యేర్పడిన మనశ్శబ్దమునకు చరాచర ప్రకృతిని పరమాత్మను ఎఱుగుటయని అర్థము అందుచే శక్తి శక్తిమంతులను ఎఱుగుశక్తిని నాకొసంగుడు.

విష్ణుసూరి.—

మనస్సునకు సంకల్ప వికల్పము కల్గుటయను గుణముకలదు. అందుచే మనస్సునకు నిలకడ తక్కువ. అట్టి మనస్సును నీయందేనిలుపగలను అని ప్రార్థించెను.

"చక్షుశ్చమే శ్రోత్రంచమే దక్షశ్చమే బలంచమే"

**అర్థము:-**

సా భా.— చక్షుశ్చ = నేత్రమును, శ్రోత్రంచ = చెవిని, దక్షశ్చ = జ్ఞానేంద్రియములకుఁ జెందిన నేర్పును, బలంచ = కర్మేంద్రియములకుఁ జెందిన సామర్థ్యమును, మే = నాకు ఒసంగుము.

21. వివరణము:—

సూర్యకాంతిచే వస్తుస్వరూపము అందఱికిని స్పష్టముగా తెలియును. ఆసూర్యకాంతియే నేత్రములందుంటచే కన్నులకు వస్తుస్వరూపము స్పష్టముగా తెలియును. అందుచే సూర్యస్వరూపులైన శివకేశవులను లౌకిక వస్తువులను స్పష్టముగా జూచుశక్తిని ఒసంగుడని ప్రార్థించుచుండెను.

విష్ణుసూరి:—

చక్షుస్సను అనగా అలౌకికమైన పరమాత్మను స్పష్టముగా జూచుశక్తిని నాకు ఒసంగుము పరమాత్మను జూచుటకు జ్ఞానయోగశక్తులుపయోగపడును. అవి అంతరచక్షుస్సునకు చెందినవి. వాని నొసంగుమని భక్తుడు ప్రార్థించును.

22. వివరణము:—

ఆకాశమునుండి లభించునాదము బ్రహ్మస్వరూపము దానిని శ్రోత్రమునకు ఒసంగుడని శివకేశవులు ప్రార్థింపఁబడిరి.

విష్ణుసూరి.—

శ్రుతి అనగా చెవులతో తెలిసికొనదగువేదము. దానికి శ్రోత్రమని పేరు పరమాత్మ స్వరూపమును దెల్పుశ్రోత్రమును నాకొసంగుము.

23. వివరణము —

జ్ఞానేంద్రియములలోఁ జేరిన జిహ్వాఘ్రాణములతో పరమాత్మశక్తిని తెలిసికొను నేర్పునే పక్షముఅందురు. ఓ శివకేశవులారా! అట్టినేర్పును నాకు ఒసంగుడు.

విష్ణుసూరిః —

భూమి, నీరు, తేజస్సు, వాయువు, ఆకాశము అను పంచభూతములందును శివకేశవ శక్తులుగలవు వానిలో ఆకాశమునకుఁ జెందిన శబ్దగ్రహణము చెవికి ఆకాశముచేలభించును. తేజోభూతముచే కంటికి రూపమునుజూచు శక్తి లభించును. జలభూతముచే రసమును గ్రహించు శక్తిజిహ్వకును (నాలుకకును) భూమిచే గంధమును గ్రహించు శక్తిఘ్రాణమునకును (ముక్కునకును) లభింపజేయుము.

24. వివరణము: —

కర్మేంద్రియములకు చెందిన సామర్థ్యమును బలము అందురు. "బల = ప్రాణనే" అను ధాతువునుండి యేర్పడిన బలపదమునకు జీవించుట యని యర్థముకలదు. అట్టి బలమును జీవమును నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:-

బలమనగా ప్రాణశక్తి అది వాయుస్వరూపుడైన శివునిచే త్వగింద్రియమునకు లభించును.

"బలాయనమః బలప్రమథ నాయనమః"

అను శ్రుతిచే బలపదము శివునకుఁ జెందునని తెలియును, అట్టి బలమును నా కర్మేంద్రియములకు ఒసంగుము.

"ఓజశ్చమే సహశ్చమ ఆయుశ్చమే జరాచమే"

*అర్థము-*

సా. భా:— ఓజశ్చ = బలహేతువగు అష్టమధాతువును, సహశ్చ = శత్రువును పరాభవింపఁగలశక్తిని, ఆయుశ్చ = ఆయుర్దాయమును, జరాచ = ఆయుస్సు తగ్గిచర్మము ముడతలువడి జుత్తుపండేస్థితిని, మే = నాకు చేకూర్పుము.

*25. వివరణము;—*

శరీరమున "రసము, రక్తము" మున్నగుధాతువులు పదియుండును. వానిలో ఓజస్సు ఒకటి అదియే పిత్తము అది శరీరమున బలము చేకూరుటకు హేతువు. అది లేనిదే ఏప్రాణియును జీవింపదు. కాన దానిని నాకుజేకూర్పుడు

*విష్ణుసూరి—*

మనస్సునకు ధైర్యమును జేకూర్చుధాతువును ఓజస్సుఅందురు. అది లేకున్నచో జీవుడు దుర్బలుడు అగును. తస్యక్షయేబిభేతిదుర్బలో ఒత్యర్థమ్" అను వైద్యశాస్త్రోక్తిచే ఓజోధాతువుక్షీణించునపుడు మానవుడు దుర్బలుడై మిక్కిలి భయపడునని తెలియుచున్నది. కాన ఓజస్సును నాకొసంగుము.

26. వివరణము:—

సహస్సు అనగా శత్రువును పరాభవించుశక్తి. అదియే బలము. అది లేకున్నచో బాహ్యశత్రువులు పైఁబడి నశింప జేయుదురు. కాన సహస్సును నాకుజేకూర్పుడు.

*విష్ణుసూరి:-*

వాక్పాణిపాదపాయూపస్థలనెడి కర్మేంద్రియములను సహస్సు అందురు అవి జీవుని వశమున ఉండవలెను. లేకున్నచో కామాదిశత్రువులు జీవుని అణచివేయుదురు. దానిని నాకుఒసంగుము.

27. వివరణము:—

ఆ + సమన్తాత్ యునక్తీతి = ఆయుః. పంచప్రాణవాయువులు ఆయువును జేకూర్చి శరీరమంతటికిని దానిని చేర్చును. అందుచే జీవులు జీవింతురు. కావున ఆయుస్సును నాకు జేకూర్చుడు.

విష్ణుసూరి:— వెన్నుపాము, ఆ = సమన్తాత్ అనగా శిరస్సుమొదలు పాదముల పర్యన్తముండి జీవుని దృష్టిని సహస్రారమువైపు మరల్చును. ఇదియే సుషుమ్నానాడి. ఆయువు. దీనిని సన్మార్గమున నుండునట్లుచేయుము. కాన దానిని ఒసంగుడు.

28. వివరణము:—

చర్మము ముడతలుపడి, జత్తు పండినచో జీవునకు జరవాటిల్లును. జర, వార్థకావస్థను సూచించును. జర వాటిల్లినచో భయముచే జీవుడు దైవమును ప్రార్థించును. అపుడు దైవము రక్షించును కావున నాకు జరను జేకూర్చుడు,

విష్ణుసూరి:- "జీర్యంత్యన యాఇతిజరా." దేనిచే జీవులు జీర్ణింతురో అదియే జర. జర వాటిల్లినచో జ్ఞానియైన జీవుడు జన్మరాహిత్యమునొంది ముక్తుడు కాఁగలడు. కావున నాకు జరను జేకూర్చుము. కష్ట కాలమేకదా దైవమును స్మరింపజేయును. దైవస్మరణమేకదా ముక్తిని జేకూర్చును. ఆ విషయమెఱింగి జీవుడుమెలగ వలెను

"ఆత్మాచమే తనూశ్చమే శర్మచమే వర్మచమే"

అర్థము:—

సా. భా.: ఆత్మాచ = శాస్త్ర ప్రసిద్ధ పరమాత్మయును, తనూశ్చ = చక్కని సన్నివేశముగల శరీరమును, శర్మ = సుఖమును, వర్మచ = శరీరమును రక్షించు కవచాదికమును, మే = నాకు అగుగాక.

29. వివరణము:—

వేదశాస్త్రాదులందు ప్రసిద్ధుడైన పరమాత్మ జ్ఞానముద్వారా నా కర్మలను నశింపఁజేసి నన్ను ముక్తునిజేయునుగాక. "అద = భక్షణే" అను ధాతువు నుండి పుట్టిన ఆత్మపదమునకు స్వకర్మ ఫలమనుభవించు శరీరమని యర్థము ఆ శరీరము నాకు ధర్మసాధన మగుగాక. "అత = సాతత్యగమనే" అను ధాతువునుండి యేర్పడిన ఆత్మ పదమునకు సంసారమును సంచరించు జీవుడని యర్థము. జీవుడనగునాకు ఆత్మ సాక్షాత్కారమునకు తగిన సన్నివేశమును మీరు కలింతురుగాక.

విష్ణుసూరి:—

శాస్త్ర ప్రసిద్ధ పరమాత్మయొక్క శాసనమునకు అర్హమగు వస్తుకోటిలో చేరని అహంకారమును ఆత్మ యందురు. బ్రహ్మాదుల యహంకారము సాత్వికమని "అహగ్గ్ శ్లోకకృత్; అహం మనురభవస్సూర్యశ్చ అహం వృక్ష స్యరేరివ" అనెడి శ్రుతులచే తెలియు చున్నది బ్రహ్మవేత్తగాను ఉత్తమ యశస్సును జేకూర్చువాడును, లోకములను రక్షించు, మనువు, సూర్యుడును అయినట్లు భావించును. అట్టి సాత్త్వికాహంకారమును నాకు ఒసంగుడు.

30. వివరణము :—

"తను — విస్తారే" అను ధాతువునుండి తనూః అను పదమేర్పడెను. తనువు అనగా శరీరము. అదిశోభన సన్నివేశము కల్గియున్నపుడే పరమాత్మ పట్ల విస్తరించును. అట్టి తనువును నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:—

పరమాత్మ యొక్క శక్తి, "విద్య, అవిద్య" అను రూపములతో బ్రహ్మాండమున విస్తరించి యున్నది; అను విషయము "విద్యాంచా విద్యాంచ యస్తద్వేదో భయగ్ం సహ" "సాశనాన శనేఅభే" అను శ్రుతుల వలన తెలియు చున్నది. తనువు అనగా మహాదేవుని శక్తి; అది విద్యా రూపిణియై వ్యాపించి జీవులకు విద్యను అవిద్యా రూపిణియై జీవులకజ్ఞానమును కల్గించు చున్నది, విద్యావంతులు జ్ఞానులై ముక్తులగుదురు అవిద్యావంతులు సంసార రూపాజ్ఞానమున బడుదురు. అశన మనగా ఆహారము. విద్యావంతులు ఆహార హీనులై ధ్యానమగ్నులై తరింతురు. అవిద్యులు సాశనులై అనగా లౌకికాహారము నంది జనన మరణముల నొందుచున్నారు. కావున దేవా! నాకు జ్ఞానరూప తనువు నొసంగుము.

31 వివరణము:—

"శృణాత్య శుభమ్" అను వ్యుత్పత్తిచే అగ్ని విష్ణులారా! మా అశుభ ములను హింసించి నశింపజేసి, నాకు లౌకిక జీవమున సుఖమును జేకూర్పుడు.

విష్ణుసూరి —

శర్మ అనగా బ్రహ్మానందము. దేనికంటెఁ బరము ఉత్కృష్టము నుండదో అది అపరము. అదియే బ్రహ్మానందము. దానినొందిన జీవుడు దాని కంటె అధికమింకొకటి కలదని, తలంపడు; అను విషయము "యలంబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికంతతః" అను స్మృతివలన తెలియుచున్నది. కావున దేవా! నాకు శర్మ నొసంగుము.

32. వివరణము: —

"వృణోతి శరీరమ్" అను వ్యుత్పత్తిచే, శరీరమును ఆవరించి రక్షించు కవచాదికమును వర్మ అందురు. అదియేక్షమ (ఓరిమి, అని "క్షమకవచంబు క్రోధమది శత్రువు" అను నీతి సూక్తిచేఁ దెలియుచున్నది. కావున దేవులారా! నాకు వర్మను జేకూర్చుడు.

విష్ణుసూరి: —

"అభయం జనక ప్రాప్తోఽసి" అను శ్రుతిలో జనకుడా! అభయమును బొందితివి; అని కలదు. భయములేకుండుటయే అభయము. అదియే రక్షకమైన కవచము. అది అంతటను రక్షించును. కాన దేవా! నాకు అభయ కవచము నొసంగుము.

*"అంగాని చమేఽస్థానిచమే పరూగ్ంషిచమే శరీరాణిచమే"*

అర్థము:-

సా. భా:- అంగానిచ = శరీరావయవముల సన్నింటిని, అస్థాని = యథాస్థానమునఁ గల యెముకలను, పరూగ్ంషి = అంగుళ్యాది పర్వములను శరీరాణిచ = ఇంతకుమున్ను చెప్పని అవయవములను, మే = నాకు జేకూర్చెదరుగాక.

33. వివరణము:-

"కమలాక్షునర్చించు కరములు" అను పద్యమున విష్ణుసేవలకుపయోగించునపుడే అవయవములు సార్థకములని పోతనామాత్యుడు చెప్పినట్లు, సకలాంగములను అగ్నావిష్ణులారా! మీసేవలకుపయోగించునట్లుచేయుడు. అపుడే జీవులు తమదేహభాగములతో ఆయాలౌకిక కృత్యములను చేయగలరు

విష్ణుసూరి:—

"అగి+గతౌ" అను ధాతువునుండియేర్పడిన అంగపదమునకుఁ జలించునవి అని యర్థముకలదు. ప్రతి జీవుడును ప్రారబ్ధాది కర్మక్షయము జరిగి, ముక్తుఁడగుటకుఁగాను, తనయంగములనెల్ల దైవసేవకుపయోగించునట్లు చేయవలసినదిగా. ప్రార్థించుచున్నాను.

34. వివరణము:—

అగ్నా విష్ణుసేవలకు అస్థులన్నియును యథాస్థానములందుండునట్లు చేయవలసినదిగా ప్రార్థించుచున్నాను.

విష్ణుసూరి:—

"అసు = క్షేపణే" అనుధాతువునుండియేర్పడిన అస్థి పదమునకు త్యజింపఁబడునదనియర్థము. వాల్మీకి మహర్షి, "మరా" అని తారుమారుగా చేసి సప్తర్షులుపదేశించిన "రామ" అను నామమును జపించునపుడు, అతడు తన యెముకలను సైతము త్యజించెను. ఎముకలందలి పూసలుసైతము "రామరామ" అనిధ్వనించుటను ఆలకించినపిమ్మట, వర్షముకురిపించగా, వల్మీకము (పుట్ట) కరుగగా అందుండి యుద్భవించినకారణమున, లోకాద్ధారకముగ శ్రీరామాయణమును రచించిన వాల్మీకి ఆయెను. అటులనే అగునట్లు తనకు అస్థులను ఒసంగుము అని ప్రార్థించెను.

35. వివరణము:—

అంగుళులు (వ్రేళ్ళు) అరచేతులు మున్నగు పర్వములను (భాగములను) జీవన కృత్యములు కావించుటకు అనుకూలముగా నొసంగుడు.

విష్ణుసూరి:— జ్ఞానేంద్రియములవలె (పరూంషి) అనగా జానువులు మున్నగు కర్మేంద్రియములను మీసేవకుపయోగించునట్లుకావింపుడు.

*36. వివరణము;—*

శరీరములనగా నశించునవి. ఇంతకుమున్ను పేర్కొనని శరీరములు (అవయవములు)కూడ మీసేవకుపయోగించునట్లుచేయుడు.

విష్ణుసూరి:— నృ, పశ్వాదులగు జీవరాసులన్నియును నశించునవే కాన శరీరము లాయెను. అవి మహాదేవ! నీసేవకుపయోగించునట్లుచేయుము.

సూచన:—

"వాజశ్చమే" అనునదిమొదలు" శరీరాణిచమే" అను వరకునుగల 36 విషయములును జీవులకవసరములే. అవి 36 తత్త్వములను సూచించునని తెలిసికొనవలసియున్నది. వీనిలో అగ్నా విష్ణుల అంశలుకలవు. కాన వానిని జీవులకు చేకూర్పుడని ఇందుప్రార్థింపఁబడెను.

-: ప్రథమానువాకము సమాప్తము :-

## -: ద్వితీయానువాకము :-

"జ్యైష్ఠ్యంచమ ఆధిపత్యంచమే మన్యుశ్చమే భామశ్చమే"

*అర్థము;-*

సా. భా:-జ్యైష్ఠ్యంచ = అన్నిటికంటె శ్రేష్ఠముగా నుండుటను, ఆదిపత్యంచ = ప్రభువుగా నుండుటను, మన్యుశ్చ = మనస్సుననుండుక్రోధమును, భామశ్చ = ఓరిమిలేకుండుట మున్నగుకారణములచేఁగల్గు బాహ్యక్రోధమును, మే = నాకు ఒసంగుడు.

*1. వివరణము:-*

ఓ దేవులారా! మీరు జ్యేష్ఠులు మీయంశలుగల జీవులముమేము. కావున నన్ను నాబోటివారిలో ప్రశస్తతమునిగాచేయుడు. అట్లైనచో నేను సత్కార్యములుచేసి శ్రేష్ఠతముడనై సర్వాదరణమునుపొందగలను. నాకు జ్యైష్ఠ్యమున ప్రశస్తతముఁడుగానుండుటను చేకూర్పుడు.

విష్ణుసూరి:— ఓ మహాదేవా! ఆర్తుఁడు, జిజ్ఞాసువు, అర్థార్థి, జ్ఞాని అని నీ భక్తులు నాల్గు రకములుగాఁ గలరు. వారిలో జ్ఞాని ప్రశస్తముడు. "ఉదారా స్సర్వ ఏవైతే జ్ఞానీత్వాత్మైవమే మతమ్" అను గీతా సూక్తిలో, ఆర్తుడు మున్నగు నల్గురును ఉదారులేయైనను, జ్ఞాని నాకు ఆత్మయేకాన, సమ్మతుడాయెననిచెప్పఁ బడెను. కావున నన్ను ప్రశస్తమునిగా చేయుము.

2. వివరణము:—

అందరికంటె అధిక్యమును పొందినవాడే అధిపతి. వాని ధర్మమే అధిపత్యము "సమానానాం ఉత్తమశ్లోకోభవతు" అను సూక్తిచే సమానులలో ఉత్తమమైన యశస్సు కలవాడు కావలెనని తెలియు చున్నది. కావున దేవులారా! నాకు అధిపత్యమును, అందఱికిని స్వామిగా నుండుటయను గొప్ప తనమును చేకూర్పుడు.

విష్ణుసూరి:—

"వాక్పతిర్మనస్పతిః" అను శ్రుతిచే వాక్కులకు మనస్సునకును పతిగా నుండవలెనని తెలియుచున్నది. కావున నన్ను మనస్సు మున్నగు వానికి అధిపతిగానుంచుము. అప్పుడే నేను మనో నిగ్రహము కలవాడనై నిన్ను చేర గలను.

3. వివరణము:—

మన్యువు అనగా మానస క్రోధము. ఇది ఆంతర క్రోధము. మనస్సు చంద్రాంశ సంపన్నము. చంద్రుడాగ్రహించిన ఓషధులు ఫలింపవు. ఆహారము లభింపదు. అటులనే మనస్సున క్రోధము జనించిన మతిచెడి నశింతురు. కావున దేవులారా! మానసిక క్రోధమును తొలగించి, నాకు నిర్మల మనస్సు నొసంగుడు.

విష్ణుసూరి:—

"మనః ప్రగ్రహ మేవచ ఇంద్రియాణి హయానాహుః" అను శ్రుతిచే

ఇంద్రియాశ్వములను బంధించు కళ్లెము మనస్సు. మనోఽధీనములై ఇంద్రియములు వాంఛలతో నిండును అవి తీరకున్నచో క్రోధము జనించును. కావున మహాదేవా! మన్యువును, విషయ తిరస్కారమును, నాకొసంగి మనస్సును నిర్మలముచేసి రక్షింపుడు

4. వివరణము: —

క్షమాదులు అనగా ఓరిమి మున్నగునవి లేకున్నచో బాహ్య క్రోధము జనించును అదియే భామము. అది తొలగకున్నచో బాహ్య శత్రువులు అధికులగుదురు. కావున నా భామమును పోగొట్టుడు.

విష్ణుసూరి: -

"దేహ మోహంబువీడి, సందేహముడిగి" మెలగవలెనని యొక మహాకవి చెప్పెను, దేహాదులు పాధులు. వానిని తిరస్కరింపకున్న మోహమధికమై నశింతుప. దేహాదులను తిరస్కరించుటయే భామము. అట్టి భామమును నాకు చేకూర్చుడు.

"అమశ్చమేఽంభశ్చమే జేమాచమే మహిమాచమే"

**అర్థము-**

సా. భా: — అమశ్చ = స్వల్పప్రయత్నముతో శత్రువులు ఛేదింప శక్యము కాకుండుటను, అంభశ్చ = శైత్యమాధుర్యములుగల జలమును, జేమాచ = జయింప సామర్థ్యమును, మహిమాచ = మహత్వమును, జయించి సంపాదించిన ధనాది సంపదను, మే = నాకు (చేకూర్చుడు.)

5. వివరణము: —

ఓ దేవులారా! నాకు అమమును అప్రమేయత్వమును అనగా ఎవరు నూహింపలేని శక్తిని ఒసంగుడు. అట్టైన శత్రువులునన్ను స్వల్పప్రయత్నముతో

ఛేదింపజాలరు. అందుచే నన్ను విద్యాధన బలాదులందు ఘనునిగాపింపుదు.

విష్ణుసూరి—

లింగశరీరము అనగా కారణశరీరము. అదియేమాయ. దాని యథార్థ స్వరూపమును లోకులు తెలిసికొనజాలరు. వాడేవీడనియు అనగా అనిర్వాచ్యుడైన పరమాత్మయే ఈతడనియును ఎవడును ఎఱుగడు. అనగా లోకములకు మాతాపితలైన శక్తిపురుషులమహిమను ఎవ్వరును తెలిసికొన జాలరని, భాగతమువలన తెలియుచున్నది. అదియే అప్రమేయత్వము. అట్టి అప్రమేయత్వమును, నీయంశగలనాకును ఒసంగుము.

6. వివరణము:—

"కారణగుణాః కార్యేసంక్రామన్తి" కారణములోనున్న గుణములు, కార్యమునందును సంక్రమించుచున్నవి. అను న్యాయమునచెప్పినట్లు, బ్రహ్మాండము కార్యము ఆదిశక్తియైన జలము కారణము. ఆ జలము రూపములు సామాన్యముగా నాల్గు విధములని "చత్వారివా అపాగ్ంరూపాణి" అను శ్రుతిచే తెలియుచున్నది. ఆ నాల్గే ప్రపంచమందంతటను వ్యాపించినవి. ఆ జలమునకు శైత్యము, మాధుర్యము అను గుణములుగలవు అందుచే జలమునందఱును స్వీకరింతురు అట్టి జలమును నాకొసంగుడు. అట్లైనజీవుడ నగు నేను అందఱిచే ఆదరింపఁబడుదును.

విష్ణుసూరి:-

జీవులకు వారి కర్మలననుసరించి, దేహాంతరములను (ఇతరదేహము లను) ఒసంగు తత్వవిశేషమే అంభస్సు (జలము) దానిని నాకొసంగుము.

"ఆపఃపురుష వచసోభవన్తి"

అను శ్రుతిలో పురుషులకు చెందిన వచస్సులే ఆపః = జలములనికలవు. నానాదేహములను ధరించు సామర్థ్యము జలమునుండియే కల్గుచున్నది కదా!

7. వివరణము:—

జేమ అనగా జయసామర్థ్యము. లోకమున ప్రతిప్రాణికిని ఏదోయొక విషయమున సామర్థ్యముండును. దానితో తనకుగల శత్రువులనువాడు జయింపవలెను. కావున దేవులారా! నాకు జయింపసామర్థ్యమునొసంగుడు

విష్ణుసూరి:—

ప్రతిప్రాణికిని కామక్రోధాదులు అంతరంగిక శత్రువులుగా నుందురు. వానిని జయింపనిదే ముక్తిలభింపదు. కానదేవా! కామాదిజయసామర్థ్యమును నాకొసంగుము.

8. వివరణము:—

ప్రతిప్రాణియు జీవితయుద్ధమున తనకుగల శత్రువులను జయించి ధనము, గృహము, మున్నగు సంపదను సంపాదించును. నిత్యము జీవనము నకై తానుచేయుకృత్యముకూడా యుద్ధమువంటిదే దానిని చక్కగా నిర్వహించిననాడే తనకు ధనాది జీవన సంపదలభించును. అట్లు సంపాదించుటయే మహిమ. కాన దానిని నాకు దేవులారా! చేకూర్పుడు.

విష్ణుసూరి:—

"అణోరణీయాన్ మహతో మహీయాన్" అను శ్రుతిలో మహత్వము పరమాత్మ స్వరూపముగా చెప్పబడెను. అది అన్నిటనుండును. దానిని అందరి కంటె అధికముగా నాకొసంగుము.

"వరిమాచమే ప్రథిమాచమే వర్ష్మాచమే ద్రాఘుయాచమే"

అర్థము:-

సా. భా:— వరిమాచ = కోరదగిన పూజ్యత్వమును, ప్రథిమాచ = గృహక్షేత్రాదివిస్తారమును, వర్ష్మాచ = పుత్రపౌత్రాదులశరీరములను ద్రాఘుయాచ = పుత్రపౌత్రాదులకు చెందిన దీర్ఘత్వమును, మే = నాకు ఒసంగుడు.

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE TIRUPATI. 7671

9. వివరణము:—

వరిమ అనగా కోరదగినది, పూజింపదగినది దేవులారా! శివునిలో మీయంశలుకలవు. మిమ్ములనుగూర్చి తపోధ్యానాదులాచరించి, ఎట్లుకోరు చున్నారో, ఎట్లుపూజించుచున్నారో, అట్టి శివుడనైన, నాకు అందఱును కోరఁదగునట్టి శక్తిఁజేకూర్పుడు. అందఱిచే పూజింపదగియుండునట్లుచేయుడు

విష్ణుసూరి:-

మార్కండేయాదులు, ఋషులు. నీచే మహిమనొంది బ్రహ్మరాజాదు-కును వరములొసఁగిరి. అట్టి వరదాన సామర్థ్యమును నాకొసంగుము. ధనవంతులు, అధికారులు, మంత్రులు శివాంశగల్గియుండుటచేతనే ఇతరులకోర్కెలను తీర్చ కల్గుచున్నారు. దాతలలో ఈవరిమకలదు. శంకరాచార్యాదిమతగురువులును సత్యజ్ఞానదాతాారు, మోహాంధ్రాపహారులును, శివాంశ సంపన్నులగుటచేతనే పూజ్యత్వమును పొందుచున్నారు

10. వివరణము:—

ప్రథిమయనగా గృహక్షేత్రాదులను విస్తరింపజేయుట. దేవులారా! మీ యంశగలవారే పుణ్యగృహములైన సత్రములను, పాఠశాలలను, పుణ్య క్షేత్రములను నిర్మించి, విస్తరింపచేయుచున్నారు. అట్టి శక్తిని నాకు ఒసంగుడు

విష్ణుసూరి:—

ప్రథిమయనగా ప్రసిద్ధి. సూర్యుడు తీక్ష్ణత్వమనెడి గుణముకల్గి ప్రకా శింపచేయుటచే ద్యుమణి మున్నగునామములతో ప్రసిద్ధుడాయెను. వృషు అనగా అగ్ని. అతని మహిమ ప్రథిమ. అగ్ని శివస్వరూపుడు. అయగ్ని ఎన్ని విధములో, వాని ఉపయోగమేమోతెలిసికొని, లోకమునకు ఆయుపయోగము లను చేకూర్చుటచేతనే విజ్ఞానశాస్త్రవేత్తలు ప్రథిమను (ప్రసిద్ధిని) పొందిరి. విద్యావంతుడగుట, ఉదాసీనుడుగానుండుట మున్నగు గుణములచే కలిన

విఖ్యాతిని కీర్తి అందురు. దాతృత్వము, పరోపకారము మున్నగు గుణములచే కల్గిన విఖ్యాతిని ప్రసిద్ధియందురు. అట్టి ప్రథిమను నాకు చేకూర్పుము.

11. వివరణము:—

పుత్రపౌత్రాదుల శరీరములను వర్ష్మ అందురు. పుత్రాదులు లేకున్నచో తల్లితండ్రులకు పున్నామనరకము సంభవించును. పౌత్రముఖ దర్శనముచే అనంత్యమును పొందుదురు. పౌత్రుని పుత్రుని అనగా మునుమనుమని ముఖ దర్శనమువలన దేవత్వము సిద్ధించును అట్టి అభివృద్ధిని మీరు చేకూర్పుడు.

విష్ణుసూరి:—

"వృష = సేచనే" అను ధాతువునుండి యేర్పడిన వర్ష్మపదమునకు తడుపునది యని అర్థము. మహాదేవుడు పర్జన్యస్వరూపుడై వర్షముకురిసి, భూమినితడిపి, పంటలను పండించి, జనులకువృద్ధినిచేకూర్చును. అట్టి వర్ష్మను వృద్ధినిచేకూర్పుము

12 వివరణము:—

పుత్రపౌత్రాదులచే వంశమునకుచేకూరిన వృద్ధిని ద్రాఘుయఅందురు. అంతేకాదు. తన వంశమున జనించిన, పుత్రపౌత్రాదులు, విద్యావంతులు, ధనవంతులు, విజ్ఞానవంతులు, సత్కార్యకర్తలునైనచో వంశమునకు గొప్ప తనముకాటిల్లును. దానిని సైతము ద్రాఘుయ అందురు. దానిని నాకు చేకూర్పుడు.

విష్ణుసూరి:—

"అహింసాసమతాతుష్టిః" అను గీతాసూక్తిలో చెప్పిన అహింసాదులు సద్గుణములు. వానిచే కల్గు వృద్ధవృద్ధిని నాకుచేకూర్పుము.

"వృద్ధంచమే వృద్ధిశ్చమే సత్యంచమే శ్రద్ధాచమే"

**అర్థము:-**

సా. భా:— వృద్ధంచ = ఉత్కృష్టమగు అన్నమును, అధికమగు ధనమును, వృద్ధిశ్చ = విద్యాదులకుచెందిన గుణములచే కల్గిన గొప్పతనమును, సత్యంచ = యథార్థమాడుటను, శ్రద్ధాచ = పరలోకముకలదనుబుద్ధిని, మే = నాకు, ఒసంగుడు.

13. వివరణము:—

ఓ దేవులారా! మేము మీవశములోనున్న జీవులము. మీపై బుద్ధి నిలుకడగానుండుటకు ఆరోగ్యమవసరము. ఆరోగ్యము కల్గుటకు ఆహారమవసరము కాన నాకు ఉత్కృష్టమైన అన్నమునొసంగుడు. అంతేకాదు. దేవతలగు మీకు చెందిన కార్యములను ఆచరించుటకు తగిన ధనమును నాకొసంగుడు.

విష్ణుసూరి:—

"నతేనవృద్ధోభవతి యేనాస్యపలితం శిరః।
యోవాయువాప్యధీయానస్తందేవాస్స్థవిరం విదుః॥"

అను సూక్తిలోచెప్పినట్లు, జుత్తుపండిన మాత్రాన వృద్ధుడుకాడు యువకుడైనను విద్యావంతుడైనచో వృద్ధుడగును. కాన నన్నుజ్ఞానాధికముచే వృద్ధునిగా చేయుడు.

14. వివరణము:—

దేవులారా! మీమహిమను గ్రహించుటకు విద్య అవసరము. కాననాకు విద్యాదులచే గల్గుఉత్కర్షనుచేకూర్పుడు.

విష్ణుసూరి.-

మహాదేవా! నిన్నుచేరుటకు చాంద్రాయణవ్రతము, పవిత్రతముఖ్యము కాన నన్నువ్రతములచేతను, పవిత్రతచేతను ఉత్కృష్టుని కావింపుము.

15. వివరణము:—

యథార్థమాడుటను సత్యమందురు. యజ్ఞతపోదానములందు నిలుకడ కల్గుటనుకూడ సత్యమందురు. అట్టి సత్యమును నాకుచేకూర్పుడు.

విష్ణుసూరి—

శత్రుమిత్రులను సమానముగా చూచుటను సత్యమందురు. అట్టి సత్యమను నాకు చేకూర్చుము.

*16. వివరణము:—*

పరలోకమనగా ఉత్కృష్టమైన సత్యలోకము. దానినిజేరిన వారికి పునర్జన్మయుండదు. పరలోకమును చేరవలెనను బుద్ధిని శ్రద్ధయందురు. దేవులారా! అట్టిశ్రద్ధను నాకు చేకూర్చుడు.

విష్ణుసూరి:—

ఆత్మ అనగా పరబ్రహ్మము. దానిలో లీనుడగుటకు, ప్రతిజీవియును ప్రయత్నింపవలెను. దానికిచెందిన ఆస్తిక్యబుద్ధిని శ్రద్ధయందురు. దానినినాకు చేకూర్చుము

"జగచ్చమే ధనంచమే వశశ్చమే త్విషిశ్చమే"

అర్థము-

సా. భా:- జగచ్చ = స్థావర జంగమమైన గవాదికమును, ధనంచ = సువర్ణాది ధనమును, వశశ్చ = సర్వము స్వాధీనముననుండుటను, త్విషిః = శరీరకాంతిని, మే = నాకు, ఒసంగుడు.

17. వివరణము.-

పర్వతాదులతోడను, పశుపక్ష్యాదులతోడనుకూడియున్నదే జగత్తు అది జీవుల జీవనమునకు అత్యవసరము. కాన జగత్తును నాకు ఒసంగుడు.

విష్ణుసూరిః-

"యచ్చేహాస్తియచ్చనాస్తి సర్వంతదత్ర గత్వావిందతే"

అను శ్రుతిలో ప్రకృతిలోగలదానిని, లేనిదానిని సమస్తమును హృదయమున భావించినచో జీవుడు పొందుచున్నాడు. అని కలదు. కాన జగత్తును అనగా హృదయాకాశస్థమగు విశ్వమును నాకు ఒసంగుము.

18. వివరణము:—

"డుధాఞ్ ధారణపోషణయోః" అను ధాతువునుండి యేర్పడిన ధన పదమునకు ధరించునది, పోషించునదియనియర్థముకలదు సువర్ణాదులు జీవుల శరీరారోగ్యమును ఓషధులరూపమున చక్కచేసి, వారిని పోషించును. కావున సువర్ణాది ధనమును నాకొసంగుడు.

*విష్ణుసూరి:—*

"సంకల్పాద్దేవాన్యపితరః సమత్తిష్ఠన్తి" అను శ్రుతిలో పరమాత్మకు చెందిన సంకల్పమువలన పితృదేవతలు బాగుగా మీదికిలేచుచున్నారు. వంశాభివృద్ధిగావించుచున్నారు, బ్రహ్మనిష్ఠగల జైమిని తన మనస్సును పరమాత్మచెంతనుంచుటచే వారు సత్యసంకల్పులైరి. అట్టి సత్యసంకల్పముచే కల్గిన సంపత్తును ధనమందురు. దానిని నాకుచేకూర్పుము.

19. వివరణము:—

దేవులారా! లౌకిక జీవనమున సర్వమును స్వాధీనమునసుంచి రేని ధర్మకార్యములాచరింప సమర్థుఁడగుడుచు కావున నాకు సర్వము వశమగునట్లు కావింపుడు.

విష్ణుసూరి:—

వశము అనగా జితేంద్రియత్వము. ఆధ్యాత్మిక జీవనమున నాకు సకలేంద్రియములను జయింపశక్తినొసంగుము.

20. వివరణము:—

లౌకిక జీవనమున సత్ప్రవర్తనకలవాడు చక్కని శరీరకాంతికలవాడగును. దానినే త్విషియందురు. అట్టి త్విషిని నాకు చేకూర్పుడు

విష్ణుసూరి:—

బ్రహ్మనిష్ఠకలవాడు బ్రహ్మవర్చసుడగును. అట్టి వర్చస్సగు త్విషిని నాకొసంగుము.

*"క్రీడాచమే మోదశ్చమే జాతంచమే జనిష్యమాణంచమే"*

**అర్థము:-**

సా. భా:— క్రీడాచ = పాచికలాటమున్నగుదానిని, మోదశ్చ = క్రీడలచేకల్గు ఆనందమును, జాతంచ = పూర్వమే సిద్ధముగానున్న సంతానమును, జనిష్యమాణంచ = కలుగబోవు సంతానమును, మే = నాకు, ఒసంగుడు

21. వివరణము:—

అక్షద్యూతాదులను క్రీడయందురు. రాజులు బుద్ధిబలమును ప్రదర్శించుటకు అక్షములతో (పాచికలతో) జూదమాడుదురు. అక్షములనగా ఇంద్రియములు. వానితో ఆడుటను సైతము క్రీడయందురు. అది శరీర సౌష్టవమును, ఆరోగ్యమును చేకూర్చును. కాన దేవులారా! నాకట్టిక్రీడను ఒసంగుడు.

విష్ణుసూరి:—

భక్తుడును, జ్ఞానియును శిశుతుల్యుడే. శిశువులు క్రీడలనొనర్తురు. అటులనే పరమాత్మయందు మనోబుద్ధులను లీనముచేయుటయను క్రీడను నాకు చేకూర్పుము.

22 వివరణము:—

దేహపరిశ్రమకుచెందిన లౌకిక క్రీడలచేతను, ఇంద్రియక్రీడలచేతను, మనోబుద్ధుల బలమునునూహించు అక్షక్రీడలచేతను కల్గుహర్షమును మోదమందురు అది అశాశ్వతమైనను లౌకిక జీవనమునకు చెందినదికాన అట్టి మోదమును నాకు చేకూర్పుడు

విష్ణుసూరి:—

ఆత్మానందమునుగాని, ఆత్మరతినిగాని మోదమందురు.

"ఆత్మక్రీడ ఆత్మరతిః" అను స్మృతిచే, ఆత్మరతి మోదమని తెలియుచున్నది కావున మహాదేవా! ఆత్మానందరూపమోదమును నాకొసంగుము.

23. వివరణము:-

జాతమనగా పూర్వసిద్ధమగు సంతానము. పూర్వజన్మకర్మానుసారముగా ఋణరూపమైన సంతానము ఈ జీవితమున సిద్ధముగానుండును. ఆసంతానమేలేకున్నచో జీవునకు రౌరవాది నరకములు ప్రాప్తించును. కావున దేవులారా! నాకు నరకనివృత్తికిని, దేవ, ముని, పితృ, మనుష్యఋణములనెడి నాల్గుఋణములు తీరుటకును సంతానము నొసంగుడు.

విష్ణుసూరి:—

జాతము అనగా అతీతజ్ఞానము. ఇంద్రియాతీతము అనగా ఇంద్రియము లకు గోచరముకానిది, ఆత జ్ఞానము. అది లభించిననే కాని ముక్తికలుగదు. కాన నాకు జాతమును ఒసంగుము

24. వివరణము:—

ఆగామి సంచితకర్మలఫలముగా జీవునకు కలుగబోవు సంతానమును జనిష్యమాణమందురు. జాతమైన సంతానములేనపుడు, జనిష్యమాణ సంతానమునైనను ఒసంగి, మాకు ఋణవిముక్తినిచేకూర్చుడు.

విష్ణుసూరి:—

జనిష్యమాణమును అనగా, అనాగతజ్ఞానమును నాకు ఒసంగుము. జాతమునకుతోడుగా భవిష్యత్తును సూచించు జనిష్యమాణమును ఒసంగినచో జీవుడు, భూతభవిష్యద్వర్తమానములనెఱిగి, తనను తరింపచేసికొనుటయేకాక తన కాలపు సమాజమును సైతము తరింపచేయగలడు.

"సూక్తంచమే సుకృతంచమే విత్తంచమే వేద్యంచమే"

అర్థము:—

సా. భా:- సూక్తంచ = ఋక్కుల సమూహమును, సుకృతంచ = ఋగాది మంత్రములచేకల్గిన అపూర్వమును, విత్తంచ = పూర్వలబ్ధమైన ధనమును, వేద్యంచ = ఇటుపైని పొందదగిన ద్రవ్యజాతమును, మే = నాకు, ఒసంగుము.

25. వివరణము:—

సూక్తమనగా ఋక్కుల సమూహము. పరమాత్మ మహిమను కొనియాడు మంత్రములు ఋక్కులు. వాని నెఱిగిననాడే జీవుల జన్మతరించును.

సుష్ఠు + ఉక్తం = సూక్తం అనగా వేదమంత్రములదు చక్కగా చెప్పబడినది రహస్యము. కావున నాకు సూక్తమును ఒసంగుడు.

విష్ణుసూరి:—

సూక్తమనగా యధార్థభాషణము అర్థములను = ధర్మార్థకామమోక్షములను అతిక్రమింపక, వానికి అనుకూలముగా భాషించుటయే యథార్థమెఱింగించుట. కావునదేవా! నాకు ఆ శక్తినొసంగుము. దానిమూలమున, వాఙ్మయమంతయును అవగతమగును.

26. వివరణము:—

సుకృతమనగా ఋక్కులచే కల్గిన అపూర్వము. పూర్వము అనగా జననము. పరమనగా మరణము దేనివలన పూర్వముండదో దానిని అపూర్వమందురు. అదియే మోక్షము. ఋక్కులందు చెప్పబడిన అపూర్వమును నాకు ఒసంగుడు. నేను నిత్యము ఋక్కులనే పఠించుచు అందలి విషయములనే ఆచరింతును.

విష్ణుసూరి: జ్ఞానయజ్ఞముచే కల్గిన అపూర్వమును (మోక్షమును) సుకృతము అందురు. నేను నిత్యము ఋక్కులను పఠించుచు అందలి విషయములు తెలిసికొనుచు ఆచరింతును. కాన నాకు సుకృతము నొసంగుము.

"తస్యైవం విదుషోయజ్ఞస్యాత్మాయజమానః శ్రద్ధాపత్నీ"

అను శ్రుతిలో, విద్వాంసుడైన యజ్ఞమునకు ఆత్మయజమానుడు శ్రద్ధపత్ని అని చెప్పబడెను. కావున శ్రద్ధకలవాడై యజ్ఞమును పరమాత్మనెఱిగినవాడే యజమానుడు. యజ్ఞము నెఱుగుటయే సుకృతము అని తెలియుచున్నది. దాని నొసంగుము.

27. వివరణము:-

విత్తము అనగా ధనము. పూర్వజన్మలోగావించిన దానధర్మాదుల ఫలముగా లభింపవలసిన ధనమును నాకు ఒసంగుడు. విత్తము అనగా తెలిసికొనబడినది జ్ఞానము పూర్వజన్మసుకృతఫలముగా లభింపదగు జ్ఞానమును నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:-

విత్తమును అనగా జ్ఞాతమైనదేహాది జగత్తును నాకు ఒసంగుము.

28 వివరణము:—

వేద్యమును కర్మానుకూలముగా అనగా ఇటుపైని పొందదగిన ద్రవ్య జాతమును, తెలిసికొనదగిన బ్రహ్మజ్ఞానమును నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:—

వేద్యము అనగా ప్రత్యగాత్మకుచెందిన తత్త్వము. ప్రత్యగాత్మ అనగా పరమాత్మ. ఆతడు అవృత్తచక్షువై, జ్ఞానియై, అమృతత్వమును అనగా మోక్షమును కోరువానికే కాన వచ్చును; అని

"ప్రత్యగాత్మానమైక్షత్ అవృత్తచక్షురమృతత్వమిచ్ఛన్"

అను కఠోపనిషత్సూక్తిచే తెలియుచున్నది. జీవజగత్తు, ప్రత్యగాత్మతత్త్వము అను రెండును జీవన్ముక్తికి చెందిన సుఖమునకే ఉపయోగించును. కాన అట్టి వేద్యమును నాకు ఒసంగుము.

"భూతంచమే భవిష్యచ్చమే సుగంచమే సుపథంచమే"

అర్థము:-

సా. భా:— భూతంచ = పూర్వసిద్ధమైన క్షేత్రాదులను, భవిష్యచ్చ = సంపత్స్యమానమును అనగా ముందు చక్కగాపొందదగిన దానిని, సుగంచ = చక్కగా వెళ్ళదగినతావును, అనగా బంధువులుగల గ్రామాన్తరాదులను, సుపథంచ = దొంగలు మున్నగు ఈతిబాధలులేని మార్గమును, మే = నాకు, ఒసంగుడు.

29. వివరణము:—

భూతము = క్షేత్రాది సంచితకర్మానుసారముగా ఇంతకుమున్నే జీవుల మగు మాకు; సిద్ధముగానున్న క్షేత్రాదులను ఒసగుడు. దేవమానవ జాతిలో చేరినజీవులునాకు అనుకూలముగానున్నట్లుచేయుడు. ఇహ జీవనమున పంచ భూతములు నాకు అనుకూలముగానున్నట్లు కావింపుడు.

విష్ణుసూరి:—

ఇహ జీవనమున భూతమును పరబ్రహ్మను అనగా అతనినిచేరుటకు గలశక్తి నొసంగుము.

30. వివరణము:—

భవిష్యత్తు అనగా జరుగనున్నది. ఆగామి కర్మపుణ్యపాపరూపముగా జీవునిచే చేయబడును. అప్పుడును, జీవుడనగు నాకు ఆరామ, గృహక్షేత్రా దులు లభించునట్లును, పంచభూతములు అనుకూలముగా ఉండునట్లును కావింపుడు.

విష్ణుసూరి:—

జీవుడు తానుచేయుధర్మకర్మఫలముగా అపూర్వమైన స్వర్గాదులను దేహపతనానంతరమునపొందగలడు. అట్టి భవిష్యత్తును నాకుచేకూర్పుము. భూతభవిష్యత్తులను ప్రార్థించుట విరుద్ధముకాదు.

"శ్రోత్రియస్యచా కామహతస్య" అను శ్రుతిలో కామహతుడు కాని అనగా నిష్కాముడైన శ్రోత్రియునకు స్వర్గము ప్రాప్తించుననికలదు జీవన్ముక్తుడు ఒకప్పుడు కామహితుడైనను, విశ్వామిత్రునివలె ఐహికవాంఛలతో నిండినను, స్వర్గాదులు తనకు కావలెనని ప్రార్థించుటలో తప్పులేదు.

"యది ప్రయాస్యన్నృపపారమేష్ఠ్యమ్"
అను భాగవత సూక్తిలో, రాజా! పారమేష్ఠ్యమును జీవన్ముక్తిని పొందుచున్న సమయమున కామహతుడవై స్వర్గాదుల నపేక్షింతువు. అంతలో దోషము లేదు. అని చెప్పబడెను. కావున భవిష్యత్తును కోరుటలో తప్పులేదు.

31. వివరణము:—

సు + గం = అనగా చక్కగా వెగడగినచోటు. జీవుడు జీవయాత్రలో బంధువులతోనిండిన గ్రామాన్తరములకేగగోరును. బంధువులు కష్టసుఖము లందు సాయపడుదురు. అపుడు సుగమును అనగా సుఖమును జీవుడు పొందును అందుచే నాకు సుగమును ఒసంగుడు.

విష్ణుసూరి:— సుగము అనగా శోభనగతి. అదియే విదేహముక్తి అట్టి ముక్తిని నాకు చేకూర్పుము.

32. వివరణము:—

సు = శోభనమైన, పంథాః = మార్గముసుపథము, అగును. ఐహిక జీవనమున గ్రామాన్తరములకేగునపుడు, మార్గమున చోరులున్నచో, ప్రయాణీకుల ధనము అపహరింపబడును. మహారణ్యములున్నచో క్రూరజన్తువులచే పీడింపబడుదురు. కావున మా మార్గమునుచోరాది రహితము కావింపుడు.

విష్ణుసూరి:—

యోగిఉపాసనలో తన ఇష్టదైవమును సేవించినచో ఆతడు సుషుమ్నా మార్గమున బ్రహ్మలోకమునుచేరును. కాన నాకును అమార్గమున బ్రహ్మ లోకము ప్రాప్తించునట్లు చేయకోరుచున్నాను.

"బుద్ధంచమ బుద్ధిశ్చమే క్లప్తంచమే క్లప్తిశ్చమే మతిశ్చమే
సుమతిశ్చమే"

అర్థము-

సా. భా:— బుద్ధంచ = వృద్ధిచేయబడిన ధనాదికమునుగాని, ఆచరించిన కర్మఫలమునుగాని, బుద్ధిశ్చ = అనుష్ఠించబోవు యజ్ఞముల ఫలమును

క్లుప్తంచ = తమపనుల చేయుటకు సమర్థమైన ద్రవ్యమును, క్లప్తిశ్చ = స్వకీయమైన సామర్థ్యమును, మతిశ్చ = పదార్థమును మాత్రమే నిశ్చయించుటను, సుమతిశ్చ = దుర్ఘటములైన రాజకార్యాదులకు చెందిన నిశ్చయమును, మే = నాకు, ఒసంగుడు

33. వివరణము:—

బుద్ధమనగా, వృద్ధిచేయబడిన ధనాదికము, ఐహిక జీవనమునకై ధన ధాన్యాదికమును వృద్ధిచేయుదురు దానిచే ఆహారము, ఆహారముచే. శరీర పుష్టియుచేకూరును. అపుడు సత్కార్యములందును, దైవమునందును బుద్ధి నిలకడగానుండును. కావున దేవులారా! నాకు బుద్ధమునుచేకూర్పుడు. అంతేకాదు. అనుష్ఠింపబడిన కర్మఫలమునుసైతము బుద్ధమందురు. బుద్ధి, కర్మానుసారిణి కావున నాకు పూర్వజన్మకృతకర్మఫలమునొసంగి, కర్మక్షయమును, చేకూర్చి తద్వారా ముక్తినిచేకూర్చుడు, విష్ణువునకును. బుద్ధమను నామముకలదు. ఆతడు రక్షకుడు. కావున నన్ను విష్ణువు రక్షించునట్లు కావింపుడు.

విష్ణుసూరి:—

యజ్ఞయాగాదుల ఫలము స్వర్గసుఖము. కాన నాచే యజ్ఞములుచేయించి స్వర్గసుఖమును చేకూర్పుము.

34. వివరణము:—

అనుష్ఠింపబడిన సత్రముల ఫలమును బుద్ధి అందురు. పదమూడవ రోజుమొదలు 100 దినములవరకు చేయుయజ్ఞమును. సత్రమందురు అది దేశ క్షేమకరమును, స్వర్గసౌఖ్యకరమును. అందుచే నేచేయు సత్రఫలము నాకు లభించునట్లుచేయుడు. అంతేకాదు. అధ్యాత్మిక శక్తినికూడా బుద్ధి అందురు. అట్టి శక్తిని నాకొసంగుడు.

విష్ణుసూరి:—

తపోధ్యానయోగ జ్ఞానఫలమును బ్రహ్మలోక సంపత్తు అందురు. అది యును బుద్ధియే దానినాకొసంగుము.

35. వివరణము:-

సమర్థమును, స్వకార్యక్షమమనగు ద్రవ్యమును క్లప్తమందురు. దేవ లారా! నేను చేయు సత్కార్యములకుతగిన ద్రవ్యమును నాకు ఒసంగుడు. ద్రవ్యము లేకున్నచో ఏపనులను చేయలేముకదా!

విష్ణుసూరి:—

ఈ జన్మలో భౌతికదేహముతో అనుభవింపవలసిన కర్మను ప్రారబ్ధ మందురు. అది భోగముచే తప్పమరొకవిధముగనశింపదు. అది నశింపనిదే ముక్తిలేదు. కాన దేహప్రారబ్ధమనెడి క్లప్తమును నాకొసంగుము. అనుభవింప జేయుము.

36. వివరణము:—

క్లప్తి అనగా స్వకీయమగు సామర్థ్యము. సామర్థ్యము అనగా సర్వకార్య ముల నాచరించుశక్తి. జీవుడు ఆహారసంపాదన, సత్కార్యాచరణము మున్నగు వాని నాచరించుటకు సమర్థుడైననాడే సంఘములో సమున్నతినొందును. కాన అట్టి సామర్థ్యము నొసంగుడు.

విష్ణుసూరి:—

ప్రారబ్ధమేకాక, సంచితము, అనాగతము అనియు రెండు కర్మలు జీవునకుగలవు. అవియున్నంతకాలము జీవునకు జననమరణరూప సంసారము తప్పదు. "కర్మణాబధ్యతే జంతుః" అను ఆర్యోక్తి పైవిషయమునే చెప్పు చున్నది. అందుచే సంచితానాగతకర్మలను నశింపజేసికొను సామర్థ్యము జీవునకు ముఖ్యము. అదియే జ్ఞానము. కావున నాకు క్లప్తినొసగుము.

**37. వివరణము:-**

మతి అనగా ఇది పదార్థమని నిశ్చయముగా తెలిసికొనుట. అదియే పశ్వాదులకంటె మానవునకుఁగల ప్రత్యేకత. అంతేకాదు. పదములకుగల అర్థమును నిశ్చయముగా, నిస్సందేహముగా తెలిసికొనుట తెలివి. అది యున్న నాడే మానవుడేకాదు; ఏప్రాణియైనను తన పనిని తాను చక్కగా చేయ గల్గును. కావున దేవులారా! నాకు మతి నొసంగుడు.

విష్ణుసూరి:-

"ఋతంభర" అని యోగశాస్త్రప్రసిద్ధమైన ప్రజ్ఞను మతి అందురు. దానిచేయోగి, ఋతమును అనగా యదార్థజ్ఞానమునుపొందును. అపుడు ఋజు మార్గమున సంచరించి, తరించును. కావున నాకు మతినొసంగుము.

38. వివరణము:—

మతి అనునది కేవలము తన పనులు చేసికొనుటకుమాత్రమే ఉప యోగించును. సుమతి అనునది, దుర్ఘటములైన రాజ్యకార్యములు ఆచరించు టకు ఉపయోగించును. మంత్రులు, సేనానులు, రాజులును సుమతిచేతనే రాజకార్యాచరణమును నిశ్చయముగా తెలిసికొనగలరు. మంత్రి తిక్కన, యుగంధరుడు, చాణక్యుడు, తిమ్మరుసు మున్నగువారు సుమతిచేతనే శాశ్వత ప్రసిద్ధినందిరి. కావున నాకు సుమతి నొసంగుడు.

విష్ణుసూరి:-సుమతి అనగా బ్రహ్మవిద్య అది "తత్త్వమసి" "జీవుడవగునీవు బ్రహ్మవైతివి" మున్నగు వాక్యములచే లభించును దానిని జీర్ణము చేసికొనిన వాడు, మంచి బుద్ధియు, జన్మమును కలవాడగును. వానికి అవిద్యయు, దాని కార్యములైన జనన మరణాదులును ముక్కాలములందును కలవని

"తత్త్వమస్యాది వాక్యోత్థసమ్యగ్ధీ జన్మనోయతః।
అవిద్యాసహకార్యైశ్చనాసీదస్తిభవిష్యతి॥"

అను సూక్తిచే తెలియుచున్నది. కావున నాకు సుమతి నొసంగుము. ఈ అను వాకమున ఐహిక వాంఛలు సూచింపఁబడెను.

-: ద్వితీయానువాకము సమాప్తము :-

## -: తృతీయానువాకము :-

"శంచమే మయశ్చమే ప్రియంచమే నుకామశ్చమే కామశ్చమే"

**అర్థము:-**

సా. భా:— శంచ = ఐహిక సుఖమును. మయశ్చ = పరలోక సుఖమును, ప్రియంచ = ప్రీతికారణమైన వస్తువును, అనుకామశ్చ = అనుకూలముగానున్నకారణమున కోరబడిన పదార్థమును, కామమును, మే = నాకు ఒసంగుడు.

**1. వివరణము:-**

'శం' అనగా ఐహిక సుఖము, చేతనాచేతనములవలన మానవ జీవితమునకుచెందిన సుఖమును, దేహేంద్రియసుఖమును, "శం" అని అందురు. కర్మానుకూలముగా అట్టి సుఖమును చేకూర్చుడని అగ్నావిష్ణువులను ప్రతి జీవియును ప్రార్థించును.

**విష్ణుసూరి:-**

పరబ్రహ్మతో ఆత్మను ఏకముచేసి అనుభవించు ఆనందమును 'శం' అని అందురు. అదియే జ్ఞానమార్గమునకుచెందినది మహాదేవా! అట్టి ఆనందమును నాకు చేర్చుము.

**2. వివరణము:—**

మయము అనగా ఆముష్మికసుఖము. "మయ = గతౌ" అనుధాతువు నుండి మయపదము ఏర్పడెను. మనస్సు ఇంద్రియములకు కానరాని తావునకుపోయి, అచ్చటి విషయములచే ఆనందముపొందును. స్వర్గాదిలోక వస్తువులచే కల్గిన మానసిక సుఖమును, దైహిక సుఖమును సైతము మయము అనియే అందురు. దానిని నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:—

బ్రహ్మజ్ఞానముచే కల్గిన ఆనందమును మయము అందురు. దానిని నాకు ఒసంగుము.

3. వివరణము:-

ప్రీతికారణమైన వస్తువును ప్రియము అందురు. జీవునకు కరచరణా ద్యవయవములు పదిగలవు. వానికి ఆనందము కల్గించువస్తువులు జీవునకు జీవనమునకావలెను. చక్కని పూవులు, ధ్వనులు, వాసనలు మున్నగునవి ఆనందదాయకములు. కాన వానిని నాకొసంగుడు. ప్రీతిదాయకములగు దేవాలయాదులందు పోషకశక్తి నొసంగుడు.

విష్ణుసూరి:—

"తస్య ప్రియమేవ శిరః, మోదోదక్షిణః పక్షః।
ప్రమోద ఉత్తరః పక్షః"

మున్నగు శ్రుతులలో జీవునకు శిరస్సు ప్రియమైనది. అందు చెవులు, కన్నులు ముక్కు, చర్మము, నాలుక అను ముఖ్యావయవములుగలవు. అవి జ్ఞానేంద్రియ ములు. వానికి గల్గులౌకికానందము మోదము. అది దక్షిణపక్షము. వానివలన గల్గు అలౌకికానందము ప్రమోదము. అది ఉత్తరపక్షము. పక్షమనగా రెక్క. జీవుడను పక్షికి ఈ రెండు రెక్కలునుగలవు. వానివలన గల్గు ఆనందము ప్రియము. దానిని నాకు ఒసంగుము.

4. వివరణము:—

ప్రాణుల జీవనమునకు అనుకూలముగానుండి కోరబడు పదార్థమును అను కామముఅందురు అది చేతనము, అచేతనము అని రెండు విధములుగా గలదు. ఈ రెండును తరతమ భావముతోనుండి ఐహికములుగా ఉండును. గోవుమున్నగునవి చేతనములు. ఫలశాకాదులు అచేతనములు. ఈరెండును అను కామములే. కాన వానిని నా కొసంగుడు.

విష్ణుసూరి:—

కామము అనగా కోరిక, దానిననుసరించి ఉత్తమగతి నొందుటకు కోరబడునది. అను కామము. అదియే శాంతము (శమము). మోక్షసాధనము లైన తపోయోగధ్యాన జ్ఞానములు సఫలములగుటకు శమము ముఖ్యము. అదియే అనుకామము. తపోవనవాసులు శమమునే ప్రధానముగా కోరుదురు. కావుననే కాళిదాస మహాకవి "శమ ప్రధానేషు తపోవనేషు" అని చెప్పినాడు. అందుచే దానిని నాకొసంగుము జ్ఞానులు శాంతి కాములు. అందుచే వారు పరిశీలించి, అత్యంతము. శాంతినే పొందిరి; అను విషయము "నిచాయ్యేతం శాంతి మత్యన్తమేతి" అను శ్రుతిచే తెలియుచున్నది.

5. వివరణము:—

మానవులు దేశక్షేమమును, ఆహారాదికమునుగోరి ఇంద్రాదుల నుద్దేశించి యజ్ఞయాగాదులను, అశ్వమేధాదులను ఆచరింతురు. తత్ఫలములుగా ఇంద్రాదులు ఆహారాదులనొసంగి దేశక్షేమము కూర్చెదరు. "దేవాన్ భావయ తానేనతే దేవా భావయన్తువః" అను గీతా సూక్తియును, "దుదోహగాంస యజ్ఞాయ సస్యాయ మఘవాదివమ్" అను కాళిదాసోక్తియును పైవిషయమునే వ్యక్తముచేయుచున్నవి. దేశక్షేమకాంక్షకామమే అగును. స్వర్గాదికమును కోరియు యజ్ఞములుచేయుదురు. అదియును కామమే అగును. కావున దేవులారా! నాకు కామమును ఒసంగుడు.

విష్ణుసూరి:—

"కామ్యతే అసావితి కామః" అను వ్యుత్పత్తిచే తపోధ్యానయోగము లకు అవసరమగు ఇంద్రియ నిగ్రహమును మునులును, జ్ఞానులును కోరుదురు అని తెలియును, అదియే దమము. అవ్యభిచారియైన అనగా తప్పుదారిని బట్టనికామమును కొందఱు కోరుదురు. అదియే ధర్మానుకూలమైన కామము. అట్టి కామమును నాకు ఒసంగుము.

"సౌమనస శ్చమే భద్రంచమే శ్రేయశ్చమే"

అర్థము:-

సా భా:— సౌమనసశ్చ = మనస్సునకు స్వాస్థ్యముకూర్చుబంధు వర్గమును, భద్రంచ = ఇహలోకమున రమణీయమైన కల్యాణమును, శ్రేయశ్చ = పరలోకహితమును, మే = నాకు ఒసంగుడు.

6. వివరణము:—

మనస్సునకు స్వాస్థ్యమునుగూర్చు బంధుసమూహమును సౌమనస మందురు. పుష్పమువలె శోభనమైన మనస్సుకల్గియుండుటను సౌమనస మందురు. బంధమోక్షములకు మనస్సు కారణము సర్వకామములకును మనస్సే మూలకారణము అట్టి మనస్సు స్వస్థమగునట్లుచేయుటకు బంధువర్గము ముఖ్యకారణము. మనస్సు పుష్పమువలె రంజకము. అది నిర్మలముగా ఉండ వలెను. కాన నాకు సౌమనస్సును ఒసంగుడు.

విష్ణుసూరి—

ఇహపరలోక ప్రవర్తకమగు మనస్సు నిర్వికారముగానుండవలెను. మహాదేవా! నీ శిరస్సున పుష్పమువలె మెఱయుచంద్రునియంశమే మనస్సు. అట్టి మనస్సు నిర్వికారముగానున్ననాడే దైవమునందు భక్తిశ్రద్ధలుకుదురును. కాన నాకు నిర్వికార స్థానమగు మనసు నొసంగుము.

7. వివరణము:—

ఇహలోకమున రమణీయమైయుండు మంగళమను భద్రమందురు. సుఖమును అదృష్టమును సైతము భద్రమందురు. తానదృష్టవంతుడై, సుఖియై, శుభములతో నున్ననాడే మిగిలిన జీవులకు శుభమును చేకూర్చ గలడు. కావున నాకు భద్రము నొసంగుడు.

“గర్భేజనౌచ బాల్యేచ యౌవనేస్థవిరేఽపిచ।
మరణేచేతి సంక్లేశాః షడ్విధాస్సం ప్రకీర్తితాః॥

అను సూక్తిలో గర్భకష్టము, జన్మదుఃఖము, బాల్యదుఃఖము, యౌవన కష్టము, వార్థక దుఃఖము, మరణ దుఃఖమని ఆరు విధములగు దుఃఖములు ప్రతిప్రాణికిని గలవని చెప్పబడెను. ఆయారు కష్టములను లేకుండుటయే భద్రము. దానిని నాకు జేకూర్పుడు. ముక్తునకు పునరుత్పత్తియుండదు. వానికి ఏ కష్టమునుండదు. నాకును అట్లు కష్టములేకుండ చేయుము. ఒకవేళ జన్మ కల్గినను వామదేవునకువలె నాకును గర్భదుఃఖములేకుండుట యను భద్రమును చేకూర్పుము.

8. వివరణము:—

"అన్యచ్ఛ్రేయో ఽన్యదుతైవ ప్రేయః।
తే ఉభే నానార్థేపురుషగ్ం సినీతః।
తయోశ్శ్రేయ ఆదదానస్యసాధుర్భవతి।
హీయతేఽర్థాద్య ఉ ప్రేయోవృణీతే॥"

అను కఠోపనిషత్సూక్తిలో చెప్పినట్లు శ్రేయస్సు ప్రేయస్సు అని భిన్నముగా నున్న రెండును పురుషులకు నానార్థములకూర్చినను, శ్రేయస్సును పొందిన వానికే సాధు అనగా ముక్తి లభించును. ప్రేయస్సుకోరినవాడు హైన్యము నొందును. కాన శ్రేయస్సునే జీవుడు కోరవలెను. అదియే పరలోకహితము చేకూర్చును. అందుచే నాకు శ్రేయస్సు నొసంగుడు

విష్ణుసూరి:- మానవజన్మయందును శ్రీకృష్ణాదులవలెపొందు సుఖమును శ్రేయస్సు అందురు. దానిని నాకు జేకూర్పుము.

“వస్యశ్చమే యశశ్చమే భగశ్చమే ద్రవిణంచమే”

**అర్థము:-**

సా. భా:- వస్యశ్చ = నివాసహేతువులగు గృహాదులను, యశశ్చ = కీర్తిని, భగశ్చ = సౌభాగ్యమును, ద్రవిణంచ = ధనమును, మే = నాకు, ఒసంగుడు.

9. వివరణము:-

నివాసకారణములగు గృహాదులను వస్యము అందురు. ప్రతిప్రాణికిని కూడు, గడ్డ, గృహము ముఖ్యములు. అవిలేనినాడు ఏపనియుచేయజాలరు. కాన నాకు వాసి నొసంగుము.

విష్ణుసూరి:— శుకాది మహర్షులవలె బాల్యమునందును అనుభవించు సుఖమును వస్యము అందురు. దానిని నాకొసంగుము.

10. వివరణము:—

"స్త్రీస్యతే యశోలోకే తైలబిందురివాంభసి"

అను సూక్తిచే, మానవునికీర్తి (గొప్పతనము) నీటిపై తైలబిందువలె అంతటను వ్యాపించును. సజీవుల గొప్పతనమును యశస్సు అందురు. మృతి చెందినవారి గొప్పతనమును కీర్తి అందురు. హరిశ్చంద్రాదులు సజీవులుగా నుండియే, సత్యభాషణము మున్నగువానిలో గొప్పతనమునుపొందిరి. అట్టి యశస్సును నాకొసంగుము మానవుడు మంచివాడని పేరుపొందిననాడే పదిమందికుపయోగపడును అందరిచే ఆదరింపబడును. నన్ను అట్టి యశోవంతునిగావింపుడు.

విష్ణుసూరి: నారదాదిమునులు యౌవనమునందునను యశస్సు అనగా సుఖమునుపొందిరి. అట్టి యశస్సును నాకు జేకూర్పుము.

"యౌవనం ధనసంపత్తిః ప్రభుత్వ మవివేకతా।
ఏకైక మప్యనర్థాయ కిము యత్ర చతుష్టయమ్॥"

అను నీతి సూక్తిలో చెప్పినటు నడివయస్సు, సంపదవలె, అధికారమువలె, అజ్ఞానమువలె తప్పుపనులచేయించి అనర్థములేకుండుటయే యశస్సు దానిని నాకు చేకూర్పుము.

11. వివరణము:—

"ఐశ్వర్యస్య సమగ్రస్య, త్యాగస్య యశసశ్శ్రియః।
జ్ఞానవిజ్ఞానయోశ్చైవ షణాం భగ ఇతీరణా॥"

అను సూక్తిననుసరించి, సమగ్రైశ్వర్యమును, త్యాగమును, యశస్సును, శ్రీలను, జ్ఞానమును, విజ్ఞానమును, భగశబ్దవాచ్యములని తెలియుచున్నది. పైయారును చక్కగా నుండుటయే సౌభాగ్యము. అట్టి సౌభాగ్యమును నాకొసంగుడు.

విష్ణుసూరి:—

వృద్ధాప్యమున సనత్కుమారాదులుపొందిన సుఖమును సౌభాగ్య మందురు దానిని నాకు ఒసంగుము.

12. వివరణము:-

ధనమును, శక్తిని ద్రవిణమందురు. "ద్రు = గతౌ" అను ధాతువు నుండియేర్పడిన ద్రవిణపదమునకుపోవునది అని యర్థము ధనము, శక్తియును కర్మానుకూలముగా క్షీణించును. ఆ రెండిటిని సత్కర్మలకనుకూలపడునట్లు నాకు ఒసంగుడు ధనములేనిదే, శక్తిలేనిదే పరోపకారమును, సత్కార్యము లను చెయజాలరుకదా! కాన వానిని నాకొసంగుడు.

విష్ణుసూరి:—

జనన మరణరూపసంసారభావమే మరణము వసిష్ఠాదులు బ్రహ్మ మానసపుత్రులు కాన పైని చెప్పిన మరణమునొందియును బ్రహ్మైక్యరూప సుఖమునెపొందిరి. అట్టి సుఖమును నాకొసంగుము

"యన్తాచమే ధర్తాచమే క్షేమశ్చమే ధృతిశ్చమే"

అర్థము:-

సా. భా.— యన్తాచ = ఆచార్యాదులవలె నియామకుడనగుటను, ధర్తాచ = పిత్రాదులవలె పోషకుడనగుశక్తిని, క్షేమశ్చ = కానవచ్చు ధన మును రక్షించుశక్తిని, ధృతిశ్చ = ధైర్యమొంది నిశ్చలముగా నుండుటను, మే = నాకు, ఒసంగుడు

13. వివరణము.—

వేదమంత్రార్థమెఱిగించు ఆచార్యుడు, విద్యాబోధకుడగు గురువును, ప్రజలను, శిష్యులను, చక్కని మార్గమున మెలగునట్లు నియమింతురు. అట్టి

నియమించువాడే యన్త యగును. అట్టి నియన్తగా, గురువుగా ఆచార్యునిగానన్ను గావింపుడు. ధర్మానుకూలముగా నియన్తయగుట ఉత్తమము వానికి ప్రజలందఱును పిల్లలుగానుందురు. అట్టి నియన్తృత్వము నొసంగుడు. సూర్య వంశపు రాజులెల్లరును నియన్తలేకదా!
విష్ణుసూరి:- ఆనందమయ కోశమును, సహస్రారమును తన యధీనమున నుంచుకొని, తాను బ్రహ్మానంద పరిపూర్ణుడై లోకులను ఆనందమయులుగా నొనర్చును. అట్టి శక్తిని ఒసంగుము.

14. వివరణము:—

మాతాపితలు పోషకులు. అట్టే ప్రతిజీవియు తన సన్తతితోబాటు ప్రజలను సైతము రాజువలె సన్మార్గ ప్రవర్తకులగావించి, పోషించు శక్తినొందుట మంచిది. సర్వసత్కార్య నిర్వాహకుడుగానుండుటమంచిది. అట్టి శక్తిగలవాడు ధర్త. కాన తనను ధర్తగా నొనర్చుడని ప్రార్థింపవలెను.
విష్ణుసూరి:- ధర్తయనగా విజ్ఞానమయుడు. "విజ్ఞానం యజ్ఞంతనుతే, కర్మాణి తనుతేఽపిచ" అను శ్రుతిలో విజ్ఞానము యజ్ఞమును (విష్ణువును)చేయును. విజ్ఞానమే మానవులచే సకల కర్మలను జేయించును. అని చెప్పబడెను కావున నన్ను విజ్ఞాన మయునిగాచేయుము. ఈ విజ్ఞానమయకోశముచెంతనే ఆజ్ఞా చక్రముకలదు.

15. వివరణము:—

క్షేమము అనగా ఉన్నధనమును రక్షించుట యోగమనగా రాబోవు దానిని రక్షించుట. ప్రతి జీవునకును జీవనముచేయుటకు ధనము అవసరము అది లేనిమానవుడు శవ్వసమానుడు. "యస్యాస్తి విత్తంస నరఃకులీనః" అను శ్లోకమున చెప్పినట్లు ధనవంతుడే కులీనుడు, విద్యావంతుడునగును. కావున దేవులారా! నాకు క్షేమమును ఒసంగుడు. తనకున్న ఆరోగ్యమును రక్షించుకొనుటయును క్షేమమే, ఆరోగ్యమేకదా మహాభాగ్యము. కావ ఆరోగ్య రక్షణశక్తినొసంగుడు.

విష్ణుసూరి:—

మనోమయము క్షేమము. ఇది విశుద్ధచక్రము చెంతనున్నది. ప్రతిప్రాణికిని గల పంచకోశములలో నడిమియున్నది మనోమయకోశము, అన్నమయ, ప్రాణమయ, విజ్ఞానమయ, ఆనందమయకోశములు నాల్గును చక్కగా నుండుటకు మనోమయకోశమే ముఖ్యము. కాకాక్షిన్యాయమైన అది తన ఇరుప్రక్కలనున్న కోశములను గాపాడును దేహళీదత్తదీపన్యాయమును అనుసరించి గడపలో పెట్టిన దీపము ఇంటిని, వీధిని రెండింటిని ప్రకాశింపజేయును. అట్లే మనోమయమగు క్షేమము అన్నమయాది కోశములను సక్రమముగా నుంచును. కాన నాకు క్షేమము నొసంగుము.

16. వివరణము:—

ధృతి అనగా ధైర్యము. కష్టములు కల్గినను నిశ్చలముగా నుండుట. "విపది ధైర్యమ్" అను సూక్తిలో చెప్పినట్లు కష్టకాలమున ధైర్యముగా నుండవలెను. "వికారహేతౌ సతివిక్రియన్తేయేషాం నచేతాంసి తఏవధీరాః" అను సూక్తిలో చెప్పినట్లు, ఇంద్రియ వికారమునకు తగిన హేతువున్నను చెక్కు చెదరని మనస్సుగలవారే ధీరులు, వారిధర్మమే. ధైర్యము కర్ణునితొడపై అతని గురువు తలనిడుకొని నిద్రించెను. అట్టి సమయమున ఇంద్రుడు వజ్రకీటకమైవచ్చి, కర్ణుని తొడకొరికినను, అతని మనస్సు చెదరలేదు. అదియే అతనికి గల ధైర్యము. అట్టి ధైర్యమును నాకొసంగుడు.

విష్ణుసూరి:-

ప్రాణమయకోశమును ధృతియందురు అదియే హృదయము. దానిచెంతను షట్చక్రములలో నొకటగు అనాహతము కలదు. నిశ్చలముగా నున్నపుడే అనాహతము (కొట్టబడనిది) అను నామము సార్థకమగును. కాన నాకు ధృతి నొసంగుము.

"విశ్వంచమే మహశ్చమే సంవిచ్చమే జ్ఞాత్రంచమే"

**అర్థము:-**

సా. భా:— విశ్వంచ = సర్వజనులకు అనుకూలముగానుండుటను, మహశ్చ = పూజను, సంవిచ్చ = వేదశాస్త్రములకు చెందిన విజ్ఞానమును, జ్ఞాత్రంచ = జ్ఞాపకముచేయు సామర్థ్యమును, మే = నాకు, ఒసంగుడు

17. వివరణము:—

సర్వజనులకు అనుకూలముగా నుండుట చాలాగొప్ప విషయము, అట్లున్నచో అందఱును అతనిని ఆదరింతురు. కాన నాకు అట్టి విశ్వమును ఒసంగుడు. విశ్వము అనగా రేపటికిలేనిది. ప్రపంచమును, అందలి సకల వస్తువులును, నేనును రేపటిలేనివారమే అనగా అశాశ్వతులమే. కాన నాకు విశ్వముతో సంబంధమును ఈ జీవితకాలమున ఒసంగుడు.

"విశ్వం విష్ణుర్వషట్కారః"

అనెడి సూక్తిననుసరించి విశ్వము అనగా విష్ణువు అని తెలియుచున్నది. అతని అనుకూల్యమును నాకు జేకూర్చుడు. ముక్తినందగలను.

**విష్ణుసూరి:—**

అన్నమయకోశమును విశ్వమందురు. అందు మణిపూరచక్రముకలదు దానిని నాకు వశమగునట్లుచేయుడు. అనగా అకలిదప్పికలు నా అధీనముననుండునట్లుచేయుము. దాని మూలమున పంచకోశములును మద్వశగములు అగును.

"యన్తాహం, ధర్తాహం, మృత్యుతోనభీతిర్మే।
దేహస్సర్వస్వంమే, జానేయత్సర్వదాత్ర సాక్షితయా"

అనెడి పంచాశికోక్తిచే, నేనేయన్తను, ధర్తను. కర్తను. అందుచే నాకు మృత్యుభీతిలేదు దేహమే ధర్మసాధనము. కాన సర్వస్వమదియే యని యెఱుగుదును. సర్వదాసాక్షిగానున్న చైతన్యమును నేనెఱుగుదును కాన నాకు విశ్వమును ఒసంగుము.

18. వివరణము.—

మహః అనగా పూజ, ఉత్సవము, కాంతి. దేవులారా! లోకమున అందఱి పూజలు నాకు లభించునట్లును, సకలదేవతా పూజలను నేను చేయునట్లును గావింపుడు. దేవోత్సవములు నాచే జేయింపుడు తపోయోగధ్యానాదులచే నాకు దివ్యకాంతిని జేకూర్పుడు

విష్ణుసూరి:—

మహస్సు అనగా చిన్మయ ప్రకాశము. పరాశక్తి ప్రభావితుడైన పరమాత్మ, చిన్మయుడు. అతని ప్రకాశమే సూర్యచంద్రాదులందును, సకల జగంబులందును గలదు. అట్టి చిన్మయ ప్రకాశమును నాకు జేకూర్పుడు.

19. వివరణము:—

వేదశాస్త్రాది విజ్ఞానమును సంపత్తు అందురు. అట్టి విజ్ఞాన మున్నపుడే మానవుడు ఘనకార్యముల నాచరింపగలడు.

"యస్తువిజ్ఞానవాన్ భవతియుక్తేనమనసాసదా।
సతుతత్పదమాప్నోతి యస్మాద్భూయోన జాయతే॥"

అను కఠసూక్తిలో వేదశాస్త్రాది విజ్ఞానవంతుడై యోగయుక్తమనస్సుతో పరమాత్మను ధ్యానించువాడు బ్రహ్మపదముపొందును. వానికి జన్మయుండదు అని తెలియుచున్నది. కాన నాకట్టి సంపత్తును చేకూర్పుడు. సంపత్తు అనగా భక్తి భక్తికలవాడే భగవంతునకు ప్రియుడు, అని "యోమద్భక్తస్సమేప్రియః" అను గీతాసూక్తిచే తెలియుచున్నది. కాన నాకు అట్టి సంపత్తును చేకూర్పుడు.

విష్ణుసూరి—

సంపత్తు అనగా సర్వభూతములందును ఆత్మబుద్ధి. ప్రతి మానవుడను సర్వభూతములను తనను భావింపవలెను. వాడే విజ్ఞానియై తరించును. అని

"ఆత్మవత్సర్వ భూతానియః పశ్యతి సపండితః"
అను సూక్తిచే తెలియుచున్నది. కాన నాకు సంపత్తును జేకూర్పుము.

20 వివరణము:—

జ్ఞాత్రమనగా, జ్ఞాపకముచేయు సామర్థ్యము భగవంతుడెచటనుండునో ఎట్లు ఆతనిని చేరవలెనో తెలియజేయు సామర్థ్యమును నాకు ఒసంగుము. జ్ఞాత్రమనగా పరిశీలనము భగవంతుని పరిశీలించు శక్తిని నాకు ఒసంగుము.

విద్యానూరి:—

జ్ఞాత్రము అనగా స్వరూపస్ఫూర్తి అనగా భగవంతుని స్వరూపము స్ఫురించుట. అట్టి స్ఫూర్తిని నాకు ఒసంగుము.

"సూశ్చమే ప్రసూశ్చమే సీరంచమే లయశ్చమే"

అర్థము-

సా భా.— సూశ్చ = పుత్రాదులను ప్రేరేపించు సామర్థ్యమును, ప్రసూశ్చ = భృత్యాదులను ప్రేరేపించు సామర్థ్యమును, సీరంచ = గోలాంగూలాదులతో వ్యవసాయమును సాధించు సంపత్తిని, లయశ్చ = పైన జెప్పిన పనులుచేయుటకు వీలుకాకుండచేయు ప్రతిబంధమును నివారించుటను మే = నాకు, ఒసంగుము.

21. వివరణము:-

సత్కార్యములందు పుత్రాదులను ప్రేరేపించుశక్తిని సూః అందురు. ప్రతిప్రాణియు తాను చేయు కర్మఫలమునువలె పదునారేండ్లలోపు వయసు గల పిల్లలుచేయు కర్మఫలమును సైతము అనుభవింపకతప్పదు. కాన

నాపిల్లలచే సత్కార్యములు చేయించుశక్తిని నాకొసంగుడు. మగపిల్లలకు గర్భాష్టముననే ఉపనయనముచేసి, వారిచే జపతపంబులుచేయించుట ముఖ్యము. స్త్రీలకు అతిబాల్యవివాహములును పూర్వము ఈతలంపుతోడనే చేయబడెడివి. అంతేకాదు సూః = అనగా జన్మ. దేవులారా! నాకుయోగ్యమగు జన్మనొసంగి రక్షింపుడు. ఉత్తమజన్మచే ధ్రువాదులవలె ఉత్తమ కార్యములుచేయు నవకాశము లభించునుగదా! సూః = అనగాతల్లి ఉత్తమ వనిత వినతవంటివి తల్లిగా లభించినచో నరుడు గరుడునివలె ఉత్తముడు కాగలడు. కాన నాకు ఉత్తమ వనితను తల్లిగా నొసంగుడు.

విష్ణుసూరి:—

సూః అనగా అవిద్య. అవిద్యా ప్రభావమే దుష్కర్మాచరణము. కాన అవిద్య అననేమో తెలిసికొనఁగల శక్తినొసంగుము. అట్లైన అవిద్యనువీడి విద్యనార్జింప ప్రయత్నింపగలను. సత్కర్మలుచేయగలను.

23. వివరణము:-

భృత్యాదులను ప్రేరేపించుశక్తిని "ప్రసూః" అందురు. రాజులు, ధనవంతులు మున్నగువారిచెంతను భృత్యులుందురు. వారుచేయు సత్కర్మల దుష్కర్మల ఫలమువారి యజమానులను సైతము చెందును. కాన భృత్యాదులను తన యదుపులోనిడికొని దుష్కర్మలుచేయనీయక వారిచే సత్కర్మ చేయింపవలెను. అందుచే వారిని మంచిపనులుచేయు ప్రేరేపించుశక్తిని నాకొసంగుడు. ప్రసూః = అనగా ప్రకృష్టమైన జన్మ ధ్రువమార్కండేయాదుల వలె ప్రకృష్టమైన జన్మను నాకు చేకూర్పుడు.

విష్ణుసూరి:-

ప్రసూః అనగామాయ. "యా, మా, సా, మా, యా" అనెడి వ్యుత్పత్తిచే జీవులను రక్షించెడి శక్తిని మాయ అందురు అదియే మూలప్రకృతియైన ఆదిశక్తి అయెను నాపట్ల అనుకూలముగా నుండునట్లుచేయుము.

23. వివరణము:—

ఎద్దులు, దున్నలు, నాగళ్ళు మున్నగునవి కృషికి వ్యవసాయమునకు ఉపయోగపడును. వానినే గో+లాంగుల+ఆదులు అందురు. వానినే సీరము అందురు. వాని సంపదను నాకు చేకూర్పుడు. సీర అనగా సూర్యుడు.

"ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్" అను సూక్తిచే ఆరోగ్యదాత సూర్యుడు అని తెలియుచున్నది. అతడే ఆహారమున కుపయోగపడు సస్యములను వృద్ధి చేయువాడు కావున సీరమును అనగా సూర్యుని నాపట్ల దయావంతునిగా గావింపుడు.

విష్ణుసూరి:-

అవిద్యఅననేమి? మాయ అననేమి? అని విచారించి తెలిసికొనుటకు సాధనము శాస్త్రము. దానినే సీరము అందురు మాయా విద్యావిచారసాధన మైన శాస్త్రము నాయొక్క బుద్ధికి గోచరమగునట్లుచేయుము.

24. వివరణము:—

మాయా విద్యలను తెలియుచేయు శాస్త్రజ్ఞానము కలుగకుండకొన్ని ప్రతిబంధములు (అడ్డు) జీవులకు కల్గును అవి తొలగుటయే లయము. శాస్త్ర జ్ఞాన ప్రతిబంధకనాశమనెడి లయమును నాకు జేకూర్పుడు. అట్లైనచో నేను జ్ఞానవంతుడనై భగవంతుని చేరుగల్గుదును.

విష్ణుసూరి:-

లయము అనగా మనస్సును బ్రహ్మపదార్థమునందు లీనముచేయుట. అది ముక్తిసాధనము. కాన నాకు మనోలయమును చేకూర్పుము.

"ఋతంచమే మృతంచమే యక్ష్మంచమే నామయచ్చమే"

అర్థము:-

సా. భా:— ఋతంచ = యజ్ఞాదికర్మను, అమృతంచ = యజ్ఞాదికర్మ ఫలమును, అయక్ష్మంచ = క్షయ మున్నగు మహావ్యాధులు లేకుండుటను, అనామయచ్చ = జ్వరము మున్నగు చిన్నవ్యాధులు లేకుండుటను, మే = నాకు ఒసంగుడు.

25 వివరణము:—

యజ్ఞాదికర్మలకు ఋతమనిపేరు. యజ్ఞము దేవప్రీతికరము ఋతమునుచేసినచో ఇంద్రాదులు ప్రీతులై, భూలోకవాసులకు మేలుచేయుదురు. కాన నాచే ఋతమును చేయింపుడు. ఋతము అనగా నిజము. నిజము పల్కుటచే హరిశ్చంద్రుడు శాశ్వత ప్రతిష్ఠనుబొందెను. కావున నాచే ఋతమును పల్కించి, నాకు శాశ్వత ప్రతిష్ఠను జేకూర్చుడు.

విజ్ఞప్తి:-

క్రమముక్తిని ఋతమందురు సత్కర్మలుచేసినవారు నిర్మలమనస్కులై జ్ఞానముపొంది, తద్ద్వారా ముక్తినిపొందుదురు. నాకును అట్టి క్రమముక్తిని జేకూర్పుము.

26. వివరణము:—

యజ్ఞాదికర్మలు చేయుటచే లభించు స్వర్గఫలమును అమృతమందురు అట్టి అమృతమును నాకు జేకూర్పుడు. అమృతము అనగా మోక్షము. అది జ్ఞానముచే లభించును. కావున దేవులారా! నాకు జ్ఞానము కల్గించి, అమృతము లభించునట్లుచేయుడు.

విష్ణుసూరి:

సద్యోముక్తిని అమృతమందురు. కావున దేవా! నాకు వేగముగా అమృతము లభింపజేయుము.

27. వివరణము:—

రాజయక్ష్మ అనగా క్షయవ్యాధి అది ప్రబలమైనరోగము. అట్టిరోగములే జలోదరాదులు. అట్టి వ్యాధులులేకుండయుండుటయే అయక్ష్మ కావున నాకు అయక్ష్మను చేకూర్చుడు రాజు అనగా చంద్రుడు. అతడు ప్రతిప్రాణిలో ప్రాణాదిరూపముననూ, మనోరూపముననుగలడు. రాజుయొక్క (చంద్రుని యొక్క) దయలేకున్నచో ఊపిరితిత్తులకుచెందిన జబ్బులు, మనస్సునకు చెందిన వ్యాధులును సంభవించును. రాజకిరణములు ప్రసరింపకున్నచో, సస్యములుపొల్లు అగును ఓషధులుపెఱుగకుండును. జీవులకు అహారాదులు లభింపవు కావున నాకు అయక్ష్మను జేకూర్చుడు.

విష్ణుసూరి:—

యావజ్జీవము శరీరమునకు స్వాస్థ్యము కల్గుటయు అయక్ష్మయే. దానిని నాకు ఒసంగుము.

28. వివరణము:—

గ్రహములన్నియును అగ్నావిష్ణు స్వరూపములే. వాని దయలేకున్నచో జ్వరములు మున్నగు అల్పవ్యాధులు కల్గును. అవిలేకుండుటయే (న+అమయత్) అనామయత్వము దానిని నాకు చేకూర్చుడు..

విష్ణుసూరి:-

క్షుద్రరోగములు లేకుండుటయే అనామయత్వము దానిని నాకు ఒసంగుము.

7671

"జీవాతుశ్చమే దీర్ఘాయుత్వంచమేఽన మిత్రంచమేఽభయంచమే"

**అర్థము:-**

సా. భా:- జీవాతుః = జీవనకారణమైన వ్యాధి పరిహారకమైన ఔషధమును, దీర్ఘాయుత్వం = అపమృత్యువులేకుండుటను. అనమిత్రం = శత్రువులు లేకుండుటను, అభయంచ = భయములేకుండుటను, మే = నాకు ఒసంగుడు.

29 వివరణము:—

"జీవాతుర్జీవనౌషధమ్" అనెడి అమర సూక్తిచే, జీవితమునొసగుఔషధమును జీవాతువు అందురు. క్షణక్షణమునకు క్షీణించు శరీరముకలవారు జీవులు, వారిని నశింపజేయు వ్యాధులను నిర్మూలించుచు వారి జీవనమునకు కారణమైన జీవాతువును నాకొసంగుడు. నేనును జీవులలోని వాడనేకదా!

**విష్ణుసూరి:—**

దీర్ఘాయుష్షుకలవారే పెక్కు సత్కార్యములుచేయుగలరు. కాన నాకు దీర్ఘాయుస్సు నొసంగు ఔషధమును ఒసంగుము.

30. వివరణము:—

"అపమృత్యుమపక్షుదమ్" అను మంత్రమును జపించినచో జీవులను నశింపచేయు అపమృత్యువుతొలగును. తలవని తలంపుగావచ్చుమృత్యువునే అపమృత్యువందురు. అది తొలంగినచో దీర్ఘాయుత్వము లభించును.

"జీవన్ భద్రాణి పశ్యతి" అను సూక్తిచే దీర్ఘాయుష్కుడు సత్కర్మల నాచరించి భద్రములను బొందుననని తెలియుచున్నది. కాన దేవులారా! మీ నామ స్మరణకనుకూలమగు దీర్ఘాయుత్వమును నా కొసంగుడు.

"శతం జీవశరదో వర్ధమానః" అను మంత్రము ఈ విషయమునే తెల్పును.

విష్ణుసూరి:— విష్ణుసూరియు పై విషయమునే చెప్పెను.

31. వివరణము:—

మిత్రులుకానివారు అమిత్రులు. అనగా శత్రువులు. వారు లేకుండుటయే అనమిత్రము. జీవనమున బాహ్యశత్రువులెందరో గలరు. మానవులేకాదు. జంతువులు, పక్షులు, క్రిమికీటకాదులు, విరుద్ధాహారపానీయములు అన్నియును అమిత్రములే. వారివలన మానవునకు నాశముచేకూరును. కాన నన్ను అనమిత్రునిగా జేయుడు.

విష్ణుసూరి:-

వెలికిగానరాని శత్రువులు కామక్రోధలోభ మోహమదమాత్సర్యములు వీనివలననే జీవులకు అమిత్రులేర్పడుదురు. అవిలేనివాడు కాన ధర్మరాజు అజాతశత్రువువాయెను. కావున నన్నును కామక్రోధాది శత్రుహీనునిగా జేయుము.

32. వివరణము:-

భీతుడైన మానవుడు వీపనినిచేయజాలడు. కాన నన్ను అభయునిగా జేయుడు.

విష్ణుసూరి:—

సన్మార్గమున ప్రవర్తించుటయే శుభము అదియే అభయము. కాననన్ను సన్మార్గమున సంచరింపజేసి, నాకు అభయము నొసంగుము. విభీషణుడు, మార్కండేయుడు మున్నగువారు దైవదయచేతనేకదా! నిర్భయులైరి.

*"సుగంచమే శయనంచమే సూషాచమే సుదినంచమే"*

అర్థము:-

సా. భా:- సుగం = శోభనమైన గమనమును, శయనం = శయ్య, తలగడమున్నగు సంపదను. సూషా = స్నానాదులచే ప్రకాశించుప్రాతః కాలమును, సుదినంచ = యజ్ఞదానాధ్యయనాదులతోగూడిన సంపూర్ణదినమును, మే = నాకు, ఒసంగుడు.

33 వివరణము:—

అందఱును అంగీకరించుపనినిచేయుటనే సుగము అందుచే అదియే శోభనమైన గమనము. మానవుడు ఏ పనిచేసినను దానిని అందఱును. అంగీకరించినపుడే వానికి సంఘమున గౌరవముకల్గును. కావున నాకు సుగమును ఒసంగుడు భూః, భువః, సువః, అను వ్యాహృతులలో మూడవది సువస్సు ఇవి వరుసగా సత్, చిత్, ఆనందములను సూచించును. సువస్సు యొక్క క్లుప్తరూపమే "సు" అనునది. అదియే ఆనందము. మోక్షము దానిని చేరుటయే సుగము. దానిని నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:—

సన్మార్గము అనగా సత్తునకు చెందినమార్గము పరమాత్మను జేరుత్రోవ అందు ప్రవర్తించుటయే సుగము. ఆలోచింపగా జీవన్ముక్తునకు పాపాది సంబంధముండదు. అయినను లోకప్రవృత్తికై వానికిని సన్మార్గప్రవృత్తి న్యాయమే. దానిని నాకు ఒసంగుము.

34. వివరణము:—

లౌకిక జీవనమున సుఖముచేకూర్చునవి, శయ్యతలగడ మున్నగునవి. అవి సంపన్నునకేయుండును. కాన నాకు శయనమును ఒసంగుడు. విష్ణువు శేషశాయికదా! భక్తులు శేషునివలె భగవంతుని చెంతనుండుటకు ప్రయత్నింతురు. ఉందురు. అదియే శేషశేషిభావము. భక్తుడనగు నాకు భగవంతునికి శయనముగాచేసి సాన్నిధ్యముక్తిని జేకూర్పుడు.

విష్ణుసూరి:-

శయనమనగా స్వరూపావస్థానము. స్వ = అనగా పరమాత్మ. ఆతని రూపముతో నుండుట సారూప్యముక్తి దానిని నాకు ఒసంగుము.

35. వివరణము:—

సు + ఉషా = సూషా. అనగా శోభనమైన ప్రాతఃకాలము. ప్రాతఃకాలముననేకాదు; సంధ్యాసమయములందు మందేహాది రాక్షసులు అడ్డగా

వచ్చి, సూర్యరశ్మిలోకములపై ప్రసరింపనీయరు ఆ సమయమునందు, శ్రోత్రియులు స్నానసంధ్యావందనాదులు ఆచరించి, అర్ఘ్యము' డిచెదరు. ఆజలము వజ్రాయుధమై రక్కసుల యడ్డంకులను తొలగించును అపుడు సూర్యరశ్మి అంతటను ప్రసరించును అందుచే చేతనాచేతనములు చక్కగా నుండును అను విషయము

"గాయత్రియా భిమన్త్రితే నాంభసా శామ్యన్తి— — — —
ఆపోవజ్రీ భూత్వాతాని రక్షాంసి, మన్దేహారుణేద్వీపే ప్రక్షిపన్తి"
అను మంత్రమువలన తెలియుచున్నది. కావున నాకాశక్తిని ఒసంగి సూష ప్రాప్తించునట్లు గావింపుడు.

విష్ణుసూరి.—

దుర్ముఖ దర్శనములేకుండుటయే సూషయగును. దుర్ముఖ దర్శనమైనచో, క్రోధమావర్భవించి తప్పుపనులుచేయుటకు అవకాశమేర్పడును కాన నాకు దుర్ముఖులు కాన రాకుండుటయను సూషను జేకూర్పుము.

36 వివరణము:-

సుదిన మనగా యజ్ఞయాగాదులతోకూడిన సంపూర్ణదినము విజ్ఞానులు ఇంద్రాదులను పూజించి, వారిచే లోకమునకు ఉపకారము చేకూర్చుటకై యజ్ఞయాగాదులనుచేయుదురు కాన నాకును యజ్ఞాదులను ఆచరింపదగు సుదినమును చేకూర్పుడు

విష్ణుసూరి:-

ఏరోజున అనిష్టములైన వార్తలు మున్నగునవి చెవిని పడవో ఆరోజును సుదినమందురు. "నాశ్లీలం కీర్తయేత్, నాశుభం శృణుయాత్" అనెడి ఆర్యోక్తిచే అశ్లీలములను (వినరానిమాటలను) ఆడరాదు అనియు, అశుభములను వినరాదనియును తెలియుచున్నది. కావున నాకు సుదినమును చేకూర్పుము

ఈ యనువాకమున 36 తత్వములనుగూర్చి చెప్పబడెను, ఇవి శరీరమునకు చెందినవి.

—: తృతీయానువాకము సమాప్తము :—

## -: చతుర్థానువాకము :-

'ఊర్క్చమే సూనృతాచమే పయశ్చమే రసశ్చమే'

**అర్థము:-**

సా. భా:- ఊర్క్చ = అన్నసామాన్యమును, సూనృతా = ప్రియ వచనమును, పయః = అన్నవిశేషములను, వానిలో చేరినపాలను, రసశ్చ = అన్నవిశేషములందు సారమును, మే = నాకు, ఒసంగుడు.

### 1. వివరణము:-

సామాన్యమగు అన్నమును ఊర్క్ అందురు. ప్రతిప్రాణికిని సామాన్యముగా జీవనమునకు అన్నము అవసరము అది పశుపక్ష్యాదులకును, మానవులకును విభిన్నముగా ఉండునుగదా! అన్నమేకదా శరీర పోషణకు ముఖ్యము. శరీరమేకదా ధర్మసాధనము కావున నాకు శరీరపుష్టినొసంగు అన్నమును అనగా పండ్లు, కాయలు, పాలు, ఆహారము మున్నగువానిని ఒసంగుడు.

"అన్నం బ్రహ్మేతి విజానాత్" అను శ్రుతిచే అన్నమనగా బ్రహ్మయని తెలియును. ఆబ్రహ్మను అనగా బ్రహ్మసాక్షాత్కారమును నాకు ఒసగుడు.

విష్ణుసూరి:-

ఔషధ్యాదులనుండి జనించిన రసము బలహేతువు. అదియే కషాయము దానిని ఊర్క్ అందురు. "బలం బలవతాంచాహమ్" అను గీతాసూక్తిలో చెప్పినట్లు బలము భగవత్స్వరూపము అట్టి బలమునకు మూలకారణము ఊర్క్ = అన్నము. అది బ్రహ్మస్వరూపము కాన బలము నొసంగును, దానిని నాకొసంగుము.

2 వివరణము:—

ప్రియోక్తిని సూనృతమందురు. ప్రియోక్తిచేతనే ప్రజలందరు ప్రేమింతురు. కాన నాకు సూనృతమునొసంగుడు. సూనృతవాక్కుచేతనేకదా హరిశ్చంద్రుడు జగత్ప్రసిద్ధుడాయెను.

"అనుద్వేగకరం వాక్యం సత్యంప్రియహితంచయత్।"
అను గీతాసూక్తిచే సత్యమైనప్రియహితవచనమాడుటయే వాఙ్మయతపస్సు అని తెలియుచున్నది. కావున నాకు సూనృతవాక్కు నొసంగుడు.

విష్ణుసూరి:-

లోక వ్యవహారమునందును యథార్థభాషణమునే సూనృత మందురు. దానిచేతనే లోకమున మర్యాద లభించును. కావున దానిని నాకొసంగుము.

3. వివరణము:—

గోమహిషాదుల క్షీరమును పయస్సు అందురు. పాలు ఆహారము. అవి యజ్ఞాదులలో హోమ కార్యమునకు ఉపయోగపడును. పుష్టినొసగును పయః అనగా నీరు. ఇదియును ఆహారమే. స్నానాదులకును అవసరమే. పుణ్య నదీ జలము పవిత్రముచేయునుకూడ కాన నాకు పయస్సును ఒసంగుడు.

విష్ణుసూరి:—

"పయ — గతౌ" అను ధాతువునుండి యేర్పడుటచే పయస్సు అనగా అంతటకనుబోవునది. పురుషశక్తిమాయ. అది తనచే సృష్టించబడినదై బ్రహ్మాండమునకు బోయి అంతటను వివిధరూపముల వ్యాపించినది. అది జల క్షీరరూపిణియై ఆహారముగ నుపయోగపడును. కాన పయస్సును నాకు ఒసంగుము.

4. వివరణము:-

జలక్షీరములందలి సారమును రసమందురు. అది శరీరమునకు శక్తి నొసగును, కాన దానిని నాకొసంగుడు. అదియే దంపతులలో ఆనంద రూపము నను, ప్రేమరూపముననున్నది. కాన దానిని నాకొసంగి, ఆస్వాదింపనీయుడు

విష్ణుసూరి —

చెఱుకు మున్నగు వానియందలి ద్రవమును రసము అందురు. అది మధురము కాన పుష్టినొసంగును. ఆ మాధుర్యము ప్రకృతిశక్తి కాన దానిని నాకొసంగుము.

"ఘృతంచమే మధుచమే సగ్ధిశ్చమే సపీతిశ్చమే"

అర్థము-

సా. భా:- ఘృతంచ = ఆవునేయియును, మధుచ = పూదేనెయును, సగ్ధిశ్చ = బంధువులతోడి భోజనమును, సపీతిశ్చ = సహపానమును. మే = నాకు, ఒసంగుడు.

5. వివరణము:—

ఘృతమనగా నేయి. నేతులలో ఆవునేయి శ్రేష్ఠము. దానిని హవ్య కవ్యములకు ఉపయోగింతురు. అది శరీరమునకు పుష్టినొసగి రక్షించును.

"ఘృణ = రక్షణదీప్త్యోః" అను ధాతువునుండియేర్పడిన ఘృత పదమునకు, రక్షణమొసగునది, దీప్తిని (కాంతిని) ఒసగునదియనియు నర్థము కలదు. కాన ఘృతమును నాకొసంగుడు.

విష్ణుసూరి:—

"తె అస్మైసర్వేఘృతమాతపన్తి" అనెడి అరుణమంత్రములో, సూర్య కిరణములచె లభించు జీవనమునకు ఘృతమని సంజ్ఞయున్నట్లు తెలియచున్నది అట్టి ఘృతమును నాకొసంగుము. "ఘృతం పీత్వా మధుచారుగవ్యం" అను మంత్రముచే గోఘృతము మధువు, రుచికరము. అది పితపుత్రునివలె రక్షించును దానిని గైకొని అగ్నిమనకు ఘృతమును పుష్టిని ఒసంగును; అని తెలియుచున్నది. కాన నాకు ఘృతము నొసంగుము.

6. వివరణము:—

"మాద్యన్తే ఆనేనేతి మధు" అను వ్యుత్పత్తిచే పట్టులోనితేనె త్రాగిన వారికి ఆనందమును మత్తును అది ఒసంగునని తెలియుచున్నది. "మన = జ్ఞానే" అను ధాతువునుండి యేర్పడిన మధుపదమునకు జ్ఞానమని యర్థము. జ్ఞానము తేనెవలె మహానందమొసంగును. మధువు అనగా చైత్రమాసము అది మాసములలో మొదటిది. దానితోడనే వసంతఋతువు ఆరంభమగును. అందు విష్ణు విభూతిగలదు అందుచే ఆ నెలలో సత్కార్యములుచేయుదురు. కాన మధుపదముచే తెలియు విషయములను నాకొసంగుడు.

విష్ణుసూరి:—

"మధువాతా ఋతాయతే మధుక్షరంతిసింధవః మధుద్యౌరస్తునఃపితా" అను శ్రుతివలన వాయువు, సింధువులు (సముద్రములు), ఓషధులు, రాత్రి, ఉషస్సు, గోవు, వనస్పతి, సూర్యుడు, మున్నగునవి ఒసంగెడి శక్తిని మధువు అందురని తెలియుచున్నది కావున అట్టి మధువును నాకొసంగుము.

వివరణము + విష్ణుసూరి:—

బంధువులతోడి భోజనమును సగ్ధియందురు. దానిని నాకుజేకూర్పుడు "బంధురాత్మాత్మనస్తస్య అను గీతాసూక్తిచే తన ఆత్మయే తనకు బంధువని

తెలియుచున్నది. తన ఆత్మ (దేహము) ఆరోగ్యముగానున్నప్పుడే తనకది బంధువగును. ఆరోగ్యములేకున్నచో తన ఆత్మతనకు శత్రువగును కాన ఆరోగ్యకరమై, ఆత్మానుకూలమైన భోజనమును నాకొసంగుము.

7. వివరణము:—

భార్యాపుత్రులతోడను, బంధువులతోడనుకూడి సమానముగా పానము చేయుటను "సపీతి" అందురు. దానిని నాకొసంగుము.

విష్ణుసూరి:-

యోగి, సమాధిస్థితిలోనున్నపుడు, తన కుండలినీశక్తిని యోగ సాధనచే షట్చక్రములు దాటించి, సహస్రారమునకు కొనిపోయి, దానితో సమానముగా కూడను అమృతపానము చేయును. దానినే సపీతియందురు. ఆ సపీతిని నాకు జేకూర్పుము.

"కృషిశ్చమే వృష్టిశ్చమే జైత్రంచమ ఔద్భిద్యంచమే"

**అర్థము:-**

సా. భా:- కృషిశ్చ = అన్నమునకు హేతువైన వ్యవసాయమును, వృష్టిశ్చ = వర్షమును, జైత్రం = జయస్వభావమును, ఔద్భిద్యంచ = భూమిని దొలుచుకొని జన్మించు, చెట్టుపొదలుమున్నగు వానిని, మే = నాకు, ఒసంగుము

8 వివరణము:—

సకల జీవుల జీవనమునకు అవసరమగు ఆహారము వ్యవసాయముపై ఆధారపడియున్నది. కావున కృషిని అనగా వ్యవసాయమును నాకొసంగుడు. కృషియనగా ప్రయత్నము. దానినే ఉద్యోగము అందురు.

"ఉద్యోగినం పురుష సింహముపైతి లక్ష్మీః; కృషితోనాస్తి దుర్భిక్షమ్" అను సూక్తులచే కృషిచేసినవానికి లక్ష్మిప్రాప్తించును; దుర్భిక్షముండదు; అని తెలియుచున్నది. కాన నాకు కృషినొసంగుము.

విష్ణుసూరి:—

పొలములు, పూలతోటలు మున్నగునవి సమృద్ధిగానుండుటయే కృషి. కృషికలవాడు తనతోఁబాటు బీదలను, పశుపక్ష్యాదులను సైతము పోషింప గలడు. కాన నాకు కృషినొసంగుము.

9. వివరణము:—

వృష్టియనగా వర్షము. "పర్జన్యాదన్న సంభవః,యజ్ఞాద్భవతి పర్జన్యః" అను గీతాసూక్తిచే ప్రతిమానవుడు యజ్ఞమునారాధించిన పర్జన్యుడు సంభవించి, అన్నసంభవహేతువైన వర్షమునొసంగును. కాన నాచే యజ్ఞారాధనము చేయించి, పర్జన్యదయనొందునట్లును, తన్మూలమున నాకు వృష్టి లభించునట్లుచేయుడు. సకాలవృష్టి అవసరముకాని, అతివృష్టి, అనావృష్టియును నష్టదాయకములు. కాన సకాలవృష్టిని నాకొసంగుడు.

విష్ణుసూరి:-

క్షేత్రారామాదులు చక్కగా పెరుగుటకువీలుగా, యథాకాలజీవనము నొసంగుము

10. వివరణము:-

జయశీలమును జైత్రమందురు, "సమానానాం ఉత్తశ్లోకోభవతు" అను ఆర్యోక్తిచే తనతోటివారిలో తానుత్తమ చరిత్రుడు కావలెను. కావున దేవులారా! నాకు లౌకిక వ్యవహారము లందెల్ల జయముచేకూర్పుడు. సుక్షేత్రమువలె నన్నుత్తముని గావింపుడు.

విష్ణుసూరి:—

సుర, మాంసము మున్నగునవి శరీరమునకు క్రొవ్వును, పుష్టిని ఒసంగును. అట్టి శరీరముగలవారు యుద్ధాదులలో జయసామర్థ్యమునొందుదురు. రాక్షసులు ఇట్లు జయముపొందిరి. కావున నాకు జైత్రమును జేకూర్పుము విక్రమవంతుడైన అవశ్యము సురాదుల నపేక్షించును. అవి శరీరమున కుద్రేకమును, ఉత్సాహమును జేకూర్చును. బ్రహ్మవేత్తలైన జనకాదులును పైవిధముగనే జయముపొందిరి. అని తెలియుచున్నది.

11. వివరణము:—

భూమిలో పాతిన విత్తనములు మొలకెత్తి భూమిని దొల్చుకొని పైకి వచ్చును. అవియే చెట్లు, లతలు, పొదలు మున్నగునవి అందుచే వానికి ఉద్భిదములని పేరుకలిగెను. అవియే మనకు ఫలములను, కూరలను, ఆహారమును, పూవులను ఒసంగును. అవి లేకున్నచో జీవులకు జీవనమే యుండదు. కావున జీవుడనగు నాకు ఔద్భిద్యమును ఒసంగుము.

విష్ణుసూరి:—

తృణగుల్మలతాదులు, మనకు క్షీరమునొసంగు, గవాదులకును, మన భారమును మోయుచు ప్రయాణసాధనములుగానున్న అశ్వాదులకును, ఆహారముగా ఉపయోగపడు మేకలు మున్నగువానికిని, ఆహారమునొసంగును. అందుచే నాకు ఔద్భిద్యమునొసంగుము.

"రయిశ్చమే రాయశ్చమే పుష్టంచమే పుష్టిశ్చమే"

అర్థము-

సా. భా:- రయిశ్చ = సువర్ణమును, రాయశ్చ = మణులు, ముత్యములు మున్నగువానిని, పుష్టంచ = పూర్వమే చెప్పబడిన సువర్ణముయొక్క సమృద్ధిని, పుష్టిశ్చ = శరీరపోషణమును, మే = నాకు, ఒసంగుము.

12. వివరణము:—

రయి అనగా సువర్ణమును, శివుని రేతస్సు. అది మహత్తరము. మహామూల్యము. దానిచే జీవులకు సమస్తము లభించును. "సర్వేజనాః కాంచనమాశ్రయన్తే" అందుచే సకల జనులును సువర్ణమునే ఆశ్రయింతురు. కాన దానిని నాకొసంగుడు సు + వర్ణము = సువర్ణము. అనగా చక్కని సువర్ణ

ఛ్ఛాయను శరీరమునకు ఒసంగుడు వేదశాస్త్రాభ్యాసానుకూలమగు ఉత్తమ జాతిని ఒసంగుడు. లేకున్నవానిని స్పష్టగా ఉచ్చరించి పలుకలేడు. సువర్ణము అనగా శోభనమగు అక్షరములుగలవేదమును నాకొసంగుడు. అదియే ఉత్తమ ధనము.

విష్ణుసూరి:—

ధనవంతులకు లక్షలకొలది ధనముఉండును. అట్టి ధనమును నాకును ఒసంగుడు.

13. వివరణము:—

మణులు, ముత్యాలు మున్నగువానిని రాయమందురు. నవరత్నము లును, ముత్యములును ధరించినవారి శరీరములందలిరోగములను,నశింపజేసి, ఆరోగ్యమునుజేకూర్చును. అందు ఆయా ప్రధానదేవతల శక్తులుండును. కాన రాయమును నాకొసంగుడు. రాయము అనగా గమనము. దేవతలకుగల కామ గమనము. అది "ఉపానువాక్యాగ్ని" నారాధించుటచేలభించును. దానిని నాకొసంగుడు.

విష్ణుసూరి:-

ఛత్రచామరాది సంపదను రాయము అందురు. అవి దేవతలకును, రాజులకును ఉండును. అట్టి రాయమును నాకు ఒసంగుము.

14. వివరణము:—

పుష్టము అనగా అతి సమృద్ధి ఇంతకుమున్నుచెప్పిన సువర్ణముచే మానవులకు అతి సమృద్ధిలభించును. దానిని నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:—

పుష్టము అనగా భార్యాపుత్రాదులు. వారు యజమానిచే పోషింప బడుదురు. "పీవర్యస్యజాయాపీవానః పుత్రాఅకృశాసోఅస్య"

అను శ్రుతిలో పోషింపబడు భార్యాపుత్రాదులు పుష్టులు అని తెలియుచున్నది వారియందుగల పుష్టినే నా శరీరమునకు లభించునట్లుచేయుము.

15. వివరణము:—

శరీరము ఆరోగ్యవంతముగా నుండుటను పుష్టి యందురు. అదియే శరీరపోషము. ఆరోగ్యమేకదా మహాభాగ్యము. దానిని నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:-

నశించు స్వభావము కలదికాన దేహము శరీరమాయెను. అది పుష్టిగా నున్నచో అన్నివనులను చేయగలరు. దానిని నాకొసంగుము.

"విభుచమే ప్రభుచమే బహుచమే భూయశ్చమే"

అర్థము:-

సా. భా:- ఉత్తరోత్తరము అభివృద్ధిని సూచించు వాక్యములు, వీటును తారతమ్యముతో చూడదగినవి. వానిలో బాగుగా పెరిగినవి, అల్పములును గలవు. విభు = విభువును, ప్రభు = ప్రభువును, బహు = బహు అను దానిని, భూయశ్చ = భూయః అను దానిని, మే = నాకు, ఒసంగుడు.

16. వివరణము:—

విభుపదమునకు, శక్తిమంతుడు, అధికారవంతుడు, ఈథర్ అను వాయువు, ఆకాశము, కాలము, త్రిమూర్తులు అను నర్థములుగలవు. ఓ దేవులారా! ఆహారధాన్యాలలో ఒకటగు విభువునొసంగుడు. శక్తిమంతుడుగా, అధికారవంతుడుగా, నన్నుతయారుచేయుడు ఆకాశగమనమున కుపయోగపడు ఈథర్ వాయువును ఒసంగుడు.

విష్ణుసూరి:-

అమాత్యసంపత్తిని విభువు అందురు. కాన నాకు అమాత్యులున్నట్లు కావింపుడు.

17. వివరణము:—

ప్రభు శబ్దముచే తెలియు ధ్యానవిశేషమును నాకొసంగుడు. అంతేకాదు ప్రభుశబ్దముచే బ్రహ్మవిష్ణుమహేశ్వరులు చెప్పఁబడుదురు. వారిలోని శక్తులను నాకొసగితిరేని క్రొత్తవస్తువులు సృష్టించి, సకలవస్తువులను రక్షించి, శిక్షింపగలను అందులకుఁదగిన శక్తినికూడా ప్రభువందురు. దానిని నాకు ఒసంగుడు

విష్ణుసూరి:-

స్వయముగా పరిపాలించుస్వామిని ప్రభువు అందురు. నాకు అట్టి స్వామిత్వమును ఒసంగుము.

18. వివరణము:-

బహుశబ్దముచే తెలియు ధాన్యవిశేషమును నాకొసంగుడు. బహు అనగా ఎక్కువ. నన్ను అన్ని విషయములందును ఎక్కువగా వానిగాఁజేయుడు.

విష్ణుసూరి: —

స్నేహితులు బహుళముగా నుండుటను బహు అందురు.
"అఘమువలన మరల్చు, హితార్థకలితు।
జేయుగోప్యంబుదాచు పోషించు గుణము।
విడువడాపన్నులేవడి వేళనిచ్చు।
మిత్రుడీ లక్షణంబుల మెలగుచుండు॥"

స్నేహితుడు, తనమిత్రుని పాపమునుండి మరల్చి, వానికి మేలుచేయును. వానియందలి గోప్యవిషయమును, దోషమును మఱుగుపఱచి, గుణమును వ్యక్తముచేయును. కష్టకాలమున విడువడు. కాన మిత్రుడు ముఖ్యము అట్టి మిత్రులు ఎక్కువగా నుండునట్లుచేయుము.

19. వివరణము:—

భూయశబ్దముచే తెలియుధాన్యమును నాకు ఒసంగుడు. చాలప్రధాను డగుటను భూయఃఅందురు. అట్టి ప్రాధాన్యమును నాకొసంగుడు.

విష్ణుసూరి:-

కోశము (ధనాగారము) బహుళముగా నుండుటను భూయః అందురు. కాన నాకోశమును ధనసంపూర్ణముకావింపుము.

"పూర్ణంచమే పూర్ణతరంచమే క్షితిశ్చమే కూయవాశ్చమే"

**అర్థము:-**

సా. భా:- పూర్ణంచ = పూర్ణమును, పూర్ణతరంచ = పూర్ణతరమును, అక్షితిశ్చ = అక్షితిని, కూయవాశ్చ = కుత్సితములైన యవలను, మే = నాకు ఒసంగుడు.

20 వివరణము:—

పూర్ణమనెడి ధాన్య విశేషమును ఓసంగుడు.

పూర్ణమనగానిండినది. ప్రపంచమంతటను, నాకీర్తిప్రతిష్ఠలు నిండు నట్లుగావింపుడు. నాయజ్ఞయాగాది కర్మలన్నియును పూర్తియగునట్లు గావింపుడు. "పూర్ణమిదం పూర్ణమదః" అను సూక్తిలో చెప్పబడినట్లు జీవుని పూర్ణమందురు జీవుడనైన నాకు జ్ఞానము కల్గించి, నాజీవత్వమును పూర్ణము చే (

విష్ణుసూరి:—

పూర్ణము అనగా రాష్ట్రము. ప్రపంచభాగమునేకాక ప్రపంచమంతటిని రాష్ట్రము అందురు. అదియే అశ్వత్థము. దానిని నాకు ఒసంగుము. నాయధీన మున నుండునట్లు కావింపుము.

21. వివరణము:-

పూర్ణతరమనబడు ధాన్యవిశేషమును ఒసంగుడు. పూర్ణతరమనగా మిక్కిలి నిండినది. అనగా నా ప్రతిష్ఠ మిక్కిలి గొప్పదిగా నున్నట్లుకావింపుడు "పూర్ణమిదం పూర్ణముదః" అను సూక్తిలో, జీవుడును, పరమాత్మయును పూర్ణపదముచే చెప్పబడిరి. పూర్ణమనగా జీవుడు. పూర్ణతరమనగా పరమాత్మ నాకు పూర్ణతరుడైనపరమాత్మయొక్క సాక్షాత్కారము లభించునట్లుకావింపుడు.

విష్ణుసూరి—

పూర్ణతరము అనగా దుర్గబాహుళ్యము. పూర్ణమైన రాష్ట్రమును, దుర్గములతో బహుళముగా నిండునట్లుగావించి, శత్రుభయములేకుండ కాపాడుము.

22. వివరణము:—

అక్షీతిపదముచే తెలియు ధాన్యమును నాకు ఒసంగుడు. క్షితికానిది అక్షితి. అనగా భూమి కానిది స్వర్గాదికము. దానిని నాకొసంగుడు. అంతేకాదు క్షితిపైలేనిది అక్షితి. క్షితిలోలేనిదానిని, జ్యోతిర్మయలోకములలో నున్న దానిని నాకొసంగుడు.

విష్ణుసూరి:-

సైన్యసంపత్తిని అక్షితి అందురు. దానిని నాకొసంగుడు. "విభు" అను పదము మొదలు, "అక్షితి" పదము చివరవరకునుగల ఏడు పదములలో రాజ్యాంగములు చెప్పబడినవి. (1) స్వామి, (2) అమాత్యుడు, (3) సుహృత్తు (4) కోశము, (5) రాష్ట్రము, (6) దుర్గము, (7) బలము -ఈ ఏడు నురాజ్యాంగములు. ఇవి పైన చెప్పిన పదములచే చెప్పబడెను. కావున మహాదేవా! నన్ను రాజుగాచేసి, రాజ్యాంగములను నాకు జేకూర్పుము.

23. వివరణము:—

కుత్సితములైన యవలను బార్లీ మున్నగు ధాన్యమును యవము అందురు. యవలు జ్వరాదిరోగములు ప్రాప్తించునపుడుతప్ప, సామాన్యముగా ఆహారమునకు పనికిరావు. అందుచే కుత్సితములాయెను. యవలను అన్ని రోగములకును వాడుదురు. యవల జావ శరీరస్థ మలమును మూత్రకోశము ద్వారా బైటికినెట్టును. కావున వానిని నాకొసంగుడు.

విష్ణుసూరి:—

సూక్ష్మయవలుగల అరణ్యములందుండు వానిని కూయవలందురు. కూయవలు పిండిని జీవులకు పుష్టికల్గుటకుపయోగించెదరు. కాన వానిని నాకు ఒసంగుము.

"అన్నంచమే క్షుచ్చమే వ్రీహయశ్చమే యవాశ్చమే"

**అర్థము:-**

సా.భా. అన్నంచ = ఆహారమును, అక్షుచ్చ = అన్నముచే ఆకలిబాధను పోగొట్టుటను, వ్రీహయశ్చ = ప్రసిద్ధములైన, యవలు, మాషములు (మినుగులు), తిలలు, ముద్గములు (పెసలు) మున్నగు ధాన్యములను, యవాశ్చ = బార్లీలను, మే = నాకు, ఒసంగుడు.

24. వివరణము:—

అన్నమనగా ఆహారము. ఆహారమే శరీరమునకు పుష్టినిచ్చును. కాన నాకు అన్నమును ఒసంగుడు. అన్నమనగా సూర్యుడు. ఆతడు ఆరోగ్యమును తన కిరణములతో ఒసంగి ప్రాణులను రక్షించుచున్నాడు. కాన సూర్యుని ధనము నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:—

అనుభవింపఁదగిన భోగ్యమును అన్నమందురు. దానిని నాకొసంగుము

25. వివరణము:—

"క్షుద = బుభుక్షాయాం" అను ధాతువునుండియేర్పడిన, క్షుత్పదము నకు తినగోరిక పుట్టించుటయని అర్థము. అది జిహ్వాచాపల్యమును సూచించును జిహ్వాచాపల్యముచే తినరాని వస్తువులు తిని అనారోగ్యమును తెచ్చుకొందురు. కాన నాకు ఆసక్తులేకుండుటను "అక్షుత్తును" ఒసంగుడు.

విష్ణుసూరి:— క్షుత్ అనగా భోజనశక్తి అక్షుత్ అనగా ఆకలిలేకుండుట.

"భోగ్యం భోజనశక్తిశ్చనాల్పస్యతపసః ఫలమ్"

అను సూక్తిచే, భోగ్యమైన వస్తువు, భోజనశక్తి అను రెండును అల్పతపస్సు ఫలములు కావు. మహాతపస్సుయొక్క ఫలములు. కావున ఆరెండింటిని నాకు ఒసంగుము.

26 వివరణము:—

"వృణాతి దేహమ్" అను వ్యుత్పత్తిచే, దేహమును వరించియుండు ధాన్యములను వ్రీహులందురని తెలియుచున్నది. అవి ధాన్యము, గోధుమ, మున్నగురూపములతో నున్నవి. అవి శరీరమును పోషించును. కాన వానిని నాకు ఒసంగుడు. వ్రీహులలో బియ్యము లలాటమునందు చంద్రునకు ప్రీతికరము.

విష్ణుసూరి:- వ్రీహి మొదలు నీవారమువరకునుగల పంద్రెండును ఆహారధాన్య ములు అవి మానవ జీవితావసరములు. కాన వ్రీహులను ఒసంగుము.

27. వివరణము:- విష్ణుసూరి:-

"యౌతితుషేణ" అను వ్యుత్పత్తిచే పొట్టుతోగూడిన ధాన్యములను యవములందురు. అవి ఆహారములు. అవియే బార్లీ అను పేరుతోనున్నవి. రోగులకు, నీరోగులకు, బాలురకు, వృద్ధులకును అవి ఆహారములే. కానవానిని నాకొసంగుడు. ఇవియును చంద్రప్రీతికరములే.

"మాషాశ్చమే తిలాశ్చమే ముద్గాశ్చమే ఖల్వాశ్చమే"

అర్థము:-

మా:- మాషాశ్చ = మినుగులను, తిలాశ్చ = నూవులను, ముద్గాశ్చ = పెసలను, ఖల్వాశ్చ = పెసలకంటె పెద్దవిగానుండు ధాన్యవిశేషములను, నాకు, ఒసంగుడు.

28 వివరణము:—

విష్ణుసూరి.—

"మష = హింసార్థే" అను ధాతువునుండి మాషపదమేర్పడెను. మాషములు (మినుగులు) భక్షించినచో మెదడునకుగల చురుకుదనము తగ్గును. మెదడు చురుకుదనము ఎక్కువైనచో మెదడువేడెక్కి, నరములు తెగినశింతురు అందుచే మెదడునందలి చురుకుదనమును తగ్గించి, శరీరమునకు మాంసకృత్తులొసంగి పుష్టినిచ్చును. అందుచేతనే మినపరొట్టెనుతిందురు. మాషలేహ్యము బలవర్థకము కాన నాకు మాషములనొసంగుడు. నైషధ కావ్యకర్తకు మెదడు బలముతగ్గి అతని కవిత్యము ఋజుమార్గమునపడుటకు, తన మేనమామ మమ్మటాచార్యునిమాట పాటించుటయేకారణము. మినుము తినిన పిమ్మట ప్రసిద్ధనైషధకావ్యమును వ్రాసెను. దానిని శ్రీనాధ కవీంద్రుడాంధ్రీకరించెను ఇవి ముఖముననుండు రాహువునకు ప్రీతికరములు.

29. వివరణము:— విష్ణుసూరి:-

"తిల = గతౌ, తిల = స్నేహే" అను ధాతువులనుండి తిలపదమేర్పడెను. అవి పరమేశ్వరునకును, పితృదేవతలకును ప్రీతికరములు. వానియందలిశక్తి, వానిని భుజించినవారిదేహమున వ్యాపించి, రక్తవృద్ధిని చేకూర్చును. తిలలో (నువ్వులలో)గల జిడ్డు పదార్థమేనూనె. అది జీవుల

శరీరమున క్రొవ్వుదార్ఢ్యమును వృద్ధిచేసి పుష్టినొసంగును. వనితలకు శిశువు జనించినపుడు తొలగినరక్తమునువృద్ధిచేసి ఆరోగ్యమును చేకూర్చుటకు నూనెను ఎక్కువగా ఆహారమునవెయుదురు. తెలకపిండిని ఆహారముగా పెట్టెదరు. పితృదేవతలకు తిలతర్పణముచేయుదురు "పితౄణాంప్రసాదాత్ వృద్ధిః" వారుతృప్తులై జీవులకు అయుర్దాయమునొసంగెదరు. వంశాభివృద్ధిచేయుదురు. మహాదేవునకు తైలాభిషేకముచేయుదురు. తిలాక్షలతో పూజించెదరు. తిలలు శివకేశవస్వరూపములు, అని వేదమునగలదు. కాన తిలలను నాకొసంగుడు. ఇవి నాభిస్థానముననుండు శనిగ్రహమునకు ప్రీతికరములు.

30 వివరణము.— విష్ణుసూరి:—

"ముద = హర్షే, ముద = సంసర్గే" అను ధాతువులనుండి, ముద్గ పదమేర్పడెను. ముద్గలు అనగా పెసలు ఇవి మాంసకృత్తులతోనిండి యుండును వీనినిసూపముగాచేసికొని భక్షించినచో జీవులకు పుష్టియును, ఆనందమునుకల్గును. మొక్కపెసలను తిన్నచో శరీరము సమత్వముపొందును కాన వీనిని నాకు ఒసంగుడు.

"ముత్ + గ = ముద్గ" అనిపదమును విభజించి పరిశీలించినచో వీనిని సేవించ్చినవారు తప్పక ప్రీతినొందుదురనియును, వీనిని దేవపితృకార్యము లందుపయోగించినచో వారు జీవులకు ముత్తును అనగా ఆనందమును పొందించెదరని తెలియుచున్నది. ఇవి హృదయస్థభాగముననుండు బుధునకు ప్రీతికరములు.

31. వివరణము:— విష్ణుసూరి:-

అధర్వవేద భాష్యమున ఖల్వాలనగా శనగలని వివరింపబడెను. ఇవి యును మాంసకృత్తులుగలవియే. ముద్గలకంటె స్థూలముగానుండు గింజలను ఖల్వాలందురు. ఇవియును ఆహారధాన్యములందుజేరినవే. కాన వీనిని

నాకొసంగుడు ఖల్వములను అనగా కందులను ఆహారముగానొసంగుడు శనగలు కంఠమునందుండు గురుగ్రహమునకును, కందులు నేత్రములందుండు కుజునకును ప్రీతికరములు.

"గోధూమాశ్చమే మసురాశ్చమే ప్రియంగవశ్చమేఽణవశ్చమే
శ్యామాకాశ్చమే నీవారాశ్చమే"

**అర్థము:-**

నా. భా:- గోధూమాశ్చ = గోధూమములను, మసురాశ్చ = ముద్గల వలె సూపమునకు పనికివచ్చువానిని, ప్రియంగవశ్చ = ప్రియంగవములను అణవశ్చ = సూక్ష్మమైన శాలిధాన్యములను, శ్యామాకాశ్చ = గ్రామము లందలి ధాన్యవిశేషములను, నీవారాశ్చ = అరణ్యమందలి ధాన్యములను, మే = నాకు ఒసంగుడు.

32. వివరణము:— విష్ణుసూరి:—

గోధూమములు శరీరబలవర్ధకములు. గోధూమములు అనగా నారింజ పండ్లు; అవి శరీరమునకు లవణములనుజేర్చును. కాన వీనిని నాకొసంగుడు. గోధూమములు అనగా దశవిధదర్భలును జలమునందలి సారభూతములు, అగ్నిధారకములు పవిత్రతను అవి చేకూర్చును; అను విషయము

"అపాగ్ం రసముదయగ్ంసన్"

అను శ్రుతిచేతెలియుచున్నది. కాన వానిని నాకొసంగుడు. గోధూమములు, జీవులహృదయాధోభాగమునగల సూర్యునకు తృప్తికరములు.

33 వివరణము:— విష్ణుసూరి:—

మసురములు అనగా జిరుసెనగలు ఇవియును ఆహారధాన్యములే. ఇవియును శరీరమునకు పుష్టినొసంగును కాన వానిని నాకొసంగుడు. ఇవి కంఠస్థుడు గురుగ్రహమునకు ప్రీతికరములు

34. వివరణము:— విష్ణుసూరి:-

ప్రియంగవములు అనగా కొఱ్ఱధాన్యములు వీనిని మునులు యజ్ఞములందుపయోగింతురు ప్రియంగవపదమునకు నల్లావాలు, పిప్పలి, కుంకుమ అను నర్థములుగలవు నల్లావాలు నూనెనొసంగును. ఆ నూనెను ఓషధులందును, నిలువయుంచెడి ఆహారపదార్థములందును ఉపయోగింతురు. కుంకుమ పూవు రక్తవృద్ధినిజేకూర్చును కాన వానిని నాకొసంగుడు. ఇవి శుక్రగ్రహమునకు, రుద్రునకును ప్రీతికరములు. శుక్రుడు హృదయమధ్యమున నుండును.

35. వివరణము:- విష్ణుసూరి:-

సూక్ష్మమైన శాలిధాన్యములను, చిఱువడ్లను, ఉలవలను అణవములందురు. వానిని తెల్లజొన్నగు పెంపుడు జంతువుల కుపయోగింతురు. కాన వానిని ఒసంగుడు. ఇవిపాదములందుండు కేతువునకు ప్రీతికరములు.

36. వివరణము:— విష్ణుసూరి:-

గ్రామములందు లభించుధాన్యవిశేషములను శ్యామాకములనియును, అరణ్యములందు లభించుధాన్యవిశేషములను నీవారములనియునందురు. అవన్నియును జీవనసాధనములే కాన వాని నొసంగుడు. అవిశేషమున్నగువానికి ప్రీతికరములు.

నవగ్రహములకును నవధాన్యములను నవగ్రహశాంతిలో దానము చేయుదురు నవగ్రహములు జీవుల శరీరములందునుగలవు. కాన ఆయా గ్రహముల సంతుష్టికి, ప్రతిజీవియును నవధాన్యములను స్వీకరింపవలెను. కాన వానిని అగ్నావిష్ణులు, రుద్రుడును జీవులకొసంగవలెను.

## -: పంచమానువాకము :-

"అశ్మాచమే మృత్తికాచ గిరయశ్చమే పర్వతాశ్చమే"

**అర్థము:-**

సా. భా:- అశ్మాచ = రాయియును, మృత్తికాచ = మట్టియును, గిరయశ్చ = పెద్దకొండలును, పర్వతాశ్చ = కొండలును, మే = నాకు, అగుగాక.

1. వివరణము:—

అశ్మలు అనగా రాళ్ళు వీనిలో జేరినవే రత్నాలు. రత్నాలలో నవగ్రహముల శక్తులు గలవు. రాళ్ళనుండే బంగారము మున్నగు లోహము ఉద్భవించును. రాళ్ళు గృహనిర్మాణాదులకు ఉపకరించును. కావున నాకు అశ్మలనొసంగుడు. అశ్మజాతిలో జేరిన నవరత్నములలో చంద్రునకు ముత్యము, కుజునకు పగడము, బుధునకు మరకతము, గురునకు పుష్యరాగము, శుక్రునకు వజ్రము, శనికి ఇంద్రనీలము, రాహువునకు గోమేధకము, కేతువునకు వైడూర్యము ప్రీతికరములు. వానియందు వరుసగా వారి వారి తేజస్సులుండును. కాన నాకు అశ్మల నొసంగుడు.

విష్ణుసూరి.—

అశ్మలనగా పాషాణములు. "ధాతుపాషాణమృత్స్నాద్యాన్సర్వేతే పృథివీపతేః" అను సూక్తిచే పృథివి పదార్థములైన అశ్మలు నాయధీనములు అగుగాక వానిని ఒసంగుము.

2. వివరణము— విష్ణుసూరి:—

"మృద = క్షోదే" అను ధాతువునుండి ఏర్పడిన మృత్తిక, భూ, నదీ పర్వతాదులలోనుండును. జీవుల చర్మము మృత్తికతో తయారైనదే. పర్మావృత శరీరమును పవిత్రముచేయుటకు మృత్తికాస్నానముచేయుదురని

"మృత్తికే హనమే పాపం, బ్రహ్మహత్యాచ"

అను శ్రుతివలన తెలియుచున్నది. జీవుల కవసరమగు సస్యతృణలతాదులన్ని యును మృత్తికయందే ప్రభవించి పెరుగును కావున నాకు మృత్తిక నొసంగుడు

3 వివరణము:— విష్ణుసూరి:

గిరులనగా నదులుద్భవించుస్థానములగు మహాపర్వతములు. హిమవంతము, వింధ్యము మేరువు మున్నగునవన్నియును పర్వతములే. వీనిపై బంగారు మున్నగుగనులు, ఓషధులు, మహావృక్షములునుండును. అవి యన్నియును జీవులకు అవసరములేకాన వానిని నాకొసంగుడు.

4. వివరణము:— విష్ణుసూరి:—

కేవలము శిలలతోనిండినవి పర్వతములు ఇవి కొండల సందులతో నిండియుండును. గిరులందువలె వీనియందును క్రూరమృగములు, రత్నములు మున్నగునవి ఉండును ఇవి చూపరులకు పర్వమును, ఆనందమును గల్గించును. "పర్వం ఆనందం తనోతీతి పర్వతః" అను వ్యుత్పత్తిచే పైవిషయము తెలియును వీనిపై నృసింహ, శ్రీరామ, వెంకటేశ్వరాదుల దేవాలయములుండును. కాన ఆనందము కల్గించును.

"సికతాశ్చమే వనస్పతయశ్చమే హిరణ్యంచమేఽయశ్చమే"

అర్థము:—

సా. భా:- సికతాః = ఇసుకలను, వనస్పతయః = అశ్వత్థాది వృక్షములను, హిరణ్యం = బంగారమును, అయశ్చ = వెండిని, మే = నాకు, ఒసంగుడు.

## 5. వివరణము:— విష్ణుసూరి—

సికతలనగా ఇసుకలు. ఇసుకనేలలని యర్థము. "షిచ్ = క్షరణే" అను ధాతువునుండి "సికత" పదమేర్పడెను. సికతలు గృహనిర్మాణమునకు దిట్టముగానున్న తావులు సికతలందలి [illegible] రత్నములు ఏర్పడును. సికతతో కూడిన నేలలందే కొబ్బరిమున్నగు వృక్షములు పక్కగా పెరుగును కావున సికతాస్థలములను ఒసంగుడు.

## 6. వివరణము:- విష్ణుసూరి:-

"అపుష్పాః ఫలవన్తో యే, తే వనస్పతయః స్మృతాః"
అను మనువచనముచే పూవులులేకయే కాయలుకాచి పండ్లనొసంగు వృక్షములను వనస్పతులందురు. పనస, మేడి మున్నగువృక్షములు వనస్పతి జాతిలో చేరును. ఇవి వృక్షములలో శ్రేష్ఠములు. ఇవి గృహాదుల నిర్మాణమునకు అవసరమగు, దిట్టమగు కలపనొసంగును కావున వనస్పతులనొసంగుడు. వనమునకు, జలమునకు పతి సముద్రుడు. ఈ ఖండ జలమునకు ఆలవాలము సముద్రము. దానినుండియే జలమునుగ్రహించి, మేఘములు వర్షించును. వనస్పతిని రత్నాకరము అందురు. అందు ప్రాణులజీవితమునకు అవసరమగు వస్తుజాతమంతయుగలదు. లక్ష్మీదేవి, అమృతము మున్నగునవి ప్రభవించిన చోటు సముద్రము. కావున వనస్పతులనొసంగుడు.

## 7. వివరణము:- విష్ణుసూరి:-

హిరణ్యమనగా బంగారము. అది మానవులకుగల ధనములలో ఉత్తమము దానిపైనుండి పడు జలము ఆరోగ్యకరము. కావుననే మానవులు హిరణ్యమును ధరింతురు. హిరణ్యభస్మముతో తయారుచేయబడిన ఔషధములు రోగహరములై ఆరోగ్యమునొసంగును. అది శివుని రేతస్సునుండి ఏర్పడినదనియు, ఐశ్వర్యప్రదమనియు వేదమునందు చెప్పబడెను.

"హితంచతత్ రమణీయంచ = హిరణ్యమ్" అను వ్యుత్పత్తిచే ప్రాణులకు హితకరము, చక్కనిది అని తెలియుచున్నది. హిరణ్యస్వరూపుడైన సూర్యుడు మానవ దేహమున బుద్ధిరూపముగనగలడు. ఇళాపింగళానాడులలో నొకటి హిరణ్యము "హిరణ్యవర్ణాం హరిణీమ్"

అను శ్రుతిచే సర్వవ్యాపకుడైన విష్ణువును హిరణ్యసుందరుడని తెలియుచున్నది. అందుచే హిరణ్యమును నాకొసంగుడు.

8 వివరణము:- విష్ణుసూరి:-

హిరణ్యపదముప్రక్కనే చెప్పబడిన "అయ" శ్శబ్దమునకు రౌప్యమని (వెండియని) అర్థము.

"అయశ్శుభావహావిధౌ, రౌప్యేకార్ష్ణాయసేఒపిచ" అను కోశవచనముచే అయశ్శబ్దమునకు శుభంకరమగు కర్మయనియును, వెండియనియును, నల్లని ఇనుమనియును అర్థములు గలవని తెలియుచున్నది. అయస్సు అనగా వెండి శివుని రేతస్సునుండి పుట్టినదని వేదమునందుగలదు. రజిత భస్మము రోగహరము, ఆరోగ్యకరము, ఉత్తమ ధనములలో నొకటి. శుభమును చేకూర్చు తపస్సు, యోగము, యజ్ఞము, మున్నగు కర్మలను అయస్సు అందురు. అయస్సువలననే (ఇనుమువలననే) ఆరోగ్యముచేకూర్చునట్టియు, రక్తవృద్ధి చేయు ఔషధము (ఐరన్‌టానిక్) తయారగును. యుద్ధసామగ్రులు, గృహపరికరములు మున్నగునవి అయస్సుతోడనే చేయబడును. కాన అయస్సును ఒసంగుడు.

"సీసంచమే త్రపుశ్చమే శ్యామంచమే లోహంచమే"

**అర్థము:-**

సా. భా:- సీసంచ = సీసమును, త్రపుశ్చ = తగరమును, శ్యామంచ = నల్లటి యినుమును, లోహంచ = కాంస్యతామ్రాదులను, మే = నాకు, ఒసంగుడు.

9. వివరణము— విష్ణుసూరి:—

"సినోతిబధ్నాతిపారదమితి = సీసమ్" అను వ్యుత్పత్తిచే సీసము పాదరసమును బైటికి తొలగనీయక బంధించియుంచునని తెలియుచున్నది. ఇది లోహపాత్రలను అతుకుటకును, ఔషధములకు నుపయోగపడును. కాన దీని నొసంగుడు.

10. వివరణము:— విష్ణుసూరి:—

అగ్నిచెంతను అతివేగముగా కరుగు ద్రవ్యమును "త్రపువు" అందురు ఇదియే తగరము. దీనితో వంగభస్మముతయారు చేయుదురు. ఔషధములు తయారుచేయుటకు ఇది ఉపయోగపడును భోజనపాత్రలను దీనితో తయారు చేయుదురు. కాన నాకొసంగుడు

11. వివరణము:— విష్ణుసూరి:-

శ్యామపదమునకు, కృష్ణాయసము (నల్లయినుము), మేఘము, సముద్రపుటుప్పు (సౌంధవలవణము) అను అర్థములు గలవు. నల్లయినుముతో గృహోపకరణములను, ప్రయాణసాధనములు, యంత్రపరికరములు మున్నగు వానిని తయారుచేయుదురు. ఔషధనిర్మాణమునకు ఇది ఉపయోగపడును. శ్యామము (మేఘము) జలము నొసంగును శ్యామము అనగా సౌంధవలవణమును ఔషధనిర్మాణమునకు నుపయోగింతురు. కాన దీనిని నాకొసంగుడు.

12 వివరణము:— విష్ణుసూరి:-

కాంస్యము, తామ్రము, ఇనుము, బంగారము, వెండి మున్నగువానికి లోహములని పేరు. వీనితో గృహపరికరములు, అలంకారములు, యంత్ర పరికరములు, ఔషధములు తయారుచేయుదురు. కాన లోహమునొసంగుడు.

"అగ్నిశ్చమ ఆపశ్చమే వీరుధశ్చమ ఓషధయశ్చమే"

అర్థము-

సా. భా- అగ్నిశ్చ = అగ్నిని, అపశ్చ = జలములను, వీరుధశ్చ = లతలను, ఓషధయశ్చ = ఓషధులను, మే = నాకు, ఒసంగుడు.

13. వివరణము:— విష్ణుసూరి:—

"అహం వైశ్వానరోభూత్వాప్రాణినాం దేహమాశ్రితః"
అను గీతాసూక్తిచే అగ్నిసర్వమందలి జీవులకు ఆయురారోగ్యములు చేకూర్చుటకై, వారి దేహములందుండి చతుర్విధాన్నములను జీర్ణింపచేయునని తెలియుచున్నది. దానినే జఠరాగ్నియందురు. కాన నాయెడల జఠరాగ్నిచక్కగా నుండునట్లుచేయవలసినదిగా ప్రార్థించుచున్నాను. వాతావరణమున, దావ, బడబరూపములనుండి, సముద్రముపొంగకుండగను, వాయుగుండము లేర్పడకుండగను, క్రూరజంతుబాధలేకుండగనుచేయవలసినదిగా అగ్నినేర్పఱుచుడని ప్రార్థించుచున్నాను.

14. వివరణము:— విష్ణుసూరి:—

సూర్యాదిరూపముననుండు అగ్ని, జలమును పీల్చుటచే జీవులకు తాపముకల్గి, దప్పికయుకల్గించును. ఆదప్పిక తీరుటకు అవసరమగు జలమును ఒసంగుడు, "చతుష్టయ్య అపోగృహ్ణాతి, చత్వారివా ఆపాంరూపాణిః మేఘో, విద్యుత్ స్తనయిత్నుర్వృష్టిః" అను శ్రుతిచే, అపః = జలముయొక్క

రూపములు నాల్గు అనియు, అవియే మేఘము, విద్యుత్, వడగలి, వృష్టి అను రూపముల నుండును. లోకములను కాపాడును. అని తెలియుచున్నది. అట్టి జలమును నాకొసంగుడు.

15. వివరణము:— విష్ణుసూరి:—

వీరుధములు అనగా ఫలపుష్పాదుల నొసంగు లతాదులు. "వివిధం రోహన్తి" అను వ్యుత్పత్తిచే లతలు అనేక విధముల మొలచునని తెలియుచున్నది. "రుధిర్ = అవరణే" అనెడి ధాతువునుండి "రుత్" అను పద మేర్పడెను; అని చెప్పెడి పక్షమున విశేషముగా చుట్టుకొనియుండునవి వీరుధములని తెలియుచున్నది. లతలు చెట్లను అనేక విధముల చుట్టుకొనియుండి, పుష్ప ఫలాదుల నొసంగును. అటులనే పెంపుడు జంతువులు యజమానుల గృహము లను చుట్టుకొనియుండి, క్షీరపురీషాదుల నొసంగును. అటులనే భార్యాపుత్రా దులు గృహ యజమానులను చుట్టుకొనియుండి, సంతతిని అహోరాదుల నొసంగుదురు. కావున పెంపుడు జంతువులును. భార్యాపుత్రాదులును వీరు ధులు అగును. వానిని నాకు ఒసంగుడు.

16. వివరణము:— విష్ణుసూరి:-

తృణ జ్యోతిర్లతలను, ఔషధములకుపయోగించు లతలను, సస్యము లను ఓషధులు అందురు. వానిని నాకొసంగుడు. ఫలపాకాంతములైన దుర్వా దులు శుభాశుభకర్మలకుపయోగపడును. అవియును ఓషధులేయగును వానిని ఒసంగుడు.

"కృష్టపచ్యంచమేఽకృష్టపచ్యంచమే గ్రామ్యాశ్చమే పశవ ఆరణ్యాశ్చ యజ్ఞేన కల్పంతామ్"

అర్థము:-

సా. భా:- కృష్టపచ్యం = దున్నబడిన భూమిలో పండింపబడినదానిని అకృష్టపచ్యం = దున్నబడని భూమిలో పండినదానిని, గ్రామ్యాఃపశవః =

గ్రామములందలి పశువులను, ఆరణ్యాః పశవః = అరణ్యమందలి పశువులను మే = నాకు ఒసంగుడు. అవి, యజ్ఞేన = నిమిత్తమైన యజ్ఞముచే, కల్పన్తాం = సమర్థములు అగుగాక.

17. వివరణము:- విష్ణుసూరి:-

గ్రామాలలోని ప్రజలు భూమినిదున్ని వరి, చోడి, మున్నగు ధాన్యములను పండింతురు. వానిని "కృష్టపచ్యము" అందురు. అదియే గృహస్థుల కుపయోగపడు అన్నము. ఈకృష్టపచ్యములందు వరి, చోడి, గోధుమ, మున్నగు ఆహారధాన్యములును, చెఱకు, జనుము, మున్నగునవి, ధనమును చేకూర్చునట్టివియునుచేరును. ఇవన్నియును జీవులకు అవసరమే. కాన వానిని నాకు చేకూర్పుము. కృష్టపచ్యములు దేవమాతృకములు, నదీమాతృకములు అగును.

18. వివరణము:— విష్ణుసూరి:-

న+కృష్ట = అకృష్ట అనగా దున్నబడనిభూమి కృష్టభూమిదున్నిన భూమి పలురకములగు ఎఱువులచే సారవంతము అగును. కాన అందు పండెండి ఆహారము కృత్రిమము అగును అకృష్టభూమి సహజముగా సారవంతము. అదికేవలము దేవమాతృకము. అనగా కేవలము వర్షాధారము. అందుచే అందుపండెడి పచ్యము ఆహారము సహజమును, దైవదత్తమును అగునన్నమాట. దానినే అకృష్టపచ్యము అందురు. దానిని అవసరానుకూలముగా ప్రతిదినము మునులు తెచ్చుకొందురు దానినే వానప్రస్థులును, ఋషులును పయోగించెదరు. ప్రతిమానవుడు, కర్మానుకూలముగా వానప్రస్థుడుకాని, ఋషి కానియగును. కావున దేవులారా! నాకు అకృష్టపచ్యమును ఒసంగుదురు గాక.

19, 20. వివరణములు:- విష్ణుసూరి:-

గ్రామమునందుండు గోవులు, గేదెలు, మేకలు మున్నగు జంతువులు గ్రామ్యములగును. అరణ్యమునందుండు, సింహవ్యాఘ్రమృగరాజులు, ఆరణ్యక జంతువులు. ఇవికాక, సకల విధములగు పక్షులును గ్రామ్యములు, ఆరణ్యకములునగును, ఇవియన్నియును, జీవుల జీవనమునకు ఆధారములే. ఇవి యన్నియును యజ్ఞముల కుపయోగపడును. కావున గ్రామ్యారణ్యపశువులు యజ్ఞముచేతనే సమర్థములగును. పాకయజ్ఞములు ఐదు. నిత్యకర్మలలో చేరిన బ్రహ్మయజ్ఞాదులైదు ఇవికాక "ద్రవ్యయజ్ఞాః తపోయజ్ఞా"
అను గీతాసూక్తిలో చెప్పినట్లు, ద్రవ్యయజ్ఞములు, తపోయజ్ఞములు యోగయజ్ఞములు, స్వాధ్యాయయజ్ఞము, జ్ఞానయజ్ఞము అనునవిగలవు. అంతేకాక మహారాజులు, మహర్షులును చేయు, అశ్వమేధము, గజమేధము, సత్రయాగము మున్నగునవిగలవు. వీనిఅన్నిటిలోను గ్రామ్యములును, ఆరణ్యకములునగు పశువులు ఉపయోగపడును. అందుచే ఇవి యజ్ఞముచేతనే సమృద్ధములు అగును యజ్ఞము అనగా అగ్ని, విష్ణువు, శివుని మున్నగు దేవతలు గలవు. శివకేశవాగ్ని శక్తులొసంగిడియుండుటకే అశ్వాదులగు పశువులు ఇప్పటి కవసరములేదగును. వానిని నాకొసంగుడు.

"విత్తంచమే విత్తిశ్చమే భూతంచమే భూతిశ్చమే"

**అర్థము:-**

సా భా- విత్తంచ = పూర్వులచే లబ్ధమైన ధనమును, విత్తిశ్చ = తన జన్మలో రాబోవు ధనమును, భూతంచ = ఐశ్వర్యముతో గూడిన పుత్రాదికమును, భూతిశ్చ = స్వకీయమైన ఐశ్వర్యాదికమును. మే = నాకు. ఒసంగుడు.

21 వివరణము:— విష్ణుసూరి:

విత్తమనగా తాతముత్తాతలనుండి లభించిన ధనము. తాను సంపాదించినది తనచే కనుగొనబడిన విద్యాదికమును, శక్తియును విత్తమేయగును. దానిని నాకు ఒసంగుడు.

22 వివరణము- విష్ణుసూరి-

కలుగబోవు లాభమును విత్తియందురు. జ్ఞానమును, న్యాయమైన తీర్పును విత్తియందురు. దానిని నాకొసంగుడు. నాచే సంపాదింపఁబడిన ధనమును, సంపాదించుటకు అవసరమగు శక్తిని విత్తి అందురు. అట్టి విత్తిని ఒసంగుము.

23. వివరణము:- విష్ణుసూరి:-

ఐశ్వర్యసంపన్నులైన పుత్రాదులు కల్గియుండుటను భూతమందురు. పుత్రాదు ఐశ్వర్యవంతులైనపుడే తల్లిదండ్రులకు సుఖములభించును. ప్రాణులనుగూడ భూతములు అందురు. సకల ప్రాణులును జీవుల జీవనమునకు తోడ్పడును. కాన భూతమును ఒసంగుడు. గుప్తధనమును సైతము భూతము అందురు. గుప్తధనమనగా నిధినిక్షేపాదులు అవి లభించునట్లు గావింపుము. పంచభూతములను అనుకూలముగానున్నట్లు కావింపుడు.

24. వివరణము:— విష్ణుసూరి-

స్వకీయమైన ఐశ్వర్యాదికమును భూతియందురు.

"ఉత్తమం స్వార్జితం విత్తమ్" అని పెద్దలు చెప్పుదురు కాన దేవులారా! ఐశ్వర్యాదికమును సంపాదించు శక్తిని నాకొసంగుడు. ప్రకటమైన రాజ్యాదికమునుగూడ భూతియందురు ఉత్తమ జన్మనుకూడ భూతియందురు. కాన నాకు భూతినొసంగుము.

"వసుచమే వసతిశ్చమే కర్మచమే శక్తిశ్చమే"

**అర్థము:-**

సా. భా:- వసుచ = నివాససాధనమైన గవాదికమును, వసతిశ్చ = నివాసాధారమైన గృహాదికమును, కర్మచ = అగ్నిహోత్రాది కర్మజాతము ను

శక్తిశ్చ = కర్మాచరణమునకు అనుకూలమైన సామర్థ్యమును మే = నాకు, ఒసంగుడు.

25. వివరణము:— విష్ణుసూరి:—

నివాసమునకు సాధనమైన గోవులు మున్నగు వానిని వసు అందురు. ఆహారమునకు పాలు, మజ్జిగ, వెన్న, నేయి అవసరము. అగ్నికార్యాదులకు, నేయి, పాలు, గోమూత్రము. పేడ అవసరము. ఇటులనే మేక, గేదె, కుక్క మున్నగునవియును అవసరములే. కావున వసుశబ్దముచేఁ దెలియు గవాదిక మును ఒసంగుడు. భాండము అనగా కుండ. భాండము మున్నగు నుపకర ణములను వసు అందురు. కుండ, కత్తిపీట, చీపురుకట్ట మున్నగునవియును ఉపకరణములే. అవి యన్నియును వసుశబ్దముచే తెలియును కాన వానిని నాకొసంగుము. బంగారము, నీరు, అగ్ని, కాంతికిరణము అనునవియును వసుపదముచే తెలియునవే. అవియును నివాసమునకు సాధనములే కాన వానిని నాకొసంగుము.

26. వివరణము:— విష్ణుసూరి:-

నివాసమునకు ఆధారమగు గృహము, భూమి, తోట, మున్నగు వానిని వసతి అందురు. వానిని నా కొసంగుడు.

27. వివరణము:- విష్ణుసూరి:-

నిత్యాగ్నిహోత్రము, సంధ్య, జపము మున్నగు వానిని ఆచరించుట, యజ్ఞయాగాదులనుచేయుట కర్మమేయగును. కర్మలు, నిత్యములు, నైమిత్తిక ములు, కామ్యములు అని మూడు విధములుగాగలవు స్నానము, సంధ్య, జపము, దేవ, పితృ, భూత, మనుష్యబ్రహ్మయజ్ఞములైదును, నిత్యకర్మలలో చేరును. జననము మొదలు, మరణము వరకునుగల జాతకర్మనామకరణాన్న ప్రాశనాదులను పదునారింటిని నైమిత్తిక కర్మలందురు. అవికాక ఏదోకోరి కచే చేయుకర్మలను కామ్యకర్మలందురు.

"గహనా కర్మణోగతిః"

అను గీతాసూక్తిలో చెప్పినట్లు కర్మగతి గహనము. అట్టి కర్మలను నాకొసంగుడు.

**28. వివరణము:—** విష్ణుసూరి:-

**వేదశాస్త్రలౌకిక జీవనములందు** చెప్పిన కర్మలను ఆచరించుటకు సామర్థ్యము, బలము, ఉత్సాహముకావలెను. అవిశక్తిపదముచే చెప్పబడును. కావున అట్టి శక్తిని నాకొసంగుడు.

"అర్థశ్చమ విమశ్చమ ఇతిశ్చమే గతిశ్చమే"

అర్థము:-

నా. భా:- అర్థశ్చ = ప్రయోజన విశేషమును, విమశ్చ = పొంద దగినసుఖమును, ఇతిశ్చ = ఇష్టవస్తువునుపొందుటకుపాయమును, గతిశ్చ = ఇష్టప్రాప్తిని, మే = నాకు, ఒసంగుడు.

**29. వివరణము:—** విష్ణుసూరి:—

అర్థము అనగా ఇహ జన్మలో పొందదగిన ప్రయోజనము. అది ధర్మార్థకామమోక్షరూపముననుండును. దానిని నాకు ధర్మానుకూలముగా లభింపజేయుడు. అర్థపదమునకు చెప్పదగినవిషయము, నివృత్తి అను అర్థములు కలవు. చెప్పదగిన విషయమగు బ్రహ్మవిద్యను, కామ్యకర్మల నివృత్తిని చేకూర్పుడు. అర్థమును అనగా అర్థశాస్త్రమును అరువదినాల్గు కళలలో నేర్పుదురు. దానిని నాకుజేకూర్పుము.

**30. వివరణము:—** విష్ణుసూరి:—

విమయును అనగా పొందదగిన మోక్షసుఖమును జేకూర్పుడు. ఇహ లోకమునందు యశస్సును జేకూర్పుడు.

31. వివరణము:- విష్ణుసూరి:-

ఇహజన్మలో ఇష్టవస్తువులను పొందుటకు తగిన ఉపాయమును ఇతి యందురు. సంకల్ప సిద్ధిని గూడ ఇతియందురు. దానిని నాకు చేకూర్పుము.

32. వివరణము:— విష్ణుసూరి:-

ఇష్టమైన విద్యను, అధికారమును, ధనమును, రాజ్యమును, పొందుటను గతయందురు. అటులనే స్వర్గాదికమును సైతము గతి యందురు. ఉత్తమలోకప్రాప్తిని గతియందురు. అట్టి గతిని చేకూర్పుడు

-: పంచమానువాకము సమాప్తము :-

## -: షష్ఠానువాకము :-

*"అగ్నిశ్చమ ఇంద్రశ్చమే సోమశ్చమ ఇంద్రశ్చమే*
*సవితాచమ ఇంద్రశ్చమే సరస్వతీచమ ఇంద్రశ్చమే"*

**అర్థము:-**

సా. భా:- ప్రసిద్ధులైన అగ్న్యాది సర్వదేవతలతో సమానహవిర్భాగము కలవాడగుటచే, సర్వదేవాధిపతియగుటచే ఈమంత్రమున ఒక్కొక్క దేవతా నామముతో ఇంద్రపదము పఠింపబడెను. మే = నాయొక్క, అగ్నిశ్చ = అగ్నియును, మే = నాకు ఇంద్రః = ఇంద్రుడు (అయెను). మే = నాయొక్క సోమశ్చ = చంద్రుడును, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడు (అయెను) మే = నాయొక్క, సవితాచ = సమస్తమును ప్రేరేపించు సూర్యుడు, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడు (అయెను), మే = నాయొక్క, సరస్వతీచ = సరస్వతియును, మే = నాకు, ఇంద్రుడు (అయెను.) ఈ యనువాకమున ప్రతినామవాచకమునకు ముందు వెనుకలలో "మే" అను నస్మచ్ఛబ్దములు రెండుగలవు అందు మొదటిది జీవుని, రెండవది = బ్రహ్మావాచ కేంద్రపద ముతో గూడి పరమాత్మను తెల్పును.

1. వివరణము:-

"అగతి = ఊర్ధ్వం,కుటిలంవాగచ్ఛతీతి అగ్నిః" అను వ్యుత్పత్తిచే, అగ్ని దేవుడు, ఊర్ధ్వముగా, కుటిలముగా అంతటను వ్యాపించియున్నాడని తెలియును. ఇట "మే" అను షష్ఠ్యన్తమగు అస్మచ్ఛబ్దముచే, నాదియను అహంకారముగల జీవుడు సూచింపఁబడెను. అగ్నిదేవుడు, జఠరాగ్నిరూపమున ప్రతి జీవుని దేహముననుండి, వాని ఆహారమును జీర్ణింపఁజేయుటకు ఊర్ధ్వముగా, కుటిలముగా అనగా అంతటను సంచరించును. ఈవిషయమే

"అహంవైశ్వానరో భూత్వాప్రాణినాం దేహమాశ్రితః"

అను గీతాసూక్తిలోగలదు నేను అనగా పరమాత్మ అగ్నిరూపమున విశ్వమునకు అనగా బ్రహ్మాండమునకును, విశ్వనరులకు అనగా నశించు స్వభావముగల సకల జీవులకుఁజెందియుండుటచే వైశ్వానరుడాయెను. ఆతడు అగ్నిరూపమున ప్రాణులదేహమును ఆశ్రయించియుండెననియు, వారి ఆహారమును జీర్ణింపచేయుచున్నాడనియును తెలియుచున్నది.

"అగ్నిశ్చ జాతవేదాశ్చ సహోజా అజిరాప్రభుః"

అనెడి అరుణశ్రుతిలో చెప్పినట్లు అగ్ని ఎనిమిది విధములై జీవరక్షణకు బ్రహ్మాండమున ఆవరించియున్నాడు.

"సత్ర్యమగ్నిచిన్వానః, ఉపానువాక్యమాశుమగ్నించిన్వానః"

అనెడి అరుణశ్రుతులచే అగ్ని సత్ర్యాగ్నిగానుండి సంవత్సర స్వరూపమును జేకూర్చి జ్ఞానులకుఁ గనఁబడెను, అవియు, సావిత్రాగ్నియై సూర్యుని సత్రాజిత్తు మున్నగు భక్తులకుఁ గనఁబడెననియు, నాచికేతాగ్నియై, సావిత్రీదేవి మున్నగు భక్తురాండ్రకు ప్రత్యక్షమై మృతిచెందిన భర్త్రాదుల ప్రాణముల నొసగెననియు, చాతుర్హోత్రాగ్నియై, ధ్రువుడు మున్నగుభక్తులకు బ్రహ్మసాక్షాత్కారమొసగెననియు, వైశ్వసృజాగ్నియై మృతుడైన సాందీపనుని పుత్రుని బ్రతికించి శ్రీకృష్ణునిద్వారా ఇప్పించెననియు, ఉపానువాక్యాగ్నియై ప్రవరాదులకు సకల దేశసంచారశక్తి నొసగెననియును తెలియుచున్నది.

"రుద్రో వా ఏషో ఽగ్నిః" అను శ్రుతిచే రుద్రుడు అగ్నియై ఐశ్వర్య మొసగెననియు తెలియుచున్నది. అందుచే ఈ మంత్రమున ఆయగ్నియే ఇంద్రరూపుడై ఐశ్వర్యములను నాకు ఒసగుఁగాక యని ప్రార్థింపఁబడినట్లు తెలియుచున్నది

విష్ణుసూరి:-

"ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే"

అను శ్రుతిచే పరమాత్మయే ఇంద్రుడై మాయాప్రభావమున పురురూపము దాల్చియున్నట్లుతెలియుచున్నది. ఇంద్రుడే సర్వదేవతా స్వరూపుడై, మే= జీవునకు, ఒక్కొక్కరూపమున ఒక్కొక్కలాభమును చేకూర్చుచున్నాడని తెలియుచున్నది. "ఏకం సంతం బహుధా కల్పయంతి"
అను శ్రుతిచే ఒకే పరమాత్మకు బహురూపములు కల్పించికొనియాడినట్లు స్పష్టమగుచున్నది. పరమాత్మయే ఇంద్రుడు. అతడే అగ్ని మున్నగురూపములతో లోకములకు మేలు చేయుచున్నాడు.

"అత్తీతి అగ్నిః" అను వ్యుత్పత్తిచే అగ్ని సకల చేతనాచేతనములను భక్షించుచు భోక్తఅయెను. అతడే భోక్త్రాత్మయై జీవులలో నుండుటచే జీవుడాయెను. ఆజీవుడును ఇంద్రుడే. అతడే నాకుకావలెను.

"ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవతు।
బుద్ధింతుసారథిం విద్ధిమనః ప్రగ్రహమేవచ।
ఇంద్రియాణి హయానాహుర్విషయాగ్ంస్తేషుగోచరాన్।
ఆత్మేంద్రియ మనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః॥

అను కఠశ్రుతిలో జీవుని శరీరమనెడి రథమునందున్న రథికుడు పరమాత్మ. అతని సారథిబుద్ధి. అబుద్ధి మనస్సనెడి కళ్ళెముతో, ఇంద్రియాశ్వములను కట్టి, వానిని ఇంద్రియవాంఛలనెడి దేశములందు సంచరింపఁజేయుచున్నాడు. ఆయాత్మయే, ఇంద్రియ మనోయుక్తుడైన భోక్త్రాత్మ అనగా జీవుడని పండితులు చెప్పినట్లు వివరింపఁబడెను కావున పరమాత్మయే ఇంద్రుడు. అతడే

జీవుడు, భోక్త అతడే అగ్నిమున్నగు రూపములుదాల్చి, తనకుతానే ఉప కారము చేసికొనుచున్నట్లు తెలియుచున్నది.

2 వివరణము:—

సోముడనగా అమృతమును పుట్టించువాడని అర్థము దేవతల కాహార మైన అమృతముకాదు. ఓషధులకును, జీవులకును పోషణనొసంగునట్టియు, అమృతతుల్యమైన ఆహారమును చంద్రుడు పుట్టించును అని అర్థము. తన కిరణములద్వారా అమృతమును లోకమునకు ఒసంగును. కావుననే చంద్రుడు సోముడైనాడు. సస్యములన్నియును ఆహారమును గైకొనుటకు చంద్రకిరణ ములే అవసరము "ఓషధయస్సం వదన్తేసోమేన"

అను శ్రుతిచే ఈవిషయముతెలియును. ఆసోముడే ఇలానాడీరూపమున ప్రతి ప్రాణియందునుగలడు. సంకల్ప వికల్పాత్మకమైన మనస్సు చంద్రాంశ సంపన్నము. అట్టిసోముడు బ్రహ్మాండవాసులకు ఆహారరూపైశ్వర్యమును ఒసంగుటచేతనే యింద్రుడైనాడు అతడు నాకు కావలెననియే

"సోమశ్చమ ఇంద్రశ్చమే"

అను శ్రుతిలో చెప్పఁబడెను. జలరూపమైన ప్రకృతినుండి వుట్టిన పుష్పము చంద్రుడు. అతడు పుష్పమువలె పరిమళానందములను లోకమునకొసంగును.

"చంద్రమావా అపాంపుష్పం, పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్భవతి"

అను శ్రుతిచే ఈవిషయము తెలియుచున్నది. కావున ఇంద్రుడైన సోముని నాకొసంగుడని జీవుడు ప్రార్థించును.

విష్ణుసూరి-

ఉమా సహితుడైన ఈశ్వరుడు సోముడు "ఐశ్వర్య మీశ్వరాదిచ్ఛేత్" అను సూక్తిలో చెప్పినట్లు ఈశ్వరునిమండి ఐశ్వర్యముకావలెనని కోరవలెను. ఐశ్వర్యప్రదుడైన కారణమేసవ సోముడు = శివుడు, ఇంద్రుడాయెను. అట్టి ఈశ్వరుని నా కొసంగుము దేవా! అని ప్రార్థనచేయవలెను. ఇంద్రుడైన సోముడు పరమాత్మ ఆకవియందు ఈశ్వరత్వము అరోపింపఁబడెను.

3. వివరణము:—

"సువతి సుప్తం ప్రేరయతీతి సవితా" అను వ్యుత్పత్తిచే సుప్తుడైన అనగా నిద్రారూపాజ్ఞానములోనున్న జీవునికి తెలివినొసంగి, మెలకువకల్గించి, తనకర్మలను చేయవలసినదిగా ప్రేరేపించువాడు సవిత; అతడే సూర్యుడని తెలియుచున్నది. సవిత, తెలివి అనెడి ఐశ్వర్యమును, ఆరోగ్యమనెడి ఐశ్వర్యమును ఒసంగునుగాన ఇంద్రుడైనాడు. అందుచే ఇంద్రుడైన సవితను (సూర్యుని) నాకు ఒసంగుడు.

"సూర్యోనోదివస్పాతు; చక్షుర్నో దేవస్సవితా"

అను సౌరమంత్రముచే సూర్యుడు దివమునుండి లోకములను రక్షించుచున్నాడు. అతడే లోకులకు నేత్రరోగములను పోగొట్టి, దృష్టి నొసంగుచున్నాడని తెలియుచున్నది. అదిత్యుడనగా సవిత ఋగ్యజుస్సామవేదస్వరూపుడై జ్ఞానము నొసంగుచున్నాడు. కాంతినొసంగుచున్నాడు, అని "అదిత్యోవా ఏషఏతన్మండలంతపతి, సైషాత్రయ్యేవ విద్యాభవతి" అను శ్రుతిచే తెలియుచున్నది.

"ఆదిత్యోవైతేజ ఓజోబలం" అను శ్రుతిచే సూర్యుడే జీవులకు, తేజస్సును, ఓజస్సును, బలమును ఒసంగుచున్నాడని తెలియుచున్నది. ప్రాణులలోగల పింగళానాడి. సూర్యస్వరూపము. నిశ్చయాత్మికమైన బుద్ధి సూర్యాంశ సంపన్నము. కాన సవితను నాకొసంగుడు.

విష్ణుసూరి:-

షూఙ్ = ప్రాణిప్రసవే. అను ధాతువునుండి యేర్పడిన సవితృపదమునకు సృష్టికర్తయైన బ్రహ్మయని యర్థము. సూర్యుడు జ్యోతిస్స్వరూపుడు. అతడు నామన్యువును (క్రోధమును) తొలగించుగాక. మన్యువును వహించు ప్రభువులనుండి రక్షించునుగాక. మన్యువుతో చేసినపాపములను తొలగించి రక్షించునుగాక; అను విషయము

"సూర్యశ్చమా మన్యుశ్చమన్యుపతయశ్చ,
మన్యుకృతేభ్యః, పాపేభ్యోరక్షన్తామ్"

అను శ్రుతిచే తెలియుచున్నది. ఇన్నివిధములరక్షించి, ఇంద్రుడైన ప్రభువైన సవితను నాకొసంగుము.

4. వివరణము:-

"సరః ప్రసరణం సర్వత్రాస్తి" అను వ్యుత్పత్తిచే అంతటను వాక్కుల రూపమున వ్యాపించియుండునది సరస్వతీదేవి అని తెలియుచు. సకల భాషలును, సకలవేదాది విద్యలును సరస్వతీదేవి స్వరూపములే. బ్రహ్మాండమంతటను, వాక్కులరూపమునను. భాషారూపమునను వివిధ విద్యల రూపమునను వ్యాపించియున్న సరస్వతీదేవి, బ్రహ్మాండవాసులైన సకలజీవులకును, జ్ఞానరూపమగు ఐశ్వర్యమును ఒసంగుటచే ఇంద్రుడుగానున్నది. ఇంద్రుడు పరమాత్మ, సరస్వతీదేవి శక్తియగుటచేతను శక్తిపురుషులకు భేదములేదను న్యాయముచే వారిరువురును ఒక్కటేయనితెలియును. కాన అమె ఇంద్రుడాయెనన్నను దోషములేదు. సరస్వతి అనగా ఆపేరుగలనదియను యర్థముగలదు. "సరాంసి అస్యాం సంతీతి" అను వ్యుత్పత్తిచే నదిలో సరస్సులు అనగా ప్రవాహములుండునని తెలియుచున్నది బ్రహ్మాండమునగల నదులు నాలుగులోకములలోనున్ననదులు, జీవులకు జలరూపైశ్వర్యములనొసంగును కాన నదులను ఇంద్రుడనవచ్చును. నదులు ప్రకృతియొక్క రూపాన్తరములగుటచే పురుషునితో అభిన్నములై ఇంద్ర సంజ్ఞనుపొందును. సరస్వతీదేవి సకల జీవుల దేహములందును షట్చక్రసహితకుండలినీశక్తిగానుండును. ప్రతిప్రాణి శరీరమునను ఇళాపింగళా సుషుమ్నానాడులు అనెడి మూడు ప్రవాహములతో నదులుండును. ఈమూడునాడులును గంగాయమునా సరస్వతీనదులకు చిహ్నములు. కాన ఈ మూడునాడులు గలదేహమును త్రివేణీ సంగమ స్థలముగా భావించవలెను. కావున దేవులారా! నాకు ఇంద్రరూపిణియగు సరస్వతినొసంగుడు.

**విష్ణుసూరి:—**

"లోకే స్త్రీవాచకం యద్వై, యచ్చపుం శబ్దవాచకం।
పరమేవ హితత్తత్త్వము వేహి వ్యాసనందన॥

**వ్యాసపుత్రుడా!** లోకమున స్త్రీరూపశక్తిని, పుంరూప పురుషుని తెలియ **చేయునది సర్వోత్కృష్టమును,** తత్పదార్థమునగు పరమాత్మ యొక్క **స్వరూపమే అని తెలిసికొనుము.** పైసూక్తిచే జీవులదేహమున సరస్వతీదేవి ఇంద్రసహితయైయుండునని తెలియుచున్నది. అట్టి సరస్వతిని నాకొసంగుము.

"పూషాచమ ఇంద్రశ్చమే బృహస్పతిశ్చమ ఇంద్రశ్చమే
మిత్రశ్చమ ఇంద్రశ్చమే వరుణశ్చమ ఇంద్రశ్చమే"

**అర్థము:-**

సా. భా:- మే = నాయొక్క, పూషాచ = సూర్యుడును, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడు అగుగాక, మే = నాయొక్క, బృహస్పతిః = వేద మంత్రార్థముచెప్పు బృహస్పతియును, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడు **అగుగాక;** మే = నాయొక్క, మిత్రః మిత్రుడగు సూర్యుడు, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడగుగాక, మే = నాయొక్క, వరుణః = వరుణదేవుడు, మే = నాకు, ఇంద్రం = ఇంద్రుడు **అగుగాక.**

5. వివరణము-

"పుష్ణాతీతి పూషా" అను వ్యుత్పత్తిచే, జీవులకు **ఆహారమునొసంగి** పోషించు సూర్యునకు పూషయనిపేరు. సస్యములందు చంద్రకిరణ ప్రసారముచే ఏర్పడిన ఆహారమును, సూర్యుడు తనకిరణప్రసారముచే ఘనీభవింపజేసి గట్టిగింజలుగామార్చును. **అవియే ఆహారధాన్యములు. సూర్యకిరణ** ప్రసారములేకున్నచో **అవన్నియు** పొల్లుగింజలగును. సరియైన ఆహారమును

జీవులకొసంగి పోషించువాడు కాన సూర్యుడుపూష నామకుడాయెను. అతనిని నాకొసంగుడు. ఈపూషనామకుడు అరుణ కేతుకుల జలాంజలి ప్రదానముచే ప్రభవించి, అధోదిగ్భాగమునకు అధిపతియైనట్లు,

"అధారుణః కేతుర్మధ్య ఉపాదధాత్, ఏవాహిపూషన్నితి" అనెడి అరుణ మంత్రముచే తెలియుచున్నది.

విష్ణుసూరి:— జీవుల సకలదేహమునకును పుష్టినొసంగి, పోషించు పూషయే, అహంకారము ఉపాధిగాగల జీవుడు. అతడే పరమాత్మయైన ఇంద్రుడు. అతనిని నాకొసంగుము

6 వివరణము:—

"దేవానాం, వేదమంత్రాణాంవాపతిః బృహస్పతిః, బృహతః = వేద మంత్రాః" అను వ్యుత్పత్తిచే వేదమంత్రాధిపతియైన దైవము బృహస్పతి యనియును, అతడే దేవగురుడనియును తెలియుచున్నది. ఈతడు జీవులకు విద్యాబుద్ధులనెడి ఐశ్వర్యము నొసంగుటచే ఇంద్రుడాయెను. అతనిని నాకొసంగుడు.

విష్ణుసూరి- బుద్ధికధిష్ఠానదేవత బృహస్పతి. అతనిదయచే జీవులకు బుద్ధిబల మును, విద్యలును లభించును. అతనిని ఒసంగుము.

7. వివరణము:—

సర్వప్రాణులయెడ ప్రేమచూపి, స్నేహితుడుగానుండి వారిని మేల్కొల్పి సన్మార్గమున ఉంచునాతనిని మిత్రుడు అందురు. అతడు "మిత్రశ్చవరుణశ్చ" అను శ్రుతిచే అదితి పుత్రులు ఎనమండుగురిలో నొకడనియు, అతడు జీవులకు హితమనెడి ఐశ్వర్యము నొసంగుటచే ఇంద్రుడాయెనని తెలియుచున్నది. అతనిని నాకొసంగుడు.

విష్ణుసూరి:- సూర్యుడు జీవులను మృత్యువునుండి కాపాడును. కాన మిత్ర నామకుడాయెను. "మనసస్తుపరాబుద్ధిః"

అను గీతాసూక్తిలో చెప్పినట్లు మనస్సుకంటె పరుడు, మనస్సునకు ప్రభువు. కావున మనసస్పతి ఆయెను. అతని నొసంగుము.

8. వివరణము -

జలాధిపతి వరుణుడు. అతడు ఈలోకమునందలి ప్రాణులకు వరములనొసంగును. శత్రువులను తనపాశములతో బంధించి, కాపాడును జలములేకున్నచో జీవులు బ్రతుకలేరు. వారికి జలరూపైశ్వర్యము నొసంగుటచే అతడు ఇంద్రుడాయెను. శరీరమున జలమునకుతోడుగా వాతపిత్తకఫాదు లుండును. అవి జలమునిగిర్చి, జీవులను శుష్కింపజేయును. వానిని దొంగించి రక్షించు బాధ్యత వరుణదేవునిది. కాన నాకు అతని నొసంగుడు.

విష్ణుసూరి:-

"మనోహిభయ ధైర్యాభ్యాంరోగారోగ్యం ప్రసూచయేత్" అను యాజ్ఞవల్క్యోక్తిచే మనస్సు జీవులకు భయమును, ధైర్యము, నొసంగి, భయముచే రోగములు కల్గుననియును, ధైర్యముచే ఆరోగ్యముకల్గుననియును సూచించునని తెలియుచున్నది. ఆ మనస్సునకు పైమెట్టుగా చిద్రూపమున నుండువాడు వరుణదేవుడు. అతడు త్రికాలదర్శికావున ఇంద్రుడాయెను. ఇంద్రాత్మగా నుండెను. చిత్తము చిద్రూపము. దాని కధిదేవత వరుణుడు. పై వివరణచే బ్రహ్మవిద్య బుద్ధికి చెందినది; ఆయుర్విద్య మనస్సునకు చెందినది, జ్యోతిర్విద్య చిత్తమునకు చెందినది. అని ఈ విధముగా విద్యాత్రయము చెప్పబడెను. అందుచే బృహస్పతి, మిత్రులతోబాటు వరుణుని నాకు ఇంద్రునిగా ఒసంగునుగాక.

"త్వష్టాచమ ఇంద్రశ్చమే ధాతాచమ ఇంద్రశ్చమే
విష్ణుశ్చమ ఇంద్రశ్చమే ౨ శ్వినౌచమ ఇంద్రశ్చమే"

అర్థము:-

సా. భా:- మే = నాయొక్క, త్వష్టాచ = త్వష్టప్రజాపతియును, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడగుగాక; మే = నాయొక్క, ధాతాచ = బ్రహ్మయును, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడగుగాక, మే = నా యొ క్క,

విష్ణుశ్చ = విష్ణువును, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడగుగాక, మే = నాయొక్క, అశ్వినౌచ = అశ్వినీదేవతలును, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడగుగాక.

9 వివరణము:-

త్వష్టప్రజాపతి ప్రజలను సృష్టించుటచే ప్రజలకు పతియైనాడు. ప్రజా + పతి ప్రకృష్టముగా జన్మించినది, ప్రకృష్టయై జన్మించినది, మాయ. ఆమెయేశక్తి. ఆమెకు త్వష్టపతియైనాడు. ఆతడు తన సృష్టిలోనున్న ప్రజలపై మాయను ప్రవర్తింపజేసి, ప్రజలను అజ్ఞానావృతులనుగావించి, లోక వ్యవహారమున ప్రవేశపెట్టుచున్నాడు. వారిచే పుణ్యపాపకర్మలను చేయించుచు, ఉత్తమాధమ జన్మల నొసంగుచు ఇంద్రుడు అనగా ప్రభువైనాడు. ఆతనిని నాకొసంగి నాపైదయగలవానిగాఁజేయుడు.

త్వష్ట ప్రజాపతి విశ్వకర్మయై, విశ్వమందు అనగా బ్రహ్మాండమున జీవులకవసరమగు కర్మలను భవనాలంకారాది నిర్మాణ కర్మలను ఆచరించుచున్నాడు. ఆతని అంశమే లోకమున ఈనాడు విశ్వబ్రాహ్మణులందుగలదు. అందుచే వారు, మృల్లోహదారు మయవస్తువులను తయారుచేయుచు, ఈనాటి యంత్రపరికర నిర్మాణమున కవసరమగు కళలను. ఇంజనీరింగు విద్యలను లోకమున ప్రవర్తింపఁజేయుచున్నారు. కావున విశ్వకర్మరూపుడగు త్వష్టను నాకొసంగుడు.

విష్ణుసూరి.-

బ్రహ్మాయుర్జ్యోతిర్విద్యలు మూడింటికిని ఉపవిద్యలుగలవు. వానిలో త్వష్ట, చక్షుర్విద్యకు అధిపతి. కంటిరోగములను నిర్మూలించు నేత్రవైద్య విద్యకు ప్రభువన్నమాట ఆతని మూలమున నేత్రచికిత్సాకర్మలోకమున వెలసెను. దాని మూలమున జనులు కుంభాకార, పుటాకార కటకములను

రూ పొందించి, బహుదూరములోఁగల వస్తువులనైనను అవి సమీపములో నున్నట్లు చూడగల్గుచున్నారు దగ్గరలో నున్నవాటిని మాత్రమే చూడగల వారికి బహుదూరమునగల, గోళాన్తరములలోగల వస్తువులనైనను చూడఁగల శక్తి నొసంగుచున్నారు. వీనికి మూలపురుషుడైన త్వష్టను నాకొసంగుము.

10. వివరణము:—

ధాతయను పదమునకు బ్రహ్మ, విష్ణు, ఆత్మయను అర్థములుగలవు. "సర్వందధాతి = సమస్తమును ధరించువాడు" ధాతయగును. బ్రహ్మ, సకల బ్రహ్మాండమును సృష్టించి, ధరించి యందలి జీవులకు ఆయుర్దాయమనెడి ఐశ్వర్యము నొసంగుటచే ఇంద్రుఁడాయెను విష్ణువు కూర్మరూపుడు, వరాహ రూపుడునై సకల భూమండలమును ధరించుచున్నాడు. సర్వవ్యాపకుడై, సకల జీవులకును రక్షణయనెడి ఐశ్వర్యమునొసగుచు ఇంద్రుఁడాయెను. బ్రహ్మ విష్ణువు లిరువురును ఆత్మ స్వరూపులే. కావున వారిని నాకు ఇంద్రులుగా నొసంగుడు.

విష్ణుసూరి:- ధాతుదూరశ్రవణ విద్యకు అధిపతియై శ్రోత్రేంద్రియమునకు (చెవికి) అధిష్ఠానదైవమైయున్నాడు. అతని యంశగలవారే, దూరశ్రవణశక్తి నొసంగు యంత్రములను, శబ్దగ్రాహకయంత్రములను, (వైర్లెస్) మున్నగు వాటిని కనుగొని లోకమున కుపకరించుచున్నారు. శ్రవణవ్యాధి నిర్మూలకు లగుచున్నారు. కాన ధాతను నాకు నొసంగుము.

"ధాతా, చార్యమాచ" అను శ్రుతిచే ధాత అదితి పుత్రులు ఎనమండుగురిలో ఒకడని తెలియుచున్నది. "భూమిర్మాతాదితిర్నః"
అను శ్రుతిచే అదియే భూమియై, మాతా = రక్షించునదై, తన పుత్రులగు, ధాత్రాదులచే రక్షింపచేయుచున్నది, అని తెలియుచున్నది.

11. వివరణము:-

"విశ్వం వ్యాప్నోతి" బ్రహ్మాండమును ఆవరించియున్నాడు. కావున పరమాత్మ విష్ణువాయెను బ్రహ్మాండమందలి చేతనాచేతన వస్తువులన్నింటను

వ్యాపించుటచే ప్రాణముగలవి, ప్రాణములేనివి అన్నియును విష్ణుస్వరూప ములే యన్నమాట. అందుచే విష్ణువు చేతనాచేతనములన్నింటి వ్యాపించి, వాని కన్నింటికి, రక్షణశక్తి యనెడి ఐశ్వర్యము నొసంగుచు వానికి ఇంద్రుడాయెను ఆ విష్ణువే, సూర్యుడు, చంద్రుడు, వాయువు, అగ్ని మున్నగురూపములతో బ్రహ్మాండమును వ్యాపించి, రక్షించుచున్నాడని తెలిసికొనవలెను.

విష్ణుసూరిః- విష్ణువు దూరములోనున్న రసమును, రసను (భూమిని) ఆస్వాదనచేయువాడు కాన రసనేంద్రియానికి అభిమానియైనాడు. విష్ణువు సూర్యుడుగా దివమున నుండి నేలపైఁ గల రసమును (జలమును) తన కిరణములతో ఆవిరిరూపమున ఆస్వాదించి, మరల వర్షము కురిపించు చున్నాడు ఈ విషయమునే భారవికవి తన కావ్యములో

"అభివర్షతియోఽను తాపయన్" అని పేర్కొనినాడు

సూర్యరూపుడైన విష్ణువు తన ఏడు రంగుల కిరణాలతో, రసలో గల ఏడు ధాతువులను స్వీకరించును. అందుచేతనే సూర్యకిరణజన్యశక్తితో అనేక విధములైన రోగములను రూపుమాపుచున్నారు. మన రసనేంద్రియమున సూర్యశక్తి ఉండుటచేతనే సప్తధాతువుల శక్తిని రసనేంద్రియము (నాలుక) స్వీకరించుచున్నది. అందుచే నాలుకపై కేన్సర్‌వంటి వ్యాధి సోకినచో సప్త వర్ణకిరణజన్యశక్తిని మేళవించి, దానితో చికిత్సచేసినచో అది తొలగిపోవునేమో అను విషయమును విజ్ఞాన శాస్త్రవేత్తలు తెలిసికొనవలసియున్నది.

12. వివరణము:—

అశ్వినీదేవతలు సూర్యపుత్రులు. వారు దేవలోకవైద్యులేకాదు. వారి తేజస్సు ఇహలోక వైద్యులపైగలదు. కావుననే వైద్యులురోగనివారకులై ఆరోగ్యప్రదులు అగుచున్నారు. వారు సూర్యపుత్రులగుటచే ఆరోగ్యప్రదుడైన సూర్యశక్తివారిలోఁ గలదన్నమాట వారు వైద్య విద్యాప్రదులై, ఆరోగ్యమనెడి ఐశ్వర్యము నొసంగుటచే ఇంద్రులైనారు. వారిని నాక్షేమమునకై ఒసంగుడు. వీరికి అశ్వములుగలవు. కాన అశ్వినీదేవతలైరట. ప్రధానములైన భూస్వర్గ లోకములే వీరికిగల అశ్వములు. సూర్యునిభార్య సంజ్ఞాదేవి అశ్వరూప ధారిణియైయుండగా, ఆమెకు వీరు జన్మించి, అశ్వినులైరి

“సమ్+జ్ఞా” చక్కగా అన్నియును తెలిసిన సంజ్ఞాదేవిపుత్రులు కావు ననే బ్రహ్మాండమున కంతటికిని వైద్యులైరి. అశ్వమనగా రాష్ట్రము, బ్రహ్మాండము. అది “న+శ్వ” రేపటికుండనిది. నశించునది. దానినిచేపట్టి, చాల వరకు దానికి నాశములేకుండ చేయుచున్నారు. కావున అశ్వినీదేవతలు క్షేమంకరులు. వారిరువురును, జీవుల శరీరములందుఁగల ఇళాపింగళానాడులలో వారి శక్తినిప్రవేశపెట్టి జీవింపజేయుచున్నారు. వారి తేజస్సు జీవులలో ఎక్కువగా తక్కువగా నుండుటచేతనే జీవుల ఆయుర్దాయములు విభిన్నములుగాఁ గలవనుకొనవచ్చును.

విష్ణుసూరి:—

అశ్వినీకుమారులైన ఈ యశ్వినీదేవతలు భూతములోనున్న గంధము నైనను ఆఘ్రాణించగలరు. వారిశక్తి జీవుల ఘ్రాణేంద్రియమున (ముక్కులో) గలదు. కావున గంధోపలబ్ధికి హేతువులగుచున్నారు. వారిశక్తిలేనివారే ముక్కిడిలు అన్నమాట కావున దేవా! వారిని అనగా వారి శక్తిని నాకు ఒసంగుము.

“మరుతశ్చమ ఇంద్రశ్చమే విశ్వేచమేదేవా ఇంద్రశ్చమే
పృధివీచమ ఇంద్రశ్చమేఽన్తరిక్షంచమ ఇంద్రశ్చమే”

**అర్థము:-**

సా. భా:- మే = నాయొక్క, మరుతశ్చ = వాయువులు, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడగుగాక, మే = నాయొక్క, విశ్వేదేవాశ్చ = సమస్త విశ్వదేవతలును, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడగుగాక, మే = నాయొక్క. పృధివీ = భూదేవి, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడు అగుగాక, మే = నాయొక్క, అంతరిక్షం = ఆకాశము, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడు అగుగాక.

13. వివరణము:—

"మృఙ్ = ప్రాణత్యాగే" అను ధాతువునుండి యేర్పడిన "మరుత్" అను పదమునకు వాయువు, దేవత అను నర్థములుగలవు. వాయువునకుగాని, స్వయం ప్రకాశమానమగు పరమాత్మకుగాని ఆగ్రహము కల్గినచో వారి యధీనమునఁగల చేతనాచేతన వస్తువులన్నియును నశించును. మరుత్తులు అనగా ఇంద్రునిచే ఛేదింపఁబడిన దితి గర్భస్థపిండమునుండి జనించిన నలభై తొమ్మిది (49) వాయువులు. అంతేకాదు "వరాహవస్స్వతపసః——— మేచేమేఁఽశిమివిద్విషః" అను అరుణమంత్రమునందు చెప్పఁబడిన సప్తవాయువు లును మరుచ్ఛబ్దవాచకములే ఇవి సప్తమేఘమండలములననుసరించియుండును ఇంతేకాదు. "ప్రభ్రాజమానావ్యవదాతాః——వైద్యుత ఇత్యేకాదశ" అనెడి అరుణమంత్రమున చెప్పబడిన పదునొకండు పురుషవాయువులును పదునొకండు స్త్రీవాయువులును మరుచ్ఛబ్దముచే చెప్పబడును. ఇన్నివిధము లైన వాయువులును బ్రహ్మాండమును పోషించును. ఆగ్రహముకల్గినచో, అతి వృష్టి, అనావృష్టి, గాలివానలు మున్నగు వానిని చేకూర్చి బ్రహ్మాండమును నాశనముచేయును. వీనినిట్లు పరిశీలించినచో వరంగల్ జిల్లాలో కొంతభాగ మును ధ్వంసముచేసినది "విద్యున్మహసమనెడి వాయువుతోకూడిన మేఘమే" అని తెలియుచున్నది. అటులనే మచిలీపట్టణప్రాంతమును ధ్వంసముచేసిన పెనుతుపాను "ప్రభ్రాజమానవాయువు"తోనేర్పడినదియేయని తెలియు చున్నది. అటులనే స్వయంప్రకాశమానమగు దేవత ఆగ్రహించినచో సకల మును ధ్వంసమగునని వేరేచెప్పనక్కఱలేదు. మరుత్తులు ప్రాణశక్తియనెడి ఐశ్వర్యమునొసంగుటచే ఇంద్రులగుదురు అట్టి మరుత్తులను నాకు ఇంద్రునిగా నొసంగుడు.

విష్ణుసూరి:—

మరుత్తులు ప్రాణాధిపతులు. వారు దూరమునందలి వస్తువుల యొక్కయు స్పర్శజ్ఞానముకల్గుటకు హేతువులైయున్నారు. ఈమరుత్తులు (వాయువులు) త్వగింద్రియాభిమానులు. "త్వక్కు" అనగా చర్మము దానికి తగిన శక్తినొసంగు మరుత్తులు సకల బ్రహ్మాండమునందును వ్యాపించియున్న వారే కావున ఇంద్రులగుచున్నారు. అందుచే వారిని నాకింద్రునిగా నొసంగుము

14. వివరణము:—

"విశ్వేదేవా దశస్మృతాః" అనెడి అమరసూక్తిచే విశ్వేదేవులు పదుగు రని (10) తెలియుచున్నది.

"వసుస్సత్యఋతుర్దక్షః కాలఃకామోధృతిఃకురుః॥
పురూరవా ఆర్ద్రవాశ్చ విశ్వేదేవాః ప్రకీర్తితాః॥"

అను సూక్తిలో వీరి నామములు స్పష్టముగా పేర్కొనబడినవి. వీరు శ్రాద్ధకర్మలో ప్రధానులై ముందుగా ప్రవేశింతురు. వీరు బ్రహ్మాండమును నడిపించుటలో ప్రధానులు కాన ఇంద్రులైనారు.

"అతితామ్రాణి వాసాగ్ంసి। అష్టివజ్రిశతఘ్నిచ

విశ్వేదేవావిప్రహరన్తి" అను మంత్రములతో నిండిన యనువాకము అరుణము అను వేదభాగమునగలదు దాని యర్థమును పరిశీలించినచో విశ్వే దేవుల ప్రభావము తేటతెల్లమగును ఏమన? విశ్వేదేవుల వస్త్రములు అతి తామ్రములు "అష్టివజ్రి, శతఘ్ని"మున్నగునవి వారి ఆయుధములు. అవన్నియును అగ్నిజిహ్వాలే. అనగా సకల విభాగ్నులును వానియందు జిహ్వాల వలె (నాలుకలవలె) ఉండునట. వీనినుండి నేటి మారణాయుధములన్నింటిని తయారుచేయవచ్చునని తెలియుచున్నది వారు ఇంద్రాదిదేవతలను సైతము లెక్కచేయని ప్రభావము గలవారు వారి ధనుస్సుచివరలు ఊర్ధ్వాధోలోకముల

వరకును వ్యాపించియుండగా, ఇంద్రుడు వజ్రకీటకమైవచ్చి, ఒక చివరను కొరికెనట. అపుడు ఇంద్రధనుస్సు ఏర్పడెనట. దానిరంగులే ఏడువిధములుగా ఈనాడు ఆకాశమున కానవచ్చుచున్నవి. ఈ ధనస్సునే బృహస్పతి ధనుస్సు, రుద్రధనుస్సు అనియు అందురు దీనిచివర తాకుటచే శివుని శిరస్సు చూర్ణ మాయెనట. ఆచూర్ణమే ప్రవర్గ్యముచే మరల శివుని శిరస్సుగా ఏర్పడెనట ఈ విషయమును పరిశీలించినచో, చూర్ణమైన మానవదేహమును యథాస్థితికి తేవచ్చునని తెలియుచున్నది. ఇంద్రధనుస్సు ఏర్పడినరీతి చక్కగా దీనివలన తెలిసికొనవచ్చునని తెలియుచున్నది. ఈ యనువాకమున సైన్సుకుచెందిన క్రొత్తవిషయములు కలవని తెలియుచున్నది. బ్రహ్మాండమును ధ్వంసముచేసి, మరల యథాస్థితికి తేగలిగిన శక్తి విశ్వేదేవులకుగలదు విశ్వేదేవులనామ మును పరిశీలించినచో నూతన విజ్ఞానశాస్త్ర విషయములు తెలియునటనుట నిర్వి వాదము అట్టి విశ్వేదేవులను ఆత్మరక్షణకై ఇంద్రులుగా మాకొసంగుడు.

విష్ణుసూరి:-

అవశిష్టములైన ఇంద్రియములకన్నింటికిని విశ్వేదేవులే అభిమాన దేవతలు. వారందరును ఇంద్రస్వరూపులే. వారి ప్రభావముచే కర్మేంద్రియము లన్నియును చక్కగా పనిచేయును. కాన నాకు విశ్వేదేవులను ఇంద్రునిగా ఒసంగుము.

15 వివరణము:—

పృథివియనగా భూమి. స్థితిస్థాపకశాంతి సహనశక్తులకు నిలయము పృథివి. "పృథు-విస్తారే" అను ధాతువునుండి యేర్పడిన పృథివీపదమునకు బ్రహ్మాండమునందును, చేతనాచేతనములందును వ్యాపించియుండునదని తెలియుచున్నది. ఇది జీవులకు శాంతి సహన శక్తులనెడి ఐశ్వర్యము నొసంగుటచే ఇంద్రుడైయున్నట్లు తెలియుచున్నది. పృథుచక్రవర్తి పరిపాలనలో పృథివి గోరూపధారిణియై ధర్మమును నాల్గుపాదములతో నేలపై ప్రసరింపచేసినది. అందుచే నేర్పడిన భారమును తొలగించుటకు మేరువును దూడగాను, హిమాలయమును పాలుపితికెడి వానిగాచేసినది. అందుచే రత్నగర్భయగు తాను రత్నములవలె అమూల్యములైన వస్తువులను పైరెండు పర్వతము లందును చేర్చినది ఆమె జీవుల శరీరముననుండి వానికి స్థితిస్థాపక శక్తి నొసగినది. కావున పృథివిని నాకు ఇంద్రునిగా నొసంగుడు.

విష్ణుసూరి: —

"జాయాభూమిః పతిర్వ్యోమ। మిథునంతా అతుర్యథః"

అనెడి అరుణ మంత్రమును, దాని తర్వాత మంత్రములలో చెప్పిన పిండోత్పత్తి క్రమమును పరిశీలించితిమేని, భూమి భార్యగా, దివము భర్తగా ఉండి అండాండ, పిండాండ, బ్రహ్మాండములను కనిపెంచినట్లు తెలియుచున్నది. అందుచే పృథివి మనుష్యాది నివాసభూతయై ఆనందము నొసంగుచు, ఇంద్ర రూపధారిణి యాయెనని తెలియుచున్నది. కాన ఆపృథివిని నాకొసంగుడు

16. వివరణము: —

"అంతః ఈక్షతే జగదస్మిన్" అను వ్యుత్పత్తిచే బ్రహ్మాండములోననుండి, జగత్తును ఈక్షించుకారణమున అంతరిక్షమాయెను. చేతనాచేతనముల నిలుకడకు మూలమైన వాయువు ఈయంతరిక్షముననేయుండి కాపాడుచున్నట్లు "వాత్రో అంతరిక్షాత్" అనెడి శ్రౌతమంత్రముచే తెలియుచున్నది. అంతః ఋక్షాణి సంత్యస్మిన్" అనెడి వ్యుత్పత్తిచే జీవుల జీవనకారణమైన నక్షత్రములు దీనియందే కలవని తెలియుచున్నది. అయ్యంతరిక్షము జీవుల శరీరమున శూన్యస్థలరూపముననుండి, రక్తవాతాగ్నుల సంచారమనెడి ఐశ్వర్యము నొసంగుచు ఇంద్రుడాయెను కాన అంతరిక్షమును నాకొసంగుడు.

విష్ణుసూరి: —

అంతరిక్షమనగా ఆకాశము. బ్రహ్మాండమందలి వాయ్వగ్ని జలముల యునికికి ఆధారము. జీవుల శరీరములందలి వాయ్వగ్ని జలముల సంచారమునకును ఇదియే ఆధారము. కాన ఇది మనుష్యాది నివాసభూతమై ఆనందము నొసంగుచున్నది. కాన దానిని నాకొసంగుము.

"ద్యౌశ్చమ ఇంద్రశ్చమే దిశశ్చమ ఇంద్రశ్చమే
మూర్ధాచమ ఇంద్రశ్చమే ప్రజాపతిశ్చమ ఇంద్రశ్చమే"

**అర్థము:-**

సా. భా:- మే = నాయొక్క, ద్యౌశ్చ = స్వర్గమును, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడు అగుగాక, మే = నాయొక్క, దిశశ్చ = తూర్పుమున్నగు నాలుగు దిక్కులును, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడు అగుగాక, మే = నాయొక్క, మూర్ధాచ = ఊర్ధ్వదిక్కును, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడు అగుగాక, మే = నాయొక్క, ప్రజాపతిశ్చ = విశ్వకర్మయను ప్రజాపతియును, మే = నాకు, ఇంద్రః = ఇంద్రుడు అగుగాక.

17. వివరణము:-

"దివ్ = క్రీడాయామ్" అను ధాతువునుండియేర్పడిన, "ద్యౌః" అను పదమునకు భోగములకు నిలయమైన స్వర్గమని యర్థము. స్వర్గమున ఇంద్రాది దేవతలు నివసించి సకల సౌఖ్యములను అనుభవించుచున్నారు. వారు నిర్మలులై దివ్యజ్ఞానసంపన్నులై ఉత్తమ లోకమును పొందుచున్నారు. అటులనే యజ్ఞ యాగాది సత్కార్యములను ఆచరించిన మానవులును, స్వర్గమునుచేరి సౌఖ్యము లనుభవించి, నిర్మలులై ఉత్తమలోకములను చేరుచున్నారు. స్వర్గము, ఉత్తమ సౌఖ్యములనెడి ఐశ్వర్యము నొసంగుటచే ఇంద్రుడగుచున్నది. కాన నాకు "ద్యౌః" = స్వర్గము"ను చేకూర్పుడు. ఇహలోకమున సత్కార్యములను ఆచరింపజేసి, స్వర్గతుల్యసౌఖములను చేకూర్పుడు.

విష్ణుసూరి:-

"ద్యులోకము = స్వర్గలోకము" మానవులకును నివాసభూతమై ఆనందాంశమగుటచే ఇంద్రరూపమే. అదికావలెనను కోరికతో సద్బుద్ధులై మానవులు సత్కార్యములు చేయుచున్నారు. కాన నాకు ద్యులోకమును ఒసంగుము.

18. వివరణము:—

"దిశన్త్యవకాశమితిదిశః" అను వ్యుత్పత్తిచే ఎనిమిదిదిక్కులును మానవు లకు నవకాశముల నొసంగును ఎట్లన? తూర్పుదిక్కు తనకధిపతియైన ఇంద్రునిచే ఐశ్వర్యమును. ఆగ్నేయము అగ్నిచే ఆయుర్దాయమును, దక్షిణము యమునిచే సమవర్తిత్వమును అనగా సుఖదుఃఖాదులందు సమానముగా ప్రవర్తించుశక్తిని, నైఋతి నిఋతిచే నిర్భయత్వమును, పశ్చిమము వరుణ దేవునిచే జలజంతుప్రమాదము లేకుండుటను, వాయవ్యము వాయువుచే ప్రాణశక్తిని, ఉత్తరముకుబేరునిచే ధననిధులను, ఈశాన్యము ఈశ్వరునిచే ఐశ్వర్యమును ఇప్పించి, మానవులకు సత్కార్యములు ఆచరించుటకును, తద్ద్వారా మోక్షమొందు నవకాశమును ఒసంగుచున్నవి. కావున దిక్కులందు ఇంద్రత్వముకలదు అందుచే వానిని నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:-

దిక్కులనగా దిగభిమానినులైన దేవతలు ఇంద్రస్వరూపులై వారికిఁగల శక్తు-ను జీవులకు ఒసంగుచున్నారు. కాన వానిని నాకు ఒసంగుము.

19. వివరణము:—

"మూర్ధత్యున్నతోభవతి" అను వ్యుత్పత్తిచే మూర్ధ అనగా శిరస్సు, ఉన్నతమైనదని తెలియుచున్నది. శరీరమున ఉత్తరభాగముననుండి, సహస్రా రమునకును, జ్ఞానేంద్రియములకును నిలయమగుటచే మూర్ధ ఉన్నతమైనది. అది ఊర్ధ్వదిక్కునకు చిహ్నము. అందుండి దేవమనుష్యులు, పితరులు. గంధర్వాప్సరసలును ప్రభవించిరి. ఉత్తములకు నిలయమైనది.

"తతో దేవమనుష్యాఃపితరః। గంధర్వాప్సరసశ్చోదతిష్ఠన్॥

అనెడి అరుణమంత్రముచే పైవిషయము తెలియుచున్నది. మూర్ధ సమాధ్యవస్థ యందే ఐశ్వర్యము నొసంగుటచే ఇంద్రుడాయెను కావున దానిని నాకొసంగుడు

విష్ణుసూరి:-

మూర్ధమే బ్రహ్మలోకమని ఛాందోగ్యాద్యుపనిషత్తులలో వర్ణింపఁ బడెను. బ్రహ్మయనగా పరమాత్మ అతనిలోకము మూర్ధ అది జ్ఞాన నిలయము కావున దానిని నాకొసంగుము.

20 వివరణము:—

"ప్రజానాంపతిః" అను వ్యుత్పత్తిచే ప్రజలకు పతియై బ్రహ్మప్రజాపతి యాయెను. ఇటులనే ప్రకృష్టముగా జన్మించిన శక్తులకును అతడేపతి. ఆటులనే విశ్వకర్మయును బ్రహ్మాండమున జీవులకు అవసరమగు గృహాదులను, లోహాది వస్తువులను, యంత్రములను నిర్మించుటచే ప్రజాపతియాయెను. బ్రహ్మప్రకృష్ట జన్మలనెడి యైశ్వర్యమును, విశ్వకర్మ గృహాది రూపైశ్వర్యమును ఒసంగుటచే ఇంద్రులైరి. కావున ప్రజాపతిని నాకొసంగుడు.

విష్ణుసూరి:-

"తస్మాదింద్రోదేవతానాం భూయిష్ఠ భాక్తమః"

అను శ్రుతిచే, ఇంద్రుడు దేవతలందఱిలో చాల గొప్పవాడని తెలియుచున్నది ప్రజాపతియును ఇంద్రరూపుడే కాన అతడు నాశ్రేయస్సునకు అగుగాక యని ప్రార్థింపఁబడెను.

:— షష్ఠానువాకము సమాప్తము :—

## —: సప్తమానువాకము :—

### "అగ్ంశుశ్చమే రశ్మిశ్చమే దాభ్యశ్చమేఽధిపతిశ్చమే"

అర్థము:-

సా. భా:- సోమప్రకరణమున ప్రసిద్ధములైన సోమగ్రహ విశేషములు "అంశు"మున్నగు శబ్దములచే చెప్పఁబడుచున్నవి. అంశుః = సోమ గ్రహమును, రశ్మిః = రశ్మిగ్రహమును, అదాభ్యః = అదాభ్యగ్రహమును, అధిపతిశ్చ = అదిపతిగ్రహమును, మే = నాకు అగుగాక.

1. వివరణము:—

గ్రహములనగా గ్రహించునవి. సోమప్రకరణమున సోమాదులన్నియును గ్రహవిశేషములుగా చెప్పఁబడినవి. సంహితలో 1 వ. కాండలో, 4 వ. ప్రశ్నలో ఆప దే" మొదలు తుదివరకు సోమరసాదులను గ్రహములని చెప్పినట్లుకలదు.

"అశ్నుతే = వ్యాప్నోతి" అను వ్యుత్పత్తిచే అంతటను వ్యాపించియుండువానిని, అంశువు లందరు సోముడు అనగా రుద్రుడు. అతనియొక్క స్వరూపవిశేషములే చంద్రాదులు. రుద్రుడు సోమరూపుడై అనగా చంద్రరూపుడై అంశువులను, తనకిరణములను చేతనాచేతనములనెల్ల వ్యాపింపఁజేసి గ్రహించుచున్నాడు. కాన అంశువులు గ్రహములాయెను. అంశువులనగా చంద్రకిరణములు సకల వస్తువులను గ్రహించి, వానికి పుష్టినొసంగుచున్నవి. అందుచే అంశువులను నాకొసంగుము.

—: సప్తమానువాకస్యోపోద్ఘాతః :—

విష్ణుసూరి:-

ఇంద్ర శబ్దముచే చెప్పఁదగినది ప్రత్యగాత్మ. దాని స్వరూపమంతయును షష్ఠానువాకమునఁగలదు. ఇపుడు పైన చెప్పిన జ్ఞానముగల విద్వాంసునకు, జ్ఞానహీనునకువలె ప్రాణోత్క్రాన్తి అనగా ప్రాణప్రయాణము ఏమి కలదా? లేక ఏమైన విశేషమున్నదా? అను నపేక్షకలుగగా, దానికి సమాధానమును చెప్పెను. అచట నిరపేక్షునకు, ఏకోంక లేని యోగికి ప్రాణోత్క్రమణములేదు.

"నతస్య ప్రాణా హ్యుత్క్రామన్తి హైవ సమవలీయన్తే"

అను శ్రుతిలో జ్ఞానియొక్క ప్రాణములు ఉత్క్రాన్తినొందవు. ఇచటనే బాగుగా ఆత్మలో లీనమగుననిగలదు. కావున జ్ఞానవంతుని ప్రాణములు ప్రత్యగాత్మతో

అభిన్నమగు పరమాత్మయందే లీనములగుచున్నవి. సకామ్యుఁడై బ్రహ్మలోకము పొందఁగోరిన వానికిని ప్రాణోత్క్రాన్తిపద్ధతి అనేకవిధములుగా వినఁబడుచున్నది. ఎట్లన? విద్వాంసుని ప్రాణములు ఒకప్పుడు నాడీరశ్మి సంబంధముతోడను (అనగా ఇళాపింగళాది నాడులద్వారా సహస్రారము చేరుటచేఁగల్గు కపాలభేదనముచేతను), ఒకప్పుడు అర్చిరాది మార్గమునను, ఒకప్పుడు అగ్ని వాయు సూర్యమార్గములనుండియు పయనించును. అజీవుడే ఈదేవయాన మార్గమునుచేరి, అగ్నిలోకముచేరును. విద్వత్పురుషుడు ఈలోకమునుండి పోవునపుడు ఆతని ప్రాణములు వాయువును చేరును.

"సూర్యద్వారేణతే విరజాః ప్రయాన్తి" మున్నగు శ్రుతులవలన, విద్వాంసుఁడైన జీవుడు విరజస్కుడై సూర్యమండలముద్వారా పయనించును. అని తెలియుచున్నది ఇట్లు మార్గానుసరణమున అనియమము ప్రాప్తించినచో, ఏదేని నియమము చెప్పదగియుండునుగదా! దానినిగూర్చి చెప్పదొడగెను.

"శతంచైకాచహృదయస్యనాడ్యః
తాసాంమూర్ధాన మభినిస్సృతైకా।
తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి॥"

అను కఠశ్రుతిలో హృదయమునకుచెందిననాడులు నూటయొక్కటి (101) గలవు. వానిలో సుషుమ్నానాడి మూర్ధమునకుపోవును దానికి సూర్యకిరణములతో సంబంధముగలదు అందుచే యోగమునయున్న విద్వాంసుని ప్రాణములు సుషుమ్నానాడిద్వారా పయనించి, సూర్యరశ్ములను అనగా సూర్యకిరణములను అనుసరించి పయనించును. ఆవిషయమే బ్రహ్మసూత్రములలో నాల్గువ అధ్యాయమున మూడవపాదమునగల "రశ్మ్యనుసారి" అను సూత్రముచే చెప్పఁబడినది కావున విద్వాంసుని ప్రాణములు సూర్యరశ్మిద్వారా పయనించునను నియమము కలదని తెలియుచున్నది.

అంశువులు, రశ్ములు, అదాభ్యము, అధిపతి మున్నగునవి ప్రాణములను గ్రహించుటచే గ్రహములాయెను. తేజస్సుతో నిండిన సుషుమ్నానాడికి అంశువు అందురు. "తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి విష్వఙ్ఙన్యా ఉత్క్రమణేభవన్తి" అను శ్రుతిచే మూర్ధమునగల సుషుమ్నానాడి, ప్రాణములను గైకొని ఊర్ధ్వముగా పయనించుచు, సూర్యకిరణ మార్గముద్వారా జీవుని బ్రహ్మలోకమునకు చేర్చును కావున విద్వాంసుడు అమృతత్వమును అనగా మోక్షమును పొందును. విద్వాంసులు కానివారి ప్రాణములు ఇతర నాడుల ద్వారా పయనించునని తెలియుచున్నది కాన నాకు అంశువు నొసంగుము.

2. వివరణము:-

రశ్మి శబ్దమునకు కిరణము, పగ్గము అను అర్థములుగలవు.
"ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవతు।
బుద్ధింతు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ॥"

అను కఠశ్రుతిలో పరమాత్మ జీవునిలో ప్రత్యగాత్మగా నుండును ఆతడే రథికుడు; జీవుని శరీరము రథము; బుద్ధి సారథి; మనస్సు రశ్మి; అని చెప్పబడెను. కావున ఇచటగల పగ్గము మనస్సు. సంకల్ప వికల్పములతో నిండియుండుట దాని లక్షణము. అట్టి మనస్సును పరమాత్మయందు లగ్నము చేయుటకు నిగ్రహము అవసరము. దానిని సూర్యచంద్ర కిరణములతో అనుసంధించుట ముఖ్యము. కావున మనస్సు రశ్మియాయెను అదియే ముక్తిని చేర్చు తేజోమయ కిరణము. దానిని నాకొసంగుడు.

*విష్ణుసూరి:—*

యోగశాస్త్రమున చెప్పినట్లు బ్రహ్మవేత్తయొక్క ప్రాణోత్క్రాంతి సమయమున అతని ప్రాణరశ్మి, ప్రియతమవలె, సుషుమ్నానాడిచే ఆలింగితమై, సూర్యరశ్మిలతో అవినాభావమొందినదై, బ్రహ్మలోక గమనమునకు ఊర్ధ్వముగా బయల్వెడలును. కాన రశ్మి సంబంధమును నాకొసంగుము.

3. వివరణము:-

అదాభ్యపదమును, "అత్+అ+అభ్య" అని విభజింపవలెను. "అద = భక్షణే" అను ధాతువునుండి అత్ అను పదమువేర్పడెను. "అద్యతేఽత్తి చభూతాని" అను శ్రుతిచే "అత్" అను పదమునకు భూతకోటిని మ్రింగి తనలోనికి తీసికొను పరమాత్మయని యర్థము ఏర్పడెను

"అ" అనగా శక్తి; అభయందు = శోభయందు కలది అభ్యము. మొత్తము పైని శక్తిపురుషుల శోభలోగల భూతకోటిని అదాభ్యమందురని తెలియు చున్నది శక్తిపురుషుల అభ = కాంతి, భూతకోటిని తనలోనికి గ్రహించును గాన అదాభ్యము గ్రహమాయెను. కాన తనలోనికిగ్రహించు అదాభ్యమును నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:— భూమి, నీరు. గాలి, అగ్ని, అకాశము అనెడి పంచభూతములచే జీవులకు శోషణము అనగా ఎండుట, ప్లోషణము అనగా మండుట, తగ్గుట మున్నగునవి జరుగును. సుషుమ్నానాడిద్వారా ప్రాణోత్క్రాన్తి జరుగుటచే జీవులకు శోషణప్లోషణాదులుండవు. అపుడు జీవకోటి అక్షోభ్యమగును. కాన నాకు అదాభ్యమును అనగా అక్షోభ్యము నొసంగుము.

4. వివరణము:-

"అధికంపద్యతఇతి = అధిపతిః" అను వ్యుత్పత్తిచే అధిపతియగును. అగ్నివాయుసూర్యులద్వారా. ప్రాణోత్క్రాంతి జరుగును. జీవులు ముక్తులగు దురు. కావున జీవులను అధికముగాపొందు, సూర్యాగ్నివాయువులకు అధిపతి యను నామమువచ్చెను. అందుచే అవి అధిపతి గ్రహములాయెను. వానిని నాకొసంగుడు.

విష్ణుసూరి:మాకు చెందిన జీవుడు ఈవిధముగా ముక్తుడగుగాక యని సూర్యాగ్ని వాయువులుకోరుదురు. వారితో కలియుటచేతనే జీవులకు అణిమాది సర్వసిద్ధులు లభించును అసిద్ధులకు వీరు ముగ్గురును అధిపతులు. వారిలో ప్రధానాధిపతి సూర్యుడు. అందుచే అతడు అధిపతి గ్రహము. కావున వానిని, వానిశక్తిని నాకొసంగుము.

"ఉపాగ్ంశశ్చమేఽంతర్యామశ్చమ
ఐంద్రవాయవశ్చమే మైత్రావరుణశ్చమే"

**అర్థము:-**

సా. భా:- ఉపాంశుశ్చ = ఉపాంశువును, అంతర్యామశ్చ = అంతర్యామమును, ఐంద్రవాయవశ్చ = ఇంద్రవాయువులకు చెందిన ఐంద్రవాయవమును, మైత్రావరుణశ్చ = మిత్రావరుణులకు చెందినదియును, మే = నాకు, అగుగాక.

5. వివరణము:—

అంశువు, రశ్మియున్నగువానివలె, ఉపాంశువును గ్రహమేయగును.

"శుక్రంతే శుక్రేణ గృహ్ణామ్యహ్నోరూపేణ
సూర్యస్యరశ్మిభిః" అను శ్రుతిలో, ఓగ్రహరాజమా! నీ శుక్రతేజస్సును శుక్రునితోడను, అహముయొక్క రూపముతోడను సూర్యరశ్ములతోడను గ్రహించుచున్నాననిగలదు జ్యేష్ఠోవావిషగ్రహాణామ్"
అను శ్రుతిలో గ్రహములలో సూర్యుడు జ్యేష్ఠుడనిగలదు. కావున పై శ్రుతులచే అంశువు, రశ్మియున్నగువానివలె జ్యేష్ఠులై ఉపాంశువు మున్నగునవియును గ్రహములే యగునని తెలియుచున్నది.

ఉపాంశువు అనగా రహస్యస్థలము. కానరానిచోటు అన్నమాట. ఉప = సమీపముననున్న, అంశువు అనగా కిరణములుగలవాడు ఉపాంశువు. గ్రహములలో జ్యేష్ఠుడైన సూర్యుని కిరణములచెంత ఇతర గ్రహములైన చంద్రాదులయొక్క కిరణములు కానరావు. చంద్రాదులు సూర్యుని సమీపముననున్న, సూర్యునిచాటున నుండుటచే ఉపాంశువులైరి. ఉపాంశువులైన చంద్రాదులును, జీవులకు అహోరాదికమునొసంగి, ప్రాణోత్క్రాంతి సమయమున వారిని స్వీకరింతురు. కావున వారును గ్రహములే. అందుచే వారిని అయ్యుపాంశువు లను నొసంగుడు.

విష్ణుసూరి:-

నాడులలో సుషుమ్నానాడి పెద్దది. దానికి ఉప అనగా సమీపముననున్న ఇడాపింగళానాడులు ఉపాంశువులు. వానిలో ఇడానాడి మర్త్యలోకమును, పింగళానాడి స్వర్లోకమును చేర్చును; అను విషయము

"ఇడయా మర్త్యలోకం పింగళయా స్వర్లోకమ్"

అను శ్రుతివలన తెలియుచున్నది. కావున సహస్రారమును చేరుటకు ఉపాంశువును నాకు సహాయకారులుగానున్నట్లు ఒసంగుము.

6 వివరణము-

"యా ప్రాపణే" అను ధాతువునుండి యేర్పడిన యామ పదమునకు చేర్చునది యని యర్థము అంతః = లోనికి, అనగా సూర్యాది లోకముల లోనికి జీవులను చేర్చుగ్రహమును అంతర్యామ మందురు. అంతేకాదు. "యము = ఉపరమే" అను ధాతువునుండియు యామ పదమేర్పడును అను పక్షమున, ప్రాణోత్క్రాంతి సమయమున, ఊపిరిని, కంఠధ్వనిని అడంచి, లోనికి అనగా పైలోకములలోనికిఁగొనిపోవు గ్రహమును అంతర్యామ మందురు. దానిని నాకొసంగుడు.

విష్ణుసూరి:—

మనస్సునకు స్థానము మెదడు. బుద్ధికి స్థానము హృదయము నామనస్సు ఎచటనుండునో, ఎచటకుఁగొనిపోఁబడునో, దానిని అంతర్యామ మందురు దానిని నాసంగుము.

7. వివరణము:—

ప్రతిజీవుని వాని సత్కర్మల ననుసరించి, ఇంద్రలోకమును చేర్చు వాయువును ఐంద్రవాయవమందురు. ప్రాణులను గ్రహించు కారణమున ఇది గ్రహమాయెను.

"ఇంద్రోమేమూర్ధ్నిశ్రితః" అనెడి సంజ్ఞాన మంత్రముననుసరించి జీవుల మూర్ధ నాళ్రియుందియుండు దేవత ఇంద్రుడని తెలియుచున్నది. మూర్ధము సహస్రారముగల తావు. అది ఇంద్రలోకము. అచటకు చేర్చు వాయువు ఐంద్రవాయవను గ్రహమన్నమాట. మృత్యుభక్షణేష్టి గావించిన జీవులకు జీవనైశ్వర్యము నొసంగు గ్రహమును ఐంద్రవాయవగ్రహమందురు. కాన దానిని నాకొసంగుడు.

విష్ణుసూరిః-

ప్రాజ్ఞుడైన జీవుని ఐంద్రవాయువు అందురు. విశ్వతైజస ప్రాజ్ఞులలో ప్రాజ్ఞుని అంశ జీవులలోనున్నచో ఐంద్రవాయువు అగును సుప్తిలో ఇంద్రుడు సాక్షిగా నుండును. సుప్తిలోనున్న జీవుని వాయువు ప్రాజ్ఞుని గావించి కేవలము మేల్కొల్పును. బ్రహ్మను చేర్చును. కావున ఐంద్రవాయవమును నాకొసంగుము.

8. వివరణము:—

మిత్రావరుణుల సమష్టిరూపము మైత్రావరుణము. సర్వభూతముల నావరించి, వారిపై ప్రేమతో నుండి, వారి కోరికలను తీర్చుచు, సూర్యవరుణ లోకములను చేర్చు వాయువును మైత్రావరుణ గ్రహమందురు. కావున దానిని నాకొసంగుడు.

విష్ణుసూరిః- మిత్రావరుణుల తేజస్సుగల జీవుడు తైజసుడు. వానిని మైత్రావరుణుడందురు. అతడే స్వప్నప్రపంచములోనున్న జీవుడు అన్నమాట.

"అత్రైవాస్యజ్యోతిర్భవతి" అను సూక్తిచే స్వప్నావస్థయందును జ్ఞానియైనవాడు జ్యోతిస్వరూపుడై ఆత్మయగునని తెలియుచున్నది. ఇదియే స్వప్న తురీయమని ప్రశ్నోపనిషత్తులో గలదు. (ప్రశ్నోపనిషత్తులో 5-7). అతనిలో మిత్రుని అనగా సూర్యునియొక్క అంశయుండును. వరుణుడనగా, జీవుల శరీరమునగల జలధాతువు. అందు వరుణుని అంశయుండును. మిత్రావరుణుల ప్రభావముచేతనే జీవులలో స్వప్నావస్థ నిర్మింపబడును కావున మైత్రావరుణుని ఒసంగుము

"అశ్వినశ్చమే ప్రతిప్రస్థానశ్చమే శుక్రశ్చమే మంథీచమే"

అర్థము:-

సా.భా.— అశ్వినశ్చ = అశ్వినులును. ప్రతిప్రస్థానశ్చ = ప్రతిప్రస్థానమును, శుక్రశ్చ = శుక్రమును, మంథీచ = మంథియను దానిని, మే = నాకు, ఒసంగుము.

9. వివరణము:—

అశ్వము అనగా అశ్వత్థ వృక్షము. జీవుని శరీరము అశ్వము అశ్వము నకుచెందినవారు అశ్వినులు. "శ్వ = రేపటికి, న = లేనిది" అశ్వము అగును అనగా అశాశ్వతమన్నమాట. శరీరము అశాశ్వతము కాన అశ్వమాయెను. దానిని నిల్పుటకు పంచభూతములు, పంచప్రాణవాయువులు ముఖ్యములు. అవి శరీరమును గ్రహించి నిల్పియుంచును. అందుచే అశ్వినములు గ్రహము లాయెను. వానిని నాకొసంగుము. శరీరమును బట్టియుంచు మనోబుద్ధులు రెండు అశ్వినీదేవతలు ఇరువురు. అశ్వినీదేవతలు స్వర్వైద్యులై స్వర్గమును నిల్పుదురు. అటులనే మనోబుద్ధులు అశ్వమును, శరీరమును పట్టియుంచును కాన గ్రహములాయెను. అవి సూర్యచంద్రాంశలతోనున్నవి. కాన గ్రహములనుట సమంజసము.

విష్ణుసూరి:-

అశ్వినుడనగా జాగ్రదవస్థలోనున్న జీవుడు. అతడు గంధము ఉప లక్షణముగాగల పృథివీతత్త్వముతోనిండిని దేహము కలవాడు. అతడును అచ్చటనుండుగాక. వానిని నాకు ఒసంగుము.

10. వివరణము:— ప్రతిప్రస్థానశబ్దముచే ద్విదైవత్యగ్రహముతోనున్న ప్రతినిధిని గ్రహించవలెను. ప్రస్థానము అనగా ప్రయాణము. ప్రతిప్రస్థాన మనగా మరల వచ్చుట దీనిచే జీవుల రాకపోకలు తెలియుచున్నవి. జీవుల రాకపోకలు అనగా జీవుల జననమరణములన్నమాట. అవి ప్రాణాపానవాయువుల సంచారముచే కల్గును. ప్రాణాపానములు జీవులను గ్రహించియుంచును కావున గ్రహములు అయెను

అవి ప్రాణాయామక్రియలో సక్రమముగా పోయినచో జీవుడు కపాల మోక్షమునొంది బ్రహ్మలోకమునుచేరును. ప్రాణాయామక్రియలో అవి వ్యుత్క్రమముగా నేగినచో జీవుడు దుర్మరణమునొంది నరకలోకముచేరును. కావున సక్రమమైన ప్రతిప్రస్థానము నాకొసంగుడు.

**విష్ణుసూరి:-**

ప్రతిప్రస్థానము బ్రహ్మలోకగమనమును సూచించును. తపో, యోగ ధ్యాన, జ్ఞానమార్గములననుసరించి జీవుడు బ్రహ్మలోకముచేరగలడు. కావున నాకు ప్రతిప్రస్థానమును ఒసంగుము.

11. వివరణము:—

నవగ్రహములలో ఒకడు శుక్రుడు శివునిరేతస్సునుండి జన్మించిన వాడు. శుక్లవర్ణుడు. ఆతని దశలో జీవులకు విద్యలు లభించును అయినను అతడు రాక్షసగురువగుటచే జీవులలో రాక్షస గుణములను ఇనుమడింపఁ జేయును. దేవతలకు శుచం = దుఃఖమును, రాతి = దదాతి ఇచ్చుచున్నాడు. అందుచే జీవులలోగల దైవీసంపదను తగ్గించి, వారికి దుఃఖము కల్గించును. అందుచే విద్యావిషయములలో మాత్రము ఆతని దయ నాకు కల్గునట్లు కావింపుడు.

**విష్ణుసూరి: —**

పైన చెప్పిన అర్చిరాది మార్గములు యథాయథముగా దీనిలోనే అంతర్భావమునొందుటచే ఏయొకభేదముండదు; అని తెలిసికొనవలెను. పిమ్మట పైన చెప్పినట్లు నాడీరశ్మి సంబంధమువలన బ్రహ్మలోకమును చేరిన వానికి, ప్రథమమున శుక్రగ్రహమును పేర్కొని విరజాక్రమమును విధించుచున్నాడు. విరజా అను పేరుతో సుఖానదియొకటి ప్రసిద్ధమైయున్నది. అమ్మాతము, ఆహ్లాదమును కల్గించునట్లు రజోగుణము లౌకిక కర్మలందు ఆసక్తిని, లోభమును కల్గించి ఆనందపఱచును. కాన శుక్రమును విరజానదిగా

పేర్కొనిరి. శుక్రధాతువు రజోగుణముచే ఉద్రేకముచెంది స్త్రీవాంఛను, లౌకిక వాంఛలను వృద్ధిచేయును. అందుచే విరజానదిని దాటనిదే ముక్తి లభింపదు. కావున సన్న్యాసులు సన్న్యాసదీక్షగైకొనునపుడు

"విరజావిపాప్మాభూయసగ్గ్ స్వాహా"

అనెడి నారాయణమంత్రములతో లౌకిక వాంఛలన్నింటిని అగ్నిలో హోమము చేయుదురు. విరజానదిలో మునిగియున్నవారికి, కామ క్రోధము లడంగవు. అవిపూర్తిగా తొలగనిదే ముక్తి లేదు. కాన, మహాదేవా! నాకు శుక్రగ్రహ విముక్తినిగావింపుము.

12. వివరణము:-

"మంథ = విలోడనే" అను ధాతువునుండి యేర్పడిన మంథిన్ పదమునకు మథించునది యనియర్థము. మంథి, మంథా యనగా కవ్వము అని అర్థము. కవ్వము పెరుగును మథించి, వెన్నను పుట్టించును. మజ్జిగను తయారుచేయును. మంథరపర్వతము పాలసముద్రమును కవ్వమువలె మథించి, అమృతము మున్నగు అమూల్యవస్తువులను వెలికితీసెను అటులనే పంచప్రాణవాయువులలో నొకటగు వ్యానవాయువు శరీరమంతటను తిరుగుచు శరీరభాగములందలి మలినమును తొలగించి, శుభ్రరక్తమును శరీరమంతటి కిని పంపించి, జీవుని బుద్ధిని సమస్థాయిలో ఉంచును. కావున మంథిన్ శబ్దము చే తెలియు వ్యానవాయుగ్రహమును నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:-

జీవుడు జీవనమనెడి సముద్రమున కవ్వమువలె తేలియుండును అతడు మంచిచెడ్డలను విలోడనచేసి, మనోబుద్ధులను సన్మార్గమున ఉంచి తరించ వలెను. అందుచే నన్ను మంథిగా ఉంచి తరింపజేయుము.

"అగ్రయణశ్చమే వైశ్వదేవశ్చమే ధ్రువశ్చమే వైశ్వానరశ్చమే"

**అర్థము:-**

సా. భా:- అగ్రయణశ్చ = అగ్రయణమును, వైశ్వదేవశ్చ = వైశ్వదేవమును, ధ్రువశ్చ = ధ్రువగ్రహమును, వైశ్వానరశ్చ = వైశ్వానరమును, మే = నాకు, ఒసంగుము.

13 వివరణము:—

అగ్నిష్టోమములో ప్రథమసోమము అగ్రయణము. అగ్నియొక్కయు సోమునియొక్కయు కలయికగల ద్వంద్వస్వరూపగ్రహము అగ్రయణము. దీనిని సోమయాగమున ఆరాధించుటచే జీవులకు అగ్ని జీర్ణశక్తిని ఆయుస్సును ఒసంగును. సోముడు (చంద్రుడు) జీవులకు ఆహారమును, ఆనందమును ఒసంగును. ఈరెండు గ్రహముల సమష్టిరూప గ్రహము అగ్రయణము అది నాకు తన శక్తినొసంగి రక్షించునుగాక. కాన దానిని నాకొసంగుడు.

**విష్ణుసూరి:—**

"అరశ్చణ్యశ్చ ఆర్ణవౌ" వ్యాకరణమురీత్యా అరణ్యప్రత్యయములు చేరుటచే అగ్రయణ పదమేర్పడెను. సోమయాగమున అగ్నిషోములు ప్రధానముగా ఆరాధింపబడు గ్రహములు. వారు జీవులలో జఠరరూపమున, మనోరూపమునను ఉండిరి. అచేతనములందును వీరిశక్తికలదు. కావున అగ్రయణ గ్రహమును నాకొసంగుము.

14. వివరణము:—

సోమయాగమున విశ్వేదేవులును, వారికి చెందిన వైశ్వదేవమును గ్రహములుగా గ్రహింపబడి పూజింపబడుచున్నారు. విశ్వేదేవులు

సకలమును ధ్వంసముచేసియును, మఱల దానిని యథాస్థితికి తేగలరని ఇంతకుముందు చెప్పబడెను. ఆ విశ్వేదేవులు సోమయాగమున గ్రహములుగా గ్రహింపబడి పూజింపబడుచున్నారు. కారణమేమన? సోముడు (చంద్రుడు) శివాంశయే. అతడు జీవుల శరీరమున ఇళానాడిగా, మనస్సుగానున్నాడు. అతనిచే అధిష్ఠింపబడిన జీవశరీరము కర్మవశమున, విశ్వేదేవులచే ధ్వంసము చేయబడినను, వారి దయ సంపాదించినచో వారే మఱల జీవశరీరమును సృష్టించి యొసంగగలరు. అటులనే బ్రహ్మాండమును ప్రకాశింపజేసి, ఆహార మొసంగి చంద్రుడు రక్షించినను, అది కాలవశమున విశ్వేదేవులచే నశింపజేయ బడినను. వారి యనుగ్రహముచేతనే యథాస్థితికి వచ్చును. అందుచే సోమ యాగమున వైశ్వదేవ గ్రహముగా గ్రహింపబడి పూజింపబడుచున్నది. కాన వైశ్వదేవమును దేవులారా! నాకొసంగుడు.

విష్ణుసూరి:-

"న+శ్వ+థః = అశ్వత్థః = రేపటికి ఉండనిది." అది బ్రహ్మాండము అదియే జీవదేహము. అదియే ప్రకృతిలోగల అశ్వత్థవృక్షము. అదియజ్ఞము లందు సోమసవన నామకము. అది విశ్వదేవులకు నివాసము విశ్వేదేవులచే నొకప్పుడది చెడినను, మఱల వారి దయచేతనే ప్రతిష్ఠితమగును కావున వైశ్వదేవమును నాకొసగుము.

15. వివరణము:— ధ్రువుడు సోమయాగమున గ్రహముగా పూజింపబడు చున్నాడు. ఉత్తానపాదుని పుత్రుడగు ధ్రువుడు సవతితల్లిచే తరుమబడి, శాశ్వతస్థానము పొందుటకు తపంబొనరించి, విష్ణు సాక్షాత్కారముచే శాశ్వత స్థానమంది, ఈనాటికి అంతరిక్షమున ధ్రువనక్షత్రముగా కానవచ్చుచున్నాడు. అదియే ధ్రువమండలము దానిసాయముచేతనే ఎడారులందును, సముద్రము నందును పయనించువారు, దిక్కులను గుర్తించి పోగలుచున్నారు. ధ్రువుడు తపంబుచే బ్రహ్మ విష్ణు మహేశ్వర తేజస్సులను పొందియున్నాడు. అతడే జీవుల దేహమున నిశ్చయాత్మక బుద్ధిగానున్నాడు. అతనిచేతనేజీవులకు నిశ్చయ జ్ఞానము కల్గుచున్నది. ఆ ధ్రువుని దయచేతనే జీవయాత్రయు, బ్రహ్మాండ పుటునికియును సాగుచున్నవి. జీవులు ధ్రువుని దయచేతనే మంచిచెడ్డలను తెలిసికొని ప్రవర్తించుచున్నారు. కావున దేవులారా! ధ్రువుని అనగా ధ్రువ గ్రహదయను నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:-

ధ్రువుడు బ్రహ్మసాక్షాత్కారముచెంది, భ్రమరకీటకన్యాయమున బ్రహ్మయై చిరాయువైయున్నాడు. అతని దయగలవారు చిరాయుష్కులగుదురు కావున ధ్రువుని నాకు ఒసంగుము.

16. వివరణము:—

వైశ్వానర సూక్తములో అవనయన దశలో ధ్రువగ్రహ విశేషము చెప్పబడెను. ధ్రువుడు బ్రహ్మత్వముపొందినట్లే సర్వవ్యాపకుడై సర్వులకు మేలు చేయునట్లు అగ్నియును సర్వవ్యాపకుడై సమస్తమునకు మేలుచేయుకారణమున వైశ్వానరుడై సోమగ్రహమాయెను. విశ్వనరులకు (సకలనరులకును) మేలు చేయువాడగుటచే అగ్నిదేవుడు వైశ్వానరుడాయెను. అగ్నిచేతనములందుండి వారు తినెడి చతుర్విధాహారమును బచనముచేయుచున్నాడు. అచేతనములందుండి వానికి కాంతిని చేర్చుచున్నాడు. ఈవిధముగా సమస్తమును గ్రహించువాడు కావున గ్రహమాయెను.

"అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః,
ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్॥"

అను గీతాసూక్తిలో పైవిషయమే చెప్పబడెను. అంతేకాదు. సర్వత్ర ప్రవేశించువాడు కావున విశ్వుడును, సర్వమును స్వవశము కావించుకొనువాడు కావున నరుడునై అగ్నివైశ్వానర శబ్దవాచ్యుడాయెను. అందుచే అగ్నివైశ్వానర గ్రహమై సోమయాగమున పూజింపబడుచున్నాడు. కాన వైశ్వానరుని నాకొసంగుడు.

విష్ణుసూరి:-

చిరాయువై బ్రహ్మయైన ధ్రువునకు వైశ్వానరుడు మంత్రి అయెను. రాజునకు అనుకూలముగానుండి మంత్రి సకల వ్యవహారములు నిర్వహించునట్లు,

లోకమునకు దిఙ్మార్గములను చూపి తనచే జ్ఞానులైన జీవులకు అగ్ని ఆయురారో గ్యైశ్వర్యములనొసంగి కాపాడుచున్నాడు. కాన వైశ్వానరుని నాకొసంగుము.

"ఋతుగ్రహాశ్చమేఽతిగ్రాహ్యాశ్చమే ఐంద్రాగ్నశ్చమే
వైశ్వదేవశ్చమే"

**అర్థము:-**

సా. భా:- ఋతుగ్రహాశ్చ = ఆరుఋతువులును, నవగ్రహములును, అతిగ్రాహ్యాశ్చ = మిక్కిలిగ్రహింపదగిన ఇతర గ్రహములును ఐంద్రాగ్నశ్చ = ఇంద్రాగ్నులకలయికయును, వైశ్వదేవశ్చ = వైశ్వదేవమును, మే = నాకు (ఒసంగఁబడుదురుగాక.)

17. వివరణము:-

ఋతుగ్రహములును సోమయాగ గ్రహములే ఋతువులను మాత్రమే గ్రహములుగా చెప్పినచో ఏకదైవత్యము అగును. ఋతువులను, గ్రహములను గ్రహములుగా చెప్పినచో ద్విదైవత్యము అగును. దీనిని ద్విదైవత్యముగానే చెప్పవలెను. "ఋ = గతౌ" అను ధాతువునుండి యేర్పడుటచే ఋతువులు గతించు చుండునని తెలియుచున్నది. ఋతువులు ఆరు వీనిలో మొదటిదగు వసంతము చేతనాచేతనము లన్నింటియందుండి, గ్రహించి, వాని కానందము కల్గించును. ఇందు భగవంతుని విభూతికలదు కావుననే

"ఋతూనాంకుసుమాకరః"

అని గీతాసూక్తిలో వసన్తము చెప్పబడెను. రెండవది గ్రీష్మము. ఇది రాజులకు యుద్ధానుకూలమగుకాలము. చేతనాచేతనము లందలి రసమును గ్రహించి, తపింపఁజేసి, వానికి మాధుర్యమునుచేకూర్చును తేజస్సును, దార్ఢ్యమును ఆపాదించును మూడవది వర్షఋతువు. ఇది సస్యానుకూలకాలము. సంవత్స రీణమగు కర్మఫలము దీనిపై ఆధారపడియుండును ఇది చేతనాచేతనములను తడిపి, తాపముపోగొట్టి గ్రహించియుండును. ఇది లక్ష్మీగౌరీ పూజలతో

ఆరంభమగును. నాల్గవది శరదృతువు. ఇందు రాజులు దుర్గాదేవిని పూజించి దండయాత్రలకు బయలుదేరుదురు. ఇది శక్తిశివుల పూజలకు ప్రధానము. ఇది నైర్మల్యముతో చేతనాచేతనములను గ్రహించి, వానికి పవిత్రతను చేకూర్చును. ఐదవది హేమంతము. ఇందు సస్యఫలములు గృహములు చేరుటచే అవి లక్ష్ములతో తాండవించును. చేతనాచేతనములు మిక్కుటమగు చల్లదనముతో గ్రహింపబడియుండును ఆరవది శిశిరము. ఇది శుభకార్యములకు నిలయము. చేతనాచేతనములన్నియును సూర్యునకభిముఖములుగా గ్రహింపబడును అందుచే ఇవన్నియును గ్రహములై సోమయాగమున ఆరాధింపబడును. సూర్యాది గ్రహములు తొమ్మిది. ఇవి చేతనాచేతనములన్నింటిని తమతమ తేజస్సులతో గ్రహించి శుభాశుభ కర్మఫలముల ననుభవింపజేయును. అందుచే సోమయాగమున ఆరాధింపబడును.

ఋతువుల చరిత్రము అరుణమునందును గ్రహముల చరిత్ర గ్రహమంత్రములందును గలదు. ఇవియన్నియు నుపకారులే కాన వీనిని నాకొసంగుడు.

విష్ణుసూరి:-

ఋతువులు గ్రహములును మూర్తిమంతములే. ఇవి జీవుల భౌతిక దేహములందు అణురూపమున గలవు. శక్తి నొసగునవి కావున వీనిని నాకు అనుకూలముగా నొసంగుము.

18 వివరణము:—

అతిగా గ్రహింపదగినవి అతి గ్రాహ్యములు. ఋతుగ్రహాలకంటె భిన్నముగానున్న నక్షత్రములు, మండలములు, కాలమునకు చెందిన అయనములు మాసములు మున్నగునవియును అతిగ్రాహ్యములగును ఇవియును చేతనాచేతనముల వృద్ధిక్షయములకు తోడ్పడునవే కావున నేను వానిని నాకు ఒసంగుడు.

విష్ణుసూరి;—

యమనియమాదులచే అతిశయముగా మునులచే గ్రహింపబడునవి అతి

గ్రాహ్యములు. సర్వవేదశాస్త్రములును, పురాణములును, షడంగములును (అనగా శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము అనునవి) అతి గ్రాహ్యములు. అవి మూర్తిని ధరించినవై నాకు ఉపయోగపడు నట్లు ఒసంగుము.

19 వివరణము:—

ఇంద్రాగ్నులను తెల్పుటచే ఇదియును ద్వీదేవతాకమైన గ్రహమేయగును. త్రిలోక రక్షణముగావించు ఇంద్రుడు జీవుల మూర్ధనాశ్రయించి యుండును. ఆయుర్దాయము నొసగు అగ్ని, జీవుల జఠరము నధిష్ఠించియుండును. వీరిరువురును జీవుల మేలుకోరువారే. కావున సోమయాగమున గ్రహములుగా పూజింపబడుచున్నారు. వారిని నాకొసంగుడు.

విష్ణుసూరి:—

ఇంద్రాగ్నులకు సంబంధించు ఉపాసనా మార్గమును, కర్మమార్గమును జీవుడనగు నా హృదయమున స్ఫురించునుగాక. బ్రహ్మవేత్తకు ఈయిచ్ఛ కలుగదు. అయినను అతని హృదయస్థ విషయము ఇందు అశాసింపబడెను.

20. వివరణము:-

విశ్వేదేవులు విశ్వమంతటిని ప్రకాశింప జేయుదురు. విశ్వమందలి జీవరాసులను రక్షింతురు. కాన విశ్వేదేవులకు చెందిన వైశ్వదేవము ఇందు రెండు సార్లు పేర్కొనబడెను. వానిలో మొదటిది ప్రాతస్సవనమందును. రెండవది తృతీయ సవనమందును పేర్కొనబడెను. ఇందు వైశ్వదేవము గ్రహముగా ఆరాధింపబడును. దానిని నాకొసంగుడు.

విష్ణుసూరి :— వైశ్వదేవపదముచే పంచమహాయజ్ఞములు సూచింపబడును. 1) దేవయజ్ఞము, 2) పితృయజ్ఞము, 3) భూతయజ్ఞము, 4) మనుష్య యజ్ఞము, 5) బ్రహ్మయజ్ఞము అనునని పంచమహాయజ్ఞములను విషయము

"పంచవా ఏతే మహాయజ్ఞాస్స తతి ప్రతీయన్తే,
సతతి సంతిష్ఠన్తే, దేవయజ్ఞః పితృయజ్ఞో
భూతయజ్ఞో, మనుష్యయజ్ఞో బ్రహ్మయజ్ఞ ఇతి"

అనెడి స్వాధ్యాయ మంత్రముచే తెలియుచున్నది ఇవి నిత్యకర్మలలో చేరును. వీనిచే జీవులకు అమితలాభముచేకూరును. కాన వైశ్వదేవమును నాకొసంగుము

"మరుత్వతీయాశ్చమే మాహేంద్రశ్చమ ఆదిత్యశ్చమే
సావిత్రశ్చమే"

అర్థము:-

సా భా:- మరుత్వతీయాశ్చ = మరుత్వతీయములును, మాహేంద్రశ్చ = మాహేంద్రమును, ఆదిత్యశ్చ = ఆదిత్యమును, సావిత్రశ్చ = సావిత్రమును, మే = నాకు (అగుగాక)

21. వివరణము:—

మరుత్వత్ అను పదమునకు మేఘుడు, ఇంద్రుడు, హనుమంతుడు అను అర్ధములుగలవు. మరుత్తులు = వాయువులుగలది మరుత్వతము,మేఘము దానికి చెందిన శక్తులు మెఱపులు, అగ్నిపిడుగులు, వర్షము మున్నగునవి మరుత్వతీయములు అగును. వానివలన లోకములకు నష్టమువాటిల్లకుండు టకై మరుత్వతీయములను గ్రహములుగా భావించి, సోమయాగమున ఆరా ధింతురు. మరుత్వన్తుడైన ఇంద్రునియొక్క శక్తులు పరిపాలనకు, ఐశ్వర్యము నకు చెందియుండును. వానివలన లోకమునకు మేలుకల్గుటకై గ్రహములుగా భావించి ఆరాధింతురు. మరుత్వంతుడు హనుమంతుడు. అతని శక్తులు రాక్షస హననముద్వారా లోకమునకు లాభదాయకములు. కాన మరుత్వతీయములను లోకులు ఆరాధింతురు. అందుచే మరుత్వతీయములను నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:—

మరుత్వతీయాదులు వ్యుత్క్రమముగా ఐదువిద్యలు. వానిలో మొదటిదగు స్థాపత్యవిద్యను మరుత్వతి అందురు. అది మత్సరజయము వలన లభించును స్థాపత్య విద్యనే స్థాపత్య వేదమందురు. ఇదియే శిల్పవిద్య. దీనిని శిల్పులు ఆరాధింతురు.

22. వివరణము-

మహేంద్రుడు పర్జన్యములకు అనగా మేఘములకు ప్రభువు. అతడు మేఘములద్వారా వర్షము కురిపించుచున్నాడు. పూర్వమేకాదు. ఈనాడుకూడ దేవప్రీతికై యజ్ఞయాగాదులు చేయుచున్నారు. అందుచే ఇంద్రుడు ప్రీతుడై వర్షము కురిపించి పంటలు పండించును ఒకరి సంపద నొకరు వినిమయము చేసికొనుచు భూస్వర్గలోకములను కాపాడుకొందురు. ఈవిషయమే—

"దుదోహగాం సయజ్ఞాయ సస్యాయమఘవాదివం।
సంపద్వినిమయేనో భౌదధతుర్భువనద్వయమ్॥"

అనెడి కాళిదాను సూక్తివలన తెలియుచున్నది. కావున మహేంద్ర గ్రహమును ఆరాధింతురు. దానిని నాకొసంగుడు.

విష్ణుసూరిః-

మోహమును జయించుటవలన మహేంద్రమగు పర్జన్యవిద్యలభించును ఈనాడు మహేంద్రశక్తులను భౌతికములుగా సంపాదించుకొనుచు కృత్రిమ మేఘములను నిర్మించి వర్షము కురిపించుచున్నారు. పంటలు పండించు చున్నారు. కాన మహేంద్రమును నాకొసంగుము.

23. వివరణము:—

ఆదిత్యుడు (సూర్యుడు) గ్రహములకు రాజు, అతని అనుశాసము

వలననే వర్షము కురియును. అతడే ఆరోగ్యప్రదుడు ఆతనితేజస్సే చంద్రుడు మున్నగు గ్రహములందు గలదు. "జ్యోతిషాం రవిరంశుమాన్" అను గీతా సూక్తిచే జ్యోతిస్సులలో సూర్యుడు భగవద్విభూతి గలవాడని తెలియుచున్నది. అందుచే ఆదిత్యుని సోమయాగమున గ్రహముగా ఆరాధించుచున్నారు. కావున నాకు ఆరోగ్య ప్రదునిగా ఆదిత్యునొసంగుడు.

విష్ణుసూరి:—

అదితి అనగా జ్యోతిర్విద్య. లోభజయముచే అదిలభించును. జోతిర్విద్యా ప్రభావము చేతనే తేజోగ్రహములందుండు శక్తిని తెలిసికొనగలరు. దానితో నిండినవాడు ఆదిత్యుడు. ఆతనిని నాకు ఒసంగుము

24. వివరణము:—

సూర్యుని శక్తినే సావిత్రము అందురు. సావిత్రీదేవి గాయత్రీ స్వరూపము గలది. ఆమెశక్తియును సావిత్రమే. ఆమె దయనొందువారు క్రొత్తవస్తువులను కనుగొనగలరు. లోకములను రక్షింపగలరు.. అందుచే సావిత్ర...ను గ్రహముగా ఆరాధించుచున్నారు. ఆ సావిత్రమును నాకొసంగుడు.

విష్ణుసూరి:—

సావిత్రియనగా ఆయుర్విద్య. అది క్రోధమునుజయించుటచే లభించును దానిచే చేతనాచేతనములకు నిలకడను కూర్చవచ్చును. కావున దానిని నాకు ఒసంగుమ.

*"సారస్వతశ్చమే పౌష్ణశ్చమే పాత్నీవతశ్చమే హారియోజనశ్చమే"*

**అర్థము:-**

సా బా.— సారస్వతశ్చ = సారస్వతమును, పౌష్ణమును, పాత్నీవతశ్చ = పాత్నీవతమును, హారియోజనశ్చ = హారియోజనమును, మే = నాకు, ఒసంగుడు,

25. వివరణము:-

సరస్వతి వాగ్దేవత. ఆమెదయలేనిదే ఏ జీవునకును మాటాడు శక్తికాని విద్యలుకాని లభింపవు వేదాది విద్యలన్నియును, ప్రకృతియును శక్తియగు సరస్వతినుండి లభించినవే. అందుచే అవన్నియును సారస్వతములే. సరస్వతియే గాయత్రియై బ్రాహ్మీరూపయై బ్రహ్మను, సావిత్రీరూపయై రుద్రుని, సరస్వతీ రూపయై విష్ణువును చెందియున్నది. అందుచే విజ్ఞానులైన విప్రులు త్రికాలము లందును "గాయత్రీం తర్పయామి, బ్రాహ్మీం తర్పయామి, సావిత్రీం తర్ప యామి, రౌద్రీం తర్పయామి, సారస్వతీం తర్పయామి, వైష్ణవీం తర్ప యామి," అని సంధ్యావందనమున తర్పణముచేయుదురు. అందుచే తర్పణ రూప జ్ఞానమందినవారిపై ఆమె దయచూపి. జీవుల పాప పుణ్యకర్మలను తొలగించును. ఈ విషయమే, తర్పణమందలి, "నిమృజీం" అను పదముచే తెలియుచున్నది సోముడనగా రుద్రుడు. ఆతని తేజస్సే చంద్రునిలో చేరు టచే, చంద్రుడును సోమనామకుడాయెను. ఆసోముని శక్తియేగాయత్రీ, సావిత్రి, సరస్వతి యగుటచే సోమయాగమున సారస్వతమును గ్రహముగా గ్రహించి, పూజించుచున్నారు. ఈసారస్వత గ్రహము అభిషేచనీయమను పేరుగల వికృతిలో చూడదగియున్నది. ఈవిషయమే, "సారస్వతం గ్రహం గృహ్ణామి" అను శ్రుతిసూక్తిలో చెప్పబడినది. ప్రకృతి యనగా ప్రధాన యాగము. వికృతి యనగా దానికి అంగమైన యాగము. ప్రకృతి కార్యము లను వికృతియందును చేయుదురు. కావుననే "ప్రకృతివత్ వికృతిః" అను వచనము ప్రసిద్ధమైనది. సరస్సు అనగా ప్రవాహము, అది కలది కావున నదికి సరస్వతియును నామము వాటిల్లెను. సరస్వతులు నదులు అన్నియును శక్తిస్వరూపయైన గంగనుండి ప్రభవించినవే. గంగ శివశక్తి శివుని తేజస్సు గంగలో కలదు. గంగద్వారా నదులన్నిటియందును శివతేజస్సు సంక్రమించి నది. అందుచే నదులన్నియును ప్రవాహరూపమున ప్రపంచమును, అందలి చేతనాచేతనములను గ్రహించును. కావుననే సారస్వతము గ్రహమాయెను. ఆ సారస్వత గ్రహమును సోమ యాగమున ఆరాధింతురు.

సరస్వతి యనగా దుర్గాదేవి. ఆమెయు శివశక్తియే ఆమె అనేక రూపము లతో రాక్షసులను సహరించినది ఈనాడును దుష్టశక్తిసంహారము శక్తియొక్క రూపాన్తరములచేతనే జరుగును సారస్వతమును దుర్గాశక్తిని గ్రహముగా సోమయాగమున ఆరాధింతురు సర్వస్వతి యనగా గోవు. భూదేవి రూపమున గోవులరూపమున నున్నదంతయును సారస్వతమే అదియే జగత్తులకు ఆధారము కావున సారస్వతగ్రహమును ఆరాధింతురు. ఆసారస్వతమును నాకొసంగుడు.

*విష్ణుసూరి*:-

సరస్వతి యనగా బ్రహ్మవిద్య. అది కామమును జయించుటచే లభించును. కావున కామము తొలగించు సారస్వతము నొసంగుము.

26. వివరణము:-

పౌష్ణగ్రహమును కూడ వికృతి యాగమునందే పూజింతురు. పూష యనగా సూర్యుడు చేతనాచేతనములన్నింటికిని పుష్టినొసంగును పూషయొక్క శక్తిపౌష్ణము. అది కిరణములద్వారా సర్వమును గ్రహించును. కాన గ్రహ మాయెను. దానిని నాకు పోషణకై ఒసంగుడు.

*విష్ణుసూరి*:—

పౌష్ణ పాత్నీవతహారియోజన పదములు బ్రహ్మచర్యగార్హస్థ్య వాన ప్రస్థాశ్రమ సన్న్యాసములను సూచించును. బ్రహ్మచర్యమునగాపించు తపస్సుయొక్క ప్రభావమును పోషించు పౌష్ణమును నాకొసంగుము.

27. వివరణము-

పత్నీవంతులకు చెందినది పాత్నీవతము "పద్లగతౌ" అను ధాతువు నుండి యేర్పడిన పత్నీశబ్దమునకుపొందునది, అంతటను వ్యాపించునది యని

అర్థము యౌగికార్థము ననుసరించి, పత్నీశబ్దము శక్తివాచకము. అని తెలియును. ఆదిశక్తియే జలాగ్న్యాదిరూపములతో అంతటను అవరించియున్నది, ఆమె రూపాన్తరలే పార్వత్యాది శక్తులు, పత్నియొక్క అనగా ఆదిశక్తియొక్క విభూతులు "కీర్తిశ్రీ, వాక్కులు, స్మృతి, మేధా, ధృతి, క్షమ" అనునవి స్త్రీలలో సంక్రమించినవి. అందుచే యజ్ఞాయాగాదులను. శుభకార్యములను అపత్నీకుడుచేయుటకు వీలుపడదు. పత్నులద్వారా శక్తితేజస్సు పురుషులలో సంక్రమించును. అందుచే పత్నీవంతుల ప్రభావము పౌరుషముగా మారి అంతటిని గ్రహించును. శబ్దఃఖేపౌరుషం నృషు అను సూక్తిచే పరమాత్మ తేజస్సు పౌరుషరూపమున మానవులలో గలదని తెలియుచున్నది. అదియే పాత్నీవతము. దేవతాశక్తి. దానిని గ్రహముగా భావించి, సోమయాగమున ఆరాధింతురు. కాన నాకు పాత్నీవ్రతమును ఒసంగుడు.

విష్ణుసూరిః-

పాత్నీవ్రతము గృహస్థాశ్రమమున గోచరించును. అదియు దైవీశక్తి యగుటచే దానిని నాకొసంగుడు.

28. వివరణము:—

హారిని అనగా జీవుల పుణ్యపాపములను హరించు అగ్నావిష్ణువులను యోజనము = చేర్చునది హరియోజనము. దానికి చెందినది హారియోజనము. అనగా అగ్నావిష్ణువుల ప్రభావమును యోజించుశక్తియన్నమాట.

*"ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాపరే।*
*స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాశ్చయతయస్సంశితవ్రతాః"*

అను గీతాసూక్తిలో చెప్పినట్లు హారియోజనము యజ్ఞములందుండును. ద్రవ్యములతోచేయు యజ్ఞయాగాదులను, తపస్సును, యోగమును, స్వాధ్యాయమునుజ్ఞానయజ్ఞమును ఆచరించువారిలో హారియోజనము ఉండును

అందుచేవారు సంఘమున పూజింపఁబడుదురు, కావున హారియోజనమును నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:—

జీవుల కర్మసంచయమును హరించు శివుడు, కేశవుడును హరిశబ్దముచే చెప్పబడుదురు వారినిచేరుటయేముక్తి. అదియే హారియోజనము. అది వాన ప్రస్థసన్న్యాసాశ్రమములలో ఉన్నవారికి లభించును. దానిని నాకొసంగుము.

—: సప్తమానువాకము సమాప్తము :—

## —: అష్టమానువాకము :—

"ఇధ్మశ్చమే బర్హిశ్చమే వేదిశ్చమే ధిష్ణియాశ్చమే"

అర్థము:-

సా. భా:- ఇధ్మశ్చ = ఇధ్మమును, బర్హిశ్చ = బర్హిస్సును, వేదిశ్చ = వేదిని, ధిష్ణియాశ్చ = ధిష్ణియములను, మే = నాకు, ఒసంగుము.

ఈ అనువాకమున యజ్ఞాంగములనుగూర్చియు యజ్ఞాగ్నినిగూర్చియు చెప్పుచున్నాడు. వానివలన జీవునకుగల లాభమేమో తెలిసికొందము.

1. వివరణము:—

యజ్ఞాగ్నిని మండించు సమిధలను ఇధ్మములు అందురు. సమిధలచే అగ్నివృద్ధిచెంది హోమపదార్థములను హుతమొనర్చి దేవతలకు అందజేయును. దేవతలు జీవుల జీవనమునకు ప్రధానమగు ఆహారము పర్జన్యముచే (మేఘముచే) లభింపజేయుదురు. ఆ పర్జన్యము యజ్ఞముచే వీర్పడును. కావున యజ్ఞములుచేయవలెను ఈ విషయమే

"పర్జన్యాదన్నసంభవః యజ్ఞాత్ భవతి పర్జన్యః"
అనెడి గీతాసూక్తిలో గలదు. యజ్ఞములకు ప్రధానమైన అగ్నిని సమిధలు మండించుటచే, దానినుండివచ్చు ధూమము, అందలి అగ్ని, నేలనుండి వెడలు తేమ, గాలితో కలిసినపుడు పర్జన్యము ఏర్పడును. ఈవిషయమునే మహాకవి కాళిదాసు

"ధూమజ్యోతిస్సలిల మరుతాం సన్నిపాతః క్వమేఘః" అని చెప్పినాడు కాన సమిధలను నాకు ఒసంగుడు.

"ఞి+ఇంధి=దీప్తౌ" అను ధాతువునుండి ఇధ్మపదమేర్పడెను. అందుచే పరమాత్మ తేజస్సును ప్రకాశింపచేయునవెల్ల ఇధ్మములే అగును.

"యజ్ఞోవైవిష్ణుః"
అను శ్రుతిచే యజ్ఞమనగా విష్ణువని తెలియుచున్నది పర్జన్యమేర్పడుటకు ముఖ్యకారణమైన విష్ణువుచేతనాచేతనములందంతటను తేజోరూపమునగలడు. కాన అతని ప్రకాశింపజేయు ఇధ్మములే మా శరీరములందు మనోబుద్ధుల రూపమునగలవు. కావున మాకు ఇధ్మముల నొసంగుడు
విష్ణుసూరి:-

సప్తమానువాకమున బ్రాహ్మలౌకికగతినిగూర్చిచెప్పి, ఈ యష్టమానువాకమున సద్యోముక్తినొందగోరువాని దేహవిలాపమునగల భావనావిశేషమును చెప్పుచున్నాడు ప్రత్యగాత్మకంటె భిన్నుడుకాని పరమాత్మయొక్క తాదాత్మ్యమును పొందగోరు ప్రాణులదేహమే ఇధ్మము. దానిని నాకొసంగుము
2. వివరణము:-

"బృహి=వృద్ధౌ" అను ధాతువునుండి యేర్పడిన బర్హిపదమునకు వృద్ధిపొందించునది యని యర్థము. బర్హిస్సు అనగా కుశతృణము. అవి అగ్నికి నలుప్రక్కల వేయబడును. అది ఆజ్యాదులతోగూడి అగ్నిని వృద్ధిపొందించును అయగ్ని యజ్ఞమునకు ముఖ్యము. యజ్ఞములుచేసిన ఇంద్రాదులు ఆనందించి, వర్షమును కురిపించి పంటలు పండింతురు. కావున యజ్ఞములను, అగ్నిని వృద్ధిపొందించుటకు అవసరమగు బర్హిస్సును నాకొసంగుడు.

విష్ణుసూరి:-

"అధీతంబర్హిః" అధీతము అనగా ఉచ్చరింపఁబడునది బర్హిస్సు అనగా మంత్రోచ్చారణము. బర్హిఅనగా అగ్ని అది జీవులలో జఠరాగ్ని రూపమున గలదు. అగ్నినివృద్ధిచేయు బర్హిస్సు, లోమరూపమున శరీరమునగలదు. లోమములందు (కేశములందు) ఓషధి వనస్పతులుగలవు అవి హృదయమున చేరి జఠరాగ్నికి బలముచేకూర్చి జీవులకు పుష్టి నొసంగును. ఈవిషయమే

"ఓషధి వనస్పతయోమే లోమసుశ్రితాః।
లోమానిహృదయే। హృదయంమయి।"

అనెడి సంజ్ఞాన మంత్రములందుగలదు. కాన నాకు లోమరూపబర్హిస్సును ఒసంగుము.

3. వివరణము:—

"విద్ల = లాభే" అను ధాతువునుండి వేదిపదమేర్పడెను, యజ్ఞములందు అగ్నిని ప్రతిష్ఠించుచోటును వేదియందురు. యజ్ఞాగ్నికిచెందిన పూజలు దీనియందు జరుగును-యజ్ఞమైన విష్ణువుయొక్క రూపాన్తరమే అగ్ని అగ్నిని ప్రతిష్ఠించి, గావించినపూజ, యజ్ఞమునకు, విష్ణువునకు చెందునుగాన వేది యజ్ఞాంగమాయెను. వేదిలోగావించిన పూజచే యజ్ఞపురుషుడును, అగ్నియును ఆనందించి, జీవులకు శ్రద్ధను, మేధను ఒసంగుదురు. కావున వేదిని నాకొసంగుడు.

విష్ణుసూరి:—

"వాగ్వేదిః = వాక్కునుగూడ వేదియనవచ్చును. జీవులవక్షస్థలమే అగ్నిస్వరూపుడైన విష్ణువునకు నిలయము. అదియే హృదయస్థానము. అది పద్మకోశాకారమున అధోముఖముగానుండును. అందుచే వక్షస్సును వేదిగా చెప్పవచ్చును. అది యజ్ఞపురుషుని నివాసస్థలము. కాన దానిని నాకొసంగుము

"పద్మకోశప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖం। — — — —
— — —తస్యమధ్యేమహానగ్నిః విశ్వార్చిః విశ్వతోముఖః॥"

అను శ్రుతిలో పైవిషయముగలదు. విష్ణుపూజచేగుండెకు బలముచేకూరును. కాన దానిని నాకొసంగుము.

4. వివరణము:-

సప్తాగ్నికుండములను, సప్తహోతల ఆసనములను ధిష్ణ్యలు అందురు. "ఞిధృషా = ప్రాగల్భ్యే" అను ధాతువునుండి ధిష్ణ్యపదమేర్పడెను ఇది యజ్ఞాగ్నిని నిలబెట్టియుంచుటలో సమర్థమైనది. స్రుక్ స్రుచలనుగూడ ధిష్ణ్యలు అందురు. ఇవి అగ్నిలోనేతిని హోమముచేయుటకు ఉపయోగపడును. ఇవి అగ్నిని ప్రతిష్ఠించి పూర్ణములై నిల్పును. అగ్నిచేతనే జీవుల జీవనము చక్కబడును. రాష్ట్రక్షేమమునకై యజ్ఞయాగాదులను చేయుదురు. కావున అగ్ని ప్రతిష్ఠాన సమర్థములై అగ్నినిలయములగు ధిష్ణ్యలను నాకొసంగుడు.

విష్ణుసూరి:-

ధిష్ణ్యలనగా ప్రాణములు. ఇవి జీవులకు బలమును, నిలుకడను చేకూర్చును. ఇవి జ్ఞాన సముపార్జనకు ముఖ్యములు, కాన వీనిని నాకొసంగుము.

"స్రుచశ్చమే చమసాశ్చమే గ్రావాణశ్చమే స్వరవశ్చమే"

అర్థము:-

సా. భా:. స్రుచశ్చ = స్రుక్కులను, చమసాశ్చ = చమసలను, గ్రావాణశ్చ = గ్రావాణములను, స్వరవశ్చ = ఒకవిధమగు యజ్ఞాంగములను, మే = నాకు, ఒసంగుడు.

5. వివరణము:-

స్రుచలు హోమపాత్రలు. "స్రవతీతి = స్రుక్" అను వ్యుత్పత్తిచే యజ్ఞాగ్నిలో నేయి, పాలు, మున్నగువానిని స్రవించునవి, అనగా అగ్నిలో వానిని పోయుటకు ఉపయోగపడు సాధనములని యర్థము. వీనిచే అగ్ని రగుల్కొని హోమపదార్థమును పచనముచేసి దేవతలకు అందించును. తన జ్వాలలచే వేడిమిని, తేజస్సును జీవుల కొసంగి పోషించును. కావున స్రుక్కు లను నాకొసంగుడు.

విష్ణుసూరి:—

చిత్తిస్స్రుక్ = నిర్వికల్పమనస్సు బుద్ధినికూడ స్రుక్కుగా చెప్పవచ్చును స్రుక్కులనగా జ్ఞానేంద్రియములు. అవి జీవులకు శ్రవణ దర్శనాది శక్తుల నొసంగును. కావున వానిని నాకొసంగుడు.

6. వివరణము:—

ఉమాసహితుడు సోముడు రుద్రుడు. రుద్రుడే యాగాదులకు ముఖ్యుడు ఆ సోమునియొక్క రసమును ప్రేమను చూఱగానుటకు సోమలతయొక్క రసమును యజ్ఞయాగాదులలో కొన్ని పాత్రలద్వారాగైకొని వినియోగింతురు. అవియే చమసలు. అంతేకాదు. ఆ సోమలతనుదంచు శిలలను సైతము చమస లందురు. సోమరసముతో శివునకు, ఇంద్రాదులకు తృప్తిని కల్గించిలచో రుద్రాది దేవతలు జీవులను రక్షింతురు కాన సోమరసగ్రాహకములైనట్టియు సోమరసము తీయుసాధనములైన, సోమపానముచేయుటకు సాధనములునగు చమసలను నాకొసంగుడు.

విష్ణుసూరి:—

చమసలు అనగా కర్మేంద్రియములు. అవి యజ్ఞాలయాది గమనముల కును, యాగద్రవ్యగ్రహణమునకును ఉపయోగపడును అట్లే కర్మేంద్రియ ములు పాదములు, చేతులు మున్నగునవి దేవపూజకు ఉపయోగపడును. కాన చమసలను నాకొసంగుము.

7. వివరణము:-

సోమలతను దంచు సాధనములను, దానిని నూరుటకుపయుక్తయులగు పోత్రిములను గ్రావాణములందురు. "గ్రావాణః = పర్వతములు, శిలలు" పర్వతములు శివకేశవనివాసస్థలములు. శిలలు సాలగ్రామ రత్నాదుల రూపముతోనుండి శివకేశవాది ప్రభావసంపన్నములైయున్నవి. అందుచే పర్వత ప్రాంతములందు యజ్ఞములు చేయుదురు. యజ్ఞయాగాదులందును గ్రావాణములను దేవస్వరూపములైన సాలగ్రామాదులనుంచి పూజింతురు. పర్వతములందు అగ్నిగలదు సాలగ్రామరత్నాది శిలలందు శివకేశవాది తేజోరూపమైన అగ్నిగలదు. అందుచే గ్రావాణములను పూజించినచో యజ్ఞపురుషునారాధించినట్లేయగును. కావున యజ్ఞాంగములైన గ్రావాణములను నాకు ఒసంగుడు.

విష్ణుసూరి;—

గ్రావాణములనగా అస్థులు. అవి పుష్టిగానున్నపుడే జీవులు కష్టపడి సకలదేవకార్యములను చేయగలరు. కావున నాకు గ్రావాణములనొసంగుడు.

౮ వివరణము:—

సోమపాత్రనుంచు చతురంతము స్వరవము. యజ్ఞపశువునువధించు ఖడ్గముకూడ స్వరవమే స్వరవః అను పదమునకు సూర్యకాంతి, యజ్ఞాంగము అని యర్థములుగలవు. సూర్యకాంతి జీవులకు ఆరోగ్యమునుచేకూర్చి; వారిని యజ్ఞాచరణకువీలుగానుంచును. కావుననే దేవపితృయజ్ఞాదులందు సూర్యజ్యోతిస్సును సమస్కరింతురు. "స్వ = స్వయంపదార్థమైన యజ్ఞమునకు చెందిన, రవము = మంత్రోచ్చారణము" స్వరవము యజ్ఞయాగాదులలో మంత్రములను ఉదాత్తానుదాత్తస్వరితములను తప్పనీయక, ఉచ్చమంద్ర స్వరములతో ఉచ్చరించుచు దేవతలను హవిర్భాగములను గైకొనవలసినదిగా "ఇంద్రా ఆయాహిగృహాణ" అని ఇంద్రాదులను ఆహ్వానింతురు. వారువచ్చి హవిర్భాగమునగైకొందురు. కావున స్వరవము యజ్ఞాంగము అగును దానిని నాకొసంగుడు.

విష్ణుసూరి:-

స్వరవములు అనగా దేహమందలి ఛిద్రములు (రంధ్రములు) వానినే "నవద్వారేపురేదేహే," అను సూక్తిననుసరించి, నవద్వారములుగను, "పురమేకాదశద్వారమ్" అను సూక్తిననుసరించి ఏకాదశద్వారములుగను చెప్పుదురు. అవి జీవుల జీవనమునకు తోడ్పడి దేవకార్యములను చేయించును కాన వానిని నాకు ఒసంగుము.

"ఉపరవాశ్చమే ధిషవణేచమే ద్రోణకలశశ్చమే
వాయవ్యానిచమే"

అర్థము:-

సా. భా:- ఉపరవాశ్చ = ఉపరవములును, అధిషవణే = అధిషవణములును, ద్రోణకలశశ్చ = ద్రోణకలశమును, వాయవ్యానిచ = వాయవ్యములును, మే = నాకు, అగుగాక.

9. వివరణము:—

ఉపరవము. ఇదియును సోమలత నిల్పుటకు ఆధారమగు శిల అంతే కాదు. "ఉప = సమీపే, రవః = ధ్వని" అనగా యజ్ఞసమీపముననుండి మంత్రోచ్చారణచే వచ్చు ధ్వనిని ఉపరవము అందురు. యజ్ఞముచేయువారిని ఉద్గాతలని యందురు. వారు ఋగ్యజుస్సామవేదమంత్రములను బిగ్గరగా చదువుచుండ, వారివెనుకనున్నవారు వారి ననుసరించి బిగ్గరగా చదువుచుందురు. వానిని ఉపవరములందురు. వానిని ప్రేషలనియునందురు. అవి యజ్ఞములకు చెందినదేవతలను ఆహ్వానించుటకు ఉపయోగించబడును. ఇవి సోమరాజుకూర్చుండు మంచముకోళ్ళవంటివి. ఈయుపరవములుగల మంచముపై కల్వము ఉంచెదరు. కాన వానిని నాకు చేకూర్చుడు.

విష్ణుసూరి:—

ఉపరవములనగా శిరఃకపాలములు. ఇవి యోగసాధనలందును, దేవపూజలందును ఉపయోగపడును. శిరస్సు జ్ఞానేంద్రియములకు నిలయము. జపతపాదులలో జ్ఞానేంద్రియములకు చెందిన ఆవాహనలు శిరస్సున గావింపబడును కపాలమునకు తగులునట్లు ప్రాణాయామమున వాయుస్పర్శ చేయుదురు. అందుచే శిరఃకపాలములను యోగాదిసాధనలకు అనుకూలముగా నుంచుము.

10. వివరణము:—

సోమలతను నూరురాతిని అధిషవణము అందురు. ఇంద్రాదిదేవతలనుద్దేశించి చేయుయాగములందు సోమరసమును సంగ్రహింతురు. దానిని అధిషవణఫలకము అందురు. సోమలతాపూజ, సోమరస సంగ్రహణము మున్నగునవి యజ్ఞములందుచేయు ప్రధాన కృత్యములు. అధిషవణముచే యజ్ఞపురుషుడు ఆనందించి ప్రజలకు మేలుచేయును. కావున అధిషవణములు యజ్ఞాంగములు. వానిని నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:-

అధిషవణములనగా సూర్యచంద్రులకు చెందిన స్వరములు స్వరోదయ శాస్త్రమున ప్రసిద్ధములు. వానిని నాకొసంగుము.

11 వివరణము-

సోమరసము, పెరుగు, నేయి కలిపి ద్రోణకలశమందుంచెదరు. దేవపూజాదులందు కలశమును ప్రతిష్ఠింతురు. అందు జలపుష్పాదులనుంచి పూజింతురు. ఆ జలమును అంతటను జల్లి పవిత్రముచేయుదురు. అటులనే యజ్ఞయాగాదులందును సోమరసము ఉంచుటకు తగిన కలశమును ప్రతిష్ఠింతురు. అది నాల్గుకుంచముల పరిమాణము కల్గియుండును. అది యజ్ఞముల

అంగములలో ప్రధానము ఇందలి రసముతో హోమముచేసి పిండపితృ యజ్ఞముచేయుదురు. దీనిని ద్రోణకలశమందురు. దానిని నాకు ఒసంగుము.

విష్ణుసూరి:—

యోగశాస్త్రప్రసిద్ధమైన కంఠకూపమునే ద్రోణకలశమందురు.
"కంఠకూపేక్షుత్పిపాసానివృత్తిః"

అని పాంతంజలి యోగ శాస్త్రమునగలదు. నాలుక క్రిందిభాగమున తంతువు గలదు. అనగా దారమువంటినరము గలదు. దానికి దిగువభాగమున కూపాకారము గల భాగముగలదు. అదియే కంఠకూపము. ప్రాణాయామ క్రియలో కంఠకూపమున వాయువును బంధించి ధ్యానమున సమాధిలోనున్నవారికి ఆకలిదప్పిక లుండవు ఇవి యోగానుభవముగలవారికి గోచరించును. కావున దానిని నాకొసంగుము.

12. పవరణము:—

"వాయుర్మేప్రాణేశ్రితః ప్రాణోహృదయమే హృదయంమయి. అహమమృతే, అమృతం బ్రహ్మణి అను శ్రుత్యర్థమును పరిశీలించినచో మంత్రోచ్చారణ సాధనమగువాయువు ఉదానరూపమున కంఠదేశమున ఉండును. అది ప్రాణవాయువుతో సంబంధము కల్గియుండును. ప్రాణవాయువు హృదయముననుండి జీవబ్రహ్మైక్యమును జేకూర్చును. ప్రాణాదివాయువులకు చెందినవి వాయవ్యములగును. అందుచే యాగశాలలో వాయవ్యభాగమున వాయు ప్రతిష్ఠచేయుదురు. అంతేకాదు. మధ్యను సన్నముగానుండి, క్రిందిమీది భాగములు వెడల్పుగానుండు పాత్రమును వాయవ్యములందురు. సోమరసము ఈపాత్రలందుండును. అవి యజ్ఞాంగములు. కాన వానిని నాకొసంగుడు.

వాయుపరిణామ విశేషములన్నియును వాయవ్యములే యగును. ప్రాణ వాయువులు ఐదు నాగకూర్మకృకరదేవదత్త ధనంజయములు ఉపప్రాణ వాయువులు. మొత్తము ఈపదివాయువులనుండి పది స్వరములు జయల్వెడలును. అని హంసోపనిషత్తులో చెప్పఁబడెను. అవి యోగశక్తికి అవసరములు కాన వానిని నాకొసంగుము.

"పూతభృచ్చమ అధవనీయశ్చమ ఆగ్నీధ్రంచమే
హవిర్ధానంచమే"

అర్థము:-

సా. భా:- పూతభృచ్చ = పూతభృత్తును, అధవనీయశ్చ = అధవనీయమును ఆగ్నీంధ్రంచ = ఆగ్నీధ్రవమును, హవిర్ధానంచ = హవిర్ధానమును, మే = నాకు ఒసగుడు.

13. వివరణము:-

సోమరసముతోపాటు సోమజలముంచుకుండను పూతభృత్తు అందురు పూతము అనగా పవిత్రమైనది. లోకమున అగ్ని, గంగాజలము అను రెండును పరమ పవిత్రములు పూతము అనగా అగ్ని. దానిని ధరించుకుండ పూతభృత్తు అగును. భృఞ్ ధాతువునకు ధరించుట, పోషించుట అను అర్థములుగలవు. కావున పూతభృత్ అను పదమునకు అగ్నిని ధరించునది, అగ్నినిపోషించునది యను నర్థములుగలవు. అగ్నిని ధరించునది అగ్నికుండము అగ్నిని పోషించునది హవిస్సు: ఈరెండును యజ్ఞాంగములే యగును. అందుచే అగ్నికుండముచుట్టును తిరిగి నమస్కరించి, హోమముచేయగా మిగిలిన హవిస్సును ప్రసాదముగాన భక్షింతురు ఈరెండింటిచేతను జీవులు ఆయురారోగ్యములను పొందుదురు కావున పూతభృత్తును నాకొసంగుడు.

విష్ణుసూరి:-

పూతమును అనగా అగ్నిని ఈశ్వరరూపమున ప్రతి ప్రాణియును భరించును. ప్రాణములేని వస్తువులు తేజోరూపమున అగ్నిని భరించును. కావున వానిని నాకొసంగుము. ఋతంభరా అను ప్రజ్ఞ యోగశాస్త్రమున ప్రసిద్ధమైయున్నది. యోగాభ్యాసమున, సమాధిస్థితిలోనున్న ప్రజ్ఞకు, ఋతంభర అను సంజ్ఞగలదు. అది అన్వర్థమై, సత్యమునే భరించును అచట విపర్యాసజ్ఞానము లేశమంతైననుండదు.

"ఆగమేనానుమానేన ధ్యానాభ్యాసరసేనచ।
త్రిధా ప్రకల్పయన్ ప్రజ్ఞాం లభతే జ్ఞానముత్తమమ్"

అను సూక్తిచే యోగాభ్యాసమునందు ఆగమము, అనుమానము, యోగాభ్యాసరసము అను మూడు మార్గలతో మూడు విధములుగా జ్ఞానమునుపొందుదురనియు, అపుడు పొందెడి ప్రజ్ఞనే ఋతంభర అని అందురనియు తెలియుచున్నది.

14. వివరణము:—

"ధుఞ్ = కంపనే" అను ధాతువునుండి యేర్పడిన ధవనీయపదమునకు కంపింపచేయదగినది యని యర్థము. ఆధవనీయమనగా సంపూర్ణముగా దూరముగా దుష్టశక్తులను తొలగింపదగిన హోమధూమము ఇది రాక్షసపిశాచాదులను దూరముగా తొలగించుకర్మ. యజ్ఞము నిర్విఘ్నముగా జరుగుటకు ఇది ముఖ్యము. కావున యజ్ఞాంగమగును. ధైధాతువునుండి యేర్పడిన ధవపదమునకు యజమాని అనునర్థముకలదు. దాని సారూప్యముచే ఆధవనీయపదమునకు, పరిచారకులను తన కంఠధ్వనిచే కంపింపచేయదగు యజమాని అను నర్థము చెప్పుకొనవచ్చును. యజ్ఞమునకు చెందిన యజమానియు యజ్ఞాంగమేయగును. అగ్నిని పూర్ణముగా ధరించుకుండయును ఆధవనీయమే. యజ్ఞనిర్వహణానుకూలమగు వీనిని నాకు చేకూర్చుడు.

విమర్శ:-

నానావిషయములు ఇందుపూర్ణముగా ధ్యానింపబడును. కాన ఇది అథవనీయము అగును. దీనినే ఓజస్సు అను నామముగల మనోధాతువు అందురు. అట్టి మనోధాతువును నాకు చేకూర్పుము

15 వివరణము:—

"ధృఙ్ = ధారణే" అను ధాతువునుండి "ధ్ర" అను పదమేర్పడును "అగ్నింధరతీతి అగ్నిధ్రము నిశ్చయార్థే అగ్నీధ్రమ్" అను వ్యుత్పత్తిచే అగ్నిని నిశ్చయముగా ధరించియుండు కుండయును వ్యక్తియును అగ్నీధ్రు లగుదురు.

"రుద్రోఽగ్నీత్; త్వష్టాగ్నీత్" అను చిత్తిపన్నమంత్రములచే, అగ్నిని ధరించురుద్రుడును, త్వష్టా అనగా బ్రహ్మయును అగ్నీధ్రులగుదురని తెలియు చున్నది. వీరు అగ్నిస్వరూపులై యజ్ఞములను ప్రవర్తింపజేసి, లోకముల నుద్ధరింతురు. కాన రుద్రునియొక్కయు, త్వష్టయొక్కయు దయను మాకు చేకూర్పుడు. యజ్ఞాగ్నిని ప్రజ్వలింపజేయు స్థలమునుకూడ అగ్నిధ్రముఅందురు అందుచే అగ్నీధ్రమును మాకొసంగుడు.

విమర్శ:—

అగ్నిని అనగా చిత్స్వరూపమగు బ్రహ్మను ధరించు హృదయమును అగ్నీధ్రము అందురు. శుక్రసంజ్ఞగల బుద్ధిధాతువును అగ్నీధ్రము అందురు. ఆ రెండింటిని నాకొసంగుము.

16 వివరణము:—

ఇంద్రాది దేవతల నుద్దేశించి అగ్నిలో హోమముచేయుసోమము మున్నగువానిని ఉంచు పాత్రను హవిర్ధానమందురు. అన్నాదులను హవిస్సు

లందురు. వానిని ధరించు హోమకుండమును హవిర్ధానమందురు. హోమ పదార్థము పచనమగునట్లు అగ్నిని ప్రజ్వరిల్లజేసి, పోషించు ఆజ్యమును హవిర్ధానమందురు. అట్టి హవిర్ధానమును మాకు ఒసంగుడు.

"డుధాఞ్ = ధారణపోషణయోః" అను ధాతువునుండి యేర్పడిన ధానపదమునకు ధారణపోషణార్థములుగలవు. "ప్రాణోహవిః" అను మంత్రముచే ప్రాణమునకు హవిస్సు అను సంజ్ఞగలదు. యోగాఖ్యానమున ప్రాణమను హవిస్సును యోగాగ్నికి సమర్పింతురు. కావున ప్రాణాయామక్రియను హవిర్ధాన మందురు. దానిని ఒసంగుడు.

విష్ణుసూరిః-

చిత్తధాతువునకు సహః అను సంజ్ఞగలదు చిత్తమునందు భగవన్నామ స్మరణరూప సంస్కారమనెడి హవిస్సు ధరింపబడును. కావున చిత్తధాతువును హవిర్ధానమందురు. దానిని నాకొసంగుము.

*"గృహాశ్చమే సదశ్చమే పురోడాశాశ్చమే పచతాశ్చమేఽ*
*వభృథశ్చమే స్వగాకారశ్చమే"*

అర్థము:-

సా. భా:- గృహాశ్చ = పత్నీశాలాదులను, సదశ్చ = సదస్సులను, పురోడాశాశ్చ = పురోడాశములను, పచతాశ్చ = శామిత్రాదులను, అవభృథశ్చ = అవభృథమును, స్వగాకారశ్చ = శంయువాకమును, మే = నాకు, చేకూర్పుడు

17. వివరణము:-

మానవులను, పశుపక్ష్యాదులను, జీవనసామగ్రిని గ్రహించుకారణమున ఇంటికి గృహమని పేరువచ్చెను. "గృహ్ణాతి" అను నర్థముగల "గ్రహ" అను ధాతువునుండి గృహమను పదమేర్పడెను. యజమాని జీవితమునకును

గృహమను నామముగలదు. సంసారమును, సంఘమర్యాదను, పతిపుత్రాదులను, శుభాశుభకర్మలను గ్రహించుగృహలక్ష్మికావున గృహిణికిని గృహనామముగలదు. సకల లోకములకును ఆయురైశ్వర్యములతో బాటు శ్రద్ధామేధాయశః ప్రజ్ఞలను సైతము ఒసంగి, దేవతల కొసంగబడిన హవ్యకవ్యములను గ్రహించు అగ్నికిని, అట్టి అగ్నినిగ్రహించు అగ్నికుండమునకును గృహనామముగలదు. యజ్ఞమునకు ముఖ్యములు కాన అగ్నికుండాగ్నులు యజ్ఞాంగములాయెను. కావున గృహశబ్దముచే చెప్పబడు సర్వమును నాకొసంగుడు.

విష్ణుసూరి.-

గ్రహింపబడు శబ్దాది విషయములకెల్ల గృహసంజ్ఞగలదు. కాన శబ్దాదులను నాకొసంగుము.

18 వివరణము:-

"సీదన్త్యస్యామ్" అను వ్యుత్పత్తిచే దేనియందు సభ్యులుందురో అసభకు సదః అను నామముగలదు యజ్ఞవేదికకు చెంతను సభ్యులు మునులు కూర్చుందురు కాన యజ్ఞవేదికకు సదస్సు అను నామముకలదు అదియును యజ్ఞాంగమగును. ఫలములందు రసములుండును గాన వానికి సదస్సు అని నామముగలదు. సదస్సులు (ఫలములు) యజ్ఞపురుషునకు ఆహారముగా సమర్పింపబడును. కాన అవియును యజ్ఞాంగములే. అందుచే సదస్సును నాకొంగుడు.

విష్ణుసూరి:-

"అంగుష్ఠమాత్రః పురుషోఽన్తరాత్మా సదాజనానాం హృదయే సన్నివిష్ఠ" అను శ్రుతిచే అంగుష్ఠ ప్రమాణుఁడగు పరమపురుషునకు నివాసమైన హృదయస్థానమును సదస్సు అందురు. దానిని నాకొసంగుము.

19. వివరణము:-

"పంచావా ఏతే మహాయజ్ఞాః" అను శ్రుతిలో చెప్పఁబడిన దేవయజ్ఞమున ఇంద్రాది దేవతలనుద్దేశించి "యదగ్నౌజుహోతి" అను శ్రుతిలో చెప్పినట్లు తండుల ఘృత సమిధలను హోమముచేయుదురు. దానినే హవ్యము అందురు. యజ్ఞములో అన్నమునుకూడ హోమముచేయుదురు. అదియును హవ్యమే. దానికే పురోడాశమని పేరుగలదు. అదియజ్ఞాంగము అగును. (పురోడాశమును వరిపిండితోచేయుదురు) "యద్భూతేభ్యోబలిగ్ంహరతి తద్భూతయజ్ఞస్సంతిష్ఠతే" అను శ్రుతిచే యజ్ఞముచేయునపుడు భూతములకు బలులను సమర్పింతురు. అట్టి భూతబలికిని పురోడాశ సంజ్ఞగలదు. అదియును యంజ్ఞాంగమే. కాన దానిని నాకొసంగుడు.

విష్ణుసూరి:—

నానాజాతీయములైన కామాదులను యోగాగ్నికి సమర్పింతురు. కాన కామక్రోధాదులకు పురోడాశ సంజ్ఞకలదు "కామమాజ్యం, మంథుఃపశుః" అను శ్రుతులచే కామము ఆజ్యమని తెలియును. అది మోహాగ్నిని రగుల్కొల్పును. కాన దానిని ఒసంగుము.

20. వివరణము:-

"శమి" అనగా జమ్మిచెట్టు. జమ్మి, ఇరిడి, మద్ది మున్నగు వృక్షములందు అగ్నిశక్తి అధికముగా ఉండును. శమీ మున్నగు వృక్షములు అగ్నిని

తమలోనుంచి, త్ర = రక్షించునవి, కాన శమిత్రములు. అవియే నిశ్చయార్థమను శామిత్రములగును. శామిత్రాగ్నులను పచతములు అగును. హోమ పదార్థములను, శమిమున్నగువాని సమిధలు పచనము చేయును కాన పచతములు అగును. యజ్ఞాగ్నిని నిర్మించుటకు పచతములను మధింతురు. అగ్ని జనింపచేయుదురు. కాన పచతములు యజ్ఞాంగములగును. వానిని నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:-

తమస్సు అనగా అజ్ఞానము. అజ్ఞానము మున్నగునవి ఐదును అవిద్యకు చెందిన వృత్తులు. వీనిచే జీవులు లౌకిక వస్తువులనువలె అలౌకికములగు స్వర్గ సౌఖ్యములను కాంక్షించుచు, తమ చిత్తములను. కామాగ్నికి ఆహుతిచేయుదురు వానిని తొలగించుటకు అవిద్యావృత్తులను పీడుటకు, ఓత్రాదులను పచనము చేయవలెను. కాన యోగాగ్నిసాధనకై పచతములను ఒసంగుము.

21. వివరణము:.

యజ్ఞాంతమునందు దేహాదులకు పవిత్రతను సంపాదించుటకు స్నానము చేయుదురు. దానినే అవభృథస్నానమందురు అది జీవులను పాపకూపముల పడనీయక, అవ = అగ్నిదేవుడా! రక్షింపుము. సృష్టికి మూలమైన జల భూతమా! రక్షింపుము అని జీవులు ప్రార్థింతురు అపుడు జలము అందలి అగ్నియును జీవులను, భృత్ = భరించునదై రక్షించును. కాన యజ్ఞాంతమున చేయుస్నానమునకు అవభృతమను సంజ్ఞవాటిల్లెను. అది యజ్ఞాంగమాయెను. దానిని నాకొసంగుము.

విష్ణుసూరి:-

ఇడాపింగళా సుషుమ్నానాడులు కలియుచోటునకు ప్రయాగయనిపేరు. దానినే అవభృథము అందురు. అదియే యజ్ఞాన్తమున చేయుస్నానము.

*సుషుమ్నా పరమాగంగా పింగళాతు సరస్వతీ।*
*యమునేడాత్రప్రయాగే స్నానంయోగి సుదర్లభమ్।"*

అను హఠప్రదీపికా సూక్తిలో, సుషుమ్ననాడియనగా మహాగంగయనియు, పింగళానాడి సరస్వతీనదియనియు, ఇళానాడి యమునానదియనియును. ఆ మూడును కలియుచోటే ప్రయాగక్షేత్రమనియును, అనగా సహస్రారమని యును, అందుస్నానముచేయుట అనగా మనోబుద్ధులను అందు లీనముచేసి సమాధిస్థితిలోనుండి పరమాత్మను దర్శించుట యనియును చెప్పబడెను. అట్టి కర్మయోగులకే మిక్కిలి కష్టముగా లభ్యమగుననియును, యోగాభ్యాసమెఱు గని సామాన్యులకు అసలు సుకరము కాదనియును చెప్పబడెను. అట్టి ప్రయాగ స్నానమగు అవభృథమును నాకు చేకూర్చుము.

22 వివరణము:-

స్వాగాకారము ఇష్టివంటిది. "తచ్ఛంయోరావృణీమహే" అను మంత్ర ముతో హోమముచేయుదురు స్వాగాకారమనగా శంయువాక హోమము. దీనిచే ఆయాదేవతలకు చెందిన వస్తువులను అగ్నిలో హోమముచేయుదురు. దానిచే దేవతలు తృప్తులై, ప్రజలకును, దేశమునకును అవసరమగు లాభము లను చేకూర్చెదరు. అందుచే స్వాగాకారము యజ్ఞాంగమగును. అంతేకాదు శంయు అనగా సుఖము; వాకము అనగా తొలగించుట. ఈహోమముచేయు వారికి దేవతలు ఐహికసుఖమునుండి బుద్ధులను మఱల్చి, ఆముష్మిక సుఖములను చేకూర్చెదరు. క్రమముగా వారిని పవిత్రులనుచేసి, వారి కర్మ లను నశింపజేసి, ముక్తులను గావింతురు. ఇహలోకములో నున్నంతకాలము వారికి మతి బుద్ధి వికాసమును చేకూర్చెదరు కాన స్వాగాకారమును మాకు చేకూర్చుడు.

విష్ణుసూరి:-

స్వాగాకారము అనగా సమర్పణము. "నగాకృతావైపశవః" అను శ్రుతిలో జీవులు స్వాగాకారులగుదురని చెప్పబడెను జీవులు యోగాగ్నిలో

తమకు చెందిన దేహాదివస్తుజాతమునంతటిని హోమముచేసి ప్రత్యగాత్మ కంటె అభిన్నముగా నున్నపరమానంద స్వరూపుడైన పరమాత్మలో లీనము అగుదురని తెలియుచున్నది.

ఈ అనువాకముగల "మే = నాకు" అర్థముగలపదముచే జడపదార్థ మునకును, చిత్పదార్థమునకును గలదార్ఢ్యము ద్యోతకమగును.

-: అష్టమానువాకము సమాప్తము :-

## -: నవమానువాకము :-

"అగ్నిశ్చమే ఘర్మశ్చమేఽర్కశ్చమే సూర్యశ్చమే"

**అర్థము:-**

సా. భా:. అగ్నిశ్చ = చీయమానమైన అగ్నియును, ఘర్మశ్చ = ప్రవర్గ్యమును, అర్కశ్చ = అర్కయాగమును, సూర్యశ్చ = సూర్యయాగ మును, మే = నాకు (అగుగాక).

1. వివరణము:-

"అగ = కుటిలాయాంగతౌ" అను ధాతువునుండి అగ్నిపదమేర్పడినది. కుటిలముగా జ్వలించు అగ్నినిప్రోగుచేసి, ఋజుమార్గమున వృద్ధిచేయవలెను. కావున మంత్రములతో చీయమానమై అగ్నియజ్ఞములందుపయోగింపబడును. అగ్ని రుద్రస్వరూపము. అగ్నియే సర్వమును రక్షించి పోషించి వృద్ధిచేయు నది. "అగ్నిశ్చజాతవేదాశ్చ అను శ్రుతిలో చెప్పిన ఎనిమిది విధములగు అగ్నిగాక, దక్షిణాగ్ని మున్నగు రూపముల అగ్ని గలదు. దానిని నాకొసంగుడు

విష్ణుసూరి:-

పూర్వానువాకమున వ్యష్టి దేహుడైన పరమాత్మను గూర్చి చెప్పి, సమిష్టి స్వరూపుడైన విరాట్ దేహుడును ప్రత్యగాత్మకంటె భిన్నుడు కాని పరమానంద స్వరూపుడే అని చెప్పుటకు ఇందు మొదలిడెను.

అయ్యా! విరాడ్దేహుడును పరమేశ్వరునకు చెందినవాడేకదా! అతడే జీవుడుగా మారి జీవునిచే కొనియాడబడును. కాన ఈ విరోధమేమియు నుండదు. జీవాత్మయే అవస్థాభేదముచే పరమేశ్వరుడగును. ఆచార్యులచే నైతము అదియే చెప్పబడెను. ఎట్లన?

*"యథాచేతన ఆభాసః కూటస్థే భ్రాంతి కల్పితః।*
*అచేతనో ఘటాదిశ్చ తథాతత్రైవకల్పితః"*

పరికింపగా పరమేశ్వరుడు కూటస్థుడు. అయినను అతనియందు చేతనత్వము ఆరోపింపబడెను. అది భ్రాంతి కల్పితమైన సత్యమువలె ఎట్లు అభాసించు చున్నదో, అట్లే అచేతనమై ఘటాదికమును పరమేశ్వర స్వరూపమే అతని యందు కల్పింపబడి ఆరోపింపబడెను. అందువలన కూటస్థుడైన పరమాత్మ యందు వ్యష్టిదేహము ఆరోపింపబడి సాభాసమైయున్నది. అటులనే ఆ పర మాత్మయందే జగత్తు ఆరోపింపబడినది. వివర్తవాదముననుసరించి, కేవలు డైన పరమాత్మయందు ఆరోపించినను అతడు అదృష్టాడేను. చీకటిలో గాంచిన రజ్జువును సర్పమని భ్రాంతిచెందినట్లు పరమాత్మ విషయమై భ్రాంతి చెందు చున్నారు. వివర్తవాదముననుసరించి పరమాత్మయందు ఆరోపింపబడిన జగత్తు రజ్జుసర్పమువలె మిథ్యాభూతము కాదు. అందుచే జగత్తుతో పరమేశ్వరు నకు సంబంధము కలదన్నను విరోధమునులేదు. జ్ఞాతము, అజ్ఞాతము అని ఆరోపము ద్వివిధము. వానిలో మొదటిది జ్ఞాతమగు ఆరోపము ప్రత్యగాత్మ యందును, రెండవదగు అజ్ఞాతారోపము పరమాత్మయందును గలదని నిశ్చ యించుకొనవలసియున్నది. అది అంతము అనెడి నానా విషయములు కలదియే

అగ్ని. అదియే స్వర్గలోకము. స్వర్గలోకవాసులకును, స్వర్గమునకును అద్యన్తములు గలవు. కాన అగ్ని పదవాచ్యమైన స్వర్గము అశాశ్వతము. అట్టి స్వర్గమును నాకు ఒసంగుము.

2. వివరణము:-

ఘర్మమనగా ప్రవర్గ్యము. తిరుగుట, కూర్చుండుట, నిలుచుండుట యను దానిని ప్రవర్గ్యము అందురు. యజ్ఞాగ్నికి చెందిన దానిని, విష్ణువునకు చెందిన దానిని ప్రవర్గ్యము అందురు. సోమయాగారంభమున ముందుగా చేయు కృత్యమును సైతము ప్రవర్గ్యము అందురు.

*"రుద్రస్యత్వేవధనురార్త్నిః, శిరఉత్పిపేష;*
*సప్రవర్గ్యోఽభవత్; తస్మాద్యస్సప్రవర్గ్యేణయజ్ఞేనయజతే"*

అనెడి అరుణ మంత్రార్థమును పరిశీలించినచో, ఇంద్రుడు వమ్రిరూపముదాల్చి రుద్ర ధనుస్సుత్రాడు కొఱకగా ఆ ధనుస్సుదెబ్బచే శివుని శిరస్సు తెగవడిన దనియును, అపుడు దేవతలు ప్రవర్గ్యతో కూడిన యజ్ఞముచేయగా, శివుని శిరస్సు అతుకకొనినదనియును తెలియుచున్నది. కావున ఘర్మముతో (ప్రవర్గ్యతో) పిరిగిన చేతనాచేతనములను చక్కచేయనగునని తెలియు చున్నది. దీనిని యజ్ఞములందాచరింతురు. ఇట్టి ఘర్మమును నాకొసగి రక్షింపుడు. ఈఘర్మమును సోమయాగారంభమునగావించి, దేశమునుకాపాడ వచ్చును. కాన దానిని నాకొసంగుడు.

విషసూరి:-

ఘర్మమువలె సంతాపము కల్గించుటచే ఘర్మమును నరకముగా చెప్ప వచ్చును. అట్టినరకము నాకు లేకుండునట్లుచేసి రక్షింపుము.

3. వివరణము:-

"ఇంద్రాయార్కవతే పురోడాశమ్" అను మంత్రముతోచేయు యాగమును అర్కము అందురు. ఆరోగ్యసంపాదనకై తేజోబలమును సంపాదించుకొనుటకై అర్కునిపూజింతురు. "అర్చ్యతఇతి అర్కః" అను వ్యుత్పత్తిచే అర్కుడనగా పూజింపబడువాడని తెలియుచున్నది. అర్కుడు చేతనాచేతనములకు వేడిని చేకూర్చికాపాడును. సూర్యతేజస్సుకలదగుటచే రాగికి అర్కునిపేరు అందుచే అర్కముతో (రాగితో) చేసినప్రాతలందు జలముంచుకొని త్రాగవలెనని శాస్త్రములవలనను, పెద్దలవాడుకవలనను తెలియుచున్నది. అర్కపాత్ర జలము రోగహరము, ఆరోగ్యకరము. అర్కవృక్షమునందు (జిల్లేడు చెట్టునందు) సూర్యతేజస్సుకలదు. అందుచే అర్కముయొక్కపత్ర, పుష్ప, మూల, క్షీరములను వాతాదిరోగనివారణకై, కుక్కకాటు విషము తొలగించుకొనుటకై జనులుపయోగింతురు. కాన అర్కమును మాకొసంగుడు.

విష్ణుసూరి:-

అరం = శీఘ్రముగా. కం = సుఖము ఎవనివలన ఏర్పడునో అతడు అర్కుడు. అరకపదము అర్కపదముగా మారునపుడు రేఫ కకార సంశ్లేషము ఏర్పడును. దానిచే పరోక్షమగు బ్రహ్మలోకము ఈతనిచే లభించునని తెలియుచున్నది.

4. వివరణము:-

"సౌర్యంచరుమ్" అను శ్రుతిచే సూర్యసంబంధమగు యాగమును "సూర్యః" అందురు, అని తెలియును. సూర్యభగవానుడు తన కిరణములను అంతటను ప్రసరింపచేసియు, తన తేజస్సును చంద్రునిలో ప్రవేశపెట్టి లోకములకు రేయిబవళ్ళు అనెడి కాలమును ఏర్పరచినాడు; "సూర్యాచంద్రమసౌధాతా యధాపూర్వమ కల్పయత్" అనెడి సౌరమంత్రముచే ధాత సూర్యచంద్రులనేర్పరచి, వారివలన అహోరాత్రాది కాలమానము నేర్పరచి

నట్లు తెలియుచున్నది. సూర్యునివలననే ఋతువులేర్పడినవి. ఋతువులవలన శీతాతపవర్షాదులు, సంభవించును. ఫలపుష్పవృక్షములు ఫలించును. సస్యములు కాలానుకూలముగా చేకూరును. ప్రాణుల జీవనస్థితి యేర్పడును.

"షూఙ్ = ప్రేరణే" అను ధాతువునుండి ఏర్పడిన సూర్యపదము ననుసరించి, సూర్యుడు సకల వ్యాపారములను చేయవలసినదిగా జీవులను ప్రేరేపించునని తెలియుచున్నది.

*"అదిత్యో వై తేజ ఓజో బలం యశశ్చక్షుశ్శ్రోత్ర*
*ఆత్మామనో మన్యుర్మృత్యుస్సత్యోవాయురాకాశః*
*ప్రాణో లోకపాలః"*

అను శ్రుతిని పరిశీలించినచో సూర్యునివలననే జీవులకు, తేజస్సు, ఓజస్సు, బలము లభించుననియు, సూర్యోపాసనచేతనే శ్రీరామచంద్రుడు రావణ సంహారమొనర్చి యశస్సు సంపాదించెననియు, సూర్యునిచేతనే దృష్టి శ్రవణ జ్ఞానమువేర్పడి, దేహమునకు ఆరోగ్యముచేకూరుననియును, అతనిచేతనే మనస్సు పనిచేయును, మన్యువుఏర్పడి మృత్యువుచేకూరును, అనియును తెలియుచున్నది. సూర్యుడు సత్యస్వరూపుడై, వాయ్వాకాశములకు తనశక్తిని చేకూర్చుచున్నాడనియును తెలియుచున్నది. కాన అట్టి సూర్యుని నాకు అనుకూలునిగాచేయుడు.

విష్ణుసూరి:-

"భూమిర్మాతాదితిర్నః" అను స్వాధ్యాయ శ్రుతిచే అదితి అనగా నాశములేని అదితి, భూరూపమై రక్షించు కారణమునమాతయైనదని తెలియుచున్నది. అట్టి అదితికి పుత్రుడు ఆదిత్యుడు. అతడే సూర్యుడుగా ప్రసిద్ధుడైనాడు అతడు "ఆరోగో భ్రాజః పటరః పతంగః। స్వర్ణరోజ్యోతిషీమాన్విభాస.। కశ్యపోఽష్టమః॥"

అను శ్రుతిచే సూర్యుడు ఆరోగుడు, భ్రాజుడు మున్నగురూపములనొంది ఎనిమిది విధములుగా ఉండి ఎనిమిది సూర్యమండలముల నేర్పఱచి పదు నాలుగులోకములను ప్రకాశింపచేయుచున్నట్లు తెలియుచున్నది. కాన సూర్యుని నాకు అనుకూలముగా ఏర్పఱచుము.

"ప్రాణశ్చమేఽశ్వమేధశ్చమే పృథివీచమేఽదితిశ్చమే"

**అర్థము:-**

సా. భా. ప్రాణశ్చ = ప్రాణాహుతిహోమమును, అశ్వమేధశ్చ = అశ్వమేధమును, పృథివీచ = పృథివిని, అదితిశ్చ = అదితిని, మే = నాకు (ఒసంగుము)

6. వివరణము:-

"ప్రాణాయస్వాహా" అను శ్రుతితో చేయవలసినదిగా చెప్పిన హోమము ను ప్రాణమందురు "ప్రకర్షేణ అనంత్యనేన" అను వ్యుత్పత్తిచే, తెన్నుగా దేనిచే బ్రతుకుదురో దానిని ప్రాణమందురు.

"ప్రకర్షేణ బహిరానయతి శ్వాసాదీన్" అను వ్యుత్పత్తిచే బాగుగా శ్వాసాదులను బైటికి నడిపించునది కావున ప్రాణమాయెను. ప్రాణాదులని, నాగాదులని వ్యవహరింపబడి జీవులలోనుండు ప్రాణవాయువులు పది. వీనిచే జీవులు జీవించుచున్నారు. ఇవి శరీరమున, హృదయము, గుదము, నాభి మున్నగు తావులందుండి జీవులచే ఆయాకృత్యములను చేయించును. యజ్ఞ పురుషునియొక్క; విష్ణువుయొక్క ప్రేరణచే ఈవాయువులు సంచరించును. యజ్ఞపురుషుని తేజస్సులు ప్రాణాదులలోగలవు. కావున యజ్ఞపురుషుడు వైశ్వానరుడై ప్రాణాపానాది సహితుడై జీవుల ఆహారమును జీర్ణింపజేయును. అందుచే యజ్ఞాగ్నిలో ప్రాణాయస్వాహేత్యాది మంత్రములతో హోమము

చేయుదురు. అట్టి ప్రాణమును నాకొసంగుడు. ఈప్రాణాది వాయువుల సహకారముతోడనే, నేటి విజ్ఞానశాస్త్రమంతయును ప్రవర్తిల్లుచున్నదని తెలిసికొనవలసియున్నది.

విష్ణుసూరి:-

ప్రాణవాయువు జగత్ప్రాణమై సర్వవ్యాపకమైయున్నది. అదియే బాహ్యమైనవాయువు. అదిచేతనాచేతనవస్తువులందంతటను గలదు. కాన దానిని నాకొసంగుము.

6. వివరణము:-

న + శ్వము = అశ్వము అనగా రేపటికిలేనిది, నశించు స్వభావము కలది యంతయును అశ్వమేయగును. అశ్వము అనుపదమునకు రాష్ట్రము, గుఱ్ఱము అని యర్థములుగలవు. నశించు స్వభావముగల రాష్ట్రమునకును, రాష్ట్రపదముచే సూచితమగు బ్రహ్మాండమునకును రక్షణము నొసంగుటకై చేయుయాగము అశ్వమేధము అగును. పూర్వము దేశమునుపాలించు మహారాజులు తమదేశక్షేమమునకై అశ్వమేధమును చేసెడివారు అట్టి యశ్వమేధమును నాక్షేమమునకొసంగుము. గమనముచే అంతటను వ్యాపించుదానిని అశ్వము అందురు. సూర్యుడు కాంతిద్వారా అంతటను వ్యాపించును గాన సూర్యుని అశ్వము అందురు. అతని నుద్దేశించి ఆరోగ్యమును దేశమునకొసంగుము తండ్రీ! అని ప్రార్థించుచు చేయుయాగమును అశ్వమేధము అందురు.

విష్ణుసూరి:-

కామజయమును అశ్వమేధము అందురు అట్టి కామజయమును నాకొసంగుడు.

7. వివరణము:-

"ప్రథ = ప్రఖ్యానే" అను ధాతువునుండి యేర్పడిన పృథివీ పదము నకు ప్రసిద్ధమైనది, విశాలమైనది, యనునర్థములు గలవు. చేతనాచేతనములను సర్వమును భరించుచు, విశాలమైనదగుటచే భూమిపై నివసించు జనులు, అమెను తల్లిగా భావించి పూజించుచున్నారని "భూమిర్మాతాదతిర్నో" అను శ్రుతిచే తెలియుచున్నది. పృథివిదేవత, శాంతస్వభావ, సర్వాధార. యజ్ఞాదులాచరించుటకును, సకల నివాసమునకు అధారమైనది. అందు అమూల్యవస్తువులుగలవు. కాన రత్నగర్భయైనది. ప్రతివస్తువును అమెచే తయారైనదే. కాన పృధివిని మాకొసంగుడు.

విష్ణసూరి:-

దితి, అదితి అని పృథివి ద్వివిధములుగానున్నది. పైన చెప్పినట్లు ఉభయవిధమై సర్వసాధారణయు, సముద్రములు, మహాగిరులు మున్నగు వానికి ఆధారభూతయునగు భూమిని పృధివియందురు. దానిని నాకుఒసంగుము

8. వివరణము:-

"ద్యుతి = ఛేదనే" అను ధాతువునుండి యేర్పడిన దితి పదమునకు ఛేదింపబడునది యని యర్థముగలదు. దితికానిది అదితి అదితియనబడు భూమి పైన భరతఖండము మున్నగు అర్యలోకములుగలవు. ఆమెయే దేవమాత. అమె దయచే సర్వులకును అహింస, సమత్వము మున్నగు దైవీసంపదకు చెందిన గుణములుకల్గును. కావున అదితిని మాకొసంగుడు.

"దితిశ్చమే ద్యౌశ్చమే శక్వరీ రంగుళయో దిశశ్చమే
యజ్ఞేన కల్పంతామ్॥"

అర్థము:-

సా. భా:- దితిశ్చ = దితియును, ద్యౌశ్చ = స్వర్గమును, శక్వరీః = వృషభసంబంధమైనవియును, అంగుళయః = అంగుళివలెనుండు విరాట్

పురుషుని అవయవ విశేషములును, దిశశ్చ = దిక్కులును, విదిశలును, అవన్నియును, మే = నాయొక్క, యజ్ఞేన = యజ్ఞముతో, కల్పంతాం = స్వస్వవ్యాపారసమర్థములు, అగుగాక.

9. వివరణము:-

"ద్యుతీ = ఛేదనే" అను ధాతువునుండి యేర్పడిన, దితి పదమునకు, ఖండించునది, ఖండింపఁబడునది యని అర్థముగలదు. దితి రాక్షసమాత. ఆమె రాక్షసగుణములనే జీవులకు చేర్చుచు జీవుల సుగుణములను ఛేదించును. అపుడు జీవులు దుర్గుణులై నశింతురు. అట్టి ప్రమాదము మాకు వాటిల్లనీయక దేవులారా! దేవతావిశేషములలో జేరిన దితిని మాకు అనుకూలముగా నుంచుడు దితితన అక్కయగు అదితిపిల్లలగు ఇంద్రాదులను హింసించుటకు తగిన పుత్రులు కావలెనని భర్తయగు కశ్యపప్రజాపతిచే వరమును బడిసియు, అనాచారయై నిద్రించగా ఇంద్రుడు ఆమెగర్భములోని పిండమును 49 ముక్కలుగా ఖండించెను. ఆమెకోరికచే అఖండములను శాశ్వవాయువులుగా మార్చిలోకములకు మేలు చేకూర్చెను. కావున దితినిమాకు అనుకూలముగా నుంచుడని ప్రార్థించెను.

విష్ణుసూరి:-

దితియనగా అనార్యులైన రాక్షసుల లోకములకు నిలయమైనభూమి. ఆమెను నాకు అనుకూలముగా నుంచుము.

10. వివరణము:-

"దీవ్యంత్యస్యామ్" దీనియందు క్రీడింతురు అను నర్థమున "దివ్" ధాతువునుండి "ద్యౌః" అను పదమేర్పడెను. ఈద్యోశబ్దమునకు, ఆకాశము. స్వర్గము కాంతి అను అర్థములుగలవు. ఆకాశమునందు, సూర్యచంద్రనక్షత్రాదులు మెఱయుచుక్రీడింతురు స్వర్గమున స్వయంప్రకాశమానులైన ఇంద్రాది దేవతలు క్రీడింతురు. సూర్యచంద్రాదుల కాంతులలో లోకములు అనగా లోకవాసులు క్రీడింతురు. కావున దేవులారా ద్యౌః = దివమును నాకు ఒసంగుడు.

విష్ణుసూరి:-

"ద్యౌః" అను శబ్దముచే తెలియు అంతరిక్షమున అజవీథులు మున్నగునవి యుండును. కాన దానిని నాకొసంగుము.

11. వివరణము:-

శక్వరము అనగా రాశిచక్రము. మేషము, వృషభము మున్నగు రాశులు పండ్రెండు. వాని సమూహమైన రాశిచక్రము శక్వర శబ్దముచే చెప్పబడుచున్నది. ఆ రాశిచక్రమునందు సూర్యాది నవగ్రహములు సంచరించుచు, జీవుల జీవన వైఖరిని సూచించును. కావున శక్వర్యమును నాకొసంగుము. శక్వరీపదము వైదికము. అది శక్వర్యమును సూచించును.

విష్ణుసూరి:—

శక్వర్యశబ్దముచే అజవీథులును, అంగుళ్యశబ్దముచే నాగవీథులును. దిక్శబ్దముచే గజవీథులును చెప్పబడును. ఇవన్నియును తారాపథములే అజులు అనగా జన్మరహితులైన బ్రహ్మాదులు. వారవరుసలు అజవీథులు. శక్వర్యశబ్దముచే తెలియు అజవీథులను నాకు ఒసంగుము.

12. వివరణము:-

"అంగుళయః" అను పదము "అగి = గతౌ" అను ధాతువునుండి యేర్పడినది. పరస్పరము కలసియుండునవి కాన అంగుళములు ఆయెను. అవి సామాన్యముగా ఐదుండును. అవి పంచభూతములను సూచించును. పంచభూతములవలె కలిసియున్న కారణమున వ్రేళ్ళకు అంగుళములను నామమేర్పడెను. ఇవి వస్తువులను పట్టుకొనుటకును. గణితమునకును ఉపయోగపడును. ఇవి విరాట్పురుషుని అవయవ విశేషములై నిత్యజీవితమున ఉపయోగపడును కాన వీనిని నాకొసంగుము.

విష్ణుసూరి:-

అంగుళములు నాగవీధులను నామముగల తారాపథములు. ఇవి దేవ కోటికి చెందినవి పరబ్రహ్మలో లీనములగును. కాన వీనిని నాకొసంగుము.

13 వివరణము:-

"దిశ = అతిసర్జనే" అను ధాతువునుండి యేర్పడిన, దిక్ శబ్దమునకు అవకాశము నొసంగునది యని యర్థము. తూర్పు, దక్షిణము, మున్నగు భేదములతో నున్నపది దిక్కులు జీవులకును, నదీపర్వత వృక్షాదులకును ఉండుటకు అవకాశమును ఒసంగును. అంతేకాదు. అయాదిక్కులకు ఇంద్రాగ్ని యమాదులు అధిపతులుగాగలరు. వారిశక్తులన్నియును చేతనాచేతనము లందుండుటకు ఈదిక్కులే అవకాశము నొసంగును. కాన వానిని దేవతలుగా భావించి పూజింతురు. అందుచే వానిని మాకొసంగుడు.

విష్ణుసూరి:-

దిశలను గజవీధులందురు. వీనిలో ఎనిమిది దిక్కులందును గజములు (ఏనుగులు) ఉండును. ఇవియే అష్టదిగ్గజములు. ఇవి భూమిభారమును మోయుచుండును. ఇవియును దారాపథములే. ఈయజవీధులు, నాగవీధులు, గజవీధులును జ్ఞానయజ్ఞముతోగూడి సమర్థములగును. ఇవియన్నియును పరబ్రహ్మలో లీనమైయుండును.

"ఋక్చమే సామచమే స్తోమశ్చమే యజుశ్చమే"

అర్థము:-

సా. భా. ఋక్చ = పద్యరూపస్తోత్రములతో నిండిన ఋగ్వేదమును, సామచ = గానముతో మిళితమైన మంత్రములుగల సామవేదమును, స్తోమశ్చ = సామావృత్తి రూపస్తోత్రమును, యజుశ్చ = వచనరూప మంత్రములుగల యజుర్వేదమును, మే = నాకు (ఒసంగుడు)

14. వివరణము:-

"ఋచ = స్తుతౌ" అను ధాతువునుండి యేర్పడిన ఋక్పదమునకు స్తోత్రముచేయుట యని యర్థము. స్తోత్రముచేయు మంత్రములను ఋక్కులందురు. పద్యరూపమగు ఋగ్వేదమంత్రములతో ఇంద్రాదిదేవతలను స్తోత్రముచేయగావారు, వర్షము కురిపించియు, పంటలు పండించియు, ఆయురారోగ్యైశ్వర్యాదుల నొసంగియు లోకములను రక్షింతురు కాన ఋక్కులను నాకొసంగుడు.

విష్ణుసూరి:-

వేదములలో ఋగ్వేదము మొదటిది. ఇది పద్యరూపము. బ్రహ్మముఖ వినిర్గతము. ఇందు స్తోత్రములతో బాటు సృష్టి రహస్యములు, జీవన రహస్యములు, యజ్ఞవిధానములు చెప్పబడెను. కాన ఋక్కులను నాకొసంగుము.

15. వివరణము:-

"షోఽంతకర్మణి" అను ధాతువునుండి సామపదమేర్పడెను. "స్యతి పాపమితిసామ" అను వ్యుత్పత్తిచే సామవేదమంత్రములు పఠించుటచే జీవుల పాపములు నశించునని తెలియుచున్నది. దీనినుండియే సంగీతశాస్త్రము వెలసినది. కాన నాకు సామమును ఒసంగుడు.

విష్ణుసూరి:-

సామపదమునకు సామోపాయము, మర్యాదవచనమని అర్థములు గలవు. కార్యసాధనకు సామదానభేద దండోపాయములు నాల్గుగలవు. వానిలో శాంతము ఉత్తమము. అది శాంత మార్గమునకు చెందినది. "తనశాంతము తనకు రక్ష" కావుననే "నశాంతిసమసాధనమ్" ఉక్తిమితో సమానసాధనములేవని పెద్దలుచెప్పిరి అంతేకాదు. సామము అనగా మర్యాదవచనము. అది వాఙ్మయ తపస్సునకు చెందినది.

"అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితంచయత్।
స్వాధ్యాయాభ్యసనంచైవ వాఙ్మయం తప ఉచ్యతే॥

అను గీతాసూక్తిలో ఉద్వేగము కల్గించని వాక్యము, సత్యము, ప్రియము, హితమును అగువచనము, వేదాభ్యసము అనునవి వాఙ్మయతపస్సునకు చెందినవి అని తెలియుచున్నది. కాన నామమును నాకొసంగుము.

16. వివరణము:-

ఆవృత్తి చేయబడిన సామమంత్ర స్తోత్రమును స్తోమము అందురు. ఇవి సోమాశ్వమేధాది యజ్ఞములలో ఇంద్రాదుల నాహ్వానించుటకు ఉపయోగింపబడును. వారువచ్చి జీవులకోర్కెలను నెరవేర్చెదరు. స్తోమ యనగా "జ్యోతిష్టోమము." జ్యోతిస్సులైన గ్రహనక్షత్రాదులకు చెందిన స్తోత్రమంత్రము. ఇందు గ్రహాదులను ప్రతిష్ఠించి, వారినుద్దేశించి యాగములు చేయుచు, సామస్తోత్రములతో వారి నాహ్వానింతురు. కాన స్తోమమును మాకు ఒసంగుడు.

విష్ణుసూరి:-

అథర్వవేదప్రసిద్ధమగు మంత్రమును స్తోమము అందురు. ఈమంత్రరాశితో స్తోమశబ్దవాచ్యములైన ధనధాన్యములను సంపాదింప యత్నింతురు. కాన దీనిని నాకొసంగుము.

17. వివరణము:-

"యజ — దేవపూజాయామ్" అను ధాతువునుండి యజుఃపదము యేర్పడెను. ఇదివచనరూపమంత్రరాశిబోధకము. ఈమంత్రములతో దేవతలను పూజించి, వారి నుద్దేశించి యజ్ఞములుగావించి, సకాల వర్షమును ధనధాన్యాదులను పొందెదరు. కాన యజస్సును మాకొసంగుడు.

**విష్ణుసూరి:-**

యజుర్వేదమున 1. సంహిత, 2. పరాయతము, 3. అరణ్యకమని ప్రధానముగా మూడు భాగములుగలవు. యజ్ఞయాగాదులలో నుపయోగించు మంత్రరాశిని సంహితయందురు దీని యర్థమును తెలుపుభాగము పరాయతము, దీనినే బ్రాహ్మణమందురు. ఈ రెండింటిలో పదునాలుగులోకములకు చెందిన విషయములు, చేతనాచేతనవను విషయములు, ఈనాడు కనుగొను చున్న విజ్ఞానశాస్త్రవిషయములునుగలవు. కాన దీనిని మాకొనంగుడు. అరణ్యక భాగమున అధ్యాత్మిక విజ్ఞాన విషయములుగలవు.

"దీక్షాచమే తపశ్చమ ఋతుశ్చమే వ్రతంచమే
హొరాత్రయోర్వృష్ట్యా బృహద్రథంతరే చమే యజ్ఞేన కల్పేతామ్॥"

**అర్థము:-**

సా. భా. దీక్షాచ = దీక్షను, తపశ్చ = తపస్సును, ఋతుశ్చ = ఋతువును. వ్రతంచ = వ్రతమును, అహోరాత్రయోః = రాత్రిందివములు కురియునట్టి, వృష్ట్యా = వర్షముచే, కల్గుసస్యమును, బృహద్రథన్తరేచ = బృహత్తు, రథన్తరము అను సామములును, మే = నాకు, (అగుగాక), యజ్ఞేన = నాయజ్ఞముచే, కల్పేతాం = తమతమ వ్యవహారములందు, సమర్థములు అగుగాక.

**18. వివరణము:-**

బ్రహ్మచర్యాద్యాశ్రమములందును, పిండోత్పత్తి మొదలు, మరణాంతము చేయవలసిన శుభాశుభ కార్యములను, యజ్ఞయాగాదులను చేయుటకును, దీక్ష అవసరము. అదియే యజమాన సంస్కారము. దీక్షచేతనే సకల కార్యములు సిద్ధించును. కాన దీక్షను మాకు ఒసంగుడు.

విష్ణుసూరి:-

వేదాధ్యయనముచేయుటకు బ్రహ్మచర్యాది నియమములు అవసరము. వానికి చెందిన సంకల్పమునే దీక్షయందురు. ఈదీక్షచేతనే సమాధిస్థితి చేకూరును. దానిచేతనే కార్యములు సఫలములగును. కాన నాకు దీక్ష నొసంగుము.

19. వివరణము:-

ప్రతిమానవుడును పాపక్షయమునకు ప్రయత్నించునపుడు, తాను తలచిన కోర్కెలు నెరవేరుటకును నిరాహారుడుగానుండుట, లేక మితాహారుడగుట మున్నగు కృత్యములుచేయును. దానినే తపస్సుయందురు. "తప = సంతాపే" అను ధాతువునుండి యేర్పడిన తపః పదమునకు స్థూలసూక్ష్మకారణ శరీరములను తపింపచేయుట యని యర్థము. అదియే మానసికము, వాచికము కాయికము అని ముత్త్రిధములుగా గీతలో పేర్కొనబడెను. అట్టి తపస్సును మాకొసంగుడు.

విష్ణుసూరి:—

తత్త్వజ్ఞానము ఆర్జించుటకై ఏకాగ్ర చిత్తముతోనుండుటను తపస్సు అందురు. దానిని నాకొసంగుము.

20. వివరణము:-

ఋతువు అనగా గతించునది యని యర్థము; "ఇయర్తి" అను క్రియచే అది లభించెను. సంవత్సరమున ఆరుఋతువులు గతించుచుండును. ఒక్కొక్క ఋతువులో ఒక్కొక్క యజ్ఞము ఆచారింపబడును. కావున ఋతువులు యజ్ఞాంగములైన కాలములు. యజ్ఞపురుషుడు ఋతుపూజితుడై ఆయా ఋతువులతో లభించు ఫలపుష్ప సస్యాదులను, వర్షాతప శీతలములను జీవులకు ఒసంగును, కాన ఋతువును నాకొసంగుడు.

విష్ణుసూరి:-

ఆయాదేవతల నుపాసించుటకై శ్రవణాది క్రియల నొసంగు మని వసు నాకొసంగుము.

21. వివరణము:-

బ్రహ్మచర్యము, ఏక పత్నీవ్రతము, పాతివ్రత్యము అను వ్రతములు సంసారమునకు చెందినవి ఏకాదశవ్రతము మున్నగునవి భక్తిభావమునకు చెందినవి. వ్రతములు జీవుల నావరించి సన్మార్గమున నుంచును, కాన వ్రతమును నాకొసంగుడు.

విష్ణుసూరి:-

యజ్ఞయాగాదులలో అగ్నిహోత్రము మున్నగునవి సిద్ధిపొందుటకు మేఖలాదులను దాల్చుటయే వ్రతము దానిని నాకొసంగుము.

22. వివరణము:-

సామవేదమున బృహత్తు, రథన్తరము మున్నగు సామములెన్నో గలవు. అవి యజ్ఞములందు ఇంద్రాది దేవతలను ఆహ్వానించుటకు ఉపయోగించును. వానిచే ఆహ్వానితులై దేవతలు జీవులకు సౌకర్యమును చేకూర్చెదరు. కావున బృహద్రథన్తరములను నాకొసంగుడు.

విష్ణుసూరి:-

బృహద్రథన్తర సామపఠనముచే ప్రీతులై దేవతలు అహోరాత్రము లందు వృష్టి నొసంగుదురు. పంటలు ఫలింపచేయుదురు. కాన వైరెండు సామములను నాకొసంగుము.

— : నవమానువాకము సమాప్తము : —

## -: దశమానువాకము :-

"గర్భాశ్చమే వత్సాశ్చమే త్ర్యవిశ్చమే త్ర్యవీచమే"

**అర్థము:-**

సా. భా. గర్భాశ్చ = కడుపులోనున్న ప్రాణులను, వత్సాశ్చ = వత్సలను, త్ర్యవిశ్చ = ఒకటిన్నర సంవత్సరములు వయసుగల మగగోవును. త్ర్యవీచ = అంతేవయసుగల ఆడగోవును, మే = నాకు, ఒసంగుము.

1. వివరణము:-

తమలోనిమిడ్చుకొనఁగల్గునది గర్భము. "మమయోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహమ్" అను గీతాసూక్తిచే మహత్తైన బ్రహ్మయే పరమాత్మయొక్క యోనియనియు, అందుగర్భము ధరించువాడును అతడే యనియు తెలియుచున్నది. దీనిని పరిశీలించినచో ప్రకృతియే బ్రహ్మాండమై పరమాత్మకు గర్భము కాగలదని తెలియుచున్నది అందు పదునాల్గుభువనంబులు చేతనాచేతనములునుగల్గు అవియును గర్భములే. సూర్యాదిరూపుడైన శివునిలోగల తేజస్సు గర్భము. దానిచేలోకములు నిల్చియున్నవి. సింహాశ్వత్థాదులు పరమాత్మ విభూతులు వానిలోగల మహిమగర్భము. పరమాత్మ జీవరూపుడై లౌకికులైన జనులగర్భములందుగలడు. గర్భమనగా అగ్ని. అందుగల తేజస్సే అగ్నిగర్భము దానిచేతనే చేతనాచేతనములన్నియును ఆయుర్దాయము నందియున్నవి కావున గర్భమును మాకొసంగుడు. గర్భము అనగా కుక్షిస్థ జంతువు.

**విష్ణుసూరి:-**

నవమానువాకమున సమష్టివ్యష్టి దేహముల చరిత్రనిరూపింపఁబడెను. ఈ దశమానువాకమున రోగారోగ్యదేవతల చరిత్రము చెప్పబడుచున్నది. దేహాభ్యన్తరమున ప్రసుప్తములై అనగా నిగూఢములై రోగములుగలవు.

*"దేహస్యాభ్యన్తరే గూఢా గర్భాఇవసు సంయతాః॥*
*తిష్ఠన్తివాసనాత్మానో రోగాః ప్రారబ్ధసంభవాః॥"*

ప్రతిప్రాణికిని చెందినరోగములు ఆ ప్రాణియొక్క ప్రారబ్ధ కర్మననుసరించి సంభవించును. అవి వాసనాత్మకములై దేహములోని భాగమున, నిగూఢములై బాగుగా అతుకొనియున్న గర్భములవలెనుండును. అని పైశ్రుతిలో చెప్పబడెను. కావున ప్రారబ్ధకర్మతోబాటు గర్భములైన రోగములును నశించునుగాక.

2. వివరణము:-

వత్సలు అనగా దూడలు తమతల్లి పశువును అనుసరించియుండును. వత్సలు అనగా బాలురు తల్లిని అనుసరించియుందురు. ఇట్లు ప్రకృతితల్లి దాని వత్సలైన చేతనాచేతనములును, సంవత్సరాది రూపకాలమును ఆ ప్రకృతిని అనుసరించియుండును. అందుచే వత్సలమైన మమ్ములను ఆప్రకృతిరూపయగు శక్తి శివాజ్ఞచే సురక్షితులను గావించునుగాక.

విష్ణుసూరి:-

ప్రబుద్ధములైన రోగములు వత్సరూపమున ప్రాణులలో ఉండును.

"యదాతే సంప్రబుధ్యంతే ఫలాభిముఖ కర్మణా।

ఉత్తిష్ఠన్తి క్షుధార్తాస్తే భవన్తి శిశుకా ఇవ॥" ప్రాణులలోగల రోగములు ప్రారబ్ధకర్మఫలముననుభవించుటకు అభిముఖములై సంప్రబుద్ధములగును. అవి కర్మఫలానుభవరూపమగు క్షుధచే (ఆకలిచే) బాధనొందినవై, శిశువులవలెనుండును.

"మేదో మజ్జావసామాంసం రుధిరం శుక్రమేవచ।
అదన్తికృమయోభూత్వానానారూపాస్సమన్తతః॥"

శిశువులు నానారూపములైన కృములై అంతటను వ్యాపించియుండును. అవి మేదస్సును, మజ్జను, వసను, మాంసమును, రుధిరమును, శుక్రమును తినుచుండును. పైశ్లోకములందలి విషయములను ఇట్లు గ్రహించవలెను.

"ఇదం శరీరంకౌంతేయక్షేత్ర మిత్యభిధీయతే" అను సూక్తిలో చెప్పి నట్లు ఈశరీరమును మహాక్షేత్రముగా భావించవలెను. అది రోగములకును, ఆరోగ్యమునకును నిలయము అచటను నానాజాతులైన రోగబీజములును, ఆరోగ్యబీజములునుగలవు. వానిలో రోగబీజములు విషరూపములు; ఆరోగ్య బీజములు అమృతరూపములునైయున్నవి. అవియును జాగ్రదవస్థలో కృమి రూపములును, రోగాదులను ఆరంభించునవిగనుండును. అవియే స్వప్నా ద్యవస్థలలో ఘోరమైన సాత్త్వికదేవతల రూపమున ఉపలభ్యమానములగు చున్నవి.

"కృష్ణాంబరధరానారీ కృష్ణగంధానులేపనా।
అవగూహతియం స్వప్నే మృత్యుం తస్యవినిర్దిశేత్॥"

నల్లని చీరెదాల్చినదియును, నల్లని గంధమును పూసికొనినదియునగువనిత. స్వప్నమున కానవచ్చినచో వానికి మృత్యువు తప్పక సంభవించును.

"శుక్లాంబరధరానారీ శుక్లగంధానులేపనా।
అవగూహతి, యంస్వప్నే తస్యశ్రీః సర్వతోముఖీ॥"

తెల్లని చీరెదాల్చినదియును, తెల్లని గంధముపూసికొనినదియునగు వనిత స్వప్న మున కానవచ్చినచో వానికి సర్వతోముఖియైన శ్రీ (సంపద) సర్వవిధముల సంభవించును. అని స్వప్నాధ్యాయము తెలిసినవారు చెప్పుచున్నారు.

క్రిముల రూపము స్థూలము, సూక్ష్మము, పరము అని త్రివిధమై యున్నది. ఆత్రివిధ శరీరములలో కృములు మున్నుగువాని రూపముననున్నది స్థూలశరీరము; స్వప్నాదులలో ఉపలభ్యమానమగునది సూక్ష్మశరీరము; వాసనాత్మకముగానున్నది పరమైన (ఉత్కృష్టమైన) శరీరము. వానిలో పాపకర్మప్రేరితములైన ఘోరకృములు అతిసారాదిరోగములను ఆరంభించు నప్పుడు, ఆసమయముననే ఫలాభిముఖమైన పుణ్యకర్మచే ప్రేరేపింపబడి

నద్దియును, ఘోరకృత్యములకు వ్యతిరేకముగానున్న శుభకృత్యములు ఆ నాశకర కృత్యములను సంహరించును శుభకర్మ సంబంధముకలదిగాచేయును. వానిలో గల సుధచే, విషదోషమును సైతము శాంతింపఁజేయును. ఇది స్థూలదేహము నకుచెందిన విషయము సూక్ష్మదేహమునందును శుభాశుభరూపమున వాసనా ద్వయము సంభవించును. కారణశరీరమున జ్ఞానాజ్ఞానరూపమున వాసనాద్వ యము సంభవించును. త్రివిధ శరీరములందును పుణ్యపాపములనెడి ఉభయ రూపములతో దేవాసురులుందురను విషయము "దేవాసురాస్సంయత్తా ఆసన్" మున్నగు అర్థవాదములచేఁ తెలియుచున్నది ప్రబుద్ధములైన రోగములు ఇచ్ఛుతు వత్సలుగానుండును. గర్భములు, వత్సలు అను రెండును స్థూలశరీరమున నుండునని తెలియుచున్నది.

3, 4. వివరణములు:-

ఆవుదూడలలో $1\frac{1}{2}$ స॥లు వయసుగల మగదూడను "త్ర్యవి" అందురు. అది వృషభపూజ కుపయోగపడును. దానికింకను కామవాంఛ కలుగదు. బరువులు మోయజాలదు. చూడసొంపుగానుండును. అటులనే $1\frac{1}{2}$ సంవత్సరములు వయసుగల మగమేకను, మగగొఱ్ఱెను "త్ర్యవి" అందురు. అదియును ఆవుదూడవలె నిష్కల్మషమే. అది యజ్ఞములకుపయుక్తము. కాన వీనిని మాకొసంగుడు. ఇటు విశేషమేమన? సార్థసంవత్సరమున మూడర్థము లుండును, అవి త్రిపుటిని సూచించును. త్రిపుటి శక్తిపురుషులిరువురియందు నుండును. $1\frac{1}{2}$ సంవత్సరములు వయసుగల ఆడదూడను "త్ర్యవీ" అందురు. సార్థ సంవత్సరమైన మగదూడ పురుషుడు. ఆడదూడశక్తి శక్తిపురుషుల వల ననే బ్రహ్మాండమునిల్చియుండును. కావున "త్ర్యవిః, త్ర్యవీ" అను పదము లచే తెలియు పురుషుడును, శక్తియును ఇరువురును అవసరమే కాన వారిని మాకొసంగుడు.

ప్రకృతిలో స్త్రీ రూపమైన ప్రకృతి ఆరోగ్యకరి పురుషరూప ప్రకృతిరోగకరి అని యెఱుంగవలెను. ప్రకృతి వలెనే పృథియును త్రివిధమై యున్నది. దీనిని ఋం రూపయైన త్ర్యవి యందురు. అందు దేవతలు, మనుష్యులు, పితృదేవతలును గలరు. ఇది పురుషశక్తి సంపన్నయైన "త్ర్యవి" కావున ఇందు సస్య విశేషాదులు జనింపవు. "త్ర్యవీ" అను పేరుగలది స్త్రీశక్తిసంపన్నయైన పృథివి. దీనియందు అసురులు, రాక్షసులు, పిశాచములును నివసించుచున్నారు.

> దేవామనుష్యాః పితరస్తే న్యతఆసన్,।
> అసురారక్షాగ్ంసిపిశాచా స్తేఽన్యతః॥

మున్నగుశ్రుతులలో పై విషయము గలదు.

### "దిత్యవాట్చమే దిత్యౌహీచమే పంచావిశ్చమే పంచావీచమే"

**అర్థము:-**

సా.భా.:— దిత్యవాట్చ = రెండుసంవత్సరములువయసుగల ఋషభమును దిత్యౌహీచ = రెండుసంవత్సరముల గోవును, పంచావిశ్చ = రెండున్నర సంవత్సరములు వయసుగల ఋషభమును. పంచావీచ = రెండున్నరసంవత్సరములుగల గోవును, మే = నాకు, ఒసంగుము.

5, 6. వివరణము:-

"త్రిధాబద్ధో ఋషభో రోరవీతి" అను శ్రుతిలో ఋషభపదము ప్రణవ పరముగా (ఓం) ప్రయోగింపబడెను. "చిత్ + అచిత్" అనెడి రెండు పక్షర ములుగల ఋషభమును త్రిమూర్తి స్వరూపమును దిత్యవాట్ అందురు దిత్య వాట్ సంజ్ఞగల త్రిమూర్తులు, లోకోద్ధారకులు కాన దిత్యవాట్ఛబ్దవాచ్యులను నాకొనంగుడు త్రిశక్తులుకూడ ఋషభశబ్దవాచ్యలే. వారికిని చిదచిత్తులు రెండు వత్సరములుగా గలవు. వారివలననే లోకము చైతన్యవంతమగును. కాన దిత్యవాట్ఛబ్దవాచ్యులగు త్రిశక్తులను నాకొనంగుడు. పరికింపగా, ప్రణవవాచక మగు ఋషభశబ్దముచే త్రిపురుషులు, త్రిశక్తులును చెప్పబడుదురని తెలిసి కొనవలసియున్నది.

విష్ణుసూరి:-

అదితి సంజ్ఞగల పునర్వసు నక్షత్రమును "అదిత్య" మందురు. పున ర్వసు మున్నగు నక్షత్రములచే జగద్యాత్ర కొనసాగుచున్నది కాన దానిని ఆదిత్యవాట్ అందురు. అది జలరూపముగు దేవత. అదియును శాన్త, అశాన్త అని ద్వివిధమైయున్నది. వానిలో రక్తము, వడగళ్ళు, మెఱుపు మున్నగు ఉత్పాతములతో శూన్యమైనది శాన్తమగును. పైయుత్పాతములతో గూడినది అశాన్తమగును. అశాన్తమైన దేవతయే "దిత్యౌహీ" శబ్దముచే చెప్పబడుచున్నది పూర్వకార్యావిశేషా భావముచేతను ఘాతుకత్వముచేతను దిత్యవాట్ శబ్దము పుంలింగమగును.

"తదేతద్యజుర్బ్రూయాత్ దివ్యో అపో శాన్తా ఇమం లోకమాగచ్ఛేయుః" అను శ్రుతిలో దివ్యజలములు శాన్తములై ఈలోకమునుచేరును అని చెప్ప బడెను.

7, 8. వివరణము:-

రెండున్నర సంవత్సరములు వయసుగల ఋషభము "పంచావి" అగును. రెండున్నర సంవత్సరములు వయసుగల గోవు "పంచావి" అగును.

ఋషభము అనగా ప్రణవము. పురుష స్త్రీరూపములుగలదియని తెలిసికొం టిమికదా! పంచభూతముల రూపము నంది పురుషశక్తిసంపన్నుయై, ప్రకృతి కార్యములు చేయునపుడు "పంచావిః" అని చెప్పబడును. పంచభూతముల రూపము నంది స్త్రీశక్తిసంపన్నయై, ప్రకృతికార్యములు చేయునపుడు "పంచావీ" యని పిలువబడును. చేతనాచేతనములన్నియును పాంచభౌతిక ములే కావున పంచావీ పంచావులను నాకొసంగుడు.

విష్ణుసూరిః-

ఇటులనే అగ్నియును ప్రాణాపానాది భేదముచే పంచవిధమై పంచావి యగును. అది అభ్యన్తరము, బాహ్యమునై యుండును. వానిలో పూర్వదిక్కున గలది ప్రాణవాయువు అపరదిక్కునగలది అపానము అగును. "పురోవాతో వర్షజిన్వ రావృత్స్వాహా" అను శ్రుతిలో పురోభాగమునగల వాయువు వర్షము నిచ్చుచు వరావృతమై స్వాహాలను గైకొనునని గలదు. అయనలమే వివిధో త్పాతములు చేకూర్చుచు పంచప్రకారమై పంచావీ శబ్దవాచ్యమగును.

"తీరమజ్జస్తరూత్పాటీచక్రవాతస్తృతీయకః।
రోగవాహీచతుర్థస్స్యాత్ తథోల్మకపిశాచకః॥"

అను శ్రుతిలో తీరములు త్రోయునదై, వృక్షములు పెకలించునదైయుండు చక్రవాతము మూడవది. రోగము చేకూర్చునది నాల్గవది. అదియే ఉల్మక పిశాచస్వరూపము; అని చెప్పబడెను.

"త్రివత్సశ్చమే త్రివత్సాచమే తుర్యవాట్చమే తుర్యౌహీచమే"

అర్థము:-

సా.భా.:— త్రివత్సశ్చ = మూడుసంవత్సరముల వయస్సుగల ఋషభ మును, త్రివత్సాచ = మూడు సంవత్సరములు వయస్సుగల గోవును

తుర్యవాట్చ = మూడున్నరసంవత్సరములు వయసుగల ఋషభమును, తుర్యౌహీచ = మూడున్నరసంవత్సరములు వయస్సుగల గోవును, మే = నాకు, ఓసంగుడు.

9. వివరణము:-

"వసంతి ఋతవః అస్మిన్నితి" అను వ్యుత్పత్తిచే షడృతువులుగల కాలమును వత్సరము అందురు. ఇటుగల ఆరు ఋతువులు మనసుతోడి ఆరు ఇంద్రియములను సూచించును. ఆరు ఇంద్రియములుగల జీవపురుషుడు బ్రహ్మావిష్ణుమహేశ్వరస్వరూపుడు కాన త్రివత్సుడాయెను. త్రివత్సుడే బ్రహ్మాండ సృష్టిస్థితి లయములకు కారకుడు కాన త్రివత్సుని నాకొసంగుడు. అంతేకాదు, వత్సము అనగా వక్షస్సు. "పద్మకోశప్రతీకాశగ్ంహృదయమ్" అను శ్రుతిలో చెప్పినట్లు హృదయము పద్మకోశమువలె నుండును. అందు పరమాత్మతేజస్సు విద్యుల్లేఖవలె నుండును. ఆహృదయమునకు స్థానము వక్షస్సు. అది త్రిమూర్తులకు చెందినది కాన త్రివత్సము అయెను. ఆ త్రివత్సము సృష్టి స్థితి లయకారకము. కాన దానిని నాకొసంగుడు.

10. వివరణము:-

త్రివత్సానామముగల గోవు శక్తిస్వరూపిణి. ఆమె ఇచ్ఛాక్రియాజ్ఞాన శక్తులకును, లక్ష్మీ సరస్వతీ పార్వతులకును మూలకందము కాన త్రివత్స అయెను. ఆమె నివాసము వత్సమే అనగా వక్షస్థలమే. త్రివిధవత్సములు కలది కాన త్రివత్సఅయెను. అట్టి త్రివత్సను నాకొసంగుడు.

## విష్ణుసూరి:—

వక్షస్థలమునందువలె, ముల్లోకముల వత్సమునందుండు సూర్యుడు త్రివత్సుడాయెను. ఆ సూర్యుని శక్తియే చంద్రరూపమై త్రివత్సఅయెను. చంద్రరూపయైన త్రివత్స వనస్పతులు. ఓషధులు మున్నగువానికి హితము

చేకూర్చును. తద్విపరీతుడే సూర్యుడు. "పాఠక్రమాదర్థక్రమోబలీయాన్" అను న్యాయముచే వాక్యమున ముందుగల పదములకర్థము తుదిని చెప్పబడును. తుదినిగల పదములయర్థము ముందు చెప్పబడును. ఈ న్యాయముచే తేజస్సునకుత్తరనిపాత చెప్పినను విరోధములేదు. ఇట్లు పుంరూపయును, స్త్రీరూపయునగు ప్రకృతికి పూర్వపరని పాతలు చెప్పబడును.

11, 12. వివరణము:-

మూడున్నర వత్సరములు వయసుగల ఋషభమును, తుర్యవాట్ అనియు, అంతే వయసుగల గోవును తుర్యౌహియనియు అందురు. గో ఋషభములు రెండును సృష్టికి ముఖ్యములే. కాన వానిని నాకొసంగుడు.

విష్ణుసూరి:-

తురీయ బ్రహ్మను వహించునది తుర్యవాట్ అగును, ఇదియే హృదయాకాశమునకు చెందిన గగనము దానికి ఆవరణగానుండు భూతాకాశమును "తుర్యౌహి" అందురు. "ఏతస్మిన్నుఖల్వక్షరేగార్గ్యాకాశఓతశ్చప్రోతశ్చ" అను శ్రుతిలో హృదయాకాశభూతాకాశములు రెండును అక్షర పరబ్రహ్మమందు, నిలువు అడ్డు ప్రోగులవలె అల్లుకొనియుండునని గార్గ్యనితో చెప్పినట్లు గలదు.

"పష్ఠవాచ్చమే పష్ఠౌహీచమే ఉక్షాచమే వశాచమే"

**అర్థము :—**

సా.భా.:— పష్ఠవాచ్చ = నాల్గుసంవత్సరములువయసుగల ఋషభమును, పష్ఠౌహీచ = అంతేవయసుగల గోవును, ఉక్షాచ = సేచనక్రియకు సమర్థమైన ఋషభమును, వశాచ = వంధ్యమైన గోవును, మే = నాకు, ఒసంగుడు.

13,14. వివరణము:-

ఇట, హిరణ్యగర్భుడు, అవ్యాకృతుడు, విరాట్టు, తురీయుడు అను నల్వురు పురుషులు నాల్గు సంవత్సరముచే సూచింపబడుచున్నవి. విశుద్ధ పురుష స్వభావుండైన పరమాత్మను పశ్వాత్మ అందురు. అటులనే ఇచ్ఛా క్రియాజ్ఞానాది శక్తులు శక్తిరూపలై ప్రశ్వోహి పదముచే చెప్పబడుచున్నవి. ఇట్టి శక్తిపురుషులు ఇరువురును జగద్రక్షకులే; కాన వారిని నాకొసంగుము.

విష్ణుసూరి:-

శుభము, అశుభము అని మనస్సుకూడ ద్వివిధమైయున్నది. వానిలో అశుభమైన మనస్సు మిగులయిష్టములు, విషయములు నగువానిచే వశ్యముచు వశమొనరించును. కాన అశుభమనస్సు పశ్వాత్మ అగును. శుభమైన మనస్సు అవిషయములనే వశము చేసికొనును; కాన పశ్వోహి యగును. ఈ రెండువిధము లైన మనస్సే మనుష్యుల బంధమోక్షములకు కారణము అని 'మనఏవహి మనుష్యాణాం కారణం బంధమోక్షయోః' అను సూక్తిలో చెప్పబడెను. ఆ రెండింటిని నాకొసంగుము.

15. వివరణము:-

రేత స్థానమునకు సమర్థమగు వృషభమును ఉక్ష అందురు. ఇవి యజ్ఞయాగాదులకుపయోగించునట్టి క్షీరాదులనొసంగు గోవును సృష్టింపగలదు వ్యవసాయాదులకిది ఉపయోగపడును. కాన ఉక్షము నొసంగుము ఉక్ష పదము భగవంతుని తెల్పును. ఎట్లన? ప్రకృతియైన జలమును సృజించి, భగవంతుడు దానియందు రేతస్సును విడువగా అది బ్రహ్మాండమాయెను. ఇట్లు బ్రహ్మాండ సృష్టికి కారకుడగు ఉక్షను అనగా భగవంతుని నాకొసంగుము.

విష్ణుసూరి:—

ఏద్దువలె అజ్ఞుడై బుద్ధియందుండు చిదాభాసమును నాకొసగుము.

16 వివరణము:-

వశయనగా గొడ్డుటావు. అది గొడ్డుతనము పోగొట్టుకొనుటకు వృషభ మును కామించును వశా పదముచే సూచింపబడు ప్రకృతి సమస్తమును తనవశమునను౦చుకొనగోరును. కాన వశను ఒసంగుడు.

విష్ణుసూరి:-

అజ్ఞానముతో నిండి బ్రహ్మవిద్యను తెలిసికొనలేని, బ్రహ్మవిద్యను లోకమునకందీయని వంధ్యురాలను 'వశ' యందురు. ఇది దుష్టజాతిని సూచించును. దుష్టమునెఱింగి నిర్దుష్టమును పొందవలెను; గాన వశ నొసంగుడు.

17. వివరణము:-

ఋషభ పదమునకు అధిక వయస్సుగల వృషభము, శ్రేష్ఠము అను నర్థములుగలవు. 'ఋష = గతౌ' అను ధాతువునుండి ఋషభపద మేర్పడెను ఇది గోవును గూర్చిపోవును. గోవగు ప్రకృతినిచెందనేగు పురుషుడు ఋషభు డగును. ప్రకృతిపురుషులే సృష్టికారకులు. పురుషుడు శ్రేష్ఠుడు కాన ఋషభము నొసంగుడు.

విష్ణుసూరి:-

బాలవృషభమువంటి అహంకారమునకు ఋషభసంజ్ఞకలదు. అహం కారమే సకల కార్యనిర్వహణకు మూలము. కాన దానిని నాకొసంగుము.

మేవేహచ్ఛమే౽నడ్వాఞ్ఛమేధేనుశ్చమఆయుర్యజ్ఞేనకల్పతాం।
ప్రాణోయజ్ఞేన కల్పతామపానోయజ్ఞేనకల్పతాం।
వ్యానోయజ్ఞేనకల్పతాం౯ చక్షుర్యజ్ఞేనకల్పతాగ్ం శ్రోత్రంయజ్ఞేన
కల్పతాం।

మనోయజ్ఞేన కల్పతాం వాగ్యజ్ఞేనకల్పతామాత్మా
యజ్ఞేనకల్పతాం యజ్ఞోయజ్ఞేనకల్పతామ్"

18. వివరణము:-

గర్భఘాతినియగు గోవును వేహత్ అందురు. "వహ = ప్రాపణే" అను ధాతువునుండి ఏర్పడుటచే వేహత్ పదమునకు గర్భచ్ఛేదమును చేకూర్చు వృషభమని చెప్పవచ్చును. అధికర్షణక్రియకు, బండిలాగుట మున్నగు పనులకుపయోగపడును. అట్టివేహత్తును ఒసంగుడు.

విష్ణుసూరి:-

బాలధేనువును వేహత్తు అందురు. అది బాలికవంటిది. శ్రీచక్రార్చన క్రియలోచేయు కుమారీ పూజకుపయోగించునది. అందు బాలాదేవిశక్తి యుండును. కాన దానినొసంగుము.

19. వివరణము:-

"అనఃవహతీతి అనడ్వాన్"అను వ్యుత్పత్తిచే శకటవాహనమునకు ఉపయోగపడు వృషభమును అనడ్వాన్ అందురు. ఇది జగద్భారవాహక పురుషశక్తిని సూచించును. కాన దానినొసంగుడు.

విష్ణుసూరి:-

సకల బ్రహ్మాండ భారమును వహింప సమర్థుఁడగు ప్రత్యగాత్మను అనడ్వాన్ అందురు. అట్టి ప్రత్యగాత్మ శక్తిని ఒసంగుము.

20 వివరణము:—

క్రొత్తగా ఈనిన గోవును ధేనువు అందురు. ఇదిగోదానమునకు అర్హమైనది. "ధేనుంధీరాఃసూనృతాంవాచమాహుః"అనుసూక్తిచేసూనృతవాక్కును

దేనువందురని తెలియుచున్నది. ధేనువనగా భూమి సకలమునకును ఆధారమైనది. కాన ధేనువును నాకొసంగుడు.

ధేనువనగా బ్రహ్మవిద్య "ఉపహ్వయేసుదుఘాంధేనుమేతాం" అను శ్రుతిలో విద్యావిషయికముగా ధేను శబ్దము ప్రయోగింపబడెను.

"అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధిమేపరాం।
జీవభూతాం మహాబాహోయయేదం ధార్యతేజగత్॥"

అను గీతాసూక్తిలో బ్రహ్మవిద్యాస్వరూపిణియగు ధేనువు నవమప్రకృతిగా చెప్పబడెను. అదియే పరాప్రకృతి. అది నాకు చెందినది. ఇది మీద చెప్పిన అష్టవిధప్రకృతికంటె విభిన్నమైనది. ఇదియే జీవభూత దీనిచేతనే జగత్తు ధరింపబడుచున్నది. ఇదంతయు యజ్ఞమువలె సమర్థ అగుగాక సర్వభూత జాతమును అప్రత్యగాత్మలోలయముకాగా, దానికి లయముఎట్లు ఉపపన్నమగునందురేని, వినుడు. అది పరమాత్మతో సహఏకత్వముపొందిన జ్ఞానమని యెఱుగుడు.

21. వివరణము:-

"అ = సమంతాత్ యుజ్యతే పంచభూతైః, సూర్యాదిభిః కాలకారకైః" అను వ్యుత్పత్తిచే పంచభూతముల అంశతో కూడి కాలకారకులైన సూర్యాదులతో కలిసియున్న జీవితమును. జీవితపరిమాణమును ఆయువుఅందురు. ఆయువున్నచో పూర్వజన్మకర్మానుకూలముగా సకల శుభాశుభకార్యములను చేయవచ్చును. కాన ఆయువును నాకొసంగుడు.

**విష్ణుసూరి:—**

మిగిలియున్న నా ఆయుర్దాయము యజ్ఞముచే సంపూర్ణమై సమాప్తినొందునుగాక విరక్తునకు ఆయుర్దాయముచేచేయదగినదేమియును ఉండదుకదా!

22 To 30 వివరణము:-

ఆయువుమొదలు, వాక్ అనునది పూర్తియగువరకుగల ఎనిమిది పదముల యర్థము ఇంతకుముందు వివరింపబడెను. ఆత్మయనగా శరీరము. అది కర్మానుభవమునకై జీవునకేర్పడినది. ఆయువు మున్నగునవన్నియును యజ్ఞానుగ్రహముచే సకల కార్యసమర్థములు అగుగాక. చేయబోవు, అశ్వమేధాదికమును ఈయాచరించు యజ్ఞముచే సర్వకార్య సమర్థము అగుగాక.

విష్ణుసూరిః-

ప్రాణము మొదలు వాక్ అగువరకు గలవి ఆయావిషయములందు అభిమానముగల దేవతలు. వానిని నిర్వహించుటకు ఆధారమైన దేహము ఆత్మ యగును. విష్ణువు మున్నగు దేవతలను పూజించుటకు చెందిన క్రియయే యజ్ఞము. ఆత్మ, యజ్ఞము అను రెండును ప్రత్యగభిన్నమైన పరమానంద మున లీనమగుగాక.

—: దశమానువాకము సమాప్తము :—

## రుద్రాభిషేకమాహాత్మ్యము

## -:ఏకాదశానువాకము:-

*ఏకాచమే తి(స్రశ్చమే పంచచమే సప్తచమే*
*నవచమ ఏకాదశచమే (త్రయోదశచమే పంచ*
*దశచమే సప్తదశచమే నవదశచమ॥*

అర్థము :—

సా. భా.:— ఏక, త్రి, పంచ, సప్త మున్నగునవన్నియును ఆయా దేవత లను తెల్పు సంఖ్యావాచకములు. అవిజీవరక్షణకు ఉపయోగపడును. కావున వానిని నాకొసంగుము.

వివరణము, విష్ణుసూరిః-

ఈ యనువాకము యొక్క అర్థమును విద్యారణ్యాదులు వివరింపలేదు. ఒక్క విష్ణుసూరిగారే వివరించిరి. దానినే గమనింతురుగాక.

దశమానువాకమున సర్వోపసంహారమును చెప్పి, అనిష్టమగు విషయ మున ముగింపరాదు. "నపాపిష్ఠే సమాపయేత్" అను న్యాయము ననుసరించి,

నిర్వికల్పమగు బ్రహ్మవస్తువునందు అధ్యారోపింపఁబడిన విధమును ఇందు చెప్పెను. ఏమన?

ఏకః—

ఏకైకవాహంజగత్యత్ర ద్వితీయాకా ప్రమాపరా।
పశ్యైతాదుష్టమయ్యేవ విశన్త్యోమద్విభూతయః॥

ఈజగత్తులో నేనొక్కతనే కలను. అనేనే ప్రకృతిని. నాకంటె భిన్నమైనది. రెండవది. పరిమా అనబడునది వేదియునులేదు. ఓదుష్టుడా! చూడుము. నాయందే ఈవిభూతులన్నియును ప్రవేశించుచున్నవి. అవి నావిభూతులే అని మార్కండేయ పురాణసూక్తిచే తెలియుచున్నది. ఒక్కప్రకృతియే పూర్వము గలదు అదియేసకలజగత్తులకును ఉపాదానకారణమైనది. "ఇణ్ = గతౌ" అనుధాతువునుండి ఏర్పడినది ఏక అనుపదము. ఏక-శబ్దవాచ్యమైన ప్రకృతియే కార్యమైన జగత్తును స్వయముగా సృష్టించుచున్నది. అదియే ప్రపంచమున ప్రధానమైనది. కావున ఏక శబ్దవాచ్యఅగుచున్నది.

త్రిపః:-

త్రిపః అనగా మూడు. అవియే ప్రకృతినుండిజనించిన ఇచ్ఛాక్రియా జ్ఞాన శక్తులు. అవియే సృష్టచేయు సరస్వతి, స్థితినిచేకూర్చు లక్ష్మిగా, సంహారముగావించు పార్వతిగా మార్పుచెందినవి. అవియే సత్వరజస్తమోగుణరూపములు గల దేవతలు ఆ ముప్పురును నాపట్ల ప్రసన్నులు అగుదురుగాక.

పంచః-

పంచ అనగా ఐదు. పైనచెప్పిన త్రిశక్తులనుండి ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృధివియను మహాభూతములైదును వెలసినవి. వానినుండియే పంచీకరణము ఏర్పడినది. ఈ పంచమహాభూతముల శక్తులే గాయత్రీదేవి యొక్క పంచముఖములందును, పరమేశ్వరుని పంచముఖములందునుగలవు.

వాని శక్తులే పంచాగ్నులు అవియే కర్మకాండలో పంచమహాయజ్ఞములుగా నేర్పడినవి ఇందుచేతనే పంచశబ్దమునకు విస్తృతి చెందుటయను నర్థము ఏర్పడెను.

సప్తచః- పంచీకృతములైన పంచభూతములనుండి జ్ఞానేంద్రియములు, మనస్సు, బుద్ధి అను నేడును జనించినవి. సప్తమేఘమండలములు, సప్త వాయుమండలములు, సప్తఋషిమండలములు, సప్తధాతువులుమున్నగునవన్ని యును, ఈపంచభూతములనుండే యేర్పడినవి.

నవచః- ప్రకృతి పంచీకృతములైన భూతములనుండి నేత్రములు. శ్రవణములు మున్నగు నవద్వారములతోనిండిన స్థూలదేహము సృష్టింపఁ బడెను. అంతేకాదు. మాయయైన ప్రకృతి యుగానుసారముగా సృష్టికార్యము నెఱవేర్చుటకై నవబ్రహ్మలను ఏర్పఱచినది. మాయాస్వరూపిణియగు శక్తి తన భవనమును, నవావరణలతో నింపియున్నది. నవద్వీపములు, నవదుర్గలు సైతము ప్రకృతిచే నేర్పడినవేయని ఎఱుగవలెను.

ఏకాదశః- ప్రకృతి. జీవశరీరములందు దశప్రాణములను, వాని కాధారమైన సుషుమ్నానాడిని సృష్టించినది అమె జీవదేహములందు నవ ద్వారములకుతోడు నాభిబిలము, కపాలరంధ్రమనెడి మఱిరెండు ద్వారముల నేర్పఱచినది.

"పురమేకాదశద్వారమ్" అను కఠసూక్తిలో ఏకాదశద్వారములు దేహమున గలవని చెప్పబడెను. పంచజ్ఞానేంద్రియములకు, పంచకర్మేంద్రి యములకుతోడుమనస్సనెడి ఇంద్రియమునుచేర్చుటచే జీవశరీరము ఏకా దశేంద్రియమాయెను. ప్రకృతి కార్యపరిశీలనకై ఏకాదశరుద్రులు ఏర్పడిరి. ప్రకృతి తన కార్యమైన బ్రహ్మాండమున, ఏకాదశ పురుషవాయువులను, ఏకాదశ స్త్రీవాయువులను ఏర్పఱచినది.

త్రయోదశః- ఏకాదశ భూతసత్వాంశముల నుండి 13 గురు దేవతలు వెలసిరి. అంతేకాదు ప్రకృతి, పదిదిక్కులను వానికితోడు త్రిమూర్తులను సృష్టించి, బ్రహ్మాండమును నిర్మించినది.

పంచదశః- ప్రకృతి, ప్రతిజీవుని కరణములకును (ఇంద్రియములకు) సాయముగా వానివాని పనులుచేయుటకై పుష్య, యుగంధర, శంఖిని మున్నగు శ్రోత్రాదినాడులను పదునాల్గింటిని సృష్టించి, ప్రధానమైన సుషుమ్నానాడితో చేర్చినది. అందుచే ప్రధాననాడులు పదునైదు అయెను. అంతేకాదు పదునాల్గులోకములను సృష్టించి, వానిని నడుపుటకై అధిదేవతను ఏర్పఱచినది

సప్తదశ :- ప్రతిప్రాణియొక్కలింగ శరీరమునందును పదునేడు అవయములను సృష్టించి, వారివనులనుచేయించుచుండెను. అంతేకాదు. దశేంద్రియములకుతోడుగా సప్తధాతువులనుజోడించి పదునేడింటిని నడుపుచుండెను.

నవదశః- సంజీవని, వ్రణవిరోపిణి, వ్రణఘ్ని, సహదేవి, బ్రాహ్మి మొదలు మున్నగు ఓషధులను పందొమ్మిదింటిని జీవసంరక్షణకై ప్రకృతి యేర్పఱచినది. ఈయోషధులు నాగార్జున తంత్రము మున్నగు వానిలో ప్రసిద్ధములైయున్నవి.

"ఏకవిగ్ంశతిశ్చమే త్రయోవిగ్ంశతిశ్చమే
పంచవిగ్ం శతిశ్చ సప్తవిగ్ం శతిశ్చమే నవవిగ్ం
శతిశ్చమ ఏకత్రిగ్ంశచ్చమే త్రయస్త్రిగ్ం శచ్చమే"

**అర్థము:-**

సా. భా:- ఏకాదులవలె ఇవియును సంఖ్యాదేవతలేయై లోకోపకారకములుగానున్నవి.

ఏష్టసూరిః- వివరణముః- ఏకవింశతి.-

ఏకవింశంతి యనగా ఇరువది యొక్కటి మర్మములు వైద్యశాస్త్ర ప్రసిద్ధములుగలవు. అవి జీవుల దేహమున ప్రకృతిచే ప్రవేశపెట్టబడినవి. ఇవి మనస్సుతోడి పదునొకండు ఇంద్రియములు పంచతన్మాత్రలు, పంచభూతములు అనెడి ఇరవైయొక్కటి జీవతత్త్వములకు చెందియుండును.

త్రయోవింశతిః:-

అనగా ఇరువదిమూడు. ఇవిప్రాణుల దేహములందు గల మహారోగములు. జ్వరము. అతిసారము, పాండువు, క్షయ మున్నగు నామములతో ప్రసిద్ధిచెందియున్నవి.

పంచవింశతిః:-

అనగా ఇరువదియైదు. ఊర్వశి, తిలోత్తమ, సుకేశి. మంజుఘోష, పూర్వచిత్తి, రంభ, మేనక, మ్లోచ మున్నగు నామములతో ప్రసిద్ధమైన అప్సరసలు ఇరువదియైదుగురు గలరు. వారు స్వర్గమునందువలె దేహమునందును గలరు. జీవుల దేహమున వారెట్లుగలరో పరికింపుడు. పూర్వచిత్తి చిత్తము రూపమున గలదు. తిలోత్తమ బుద్ధిరూపమున నున్నది ఊర్వశి మనోరూపమునను. రంభ అవిద్యారూపమునను, మేనక పరోక్షవిద్యా రూపమునను, దానికూతురగు గౌరి, అపరోక్ష విద్యారూపమునను గలరు. అంతే కాదు మంజుఘోష శ్రోత్రముల రూపమునను, అనమ్లోచ చర్మరూపమునను మ్లోచ నేత్రరూపమునను, సుకేశి రసన రూపమున (అనగా నాలుకగాను), సురభిలఘ్రాణరూపమునను, వాచ్యాదినివాగ్రూపమునను, శ్యామల అనునది కాలుసేతులతో గూడిన ఇంద్రియములరూపమునను, సుపేశపాదేంద్రియ రూపమునను, సుభగపాయ్వింద్రియరూపమునను గలరు. వీరు భవుని దేహమునగలరు; అని పైవిషయము యోగలతికమను గ్రంథమున వివరింపబడెను.

సప్తవింశతిః- అనగా ఇరువదియేడు చిత్రసేనుడు, విశ్వావసు, నారదుఁడు మున్నగు గంధర్వులు ఇరువదియేడుగురు గలరు. "వాయుర్వాశ్వా, మను ర్వాత్వా గంధర్వాస్సప్తవింశతిః" అను శ్రుత్యన్తరమున ఈ విషయముఁగలదు. ఈ గంధర్వుల శక్తులను జీవులలో గలవని తెలిసికొనవలసియున్నది.

నవవింశతిః :-

అనగా ఇరువదితొమ్మిది. కృత్యాశబ్దముచే చెప్పదగిన, విద్యుద్దేవతలు ఇరువది తొమ్మిది కలవను విషయము శ్రుతిప్రసిద్ధమైయున్నది. అవియే జ్యోతిష్మతి మున్నగు నామములతోఁగలవు

"జ్యోతిష్మతింత్వాసాదయామి జ్యోతిర్విదంత్వాసాదయామి"

మున్నగు శ్రుతులతో ఆదేవతలగూర్చిచెప్పఁబడెను.

ఏకత్రింశత్ :-

అనగా 31. అనగా ముప్పదియొకటిభువనములుగలవు. అవేవన? భూర్లోకము, భువర్లోకము, సువర్లోకము, మహర్లోకము, తపోలోకము, సత్యలోకము స్వర్గలోకము అనునవి యేడు. అతల, వితల, సుతల, రసాతల, పాతాళాదులువేడు. వైకుంఠలోకము, రాధాలోకము గోలోకము. మణిద్వీపము, మహాకాల పురము, శివపురము, గణేశలోకము అనునవియేడు వీనినిఉపస్వర్గములందురు. అయోధ్య, మధుర, మాయ, కాశి, కాంచి, అవంతిక, ద్వారావతి అనునవి యేడును భూస్వర్గములనబడును. కైలాసము, మానసము, మేరువు అని బ్రహ్మ లోకముయొక్క అవాంతరభేదములు మూడుగలవు. మొత్తము ముప్పది యొక్కటి భువనములివి.

త్రయస్త్రింశత్ :- అనగా ముప్పదిమూడు. ఈ సంఖ్యతో దేవతలుగలరు. వారెవరన? ఎనమండుగురు వసువులు, పదునొకండుగురు రుద్రులు, పన్రెండుగురు ఆదిత్యులు, అశ్వనీదేవతలు ఇరువురు ప్రజాపతి అనిముప్పది మూడుగురు దేవతలుగలరు.

"ఏకాచమే" అను మంత్రముమొదలు, "త్రయస్త్రింశచ్చమే" అను వరకును విషమసంఖ్యలతో దేవచ్ఛందస్సులు విస్తరించిచెప్పఁబడెను. పిమ్మట "చతస్రః" మున్నగు సరి సంఖ్యలతో మనుష్యచ్ఛందస్సులు చెప్పఁబడుచున్నది.

"చతస్రశ్చమేఽష్టౌచమే ద్వాదశచమే షోడశచమే
విగ్ంశతిశ్చమే చతుర్విగ్ంశతిశ్చమేఽష్టావిగ్ం
శతిశ్చమే ద్వాత్రిగ్ంశచ్చమే షట్త్రిగ్ంశచ్చమే
చత్వారిగ్ంశచ్చమే చతుశ్చత్వారిగ్ంశచ్చమేఽష్టాచత్వారిగ్
శచ్చమే"

**అర్థము:-**

**విష్ణుసూరి:-**

సా. భా:- "చతస్రః" మున్నగు సంఖ్యలు మనుష్యచ్ఛందస్సులను తెల్పును. ఏక మున్నగు సంఖ్యలు దేవచ్ఛందస్సులను తెల్పును.

"ఏకాచమే తిస్రశ్చమ ఇత్యాహ దేవచ్ఛందసమేకాచ తిస్రశ్చ మనుష్యచ్ఛందసం. చతస్రశ్చాష్టౌచ" అను శ్రుతిలో పైవిషయమేగలదు.

చతస్రః :- అనగానాల్గు ధర్మార్థకామమోక్షవిద్యలు చతస్రః అను దానిచే చెప్పఁబడును. అంతేకాదు సృష్టికారకులైన విరాట్, హిరణ్యగర్భ, అవ్యాకృత, తురీయ పురుషులును, ఇచ్ఛా, క్రియాజ్ఞానశక్తులతోడి మూలప్రకృతియును, బ్రహ్మచర్యాద్యాశ్రమములును ఈచతస్రపదముచే చెప్పఁబడును.

అష్టౌ:- అనగా ఎనిమిది. ఈపదముచే నాల్గువేదములును, నాల్గు ఉపవేదములును చెప్పఁబడును. అంతేకాదు. భూమి, నీరు, గాలి, అగ్ని, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము, అనెడి అష్టవిధప్రకృతులును, "మిత్రశ్చవరుణశ్చ" అను శ్రుతిలోచెప్పిన అదితిపుత్రులు ఎనమండుగురుసు అష్టదిశలును, ఈపదముచే చెప్పఁబడును.

ద్వాదశ:- అనగా పండ్రెండు దీనిచే వేదాంగములగు శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము, అనునారును, ధర్మశాస్త్రము, తర్కశాస్త్రము, మీమాంసాశాస్త్రము, వేదాంతశాస్త్రము, వైద్యశాస్త్రము, నీతిశాస్త్రము, అనుషట్శాస్త్రములును కలిసి పండ్రెండుఅగును ఇవి ఈపదముచే చెప్పబడును. ద్వాదశాదిత్యులను చెప్పబడుదురు.

షోడశ :- అనగా పదునారు. సిద్ధిరూపములైన, షోడశమహా విద్యలును, షోడశకళలును ఈ పదముచే చెప్పబడును సిద్ధిరూపములైన మహావిద్యలను గమనింపుడు. ఏవన? (1) దూరశ్రవణ దూరదర్శనాది విద్యలు వీని వలన దూరమందలి శబ్దములువినబడును. దూరమందలి వస్తువులు కనబడును. (2) త్వక్ చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములనెడి జ్ఞానేంద్రియములకు చెందిన సిద్ధివిద్యలైదుగలవు. (3) వాక్పాణిపాదపాయూపస్థలనెడి కర్మేంద్రియములకు చెందినసిద్ధివిద్యలైదుగలవు. నోటిమాటలకుచెందిన పనులన్నియును జరుగుట వాక్సిద్ధి. అడ్డులేక, అంతటికినిపోవుటకుచెందినసిద్ధి పాదసిద్ధి తాన్నచోటునుండియే దూరమందలి వస్తువులను గ్రహించుట పాణిసిద్ధి. ఇష్టానుసారముగా మలమూత్రాదులను విడుచుట పాయూపస్థసిద్ధులు. (4) స్థాపత్యవేదమునకుచెందినసిద్ధిచే మృద్దారు శిలాలోహాదులచే విచిత్రవస్తువులను సృష్టింపవచ్చును. (5) పర్జన్యసిద్ధివలన అవసరమైన కాలములందు అవసరమైనంత జలమునేపొంది సుఖించవచ్చును. (6) జ్యోతిర్విద్య. జ్యోతిస్సుఅనగా తేజస్సు సూర్యచంద్రాగ్ని గ్రహనక్షత్రములనుండియు. నీటినుండియు జ్యోతిస్సును సంపాదించి, వివిధకార్యములనాచరించుటయే జ్యోతిర్విద్య. (7) ఆయుర్విద్య. దీనిచే ఆయుస్సును కావలసినంతకాలముపొందియుండవచ్చును. ఈవిద్యనార్జించినవారికి, జననమరణములు స్వాధీనములై యుండును. (8) పరోక్షబ్రహ్మవిద్య అనగా కంటికికానరాని బ్రహ్మపదార్థమునకుచెందినవిద్య. మనోబుద్ధి చిత్తాహంకారములకుచెందిన బ్రహ్మవిద్య, పరోక్షవిద్య, అపరోక్షవిద్య అని ద్వివిధమైయున్నది. అపరోక్షబ్రహ్మవిద్య మహత్తత్వమునకుచెందియున్నది. పైనచెప్పిన సిద్ధివిద్యలనే షోడశవిద్యలందురు.

వింశతిః- అనగా ఇరవై. భూమి, నీరు, గాలి, అగ్ని, ఆకాశము అనెడి మహాభూతములు స్థూలసూక్ష్మభేదముచే దశవిధములైయున్నవి. అటులనే విషయములును అనగా శబ్దస్పర్శరూపరసగంధములును స్థూలసూక్ష్మభేదముచే దశవిధములైయున్నవి. ఇవి మొత్తము ఇరువదియగును.

చతుర్వింశతిః- అనగా ఇరువదినాలుగు. ఇవియే చతుర్వింశతి తత్త్వములని ప్రసిద్ధములైయున్నవి. పంచభూతములు, శబ్దస్పర్శరూపరసగంధములైదు, జ్ఞానకర్మేంద్రియములుపది, మనోబుద్ధిచిత్తాహంకారములునాల్గును కలిసి ఇరువది నాల్గు తత్త్వములగును.

అష్టావింశతిః- అనగా ఇరువది యెనిమిది. గౌః = గోవు, అజః = మేక, మహిషః = పోతు, కృష్ణః = లేడి మున్నగు భేదములతో ఇరువది యెనిమిది విధములగు సృష్టి, భాగవతాదులలోనున్నది.

ద్వాత్రింశత్:- ముప్పదిరెండు విధములుగానున్న సృష్టిని ద్వాత్రింశత్ అందురు. అదేమన? (1) అష్టవిధములుగానున్నదేవసృష్టి, (2) షడ్విధములుగానున్నస్థావరసృష్టి, (3) రెండువిధములగు కౌమారమానుష సృష్టులు, (4) దశవిధములగు జ్ఞానేంద్రియ కర్మేంద్రియసృష్టులు, (5) త్రివిధమగు అహంకారము సత్త్వరజస్తమస్సులనెడి ముప్పేధములగు గుణములను కలిసి మొత్తము ముప్పదిరెండు అగును.

షట్త్రింశత్:- ఈవిధముగా శ్రమపడి చెప్పనేల? ప్రకారాంతరముగను ఈవిషయమును చెప్పవచ్చును. ఎట్లన? గాయత్రీ ఛందస్సులకు ఇరువది నాల్గు అక్షరములుగలవు. ఉష్ణిక్ ఛందస్సునకు ఇరువది యెనిమిది యక్షరగలవు. బృహతీ ఛందస్సునకు ముప్పదియారు అక్షరములుగలవు. పంక్తి ఛందస్సునకు నలుబది యక్షరములుగలవు. త్రిష్టుప్ ఛందస్సునకు నలుబది

నాలుగు అక్షరములుగలవు. జగతీఛందస్సునకు నలుబదియెనిమిది అక్షరములు గలవు మిగిలిన ఛందస్సులు దీనియందే లీనములగును. ఇవన్నియును మనోమయములు. కావున అవి లయమందినచో, మనస్సునకును లయము జరుగును, అని భావము.

"వాజశ్చప్రసవశ్చా పిజశ్చక్రతుశ్చ సువశ్చమూర్ధాచ
వ్యశ్నియశ్చాంత్యాయనశ్చాంత్యశ్చ భౌవనశ్చ భువనశ్చాధిపతిశ్చ"

**అర్థము :—**

సా. భా:- వాజాదులన్నియును నాకుచేకూరునుగాక. వాజశ్చ = అన్నమును; ప్రసవశ్చ = ఉత్పత్తియును; అపిజశ్చ = మఱల మఱల ఉత్పత్తి యగుటయును; క్రతుశ్చ = భోగాదివిషయకమైన సంకల్పమును, లేక, యాగమును; సువశ్చ = భోగాదిసంకల్పము జరుగుటకు కారణమైన ఆదిత్యుడును, మూర్ధా = ద్యౌః అనగా ఆకాశమును, వ్యశ్నియశ్చ = విశేషముగా అంతటను వ్యాపించు ఆకాశమున సంభవించునదియును, అంత్యాయనశ్చ = అంతమున జనించునదియును, అంత్యశ్చ = అంతమందున్నదియును భౌవనశ్చ = భువనమున ఉండునదియును, భువనశ్చ = జగదాత్మకమును. అధిపతిశ్చ = అధిష్ఠించిపాలించురాజును, నాకు సంభవించునుగాక.

అధిపతి యనగా రాజు అను నర్థము అహోబలభాష్యమునగలదు. వాజాదిపదములు చైత్రాదిమాసములకుగల నామవిశేషములు; అందుచే వాజాదులు అనగా చైత్రాదిమాసములకు చెందిన దేవతలు తృప్తిచెందెదరు.

విష్ణుసూరి:-

వాజః అనునది మొదలు, అధిపతిః వరకునుగల పండ్రెండు పదములును ద్వాదశాదిత్యులను తెలియుజేయును. వారు ప్రళయకాలమున ప్రకాశించి, సంహారకర్తయగు రుద్రుని రూపాన్తరులుగాన బ్రహ్మాండమంతటిని

నశింపజేయుదురు అంతేకాదు ద్వాదశసూర్యులైన వాజాదులు అన్నాదులలో చేరి జీవకోటిలోగల రోగములనుతొలగింతురు. బ్రహ్మాండమునగల వినాశకర శక్తులను నశింపజేయుదురు. అంతేకాదు వాజాదులు పిండాండ బ్రహ్మాండములకు సమానులు ఎట్లన? పిండాండమున పంచజ్ఞానేంద్రియములుగను, పంచకర్మేంద్రియములుగను, మనోబుద్ధులుగను ఈవాజాదులుందురు. బ్రహ్మాండమున ఆదిత్యులుగానుందురు. వాజాదులన్నియును వాజ్ఞపురుషుడైన విష్ణువుతో సమానములై సమర్థములుఅగును.

విష్ణుసూరి విరచితచమక భాష్యమున ఏకాదశానువాకము సమాప్తము.
సాయన భాష్యము:-

ఇటు మీమాంసయనగా విచారణ జరుపవలసియున్నది. ద్వాదశాధ్యాయమున తృతీయపాదమున ఈ విషయము చింతింపబడెను, "వసోర్ధారామ్" అను మంత్రముయొక్క ఆదియందును ఇదికలదా? మంత్రాంతమున ఇది కలదుకదా? అందుకేని పరీకింపుడు. మొదటిది హోమములందుగలదు. ద్వాదశాంతములందు దానికిచెందిన ఆహుతికలదు. అగ్నిలోకించిత్తుగా కర్మ విధింపబడెను. మొత్తముపైని వసోర్ధార అచ్ఛిన్నమైగలదు. మంత్రము కర్మకలిపి ఉపక్రమించినచో ఇది ఉపపన్నమగును. మంత్రాదిలోకర్మను విధించి, మంత్రాంతమున ద్వాదశాహుతులువిధింపబడెను. పండ్రెండు మంత్రవాక్యములతోడను ఏకాహుతి స్వరూపమే సంపాదింపదగియున్నది.

"వాజశ్చమేప్రసవశ్చమే— — — —జ్యోతిశ్చమే సువశ్చమే" అనెడి పండ్రెండుమంత్రవాక్యములతోడను ఏకాహుతియేహోమముచేయదగియున్నది ఉత్తరోత్తరచెప్పెడి ఆహుతులునిట్టివే. "ప్రాణశ్చమేఽపానశ్చమే" మున్నగు వానిచే అవియే నిష్పాద్యములైనవి. ఆహోమములు పండ్రెండు. ఆహోమ ములమధ్యను, విలంబములేకుండుటయే సాంతత్యము. మంత్రము, కర్మ రెండును ఒకేసారి ఉపక్రమింపఁబడవు. అందువలన పూర్వముచెప్పిన న్యాయముచే మంత్రాంతమున కర్మసన్నిపాతమునకు విఘ్నములేదు.

-: ఇట్లు సాయనాచార్యవిరచితమును మాధవీయమునగు వేదార్థ ప్రకాశభాష్యమున యజుస్సంహితలో, చతుర్థకాండమున సప్తమప్రపాఠక మునగల చమకభాష్యమున ఏకాదశానువాకము సమాప్తము :-

విష్ణుసూరి భాష్యము:-

ఈ శతరుద్రీయము శాంతిపాఠమను విషయము చెప్పఁబడుచున్నది.

"ఇడాదేవహూర్మనుర్యజ్ఞ నీర్బృహస్పతి రుక్థామదాని
శగ్ం శిషద్విశ్వేదేవాస్సూక్తవాచః పృథివి
మాతర్మామాహిగ్ం సీర్మధుమనిష్యేమధుజనిష్యే
మధువక్ష్యామి మధువదిష్యామి మధుమతీందేవేభ్యో
వాచముద్యాసగ్ం శుశ్రూషేణ్యాం మనుష్యేభ్యస్తం
మాదేవా అవన్తు శోభాయైపితరోఽనుమదన్తు"

—: ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః :—

వి. భా:- గోరూపిణియగు బ్రహ్మవిద్యను ఇడయందురు అవి తన వత్తతో దేవతల నాహ్వానించును గాన దేవహూతియని చెప్పఁబడుచున్నది.

"ఇదేరన్తేదితేసరస్వతి" మున్నగు మంత్రములే ఇందులకు కారణము. గాయంతంత్రాయసే యస్మాద్గాయత్రీత్వంప్రలక్షితా" అను స్మృతిలో తనను గానముచేయువారిని రక్షించుటచే అదేవతకు గాయత్రి అను నామము వీర్పడి నట్లు చెప్పబడెను.

"సాదేవాన్గాయత ఉపవర్తతే"

అను శ్రుతిచే తనయొక్కమహిమనుకొనియాడి గానముచేయు దేవతల చెంత చేరి ఆశక్తియున్నట్లు తెలియుచున్నది. అటులనే మనువు మంత్రమురూపముగా గలది వాగ్దేవతయనియును. ఆమె కర్మమార్గోపదేశకయగుటచే, యజ్ఞమును పొందించునదై "యజ్ఞనీః" అను నామముపొందినట్లు చెప్పఁబడెను. అటులనే

"బ్రహ్మవైదేవానాం బృహస్పతిః" అను శ్రుతిచే బ్రహ్మ, వేద మంత్రములకు ప్రభువగుటచే బృహస్పతియై, అతడే దేవతల కర్మలకు సాక్షి యగు పరమేశ్వరుడైనట్లు ప్రతిపాదింపఁబడినది. అతడు ప్రథముడు. ద్వితీ యుడు స్వరూపమును ప్రకాశింపఁజేయుచు పరమానందరూపుడై, సాక్షియై ప్రత్యగాత్మ అయెననియు, అతఁడే తత్పురుష శబ్దముచే వ్యవహరింపఁబడుచు న్నట్లు తెలియుచున్నది. "తంత్వౌపనిషదం పురుషం పృచ్ఛామి" అనుదానిచే అతడే ఉపనిషత్తులలో ప్రతిపాదింపఁబడు పురుషుడై ప్రశ్నింపఁబడుచున్నట్లు తెలియుచున్నది. ఉక్థామదములనగా కర్మజన్యములైన సుఖములు. వానిని ప్రశంసించుచు, ప్రతిపాదించుచు, అపరమపురుషుఁడుండెను సూక్తవాక్కుల నగా శుభకరములైన మాటలు. వానికిచెందిన భద్రమును పూర్ణముగా తెలియ జేయువారలే విశ్వేదేవులు. వారు పూర్వోక్తదేవతతో సహితులైయున్నారు. వారు నన్నుహింసింపకుందురుగాక. అటులనే ఓపృథివీ! నీవు మాతవు అనగా తల్లివై రక్షించుదానవు. నన్నుహింసింపకుందువుగాక. మాచే చేయదగు


పని యేమి? యనిశంకింతురేని చెప్పెదను వినుండు. నేను మీయొక్క మధుర స్వరూపమును మనసార చింతించుచున్నాను ఆటులనే మీ స్తోత్రమును మధురమైనదిగా జనింపజేయుగలను నేనుస్వతః మధురవచనమునే వచింపగలను. ఇతరులైన స్వజనులను గూర్చియు మధురవచనమునే పలుకగలను. ఆటులనే మాధుర్యము కల్గినట్టియు, హవిర్యుక్తమైన వాక్కునే పలుక యత్నింతును. మీరు అందరును కర్మాభిమానులైన దేవులుకదా! అందుచే ఉక్తవచనమును పలుకనొల్లను. మనుష్యులకు వినదగినయథార్థవచనమునే పలుకయత్నింతును. మృషావాక్కును పలుకనొల్లను. యథోక్తము నాచరించు నన్ను దేవతలు రక్షింతురుగాక. ఈ జగంబున కీర్త్యాదులచే శోభిల్లునట్లు పితరులును నన్ను గూర్చి ఆమోదింతురుగాక అని శిష్యోపదేశమునకై మూడుసార్లు శాంతిపఠనము గావింతురు. దానిచే త్రిపుటి శుద్ధి యేర్పడును.

-: ఇట్లు విష్ణుసూరి విరచితమైన శతరుద్రీయ భాష్యము సమాప్తము :-

—: ఇట్లు కౌండిన్యసగోత్రులును శ్రీకాకుళమండలాంతర్గత
గుజరాతీపేట నివాసులును, కేవల సత్త్వగుణస్వరూపులును
తెలకిచెర్లోప నామకులునగు లక్ష్మీకాంత కామేశ్వరులనెడి
పుణ్యదంపతుల పుత్రుడును రాజేశ్వరనామధేయుఁడ
నగు నేను ఈ శతరుద్రీయమునకు అర్థపంచక
సహితముగ ఆంధ్రమున రచించిన
రుద్రభాష్యము సంపూర్ణము : —

-: ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః :-

—(·)—



ఓం తత్సత్ బ్రహ్మణేనమః



ఓం శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః

శ్రీ తెలికిచర్ల రాజేశ్వరశర్మ విరచితము

# శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యము

శ్రీ విష్ణుసూరికృతభాష్యానువాదసహిత రుద్రాధ్యాయముయొక్క

ప్రారంభము.

## -: ఉపోద్ఘాతము :-

"శీర్యతే" అను వ్యుత్పత్తిచే నశించుస్వభావముకలది శరీరమని తెలియుచున్నది. అది ప్రాకృతికములును, అనిత్యములునగుపంచభూతము లచే అకాశాదులచే ఏర్పడినది అట్టి శరీరముకలవి శరీరులు. అవియే జీవులు చేతనములు. "శరీరిణామ్" అను బహువచనముచే తకారముగల అచేతనము లును శరీరులేయగును. చేతనాచేతనములైన శరీరులకన్నిటికిని రుద్రుఁడే ఆత్మ అను విషయమునకు శాస్త్రమేయోని (మూలకారణము) అని "రుద్ర ఆత్మాశరీరిణాం. శాస్త్రయోనిత్వాత్" మున్నగులింగములచే (ప్రమాణములచే) నిశ్చయింపఁబడుచున్నది పరమశివుఁడే ప్రళయసమయమునఁ బ్రపంచమును ఉపశమింపఁజేయువాఁడు. అతనినే శివునిగాఁ (మంగళకరునిగా) అద్వైతు నిగా, శాంతునిగా, (చతుర్థునిగాఁతురీయపురుషునిగా) పెద్దలు చెప్పుచున్నారు. పైకారణముచే జీవులయొక్క సంసారరూపమగు, రోగమును దొలగించు వాఁడు కాన రుద్రుఁడాయెననితెలియుచున్నది నారాయణుఁడు మున్నగు వారును, శరీరులకు ఆత్మలేయని చెప్పినను మేము దృఢముగా నంగీకరింతము రుద్రుఁడు, నారాయణుఁడు మున్నగునామములతో, పిలసిల్లువారు, మాదృష్టిలో ఏకాకారులే కాన బాధలేదు. "ఆత్మైవేదంసర్వం" అనుశ్రుతిచే ప్రతిశరీరమునను ఎడఁదెగక యుండువాఁడు పరమాత్మయేయని తెలియు చున్నది.

"అత = సాతత్యగమనే" అను ధాతువునుండియేర్పడిన ఆత్మన్‌శబ్దము నకు "అతతి = సంచరతి" అను వ్యుత్పత్తిచే అంతటను వ్యాపించువాఁడు పరమాత్మయేయని తెలియుచున్నది. "తత్సృష్ట్వాతదేవానుప్రవిశత్" మున్నగు శ్రుతులచే సంసారమున సదాసంచరించువాఁడు ప్రత్యగాత్మ జీవరూపుడు; అనియుఁదెలియుచున్నది.

"అద = భక్షణే" అను ధాతువునుండియేర్పడినది ఆత్మన్‌శబ్దము; అని చెప్పినపక్షమునను, పరమాత్మయే జీవుఁడుగానుండి. జీవునిచే,

జేయించిన కర్మయొక్క ఫలమును అనుభవించుచున్నాడని, అధ్యారోప దృష్టిచేఁ దెలియుచున్నది. సృష్టికంతటికిని బరమాత్మయేకారణము; అని "కిమితినామవిశేషఅగ్రగహోనామగోత్రమ్" అను శ్రుతిచేఁ దెలియుచున్నది. నామగోత్రములు పరమాత్మకుఁ గల్పితములేకాని యథార్థముఃకావనుటకుఁ బైశ్రుతియే ప్రమాణము. "ఏకంసంతం బహుధాకల్పయన్తి, అగ్నింయమం, మాతరిశ్వానమాహుః" సత్స్వరూపుఁడైన ఒకే పరమాత్మకు, అగ్ని, యముఁడు, మాతరిశ్వ (వాయువు) మున్నగునామములను బహుధా కల్పించిచెప్పు చున్నారు. ఇట్టి శ్రుతులు పెక్కింటిచే ఒకే ఆత్మకు ఉపాసనాదులలో వైశ్వానరుఁడు, ఇంద్రుడు మున్నగునామములతో, నానాత్వమును గల్పించుచున్నారు. అందునను, సవితవిషయమై అహోరాత్రములవలె నామరూపములను అవిద్యచేఁ గల్పించుచున్నారేకాని, అవి పరమార్థతఃలేవు. భ్రమచే శుక్తి (ముచ్చెపుఁజిప్పను) రజతముగా (వెండిగా) జెప్పినట్లు, ఆత్మకు దద్విరుద్ధస్వభావమైన నానాత్వమునుజెప్పుటయే అవిద్య (అజ్ఞానము). అయవిద్య భ్రమ ఆవరణము, విక్షేపము, మున్నగు వానికి ఉపాదాన భూతమైనది. అగ్న్యాదిశక్తివలె, నిరవయవమైన ఆత్మకును, సావయవముగా నిరూపించుటనైసర్గికమైన శక్తియేకాని, వేరొండుగాదు. "స్వభావస్తుప్రవర్తతే" అను గీతాసూక్తిలోఁ బైవిషయమే నిరూపింపఁబడినది.

అగ్ని, విపక్షమునందు (తనకంటెభిన్నమైనవస్తువునందు) స్వయముగాదాహకశక్తినిజేప్పినను, అదాహకశక్తిదానిని మాత్రము (అగ్నిని) దహింపదు అట్లగుటవలననే. ఆత్మనిస్సామాన్య పరానందానుభూతిస్వరూపమై (బ్రహ్మానందస్వరూపమై) స్వాభావికమైనమాయాశక్తినిదెలిసికొనదు. అనగా ఆత్మయందుఁ బ్రకృతివికృతిభావములేదన్నమాట. జ్ఞాతృత్వాయోగమే (తెలిసికొనకుండుటయే) అందులకుఁ గారణము. జ్ఞానాజ్ఞానవిలక్షణత్వమున్నప్పటికిఁ బరమాత్మజ్ఞానరూపుఁడగుటవలన అజ్ఞాతత్వము అసిద్ధమగును. అపక్షమున అనంత్యము ఉపపన్నముకాదు. అమాయాశక్తిశుద్ధచైతన్యమును

బ్రతిబంధించలేదు. మీదుమిక్కిలి, శ్లోకులచేతనే అమాయాప్రభావము అను భవింపఁబడుచుండును. అహంకారాదులు, లోకములు, సాక్షిత్వభోక్తృత్వాదు లును బ్రత్యగాత్మయైన జీవాత్మయందున్నట్లు పరమాత్మయందును, నామ రూపాదికములు అధ్యస్తములగును. అనగా ఆరోపాదిద్రష్టలచే ఆరోపింపఁ బడును. ప్రత్యగాత్మపరమాత్మయని నామమాత్రముచేతనే ఆరెండును భిన్న ములుకానివేరుకావు. అయినను మలినబుద్ధులచేతనే అవిరెండును (ప్రత్యగాత్మ పరమాత్మలు) వేరుగా నిర్దేశింపఁబడుచున్నవి. విశేషముగాఁదెలిసికొనఁగోరు వారికి! దెలియఁజేయఁగోరువారికిని జెప్పునదేమన? పరమాత్మకు బంధ మోక్షములులేవు. అతఁడు నిత్యముక్తస్వభావుఁడు. అందువలన ఈపరమాత్మ, వేదములకుఁ జెందినవాఁడు. వేదావిర్భావకారణుఁడు. శివవిష్ణ్వాదిభేదశూన్యుఁ డగుటచే అద్వితీయస్వరూపుఁడు; అనిచెప్పవచ్చును. అయినప్పటికిని పర మాత్మయందులోకమును అధ్యారోపముచేయుచున్నారు. పరమాత్మ వమస్త రమే ఏమున్నదనితెలిసికొనఁగోరి, యాతనిని అనుసరించుచున్నారు. పర మాత్మ విషయమై యథాశాస్త్రముగాఁ జర్చించుచున్నారు. లేనిదానిని ఊహించు చున్నారు అట్టియర్థమును దెలియఁగోరుటచే మహావాక్యార్థమును ఉపదేశించుటఎంతమాత్రమును వ్యర్థముకాదు. సర్వశ్రుతులను ఈవిధముగా అధ్యారోపాపోహార్థములేయని నిశ్చయముగాఁ జెప్పవచ్చును. పరమాత్మ నిర్గుణుఁడుకదా! అతఁడు జగత్తునకు ఉపాదానకారణమెట్లగును? అనిసందే హించులోకులు పరమాత్మలో విచిత్రశక్తికలదను విషయమునెఱుగనివారే. వారిచేఁగల్పింపఁబడిన యీయవిద్యభూమిపైనున్నవస్తువులను, వారుణియైన కాదంబినివలె (మేఘమాలవలె) వానినేయావరించుచున్నది. "స్వగుణైర్ని గూఢమ్" మున్నగుశ్రుతులచే, దేవుఁడు స్వగుణముచేనిగూఢుఁడు. దేవునిలో ఆత్మశక్తికలదు. కాన అతఁడు మాయావియే; అని అనుకొనుచున్నారు. నిజము నకు దేవునిలోశక్తికలదు. అదియే, మాయ. అమాయఅతనిలోనున్నది. అది యాతనిని ఆవరించినట్లు అగుపడునుగాని ఆతనిని ఆవరించలేదు. బంధించలేదు ఈవిషయమునే భక్తశిఖామణిపోతన్న

"పుట్టువులేనినీకభవ! పుట్టుట క్రీడయకాకపుట్టుచే!
యెట్టనుడున్భవాదిదశలెల్లను జీవునియందవిద్యతాఁ,
బుట్టుచునుండుకాని, నినుబుట్టునదింబలెఁ బుట్టునుండియున్,
బుట్టఁగలేమిఁ దత్క్రియలఁ జొక్కనినెక్కటిగంటిమీశ్వరా!"

అను తనపద్యముననిరూపించినాడు. కానఁ బ్రకృతికిఁ జెందినయానె పరికత్వము స్వసమవేతత్వముకాదు. అనగాఁ బ్రకృతి స్వభావసిద్ధమేకాని, స్వంపదార్థమైన పరమాత్మను ఆవరించియున్నదికాదు. ఇంకేమనగా అతనిలోనున్నశక్తిని, స్వంపదార్థమైన అతనినుండి, వేఱుచేయలేకుండుటయే, యనుభవింపఁబడుచున్నది. అదియే స్వానివార్యత్వము. పరికింపగాఁ బ్రకృతిపురుషులు తమంతటఁదాము, వేరగుదురేకాని, వారినెవ్వరును వేఱుచేయఁజాలరు. యోగులును, జ్ఞానులును దమతమదృష్టులతోఁ బ్రకృతిపురుషులయైక్యమును, బృథక్త్వమును గమనించుచుందురు. సాక్షిగానున్న పరమాత్మకు ఇదిజ్ఞానసాధకమే; కానిబాధకముకాదు. శక్తియైనప్రకృతి, స్వంపదార్థమైన పరమాత్మను స్పృశింపకయే, స్వంపదార్థముతోఁబాటు సమానముగాఁ బ్రకాశించుట నియతమైయున్నది. ఆలోచింపగా నీప్రకృతి త్రిగుణాత్మిక. అనగా సత్వరజస్తమోగుణస్వభావ. అందుచే అది స్వంపదార్థమైన బ్రహ్మనుస్పృశింపదు. కానియతనిచేతనే ప్రకాశించుచున్నదని తెలియుచున్నది. పరికింపగాఁ బరమాత్మకంటెఁ బ్రకృతికి నిర్దిష్టమైనరూపముకలదు. అంతియేకాదు. పరబ్రహ్మతో సారూప్యముకూడఁగలదు. అందుచేనిది వ్యభిచరింపదు. గ్లానిచెందదు. "ప్రకృతింపురుషం చైవవిద్ధ్యనాదీ ఉభావపి" అను గీతాసూక్తిలోఁ బ్రకృతి పురుషులు ఇరువురును అనాదులే. (ఆదిలేనివారే) ఆదితోఁబాటు అంతమునులేనివారే; అనిచెప్పఁబడినది. ప్రకృతిగ్లానిచెందదు; అనుటకుఁ గారణము తూష్ణికత్వమే. అనగా సంవృతికలియుండుటయే వేరుకాదు ప్రకృతికి ఆవరణవిక్షేపదోషములులేవు. సత్త్వమేదాని శరీరము అందుచేదానికిఁ బ్రతిబంధకమన్నది లేనేలేదు. దీనినే శాస్త్రమునఁ బ్రతిబంధకత్వాయోగమందురు. పరమాత్మవలెఁ బ్రకృతియు విదేహావస్థకలదియే. అనగా రూపహీనయే. అట్టి విదేహావస్థలోఁగూడఁ బ్రకృతికలదన్నను విరోధములేదు విదేహుఁడైన పరమాత్మనుండి బయలుపడి, సరూపయైనపుడు, శక్తికిఁ బురుషునితో వియోగమేర్పడినను బాధలేదు ప్రకృతి పురుషులకుఁగల వియోగము, విప్రలంభశృంగారమువంటిది. రాత్రికిని ఉషస్సునకును బర్యాయముగవచ్చు గత్యాగతులవంటిది.

విదేహావస్థలోఁ బ్రకృతికి ఆవరణాదులులేకుండుటయే, తన్నాశమని కొందఱుచెప్పుచున్నారు. మఱికొందరు స్వస్వరూపముతోనుండదను చున్నారు. ఏమైననేమి? ఇచట దెలిసికొనదగినదియొకటికలదు. ఏమన? పర మాత్మ. మాయకు, నియన్త. నిత్యముక్తుఁడు కాయినను అతనికి జీవభావము కూడకలదు. అందులకుఁగారణము, మాయావిజృంభితమైన ఆవరణతోఁ గూడుకొందు అంతఃకరణోపాధియే అని చెప్పవలసియున్నది. అనగా జీవుఁడుగా నున్నపుడుమాత్రము పరమాత్మకుమాయావరణము, దానితోఁ గల్గుమనోబుద్ధి చిత్తాహంకారములస్థితియునుండునని చెప్పవలసియున్నది. జీవత్వములేనపుడు మాత్రము, పరమాత్మ, మాయావరణమును అంతఃకరణోపాధిని, నిరసించును అట్లు నిరసించుట, సమంజసమేకాని, అసమంజసముకాదు, నిరసించుకున్నచోఁ బరమాత్మకు సంసారబీజానన్త్యముసంభవించును పురుషుఁడువలెఁ బ్రకృతియు నశింపదు. కావుననే పురుషునకువలె, దానికిని "అక్షరా" అను నామము యేర్పడెను. ఈయక్షరయైన ప్రకృతికంటెఁ బరముగా (ఉత్కృష్టముగా) నున్నవాఁడే పరమాత్మ. అతడు కూటస్థుఁడు. ఈవిషయమే, శ్రుతిస్మృతులలో "అక్షరపదముచేఁ" జెప్పఁబడుచున్నది. ప్రకృతీపురుషులు పరస్పరము ప్రకాశింపఁజేసికొనుజ్యోతిస్సులు. వారిలోఁ బరమాత్మ, నిర్వికల్పుఁడగుటచే, స్వతః అతనికి జ్ఞాతృత్వములేదు. అతనియందు మనోబుద్ధి చిత్తాహంకార రూపాంతఃకరణవృత్తివిశేషము అధ్యస్తము. ఆరోపితము. అట్లుఆరోపించుట, యొకవైచిత్ర్యము. దానిచేఁ బరమాత్మకు నానాత్వము, ఏర్పడుచున్నది. అంతేకాదు. నానాత్వమువలెఁ బ్రబుద్ధమూఢభావాదికము సర్వమును ఉత్పన్న మగుచున్నది.

పైనఁజెప్పిన అధ్యారోపదృష్టివలన, సర్వోన్మీలనమే జాగ్రదవస్థ యనియు, అర్ధోన్మీలనమే స్వప్నావస్థయనియు, మీలనమేసుషుప్త్యవస్థయనియు దెలియుచున్నది. మీలనమననేమోతెలిసికొందము. మీల్ ధాతువునుండి యేర్పడిన మీలనపదమునకు (1) పూర్తిగాఁగన్నులుమూయుట.

(2) మూయుట, కానరాకుండుట, (3) మేల్కొంచుట, (4) విస్తరింపజేయుట, (5) స్పష్టముగాఁగానవచ్చుటయనియర్థములుగలవు. ఈయర్థములచేఁ బర మాత్మతనలోనున్న క్షీనమష్టిప్రపంచమును, ప్రకృతిసాయమునఁ బైటపెట్టి పూర్తిగావిస్తరింపఁజేయుట జాగ్రదవస్థయని తెలియుచున్నది. తనలోని ప్రపంచమును, నగముమాత్రమే ప్రదర్శించి, విస్తరింపఁజేయుటయే స్వప్నా వస్థయని తెలియుచున్నది. తనలోని ప్రపంచమునుగానరాకుండఁజేయుటయే, మీలనరూపమైనసుషుప్తియని తెలియుచున్నది. ఈమూడవస్థలు "త్రిగుణాత్మక ములు" అవియేమూడునేత్రములు. అమూడునేత్రములుగల జీవాత్మయేత్ర్యంబ కుఁడు; అనగా మూఁడుకన్నులు గల మహాశివుఁడు.

మరొకవిశేషమేమన! ప్రకృతిపురుషులు వాగర్థస్వరూపులు. పరస్పరము వారికిఁగలవికల్పమే శబ్దజ్ఞానము. తదనన్తరమేసంభవించు అర్థజ్ఞానమును. శబ్దార్థజ్ఞానశూన్యమలైన దేశకాలములయొక్కయు, గాలకర్మలయొక్కయు, బోధగూడప్రకృతిపురుషుల పరస్పరవికల్పమని చెప్పవచ్చు పైనఁజెప్పిన వికల్పము పురుషార్థపరమైనచో, పర్యోన్మీలన జాగ్రదవస్థయగును. జాగ్రద వస్థలో జగత్తులోఁ గల్గిన అర్థోన్మీలనమేస్వప్నావస్థయగును. దానినే స్వప్నము నందలి ప్రాతిభాసకముగోచరించునదియందురు. పైవికల్పము వీమాత్రము గోచరింపకుండుటయేమీలనము. అదియే సుషుప్త్యవస్థయగును. ఈమూడవస్థలే పరమశివునకుమూడుకన్నులుగానున్నవి. అని తెలిసికొనవలయును. భూతము వర్తమానము, భవిష్యత్తు అను మూడుకాలములందును గానవచ్చుగిరులు, తృణములు. వృక్షములు మున్నగునదంతయునురుద్రమే; అనగా రుద్రునిచే యేర్పడినదేయనితెలిసికొనవలసియున్నది. పదునాల్గుభువనములతోనిండి యున్నప్రకృతియంతయు శివస్వరూపమే అను విషయము, రుద్రాధ్యాయ మనునీయుపనిషత్తులో వివరింపఁబడుచున్నది. అప్పరమశివుఁడు నిరవధికద యాసముద్రుఁడు. వేదపురుషుఁడు ప్రజ్ఞావంతుఁడు. కావున అపరమశివుఁడు. ఈరుద్రాధ్యాయమునఁ బ్రార్థింపఁబడుచున్నాడు.

ఇటు రుద్రాధ్యాయభూమికామికా విషయములను నిరూపించి, పిమ్మట, మూలమంత్రార్థమును బరికించెదముగాక. "పాయాదపాయాజ్జగదీశ్వరోనః" సకలజగత్తులకు ఈశ్వరుడగుమహాదేవుడు, మనలనురక్షించుగాక."రుద్రం = సంసారశోకంద్రావయతీతిరుద్రః" సంసారదుఃఖముమదొలగించువాఁడు కాన రుద్రుఁడాయెను. కృష్ణయజుర్వేదతైత్తరీయసంహితలోఁ జతుర్థకాండలో పంచమప్రపాఠకమును రుద్రాధ్యాయమందురు. అది "నమస్తే రుద్రమన్యవ అనుదానితో మొదలై, "జంభేదధామి" అనుదానితోఁ బూర్తియగు ఏకాదశాను వాకములతోనిండియున్నది. అని "రుద్రాధ్యాయేపంచమేతు" "తమిమమేకాద శాత్మకంరుద్రాధ్యాయం వినియుంక్తే" అనెడిసాయనాచార్యవాక్యములచే వెల్లడియగుచున్నది. నమకచమకములను రెండింటినిజోడించి, రుద్రాధ్యాయ మను ప్రసిద్ధి, వైదికసాంప్రాదాయమునఁగలదు నమకవ్యాఖ్యానసమాప్తిలో "రుద్రభాష్యే" అనుపదము నుపయోగించి, చమకవ్యాఖ్యానసమాప్తిలో "చమకభాష్యే" అను పదమును సాయనాచార్యులవారువ్రాసి నారు. "ఏకా దశగుణాన్ రుద్రాన్ జపిత్వారుద్రతాంవ్రజేత్" అను వాక్యమున బృహత్ప రాశరులు, చమకము వినానమకమునకుమాత్రమే సంబంధించునట్లువ్రాసినారు అందుచే రుద్రాధ్యాయమననేమి? అను సందేహమొదలినది. కాని శ్రుతి స్మృత్యాదులలో "రుద్రస్యజపేహోమేఽభిషేకేచవినియోగః" అని కావచ్చు టచేతను, "పంచాంగరుద్రాణాం జపహోమార్చనవిధింవ్యాఖ్యాస్యామః" అని బోధాయనాపస్తంబాదులు ప్రతిజ్ఞచేసి, జపహోమాదులలో రుద్రము యొక్క వినియోగమును జెప్పుటచేతను రుద్రపదమునమకచమకములను రెండింటిని చెప్పునట్లు తెలియుచున్నది. అంతేకాదు. జపహోమార్చనములచేఁ ద్రివిధమైన రుద్రమును (1) రూపము, (2) రుద్రము, (3) రుద్రి, (4) మహారుద్రము, (5) అతిరుద్రము అని ఐదువిధములుగానున్నట్లు తెలియు చున్నది. (1) నమకచమకములు రెండును రుద్రాధ్యాయముయొక్క స్వరూపము. (2) నమకమును, చమకమును ఒకేసారివరుసగాఁ బఠించుట రుద్రము. (3) "ఏకఃపాఠోనమస్తేఽన్యహ్యానువాకఃపరస్యచ" అనుసూక్తి

నమనసించి, నమకమంతటిని ఒకసారి, తదనన్తరమే చమకమున 1అనువాకమును బఠించవలెను ఇట్లు 11 సార్లు నమకమును చమకమందలియొక్కొక్క అనువాకముతోఁజేర్చి పఠించుటను "రుద్రి" అందురు. దీనినే "రుద్రైకాదశని" లఘురుద్రము అందురు. (4) పదునొకండుగురు వ్యక్తులచే లఘురుద్రమును ఒఠింపఁజేసినచో మహారుద్రమగునని "ఏకాదశభిరేతైస్తు మహారుద్రః ప్రకీర్తితః" అనువచనముచేఁ దెలియుచున్నది. (5) పదునొకండు మహారుద్రములను ఏకకాలమున జేయించుటను అతిరుద్రమందురని" ఏకాదశమహారుద్రైరతిరుద్రోబుధైస్మృతః" అను సూక్తిచేఁ దెలియుచున్నది. పైవిధముగా బోధాయనాపస్తంబాదులు చెప్పుటచే నమకచమకములు రెండింటిని జోడించియే రుద్రాధ్యాయమందురు.

"తత్తేజనోఽసృజత" అను ఛాందోగ్యశ్రుతికి భాష్యమును వ్రాయు సందర్భమున శంకరాచార్యులవారు వియదధికరణమున, ఆకాశవాయువులకు ఉపసంహారమును జెప్పి, వానినుండి తేజస్సుపుట్టినది. క్రమముగా, జలభూములు జనించినవి; అనిచెప్పిరి దీనినే, "వియదుపసంహారన్యాయ" మందురు. ఈన్యాయముచే నమకమునుజెప్పునపుడు చమకముచెప్పకతప్పదు కాన నమకచమకములకు రెండింటికిని రుద్రాధ్యాయమనునామముకలదనుటలో దోషములేదు శాంతిరత్నగ్రంథమందలి 77 పుటలో బృహత్పరాశరవచన వివరణమున ఈవిషయమే స్పష్టముగాఁ జెప్పబడెను. "సముదాయవృత్తాశ్శబ్దా అవయవేఽపివర్తన్తే। యథాపటైకదేశేదగ్ధే పటోదగ్ధ" ఇతి అను సూక్తిచే వస్త్రమున ఒకభాగము దగ్ధముకాగా వస్త్రమంతయును దగ్ధమాయెనందురు; అటులనే సముదాయమంతటినిజెప్పెడి శబ్దములు అవయవము నందును బ్రవర్తించునని తెలియుచున్నది. "గ్రామైకదేశేపలాయితేగ్రామః పలాయితః" గ్రామమున ఒకభాగమందలి జనులు పాఱిపోగా, గ్రామమంతయును పాఱిపోయెనందురు. గ్రామమంతటినిజెప్పెడి గ్రామశబ్దము గ్రామభాగమునకు వర్తించునట్లు చెప్పఁబడెను. అటులనే ఇచటను నమకచమకసముదాయమును జెప్పెడి రుద్రశబ్దమువానిలోనొకటగు నమకమునకు మాత్రమే వర్తించునట్లుచెప్పఁబడెను. దీనినే గౌణప్రయోగమందురు.

"చమకం నమకంచైవ పౌరుషం మేక్తసూవచ।
నిత్యంత్రయం ప్రయుంజానో బ్రహ్మలోకేమహీయతే"

అను స్మృతివలన రుద్రాధ్యాయము కర్మసాధనమని తెలియుచున్నది. "అనేన జ్ఞాన మాప్నోతి సంసారార్ణవనాశనః। తస్మాదేనం విదిత్వైవ కైవల్య ఫలము శ్నుతే॥" అనెడి కైవల్యోపనిషత్సూక్తిచే రుద్రాధ్యాయము జ్ఞానహేతువునగునని తెలియుచున్నది. సంసారసముద్రము దాటించి, మోక్షమొసగునని తెలియు చున్నది. కేవలము రుద్రాధ్యాయమును బఠించిన మాత్రముననే అభీష్టఫలము ప్రాప్తించును. అదియునుగాక అర్థముతెలియక రుద్రాధ్యాయ మంత్రపఠనము మాత్రమే చేసినచో లాభములేదు. అగ్నిలేనిచోట ఎండుకట్టెలను వేసినను అవిమండవుకదా! అగ్ని లభించదుకదా! అను విషయమును "యద్గృహీతమ విజ్ఞాతం నిగదేనైవశబ్ద్యతే। అనగ్నావివశుష్కైధోనతజ్జ్వలతికర్హిచిత్" అనెడి సూక్తిలో యాస్కాచార్యులవారు చెప్పినారు. "యోఽర్థజ్ఞ ఇత్సకలం భద్ర మశ్నుతేనాకమేతిజ్ఞానవిధూతపాప్మా" అర్థమెఱిగినవాఁడు సకల భద్రములను బొందును జ్ఞానముచేఁ దనపాపములను దొలగించుకొని స్వర్గమును బొందు నని చెప్పినాడు.

"యదేవవిద్యయాకరోతితదేవవీర్యవత్తరంభవతి" అర్థమెఱుగక రుద్రాధ్యాయముపఠించుట మంచిదే; కాని అర్థమెఱిగి రుద్రాధ్యాయముతోఁ గర్మల ననుష్ఠించినచో అతిశయఫలమునొసంగును. అని తెలుపుటకే సాయనాచార్యుల వారు రుద్రాధ్యాయమంత్రములకు భాష్యమువ్రాసినారు.

అయ్యా! సాయనాచార్యులవారు చతుర్వేదములకును భాష్యమును వ్రాయు సందర్భమున, రుద్రాధ్యాయమునకును భాష్యమునువ్రాసినారుకదా! విష్ణుసూరిగారు శ్రమపడి వ్రాయనేల? అనరాదు "ఇహకర్మాంగతయాయాదృగ్వర్ణితాబ్రాహ్మణేనతాం। బోద్ధుంశబ్దార్థమాత్రస్యవివృతిః క్రియతేస్ఫుటా" అనుచోటను సాయనాచార్యులవారు కర్మపరముగా శబ్దార్థమునెఱుగుటకు

మాత్రమే భాష్యమును వ్రాసినట్లుచెప్పినారు. విష్ణుసూరిగారు అధ్యాత్మపర ముగా రుద్రాధ్యాయమునకు భాష్యమును వ్రాయుటయే విశేషము; అని యెఱుఁగవలయును.

అయ్యా! అధ్యాత్మపరముగా వ్రాయునపుడు, ఈ రుద్రాధ్యాయమున బరమాత్మ నిరుపాధికుఁడుగా స్తుతింపఁబడుచున్నాఁడా? సోపాధికుడుగా స్తుతింపఁబడుచున్నాఁడా? అందురేని ఎఱుగుడు. "యతోవాచోనివర్తన్తే", అప్రాప్యమనసాసహ" అను శ్రుతిలో నిరుపాధికపరబ్రహ్మ వాఙ్మానసములకు అగోచరుడు అనిచెప్పుటచే సోపాధికుఁడగుపరమాత్మయే స్తుతింపఁబడునని తెలియుచున్నది. ద్వితీయపక్షమున జీవుఁడా? ఈశ్వరుఁడా? స్తుతింపఁబడు వాఁడు అందురేనివినుడు. జీవుఁడుస్తోతగా (స్తోత్రముచేయువాడుగా) ప్రసిద్ధి నొందును. కాన అతఁడు స్తుతింపఁబడలేదు. జీవుఁడుస్తవ్యుఁడు అని చెప్పితిరేని స్తోత్రముచేయువాఁడుస్తవ్యుఁడగుట విరుద్ధమగును. సరే ఇఁక ఈశ్వరుఁడే స్తవ్యుడు అని చెప్పినపక్షమునను, త్రినేత్రుఁడు, చంద్రశేఖరుఁడు, కైలాస వాసియునగు శ్రీరుద్రుఁడు అను వ్యక్తియస్తుతింపఁదగినవాఁడా? లేక, విశుద్ధ సత్త్వప్రధానుఁడును, మాయఉపాధిగాఁగల ఈశ్వరుఁడా? అను సందేహము కల్గును. అపుడును కైలాసవాసియగునాతఁడు స్తుత్యుఁడు. యథాశ్రుతిగాఁ కైలాసవాసియేస్తుత్యుడు, అనిగోచరించినను అధ్యాత్మపరముగాఁబదములను యోజించునపుడు అతఁడుగోచరింపడు. విశుద్ధసత్త్వప్రధానుఁడేగోచరించును. "ఏకంసద్విప్రాబహుధావదన్త్యగ్నింయమంమాతరిశ్వానమాహుః।" "ఏకం సంతంబహుధాకల్పయన్తి" మున్నగు శ్రుతులందు మాయఉపాధిగాఁగల ఈశ్వ రుఁడే సర్వులకును స్తుతింపఁదగినవాడుగా మూర్ధాభిషిక్తుడుగాఁ ప్రతిపాదింపఁ బడెను ఏకం = అద్వితీయుఁడైన పరమాత్మనే, అగ్నిగాయమునిగా, మాతరిశ్వ నిగా (వాయువుగా) విప్రులు చెప్పుచున్నారు. అతనికే బహురూపకల్పన చేయుచున్నారని తెలియుచున్నది. అందువలన అధ్యాత్మపరముగా రుద్ర మంత్రములకు వ్యాఖ్యానముచేయునపుడు, ఈ విష్ణుసూరి కృతరుద్రభాష్యము

ననుసరించి, మాయోపాధికుఁడైన ఈశ్వరుఁడే స్తుతింపఁబడుచున్నాడని తెలిసి కొనవలసియున్నది. శివకేశవులనిరువురను రుద్రపదముతెల్పునుగదా! ఏవాదమేలేదు.

అయ్యా! ఈరుద్రాధ్యాయమునకుఁగలవాచ్యార్థము ననుసరించి, చంద్రశేఖరుడగు శివునిస్తుతి ఇదియనిచెప్పక, ఆధ్యాత్మపరముగా వ్యాఖ్యానించుటలోఁ బ్రదానాశయమేమందురేని సావదానముగావినుడు. "స్తేనానాం, స్తాయూనాం, అరణ్యానాం, మష్ణతాం, కుళుంచానాం, పతయేనమః" మున్నగుపదములకు యథాశ్రుతముగా అర్థమునుజెప్పితిరేని, భగవంతుఁడైన శ్రీ శివునియొక్క మహత్వమునకు భంగముకల్గును. స్వారస్యముచెడును. ఉపాసకుల ఆనందమునకు భంగముకల్గును. అటులనే "ఆసీనేభ్యః శయానేభ్యః తిష్ఠద్భ్యః, ధావద్భ్యః" మున్నగుపదములు, స్వభావోక్తికి అనుకారములు మాత్రమేఅగును అటులనే "తక్షభ్యః, రథకారేభ్యః, కులాలేభ్యః, కర్మారేభ్యో వానమః" మున్నగు పదములు ఆయాజాతులనుమాత్రమే అనువదించును. అందుచే అవి స్తుతినితెలియఁజేయునా? లేక, నిందనుదెల్పునా? అనుసంశయముకల్గును. చేతనాచేతనములందంతటనుండుటచే అవి రుద్రుని తాదాత్మ్యమునువర్ణించును అట్లు స్తోత్రముచేయుటలో దోషములేదనరాదు సర్వతాదాత్మ్యమునువర్ణించుట సామాన్యవచనమేఅగును. "యఃపృథివ్యాంతిష్ఠన్ పృథివ్యాఃఅంతరః" పృథివియందున్నవాఁడు పృథివిలోనను ఉన్నాడు అనునది సామాన్యముగాఁజెప్పుటచేతనుసిద్ధించును వృక్షరూపముననున్నాడన్నచో పుష్పఫలాదిరూపముననుండుట అర్థముచేతనే సిద్ధమగును అంతతో ఊరకొనక, ఇచట. "వృక్షేభ్యోహరికేశేభ్యః" అని చెప్పియు, మరల "పర్ణ్యాయ,

పర్ణశద్యాయ" అని విశేషించిచెప్పుట అనర్థకమే అగును. "వృక్షేభ్యో హరికేశేభ్యః" అను దానికి, వృక్షరూపుఁడు ఈరుద్రుఁడు అని చెప్పుటయే తాత్పర్యము. "పర్ణాయ, పర్ణశద్యాయ" అనుదానికిఁ బర్ణరూపుఁడు, పర్ణసంఘాతరూపుఁడు ఈరుద్రుఁడు, అని యర్థము. వృక్షరూపుఁడనుటచే, అర్థతః పర్ణరూపుడును అను విషయము గోచరించినను "పర్ణాయ" అని మఱలచెప్పుటచే బునరుక్తదోషము సంభవించును. పైనఁజెప్పినపదములకు విష్ణుసూరి చెప్పిన అర్థమేమో నమకమందలి ఏనిమిది తొమ్మిది యనువాకములలో మీకుఁ దెలియును.

అంతేకాదు. స్తుతియును, యథార్థము, అయదార్థము అని ద్వివిధమై యున్నది. స్తుతిచేయుటలో కానవచ్చుగుణములను వర్ణించుట యదార్థస్తుతి. ఆ వి ష య ము, "యోరుద్రో యో అగ్నౌ యో అప్సుయ ఓషధీషు యోరుద్రో విశ్వాభువనావివేశతస్మైరుద్రాయనమో ఽఅస్తు" మున్నగుమంత్రములలో గోచరించును. కానరానిగుణములవర్ణనము అయదార్థస్తుతి. "త్వమింద్రో ఽసి వరుణో ఽసి" మున్నగుచోట్ల అదిగోచరించును. నిందింపరాని పరమేశ్వరునిలో దస్కరాదిధర్మములు స్తుతివిషయములనిచెప్పుటతగదు. ఉపాది ధర్మములగునవి ఉపహితునియందును బ్రయోగింపఁబడినచో, అపక్షమున అది అధ్యారోపమే అగును గాని స్తుతికాదు. అదిమాకిష్టమే. (ఇష్టాపత్తిరేవ) అన్నచో, అపుడు ఈరుద్రాధ్యాయము అధ్యారోపాపవాదప్రక్రియచే అధ్యాత్మపరమే అగును; అనుటపొసగుచున్నది. ఇంతేకాదు సకలవేదమును అధ్యాత్మపరమే అనుట అద్వైతసిద్ధాంతము. స్థూలదృష్టికలకొందఱు సకలవేదమును యజ్ఞాది కర్మపరమనుట వేరేవిషయము. అందువలన అధ్యాత్మపరముగా సైతము ఈరుద్రాధ్యాయమును వ్యాఖ్యానించుట సుసంగతమే అగును.

అయ్యా! బ్రాహ్మణగ్రంథమున రుద్రాధ్యాయము కర్మపరముగానెటు చెప్పఁబడెను? కర్మపరముగా సాయనాచార్యులవారెటువ్యాఖ్యానించిరి? అందులేని వినుడు. అధ్యాత్మపరమగుఅర్థము అతిసూక్ష్మము. అసమర్థులు వేగముగా దానిని దెలిసికొనఁజాలరు. స్థూలదృష్టులైన అసమర్థులకు తెలియుటకుగాను స్థూలార్థము సాయనాచార్యులవారిచే అట్లు వ్యాఖ్యానింపఁబడెను. మధుసూదనసరస్వతులవారు తాము వ్రాసిన ప్రస్థానభేదమున ఆ విషయమును దెలియఁజెప్పిరి. ఎట్లన? మునులైన సాయనాచార్యులవారు సర్వజ్ఞులు కాన భ్రాంతులుకారు. సామాన్యులు బాహ్య విషయములు మాత్రమే తెలిసికొనఁగలరు. లోనఁజొచ్చి పరమపురుషార్థ మును వారు తెలిసికొనఁజాలరు. వారిలోఁగలనాస్తిక్యమునువారించుటకై వారుపైపైగా భేదములను బ్రదర్శించిరి. అధ్యాత్మపరమగు అర్థమును వివరించిచెప్పుటకు లక్షణావృత్తినాశ్రయించి మంత్రార్థమునుజెప్పవలెను. అపుడు వాచ్యార్థమునువిడిచి, గూఢార్థమైన లక్ష్యార్థమునుజెప్పవలెను. అధ్యాత్మ పరమగు అర్థములక్ష్యార్థము. క్లిష్టకల్పనద్వారా, అయర్థమును జెప్పవలసి యున్నది. అట్లు పదముల యర్థమును బ్రదర్శించుటక్లేశావహము. అది సులభ గ్రాహ్యముకాదు. అతిమేధావులైన విష్ణుసూరిగారు శివునిగూర్చి తపంబొనర్చిన తల్లిదండ్రులకు బరమేశ్వరప్రసాదముగా జన్మించినవారు. వారువ్రాసిన వ్రాతప్రతిని అనుసరించి, వ్రాసి అచ్చుత్తించిన ఇందలిదోషములను విద్వాం సులు మన్నింతురుగాకయని భారద్వాజసగోత్రులైన శంకరశాస్త్రిగారువ్రాసిన పైవిషయము విష్ణుసూరిగారి ఉపోద్ఘాతముతోఁ జేర్చివ్రాయఁబడినది.

-: ఉపోద్ఘాతము సమాప్తము :-

## -: ప్రథమానువాక మంత్రార్థవివరణము -:

1. వ మంత్రము:—

"నమస్తే రుద్రమన్యవ ఉతోత ఇషవేనమః"

విష్ణుసూరి భాష్యము:-

ఓరుద్రా! నీలోనున్నమాయాశక్తియే, నీమన్యువు. (క్రోధము) -ఈశేతరమైన అమాయాశక్తితోడి సంబంధముండుటచేతనే పరమాత్మవైననీవు, జీవత్వమునున్నగుదైన్యమును బొంది. మోహమొందినవాడవై దుఃఖించు చున్నావు. "అనీశయాశోచతిముహ్యమానః" అను శ్రుతియే అందులకు ప్రమాణము. అందుచే భక్తులుతొల్తనీమన్యువును నమస్కరించుచున్నారు. "ప్రణవోఽస్యధనుఃప్రోక్తంశరోజీవఉదాహృతః" అను శ్రుతిలో ప్రణవము శివధనుస్సు అనియు, అందుండుశరము జీవుడనియు, జెప్పబడెను. ఆజీవుడు నీయంశమే. బాణరూపమున నీచేతిలోని పింజిలోనున్నాడు. కాన ఆజీవుని నీయంశమగుటచే, నమస్కరించుచున్నారు. ప్రణవమే (ఓంకారమే) నీచేతి లోని శివధనుస్సుఅగుటచే, దానిని సైతము భక్తులు నమస్కరించుచున్నారు. మూలాధారాదిస్థానములనుండి, వినబడు దశవిధధ్వనియే ధనుష్టంకారము. అధనుస్సున, ముప్పేటలుగాజుట్టబడినత్రాడే, ఇళాపింగళాసుషుమ్నానాడీ స్వరూపము. అలంకర్మస్వభావసహకృతమైనకాలమే, ధానుష్కుడవైన నీరూపము. నందినది. ధనుర్బాణవిశేషావరణశక్తులకు అధారమైన నీబాహువులు, జీవులచే, ధర్మాధర్మములనుజేయించి, తదనుసారముగావారిచే సుఖ దుఃఖముల ననుభవింపజేయుచున్నవి. ఆనీబాహువులు దక్షిణోత్తరదిశలను జూపుచు, అమార్గములందునడుచుజీవులకు, ధర్మమోక్షములనుజేర్చుచున్నవి. అందుచే సమస్తలోకములును, నీబాహువులకు నమస్కారముల నర్పించు చున్నవి.

2. వ. మంత్రము:-

"యాత ఇషుశ్శివతమా శివంబభూవతే ధనుః"

విష్ణుసూరి భాష్యము:-

ఓరుద్రా! జీవరూపమైన నీశరీరము మిక్కిలిశాంతమైనదగుఁగాక. ప్రణవరూపమైన నీధనుస్సు శాంతముఅగుగాక. బాణములతోనిండిన అంప పొదివలె జీవరూపబాణములతో నిండిననీయంపపొది నీశక్తియైన మాయయే దానికే శరవ్యఅని నామముగలదు.

"అంతశ్శక్తిర్బహిశ్శైవః సభాయాంవైష్ణవోత్తమః" అను గుణత్రయ విశిష్ట శక్తియే శరవ్య. అట్టి నీ శరవ్యయైన మాయాశక్తియును శాన్తస్వభావ అగుగాక. ఆ మూడింటితో జీవులమైన మమ్ము సుఖవంతులఁగావింపుము. తండ్రీ! అని భక్తులు పరమశివుని ప్రార్థించుచున్నారు.

విమర్శ :—

ఇది శుద్ధ చైతన్యమననేమో శాస్త్రీయపద్ధతిని, విజ్ఞానులు విమర్శించుచున్నారు. దానిని ఇంచుకంతయథాశక్తితెలిసికొందముగాక అయ్యా! శుద్ధమైన వస్తువుపరబ్రహ్మము. దానివిషయమున వేదములు ప్రవర్తించినచో అది శుద్ధమెట్లగును. వేదములు త్రైగుణ్యవిషయములుగదా! త్రిగుణములును, శక్తికిఁ జెందినవికదా! వేదవిషయికమైన పరబ్రహ్మము జగత్కారణమెట్లగును కావున వేదవేద్యుఁడును, విశుద్ధసత్త్వప్రధానుఁడునగు వాసుదేవుఁడే జగత్కారణము; అందుఁ రేని వలనువడదు. నిర్విశేషాభిధాయకమైన, శబ్దప్రపంచమును వేదరాశిని, ఒకే వస్తువునకంటఁ గట్టుటతగదు అప్పుడు "సత్యంజ్ఞాన

మనన్తం బ్రహ్మ" మున్నగు శ్రుతులు అగ్రహించును. గుణవదము, కలదు కాని, "గుణవాన్ ఆత్మా" అనుటకు "వత్" ప్రత్యయము వినఁబడలేదు. విపక్షమును శ్రుత్యన్తరవిరోధము ప్రాప్తించును. కాన గుణవంతుఁడు ఆత్మ యనుటకు, వీలులేదు "యత్తదదృశ్యమ్" అను శ్రుతిలో ఆత్మవస్తువు దృశ్యము కాదనికలదు కాన శుద్ధమైన ఆత్మవస్తువు దృశ్యము (చూడఁదగినది) అనవీలులేదు. వృత్తియైన ప్రకృతియొక్క విషయము మిథ్యయగును అందుచే ఆత్మకు, తదవిషయత్వమునే (దృగ్గోచరము కాకుండుటనే) చెప్పవలెను. వృత్తియైన ప్రకృతి, త్వంపదార్థమైన ఆత్మవస్తువున నుండినను, స్వరూపముతోఁ గానవచ్చుచున్నందునను. ప్రకృత్యభిన్నమును, అఖండమునగు చిద్విజ్ఞానము లభించుటచేతను, శుద్ధచైతన్యమున్నదా? లేదా? అను సందేహమునకుఁ దావేలేదు. పృథివిలోఁగల ఇనుమంతయుఁ గానరాకున్నను, నఖనికృన్తనముచేయు (గోళ్ళకోయు) వస్తువునుజూచిన తోడనే, యినుమున్నదను జ్ఞానము కలుగుచున్నది కదా! అటులనే చరమవృత్తియైన ప్రకృతి, పరబ్రహ్మనిష్ఠమైనట్టియు పరిచ్ఛిన్నమైనట్టియు (ఖండమైనట్టియు) చైతన్యమును ఇంద్రియగోచరము చేయునదై, తనతో అభిన్నమైన శుద్ధచైతన్యమునుగూడ ఇంద్రియగోచరముచేయుచున్నది. త్వంపదార్థమైన పురుషుని పరమాత్మను గ్రహించుకాలమునఁ బరమాత్మాభిన్నయైన ప్రకృతియును గ్రహింపఁబడుచున్నది. కావునఁ బ్రకృతిపురుషులకభేదమను విజ్ఞానములేదనుటకు వీలులేదు సంవాది న్యాయముచే మణ్యాదులు గ్రహింపఁబడుచున్నవికదా మణిప్రభను మణిబుద్ధితోఁ జూచుచున్నవాడు పరమార్థతః భ్రాన్తుఁడేయైనను మణికాంతి యిదియని భావించునపుడు మణికూడవాని బుద్ధిఁ గోచరించుచున్నది కదా! అటులనే ప్రకృతిని దెలిసికొనినచో దానివలనఁ బూర్ణుఁడైన పురుషుఁడు కూడ, మఱి దెలిసికొనఁబడును సంవాదిన్యాయమునకేమందురా? చూడుఁడు.

సంవాది యనగా సదృశవస్తువు దానికిఁ జెందినభ్రమసంవాదిభ్రమ యగును. మణియు, మణికాంతియును సదృశములు. అటులనే, త్వంపదార్థమును దత్పదార్థమును సదృశములు. అందుచేఁ దత్పదార్థబుద్ధితో వ్యవహరించువాఁడు, వ్యవహారతః భ్రాంతుఁడేయైనను, దత్పదార్థసాక్షాత్కారము జరుగునపుడు, తదన్యమైన త్వంపదార్థము కూడా సాక్షాత్కరించును. ఆరెండును అభిన్నములగుటచే అట్లుగోచరించును. ఇటఁ దత్పదార్థము బ్రహ్మము. త్వంపదార్థము ప్రకృతివిశిష్టజీవుఁడు. ఈరెండును అభిన్నములు గాన యొకటిగోచరించు నపుడు, రెండవదియునుగోచరించును. ఇదియే సంవాదిన్యాయము.

అయ్యా! నిర్వికారమైన ఆత్మవస్తువునకు జ్ఞాతృత్వమే, లేనపుడు ప్రత్యక్షమైన ఈక్షణమెట్లు సంభవించును? నిర్వికారుఁడగుటవలన, ఏవికారము (మార్పు)లేని ఈయాత్మ, ఈక్షణవికారమును (చూచుటయనెడి వికారమును) పొందనర్హుఁడుగాడు. అద్వితీయుఁ డగుటచే, ఆపరమాత్మకంటె ద్వితీయము (రెండవది) లేనేలేదు. మరిదేనిచే ఈపరమాత్మ వికారమును బొందుచున్నాడు. ఆతడు మాయనుగల్గియున్నాడు; అని వినఁబడుటవలనఁ బరమాత్మ దేనిచేతను వికారముపొందలేదనుటపొసగదు. "మాయినంతుమహేశ్వరమ్" మహేశ్వరుఁడుమాయను గల్గియున్నాడను వచనమునునుసరించి, ఆత్మవస్తువు మాయనుగల్గియున్నట్లు వినఁబడుచున్నది. అవిజ్ఞాతఁడు, అనుకూలత్వాది గుణోపపన్నుఁడు, ప్రధానుఁడునగు ఆత్మకు ద్వితీయముండుట అప్రయోజనకరమగుటవలన ద్వైతాపత్తియునులేదు. ఆలోచింపగా వృత్తియైన ప్రకృతిచే ఆప్రకృతికిఁజెందిన గుణములు, దానికార్యములును బురుషునిచేఁ బొందఁబడుచున్నను, త్వపదార్థముయొక్క అజ్ఞాతత్వము తదర్థమే. అనగా తన్నివృత్తి కలదియే. అర్థశబ్దమునకు నివృత్తియనియు నర్థముకలదు. అనుకూలత్వము అనగాఁ బ్రకృతికిఁ జెందినపారతంత్ర్యము. అదిపురుషార్థమగుటచే స్వాతంత్ర్యము చెప్పఁబడినది. అందుచేతనే అనుకూలత్వమును అనగాఁ బ్రకృతిపరాధీనయగుటను యథార్థకర్తృత్వముకలదిగాఁ జెప్పుదురు. దేవదానవాద్యనేక జీవులతోఁ

గూడియున్న బ్రహ్మాండము, వాస్తవికముగనే సుఖదుఃఖాదులను బొందు చున్నది. ఆవిషయమున, లేశమంతైనను విపర్యాసము (మార్పు)లేదు. విపర్యాసమేయున్నచో జగద్విప్లవము సంభవించును. పురుషునకుఁజెందిన యాశక్తియును శాశ్వతకావున సత్యమే. కావుననే పరమాత్మసంకల్పము సత్య మాయెను. "సనర్వరసః, సర్వగంధఃసత్యకామః" మున్నగుశ్రుతులలోఁ బైవిషయమేచెప్పఁబడుచున్నది ప్రకృతిసంబంధముచేఁ బరమాత్మ సర్వరసుడై సర్వగంధుఁడై, సత్యకాముఁడైయుండెనని పైశ్రుతులవలనఁ దెలియుచున్నది

అయ్యా! పరమేశ్వరుఁ డొక్కడే జగత్తునకు ఉపాదానకారణముగా నున్నవాఁడు. అతడే పరమాత్మజ్ఞానసమేతుఁడు. అనగా జ్ఞానముతో అవి నాభావసంబంధమునుగల్గి, జ్ఞానముతోడనే కానవచ్చువాఁడు. జీవులన్నియును బరమాత్మకంటె విపరీతధర్మములుకలవే. జీవపరమాత్మలిద్దరును బ్రహ్మాండమునకు విభువులే; అనగాఁ బ్రధానపరిపాలకులే, అయినను "ద్వాసు పర్ణా" మున్నగుశ్రుతులవలన, ఇద్దఱును భిన్నులుగాఁ గానవచ్చుచున్నవారే. ఏమందురు? అట్లనుటకువీలులేదు. "తత్త్వమసి" త్వంపదార్థమైన జీవుఁడా! నీవు తత్పదార్థమగు పరమాత్మవు అయియున్నావు; అనువాక్యముచే జీవపర మాత్మలకు అభేదమే వినఁబడుచున్నది. ఇద్దఱును భిన్నులన్నచో, వారికి సమ వాయము, ఒకదానిలోనొకటియుండుట, లేక, ఇద్దఱును గలిసియుండుట సిద్ధింపదుకదా! ఇంతకును నీవుచెప్పినట్లు "జీవపరమాత్మలు ఇద్దఱును విప రీతధర్ములు" అనుటయును బొసగదు కారణమేమన? "సత్యంజ్ఞానమనన్తం బ్రహ్మ"బ్రహ్మపదార్థము సత్యమును, జ్ఞానమును, అనన్తమును అయియున్నది. "యవీషఆత్మాహృద్యన్తర్జ్యోతిః" కానరాని ఈపరబ్రహ్మయేఆత్మ; అతడే హృదయమున అంతర్జ్యోతిగాఁగలడు. మున్నగు శ్రుతులను బరిశీలించినచో జీవపరమాత్మలు ఇద్దఱును సమానధర్మములు కల్గియున్నట్లు వినఁబడుచున్నది విభువులైన జీవపరమాత్మలకు ఇద్దఱికిని ఏకత్ర (ఒకేచోట) సమావేశమే కుదరకున్నచో తద్విపరీతములైన పెక్కువస్తువులకు ఒకేచోటనుండుట

కుదరదుకదా! ఆధారమైన పరమాత్మునకును, ఆధేయమైన జగత్తునకును, అధారాధేయభావరూపసంబంధమును గల్పించుట అతిప్రసక్తియగును కావున జీవపరమాత్మలు విరుద్ధధర్మములుకలవారనుటకువీలులేదు. ఉపాధిననుసరించియే విరుద్ధధర్మత్వము ఉపపన్నమగుచుండును. అందుచే జీవపరమాత్మలు విపరీతధర్ములుకారు. ఇంతేకాదు జీవునికంటె అన్యుడు ఈశ్వరుఁడనినచో అతడెట్టివాఁడై ప్రకృతినిఁ బాలించుచున్నాడు? ప్రకృతితోఁ అతనికిఁ గలసంబంధమేమి? ఏసంబంధములేకయే ఎవ్వఁడును నియన్తగానుండుటకు సమర్థుఁడుకాడుకదా! సంబంధముకలదన్నచో ప్రబలదుర్బలన్యాయము సంభవించును. ప్రబలునిచేదుర్బలుఁడు బాధింపఁబడినట్లు, ప్రబలుఁడైన పరమాత్మచే అంతకంటె దుర్బలయైన ప్రకృతిబాధింపఁబడును.

ఇంతకును పరమాత్మనిర్ధర్ముడు. కాన అతనిలో బాధనరూపధర్మములేశమంతయును ఉండనేరదు; అందురేమో! అదియునుబొసగదు సర్వధర్మప్రవర్తకుఁడైన పరమేశ్వరునిలో ధర్మాభావముండదు అందువలన ప్రకృతిపురుషులువేరనెడిభేదభావము అసంగతమే యగును. పరమాత్మనిర్వికారుడు. అతనికి ఈక్షణమనెడి వికారము సంభవింపదు. మాయకుమాత్రమే ఈక్షణవికారము ముఖ్యముగాఁగలదు; అందురేమో! అట్లైనచోఁ పరమాత్మ, జగత్కర్తృత్వాదికము సైతములేనివాఁడగును. అదికుదరదుకదా! తప్తాయఃపిండదృష్టాన్తముచే, ఇంతకుముందే పైవిషయము నిరాకరింపఁబడెనుగదా! బాగుగాఁ గాలినయినుమును జూచి, ఇనుముకాలదని నిశ్చయింపఁబడినట్లు, ఏకాంశయైన ప్రకృతినిజూచి, పూర్ణుఁడైన పరమాత్మయుఁగలడని నిశ్చయింపఁబడెనుగదా! జగత్కర్తయైనపురుషుడున్నాడని యంగీకరించితిమికదా! ఇంతియేకాదు నిర్వికారుఁడగుటచేఁ గేవలుఁడైన ఆత్మకు ఈక్షణము ఉపపన్నముకాదు. జడత్వముచేఁ గేవలప్రధానునకు, ఈక్షణముపొసగదు. సృష్టిలోఁ గానరానందున ఉభయులకును, ఈక్షణము ఉపపన్నముకాదు; అందురేమో! చూడుడు. ఈక్షణక్రియకుఁ జెందిన పరామర్శ, యనగా ఆత్మదర్శనము.

వృత్తిత్రయమునందును గలదు. ఆవిషయమును అభిధాలక్షణావ్యంజనావృత్తులచేగాని, ప్రత్యక్షానుమానదృష్టాంతములచేఁగాని తెలిసికొనవచ్చును. "సఐక్షత బహుస్యాంమితి" అను శ్రుతిప్రమాణముచేఁ బరమాత్మ పెక్కు విధములుగా దలచి, చూచినట్లు తెలియుచున్నది కావున శ్రుతిప్రమాణముచే ఆత్మదర్శన విషయము, నిర్ధారితమగుచున్నదికదా! జగత్సృష్టిమున్నగుసంకల్పములు, సత్యములేకాని, జీవసంకల్పమువలె ఎప్పుడును వ్యభిచరింపవు. అనగా అసత్యములుకావు ఈవిషయమున ఇట్లు శంకించుచున్నారు. ఏమన?

అయ్యా! అర్థమును స్ఫురింపఁజేయుటలో శబ్దమునకుఁగల సామర్థ్యమునేకదా శక్తియందురు. అదియేకదా "అభిధ, లక్షణ, వ్యంజన" అని ముత్త్రివిధములఁగలదు. ఇట "ఐక్షత" అనుపదమునకు "చూచెను" అని అర్థమును జెప్పుచున్నారు. ఆచూచినవారు జీవేశ్వరులా? లేక ప్రకృతి పురుషులా? "ఐక్షత" అనుపదమునకుఁ బ్రకృతి పురుషుల సమష్టిని, బోధించుటలో శక్తికలదనుటకు వీలులేదు. అట్లైనచో జగత్కర్తృత్వము కూడ లభించును. ఇట్లు అచట జగత్కర్తృత్వము ఉపలబ్ధముకాలేదు. గౌణీవృత్తిచే (లక్షణావృత్తిచే) ప్రకృతి పురుషులసమష్టిని ఈక్షణక్రియకుఁగర్తగాఁ జెప్పుటకువీలులేదు. "శాబ్దీహ్యాకాంక్షా, శబ్దేనైవపూర్యతే "నహిశాబ్దమశబ్దేన" అను న్యాయమునకు విరోధమువాటిల్లును. ఈక్షణక్రియకు వేరొకశబ్దముతో అర్థముచెప్పుటకు వీలులేదుకదా! పైనఁజెప్పినదోషము, మఱలఁ బ్రాప్తించుటచేతను, ప్రమాణాభావముచేతను, సర్వశక్తులందును శక్త్యాదిశబ్దముతోడనే వ్యవహారముకానవచ్చుటచేతను, "పరమాత్మయొక్క ఈక్షణమేమాయ" అనెడి మతాంతరము చెప్పుటకువీలులేదు విద్యాశక్తిచేఁ బరమాత్మచూచుచున్నాడు; మాయను నియమించుచున్నాడు; అని వేరొకపద్ధతిని జెప్పుటకు వీలుపడదు.

వృత్తిజ్ఞానమునకే (ప్రకృతిజ్ఞానమునకే) విద్య, అవిద్య అను పేరుతో వ్యవహారములోకమునఁ గానవచ్చుచున్నది; కానివేరొకదానికిఁ గానరాలేదు కదా! వృత్తినివీడి విద్యావిద్యలువేరుగాలేవుగదా! వేరుగానున్నయెడల అతి సుషుప్తిలో సైతము ఉండవలసివచ్చును. ఈయాత్మనేనే, అయియున్నాను; అనెడి ఆవరణజ్ఞానము, కాని, విక్షేపజ్ఞానముకాని. సుప్తిలో (నిద్రలో) భాసింపవు. తుదకుఁ గూటస్థుఁడును ఉండడుకదా! మఱెట్లు? సుషుప్త్యవస్థలో జ్ఞానులును, అజ్ఞానులును, సమానులేగదా! లోకమునఁ బరమేశ్వరునకుఁ జెందిన అతీంద్రియజ్ఞానమొకటికలదు. అదిఅనావృతము. అనగా మాయ దానిని ఆవరించియుండదు. అదిపరోక్షమే. అదియే జాగ్రత్స్వప్నసుషుప్తు లందును, బాల్యకౌమారయౌవనవార్ధకావస్థలందును. జీవులనుజెందియుండును అని తెలియుచున్నది.

ఇచటను ఒక అనుయోగము అనగాఁ బ్రశ్నరూపమైన పరిశీలనము ఒకటికలదు. అదేమన? జీవునకువలె ఈశ్వరునకును జెందినవిషయము పరోక్షమా? లేక, అపరోక్షమా? అనునదే అనుయోగము. వసుంధరా గర్భమునఁగల ధనకుంభము జీవులకు దుర్గమము (పొందరానిది). కాన అది జీవులకుఁ బరోక్షము. రెండవదగు అపరోక్షజ్ఞానము జీవులకు విదేహావస్థలోఁ గలదు. అట్లైనచో బూర్వావస్థయైన సంసారమే మంచిదిగాఁ దోచుచున్నది. ఈశ్వరునకుఁగల సంసారము. బ్రహ్మాదిస్థావరాంతమై అనన్తకోటి జీవవిషయ కమైయున్నది. అదిసోపపత్తికమేయైనను, అనగాయుక్తియుక్తమేయైనను, ఈశ్వరునకు, వ్యగ్రతనే సంపాదించును. కాని నిర్విషయానందరూపమును. ఈశ్వరునకు సంపాదించదు. కావున ఈశ్వరునకుఁగల సంసారము, నిష్ఫ యోజకమేయగును.

అయ్యా! ఈశ్వరునకట్టి సంసారము పూర్వమునుండి, సిద్ధముగా నున్నదేకాని, క్రొత్తగాఁ గల్పితముకాదే. అత్యల్పమైన యీసంసారముచే

ఈశ్వరునిపట్ల వాటిల్లిన అపరాధమేమున్నది? అందు రేమో? ఈవిషయమున ఒకటిచెప్పుచున్నాను; వినుడు "సఐక్షతబహుస్యామ్" అను శ్రుతిలోఁ బరమేశ్వరవిషయకముగాఁ గానవచ్చు-ఈక్షణమువృత్తియే అనగాఁ బ్రకృతి కార్యమే. అందుచే వృత్తి హితుఁడైన ఈశ్వరునకు జెందినది, సుషుప్తిలోఁ గానరాకుండుటచే ఈక్షణమును వృత్తిగా జెప్పుచున్నారు. ప్రతిదేహికిని అక్షి వృత్తులు, అంతఃకరణభేదముచేఁ బెక్కు సంభవించుచుండును. అందుచేతను బరమాత్మబహురూపుఁడై, ద్రష్టఅయెనని చెప్పుచున్నారు. పైన జెప్పినశ్రుతికి ఈయర్థమునందేశక్తి కలదు అని పెద్దలచే నిశ్చయింపఁబడుచున్నది.

యథార్థముగాఁ జెప్పవలెనన్నచోఁ బైనఁజెప్పిన ఈక్షణము (1) అవ్యక్తము, (2) వ్యక్తము అనిద్వివిధమైయున్నది. ప్రధానుడైన పరమాత్మలోన గల్గిన జగత్సర్జనసంకల్పము, నేలపైజనించు అంకురమునకు (బూర్వావస్థా రూపముఅగు బీజములోనున్నగర్భమువంటిది. అదియే "బహుస్యామ్" అను శ్రుతిలోఁ జెప్పఁబడిన సంకల్పము. ఆ సంకల్పమే, అవ్యక్తమైన ఈక్షణము. ఆదియే బహురూపము అఁబ్రసరించుటవలన, మహత్తత్వాదిరూపమున. వ్యక్తమైగానవచ్చుచున్నది ఇదియేవ్యక్తమైన ఈక్షణముగాఁ జెప్పఁబడుచున్నది మహత్తత్వము, అహంకారముయొక్క, సామాన్యావస్థ. ఇట్లుపైనఁ జెప్పఁబడిన అవేక్షణము (1) సూక్ష్మతమము, (2) సూక్ష్మతరము, (3) సూక్ష్మము (4) స్థూలము అని చతుర్విధమాయెను. వానిలో మొదటిదగు సూక్ష్మతమము అను మానప్రమాణముచే మాత్రము గమ్యము. అందుచే ఇపుడుదిద్రష్టవ్యము ఇపుడిది సంహరింపఁదగినది; అనెడి మాయయొక్క, వృత్తివిశేషములు సైతము, సూక్ష్మతమములగుటచే, అనుమానప్రమాణైకవేద్యములే అని తెలిసి కొనఁదగియున్నది. మిగిలిన మూడు ఈక్షణములును క్రమముగా, మహత్తత్వము, అహంకారము, స్వచక్షుస్సు మున్నగువానిలోఁ జూడఁదగినవై యున్నవి. పరమేశ్వరునకుఁ జెందినవ్వై సమష్టిబుద్ధి, పైవిషయములకంటె భిన్న మైనదే. అది అపరిచ్ఛిన్నము, అనగా అఖండమును, సర్వవిషయమును అయి

యున్నది. సమష్టిబుద్ధియందు సంభవించు జగత్సర్గాది సంకల్పములు సత్యములే. అవి సామాన్యజీవునకుఁ జెందిన సంకల్పమువలె ఒకప్పుడును వ్యభిచరింపవు; అనగా మార్పుచెందవు; అందురేని అచ్చట ఈక్రిందిరీతిని ఆసమష్టిబుద్ధిపదముచే, జడప్రధానము వివక్షింపఁబడునా? అను శంకకల్గును. వానిలో జ్ఞానమే వివక్షింపఁబడునేని మొదటజెప్పిన అవరణవిక్షేప దోషములు దానికి సంభవించును. కాన జ్ఞానము వివక్షితము అనవీలులేదు. మొదటిదగు జడప్రధానము వివక్షింపఁబడునన్నచో దానిలో నామమాత్రభేదము వాటిల్లును, అనెడి వివాదముఉండదు. నామతమున జీవేశ్వరులు అభిన్నులు కాన జీవసంకల్పములే యీశ్వరసంకల్పములగును.

అయ్యా! అదియెట్లు సంభవించును? అంశవైషమ్యముకానవచ్చును గదా! అదియుక్తమేకదా! ఎట్లన? జీవుఁడు దేనిదేనిని సంకల్పించిన, అది మోఘమేయైనను జనించును. అంతేకాదు. పరమేశ్వరుఁడు అవ్యక్తమైన గతి కలవాడు. అతడు చేయనిశ్చయించినదానిని (చికీర్షితమును) ఎవ్వడును దెలిసికొనలేడు. "నవేత్తివేద్యంనచతస్యవేత్తా" అను శ్రుతిని బరిశీలించినచో అప్పరమాత్మ, వేద్యమైన ప్రపంచమునెఱుగును; కాని అప్పరమాత్మను. అతని సంకల్పమును ఎవ్వడును ఎఱుంగలేడు; అనితెలియుచున్నది; అందుజేని సత్యమే. దానినిగూర్చిచెప్పెదను వినుడు. ఇది బ్రహ్మవాదులయొక్క ప్రక్రియ (బ్రహ్మపదార్థమునుగూర్చి చెప్పెడివారుచేయుపని.) పరమాత్మ నిర్విశేషమైన పరమానందమే ముఖ్యరూపముగాఁగలవాఁడు. అతఁడు ఆకాశాదులవలె అనన్తుఁడు. అతని శక్తియే మాయయను నామమునఁ బ్రసిద్ధమై యున్నది. అది ఉత్కృష్టమైన శుద్ధసత్త్వమే ప్రధానముగాఁ గలది. అదిదర్పణస్థానీయ కాన అది ఆత్మవస్తువునకెదురుగా దర్పణమువలె (అద్దమువలె) ఉండి తనపైబడిన ఆత్మవస్తు ప్రతిబింబమును బ్రకాశింపజేయును. అప్పుడు స్వయంప్రకాశమానుడైన పరమాత్మసాక్షిగానుండును. అని పెద్దలచే నిశ్చయింపబడి ప్రకటింపబడుచున్నది.

ఆ దర్పణమునందుఁ బరమాత్మ ప్రతిబింబమువలెనుండగా (ఆభాసించగా) నచేతనమైన ఘటాదికమును, బాహ్యవిషయమును గల్పింపఁబడును. ఆమాయచేతనే అప్పరమాత్మ, మఱల, భిన్నుఁడువలె, వ్యవహారమున, బాసమానుఁడైనప్పటికిని, బరమార్థతః అభిన్నుఁడై, ఒకేయొకఁడుగా గానవచ్చునని అంతులేనిశ్రుతులు (ఏకమేవ అద్వితీయంబ్రహ్మ) మున్నగునవి చెప్పుచున్నవి. అందువలన మాయయందు ప్రాణులకర్మానుసారముగానే సంకల్పవిశేషములుగలుచున్నవి కర్మలును లఘువుగాఁ జెప్పవలెనన్నచో, శుభములు అశుభములునని ద్వివిధములైయున్నవి. అవియేమఱల మోఘములు, అమోఘములునైయున్నవి. అట్టి కర్మలు లీలాకైవల్యన్యాయమునఁ జేయఁబడినవి లోకమున రాజు ప్రయోజనాంతరములేకున్నను మృగయాదికృత్యములందు ప్రవర్తించును. అట్లే పరమాత్మ తనలోనున్నమాయయొక్క ప్రేరణముచేఁ దనకే ప్రయోజనములేకున్నను. జగత్తునుసృష్టించుచున్నాడు అదియే లీలాకైవల్యము. పైకర్మలు పరమాత్మ విషయమున మోఘములు (నిష్ప్రయోజనములు). బ్రహ్మేతరమైన విషయమునమాత్రము అమోఘములేయగును. జీవులబుద్ధులందు జనించు ఈసంకల్పములు కూడ, ఒకప్పుడుమోఘములును మరొకప్పుడు అమోఘములునగును; మోఘములు కర్మజన్యములు. అమోఘములు తద్విపరీతములు. అని పరీక్షకులు తెలిసికొనవలసియున్నది. ఇట్టు మాయావిజృంభితాంతఃకరణవృత్తిగలదై, విషయాభిముఖమైయుండుదానిని అవిద్యయందురు ప్రత్యగాత్మకు అభిముఖముగనున్నదానిని విద్యయందురు ఇట్టువిద్య, అవిద్యఅనిచెప్పఁబడునవే రుద్రునియొక్కతనువులు. అనగా శరీరములైయున్నవి. వానిలోఁ గామ్యకర్మలచేఁ గశ్మలమై, సంసారమునందు భ్రమకల్గించునట్టి, అవిద్యావృత్తినే, అశివయను నామముగలతనువుగాఁ జెప్పుదురు సంసారమునందు భ్రమకల్గింపని విద్యావృత్తినే, శివయనునామముగల తనువుగాఁ జెప్పుచున్నారు. లౌకిక స్వరూపములకుఁ జెందినయానందసంపత్తిని జేకూర్చుట అశివయను తనువుయొక్క ప్రయోజనము అలౌకికానందసంపత్తినిఁ జేకూర్చుట శివయను తనువుయొక్కప్రయోజనము. ఇట్లు విద్యావిద్యలయొక్క, స్వరూపమునెఱింగి, అవిద్యచేఁ గల్గుమృత్యువును దొలగించుకొని, విద్యచేఁగల్గు మోక్షసుఖమును బొందుట ముఖ్యమను విషయమునే "విద్యాంచావిద్యాంచయస్తద్వేదోభయగ్ంసహ। అవిద్యయామృత్యుంతీర్త్వా విద్యయాఽమృతమశ్నుతే॥

అను శ్రుతితెలియఁజేయుచున్నది. అపమృత్యువు నిరాసముద్వారా మోక్షసుఖ ప్రాప్తికై, పరమశివుడీక్రిందిమంత్రమునఁ బ్రార్థింపఁబడుచున్నాడు.

## -: 3 వ మంత్రము :-

"యాతే రుద్రశివాతనూరఘోరాపాకాశినీ"

విష్ణు-సూ-భాష్యము:-

ఓరుద్రుఁడా! అగ్నిస్వరూపుఁడవైన నీకు, శివ, అశివ. అను నామము లతో రెండు తనువులుకలవు. వానిలో "అశివ" యనుదానికే "ఘోర" యను నామముకలదను విషయము "రుద్రోవా వీష యదగ్నిః, తస్యైతేతనువౌ, ఘోరాన్యాశివా" అను శ్రుతివలనఁ దెలియుచున్నది పైరెండు శరీరములలో శివయనుదానికి "అఘోరా" యను నామాన్తరముకలదు అది సర్వోత్కర్షత కల్గినకారణమున, విద్యావృత్తియై, జీవులకువాటిల్లిన ఘోరసంసారమును దొలగించి, వారిని పాపరహితులగావించుచున్నది. అదియే "బ్రహ్మైయమాత్మాఽ పహతపాప్మా" యను శ్రుతిలోఁజెప్పిన పైవిషయమును ప్రకాశింపఁజేయు చున్నది. ఓశివా! జీవులకుఁగల సంసారము గిరివలెదుస్తరమైనది దానిపై జీవేశ్వరరూపముననుండుటచేతనే నీకు "గిరిశంత నామమువాటిల్లినది నీవు నీలోఁగల విద్యాశక్తిచే మాకుఁగలయవిద్యను, దొలగించి, నీనిజస్వరూపమును జూడఁగలశక్తిని, మాకునొసగుము; అని భక్తులు ప్రార్థించుచున్నారు. ఇట "స్వభావము మాయ" యను విషయములు చర్చింపబడుచున్నవి. వానిని గూర్చి ఇంచుకంత దెలిసికొందముగాక!

లోకమున సర్వకర్మలను జీవులాచరించుటకుఁ బ్రధానమైనది శరీరము "శరీరమాద్యంఖలు ధర్మసాధనమ్" అనుసూక్తిలో శరీరమే మొదటి ధర్మ సాధనమని, మహాకవి కాళిదాసుపేర్కొనినాడు. "ఇదంశరీరంకౌంతేయ, క్షేత్రమిత్యభిధీయతే। ఏతద్యోవేత్తితంప్రాహుః క్షేత్రజ్ఞ ఇతితద్విదః" అనుగీతా సూక్తిలో శరీరముక్షేత్రమనియు, క్షేత్రమునెఱిగినవాఁడే క్షేత్రజ్ఞుఁడనియుఁ జెప్పబడెను. అందుచే, క్షేత్రవిదులు ఈశరీరమునే క్షేత్రమని చెప్పుచున్నారు ఈశరీరమునఁ బరమాత్మ, నిలుకడగానుండి, ప్రకాశించుచు, సకలమును బ్రకాశింపఁజేయుచు, ఈశ్వరుఁడగుచున్నాడు. అతడే సర్వజ్ఞుడవతె

(మేఘమువలె) జీవులకు జీవనమునొసంగుచు, మహత్తత్త్వప్రభృతులను, అను గ్రహించుచున్నాడు ఆతనివలననే, జీవులకుఁ జెందిన కర్మలు ఉద్భవించు చున్నవి. బీజానురోధమువలన, సస్యమువలెఁ గర్మానుసారముగ, నీకాన్య జాతమంతయును, దానిహద్దులను అతిక్రమింపక, అభివృద్ధినందుచున్నది. నశించుచున్నది. ఇదియే స్వభావమనఁబడును. పైనఁజెప్పిన ప్రక్రియజరుగు టకు, స్వభావమేకారణము. కాని. కారణాంతరమునుగానము; అనికొందఱు చెప్పుచున్నారు. మాయయే, యందులకుఁ గారణమని అన్యులనుచున్నారు. ఆత్మయే అందులకు గారణమని ఇతరులుపల్కుచున్నారు. స్వభావము, కర్మ లకుఁ గారణముకాదు. అట్లైనచో గార్యానంత్యము సంభవించును. దానిచే స్వభావానన్యము కల్పితమగును. అపుడు. అనన్యము, వ్యభిచారము, అను దోషములు సంభవించును. అపుడీస్వభావవాదము వ్యభిచరించును; అనగా దోషమిశ్రితమగును. కారణమెప్పుడైనను, దోషరహితముకావలయును. ఎందు వలనగా! పదార్థములు స్వభావముచేతనే సంభవించునని, యెచ్చటను నిరూ పించలేదు. అంతేకాదు. అతిదీర్ఘకాలమున, వృద్ధిపెందుపదార్థమొకప్పుడు, అత్యల్పకాలమున వృద్ధిచెందవచ్చును. అటులనే ఆదరముగా భక్షింపఁబడిన యమృతముకూడ, రోగమునుదెచ్చిపెట్టును విషమైనను ఆరోగ్యమును జేకూర్చెడిని అదియును స్వభావసిద్ధమే యందురేని, నిశ్చయముగామీరు అతిమేధావులే అన్నమాట. అనిశ్చితములు, అస్థిరములు, అసత్యములునగు కారణములను జెప్పుటకు భయపడని జ్ఞానులును. వెనుదీయని బుద్ధిమంతు లన్నమాట. భూమినుండిపుట్టినప్పటికిని వస్యములయొక్కవృద్ధికిఁ గాని, క్షయమునకుఁగాని, భూమికారణముకాదుగదా! అటులనే క్షేత్రస్థానమున నున్నప్పటికిని, ప్రవృత్తిలో అప్రయోజకముఅగుటవలన, మాయ, జీవుల కర్మలకుఁ గారణముకాదు అటులనే ఆత్మకూడకారణముగాదు. ఏమందురా? సూర్యాదులవలె ఆత్మస్వయంప్రకాశకమేకాని, కర్మలకు గారణముకాదు. ఆదిత్యుడు ఉదయించుచున్నను, దేనిని మేల్కొల్పడు. అస్తమించుచున్నను దేనిని నిద్రింపఁజేయడు. ఆత్మయును ఆదిత్యునివంటిదే. "నాదత్తేకస్య

చిత్వాపంనచైవసుకృతంవిభుః" అను గీతాసూక్తిలో, విభువు, అనగాఁ బర మాత్మ ఎవ్వనికినిఁ బాపపుణ్యములనొసంగడని చెప్పఁబడెను కాని, ఆత్మ కర్మప్రవర్తకుఁడు కాడనితెలియుచున్నది.

అయినచోఁ గర్మలకు నిమిత్తమేది? అందుఁ దేనిచెప్పుచున్నాను వినుడు. పరిణామిని పరిణామయిత్రి అని ప్రకృతికిఁ జెందిన శక్తులు, రెండుకలవు. వానిలో మొదటిదగు "పరిణామినీ" అను శక్తినే "విక్షేపము అందురు. రెండవదగు" పరిణామయిత్రి" అను శక్తినే కాలమందురు. కాలశక్తియే లేకున్నచో, విశ్వము నిరంకుశముగా వృద్ధిచెందెడిని. లేక విప్లవముచెందినశించెడిని. అందువలనఁ గాలమను శక్తినే, సర్వవస్తునియామకగాఁ జెప్పవలసియున్నది. "ఘటో జాతః, భవిష్యతి" "బ్రహ్మాండముపుట్టినది. పుట్టగలదు." మున్నగు ప్రతీతి చేతనే, జ్ఞానముచేతనే, కాలాఖ్యయైన శక్తి, సిద్ధమైయున్నది. కావునఁ గాల శక్తి, అవశ్యము ఆదరింపఁదగినదే, అంగీకరింపఁదగినదే. కాలశక్తివినా, ఏమియును సిద్ధింపదు. అయ్యో! కాలము అమూర్తము. ఆకారరహితము. అదిదేనిని, నియమింపలేదు. లోకములు నిరర్గళములు; నిరంకుశములుగదా! అవియథేష్టముగా సంభవించుచున్నవే, కాని కాలము నుగణింపవు. అందుఁ దేని నిజమే. పరికింపగా, మాయాశక్తులుమూఁడుకదా! అవియే (1) కాలము; (2) ఆవరణము; (3) విక్షేపము; అను నామములుగలవి. అవి క్రమముగా సత్వరజస్తమోగుణ ప్రధానములై యున్నవి; అని శ్రీ గౌడపాదాచార్యులవారు "శాంభవీవిద్యాశ్యామా" స్వకృత సూత్రమునఁజెప్పినారు. కర్మపరిణామమున ఁగాలము నిమిత్తము కాగా, స్మృతిప్రతిబంధకముగానున్నది. అది ఆవరణము అగును. అది విపరీతవిశ్వాస రూపమైయుండును. అవి స్మృతి జ్ఞానమును దొలగించి, ప్రమాతయొక్క, (నిశ్చితజ్ఞానముకలవానియొక్క) బుద్ధిని, ప్రతిబంధకములతో బంధించును. ఈ విషయము ముమ్ముందు, విస్తారముగాఁ జెప్పఁబడును. నామరూప విజృంభణమునే విక్షేపమందురు. ఈమూఁడింటికి, ఉపాదానకారణమైన మాయాశక్తి ఈశ్వరాధీనయైయున్నది. పైనఁ జెప్పినకారణమున, ఈక్రిందిమంత్రమున "కాలశక్తిని" గూర్చి చెప్పఁ దొడగెను.

## -: 4 వ మంత్రము :-

*"యామిషుంగిరిశన్తహస్తే, బిభర్ష్యస్తవే"*

విష్ణుసూరి భాష్యము:-

ఓగిరిశన్త! రుద్ర! నీవు చేతదాల్చిన బాణముకాలశక్తి. అది బాణమువలె జీవులబుద్ధినివేధించును. అక్కాలశక్తి నీయధీనమునఁగలదు. కావుననే అది బాణ రూపమున నీచేతనున్నది. దానిని నీవుజీవులపైఁజిమ్ముటకే, చేతఁబట్టితివి సకల లోకముకాలాధీనమగుటచేతనే దానివలన భయపడుచున్నది. నీవునీకాంతి నొసగి, గిరిని అనగాఁ బ్రపంచమును రక్షించుచున్నావు. కావున ఓగిరిత్ర! అబాణమును జీవులమగు మాపట్ల, శాంతముగానుండునట్లుగావింపుము. జీవుల మగు మమ్ములను, మాకునిలయమైన యీజగత్తును హింసింపక నిర్భయ ముగానుంచుము. తండ్రీ! బాణరూపమైన కాలమును, సర్వదాశోభనముగా నుండునట్లు ప్రవర్తింపఁజేయుము. అని జీవులు శివుని శరణువేడుచున్నారు.

ఇట జీవులయంతఃకరణము నిరవయవమా? లేక, సావయవమా? అని విజ్ఞులుగావించుచర్చను బరిశీలింతముగాక, మనోబుద్ధి చిత్తాహంకారరూపమగు అంతఃకరణమునకు జీవులేయుపాధి. అంతఃకరణము భౌతికిమాత్రమే నిలయము కాదు. వాసనాత్మకము అనగా కోరికలకుగూడా నిలయమే. పరబ్రహ్మము నందు జీవజగత్తు నారోపించుటయనెదు. విపరీతాధ్యాసమే అయ్యంతఃకరణప్రవర్తనకునిలయము. అట్టి యంతఃకరణము, నిర వయవమనికొందఱును, సావయవమనికొందఱును అందురు. ప్రమాణా భావముచే అంతఃకరణము, నిరవయవమనవీలులేదు. అవిద్యా కార్యముగాఁ గానవచ్చుచున్నది. అంతేకాదు. "తన్మనోఽసృజత" అనుసూక్తిచే మనస్సు, సావయవముగా వినఁబడుచున్నది. అయ్యా! మీరుచెప్పినట్లు, అంతఃకరణము సావయవమేఅగుగాక. అపక్షమున ఘటాదులవలె దానిని దృశ్యమందురా? లేక, అదృశ్యమందురా? రూపముతోఁ గూడియున్నట్లు కానవచ్చు చున్నందున అంతఃకరణమును, అదృశ్యము అనవీలులేదు

ఆలోచింపగా అవిద్యాదశలో, తజస్తమోగుణదూషితమగుటచే జీకటిలోనున్న ఘటాదులవలె ఉపలభ్యముకాకున్నది. అయినప్పటికిని, విద్యాదశలో మాత్రము సత్త్వగుణోద్రేకముచే, రజోగుణముతోలుత బాధింపఁబడినందున, దివ్యాంజనముచే ఉద్భాసితమైనందునఁ గల్గినజ్ఞానవృత్తి ఇదిబాహ్యవిషయము వలె. నిరీక్షింపఁబడుచున్నది అనగా రజోగుణహీనులై, సత్త్వగుణముతో నిండినవారికిమాత్రము, జ్ఞానదృష్టికిగోచరించుచున్నదన్న మాట. యోగమునఁ దృతీయభూమికనుమీఱిన తర్వాత, దర్పణమున ప్రతిబింబమువలె, మన స్సునఁ బరమాత్మజ్ఞానముకల్గును. అటులనే పరమాత్మయు, దాదృశాంతః కరణవిశిష్టుఁడైననాడే, సాక్షియై, ప్రమాతయై, సకలప్రపంచనిర్వాహకుఁడగు చున్నాడు. శుద్ధచైతన్యమగు పరమాత్మయొక్క జ్ఞానము కల్గించుటకే. తదపవాదముచేయవలెను. అనగాఁ బ్రపంచమునుండి, పరమాత్మను వేరుచేసి చూడవలెను.

"తత్త్వమసి" అనువాక్కు శివమైనది. అనగా యథార్థమైనది. అట్టి వాక్కుతో, రుద్రా! త్వా = నిన్ను, అద్వా = ఉపాధ్యపదవాదముగా (అనగా ఉపాధితో బుద్ధిరూపమాయతోవేరు చేసి) వదామసి = కొనియాడుచున్నాము. అని 5 వ. మంత్రమునఁజెప్పుచున్నారు ఇటనొకవిషయము బోధ్యమై యున్నది. పరికింపగాఁ బరమాత్మపరుడే. ఉత్కృష్టుఁడే అతడే బుద్ధ్యాది మున్నగు ఉపాధులతోఁగూడియున్నపుడు, జీవుఁడుగాఁబేర్కొనఁబడుచున్నాడు. అతడే విజ్ఞానమయుఁడై, జీవులహృదయకోశములందు జ్యోతిః పురుషుఁడై యున్నాడు అతడొక్కడే అనిర్వాచ్యుడేయైన, భూతములందున్నపుడు భూతాత్మగానిర్ణయింపబడుచున్నాడు ఒకే చంద్రుఁడాయాజలములందున్నపుడు అనేక చంద్రులుగాఁజూడఁబడుచు జెప్పఁబడుచున్నట్లు, ఒకేయాత్మ,ఉపాధిభేదములచే, అనేకవిధములఁగాఁజెప్పబడుచున్నాడని "ఏకధాబహుధాచైవదృశ్యతేజలచంద్రవత్" మున్నగు శ్రుతులవలన దెలియుచున్నది. అయ్యా! పరమాత్మ సర్వజ్ఞుడు కదా! అతనికి జీవభావముఎట్లు యుక్తిసహము (ఉపపన్నము) అగుచున్నది? ఇవవీలులేదు బాధకాభావమే అదులకుఁ గారణము. పరిమేకానిండు

పరమాత్మ విషయమునమీరు చెప్పెడి సర్వజ్ఞత్వము. (1) సర్వవిషయక జ్ఞానవత్త్వమా? లేక, ఉపాధిదోషావదత్వమా? లేక, సర్వభావ్యభావకత్వమా? ప్రమాణాభావముచేఁ బైవానిలో మొదటిదే సర్వజ్ఞత్వముకలదు అనవీలులేదు. కాని "సవేత్తివేద్యమ్" అనెడి శ్రుతిని బరిశీలించినయెడలఁ బరమాత్మ, వీక వీవ = అవిభాజ్యుఁడే అయినను, సకలబుద్ధిలందును బ్రతిబింబించుటచే, సర్వ విషయక జ్ఞానముకలవానివలెఁ బ్రతీయమానుఁడగుచున్నాడు. కాని పర మార్థతః కాలేదు. కానసర్వజ్ఞత్వము ఎట్లుఘటిల్లును? (1) పరమాత్మ సకల బుద్ధులకుఁ జెందిన ప్రత్యయమును జ్ఞానమును బ్రకాశింపఁజేయునుగాని, తాను స్వయముగా సమస్తముతెలిసికొనువాడుగానుండడు. (2) వ్యష్టిగానున్నజీవుల బుద్ధులకు, ఒక్కసారిగా సర్వవిషయకజ్ఞానముపొసగదు. (3) వనమందలి వృక్షములు దూరస్థులకు, సమష్టిగాఁ గానవచ్చినను, వివిధవృక్షములకుఁ జెందిన విశేషజ్ఞానము ఒక్కసారిగాఁ గలుగదు. అటులనే సమష్టిగానున్న బుద్ధికి, విభిన్నవస్తువుల విజ్ఞానము, ఏకాలమునఁ గలుగదు. దీనినే వనవృక్ష న్యాయముఅందురు. ఇటువనవృక్షన్యాయముచే, అఖిలబుద్ధులసముదాయరూప మైన సమష్టిబుద్ధి, విభిన్నజీవులప్రారబ్ధకర్మసంస్కారములను బరోక్షముగాఁ దెలిసికొనఁజాలదు (4) యోగిప్రత్యయమునకు (యోగులవిజ్ఞానమునకు, ధర్మవిశేషము నిమిత్తగానుండును పైనాల్గుకారణములచేఁ బైనఁజెప్పబడిన సర్వజ్ఞత్వమునకు బ్రామాణ్యములేదు. దీనికి అనుపపత్తియుఁగలదు. ఏమన? పరమాత్మ అవికృతుఁడు. పరంజ్యోతిస్స్వరూపుడు అతనికి జీవభావముకల దనుటయు, వినుటయును విరుద్ధమే. కాన మీఁదఁజెప్పిన సర్వజ్ఞత్వము ఉప పన్నముకాదు. ఇంకేమన? భూతములు, భవిష్యత్తులు, విప్రకృష్టములు, (దూరముగానున్నవి), వ్యవహితములు (ఒకదానినుండివేరుచేయఁబడినవి) మున్నగు విధములుగానున్న సకల వస్తువులకుఁజెందిన జ్ఞానమును బర మాత్మకుఁగలదు. అట్టివానికిఁ గించిజ్ఞత్వము, అనీశత్వము, మున్నగునవి సంభవింపవుగదా! పరమాత్మసర్వదాజాగ్రతుఁడే జాగ్రదవస్థలోనున్నవాడు. ఇట్లు స్వత్నభ్రమఁచే, విభ్రమింపడుకదా! నిరవయవుడు (అవయవహీనుఁడు)

అగుపరమాత్మయొక్క అంశయే జీవుఁడు అనుటయును ఎన్నడును సంభవింపదు కదా! అట్లుంటిరేని అనవస్థానదోషము సంభవించును అనవస్థానదోషమనగా, అనిశ్చితస్థితిలోనుండుట, భగవంతునికిలేదుకదా! "క్షేత్రజ్ఞంచాపిమాం విద్ధి" నన్నుక్షేత్రజ్ఞునిగా దెలిసికొనుడు; అనిభగవంతుడే, తననిశ్చితస్థితిని వాక్రుచ్చెను. అనవస్థానదోషమును, స్వయముగా నిరాకరించెను. కాన భగవద్వచనమునకు, విరోధములేదు. శ్రుతులకును, యుక్తులకును, విరుద్ధమగుటచే, వ్యూహచతుష్టయవాదుల మతము అనుపాదేయమే (అస్వీకార్యమే.) వ్యూహచతుష్టయవాదులు అనగా హేతువాదులు ఆర్యవచనముః నంగీకరింపనివారు. వారిమతముస్వీకరింపఁ దగినదికాదుగదా!

ఉపాధిదోషానదత్వము సర్వజ్ఞత్వము అను రెండవపక్షమునకూడఁ బొసగదు బ్రహ్మాండమునకు వెలుపలనుండి, ప్రకృతిని బరిశీలించు పరమాత్మయే సాక్షియనంబడును. అతడు ఉపాధులకు సాధకుఁడుఅనుటలో, బాధకత్వము సంభవింపదు. కావున రెండవపక్షము సర్వజ్ఞత్వముకాదు. పరమాత్మ, సవికల్పుఁడై, స్వజ్ఞానముకలవాడై నచో ప్రమాణవృత్తిలేకుండగనే, స్వయముగనే ఉపాధులను ధ్వంసముచేసెడిని ఉపాధిధ్వంసకత్వము, అతనికిలేదు. అతనికి స్వప్రకాశకత్వమేకలదు. ధ్వంసకత్వము. అవిద్యయైన ప్రకృతియొక్కకృత్యము. అందుచే స్వప్రకాశకుఁడైన, పరమాత్మయందు, అవిద్యావస్థయైన ధ్వంసకత్వముఎట్లుండునను శంక అపాస్తమగును. ఉచితముట్లుగాఁ దొలగును.

చిత్స్వరూపుఁడైన పరమాత్మ ఎప్పుడును నిర్వికల్పజ్ఞానస్వరూపుఁడే. ఉచ్చనీచలకుఁ జెందిన విమర్శయే వికల్పమనంబడును. అట్టి వికల్పము పరమాత్మయందులేదు. అతనికట్టివికల్పమున్నచో బ్రహ్మాద్యుత్కృష్టుల దేహములనే ప్రకాశింపఁజేయునుగాని, సూకరాదినీచయోనులను బ్రకాశింపఁజేయుడు. అట్లే విద్యావృత్తులనే అన్నింటసంక్రమింపఁజేయునుగాని, అవిద్యావృత్తులను

సంక్రమింపఁజేయుదు. పరమాత్మకు స్వరూపతిరోధాయకత్వము, అనగాఁ దన నిజరూపమెవ్వరికిని గానరానీయకుండుటమాత్రముకలదు. అందువలన సూర్యాగ్న్యాదులవలె బరమాత్మ, అవికల్పుఁడే అని చెప్పవచ్చును. ఉచ్చనీచుల విమర్శయనెడి సంకల్పమున్నటో సూర్యుడు బ్రాహ్మణాదుల గృహము లనే కిరణములతో స్పృశించెడిని. చండాలాదుఁ వీధులనే స్పృశించకుండెడిని. అటులనే అగ్నియును మేధ్యమయినయన్నము నే భక్షించెడిని. అమేధ్యమైన యన్నమునే భక్షింపకుండెడిని. సూర్యాగ్నులకును అట్టి వికల్పములేదు. అటు లనే పరమాత్మకును, అట్టి వికల్పములేదు. పరమాత్మవ్యోమాదులవంటివాఁడు వ్యోమ (ఆకాశము) తనను ఆవరించి, కప్పునట్టి మేఘాదులకును ఆశ్రయ మగుచున్నదేకాని, ఆమేఘాదులను బాధించుటలేదు. అటులనే పరమాత్మయు, నిర్వికల్పస్వరూపుఁడగుటవలన, దనను ఆవరించి, కప్పుచున్నట్టి అవిద్యకును ఆశ్రయుఁడగుచున్నాడు. దానిని ప్రకాశింపఁజేయుచున్నాడు. కాన బరమాత్మ నిర్వికల్పుడే అనవచ్చునుగదా! పరమాత్మయందు నిత్యవిజ్ఞానముకలదో, అట్టివిజ్ఞానము అతనికంటె భిన్నము అను మతముకూడ ఆదరణీయముకాదు. అగ్నిఉష్ణము స్వరూపముకాన, అది అగ్నికంటె భిన్నముకాదు. అటులనే నిత్యవిజ్ఞానము పరమాత్మకు స్వరూపమేకావున అది పరమాత్మకంటె భిన్నము కాదు. పయోరూపమైన (జలరూపమైన) పర్జన్యము (మేఘము) పయస్సును (జలమును) అభివర్షించుచు దధ్వికారియైయుండును. అటులనే పరమాత్మయు నిత్యవిజ్ఞానుఁడైన, ఈశ్వరుఁడు. పరమాత్మ. భూమిస్థానమైనట్టియు, విశుద్ధ సత్త్వప్రధానమైన ప్రకృతియందు, స్వానందరసమును అభివర్షించుచు, దద్విభిన్నుఁడై, అనగా విజ్ఞానవికారుఁడై, విజ్ఞానమయుఁడై, ప్రకృతిని బరిశీలించుసాక్షిగా ఉపదేశింపఁబడుచున్నాడు. ఆయాజీవులయొక్క అసాధారణ మైనకర్మలే, భూమిస్థానీయమైన ప్రకృతియందుఁ బరమాత్మచే నుంచఁబడిన బీజములైయున్నవి. ఆకర్మలు ప్రకృతిలో సంస్కారరూపముననుండును.

పర్జన్యుఁడు బీజములతోఁగూడిన భూమిపై, జలమును అభివర్షించుచు, భూమ్యవిచ్ఛిన్నుఁడువలె (భూవికారుఁడువలె) జూడఁబడుచున్నాడు. అటులనే పరమాత్మ, సంస్కారరూపకర్మబీజములతోఁగూడిన ప్రకృతియందుఁదన యానందరసమును అభివర్షించుచు, ప్రకృత్యవిచ్ఛిన్నుడువలె (ప్రకృతి మయుఁడువలె) జూడబడుచున్నాడు. అందువలనఁ బ్రకృతి, పురుషావసా సహితయై, అసత్యమయ్యును, సత్యమైనట్టుకానవచ్చును. ఇదియే. ప్రకృతి సాక్షావయైయుండుట ఇట్టి సాక్షావయైన ప్రకృతియొక్కసకాశమునుండి, మహత్తత్త్వాద్యవయవములు జన్మించుచున్నవి. అవియన్నియును నానావిధ సంస్కార జన్యములే. నానాజాతులకుఁ జెందినవైకానవచ్చును. వానినే లింగ శరీరములందురు.

భూమిపైఁబడిన పర్జన్యరసము (మేఘజలము) మృద్వికారములైన బీజాంకురములతోఁగూడియేయుండి, ఉపలపర్యంతమువ్యాపించును. అటులనే చిదాభాసయు, పరమాత్మకుఁజెందిన ప్రకృతి పరిణామముకూడా. అంకుర స్థానీయములైన సూక్ష్మశరీరములను, అనుసరించునదై, స్థూలశరీరమును సైతము, వ్యాపించి, ఆవరించియుండును. అట్టి చిత్పరిణామము, వృద్ధి నెందు దానితోఁబాటు, పెఱుగుచున్నదానితోఁబాటు పెఱుగుచున్నదానివలె, వహన శీలునితోఁబాటు వహించువాఁడువలె, అవభాసించును; అనగాఁ గానవచ్చును. అట్టు కానవచ్చువాఁడే జీవుఁడు. అయాజీవుఁడు, సుఖదుఃఖాదులను అనుభవించుచున్నవాడువలె, పరిణామముఁజెందువాఁడువలె, భిన్న ధర్మ ల కు భిన్నుఁడువలెఁ బ్రతీయమానుఁడైనను పరమాత్మతో ఐక్యమొందుటచే, అభిన్నుఁడుగానేయుండును. మాయామయుఁడగుటచే, అసత్యభూతుడైనట్టియు, బుద్ధ్యాద్యుపాధులుగల ఈజీవునిచే, సర్వవస్తువులను అవభాసించునట్టియును, సాక్షియునగు, సర్వేశ్వరునియందు, భోక్తృత్వకర్తృత్వాదిధర్మములు ఆరోపింప బడుచున్నవి. దీనినే అధ్యాసము, అధ్యారోపము (వస్తువునందు వస్తువుకాని దానిని ఆరోపించుట) అందురు. ఈయధ్యాసముచేఁ బరమాత్మసంసారివలె

గోచరించును అయినను సంసారిధర్మములచే నీమాత్రమును స్పృశింప బడకయేయుండును. "నలిప్యతేలోకదుఃఖేనబాహ్యః" మన్నశ్రుతులు, బాహ్యుఁడైన అనగా అతీతుఁడైన పరమాత్మజీవుఁడుగానున్నను, లోకదుఃఖముచే స్పృశింపఁబడడు. అనువిషయమునేతెల్పుచున్నవి. అందుచే బరమాత్మకు జీవత్వవ్యవహారముకాల్పనికమేకాని యథార్థముకాదు. మున్మాటికిని బరమాత్మయందుఁ బారమార్థికమైన బ్రహ్మభావమేకలదు; అను విషయము "తత్త్వమసి" మన్నశ్రుతులచే ఉపదేశింపఁబడుచున్నది. ఇట్లు చెప్పుటసమంజసమేకాని, నీమాత్రమును అసమంజసముకాదు.

ఉపాధ్యపవాదముచే అస్మచ్ఛబ్దవాచ్యుఁడగు సర్వేశ్వరునకు బ్రహ్మభావము ఎందులకుపదేశింపఁబడుచున్నదను విషయము ఈ క్రిందిమంత్రము నందుఁ జెప్పబడుచున్నది.

## -: 5 వ మంత్రము :-

### "శివేనవచసాత్వాగిరిశాచ్ఛావదామసి"

విష్ణుసూరి భాష్యము:-

గిరీశుఁడవైన ఓరుద్రా! నీవు సర్వాత్ముఁడవు. జగత్తు, జీవుఁడుఅను పేర్లుగల ఈసమస్తమును నీప్రతిబింబమే. నీవు అవిద్యచే సుప్తినందితివేని, సకల జగత్తు, సకలజీవులను, సంసారరోగరహితులు గాలేరు. అజగజ్జీవులు సకల రోగహీనులై, సౌమనస్యసంపన్నులగుటకు, నీవు నిద్రింపక, జాగరూకతతో మేల్కొనియుండుము. అట్లైనచో ఈజగజ్జీవులు, బ్రహ్మరూపజ్ఞానము నందిన వారై. వారిపాపములను బటాపంచలు చేసికొనఁగలరు. అందుచేవారు, మఱల వెనుకకువచ్చి, సంసారమనెడి సుడిలోఁబడి. భ్రమపొందఁజాలరు. అంతేకాదు వారుపరమానంద రూపులేయగుదురు. అట్లగుటకు సదావారునిన్ను స్తోత్రము చేయుచున్నారు. నీవు మెలకువతోనుండి, పరమానంద సంపత్తిఁబొందుటకుఁ గాను, ఈయాగమములు, సందులసలెనుండి, సమ్రాజువు, పరమేశ్వరుఁడవగునిన్ను స్తోత్రము చేయుచున్నవి.

ఆ స్తోత్రము ఈక్రింది మంత్రమున వివరింపఁబడు చున్నది.

## -: 6. వ మం త్ర ము :-

"అధ్యవోచదధివక్తా ప్రథమోదైవ్యోభిషక్"

విష్ణుసూరి భాష్యము:-

ఓపరమేశ్వరా! "ఏకోదేవస్సర్వభూతేషుగూఢః" అనుశ్రుతి, అనిర్వాచ్యుఁడు, స్వయంప్రకాశమానుఁడునగు పరమేశ్వరుఁడు, సర్వభూతములందును గూఢముగాఁగలఁడని నీమహిమను వ్యక్తముసేయుచు, నిన్నే సృష్టికంటె ముందుగాఁ గలవనిచెప్పుచున్నది. కాన నీవు దైవ్యుఁడవైతివి, ఆ నీవే హితోపదేశముచేయుచు జీవులకుగల్గు సంసారరోగమును నివారించుచుంటివి. అందుచే నిన్ను "భిషక్" అనునామమ్ముతో బిలుచుచున్నారు. అయ్యా! నీవు పురాణ పురుషుఁడవు; శ్రేష్ఠుఁడవుగావునఁ బ్రథముఁడవైతివి. అందుచేకు నీవు స్వతః ప్రమాణుఁడవు. ఓరుద్రా! నీవు అధికవక్తవు. అనగా సర్వజ్ఞకల్పుఁడవు. సమస్తమునకు నీవేమూలము అందుచేనిన్ను అధివక్తగాఁజెప్పిరి. జీవత్వమున్నపుడే నీవుఇట్లుకల్పింపఁబడితివి. అజీవభావమును ఒకప్పుడుకోల్పోయి, పారమార్థికస్వరూపమును ఉపదేశించితివి. అనీవుజీవులకు వ్యామోహమును గల్గించి, కామాదులను జేకూర్చుచున్నావు. అకామాదులే అహులుగా (సర్పములుగా) జెప్పఁబడుచున్నవి. అవన్నియును అవిద్యావత్తులే అవియే జీవుల ఆత్మలకు విఘాతముకల్గించుచు "యాతుధాన్యః" అని పిలువఁబడుచున్నవి. వానినన్నిటిని, నశింపఁజేయుచు, నీవేకాపాడుచున్నావు. జీవులమైన మాలోఁగల కామాదులను నశింపఁజేసి, యుద్ధరించుటచే మేమును బ్రహ్మలుగాఁ జెప్పఁబడితిమి. అట్టిజీవులలోనొకఁడనగు నేను "బ్రహ్మైవాహమ్" నేనే బ్రహ్మను, అనెడి భావమునుబొంది, పరశివాభిన్నుఁడనైతినని తెలిసికొంటిని వేదపురుషుఁడును ఈవిషయమును స్వయముగాఁ దెలిసికొనుచు, ఇతరులకు ఉపదేశించుచున్నాడు.

## -: 7 వ మంత్రము :-

"అసౌయస్తామ్రో అరుణవుతబభ్రుః సుమంగళః"

విష్ణుసూరి-భాష్యము:-

పరమేశ్వరునకుఁజెందినశక్తియే మాయయనఁబడును. దానిమహిమ ఆగమములందుపదేశింపఁబడినది.

"తస్యైవైషాపరాశక్తిః స్వాభావామర్శనోత్సుకా।
పూర్వత్వం సర్వభావానాంయస్యా నాల్పంనచాధికం।
ఏషదేవోఽనయాదేవ్యానిత్యంక్రీడారసోత్సుకః।
విచిత్రాన్ సృష్టిసంహారాన్ విధత్తేయుగపత్ ప్రభుః॥"

మున్నగునవి ఆగమమందలిసూక్తులే పరాశక్తి పరమేశ్వరునకుఁ జెందినది. ఆమె సకల జీవులనాగ్రహించి, వారివారికర్మఫలములతో మర్దనచేయుటలో నుత్సాహము కల్గియుండును. అది ఆమెకుసహజము. సర్వభావములందును అల్పముగాను, అధికముగాను ఆమె ప్రభావమే తొలుత వ్యక్తంబు అగును దేవుఁడు దేవియైన యాశక్తితోఁగూడి, క్రీడించుచు, దన క్రీడారసమును వ్యక్తముచేయుటలో నుత్సుకుఁడైయుండును. ప్రభువైన పరమేశ్వరుడు, విచిత్రమైన సృష్టిసంహారములను, ఒక్కసారిగా నాచరించుటలో దనశక్తియొక్క సహాకారమును, స్వీకరించుచుండును. ఈవిషయముపైనఁ జెప్పిన ఆగమసూక్తివలన స్పష్టమగుచున్నది. ఆ మహాదేవుఁడు, నిర్గుణుఁడైనను, మాయాశక్తివిలాసమంతయు, ఈ యేడవమంత్రమున జెప్పఁబడుచున్నది. దానిని ఇంచుకఁ దెలిసికొందముగాక.

అయ్యా! సత్వరజస్తమోగుణములు మాయకుఁ జెందినవే కదా! ఈమూఁడుగుణములకు బరస్పరము కార్యకారణభావముకలదా? లేక, వానిలోనేయొక్కటైనను ఉపాదానకారణమగునా? లేక, ఒక్కొక్కటే విభిన్నమైయుండెనా? అనిశంకలుకల్గుచున్నవి; అందురేని వినుడు వానిలో గార్యకారణభావము అనెడి మొదటిపక్షము చెల్లనేరదు.

రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత।
రజస్సత్త్వం తమశ్చైవ. తమస్సత్త్వం రజస్తథా॥

అను గీతాసూక్తిలో రజస్తమోగుణములను మించి, సత్త్వగుణమును, రజస్సత్త్వములను మించి, తమోగుణమును, తమస్సత్త్వగుణములను మించి. రజోగుణమును విజృంభించునని కలదు. కానిఅందుఁబరస్పరము బాధ్యబాధకభావమున్నట్లు, చెప్పఁబడలేదు లేక, రజోగుణకార్యము సత్త్వగుణము, లేదా సత్త్వకార్యము రజస్సు అగునని చెప్పినచో, అల్ప సత్త్వాకమగుకార్యము అధిక సత్త్వాకమైనకార్యమును ఎట్లుబాధించెడిని. అరెండును విరుద్ధస్వభావములగుట వలన దానికి ఉపపత్తిలేదు. అయ్యా! రజోగుణాదులువిరుద్ధస్వభావములుకదా అవి అన్యోన్యముకార్యములెట్లగును? కారణగుణములు కార్యమునందు సంక్రమించును; అనెడిన్యాయముచేఁ గార్యముకారణసదృశమేయగునుగదా! సత్త్వగుణములైనశమాదులు (శాంతముమున్నగునవి) రజస్సునందు గాని, రజోగుణములైన కామాదులు సత్త్వమునందుఁగాని సంభవింపవుకదా! వానికిఁ గార్యకారణభావమెట్లుపొసగును? అందువలన ఈపైనఁ జెప్పిన విషయము ఏమాత్రమును ఉపపన్నముకాదు.

పైమూడింటిలో "ఏయొక్కటైన ఉపాదానకారణమగును." అనెడి రెండవపక్షమును బ్రజెల్లనేరదు తమస్సుమున్నగుగుణములు మూఁడును స్వతంత్రముగా బ్రకృతిభావముగలవి; అని వినవచ్చుటచే అవి మూఁడును స్వతంత్రములేకాని, ఒకటి ఉపాధానమగునపుడు, రెండవది అప్రధానముగా నుండుట, అనుస్థితివానికుండదు. సమస్తసాక్షింతమసః పరస్తాత్;" నాస దాసీన్నోసదాసీత్తదానీంతమఆసీత్" మున్నగుశ్రుతులలో దమోగుణమును అధ్యాత్మగా బ్రకృతిగాజెప్పెను. "సతోరజసిసావదోమ్" మున్నగు శ్రుతులలో రజోగుణమును అధ్యాత్మగా బ్రకృతిగాజెప్పెను. "ఋతంపరాతత్రప్రజ్ఞా" అనుదానిలో సత్త్వగుణమునకు సర్వశేషముగాజెప్పి, ప్రకృతిత్వమును విధించెను. ఇట్లు మూఁడుగుణములును స్వతంత్రములై, ప్రకృతిగానుండుటచే

దద్భిన్న విషయమును గల్గించినచో అనవస్థాదోషము ప్రాప్తించును. అనవస్థా దోషమనగానేమో ముందుగనే వివరింపబడినదికదా! అంతేకాదు. ఈమూడు గుణములకును, నాల్గవదేదో కారణముగాగలదన్నచో దానికింకొక కారణముగా గలదని చెప్పవలసివచ్చును. ఇట్లనవస్థకారణకల్పనచే అనవస్థాదోషము సంభవించును.

అందువలన "మూడుగుణములును విభిన్నములై, ప్రత్యేకకారణములుగాగలవను" మూడవపక్షమును జెప్పుటయుబొసగదు. ఏమన? ఒక్కొక్క గుణమే ప్రత్యేకముగా గారణమైనపుడు, విరుద్ధస్వభావములైన కార్యములు పెక్కుఉత్పన్నములగును ఒకప్పుడుత్పన్నములు కాకపోవచ్చును. అపుడు ప్రకృతిభేదము కల్పనీయమగును. అప్పుడును ప్రకృతులు అనన్తముగానుండుట యనునవస్థాదోషమువీర్పడును పైమూడు పక్షములను అంగీకరించినపుడు వ్యవస్థితి (నిశ్చయస్థితి) ఎట్లేర్పడునందురేని చెప్పెదను వినుడు. ఏయధికరణముచే ఇది ఉపజీవ్యమగునో, అది దానికార్యమగునను, నియమము నేర్పఱచినచో అనుపపత్తిదోషముండనేరదు. అవిద్యాశబ్దవాచ్యమైనతమస్సు, ఆవరణాత్మకము. అనగా సకలమును ఆవరించియుండును. అదివిద్యాత్మకమగు సత్త్వగుణమును ఉపజీవించియుండును. సత్త్వములేనిదే తమస్సునకు సిద్ధిలేదు. జ్ఞానసాపేక్షమగుచునేకదా యజ్ఞానయుండును. "నభాతి,నాస్తి" ప్రకాశింపదు; అనెడిజ్ఞానము "అస్తి,భాతి" కలదు; ప్రకాశించుచున్నది. అనెడి జ్ఞానమున్నపుడేకదాకల్గును అభావజ్ఞానమునకుఁ ప్రతియోగిజ్ఞానమేకదా! తద్వ్యతిరేకజ్ఞానమేకదాకారణము. జాగరణ స్మృతిని ఉపజీవింపఁజేసియేకదా! నిద్రారూపమైన విస్మృతిలోకమున జరుగుచున్నది. (మెలకువననువరించియే కదా! మఱపు సంభవించుచుండును) జాగరణముపినా, వేరొకదానిచే విస్మృతి సిద్ధింపదు. అందువలనఁ ప్రకాశాత్మకమైన సత్త్వమే, మూలప్రకృతియని తెలియుచున్నది. తమస్సు, రజస్సు అని సత్త్వమునకు రెండుశక్తులు గలవను విషయము,

*"శక్తిద్వయంమాయాయా విక్షేపావృత్తిరూపకం।*
*విక్షేపశక్తి ర్లింగాది బ్రహ్మాండాంతం జగత్సృజేత్।*
*అంతర్దృక్ దృశ్యయోర్భేదం, బహిశ్చ బ్రహ్మసర్గయోః।*
*ఆవృణోత్యపరాశక్తిః సాసంసారస్యకారణమ్॥"*

అను శ్లోకములవలనఁ దెలియుచున్నది. ఎట్లనఁ? మాయకు విక్షేపావృత్తి రూపములైన శక్తులురెండుగలవు. వానిలో, విక్షేపశక్తి, లింగాదిబ్రహ్మాండాంతమైన, స్థూలసూక్ష్మరూపమైన, జగత్తునుసృజించును. రెండవదైన ఆవరణశక్తి, బ్రహ్మాండములోపలను, వెలుపలనుగల వస్తుజాతమును, దృగ్దృశ్యముల భేదమును, బ్రహ్మసర్గములను ఆవరించియుండును కానఁ బైనఁజెప్పిన రెండుశక్తులుగలమాయయే, సంసారమునకుఁ గారణమైయున్నదని తెలియుచున్నది. ఈవిధమును బరిశీలించినచో, లయాత్మకమైన తమస్సునకును, విక్షేపాత్మకమైన రజస్సునకును, సత్త్వమేనాశహేతువనియును, అందుచే సత్త్వమేమూలప్రకృతియనిజెప్పుటయును యుక్తమైనట్లుతోచుచున్నది; అనుటకు ఈక్రిందిసూక్తియేకారణము. ఎట్లన?తత్త్వమస్యాదివాక్యోత్థసమ్యగ్ధీజన్మమాత్రతః। అవిద్యాసహకార్యైశ్చనాసీ, దస్తి, భవిష్యతి" అనుసూక్తిచే, తత్త్వమస్యాదివాక్యముద్వారా జ్ఞానముఁగలిగినకోడనే అవిద్య (అజ్ఞానము) దానికారణముతోఁబాటుఁనుండదు; ఉండుటనదికాదు ఉండబోదు అనగా సత్త్వజ్ఞానము కలిగినచో, రజస్తమోరూపము గు అవిద్య, త్రికాలములందును, ఉండనేరదని తెలియుచున్నది. అందుచే విశుద్ధతత్త్వప్రధానమైన ఆ యీమాయ, ఆ హిరణ్యగర్భపురుషుని భోగార్థము, ప్రవర్తించినంతకాలము, ఆవరణ విక్షేపములనాచరించుచునేయుండును. అపవర్గమునకై (మోక్షమునకై) ప్రవర్తించునపుడు, ఆమాయరజస్తమస్సులను దూరముగాఁదొలగించి, స్వయముగాఁ దానుకూడ తిరోధానయగును. ఆమూలప్రకృతినే "భగవతి" యనియు ఆమూలప్రకృతిచేతనే పరమాత్మనుగూడ "భగవంతుఁడ"నియును బిలుచుచున్నారు. భగమనగాశక్తి; భగవంతుఁడనగాఁ గామస్వరూపుఁడైన ఈశ్వరుడు

వారిద్దఱును, శాభగులకు (లౌకికవాంఛగల యదృష్టవంతులకు) దాతలై యున్నారు. వారిద్దఱును, సమానస్థానమును, సమానసత్త్వమునుగలవారై, సముత్థితయున్నారు. వారిద్దఱిలోఁ గలసమానశక్తి, "అజర" (జరారహిత). అదియేవిశ్వయోని. అనగా బ్రహ్మాండావిర్భావమునకు, మూలకారణమై యున్నది; అనువిషయము "భగశ్శక్తిర్భగవాన్కామ-ఈశఁ ఉభౌదాతారావిహ శాభగానాం। సమధామానౌ, సమసత్త్వౌసమౌతౌ, తయోస్సమాశక్తి రజరావిశ్వ యోనిః" అనెడి సూక్తివలనఁ దెలియుచున్నది. "విశిష్టంశుద్ధాన్నాతిరిచ్యతే"అను నియమమువలన, శక్తివిశిష్టమైన బ్రహ్మపదార్థము, శుద్ధచైతన్యముకంటె అతిరిక్తముకాదనితెలియుచున్నది. కాన విశిష్టమైన శుద్ధచైతన్యమును జగత్కారణమనిచెప్పవచ్చును. అట్లైనచో వికారిత్వప్రసంగము, అనగా శుద్ధచైతన్యము మార్పులుకలదియే, యనుప్రసంగము, తదవస్థమేయనవీలులేదు. ఇష్టాపత్తి వలన, అనగాశుద్ధరూపముతోనున్నను, బరమాత్మకు మిథ్యాత్వము, అనగా జగత్సంబంధముచే అసత్యముగాఁగోచరించుట ఇష్టమేయగును; అనెడిఅపక్షము వలన శుద్ధచైతన్యమునకు జగత్కారణత్వము ఎట్లుకుదురుననుశంక అట్లే యున్నదే! అంతేకాదు శుద్ధచైతన్యము స్వప్రకాశకము బ్రహ్మప్రకాశకము, అను వాక్యము విన్నతోడనే, అశుద్ధము అనగా శక్తివిశిష్టమగునది బ్రహ్మ ప్రకాశముకాదు. అనునర్థము సంభవించును. అరీతిననుసరించినచోఁ బర మాత్మకు నిర్ధర్మకత్వము (గుణశూన్యత్వము) సిద్ధింపదే.

అయ్యా! నీమతమునే యంగీకరించినను విశిష్టరూపమునందు, విశిష్ట రూపమునకే (విశేషణమునకే) ప్రాధాన్యము అనెడి సాంఖ్యమతావేశము దుర్వారమేయగును. ఎట్లు? సాంఖ్యమతమున విశేషణమే ప్రధానమగునుగదా! "శిఖీధ్వస్తః" యున్నగుచోట్ల శిఖయందే, ధ్వంసప్రతియోగిత్వముకలదందు రేమో? ఇట్లు చెప్పవలనుపడదు.

"విశిష్టము, శుద్ధము" అను రెండింటియందును, విశేషములేదని, అభియుక్తులంగీకరించినారు. అభియుక్తులనగా జ్ఞానులు. వారు చెప్పినట్లు అంగీకరింపనిచో "శుక్లకమలము" అని చెప్పినపుడు, శుక్లకమలముతోఁబాటు, నీలకమలముకూడ గ్రహింపఁబడుట, లోకమునఁగలదు. అనగా విశిష్టమును శుద్ధమునగు కమలమునందు, శుక్లత్వవిశేషముతోఁబాటు, నీలత్వవిశేషముకూడ గలదనియంగీకరింతురుకదా! అందువలనఁ దమరుచెప్పిన, ఈన్యాయము ఇచ్చోటను అసంగతమే యగును. అంతేకాదు విశిష్టమునకే అచ్చటచ్చటను జగత్కారణత్వము వినబడుచున్నది. "ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే; మాయినంతు మహేశ్వరమ్" మున్నగుస్థలములందు, విశిష్టుడైన పరమాత్మయందు విశేషము కానవచ్చుచున్నదికదా! సరే మీరుచెప్పినట్లేయగుగాక. ఇఁక ప్రకృతమును అనుసరింతము ప్రకృతమంత్రార్థమును బరిశీలించెదముగాక! పైనఁజెప్పిన లక్షణములు కలవాడును, పరమాత్మయునగు రుద్రుఁడు, సత్త్వవిశిష్టమైన ప్రకృతితోఁగూడినవాఁడై, అప్పుడు ప్రకృతినుండి బయల్వెడలిన రజస్సు స్పర్శనొంది, తామ్రుడగుచున్నాడు. పిమ్మట భూతాత్మికమైన ప్రకృతిచేతనే బభ్రువర్ణుడగుచున్నాడు. "మంగళానాంచ మంగళః" అను స్మృతివచన, మంగళములలో పరమమంగళుడగుటచే సుమంగళుడాయెను. రుద్రశబ్దవాచ్యులైన జీవులు, ఈభూమినంతటిని, దిక్కులను, ఆశ్రయించినవారై, అసంఖ్యాకులగుచున్నారు. నిశ్చయములేని ఈజీవులయొక్క, తీవ్రత్వమునకే హేడమను పేరు అదియ విద్యచే జీవులనావరించియున్నది "తత్త్వమస్యాది" వాక్యములను జీవులకుపదేశించి, జీవులఁగూడ రుద్రాభిన్నులగుటచే, వారిలోఁగల తీవ్రతను నివారించుచున్నాము.

ఇట్లు తర్కించుటచే తత్పదార్థమైన రుద్రుడు మాయోపహితుడై సాక్షిచైతన్యమై, ఈశ్వరుఁడగుచున్నాడు. అతడే అంతఃకరణావిష్టుడైనపుడు ప్రమాత, అనగా జీవుడగుచున్నాడు మాయావిద్యలు రెండింటితోడను గూడియుండని శుద్ధచైతన్యమే, పరమాత్మ. అతఁడే వేదాంతములచే ప్రమేయుఁడై

(ఊహింపదగినవాడై)యున్నాడు ఇది నిశ్చితస్థితి. అయ్యా! సాక్షిచైతన్యము ఏకమా? అనేకమా? అని సందేహముగలుగుచున్నది. చైత్రమైత్రపదములందలి అక్షరసామ్యముచే వానిలో నొకటి చైత్రపదము చెవినిబడినతోడనే, మైత్రుఁడును స్మరణకు వచ్చునట్లు, సాక్షిచైతన్య మొకటి స్మరణకు రాగానే దాని యంశమగు జీవుఁడును స్మరణకువచ్చును. కాన సాక్షిచైతన్య మొక్కటికాదన రాదు కేవలము సాక్షిచైతన్యమునకు జ్ఞాతృత్వయోగము లేదుకదా! అంతఃకరణము లేకుండగనే, సాక్షాత్తుగాఁ దెలిసికొన్నచో అప్పుడాయంతఃకరణములకు దేహభేదమునను సరించి, భేదముచెప్పుదుము అందువలన సర్వాంతఃకరణములు నొకటేయని వాదించువారిలోనే, ఆ యాక్షేపముండును గాని మనలో నుండదు అయ్యా! అట్లన్నప్పటికిని, ఆ పక్షమున నొకనికి, ముక్తివచ్చినచో అందఱికిని ముక్తికల్గుట దుర్వారమగుననవీలులేదు. అంతఃకరణమనెడి యుపాధికి, భేదమునంగీకరించునపుడే అదిసంభవించునుగదా! సరే అది బాగున్నది అంతఃకరణమునిజముగా అవరణాదివృత్తికదంబముచే సాక్షిచైతన్యమును వ్యాకులపఱచుచున్నది అట్టి వృత్తులు తొలఁగినచో, అంతఃకరణము వినిష్టునకు ముక్తికల్గినను, వృత్తులతోడియంతఃకరణముకలవానికి సంసారబంధమేప్రాప్తించునుగాని, ముక్తికలుగదు సూర్యాదులే ఈవిషయమునకు దృష్టాన్తము. సూర్యాదులను జూచినవాఁడు. తానుజూచినచోట సూర్యుఁడు కలడనిచెప్పుచున్నాడు. మేఘాదులచాటునఁగల సూర్యునిజూచినవాఁడు, ఇట సూర్యుఁడులేడనిపల్కుట మనమెఱుగుదుముకదా! అటులనే ఒకే సాక్షిచైతన్యమునకు అంతఃకరణములతో గూడియుండుటయను సంఘటనచే, ద్వైవిధ్యము సంభవించుచున్నదనుట నిరాక్షేపమే. సాక్షిచైతన్యము బంధమోక్షరహితుఁడగుటచే ఉపదేశోపయోగములేదు. మృషయగుటచే జీవునకు ఉపదేశోపయోగము లేదు; అనుటచే, రజ్జువుఅనగాఁ బాశము ఉభయతస్పాశము (రెండుప్రక్కలనుదాకును) అనుటయును బొసగదు. అధ్యారోపము, అపోహ, యనునవికల్గియుండుటచే, సాక్షిచైతన్యమునకే పైవిషయము సంభవించును. అయ్యా! ప్రతిబింబమునకే, బంధమోక్షములనొందఱును,

కూటస్థుఁడైనసాక్షికే బంధమోక్షములనికొందఱును జెప్పుచున్నారు. వానిలో నేది శ్రేయస్కరము? అందుఁజేమో! ఉభయమును శ్రేయస్కరముకాదు. అది యుక్తమేకదా! ఏమన? పైవానిలో ప్రతిబింబమునకే బంధమోక్షములనుట పొసగదు. "యదాశ్రయాఃతద్గుణీభూతాః తద్గ్రహణేనగృహ్యన్తే" అను న్యాయముచే మాయాశ్రయమైన ప్రతిబింబము మాయాధీనమై; మాయాగుణములు కలదిగానే గ్రహింపఁబడును. అవిద్యకుబంధమోక్షములున్నచో అవిద్యాశ్రయమైన ప్రతిబింబమునకును బంధమోక్షములుండును. అవిద్యకుఁ బ్రతిబింబము ఆశ్రయము. అవిద్యాశ్రయమగుటచేతనే బంధమోక్షములు కల్గుననుట యుచితము. కాని ప్రతిబింబము మిథ్యయగుటచే అది అవిద్యకు ఆశ్రయముకాదు కదా! చేతనముయొక్క ప్రతిబింబముకూడ చేతనమే, సత్యమే యనవీలులేదు. అస్మదాదులవలన బ్రతిబింబమగునపుడు చేతనమునకు జడత్వమేసంభవించును గదా! జీవులకు అధిష్ఠానము చైతన్యము జీవులధిష్ఠానాభిన్నులగునపుడే యధిష్ఠానమునకువలె జీవులకును సత్యత్వము (శాశ్వతత్వము) సంభవించును, జీవులధిష్ఠానాభిన్నులేయని యంగీకరించి, వానికిని సత్యత్వమును అంగీకరించిరేని అదిమాకును సమ్మతమేయగును. అదియే అస్మన్మతము

ఇక సాక్షిచైతన్యమునకే బంధమోక్షములుకలవను రెండవపక్షము గూడబొసగదు. సాక్షిచైతన్యము అవిద్యాసాధకమగుటచే, బాధకత్వము సంభవింపదు. అవిద్యకు సాధకమైన చైతన్యము అవిద్యను బాధింప నుత్సహింపదుకదా! దేనికేదిసాధకమోవానినది బాధింపకుండుట లోకమునఁ జూచుచున్నాముకదా! ఆకాశము అభ్రమునకు స్థానముకాన ఆకాశము అభ్రమును (మేఘమును) స్వయముగా నిరసించుటకు సిద్ధపడదు. వాయ్వాదులద్వారా అభ్రమును నిరసించుట జూచుచున్నాముకదా! అటులనే సాక్షిచైతన్యము, అవిద్యాసాధకమైనందున, స్వయముగానున్నప్పటికిని, తాను దానిని, నిరసింపక, అంతఃకరణవృత్తిద్వారా ఆయవిద్యను నిరసించి,

స్వప్రకాశపరమానందరూపముతో, విరాజిల్లుచున్నది. అందువలన మాయా ధిష్ఠానసహితుడైన జీవునకే బంధమోక్షములు సంభవించునని తెలిసికొనవలసి యున్నది. అందువలన ఆకాశాదులవలె ఏకమును సర్వగతమునగు సాక్షి చైతన్యమునకు, అంతఃకరణాధ్యానముచే ఉత్క్రాంతిగత్యాగతులు అనగా (మరణించుట మరణింపకుండుట) సంభవించుచున్నవి. అట్టి ఉత్క్రాంతిని జీవులకుఁజేకూర్చువాడెవడో ఈక్రిందిమంత్రములందుఁ జెప్పఁబడుచున్నది.

## -: 8 వ మంత్రము :-

*"అసౌయోఽవసర్పతి నీలగ్రీవో విలోహితః"*

ప్రతి జీవుఁడును మరణసమయమున రోగములతో బాధపడుటచేఁ బరవశుఁడగును. మరణనిశ్చయముచే శరీరమునుగూర్చి, అతిభీతుఁడగును. నాడి క్షీణించు సమయమున బాహ్య స్త్రీపుత్రాదులఁజూచి, దుఃఖించుచు, వ్యాకులత జెందును. పిమ్మట ను అపానవాయువుతొలగుటచే, ఊర్ధ్వగతిలో గనులు విప్పారగా, మిగిలిన ప్రాణములు అస్తమించుచుండగా, భగవన్నామస్మరణము జేసికొనుతలంపుగల్గినను, రజస్తమోగుణములయుద్రేకముచే, స్వప్నము గాంచువానివలె, మాంద్యమునఁబడి, దైవనామస్మరణచేయలేక, నానావిధములైన, నరపశ్వాదులశరీరములఁజూచుచుండును. తదనన్తరము ప్రాక్తనకర్మ శేషముచే లభించు ఏదోదేహమును భావిజన్మలోగాపేక్షియై బహూగాభావించి కౌగిలించుకొనియుండును పిమ్మట ప్రాణాదులును ఆ దేహమువసేదూరును. పూర్వదేహముదగ్ధముకాగా, దశాహమునఁ బిండసాన్నిధ్యమునుబొందినవాడై, వాయసనిషేధముచే స్వజనప్రార్థనను అభికాంక్షించుచుండును. తదనన్తరము ప్రాతిభాసికమైన (అసత్యమైన) ఆకళేబరమును విడనాడి, వ్యవహారసిద్ధమైన దేహమును బొందుటకు, మాతాపితృగర్భనరేతస్సు ద్వారా ప్రవేశించును.

విస్మృతి గర్భవేదననను భవించి, మరల జీవుఁడు జన్మించుచున్నాడు ఇదియే సంసారపరిభ్రమణము. ఏయీసాక్షిచైతన్యము దేహమునుండి దేహమునకు సంచరించుచున్నదో; అపుడు సాక్షియైననీలగ్రీవుఁడు (శివుఁడు) తమోగుణోద్రేకముతో నావరింపఁబడిన ప్రకాశముకలవాఁడై రజోగుణముచే విలోహితుఁడగుచున్నాఁడు. అపుడు గోప్తలైన యింద్రియములను బాలించుదేవులు (గోపులు) ఈసాక్షియైన శివునిఁజూతురు. దేహోత్పత్త్యనన్తరమే యీపని జరుగును. ఇంద్రియాధిపతులైన దేవులు శరీరముతోఁగూడియున్నపుడే జీవునకుపయోగపడుచున్నవి. ఉదకశబ్దమునకుఁ గ్లప్తరూపమైన ఉదశబ్దము, ఇచ్ఛాశాన్తమునకు పలక్షము. ఉదకముచల్లగానుండునుగాన దానిని ధరించువారు ఉదహార్యులగుదురు. ఉదకమువలెఁ ఉల్లసనముదాల్చు దేవులకుఁ జెందిన కామాదివృత్తులుకూడ, కామాదులుగల జీవులవలె ఈయీశ్వరునిఁ జూచుచుండినవి. బాహ్యవిషయములందును వ్యాపించు సాక్షిపురుషుడు కామాదివృత్తులెట్లు ప్రసరించునో చూచును. సశరీరుఁడైన సాక్షిపురుషుని, జలాహరణమునకువచ్చిన స్త్రీలవలె దీనులును జూచుచున్నారు. ఇంతయేల? సమస్తభూతములును సాక్షియైన శివుని జూచుచున్నవి. ఇట్లెన్నింటచేఁ జూడఁబడురుద్రుఁడు, శ్రవణమననాదులచేఁ బ్రత్యక్షమై మాకుసుఖమును జేకూర్చుచున్నాడు. పైనఁజెప్పిన యనుభవములేనిదే ఉపాధిరహితమైన సుఖమెవ్వరికిని సంభవింపదు.

## -: 9 వ మంత్రము :-

*"నమోఅస్తునీలగ్రీవాయసహస్రాక్షాయమీఢుషే"*

ఓ భగవంతుఁడా! ప్రధానమైన విశేషశక్తితోఁగూడియుండుటచే, నీలగ్రీవుఁడవైన నీకు నమస్కారము. లెక్కకుమిక్కుటమైన నేత్రములు నీకుఁ గలవు. అవన్నియును వృత్తిప్రతిబింబితమైన చైతన్యముగలవే. నీవు జీవులకుఁ జెందిన కామములవెసఁజల్లుచు, గర్భానురూపఫలమునొసంగుచున్నావు.

అందుచే శివుఁడవైన నీకు నమస్కారము సర్వసాక్షివైననీకు ఎందరోదుర్భృత్యులుగలరు వారందఱును నీయంశగలజీవులే. వారికి నమస్కరించుచున్నాను.

*10. వ అవతారిక:-*

అయ్యా! నేనెవఁడను? నాచే నమస్కరింపఁబడు జీవులెవరు? జీవుఁడు వేరు; ఈశుఁడువేరు; అనెడి ద్వైతభావము అవిద్యాఫలితమైన ఆవరణవిక్షేపదోషములచే నేర్పడుచున్నది ఆదిదోషములనివృత్తి ఈక్రిందిమంత్రములందు నిరూపింపఁబడుచున్నది.

## -: 10. వ మంత్రము :-

*"ప్రముంచధన్వనస్త్వముభయోరార్త్నియోర్జ్యామ్"*

ఓ భగవంతుఁడా! నీచేతనున్నధనుస్సు ప్రణవాత్మకము. మాయామయము దానిరెండుచివరలే ఆవరణవిక్షేపశక్తులు. వానితో బంధింపఁబడిన త్రాడే అహంకారరూపము. ఆ త్రాటిని ఆ రెండు చివరలనుండి దూరముచేయుము. ఆ యహంకారమును దొలగింపుము. నీయధీనమునఁగల జీవులే, నీచేతిలో ఇషువులైయున్నారు. వారిని సైతము, విడిచిపెట్టుము. నీలోనున్న జీవభావమునువీడి, నిజస్వరూపమైన ఆనందముతో విరాజిల్లుచు జీవులమైన మమ్ములను సైతము, నీ యానందస్వరూపముతోఁ బ్రకాశింపఁజేయుము.

## -: 11 వ మంత్రము :-

*"అవతత్యధనుస్త్వగ్ం సహస్రాక్ష! శతేషుధే!"*

ఓ భగవంతుఁడా! నీకు వందలకొలది అంపపొదులుగలవు. అవన్నియును గర్మాశయములే. అనగాఁ గర్మలు విల్వగానున్నతావులే.

వానినుండి బాణములను అనగా జీవులను దూరముచేయుము. నీ ధనస్సునం గల యహంకార రజ్జువును భేదింపుము. అనగా జీవులకుఁగల యహంకారమును ఛేదించుము, నీ చెంతనున్న శల్యములన్నియు వృత్తిశేషములే. వాని ముఖముల నడంచుము. అనగా జీవులను ఆ వృత్తులుచేరకుండఁజేయుము. పరమానందకరుఁడవగుశివా! నీవు మాపట్ల సౌమనస్యముతో నుండుము.

## :: 12 వ మంత్రము ::

*అవతారిక:-*

ఓ శివా! నీవెంత అవిద్యా సాధకుడవైనను, అంతఃకరణవృత్తిద్వారా పైకార్యములను జేయఁగలవను విషయము ఈ క్రింది మంత్రములందు నిరూపించబడుచున్నది.

"విజ్యంధనుః కపర్దినోవిశల్యోబాణవాగ్ంఉత" వృత్తి చతుష్టయమునకు ఆశ్రియమైన అంతఃకరణమును, "కపర్దము" అందురు. దానితో, తాదాత్మ్యమును బొందిన శివునకు "కపర్ది" యను నామముకలదు. కపర్దివైన పరమేశ్వరా! ప్రణవ స్వరూపమైన నీ ధనుస్సునుండి, అహంకార స్వరూపమైన త్రాటినిఁ దొలగింపుము. జీవస్వరూపములైన బాణములుగల నీవు జీవుల నిమిత్తము ఆవరణ విక్షేపశక్తులనెడి శల్యములులేక యుండుము. కామాదులైన నీ యిషువులు(అనేశన్) అనగాఁ గార్యసమర్థములు అగుగాక. కామాదులకాశ్రియమైన అంతఃకరణము, నీకు ఇషుధిగాఁ (అంపపొదిగా) గలదు. అది (అభువు) అనగా దెబ్బతిన్నదానివలె (ఇంచుకంత సమర్థము) అగుగాక. అంతేకాదు. నిషంగధి అనగా నీ ఖడ్గము ఇంచుక సమర్థము అగుగాక.

## -: 13 వ మంత్రము :-

*"యాతే హేతిర్మీఢుష్టమ! హస్తేబభూవతే ధనుః"*

ఓ పరమేశ్వర! నీవుమీఢుష్టమువు అనగా అందఱిని సుఖపఱచువాఁడవు నీచేతిలోఁగాఁ రూపమైన యస్త్రమును ధనువునుగలవు. దృఢతరమైన అయస్త్రమే హేతి దానితో నీవు అందఱిని బరిపాలింపుము. కాలమే సర్వజగత్ప్రవర్తకము. అందుచే దానిని బహూగా ఇందుస్తోత్రముచేయుచున్నారు. అదేమన?

## -: 14. వ మంత్రము :-

*"నమస్తే అస్త్వాయుధాయానాతతాయధృష్ణవే"*

ఓరుద్ర! నీధనుస్సున అస్త్రము సంధింపఁబడలేదు. అందుచే అది దీర్ఘముగాలేదు. అయినను కాలరూపమైన అయస్త్రము, తనస్వరూపముచేతనే సమస్తమును సంహరింప సమర్థమైయున్నది. దానికినమస్కారము. అటులనే ప్రణవాత్మకమైన నీధనుస్సునకును, బాణసహితములైన నీబాహూవులకును నమస్సులనర్పించుచున్నాను.

*15. వ మంత్రముయొక్క అవతారిక:-*

దేవా! నిన్నుమేము సంకటమునఁ బడఁద్రోయలేదు. కావున భక్తులమైన మమ్ములనుగాపాడుచు, నీశత్రువులను సంహరింపుము. అని ఈక్రింది మంత్రమునఁ బ్రార్థించుచున్నారు.

## -: 15 వ మంత్రము :-

*"పరితే ధన్వనో హేతిరస్మాన్ వృణక్తువిశ్వతః"*

ఓశివ! నీధనుస్సును, బాణములను ఆయుధములను, భక్తులమైన మాపైఁ జిమ్మక, దూరముగాపడుపుము. నీయంపపొదినిగూడ మాకంటెఁ జాఁ దూరముగానుంచుము.

రుద్రభాష్యమునఁ బ్రథమానువాకము సంపూర్ణము.

శ్రీ విష్ణుసూరివిరచితోపోద్ఘాత శ్రీరుద్రాధ్యాయప్రథమానువాకమునకు, తెలికిచెర్ల రాజేశ్వరశర్మచే వ్రాయఁబడిన ఆంధ్రానువాదము సమాప్తము.

విష్ణుసూరి భాష్యము :—

1వ నామము:— "ర జి తః హి ర ణ్య మ్"

అను శ్రుతివలన శుక్లవర్ణమైన రజితమునకు (వెండికి) హిరణ్యమను సంజ్ఞ కలదని తెలియుచున్నది. "హిరణ్యబాహవే" అను నామమందలి హిరణ్య శబ్దముచే బిందువులలో మొదటిదగు శుక్లబిందువు సత్త్వగుణముగాఁ జెప్పఁబడుచున్నది సకల జగదుత్పత్తికిని ప్రధానకారణమైన శుక్లబిందువు శివుని బాహువులందుఁగలదనియు, అట్టి శుక్లవర్ణబాహువులు సృష్టికి సహాయముగాఁ గలవాడు కావున మహాదేవుడు హిరణ్యబాహు నామకుడాయెనని తెలియుచున్నది. ఇచ్చట రహస్యమేమన? దివ్యవిగ్రహుఁడైన సమ్రాట్టు (చక్రవర్తి) అద్దమునఁ దన వదనమునుగాంచి ఆనంద మొందునట్లు, పరమేశ్వరుడు తననాశ్రయించి, దర్పణముగానున్న మాయాశక్తియందుఁ దన ప్రతిబింబమును గాంచి, ఆ రూపముతో బిందు స్వరూపమును బొందుచున్నాడు. చిదాభాసిక్తయైన ప్రకృతియును దనలోనున్న రజస్తమోగుణములను అవిష్కరించుచున్నది. అందువలననే ఆ శక్తినుండి సాభాసలైన మూఁడు బిందువులును సోమసూర్యవహ్ని నామములతోఁ బ్రభవించుచున్నవి. ప్రకృతి రూపశక్తినుండి యేర్పడినవే. జ్ఞానశక్తి, ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి అనునవి. అట్టి శక్తి స్వరూపమైన బిందుత్రయమునుగలిపి; బిందుచక్రముగా ఉపదేశించుచున్నారు. ఆ మూడు బిందువులును సత్త్వము ప్రధానముగాఁగలవగుట వలన హిరణ్మయములుగాఁ జెప్పబడుచున్నవి.

అంతేకాదు, "అష్టాచక్రానవద్వారా, దేవానాం పూరయోధ్యా, తస్యాగ్ం హిరణ్మయఃకోశః, స్వర్గోలోకోజ్యోతిషావృతః" అను శ్రుతి వలన, అష్టచక్రములు నవద్వారములునుగల ఇంద్రియముల పట్టణమైన ఈ శరీరము బిందుత్రయము గలదగుటచే అయోధ్యయును హిరణ్మయకోశమునైయున్నదనియు, స్థూల సూక్ష్మ కారణ భేదముగలదై అన్నిటనున్నదనియుఁ దెలియుచున్నది.

తస్మిన్ హిరణ్మయే కోశే త్ర్యక్షరే త్రిప్రతిష్ఠితే।
అస్మిన్ యద్యక్షమాత్మన్వత్తద్వై బ్రహ్మవిదో విదుః॥

అను సూక్తిచే హిరణ్మయకోశమైన శరీరము (త్ర్యక్షరము) అకారఉకార మకారములు కలది. అది బిందు త్రియముచే (లోహిత శుక్లకృష్ణములచే) ప్రతిష్ఠింపఁబడినది. అది అంతటను గలదు. దానినే తత్పదార్థమని బ్రహ్మ విదులు చెప్పినట్లు తెలియుచున్నది. ఈ బిందుత్రియమునే కొందఱు కామ కలాస్వరూపముగాఁ జెప్పిరి.

"సోమబిందుర్ముఖం రవ్యగ్నిబిందూద్వౌస్తనౌ।
సమష్టిరేషాహార్ధకలేతి"

అను సూక్తిలో సోమబిందువును (చంద్రుని) ముఖముగా, సూర్యాగ్నులను స్తనములుగాఁ బేర్కొని ఆబిందు త్రియమునే కామకలాస్వరూపముగా జెప్పి నట్లు తెలియుచున్నది. యథార్థముగాఁ బరికించినచో దేహమునందు మూడు అవయవములుగలవు. వానిలో శిరస్సుమొదలు కంఠము వరకును గలది మొదటిభాగము, స్తనములువరకునుగలది రెండవభాగము, ఉదరము మొదలు జఘనముల వరకును గలది మూడవభాగము, కాలుసేతులు వాని శాఖలు అని తెలియుచున్నది.

"ద్వౌమండలాద్వాస్తనాబింబమేకం।
ముఖంచాధగుహాత్రిణీవదనాని।
కామీకలాంకామ్యరూపాంవిదిత్వా।
నరోజాయతేకామరూపశ్చకామ్యః॥"

అను మహోపనిషద్వాక్యమునఁ బైవిషయమేకలదు. పై విషయముచే సర్వ శక్త్యాశ్రయుఁడును బిందువత్రి సహితుడునగు పరమాత్మయే సర్వసాక్షియైన సర్వేశ్వరుడుగాఁ జెప్పఁబడుచున్నట్లు తెలియుచున్నది. సంప్రజ్ఞాత సమాధిలో

దీనినే అపరోక్షముగాఁజేయుచు, యోగులు పరమానందమనుభవించుచున్నారు ప్రకాశబహుళమై, బుద్ధిగోచరమగుటచే అతీంద్రియమైనను ఆత్మశక్తి అపరోక్షమగును.

"తనూనపాత్తడిత్తా రాతా రేశతపనోపమం।
బ్రహ్మనాడీగతేప్రాణేబిందురూపంప్రకాశతే"

అను దక్షిణామూర్తిస్తోత్రమునఁ బ్రాణవాయువు బ్రహ్మనాడిఁజేరినపుడు, బిందుత్రయరూపయగుశక్తి, అగ్నివలెను, మెఱుపువలెను, నక్షత్రమువలెను, చంద్రునివలెను, సూర్యునివలెను బ్రకాశించుననని చెప్పఁబడెను. కావున బిందువులలోఁ బ్రధానమగుశుక్రబిందువు, హిరణ్యము బాహువులందుఁగలవాఁడగుటచే శివుడు హిరణ్యబాహునామకుఁడాయెను.

2 నామము:— వి.సూ.భా:- "నమస్సేనాన్యే"

శక్తిసమూహరూపసేనను బరమశివుఁడు కాలరూపమున ఇటునటు చలింపఁజేయును. కాన అతనికి "సేనాని" అను నామమేర్పడెను. "శక్తిచక్రానుసంధానే విశ్వసంహారః" అను శివసూత్రముననుసరించి, శక్తిసమూహసంధానముచే బ్రళయమున విశ్వసంహారము, చేయునట్లుతెలియుచున్నది. ప్రతి ప్రాణికిని బరమవృత్తిలో సకలసంశయములు. అసంభావనము మున్నగు దోషములు కల్గును. వానిని దొలగించుటకై శివాజ్ఞననుసరించి, శక్తిసమూహము ప్రాదుర్భవించునని, తెలియుచున్నది.

3. నామము:- వి సూ. భా:— "దిశాంచపతయేనమః"

*"ఋచాంప్రాచీమహతీదిగుచ్యతే।*
*దక్షిణామాహుర్యజుషామపరాం।*
*అథర్వణామంగిరసాంప్రతీచీం।*
*సామ్నాముదీచీ మహతీదిగుచ్యతే"*

అను శ్రుతిచే ఋగ్వేదము తూర్పుదిక్కనియుఁ యజుర్వేదము దక్షిణపు దిక్క నియు అథర్వణవేదముపడమటిదిక్కనియు, సామవేదము ఉత్తరపు దిక్క నియుఁ దెలియుచున్నది. కానదిక్కులకు అనగా నాల్గువేదములకుఁ బతి అనగాఁ బాలకుఁడు కావున శివునకు "దిశాంపతి" నామమువాటిల్లెను.

4. నామముః- వి. భాష్యముః— త్రికోణచక్రముః—

"నమోవృక్షేభ్యః"

అను ద్వితీయయజుస్సులోఁ గ్రమముగావచ్చు త్రికోణచక్రముగూర్చి చెప్పఁ బడుచున్నది. "వృశ్చ్యన్తే ఇతి వృక్షాః" అను వ్యుత్పత్తిననుసరించి, ఇట వృక్ష శబ్దముచే ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తులుమూఁడును జెప్పఁబడుచున్నవి. వానిలో ఇచ్ఛాజ్ఞానశక్తులు రెండును గార్హ్యోపాధులు. మూఁడవదిక్రియారూపము, ఇట్లున్నమూఁడుశక్తులును మూఁడుకోణములు. ఇట్లుముక్కోణములును రూప ముగాఁగల శివునకునమస్కారము. ఈమూఁడును వ్యష్టిగానుండుటన్న యభి ప్రాయమున "వృక్షేభ్యః" అను బహువచనము చెప్పఁబడెను.

5. వ. నామముః- వి. భాష్యముః- "నమోహరికేశేభ్యః"

ఇటకేశశబ్దమువృత్తిగా (వ్యాపారముగా) జెప్పఁబడుచున్నది. అవృత్తి త్రికోణములైన ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తులకుఁ జెందినది. అదిమహత్తత్వమునకుఁ జెందినదై రజస్తమోగుణములచే వృద్ధిపొందుచున్నది. అందుచేఁ బైవ్యాపారము గల త్రికోణములును హరికేశములై శివస్వరూపములైనవి. అట్టిహరికేశములకు నమస్కారము సమర్పింపఁబడుచున్నది.

6 వ నామము: వి.భా.:—

"పశూనాంపతయేనమః" ఇటు పిపీలకాది బ్రహ్మావర్యన్తమును గలజీవులు వ్యష్టిగానున్నను సమిష్టిగా భావింపబడునపుడు పశువులేయగును అట్టి పశువులకు ప్రభువైన పరమశివునకు నమస్కారము.

7 వ నామము: వి.భా.:— "నమస్సస్పింజరాయ"

ఇందు వసుకోణచక్రమును గూర్చి చెప్పెను. వసుకోణచక్రమున 1) అంధము 2) తామిస్రము 3) తమిశ్రము 4) మహామోహము 5) మోహతమము 6) కాలము 7) కర్మ 8) స్వభావము అను పేర్లు గల అష్ట వసువులకు జెందిన కోణములు ఎనిమిది ఇందుఁగలవు. ఈ యెనిమిదియును రుద్రునకు జెందినవి. అవి రుద్రస్వరూపములు ఇట్లు వసుకోణ స్వరూపుఁడైన రుద్రునకు నమస్కారము.

"సస్+పింజరాయ" అనుదానిలో "సస్" శబ్దమునకు బాలతృణమని యర్థము. దానివలె పింజర వర్ణుడు కాన సస్పింజరుడాయెను. ఇట్లు సస్పింజరుఁడైన శివునకు నమస్కారము.

8 వ నామము:— వి.భా.:— "నమస్త్విషీమతే"

వసుకోణ స్వరూపుడును సస్పింజరుడునగు శివుడు ప్రకృతినిమించిన "త్విట్ = కాంతి" కలవాడు కావున త్విషీమతుడైన శివునకు నమస్కారము.

9 వ నామము:— వి.భా.:— "పథీనాంపతయేనమః"

'ఇడ, పింగళి, సుషుమ్న' అను మూడును బరమాత్మనుజేరుటకు జెందిన యోగమార్గములు. వానిలో ఇడా పింగళులు రెండును వరుసగా దక్షిణోత్తరములందుండును. మూడవదైన సుషుమ్నామార్గము సద్యోముక్తి రూపము. ఈమూడును శాస్త్రప్రసిద్ధములే. వాని నియమనముచేతనే బ్రహ్మ

సాక్షాత్కారము జరుగును. ఈ మూడు మార్గములకును బరమశివుడే పతి. అతనికి నమస్కారము పైమూడునామములందును బరమశివుడు అహంకార రూపుడుగా పేర్కొనబడెను.

10వ నామము :— వి.భా.:— "నమోబభ్లుశాయ"

ఈ క్రింది మూడు నామములందును దశారయుగ్మమునుపదేశించు టకుముందు అంతర్దశారమును జెప్పదొడగెను. ఎట్లన? సూక్ష్మ తన్మాత్రలైదు, సూక్ష్మ భూతములైదునుగలిసి దశారములగును. అనగా శబ్దస్పర్శరూప రసగంధములు అణురూపమున నున్నపుడు సూక్ష్మ తన్మాత్రలు అగును. ఆకాశాది పంచభూతములు సూక్ష్మరూపములు సూక్ష్మ భూతములగును. ఇవియే పరమశివుడనెడి చక్రములోనున్న అరలు. ఈ దశా రలుకల శివునకు నమస్కారము. విద్యాకామధేనుపతియును, పరమ ధర్మ స్వరూపుడునగు శివుడు బభ్రుశబ్దముచే జెప్పబడుచున్నాడు. అతడే దశార స్వరూపుడు. వానియందు అధ్యస్తుడైయుండు మహాదేవునకు బభ్లుశుడను సంజ్ఞకలదు. అట్టి పరమశివునకు నమస్కారము. రలవర్ణములకు అభేదము కాన బభ్రుపదమే బభ్లుగా జెప్పబడెను.

11వ నామము:— వి.భా:— "నమోవివ్యాధినే"

వివ్యాధి అనగాఅంతఃకరణమును ఉత్పాదనచేసి, తద్ద్వారా జీవుల కర్మఫలములను అనుభవింపజేసి తామరాకుపై నీరువలె లోకముననుండి తాను సుఖదుఃఖముల ననుభవించినట్లు నటించువాడని యర్థము. పరమ శివుడు పైరీతిని నటించుటచే అతనికి "వివ్యాధి" అనునామమేర్పడెను. అంతఃకరణము అనగా మనోబుద్ధి చిత్తహంకారములు. వానిలో మనస్సు చంద్రాంశము. బుద్ధి సూర్యాంశము. మనోబుద్ధులే జీవులచే గర్మలను

జేయించును. అవి శివుని అష్టమూర్తులలో జేరినవే. వానిద్వారా జీవులను విశేష ముగా వ్యధ పెట్టువాఁడు కానఁ బరమశివుడు వివ్యాధినామకుఁడాయెను.

12వ నామము :— వి.భా:— "అన్నానాంపతయేనమః"

"అద — భక్షణే" అను ధాతువునుండి, అన్నపద మేర్పడెను. "అత్తీతి అన్నమ్" అద్యత ఇతిఅన్నమ్" అనువ్యుత్పత్తుఃచే భక్షించువాడును, భక్షింప బడునదియును (అనుభవింపబడునదియును) అన్నశబ్దవాచ్యములగును. ఆద్యన్తములు అనగా జననమరణములు జీవులచే భక్షింపబడుచుండును. అవి స్థూలవిషయములు. వానిని జీవులకుఁ జేకూర్చువాడు పరమశివుఁడు. కావున అన్నములైన జననమరణములకుఁ బతిపరమశివుఁడే. అందుచే అతనికి "అన్న పతి" యనునామము సార్థకమాయెను.

13 వ. నామము:- వి. భా:- "నమోహరికేశాయ"

ఈనామమున బహిర్దశారమును జెప్పదొడగెను. సూక్ష్మభూతములు సూక్ష్మతన్మాత్రలు అను పదింటిని అంతర్దశారములందురు. స్థూలభూతములు స్థూలతన్మాత్రలు అనుపదింటిని బహిర్దశారములందురు ఈబహిర్దశారముచే విరాట్పురుషుడు చెప్పబడుచున్నాడు. అతఁడు హరికేశుఁడు హరిత్తులనగా మేఘములు; కేశములుగా (కేశస్థానీయములుగా) కలవాఁడు కావున మహాదేవునకు హరికేశనామము సార్థకమాయెను. "వ్యోమకేశో భవో భీమః" అను అమరసూక్తిలోని "వ్యోమకేశ" పదము పై విషయమునే ప్రకటించుచున్నది.

14వ. నామము:- వి. భా:— "నమఉపవీతినే"

ఉపవీతము, యజ్ఞసూత్రము అనునవి జందెమునకు నామములు. పరమశివునకు అడనాగు అకారముననున్న కుండలినీ శక్తియే ఉపవీతముగా నున్నది కావునఁ బరమశివుడు ఉపవీతినామకుఁడాయెను.

15. వ. నామము:- వి. భా:- "పుష్టానాంపతయేనమః"

పుష్టినొసగు వస్త్రాదులను బుష్టములందురు. అవన్నియును సోమ రూపుఁడైన శివునివలననే పెఱుగును. వానిని ఓషధులనియునందురు. "స్వధాహమహమౌషధమ్" అను గీతాసూక్తిలో అహంపదార్థమైన పరమాత్మ యొక్కరూపమే ఔషధమని చెప్పఁబడెను. వానికిఁ బరమశివుఁడు పతికావునఁ బుష్ట పతినామము శివునకుఁజెల్లును.

16. వ. నామము:- వి. భా:— "నమోభవస్య హేత్యై"

ఈమంత్రమున మన్వస్త్రముగూర్చిచెప్పెను. త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వా ఘ్రాణములనెడి జ్ఞానేంద్రియములును, వాక్పాణిపాదపాయూపస్థలనెడి కర్మేంద్రియములును, మనోబుద్ధిచిత్తాహం కారములనెడి అంతఃకరణ చతుష్టయమునుగూడి పదునాల్గుఅగును. వీనినే మన్వస్త్రమందురు. ఈమన్వస్త్రమే జీవులచేఁ బుణ్యపాపకర్మలనుజేయించి వానికి జననమరణరూపసంసారమును జేకూర్చును. ఈమన్వస్త్రము మహాదేవుని స్థూలరూపము. మహాదేవుఁడు జీవుల అంతఃకరణవృత్తిని సన్మార్గములకు మరల్చి, అవిద్యనుండియు, దత్కార్యము నుండియు వారిని నివారించును. అందుచే ఈమన్వస్త్రమే సంసారమును దొలఁగించునస్త్రము అది శివస్వరూపము. కావున శివునకు భవహేతినామము సార్థకమాయెను.

17. వ. నామము:- వి. సూ. భా— "జగతాంపతయేనమః"

"గమ్ల్ = గతౌ" అను ధాతువునుండియేర్పడిన జగత్పదమునకు లోకములు జంగమములు అని యర్థము. అనగా బశుపక్షిమనుష్యకీటకాదులన్న మాట. వానివ్యవహారము పరమశివునివలననే, జరుగుచున్నది. కావునఅతఁడు జగత్తులకుఁ బతియై,తద్రూపుఁడైయుండెను. అందుచే జగత్పతినామకుడాయెను.

18. వ. నామము:- వి. సూ. భా:— "నమోరుద్రాయ"

ఈమంత్రమున హృదయపుండరీకమునే నాగదళముగాఁజెప్పెను. అదియే? పద్మకోశము పరమాత్మసర్వవ్యాపకుఁడు. అతఁడు ప్రాణుల హృత్పుండరీకమునఁగలడు; అనుటకు

"పద్మకోశప్రతీకాశగ్ం హృదయంచాప్యధోముఖం।
అధోనిష్ట్యావితస్త్యాంతే నాభ్యాముపరితిష్ఠతి।
...........తస్యమధ్యేమహానగ్నిః"

అను శ్రుతియే ప్రమాణము. ప్రాణులహృదయము పద్మకోశమువలె నాభికి మీఁదుగాగలదు దాని మధ్యను మహాగ్నిస్వరూపుడుగాఁ బరమాత్మకలడు.' అని పైశ్రుతివలనఁ దెలియుచున్నది. అప్పరమాగ్నిస్వరూపుఁడే శివుఁడు. ఆతనిని ధ్యానయోగాదిమార్గములలో జ్ఞానులుచూచుచున్నారు. అరుద్రుఁడే హృదయ కోశమునఁగలడని తెలియుచున్నది. రుద్రుఁడనగా అగ్ని.

19 వ. నామము:— వి. భా:— "నమ ఆతతావినే"

అప్పరమశివుడు ఆతతమైన అనగా విస్తారితమైన ధనుస్సుతో అవతి = రక్షించుచున్నాడు. కాన ఆతనికి "ఆతతావి" నామమేర్పడెను.

20 వ. నామము:- వి. సూ. భా:- "క్షేత్రాణాంపతయేనమః"

క్షేత్రములనగా సర్వప్రాణిశరీరములు. వానికి మహాదేవుఁడు పతియై సమష్టిరూపమునగలడు. కాన ఆతనికి క్షేత్రపతియను నామమేర్పడెను.

21 వ నామము:- వి సూ భా:— "నమస్సూతాయ"

ఈమంత్రమునషోడశదళములనుగూర్చి చెప్పతొడగెను. ఎట్లన? "శతంచైకాచహృదయస్యనాడ్యః" అను శ్రుతిలోఁజెప్పిన 101 నాడులలోఁ బదునారుముఖ్యమైనవి. అవియేషోడశదళములు. షోడశనాడీమయుఁడైసృష్టిలో నున్న శివునకు సూతుఁడనునామముకల్గెను.

22 వ. నామము:- వి. సూ. భా:— "నమోఽహన్త్యాయ"

దేహధారియై జీవులకు యావజ్జీవము సహాయుఁడుగానుండుటచే శివునకు "అహన్త్య"నామమువేర్పడెను.

23 నామము:- వి. సూ. భా:— "వనానాంపతయేనమః"

విషయములనగా ఇంద్రియవాసనలు. వానికే వనములని పేరు. వానియందాసక్తి కల్గుటకు మూలకారణములైన బుద్ధియును, మనస్సును, సూర్య చంద్రాంశములు. సూర్యచంద్రులు శివుని మూర్తులలోఁ బ్రధానులు. కాన శివుఁడు వనములకుఁ బతియును. వనస్వరూపుఁడునై యుండి, వనపతినామము సార్థకముచేసికొనెను.

24 నామము:- వి. సూ. భా:— "నమోరోహితాయ"

అనుదానితోనారంభమగు మంత్రమున వృత్తత్రయమును జెప్పఁదొడగెను భగవంతుని శక్తియైన ప్రకృతికామకలారూపయైయున్నట్లు "కామకళాంవిచక్షతే" అను సూక్తిచేఁ దెలియుచున్నది. ఆమెరూపమును ధ్యానించునపుడు వృత్తత్రయమును ధ్యానించినట్లే ఎట్లన? బింద్వాదిమన్వస్త్రాంతమైన చక్రమేశక్తికి, ముఖము. "నమోహిరణ్యబాహవే" అనునది మొదలు "జగతాంపతయేనమః" అను వరకునుగల 17 నామములందును ముఖము మహిమ పేర్కొనఁబడెను. నాగదళకోశదళములు శక్తియొక్కకుచములు వానిమహిమ "నమోరుద్రాయ" అనునది మొదలు "వనానాంపతయేనమః" అను వరకునుగల అరునామము లందును బేర్కొనఁబడెను. భూపురమే హార్దకళ అనగా హృదయగ్రంథికిఁ జెందినది. ఆభూపురమహిమ "నమోమంత్రిణే" అనునది మొదలు "కక్షాణాం పతయేనమః" అనువరకుఁగల మూఁడునామములందును బేర్కొనఁబడెను. ఈయవయవత్రయమే వృత్తత్రయమనికొందఱి మంత్రము శక్తిసహితుఁడై రుద్రుఁడు ఈవృత్తత్రయమున రజోగుణవిష్టుడుగానుండుటచే రక్తవర్ణుఁడై "రోహిత" నామధారియాయెను.

25 వ నామము:- వి. భా:— "స్థపతయేనమః"

మహాదేవుఁడు స్థిరుఁడు కావున ఆతనికి స్థపతినామమేర్పడెను.

26 వ నామము:- వి. భాష్యము:— "వృక్షాణాంపతయేనమః"

జీవుల దేహాదులనే వృక్షములందురు. వానికిఁ బరమశివుఁడే ఆధారము

కావున అతనికి వృక్షపతినామమేర్పడెను.

27. వ. నామము:- వి. భా:— "నమోమంత్రిణే"

ఈమంత్రమున "భూపురము"గూర్చిచెప్పెను. పరమశివుడు జగత్సృష్టియనుకార్యమున సహాయుడు కావున ఆతనికి "మంత్రి"యను నామమేర్పడెను.

28. వ. నామము:- వి. భా:— "నమోవాణిజాయ"

వణిక్కులనగా ఇంద్రియములు. వానికిఁ బతియగుటచే, వాణిజుఁడను నామము శివునకేర్పడెను. "వణ = వ్యవహారే, "స్తుతౌచ" అను ధాతువు నుండియేర్పడిన వణిక్ఛబ్దమునకు ఇంద్రియవ్యాపారములందు వ్యవహరించు కారణమున ఇంద్రియములని యర్థమువచ్చెను.

29. వ. నామము:- వి. భా:— "కక్షాణాంపతయేనమః"

మున్ముందు వివరింపబడు దశవిధధ్వనులకు "కక్షలు" అనిపేరు. వానికి బతియైనకారణమున శివునకు "కక్షపతి"యనునామమేర్పడెను. "కష = హింసాయామ్" అనుధాతువునుండియేర్పడిన "కక్ష"పదమునకు లోహఘర్షణరూపహింసచేనేర్పడినకారణమునను, ఇంద్రియఘర్షణచే నేర్పడిన కారణమునను ధ్వనులనియర్థము వచ్చెను.

30. వ. నామము:- వి. భా:— "నమోభువన్తయే"

"నమఃకృత్స్నవీతాయ", "నమఉచ్చైర్ఘోషాయ" బిందుచక్రము, త్రికోణచక్రము, మున్నగుచక్రములతోఁగూడిన పరమాత్మయే జగత్కర్తృత్వము మున్నగువానిని వహించుచున్నాడు. అని పైమూడుమంత్రములందును జెప్పదొడంగెను. అంతేకాదు. పరమాత్మ శుద్ధసత్వవిశిష్టుడు. (పరిశుద్ధుఁడు.) పరమాత్మ స్వరూపముదేశకాలానవచ్ఛిన్నము. అనగా దేశకాలములను అతిక్రమించియున్న మహాజ్యోతిగానున్నది. అనువిషయములను "నమోభువన్తయే"

అనుదానితో నారంభించుమూడుమంత్రములందు జెప్పఁదొడగెను. "నమో భువన్తయే సమస్తభూమిని ఆవరించియుండు రుద్రునకు నమస్కారము.

31. వ. నామము:- వి. భా:— "నమోవారివస్కృతాయ"

కర్మలకు అనురూపమును, సత్ఫలమునగు ద్రవ్యమును "వరివము" అందురు. అట్టిద్రవ్యమును భక్తులకు జేకూర్చురుద్రునకు నమస్కారము.

32. వ. నామము:- వి. భా:— "ఔషధీనాంపతయేనమః"

సోమరూపుడై ఓషధులకుఁ బుష్టినొసగుచు, వానికి బతియైన రుద్రునకు నమస్కారము.

33. వ. నామము:- వి. భా:— "నమఉచ్చైర్ఘోషాయ"

ఇది ధర్మము, ఇది అధర్మము, అనుచు, గట్టిగాఘోషించునట్టియును, వేదస్వరూపుడునగు రుద్రునకు నమస్కారము.

34. వ. నామము:- వి. భా:— "నమఅక్రందయతే"

ధర్మాధర్మజ్ఞానశూన్యులై, వేదశాస్త్రవిరుద్ధకర్మలనాచరించువారికి,దుఃఖములనొదవించి ఏడిపించుకారణమున, శివునకు "అక్రందయతే" అను నామమేర్పడెను.

35. వ నామము:- వి. భా:— "పత్తీనాంపతయేనమః"

అభిమానవంతములైన ఇంద్రియాశ్వములను "పత్తు"లందురు. వానికి బతిపరమేశ్వరుడు. కాన అతనికి నమస్కారము.

36. నామము:- వి. భా.— "నమఃకృత్స్నవీతాయ"

జీవుఁడు, ఈశ్వరుఁడు, అనురూపములతోడను, జీవాత్మరూపముతోడను, సంపూర్ణముగా జగత్తులనెల్ల ఆవరించి, యుండుటచే బరమశివునకుఁ గృత్స్నవీతుడనునామము సార్థకమాయెను.

37 వ. నామము:- వి. భా:— "నమోధావతే"

ధావృధాతువునకు గతి, శుద్ధి అని రెండర్థములుగలవు. పరమాత్మ, తనచేసృష్టింపఁబడిన బ్రహ్మాండమునఁ దననుండి వేరైన ప్రకృతియొక్క దశరూపములతో (భూమి, నీరు, మున్నగువానితో) వ్యాపించియు, ప్రతిజీవి యొక్క మనోబుద్ధులను ప్రాణాయామప్రక్రియచేఁ బరిశుద్ధములఁ గావించి, అందుసుషుమ్నారూపమునయున్న తాను బరిశుద్ధుఁడగుచున్నాడు. కావున శివ స్వరూపపరమాత్మకు "ధావన్" అనునామమేర్పడెను.

38 వ. నామము:- వి. భా:— "సత్వానాంపతయేనమః"

సత్వపదార్థమైన ప్రకృతికి (శక్తికి) పతియైన పురుషుఁడు శివుఁడు. "శివశ్శక్త్యాయుక్తః" అను సూక్తిచే శక్తియుతుఁడైన శివుఁడే సర్వకార్యనిర్వహణ సమర్థుఁడని తెలియుచున్నది. సత్వములు అనగా జంతువులు అన్నియును జీవ రూపములు. వానిలో జీవాత్మశివుఁడే. కాన అతఁడు సత్వపతి అయెను.

విష్ణుసూరి భాష్యము :—

అయ్యా! ఈశ్వరుడుసత్ పదవాచ్యుడును, శాశ్వతుడునుగదా! అతనికి జీవత్వము ఎట్లుసిద్ధించును? జీవత్వమున్నపుడు ఈశ్వరత్వము ఎట్లు సిద్ధించును? అతడు ఏకశబ్దవాచ్యుడు. అనగా కేవలుడుకదా! జీవత్వము, ఈశ్వరత్వమును తుహినదహనములవలె విరుద్ధధర్మములుకదా! కావున ఒకదానికిఒకటి భిన్నమనుటయేన్యాయము అనవీలులేదు శ్రుతిస్మృతి యుక్తులు జీవేశ్వరులకు అభేదమునేచెప్పుచున్నవి. కావున జీవేశ్వరులు భిన్ను లనుటను అంగీకరింపవీలులేదు. జీవేశ్వరులకు అభేదోపపత్తి అన్యథాసిద్ధించును.

"అరూపమస్పర్శమగంధవచ్చతత్" మున్నగు శ్రుతులు పరమాత్మను రూపస్పర్శగంధహీనునిగా చెప్పుచున్నవి.

"కామరూపాకారాది విధురుడు 'ఆత్మ" అనునదేకదా సర్వోపనిషత్తు లచే ప్రసిద్ధమైనది. మాయమాత్రము, సత్త్వరజస్తమోగుణాత్మికయై, స్పర్శ

యోగ్యమై చూడబడుచున్నది అందుచే మాయకును ఆత్మకును సంబంధమెట్లు ఘటితమగును. ఆత్మకు, మాయ, ప్రతిబింబము, కాన ప్రతిబింబద్వారకము మాయాత్మసంబంధమనుటయును గుదురదు. మాయామూర్త; అనగా ఆకారముకలది. ఆత్మ అమూర్తము. అనగా ఆకారములేనిది మూర్తమునకే ప్రతిబింబముకాని, అమూర్తమునకు ప్రతిబింబము, సంభవింపదుకదా! మూర్తి గలవస్తువునకు, సహజనిర్మలములైన జలాదులలో ప్రతిబింబము లభించును. అందు రేని నీరూపములైన జపారూపాదులకు, స్ఫటికము మున్నగువానిలో ప్రతిబింబములభించుచున్నట్లే దీనికిని ప్రతిబింబము లభించుననవీలులేదు జపాకుసుమాదులకు రూపముతోయుక్తి (కలయిక) కలదు జపాకుసుమాదులందు రక్తరూపము (ఎఱ్ఱదనము) కానవచ్చునట్లు ఆత్మవస్తువునకు నీరూపమును గానరాలేదుకదా! శబ్దమునకు ప్రతిశబ్దము (ప్రతిధ్వని) ప్రతిబింబముగానున్నది. అది వినబడుచున్నది అట్టిప్రతిబింబము, ఆత్మకున్నట్లు వినబడలేదు కదా! అయినచో "శ్రోతవ్యః" (ఆత్మవస్తువువినదగినది) మున్నగువానికి గతియేమి? అనరాదు. ఆత్మఅశబ్దము (శబ్దహీనము) అనుదానిచే బైవిషయము నిరాకృతమగును. "ఆత్మ" అనుశబ్దముమాత్రము చెవికి వినబడుచున్నది. అది అపరోక్షముగాజేయబడలేదు. అది ఆత్మవిషయకముకాదు. కాన అట్లు జరుగుచున్నది. నీరు మున్నగువానిలోరూపములేదన్నచో ఆకాశము ప్రతిఫలించునపుడు, జానుమాత్రమైన (పిక్కబంటి) నీటిలోగూడ అతి గంభిరముగానుండుటయను ప్రతీతి ఎట్లుఘటిల్లును? అనరాదు.

సూర్యుడు మున్నగువారికాంతితో ప్రజ్వలించినపుడే ఆకాశముయొక్క ప్రతిబింబము నీటిలోగానవచ్చును. అట్టి ప్రతిబింబము ప్రకృతమైన పరమాత్మ విషయమునగోచరింపలేదు. అందుచే ఆత్మప్రతిబింబవాదము యుక్తియుక్తము కాదు. అందు రేని అది సమంజసమే. సత్యమేకాని యిందున్న మేము కూడ సూర్యాదులకువలె ఆత్మజ్యోతికి ప్రతిబింబమును అంగీకరింపము. అంగీకరించినచో మీరు చెప్పినదోషము జనించునుగదా? సంభవించునుగదా? ఇక్షేమన? అగ్ని సర్వగతమైనను గోచరింపదు.

కట్టెలు మున్నగువానియందేగోచరించును, కట్టెలు మున్నగువాని లోగోచరించుదాహకత్వమే అగ్నియొక్క ప్రతిబింబము. అటులనే లోక ప్రవృత్తిలోగోచరించువ్యాపారమే చిదాత్మయొక్క ప్రతిబింబము. బ్రహ్మము సర్వగతమైననుగోచరింపదు. అది చిదాత్మయైనవుడు అగ్నికాష్ఠాదులందువలె, లోకవృత్తిలో అభివ్యక్తమగును. ఘటము అకాశపూర్ణమయే ఉత్పన్నమగును. అటులనే చిదాత్మవృత్తియును అబానతోగూడియే నముత్పన్నమగుచున్నది. వ్యాపకత్వమునకు వ్యాఘాతముకల్గునను ప్రసంగమువలన పునఃప్రవేశము మాత్రము, దానికిలేదు.

"తత్సృష్ట్వాతదేవానుప్రావిశత్" మున్నగుమంత్రములందు, ఆత్మ ప్రవేశము అన్యథావ్యాఖ్యానింపబడుటయే దానికిగారణము. అయ్యో! జీవుడే ఈశ్వరుడైనచో జీవునిచే సర్వజ్ఞత్వముకాని, సత్యసంకల్పత్వాదికముకాని. అనుభవింపబడలేదే, అనవీలులేదు. సంస్కారములు పరోక్షములగుటచే సర్వజ్ఞత్వాదులయనుభవము తెలిసికొనబడలేదు. పొందబడలేదు. ఈసంస్కారములన్నియును బరోక్షములుకదా! నానాజాతీయములుకదా! ధర్మాధర్మములవలె వానిని అపరోక్షములుగా జేయశక్యముకాదు. ధర్మాధర్మములవలె సంస్కారములును, అతీంద్రియములగుటచే అపరోక్షములుగా జేయబడవు.

ఇకేమన? సాక్షియైన సర్వేశ్వరుడుకూడ ప్రకృతి ప్రకాశకుడుగా ఉన్నవాడై, ప్రకృతిచే బయల్పడినలింగశరీరము తనపై ఆరోపింపబడిన కారణమున వ్యావహారికజీవుడువలెనే (సామాన్యజీవుడువలెనే) అనీశుడువలె అసమర్థుడువలెఉన్నాడు. జాగ్రత్ + స్వప్న + సుషుప్తులని జీవునకు మూడవస్థలుకలవు. జాగ్రదవస్థలోనున్నజీవుడు శబ్దస్పర్శాది బాహ్యవిషయిక జ్ఞానముకలవాడై, సర్వజ్ఞుడువలెనుండును. అట్టిజాగ్రజ్జీవుడు తనపై స్వప్న సంబంధజీవత్వము అధ్యస్తముకాగానే అనీశత్వాదులువానిలోనేర్పడును. అటులనే సాక్షియైన ఈశ్వరుడు ప్రకృతి సంబంధలింగశరీరాధ్యాసముచే అనీశుడు వలెనుండును.

పరికింపగా సాక్షియైన పరమాత్మయొక్కడే అతడే ప్రత్యగాత్మ. అప్రత్యగాత్మకు జెందిన ఉపాధియును ఏకరూపమే. అది ప్రకృతిసంబంధముచే "జాతిగుణక్రియా" సంజ్ఞలకు జెంది చతుర్విధమగును. ప్రత్యగాత్మ ఉపాధికిజెందిన కార్యోపాదానకోటిలోనుండగా సంసారమున ప్రవేశముండదు అందుచే ఉపాధిగతముగా ప్రత్యగాత్మకుభేదము ఏర్పడినను అదికృత్రిమమగుటచే, తదభేదమునే మేము ఇష్టపడుదుము. కాన ప్రత్యగాత్మయైన పరమాత్మ ఒక్కడే. అతడే ప్రాజ్ఞుడైనఆత్మ. అతని ప్రతిబింబములు అవరణభేదముచే భిన్నములైయున్నవి. అట్లైనను బింబస్థానీయుడు సాక్షియైన పరమాత్మ మాత్రము సర్వగతుడుకాన భిన్నత్వమునుబొందడు. ఆవరణము ప్రకాశింపదు. కూటస్థుడునులేడు నన్ను నేను ఎఱుగను; అనెడి వృత్తి విశేషముకలదు; అని చెప్పితిమి. ఆవిధమైనవృత్తి కూటమునందు అభివ్యక్తమగు చైతన్యమే జీవుడని చెప్పదగియున్నాడు. ఆజీవుడే సర్వాత్మమైన సాక్షి చైతన్యమునందు ఆరోపింపబడుచున్నాడు ఈజీవభావమేకదా ఆ సాక్షి చైతన్యమునందుగల అభిమానవృత్తి. అదియే భ్రాంతిచేరజ్జుస్థానీయమై బంధింపబడుచున్నది. అట్టి అభిమానవృత్తిగల ప్రకృతిపురుషులే కామధేను వృషభస్థానీయులైన శివాపరమేశ్వరులు. వారు లౌకిక శకటాదులవలెనున్నారు. అకామధేనువైన శివయే

"అజామేకాంలోహిత శుక్లకృష్ణాం" అనుమంత్రమునజెప్పబడినది. అవృషభస్థానీయుడైన పరమేశ్వరుడే "చత్వారిశృంగాః——వృషభోరోరవీతి" అను మంత్రమున జెప్పబడినవాడు. లోకప్రసిద్ధమైన శకటము (బండి) అచేతనము. అది సహజముగా నడువలేదు. దానికి గతిశక్తిలేదు. అయినను రజ్జువుచే బంధింపబడి, చేతనములైన వృషభాదులచేగూర్చబడి నడుచుచున్నది. అటులనే జీవసమష్టిబుద్ధియనెడి శక్తిచేతను తదధీశ్వరుడైన పురుషునిచేతను బంధింపబడి జీవయాత్రసాగించునట్టియు. సహజముగా అచేతనమైన దేహమేకదా శకటముగా ఊహింపబడుచున్నది. అదియే లౌకిక వ్యవహారమునగల దేహశకటము. దానికిగూర్చబడిన ఈచైతన్యమేసాక్షి. జీవులయందుగల అసమష్టిబుద్ధియే మాయయని మున్ముందుచెప్పితిమి. అయ్యా అపుడు సుప్తిలోదొలగిన జీవభావముగలవాడే జీవుడగును. అపుడు అంతఃకరణలయముచే వానికి సార్వజ్ఞత్వముకల్గును. అని చెప్పవీలులేదు ఏమన?

"సుఖమహమస్వాప్సమ్" నేను సుఖముగానిద్రించితిని. అనెడి పరామర్శకలుగుటచే సుప్తిలో జాగ్రదాదివృత్తిత్రయముకలదని అంగీకరించుటచే పైవాదము పొసగదు. అయ్యా సుప్తిలో వృత్తిత్రయమున్నచో ఆ క్షమున సర్వజ్ఞత్వము ఏలపొందబడలేదు అనవీలులేదు. ఏమన? సుప్తిలో మిక్కిలి సూక్ష్మముగా అహంకారముకలదని పూర్వమేచెప్పియుంటిమికదా! సూక్ష్మమైన అహంకారములయము పొందుచు, సూక్ష్మతరముఅగుచున్నది. అప్పుడది "మహన్" (మహత్తు) అని చెప్పబడుచున్నది. ఆసూక్ష్మతరమైన అహంకారమే క్షీనమగుచు సూక్ష్మతమమగుచున్నది. అపుడది సమష్టిబుద్ధియనిచెప్పబడుచున్నది. ఈవిశిష్టరూపమువలన ఏమూడువృత్తులు విశేషణములై (అప్రధానములై) ఆనందమననుభవించుచున్నవో ఆమూడువృత్తులే (1) సుఖము (2) అహంకారావస్థ (3) అజ్ఞానాకారమని గౌడపాదాచార్యులవారి సూత్రముచే ఉపాధింపబడుచున్నవి. నిరూపింపబడుచున్నవి. సుషుప్త్యవస్థలో జెప్పబడిన సమష్టిబుద్ధినుండియే మఱల సూక్ష్మతరాధిరూపతను బొందకుండుట యను ఈవిదేహముక్తి కలుగుచున్నదనిచెప్పిరి.

అయ్యా! ప్రమాతఅని పూర్వము మీరు చెప్పిరే? అప్రమాతవృత్తి ప్రతిబింబమా? బింబస్థానీయుడైనసాక్షియా? అన, ప్రమాతమొదటిదైనవృత్తి ప్రతిబింబముకాదు. ప్రమాతపరిణామము (మార్పు) కలవాడగుటచే న్నవికారమైన సాక్షిత్వమువానికి ఉపపన్నముకాదు- ప్రమాతసాక్షియునుగాడు జ్ఞాతృత్వమునందుప్రమాతకు సత్యానంత్యములు ఉపపన్నములుకావు. సంయుక్తుడగుచునే (మాయాసహితుడగుచునే సాక్షిసర్వమును దెలిసికొనును. ఇది అప్రమాతకులేదు.

"అసంగోహ్యయంపురుషః" అను శ్రుతివలన ఇతర సంబంధములేనివాడే పురుషుడని తెలియుచున్నది. ఈవిషయమున జెప్పెడిదానిని గమనింపుడు. ఏమన? (1) ధర్మిరూపము (2) ధర్మరూపమని అంతఃకరణము

ద్వివిధమైయున్నది. వానిలో అహమాకారకమైన విశిష్టవృత్తియేధర్మి, తద వచ్చిన్నుడు అనగా దానినుండి విభజింపబడిన లేక వేరుచేయబడిన ప్రత్యగాత్మయేప్రమాత.

"నాన్యోఽస్తిజ్ఞాతా, శ్రోతా మంతా" ఈయాత్మకంటె అన్యుడు జ్ఞాత, శ్రోత, మంతలేడను శ్రుత్యన్తరమువలన నైవిషయము తెలియుచున్నది. అపుడు పూర్వోక్తమైన దోషములేదు. అది విశిష్టరూపమునుండే ఉపపన్నమగుచున్నది. ప్రకాశ్యప్రకాశకత్వసంబంధము అచటను అంగీకరింపబడుటవలన.

"అసంగో ఽయంపురుషః" అను శ్రుతిలో విరోధముకూడవాటిల్లదు. ఏమన? పురుషుడేకదా! సర్వప్రకాశకుడు, సకలమునువానిచేతనేకదా ప్రకాశ్యమగుచున్నది. అంతేకాదు. ఆతనికి "అధిష్ఠానాధ్యస్తత్వసంబంధము కూడకలదు అనగా పరమాత్మయే సర్వమునకును అధిష్ఠానము పరమాత్మయందే సమస్తమును అధ్యస్తమగుచున్నది.

"శుద్ధోఽప్యసౌ ప్రత్యయానుపశ్యః" అనుతన సూత్రములోపతంజలి అసంగుడైనపరమాత్మకును జ్ఞాతృత్వము (సకలముతెలిసికొనుట) కలదని చెప్పెను. విశిష్టరూపముచే ఆత్మకు జ్ఞాతృత్వముకలదనిచెప్పుటయే మామతమందలి విశేషము అనగా "శక్తిసహితపురుషుడు జ్ఞాతఅగుచున్నాడు" అనుటయే విశేషము మనస్సుబుద్ధిమున్నగు శబ్దములచే జెప్పదగు సామాన్యవృత్తులన్నియును ధర్మభూతములే. అట్టివి వందలకొలదికలవు. మనోబుద్ధ్యాదులైన సామాన్యవృత్తులచేతనే సాక్షియైన పరమాత్మ ఆకులీకృతుడై సంసారివలె అవభాసించుచున్నాడని అవివేకులు అనుచున్నారు.

అయ్యా! అంతఃకరణాతిరిక్తుడైన పరమాత్మ రవిగాజేయబడుటకు గారణమేమి? ప్రమాణావృత్తిచేతనే ప్రమాతతెలిసికొన్నచో, ప్రమాతయనగా ప్రత్యగాత్మయైనసాక్షిచైతన్యమునకుగలకృత్యమేమి? అన్నచో జెప్పుచున్నాను వినుడు. సాక్షిప్రమాతలకు అత్యంతభేదమునుమేము అంగీకరింపము. సాక్షి, ప్రమాత అనెడిపేర్లు పెట్టుటకు "అహమస్మి" నేను అయియున్నాను అను బుద్ధియేహేతువైయున్నది. అదియుక్తమేకదా! చిన్మాత్రమైన పూర్ణవస్తువును

ఆశ్రయించినట్టియు, జడప్రధానమున దానికే బీజశక్తియనిపేరు. ఆశక్తి మొదటమహత్తత్వమనెడి నామధేయమును స్వీకరించి, ఆవిర్భవించుచున్నది. పిమ్మట బాహ్యమైన అహంరూపముతోడను అటుతర్వాతను బాహ్యమైన మనస్సు మున్నగువానిరూపముతోడను ఆబీజశక్తి వృద్ధి నొందుచున్నది. ఇదియే బీజశక్తియొక్క ప్రక్రియ. పిమ్మట మనస్సుమున్నగు వాని సంకోచముచే "పూర్ణోఽస్మి" నేను బూర్ణుడను అను ప్రత్యయముకల్గును అదియే మహత్తత్వము అనబడును. దానికంటె విభిన్నమైనచైతన్యమే సాక్షిశబ్దవాచ్యమైన తత్త్వము. అట్టిసాక్షిచైతన్యముయొక్క సంకోచముచేగల్గిన "అహమ్" నేను అనెడి ప్రత్యయవిభిన్నమైన చైతన్యమే ప్రమాతృశబ్దముచే జెప్పబడుచున్నది. యథార్థముగా జెప్పవలెనన్నమహత్తత్త్వసాక్షిచైతన్యములు రెండును ఆయారూపములతో మిథ్యలగుటవలన, అట్టిమిథ్యాతత్త్వముతో గూడియుండని శుద్ధచైతన్యమే ప్రమేయమని ఇంతకుబూర్వమే చెప్పియుంటిమి

అయ్యా! స్వప్నమున మనోరాజ్యాదులుండును. వానిలో నొక ప్రతీతి గోచరించును. ఆప్రతీతిలో ఎందరో జీవులు దేవతలును గోచరింతురు. అందులకేమైన ప్రమాణవృత్తికలదా? లేదా? అయ్యా! ప్రయాణముకలదన్నచో ఏమి ప్రాప్తించును? ఎందువలననగా? స్వప్నాదులలోగల్గు శుభాశుభములను సూచించుటకు గారణము అన్యథాఉపపన్నముకాదు; అనుటయును ప్రమాణములేనందునబొసగదు. అట్లైనచో జీవునకువలె ఈశ్వరునకును బాహ్యవిషయసంబంధమును, తద్ద్వారాభోగమును సంభవించెడిని. లౌకిక భోగములు ఈశ్వరునకునుగలవని యంగీకరించినచో జీవేశ్వరులకు విశేషమేఉండదు. అపుడు

"అనన్యోఽభిచకాశీతి" పరమాత్మఏమియును, అనుభవించకయే ప్రకాశించెడిని; అను శ్రుతిలో విరోధమువాటిల్లును. కావున ఇచట ఒకవిషయము తెలిసికొనదగియున్నది ఏమన? పరమాత్మనిత్యశుద్ధ బుద్ధస్వభావుడు. ఆతడు సకల స్థూలసూక్ష్మప్రపంచములను ఉత్పాదించగలడు. ఉత్పాదించుచున్నాడు అట్టి ప్రపంచములభోగములను విక్షేపావరణశక్తులవలె పరమాత్మ అనుభ

వించుచున్నాడనుటకు ప్రమాణవృత్తిలేదు. ప్రమాతృరూపముతో బరమాత్మ స్థూలసూక్ష్మప్రపంచభోగములను అనుభవించును. కాని శుద్ధ బుద్ధచైతన్య రూపమున అనుభవింపడు. ప్రమాతృరూపముయొక్క స్వరూపమే అప్పర మాత్మ. "తత్త్వమసి"మున్నగుశ్రుతులను బరిశీలించినచో బ్రమాతకును, శుద్ధ చైతన్యమునకును భేదములేదన్నవిషయము స్పష్టమగును.

పరికింపగా బుద్ధిసత్త్వముపరలోకగమనాగమనకారణమైయున్నది. అవి భాజ్యుడైన పరమాత్మయందు ఆబుద్ధిసత్త్వము ప్రతిబింబమై ప్రకాశించును. జీవుడు స్వతస్సిద్ధముగా పరలోకగమనాగమనములకు అసమర్థుడై శయ నించును. ఆజీవుడు దూరదేశములకు వెళ్ళివచ్చుచుండును. పైనజెప్పినట్లు బుద్ధిప్రతిబింబముగల పరమాత్మకూడ అటులనే జీవుని అనుసరించి, వెళ్ళు చున్నట్లు వచ్చుచున్నట్లుతోచును. కాని పరమార్థతః పరమాత్మ మాత్రము అట్లు వెళ్ళివచ్చుచుండలేదు. సర్వగతుడైన పరమాత్మకు అట్లు వెళ్ళుటవచ్చుట సంభవింపదు. అతడు అంతటను ఆవరించియేయుండునుగదా! పైనజెప్పినట్లు అప్రమాణవృత్తియందే స్థూలసూక్ష్మప్రపంచభోగములకుజెందిననైరాశ్యము (నిష్కామముగానుండుట) సంభవించును. ప్రతిజీవుడును ఆత్మపరాయణుడై యుండునపుడు అవిద్యాతత్కార్యములనివృత్తి నిరాటంకముగా జరుగును. సందేహములేదు.

ఇట్లు విష్ణుసూరికృత రుద్రభాష్యమున ద్వితీయానువాకముసమాప్తము.

## -: తృతీయానువాకము :-

39 వ. నామము:- "నమస్సహమానాయ" ద్వితీయానువాకమునబింద్వాది చక్రప్రపంచమును బరమాత్మయందారోపించి, అసాక్షిచైతన్యమునకు సర్వ స్వరూపత్వముచెప్పెను. ఈయనువాకమున అసాక్షిచైతన్యమునే ప్రమాతృ రూపమునబేర్కొని సంసారియగుటను జెప్పదొడంగెను. బింద్వాదిచక్రము లను ఆరోపించుటచే సాక్షిచైతన్యము ప్రమాతృరూపముదాల్చి, లౌకిక దుఃఖా దికమును సహించెను, కాన మహాదేవునకు సహమాననామము ఏర్పడెను.

40 వ. నామము:- "నమోనివ్యాధినే"

సంశయవిపర్యాసాదివృత్తులను ప్రమాణవృత్తిచే మిక్కిలి ధ్యానించు వాడు, ఆలోచించువాడునగుటచే శివుడు "నివ్యాధి" నామకుడాయెను.

41 వ. నామము:- "అవ్యాధినీనాంపతయేనమః"

వివేకముచే గల్గుజ్ఞానమును సంపూర్ణముగా బాధుచేయు సంశయాది వృత్తులకు అవ్యాధిన్యులు, అని పేరు. అట్టిసంశయాదివృత్తులను సాక్షిరూపమున నున్న మహాదేవుడు లోకమున ప్రకాశింపజేయును. కావున అట్టిరుద్రునకు "అవ్యాధినీపతి" అను నామము ఏర్పడెను.

42 వ. నామము:- "నమఃకకుభాయ"

జడవర్గమును ప్రకాశింపజేయువాడుకావున పరమేశ్వరుడు, కకుభుడు శ్రేష్ఠుడాయెను. "బ్రహ్మసత్యం జగన్మిథ్యా" ఇతివేదాన్తడిండిమః" అను డిండిమగ్రంథమునందలి సూక్తిని పరిశీలించినచో జడస్వరూపమైన అజ్ఞాన ముతోనిండియుండుటచే జగత్తుజడమాయెను. దానిని ప్రకాశింజేయువాడగు టచే శివుడు శ్రేష్ఠుడైకకుభనామధారిఅయెను.

43 వ. నామము:- "నమోనిషంగిణే"

ప్రహారకర్మకు ఆశయము అనగా నిలయము, నిషంగము అదికలవాడు కాన శివుడు నిషంగినామకుడాయెను.

44 వ. నామము:- "స్తేనానాంపతయేనమః"

సకల జీవులందునుగలకామాదులేగూఢచోరులు అవే ఇందుస్తేనపద ముచే జెప్పబడుచున్నవి. అవి జీవులలోగూఢముగానుండి, చెడుబుద్ధులు పుట్టించి, వారిని బాధుచేయుచున్నవి. అట్టికామాదులనెడిస్తేనులను ప్రకాశింప జేయువాడు కావున శివుడు స్తేనపతినామకుడాయెను.

45 వ. నామము: "నమోనిషంగిణే"

సంగము అనగా సంబంధము. నితరాం = మిక్కిలి, సంగీ = లోక సంబంధముకలవాడు నిషంగియగును. పరమేశ్వరుడుకారణము. జగత్స మూహమువాని కార్యము అందుచే బరమేశ్వరునకు జగత్తులతో ఎడతెగని సంబంధము ఏర్పడెను. కావున అతనికి "నిషంగీ" అను నామము సార్థక మాయెను.

46 వ. నామము: "ఇషుధిమతేనమః"

ఇషుధి అనగా మాయ. అదియే ప్రకృతి. ఇషుధిమంతుడవగా మాయా వంతుడని యర్థము. ఇషువు = అంతటనువ్యాపించునదై, ధి = సమస్తమును ధరించునదిమాయ. అదియే సముద్రరూపమున అందఱకును గోచరించును అట్టిమాయకలవాడు పరమేశ్వరుడు. కావున అతనికి "ఇషుధిమాన్" అను నామమేర్పడెను.

47 వ. నామము:- "తస్కరాణాంపతయేనమః"

ప్రతిప్రాణియును కామక్రోధాదులను గల్గియేయుండును. వానికి చెందిన విషయములే సంస్కారములు. అవి అఖిలేంద్రియములకును చెంది యుండును. అట్టి సంస్కారములు ప్రత్యక్షములు, పరోక్షములు అని రెండు రకములుగానుండును. అవి పరోక్షములైనపుడు వానిని ఆశీక్షించుచు మానవుడు, స్మరించుచుండును. అందుచే ఆ సంస్కారములు మానవులమనోబుద్ధు లను అపహరించి, తప్పుదారిపట్టించును. అవి గుప్తముగానున్నపుడు గుప్త చోరులగును. వానిని మానవుల మనస్సులోవృద్ధిచేసి, పాలించువాడు పర మేశ్వరుడే. అందుచే అట్టి సంస్కారములను సద్విషయములకుచెందునట్లు చేయుమని భక్తులు పరమేశ్వరుని తస్కరపతీ! నమస్కారమనిప్రార్థింతురు.

48 వ. నామము:- "నమోవంచతే"

స్వప్నావస్థలో జాగ్రత్ప్రపంచమును మహోన్నతదశననుభవించునట్లు చేయువాడు భగవంతుడే. నిజమునకు, ఆయనుభవము యథార్థముకాదు అంతుచే బరమేశ్వరునకు "వంచన్" అను నామము సార్థకమగును

49. వ. నామము:- "పరివంచతేనమః"

స్వప్నావస్థలో వలెనే సుషుప్త్యవస్థయొక్క ఆరంభమునందును చరాచర ప్రపంచములను రెండింటిని అయథార్థమును, అశాశ్వతమునై ఉన్నస్థితిలో నున్నట్లునటింపజేయుచున్నాడు. కావున పరమేశ్వరునకు "పరివంచన్" అను నామము సార్థకమగును.

50 వ. నామము:- "స్థాయూనాంపతయేనమః"

సుషుప్తికాలమున అంతఃకరణమున సూక్ష్మావస్థారూపమునందుండు వర్ణ విశేషములను స్థాయువులుఅందురు. వానికి ప్రాజ్ఞరూపుడైన రుద్రుడు పతిగా నుండును. కావున మహాదేవుడు స్థాయుపతియాయెను.

51 వ. నామము:- "నమోనిచేరవే"

మనోరూపుడై, పరమేశ్వరుడు నిత్యము జీవులలో సంచరించును. కావున అతనికి"నిచేరువు" అను నామమువాటిల్లెను.

52 వ. నామము:- "నమఃపరిచరాయ"

పరమశివుడు అహంకారరూపమున అంతటను సంచరించువాడై యుండును. అందుచే అతనికి "పరిచరుడు" అను నామమేర్పడెను.

53 వ. నామము:- "అరణ్యానాంపతయేనమః"

సంసారము అరణ్యమువలె దుఃఖదాయకము అందలి విషయములన్ని యును అరణ్యములే వానిని పాలించుప్రభువుమహాదేవుడే కాన అతనికి "అరణ్యపతి" అను నామమువాటిల్లెను.

54 వ. నామము:- "నమస్సృకావిభ్యః"

సృకములు అనగా ఘుటికలు. అవియే జీవులలోగల దుర్వాసనలు. అవి

కలవారు స్వకావుల జీవులు జీవులలో హిరణ్యగర్భరూపమున బరమాత్మ కలడు. కావుననే పరమాత్మవలె గానవచ్చు జీవులకెల్ల భక్తులు నమస్సులు సమర్పించెదరు.

55 వ. నామము:- "నమోబిభూంనద్భ్యః"

పూర్వజన్మకృతకర్మఫలానుకూలముగా మహాదేవుడు ప్రతిప్రాణికిని సుఖమునువలె దుఃఖమును సైతముచేకూర్చును. మహాదేవుని శక్తియే జీవు లనుభవించు సుఖదుఃఖములందొందును అందుచే అపస్మారాదిరోగములు ప్రాణులను హింసించుచుండును. అవియే బిభూంసనములు. వానిరూపమున నున్న శివునకు ఆ నామము వాటిల్లెను. అందుచే అవి తొలగుటకై శివుడు నమస్కరింపబడుచుండెను.

56 వ. నామము:- "మష్ణతాంపతయేనమః

వివేకమును, జ్ఞానమును అపహరించువారిని, తద్రూపులను మష్ణన్తు లందురు. అట్టివారికి ప్రభువు మహాదేవుడు. వివేకమును జ్ఞానమును దొల గించునని కామక్రోధాదులు వానిని పూర్వజన్మకర్మఫలానుకూలముగా గల్గిచి మానవులను కష్టనష్టాలపాలుచేయువాడును, అట్టివారికి ప్రభువును పరమేశ్వరుడే కావున అట్టివానిని దొలగించుమని అతనికి భక్తులు నమస్కా రములను సమర్పించుచున్నారు.

57 వ. నామము:- "నమోఽసిమద్భ్యః"

కత్తిదారులవలె వీర్యవంతులైన వారెల్లరును సంహారకులే. శివాంశ సంపన్నులే కాన వారికి నమస్కారము సమర్పించవలెను.

58 వ. నామము:- నమోనక్తంచరభ్యః"

నక్తము అనగా రాత్రి. ఆ రాత్రి అర్థముగాగల "నక్తమ్" అను పద ముచే ఆపద్యసూచింపబడును. రాత్రియందు సంచరించు క్షణము, లవము మున్నగు కాలవిశేషములను నక్తంచరములు అందురు. కాలముకూడ శివ స్వరూపమే కాన మహాదేవుడు నక్తంచరుడాయెను.

59 వ. నామము:- "ప్రకృన్తానాంపతయేనమః"

కత్తిదారులవలె వీర్యవంతములై రాత్రియందు సంచరించు క్షణము, లవమున్నగు కాలవిశేషములు జీవుల ఆయుస్సును అచ్ఛాదించివానికి వినాశ మును జేకూర్చును. అవి పరమేశ్వరుని స్వరూపములే. కాన వానికిని, వానికి ప్రభువగు పరమశివునకును భక్తులు నమస్కారములు సమర్పించుచున్నారు.

60 వ. నామము:- "నమఉష్ణీషిణే"

ఉష్ణీషము = తలపాగ తలపాగవలె శిరస్సునందుండు కిరీటము శిరస్సునకు ఆవరకమైన కిరీటమువలెనుండు లింగశరీరమందు అభిమానముకలవాడు కావున శివునకు "ఉష్ణీషిన్" అను నామమేర్పడెను ఆతనికి నమస్కారము.

61 వ. నామము:- "నమోగిరిచరాయ"

యజ్ఞయాగాదులకుజెందిన కర్మమార్గము దురారోహము, అనగా అధిష్ఠింపశక్యముకానిది. అందువరమేశ్వరుడు అభినివేశముతో ప్రవర్తించును గిరివెద వాక్కులచే దెలియు కర్మమార్గమునదొలుత ఆరాధింపబడువాడును పరమశివుడే. ఆతడులేనియజ్ఞయాగాదులు నిష్ఫలములుకదా? అందుచే పరమ శివుడు గిరిచరనామకుడాయెను, ఆతనికి నమస్కారము.

62 వ. నామము:- "కులుంచానాంపతయేనమః"

దేవాదులస్థానములను అపహరించువారు కులుంచులు. వారికి ప్రభువు పరమశివుడు. కావున ఇంద్రాదులు తామేప్రభువులమను గర్వాహంకారాదులనువీడి కులుంచప్రభువైన పరమశివుని బూజించి నమస్కరించెదరు, అందుచే బరమశివుని మూలమున గష్టములను దొలగించుకొని సుఖముగాఉందురు.

63, 64. వ నామములు:- "నమఇషుమద్భ్యోధన్వావిభ్యశ్చ"

లోకమున జీవులకు లింగశరీరముతోగూడియుండుటచే సంసారిగా ఉండుట తటస్థించుచున్నది. వానివలన జీవులుభోగమును అనుభవించుచున్నారు. ఆయాలోకములకు ఏగుటకును, ఆయాలోకములనుండివచ్చుటకును సమర్థులగుచున్నారు; అనిచెప్పి ప్రసంగవశమున లింగశరీరప్రవర్తకమైన దేవతావిశేషమును ఉపదేశించుచున్నాడు. ఆలింగశరీరమున "వాక్పాణిపాదపాయూపస్థలు" అను కర్మేంద్రియములువేర్పడుచున్నవి. వానిలో

క్రమముగా వాక్కునకు అగ్ని అధిదేవత. పాణులకు (చేతులకు) ఇంద్రుడు అధిదేవత పాదములకు ఉపేంద్రుడు అధిదేవత. పాయువునకు మృత్యువు అధిదేవత. ఉపస్థకు ప్రజాపతి అధిదేవతయుఅగుచున్నారు. వానిలో దొల్త వాగింద్రియాధిదేవతనుగూర్చి, నమఇషుమద్భ్యః" అను మంత్రమున జెప్ప దొడగెను. ఇచట జీవునకువాక్కులే ఇషువులు. కోపప్రసాదములు ధనుస్థ్సానీయములు. రుశతీ అనువాక్కుకోపపూర్వికయైయుండును. అనగా గోపముతో నున్నపుడువచ్చువాక్కునే రుశతీవాక్కు అందురన్నమాట. దానికి విభిన్నముగా నుండువాక్కు ప్రసాదపూర్వికయైయుండును.

కోపప్రసాదధనుషో వాక్శరాఃమునయఃక్వచిత్।
శపన్తేచాను గృహ్ణన్తి తస్మాన్నైతాన్ప్రకోపయేత్"

అను ఆర్యోక్తిని బరిశీలించినచో మునీశ్వరులకు కోప ప్రసాదములే ధనుస్సులుగానుండుననియు, వాక్కులే వారిశరములనియు, అందుచేవారు శపించ గలరనియు, అనుగ్రహింపగలరనియును కావున వారికి కోపము పుట్టించ రాదనియును దెలియుచున్నది. అందుచే బైనజెప్పినశక్తులుగలమునులను అధిష్ఠించి, పరమశివుడుండును. కావున మునులు పరమేశ్వరస్వరూపులే. వారిని జనులు నమస్కరింతురని తెలియుచున్నది. రుద్రాంశసంపన్నులైన మునులు సంఘమున ఉత్కృష్టులైయున్నారు. అంతేకాదు. ఇట్టిశక్తులుకల జీవులలో బరమేశ్వరుడుండును అనియు, జీవబాహుళ్యము పరమేశ్వర స్వరూపమేయనియు దెలియుచున్నది. వాగింద్రియమునకు అధిదేవత అగ్ని అయ్యగ్ని శివస్వరూపుడు. కావున వాక్ఛక్తి సంపన్నులు శివాంశసంపన్నులనియును, అగ్నిబీజముగలవస్తువులన్నింటిలోను శివాంశయుండుననియును దెలియుచున్నది. ఇట్లు వాగధిదేవత కలమంత్రముచెప్పబడెను.

65 వ. నామము:- "నమ ఆతన్వానేభ్యః"

సకలప్రాణులకును విచిత్ర శిల్పములను జేకూర్చుచు, ఇంద్ర రూపమున వానికి అధిష్ఠాతగానుండుటచే, మహాశివునకు "ఆతన్వానుడు" అను నామము ఏర్పడెనని తెలియుచున్నది.

66 వ. నామము: "ప్రతిదధానేభ్యశ్చవోనమః"

జీవులకవసరమగు భోగ్యవస్తువులను ధరించుకారణమున కరములకు "పాణులు" అను నామమేర్పడెను, అట్టిచేతులకు అధిష్ఠాతయైన ఇంద్రుడు రుద్రరూపుడు. రుద్రాంశవలె ఇంద్రాంశయును, జీవులందుగలదు. కావున రుద్రునకు, రుద్రేంద్రాంశసంపన్నులకును భక్తులు నమస్కరించుచున్నారు. పై మంత్రమున వాగింద్రియాధిదేవత అగ్నియని చెప్పి, ఈమంత్రమున హస్తేంద్రియమునకు అధిదేవత ఇంద్రుడనిచెప్పెను.

67 వ. నామము:- "నమ ఆయచ్ఛద్భ్యః"

పాదేంద్రియమునకు దేవతయైన ఉపేంద్రుడు జీవస్వరూపుడై పాదములను ముడుచుచుండును. అయ్యుపేంద్రుడును మహాదేవునిరూపమే. కావున ఆతనికిని, రుద్రాంశులైన జీవులకునునమస్కారము.

68 వ. నామము:- "విసృజద్భ్యశ్చవోనమః"

పాదేంద్రియదేవతయైన ఉపేంద్రుడు జీవరూపుడైపాదములను ప్రసరింపజేయుచున్నాడు. కాన ఉపేంద్రరూపుడైన మహాదేవునకును, ఆతని యంశగల జీవులకును నమస్కారము.

69 వ నామము:- "నమోఽస్యద్భ్యః"

పరమేశ్వరుడు ఉపస్థేంద్రియమునకు అధిదేవతయైన ప్రజాపతియై జీవోత్పత్తిచేయుటకు రేతస్సును విమ్ముచున్నాడు. కావున "అస్యన్నామకుడా"యెను.

70 వ. నామము:- "నమో విధ్యద్భ్యః"

మహాదేవుడు ప్రజాపతిరూపమున ఉపస్థేంద్రియమునకు అధిదేవతయై "యస్థాముశంతః ప్రహరామశేఫమ్" అను శ్రుతిలో జెప్పినట్లు జీవులను వేధించెను. రాక్షసమాతయగు దితియొక్క గర్భముఇట్లే ఖండింపబడెను. కావున అతనికి "విధ్యత్" అను నామమేర్పడెను.

71 వ. నామము:- "నమ ఆసీనేభ్యః"

పీఠివిధ్యైననుగూర్చుండుటకు ముఖ్యసాధనము పాయుస్థానమే. అట్టి పాయ్వింద్రియమునకు అధిదేవతమృత్యువు. అందు భగవంతుని విభూతికలదు కావున మృత్యువునకు, మృత్యురూపములకును నమస్కారము సమర్పింపబడెను.

72 వ. నామము:- "శయానేభ్యశ్చవోనమః"

జీవులుకూర్చుండుటకును శయనించుటకును "పాయువు" అనునింద్రియమే ఆధారము. దానికధిదేవతయైన మృత్యువులో భగవంతుని విభూతి కలదు. కావున శయానుడైన శివుని నమస్కరింతురు.

73, 74. వ. నామములు:- "నమస్స్వపద్భ్యోజాగ్రద్భ్యశ్చ"

చక్షుర్మే దేవస్సవితా; సూర్యో మే చక్షుషి శ్రితః; చక్షుర్హృదయే "మున్నగు పారసంజ్ఞానమంత్రములచే, నేత్రములకధిదేవత సూర్యుడనియు, నేత్రములకుజెందిన "స్వాపనము (నిద్ర), జాగరణము;" అను కృత్యములు, అనగా ఉన్మేషనిమేషములు సూర్యుని కృత్యములనియు, సూర్యుడే శివుడు కాన అవి శివుని కృత్యములనియును దెలియుచున్నది. కావున సూర్యరూపుడగు శివునకును, అతనియంశగల జీవులకును నమస్కరించవలెను.

75, 76. నామములు:- "నమస్తిష్ఠద్భ్యోధావద్భ్యశ్చ"

"దిశోమేశ్రోత్రేస్థితాః" అను సంజ్ఞానశ్రుతిచే కర్ణములకు దిక్కులు అధిదేవతలని తెలియుచున్నది. అందుచే చెవులు స్వాధిష్ఠానములగు దిక్కులందుండియే భగవన్మహిమను వినుచున్నవి. దూరముగానున్న శబ్దములను సైతముదూరముగానేవినుచున్నవి. ఆ దిక్కులు శివాంశలే శివుడు జీవుల కర్ణములందు దిగంశములను ప్రవేశపెట్టివినుచున్నాడు. కాన ఒకచోట స్థిరముగానున్నజీవులకు శివనామములైన "తిష్ఠన్తులు, ధావన్తులు" అను నామములు చెల్లుచున్నవి. అందుచే జీవరూపశివుని నమస్కరించుచున్నారు.

77, 78, నామములు:- "సభాభ్యస్సభాపతిభ్యశ్చవోనమః"

ఇందు త్వగింద్రియమునకువాయువు అధిష్ఠానదేవతయని చెప్పబడుచున్నది. పరికింపగా ఈదేహము సభారూపమునరాజుగాగలదు దానికి మనస్సుమంత్రిగానుండెను. ఇంద్రియములే పరివారజనము. ఈదేహమున అహంకారరూపుడైన రాజుహృదయసింహాసనమును అధిష్ఠించియుండి శబ్దాది విషయములను అనుభవించుచు బుద్ధియునెడి నర్తకిచేయునాట్యగీతాదులను వీక్షించువానివలె జూడబడుచున్నాడు. అందుచే సభారూపమైన దేహమునకు త్వగింద్రియము (చర్మకవచము) ఆవరణముగానుండి, రక్షించుచున్నది. అందుచే దేహము సభగా అహంకారము సభాపతిగా భావింపబడిచెప్పబడుచున్నవి. అందువలన దేహాధిష్ఠానదైవమగు వాయుదేవతయొక్కరూపములైన మీకు నమస్కారమని ఇందు జెప్పబడెను.

79, 80. నామములు:- "నమో అశ్వేభ్యో అశ్వపతిభ్యశ్చ"

ఇందు రసనేంద్రియమునకు (నాలుకకు) అధిదేవతరసము. (జలము) అదియును రుద్రరూపమే. జలాధిదేవతయైన రసనేంద్రియము అశ్వము వంటిది. సకలజ్ఞానేంద్రియములలో ఇది అశ్వాదులవలె నిగ్రహింపశక్యము కానిది. జిహ్వాచాపల్యములేని ప్రాణియుండదు. "జితం సర్వంజితేరసే"

రసమును అనగా రుచిని స్వీకరించెడి నాలుకను జయించినచో సర్వమును జయింపబడినట్లేయని పెద్దలు చెప్పుదురు. రసనేంద్రియము అశ్వుడును,అశ్వపతి యనగు రుద్రునియొక్కస్వరూపమే. నియన్తృనియమ్యములకు అనగా నియమించువానికి, నియమింపబడువానికిని భేదములేదని చెప్పుదురు. అటులనే దేవతకును, తదధిష్ఠానమైన ఇంద్రియమునకును భేదములేదు. కావున రుచి నాస్వాదించుటకు మనసుతోగూడి అంతటకును బరువులెత్తు నాలుకయనెడి అశ్వమును, తత్పతియును రుద్రరూపములే. కానవానికి నమస్కారములు సమర్పించబడినవి.

81, 82. నామములు:- "నమఅవ్యాధినీభ్యోవివిధ్యన్తీభ్యశ్చ"

ఇందు మొదట ఘ్రాణేంద్రియదేవతను గూర్చిచెప్పెను. ఘ్రాణేంద్రియమునకు అధిదేవత ప్రజాపతి. అతడును శివాంశసంపన్నుడే. అతనిపూజకుపకరించువస్తువులు కస్తూరిమున్నగుపదార్థములు. వానియందు శివుని రూపాంతరుడైన ప్రజాపతియొక్కశక్తికలదు. వానిని అనగా కస్తూరిమున్నగు వానిని కరపృష్ఠాదినుంచి ఘర్షణచేసినచో వాని వాసన ఘ్రాణేంద్రియముచే స్వీకరింపబడును. కస్తూరిమున్నగునవి చేతులతో సంపూర్ణముగా బహువిధముల ఘర్షణచేయబడిపీడింపబడును. కావున వానికి అవ్యాధినులు వివ్యాధినులు అనునామములు ఏర్పడెను. అవన్నియును శివపూజావస్తువులే కావున నమస్కరింపబడుచున్నవి.

83, 84. నామములు:- "నమఉగణాభ్యఃతృగంహతీభ్యః"

మనోబుద్ధి చిత్తాహంకారములనెడి అంతఃకరణవృత్తులలో మొదట బుద్ధి దేవతనుగూర్చి ఈనామములందు జెప్పెను. "నిశ్చయత్మికాబుద్ధిః" అను సూక్తిచే బుద్ధివృత్తులు నిశ్చయరూపులని తెలియుచున్నది. అవి సంశయాది దోషములకు శత్రువులగుటచే ఉత్కృష్టములును తీవ్రములునగు రుద్రమూర్తులైయున్నవి. ఆ బుద్ధివృత్తులకే "ఉగణాతృంహతీ" అను నామములు చెల్లియున్నవి. అట్టిబుద్ధివృత్తులను జీవులు నమస్కరింతురు.

85, 86. వ. నామములు:- "నమోగృత్సేభ్యోగృత్సపతిభ్యః"

ఇందు మనోదేవతనుగూర్చిచెప్పెను. నానావిధ విషయకాముకుడై, వానినిగూర్చి మాటాడువానిని గృత్సుడుఅందురు. దేవతారూపరుద్రమూర్తులు సైకము గృత్సులగాజెప్పబడుచున్నవి. అట్టి గృత్సులకును గృత్సపతులకును నమస్కారము.

87, 88. వ. నామములు:- నమోవ్రాతేభ్యోవ్రాతపతిభ్యశ్చ"

ఇందు అహంకారదేవతనుగూర్చిచెప్పెను. జీవుల జీవనమునకుమూలా ధారమైన వృత్తుల సమూహమేవ్రాతము. అది అహంకారాధీనముకదా! అట్టి వ్రాతమునందును వ్రాతపతులందును శివశక్తులుకలవు. కావున వానిని నమస్కరించుచున్నారు.

89, 90. వ. నామములు:- "నమోగణేభ్యోగణపతిభ్యశ్చ"

జీవుల చిత్తము అను సంధానరూపము, శమము దమమమున్నగునవి ఆచిత్తమునకుజెందిన వృత్తులు. అవి గణశబ్దముచేజెప్పబడుచున్నవి. అవి జీవ రూపుడగు శివునకుజెందినవి. కావున ఆగణరూపవృత్తులును, వానికధిపతు లైన జీవులును నమస్కరింపబడుచున్నారు.

91, 92. వ. నామములు:- "నమోవిరూపేభ్యోవిశ్వరూపేభ్యశ్చ"

పై మంత్రములందు ఇంద్రియములు, అంతఃకరణధర్మములైన వృత్తులు కలవనియు, ఆయింద్రియదేవతలు సమభావముకలవాగనియును జెప్పి ఈమంత్రమునందు ఆయంతఃకరణమునకు ధర్మియై తాదృశమహిమకల క్షేత్రజ్ఞుడేదేవత అను నాశయమునుజెప్పెను.

శుద్ధమైన అసన్నచైతన్యమువికమే అయినను ఆయాయంతఃకరణములతోగూడి యున్నకారణమున సాక్షిగాజెప్పదగియున్నాడు ఆ చైతన్యమే అంతఃకరణ

మున ప్రతిబింబించుటచే క్షేత్రజ్ఞశబ్దముచే వ్యవహరింపబడుచున్నది. సాక్షి యనిచెప్పబడుచైతన్యము ఆకాశాదులవలె ఒక్కటేయైనను అనేక జీవులయంతః కరణమున ప్రతిబింబించుటచే, ఉపాధులు వివిధములగుటచే అనేకవిధము లుగా నున్నట్లుగోచరించును. అట్టి చైతన్యమే క్షేత్రజ్ఞుడగుటచే వానికిని వైవిధ్యమేర్పడినది. పరమార్థదృష్టితో జూచినచో వివిధములుగానున్న క్షేత్ర జ్ఞులు రూపరహితులే యగుచున్నారు. వ్యవహారదృష్టితో జూచినచో విశ్వరూపు లైన క్షేత్రజ్ఞులు జడతాదాత్మ్యమునొందుటచే జడరూపులగుచున్నారు. పై రీతిని విరూపులును, విశ్వరూపులునగుక్షేత్రజ్ఞులు శివస్వరూపులే కాన నమస్క రింపబడుచున్నారు.

93. నామము:- "నమోమహద్భ్యః"

అచింత్యప్రభావుడగుటచే సాక్షియైన పరమాత్మ మహోపాధితాదాత్మ్య ముచే మహాన్ అను నామమున బిలువబడుచు, నమస్కరింపబడుచున్నాడు.

94 నామము:- "నమఃక్షుల్లకేభ్యః"

అచిత్యప్రభావుడై సాక్షియైన పరమాత్మ నీచోపాధులలోనున్నపుడు క్షుల్లకుడగును. కావున క్షుల్లకనామమున బరమేశ్వరుడుస్తుతింపబడుచున్నాడు.

95, 96. నామము:- "నమోరథిభ్యోఽరథేభ్యశ్చ"

పరిశీలించినచో బరమశివుడు సాక్షిమాత్రుడేకాడు. నియన్తయు, నియమ్య రూపుడునై విస్మయముకల్గించువాడువలెనున్నాడని తెలియుచున్నది. ఈభౌతిక దేహములన్నియును రథములేయని శ్రుతియందు జెప్పబడినది. అట్టి రథము లను అధిష్ఠించువారే రథులనగా క్షేత్రజ్ఞులని చెప్పబడుచున్నది. "ఆత్మానం రథినంవిద్ధి" ఆత్మను రథిగా రథముకల వానిగా నెఱుగుము; అను కఠోపని షత్తునందలి శ్రుతియే అందులకుప్రమాణము. అరంభణశబ్దాదుల వలన ఆత్మ రథికుడు కంటె భిన్నుడు కాకుండుటయు నిశ్చయమేనని తెలియుచున్నది. కావున భగవంతుడైన రుద్రుడు సర్వాత్మయై క్షేత్రక్షేత్రజ్ఞ స్వరూపుడై యున్నట్లు తెలియుచున్నది.

97, 98. వ. నామములు:- "నమోరథేభ్యోరథపతిభ్యశ్చ"

పైమంత్రములందు బరమేశ్వరునకు జీవరూపత్వమును జెప్పి సాక్షి చైతన్యమైన ఆతనికే పరమేశ్వరరూపత్వముకలదని ఇందు జెప్పఁబొడగెను.

దేహరూపరథములన్నియును పరమశివుని శక్తియొక్క కార్యములు. కావున దేహరూపరథములు శక్తిరూపములు. దేహరూపరథములపతులుసాక్షి చైతన్యముయొక్కరూపములు. ఉపాధులుపెక్కులగుటచే తద్గతములైన రూపములును బెక్కులే యనువిషయము నామములందలి బహువచనముచే వ్యక్తమగును.

ఇచట ఈ విషయము శంకింపబడుచున్నది పైమంత్రములందు జెప్పిన ఇంద్రియదేవతలు ఆయాలోకవాసులైనను సిద్ధివశమువలన ఇచటనుగూడ నివసించుచున్నారు. కాని వారు నవ్యులయే జనింపలేదుగదా? అధిష్ఠానమైన సాక్షిచైతన్యమునకువారు సమకాలీనులా? లేక అధిష్ఠానానుసారమువలన ఆగంతుకులైనను అపాయముకలవారై అవిద్యాపరిణామవిశేషులైయున్నారా? అనగా అవిద్యాప్రభావముచే విశేషపరిమాణమునందినవారా? అనియా మీశంక అంతమాత్రమున ఏమిప్రాప్తించినది?

సిద్ధివశముచే బ్రాప్తించినవారు ప్రథమపక్షమే యుక్తముగానున్నది. ఎందువలనందురా? పరికింపుడు. దేవతాత్వమొకజాతి. అట్టిజాతివలననే సిద్ధి నందినదేవతలకు బహురూపములందుట ప్రసిద్ధము కావుననే ఇంద్రియము లందును సూక్ష్మరూపమున నుండుట సంభవించుచున్నది. అయ్యా! అట్లంటి వేని, ఒకానొకదేవత, నియతవిగ్రహ, కావలసియుండును. అపుడు ఆదేవత ఒకయజమానిచేయుయజ్ఞమున హవిర్భాగముగొనుటకేగునపుడు అదేసమయ మున యజ్ఞాన్తరమునకేగుట సంభవింపదు. నియతవిగ్రహులైన మనుష్యాదులు ఒకచోటునకు భోజనమునకేగునపుడు అదేసమయమున వేరొకచోటనకు

వీగలేరుకదా! అందుచే దేవత అనియతవిగ్రహయే యగుట అర్థమైయున్నది. లేకున్నచో ఆదేవతనానావిధయగుట అనుపపన్నమగును. అంతేకాదు. దేవతకు నియతవిగ్రహత్వముకలదన్నపక్షమున ఒకే ఒకరుద్రాదిదేవునకు చతుర్భుజత్వాది శరీరవిశిష్టుడైయున్నపుడు దశభుజత్వ పంచముఖత్వాది నానారూపుడైయుండుట ఉపపన్నముకాదు త్రినేత్రుడును ఏకముఖుడును చతుర్భుజుడునగు రుద్రమూర్తికంటె పంచముఖత్వాది విశిష్ట రుద్రమూర్తులు భిన్నములు; అని చెప్పితిరేని అప్పుడును బూర్వోక్తనానావిధత్వానుపపత్తి అట్లేయుండుననుటదోషముకాదు. ఇట్లు దేవతలకు వైవిధ్యము సిద్ధివశముచే సిద్ధించినట్లేయగును. అయ్యా! యోగిబహుశరీరులను నిర్మించునన్నపుడు ఆబహుకాయులు సమనస్కులా? నిర్మనస్కులా? ఏకమనస్కులా? అనేకమనస్కులా అంటిరేని ప్రవృత్త్యనుపపత్తిచే సమాధానముండదు. బహుకాయనిర్మాణము భగవంతునకుదప్పయోగుల ప్రవృత్తిలో అది ఉపపన్నముకాదు. కావున పైప్రశ్నకు సమాధానములేదు యోగినిర్మాణముతో సమనస్కులా? అను మొదటి పక్షమునందు నిర్మాతయైన యోగికంటె బహుకాయులు పృథక్కుగానుందురు; అను అభిప్రాయమువలెనే యోగికంటెవేరుగానుండు తద్విపరీతులు చిత్తయుక్తులు అగుదురా? కారా? అను శంకసంభవించును. నియన్తయైన యోగికంటె నియమ్యుడైన శరీరివేరుగానుండుటపొసగదు; అనునది అనుభవసిద్ధము; కాన యోగినిర్మితశరీరి, చిత్తయుక్తుడను మొదటివాదముపొసగదు.

యోగికంటె బహుకాయులు పృథక్కుగానుందురు. వారు చిత్తయుక్తులైయుందురు; అంటిరేనివారు నిర్మితదేహులేయగుదురు. కావున నిర్మాతయైన యోగియొక్క మనస్సుచే బహుకాయులుగావారు నియమింపబడరు. అందువలన యోగినిజమనోభిప్రాయానురోధులైన మనస్సులను బుట్టించునని తెలియుచున్నది. అనగా ప్రేక్షకులమనస్సులతో యోగిబహుకాయులను నిర్మించినాడను భావమును జనింపజేయునన్నమాట.

"నిర్మాణ చిత్తాన్యస్మితామాత్రాత్" యోగి సమాధిస్థితిలో దాను బహు కాయుడుగానున్నట్లు తనచిత్తమును అనుసంధించుటచే బహుచిత్తములు నిర్మింప బడుచున్నవి; అను పాతంజలి సూత్రమును బరిశీలించినచో అస్మితామాత్ర సమాధిని అనుసంధించుయోగికి ఇట్టిసిద్ధి సంభవించుచున్నది; అనిపతంజలిచే జెప్పబడినట్లు తెలియును.

అట్లు పతంజలి చెప్పుటవలన ఆయాలోకవాసులైన సూర్యాది దేవతలు సిద్ధివశముచే ఆయాజీవుల ఇంద్రియములను ఆవేశించుచున్నారనుటకు వీలు లేదు. అట్లుచెప్పుటతో ఒకయనుపపత్తికలదు; కావుననే ఆవిషయమును మేము అంగీకరింపము. అదియుక్తమేకదా? ఏమన? ఈజీవులు 84 లక్షలయోనులు కలవి. మఱల అవి ప్రత్యేకముగా అనన్తములై యున్నవికదా! ఆయా యింద్రి యములందున్నవి. అపస్వీయనిర్మితదేహాలు. అనగా ఆయాదేవతలచే నిర్మింప బడిన దేహములు కల్గియున్నవి, వానిని దమవిగా దేవతలు అనుసంధించుకొ నినచో దేవతలకు నానేశ్వరత్వము సిద్ధించును. పైవాదము మాకిష్టము; అం దురేమో అదిపొసగదు. కారణమేమన? శ్రుతులును స్మృతులును ఈశ్వరు డొక్కడేయని నిర్ణయించుటచే దేవతలకును నానేశ్వరత్వమునుదెల్పు మీ వాదము శ్రుతిస్మృతి విరుద్ధమగును. శ్రుతులు ఇట్లు చెప్పుచున్నవి. ఏమన? "ద్యావాభూమీ జనయన్‌దేవఏకః" సృష్టికి మూలదంపతులైన ద్యావాభూము లను జనింపజేసిన దేవుడొక్కడే. "నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాంయో విదధాతి కామాన్" దేవతలు పెక్కురున్నను నిత్యులలో నిత్యమైనవాడును, చేతనులలో జేతనుడైనవాడును అగు నీశ్వరుడొక్కడే. అతడే కామస్వరూపులైన జీవులను లోకములను నిర్మించినాడు. "ఏకస్సన్ బహుధావిచారః" ఈశ్వరుడొక్కడే యైనను బహువిధముల సంచరించుచు న్నాడు. "ఏక ఏవవాభూతాత్మా" బహుభూతముల కాత్మయైన ఈశ్వరుడొక్కడే కదా! "ఏకోదేవస్సర్వభూతేషుగూఢః" సర్వభూతములందును గూఢముగానున్న దేవుడొక్కడే. ఏకంసంతం బహుధాకల్పయంతి" సత్స్వరూపుడైన ఒక్కే

దేవుని బహుధాకల్పించుచున్నారు; మున్నగు శ్రుతులన్నియును దేవుడైన ఈశ్వరుడొక్కడేయని చెప్పుచున్నవి. "సర్వధర్మాన్పరిత్యజ్యమామేకంశరణం వ్రజ" ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జునతిష్ఠతి" సకలధర్మములను విడిచినన్నొక్కనినే శరణుబొందుము. సర్వప్రాణులహృదయమందునను అర్జున! ఈశ్వరుడొక్కడేయున్నాడు; అని స్మృతులుసైతము ఈశ్వరుడొక్కడేయని తెల్పుచున్నవికదా! ఇంకేమన? సూర్యాదులు కానవచ్చుచుండ ఒకనికి నేత్రములుండుట, ఒకడు అంధుడు అగుటయును బొసగదు; అనవీలులేదు. ఇంతేకాదు. యోగి, నిర్మాణదేహములను అనుసంధించిన మాత్రాన వ్యాకులచిత్తుడు కాడన్నమాటలేదు. ఈవిషయము కృష్ణాదులందునుగనబడుచున్నది. శ్రీకృష్ణుడు ఒక్కడేయైనను పదునారువేల సుందరులతోడిభోగమునకు బహురూపుడైనను అవ్యాకులుడుకాడన్నమాటలేదు. ఎందువలననగా బహురూపధారణమునగల ఉపాధులు, నశింపనందున వ్యాకులుడయేయున్నాడు. అట్లే యోగియును నిర్మాణదేహములను అను సంధించునపుడు వ్యాకులుడయే యుండును. పైదృష్టాంతములననుసరించి ఆయాయింద్రియస్థానములందున్న దేవతలకు ఎప్పుడును నిరాకులత్వము ఉండదన్నమాట. ఇంతేకాదు. ఆయాయింద్రియములందుండుదేవతలు ఆయాయంశలతోనుండు జీవులను కర్మలందు బ్రవర్తింపజేయునపుడు జీవులు పరాధీనులగుటచే అనగా ఆయాదేవతలయధీనమందుండుటచే స్వతస్సిద్ధముగానే కర్మలనుజేయలేరు. అందుచేవారికి గర్మకర్తృత్వముండదు. అందువలన ఆయాకర్మఫలభోగము జీవులకు ఉండునా? ఉండదా? జీవులను ఆయా కర్మలందు బ్రవర్తింపజేయుదేవతలే ప్రధాన కర్తలు. (ప్రధానముగా గర్మలనుజేయువారు.) కాన పైనజెప్పిన కర్మఫలభోగముదేవతలకును గలదన్న. కర్మఫలభోగములో దేవతలైనను వ్యాకులులుకాకతప్పదు. కావున మొదటి పక్షముకుదురదు.

రెండవపక్షము నాశ్రయించినచో దేవతలు జీవులవలె ప్రతిక్షణము నను ప్రతిదినమునను జన్మించుచున్నారా? అను శంకకల్గును. ప్రతిక్షణము జన్మించుచున్నారని చెప్పినపుడు, క్షణికవాదమననుసరించి మొదటిక్షణమున జన్మించినవారికి ద్వితీయక్షణమున ధ్వంసమేర్పడును. (నాశమేర్పడును.) అందుచే తృతీయ క్షణమున అన్యదేవతలకు ఉత్పత్తి జరుగును. అట్లు ప్రథమ దేవతలు నశించుటను, అన్యదేవతలు జన్మించుటను ఇష్టపడినచో ద్వితీయక్షణమున నశించినదేవతలకు జీవులను ఆయాకర్మలందు ప్రవర్తింపజేయుట (కరణప్రవృత్తి) జరుగదు. జీవులను గర్మలందు ప్రవర్తింపజేయుప్రథమదేవతలపుడు జన్మింపరుకదా! పూర్వదేవతలు నశింపకమునుపే అవ్యవధానముగానే ద్వితీయదేవతల యుత్పత్తి జరుగునందురేని అపుడు పరదేవతయందు ప్రథమదేవతకు ఆయా కర్మలందు ప్రవర్తింపజేయుటమున్నగు శక్తులుకూడ ఉత్పన్నములగునని చెప్పవలసివచ్చును. అపుడు గౌరవమను దోషము సంభవించును. అవ్యవధానోత్పత్తి ఫలముఖమగుటచే దోషములేదని చెప్పరాదు. ప్రతిక్షణమునను బూర్వదేవతలతోబాటు పరదేవతలు జనించుటచే దేవతాభేదము ఏర్పడును. అంతేకాదు. క్షణానన్త్యమువలె దేవతానన్త్యమేర్పడును. అనగా అనేక క్షణములవలె అనేకదేవతలు ఏర్పడుదురన్నమాట. దేవతానన్త్య కల్పనము, ఫలముఖమైనను అనన్తగౌరవదోషము పరిహరింపబడక అట్లేయుండునుగదా! పైన జెప్పిన త్రిదోషములుండుటచే రెండవపక్షముకూడ పొసగదన్నమాట. పూర్వము చెప్పిన వికల్పములలో మూడువపక్షముకూడ బొసగదన్నమాట. ఏమన? సంపూర్ణకర్మబంధముగల జీవులందు కర్మబంధములే కానవచ్చును. మోక్షదశలో ఆజీవులకు మోక్షమేకానవచ్చును. వానికిగల జీవత్వములో విశేషములేదు. కావున ఆపక్షము అంగీకరింపబడదన్నమాట.

'యావదధికారమవస్థితిరధికారిణామ్''

అను న్యాయమొకటికలదు. అధికారులకు అధికారమున్నంతకాలము. ఉనికి తప్పదు; అని ఆన్యాయమునకు అర్థము పైన్యాయముచే ఇంద్రియములకు అధి

కారులైన ఆయా దేవతలకు అధికారమున్నంతకాలము ఆయాయింద్రియము లందునికి తప్పదు అజీవులకు జీవదశపూర్తియగువరకును అజీవులయింద్రియములకు అధికారులైన దేవతలకు వారియందునికి ఉన్నప్పటికిని నిత్యముక్తులగుటచే ఆదేవతలకు జీవత్వములేదు అనుటకు వీలులేదు ఆయాయింద్రియము లందు అభిమానముగల దేవతలకు నిత్యముక్తులగుట సంభవింపదుగదా! ఇంద్రియాధిదేవతలకు లోకవ్యవహారముచే జీవత్వమున్నప్పటికిని పరమార్థతః ఇంద్రియాభిమానశూన్యులగుటచే ఆదేవతలు నిత్యముక్తులే అని చెప్పినప్పటికిని పైనజెప్పిన గౌరవదోషముతప్పదు ఏమన? సమస్తచేతనాచేతనములందును గల పరమాత్మ సమస్తమునకును అధికారి. ఆతడు నిత్యముక్తుడు. సర్వశక్తి సంపన్నుడు. ఆతడే ఆయాజీవకోట్లకు ప్రకాశకుడు. అతడుండగా బహుదేవతా కల్పనముచేయుటచే మీరు చెప్పిన విషయము గౌరవదోషగ్రస్తముకాక తప్పదు. కావున మీరుచేసినవాదము ఇంతతో ముగిసినదన్నమాట. మీరు చెప్పిన దేవతలందరును ఆగమాపాయములుకలవారు. అనగా క్రొత్తగావచ్చిన వారు; కొంతకాలమునకు నశించువారును. వారు అదృష్టుడైన పరమాత్మను అనుసరించుటచే పరమాత్మనుండివేరైన అవిద్యయొక్క పరిణామవిశేషరూపులే అని చెప్పవలసియున్నది. అట్లు చెప్పుటయే ఉత్తమము. అందుచేతనే కర్మాను రూపముగా జీవులను శాసించుప్రభువను మాయోపాధియును, నిత్యముక్తుడు నగు పరమాత్మయే ఆయాజీవుల ఇంద్రియములందు ఆయాదేవతలరూపమున గలడని చెప్పవలసియున్నది. పైనిర్ణయము ననుసరించికొన్ని జీవులందు అదృష్టదుర్విలాసముచే బధిరత్వము, అంధత్వము, మున్నగునవియును సంభవించుచున్నవని తెలిసికొనవలసియున్నది.

ఇట్లు నిర్ణయించుటచే పరబ్రహ్మాభిధానయును, అనిర్వాచ్యయునగు ఒకానొక దేవతకలదని యొప్పుకొనకతప్పదు. ఆమెయే అవిద్యయనునామమున ప్రపంచమున విజృంభించియున్నది. ఆమె జీవులలోన గలస్వాధిష్ఠానము మున్నగు పంచచక్రములకును పైనగల షట్చక్రమున సహస్రారమున సంచ

రించుచున్నది. ఆమెయే జీవులందుగల సకల కరణములను ఇంద్రియములను ప్రవర్తింపజేయుచున్నది. అనుగ్రహముయొక్క కలిమిలేములచే విద్యమాన స్వరూపయైయున్నది. ప్రకృతిలో విడువబడిన జీవులు ఏ విధముగా భావించిన ఆభావనను ఆనుసరించి అదియున్నది. ఆమె సమస్తజనులహృదయాంతర్బ హిర్మార్గములందును ఏకరూపయైచూడబడుచున్నది. ఇదియే మానిష్కర్ష.

99, 100. నామములు:- "నమస్సేనాభ్యస్సేనానిభ్యశ్చ"

ప్రపంచానుభవకాలమందలి స్థితినిజెప్పి, జీవన్ముక్తికాలమందలిస్థితిని జెప్పుటకు మొదలిడెను. ఆవిషయము "సేనాభ్యస్సేనానిభ్యశ్చ" అను శ్రుతి మొదలు ఈయనువాకాంతమువరకునుగల శ్రుతులందుగలదు. ఆవిషయ మును బరికింపుడు. "తద్విజ్ఞానార్థం సద్గురుమేవాభిగచ్ఛేత్, సమిత్పాణిః శ్రోత్రియంబ్రహ్మనిష్ఠమ్" బ్రహ్మవిజ్ఞానమార్జింపగోరువాడు సమిధలుచేత దాల్చినవాడై బ్రహ్మనిష్ఠుడును, శ్రోత్రియుడునగు సద్గురువు నాశ్రయింప వలెను; అని శ్రుతిఉపదేశించుచున్నది. కావున బ్రహ్మత్వమును దెలిసికొన గోరువాడు గురువునాశ్రయించిసేవింపవలెను. పిమ్మట నాతనివలన, తత్త్వ మస్యాది వాక్యోపదేశముఁబొందవలెను తరువాత బ్రహ్మసాక్షాత్కారమునకు బ్రయత్నింపవలెను. అట్లు ప్రయత్నించుయోగికిని తృతీయభూమికను జయింప నుపక్రమించునపుడు అసంభావనమున్నగుదోషవృత్తులు సంభ వించును. వానిదొలగింపప్రయత్నించునపుడు వానికి శత్రువులై వ్యతిరేకముగా గొన్నివృత్తులు సంభవించును. అవియేవివేకవృత్తులు. అవియే యీమంత్రమున సేనాపదముచేజెప్పబడుచున్నవి. ఈవిషయమునే భగవంతుడైన శ్రీశివుడు చెప్పెను. ఎట్లన? ఏమన?

"వివేకో భైరవఃశక్తిచక్రోపసంహారే విశ్వసంహారఇతి"

దీనియర్థమేమన? దృష్టములును దృశ్యములునగు వస్తువుల తరతమభావ రూపవిభేధమునకుజెందిన విమర్శయేవివేకము. అదియే "సర్వతోభరిత్వాత్

భైరవః = అంతటనువ్యాపించి, ఒప్పియున్నందున భైరవశబ్దముచే జెప్పబడుచున్నది "ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృథివి "అను దేవతలే మాయకు జెందినశక్తులు. ఆకాశాదులప్రభావముగల కామక్రోధలోభమోహమదమాత్సర్యాదులు వానికిజెందిన వృత్తులు. వాని సమూహమే శక్తిచక్రమనంబడును అదియే శక్తియొక్కసైన్యము. ఆసైన్యము నుపసంహరించుటలో పరబ్రహ్మతో నేకత్వముపొందుటయును ప్రత్యయము (విశ్వాసము) కల్గును. అందుచే కామక్రోధాదులకు బాధకలుగగా సర్వవిశ్వమునకును సంహారము జరుగును అదియేపైన జెప్పినబాధ. అసంప్రజ్ఞాతసమాధిలో సుషుప్తియందువలె దృశ్యమైన వస్తుజాతము స్ఫురింపదను విషయము విద్వాంసులకు అనుభవసిద్ధమైయున్నది. సుషుప్తిలో సంప్రజ్ఞాతసమాధివలన చిత్తలయము లేకుండటయనునది ఒక్కటే విశేషము చిత్తలయము ఇతరత్ర జరుగును; అను విషయము "లీయతేహిసుషుప్తౌ తన్నిగృహీతం నలీయతే" అను సూక్తిచే జెప్పబడెను. అసంప్రజ్ఞాతసమాధిలో సుషుప్తిలో చిత్తలయము జరుగును అది సంప్రజ్ఞాతసమాధిలో గ్రహింపబడును; కావున అణగారదు. అనగా చిత్తలయము జరుగదు; అని చెప్పబడెను. "శుద్ధంబ్రహ్మ" బ్రహ్మపదార్థము శుద్ధము; అను దాని ననుసరించి, పరబ్రహ్మవిషయకమైన వృత్తి కలదు. అపుడు స్వంపదార్థమైన జీవునకు ఇతరోపాధినివృత్తిజరుగును. కాని అట్టి స్వంపదార్థమైన జీవునకును ఒక ఉపాధియుండుటలో విశేషములేదు; అని అని చెప్పుదురేని వినుడు. అట్టి పరబ్రహ్మవిషయికవృత్తితో నున్నపుడు జీవునకు అఖండవస్తువైన బ్రహ్మపదార్థమునకు జెందిన వృత్తియొక్కటేకదా! ఉత్పన్నమగును "వృత్తులుసంభవించుచున్నవి" అని బహువచనము ఎట్లుచెప్పబడుచున్నది? అని అందురేని? అది సత్యమే. ఆలోచింపగా బ్రహ్మవస్తువు ఒక్కటేయగుటచే తద్విషయికమైన వృత్తియొక్కటేయని చెప్పుటయే ఉచితము అట్లైనను బ్రహ్మవస్తువు బ్రహ్మాండమునగల ప్రతి వస్తుస్వరూపమునకును అవరకమగుటచే కల్గినవృత్తులు నానావిధములగుటచే పెక్కుసంశయములు కల్గును. అట్టి సంశయవృత్తులనెడి పిశాచములను

నిరసించుటకు బ్రహ్మాకారాత్మకచరమవృత్తియొక్కచే కలదని చెప్పబడు చున్నది. లోకమునగల ప్రమాణవృత్తులనెడి దేవతలు బ్రహ్మాకారాత్మక వృత్తికి శక్తిభూతములయే బయల్వెడలుచున్నవి.

అయ్యా! ఒక్కసారివినిన మాత్రముచేతనే ఒకానొకనికి అసందిగ్ధమైన వృత్తి ఉదయించుచున్నదే. అచటనైనజెప్పిన ప్రమాణవృత్తులచే జేయదగిన దేమియునులేదన్నను మాకది యిష్టమని చెప్పుచున్నాము. విధినిషేధాత్మక మైన శాస్త్రము కృతార్థునిపట్ల వ్యర్థమైనప్పటికిని కృతార్థుడుకాని వానిపట్ల సఫలమగుచున్నదికదా! అటులనే యిచ్చటను జరుగుచున్నది. సరే. అయ్యా! నిర్వికల్పసమాధిలో వికల్పశబ్దవాచ్యమైన వృత్తికలదా? లేదా? అని యడుగు చున్నారా? వినుడు. మొదటిపక్షమున వ్యాఘాతముకలదు. దానికి వ్యతి రేకముగా, నష్టముకలదు. రెండవపక్షమందైనచో అసలు ఉత్థానమే జరు గదు. ఇష్టాపత్తియందురేని "నాభుక్తం క్షీయతేకర్మ" అనుభవింపబడనిదే కర్మక్షీణింపదు; అనెడిస్మృతితో విరోధము వాటిల్లును. బ్రహ్మజ్ఞునకు (బ్రహ్మ జ్ఞానికి) సంచితాగామికర్మలునశించినను, వానితో సంబంధములేకున్నను దేహారంభమునకు మాత్రము ప్రారబ్ధకర్మచే, అవకాశముండకపోదు. అనగా ప్రారబ్ధకర్మఫలానుభవమునకై జన్మతప్పదన్నమాట "తదధిగమఉత్తర పూర్వాఘయోరశ్లేషవినాశౌతద్వ్యపదేశాత్" అనుబ్రహ్మసూత్రము పైవిషయ మునే చెప్పుచున్నది. ఎట్లన? బ్రహ్మజ్ఞానము సంపాదించినవానికి సంచిత పుణ్యపాపములు తామరాకునకు నీరువలె అంటవు. ఆగామికర్మకుజెందిన పుణ్యపాపకర్మలు ఇషీకతూలాగ్నిచేవలె భస్మమగును. కాని ప్రారబ్ధకర్మాను భవమునకు దేహారంభము అనగా జన్మతప్పదు అజన్మలో దానిని అనుభ వించుచు బ్రహ్మజ్ఞానమార్జించినచో విదేహముక్తికల్గును; అని చెప్పుచున్నది. ఇచటను ఒకవిషయము చెప్పబడుచున్నది. ఏమన? సమాధిలోనున్నపుడు సైతము చిత్తవృత్తులు సూక్ష్మముగానుండును. కాని అవి అనుపలభ్యమాన ములై అనగా సమాధిస్థునిచే అనుభవింపబడక యుందును.

అయినను అవి సమాధినుండి లేచుదశలలో అనుమీయమానము లగుచుండును. నేనింతకాలము సమాధిస్థుడనైయుంటిని; అనునట్టిపరామర్శ యున్నను వ్యాఘాతములేదు. సమాధిస్థితిలో చిత్తవృత్తుల అనుభవమే నిర్వికల్పశబ్దముచే వివక్షింపబడును. అదియే వ్యాఘాతములేకుండుటకుగారణము. అందువలన ఈచిత్తవృత్తులే పై మంత్రమునగల సేనాశబ్దముచే జెప్పబడినవి. అట్టి చిత్తవృత్తిరూపసేనలకు నియంతలైనవారు, ప్రకాశకులైనవారును సేనానిశబ్దముచే చెప్పబడుచున్నారు అట్టివారిలో రుద్రాంశకలదు. కానవారు నమస్కరింపబడుచున్నారు.

101, 102. నామములు:- "నమః క్షత్తృభ్యః సంగ్రహీతృభ్యశ్చ"

అసంప్రజ్ఞాతసమాధికంటెముందుగా సంప్రజ్ఞాత సమాధియేర్పడును. అందు విశారదులైన యోగులు విశేషసిద్ధులనందివిజృంభింతురు. అందుచే వారు లౌకికవాసనలకులొంగి పరమపురుషునినుండి భ్రష్టులై నానావిధ రూపములనుబొందుదురు అట్టిరూపములచరిత్ర ఈమంత్రములందు చెప్పబడుచున్నది ఈరూపములన్నియును పరమాత్మ వికారములే; కావున వానిలో బరమాత్మయుండును. యోగులు పారమార్థికసిద్ధినివీడి కొన్నియితరసిద్ధులను లౌకికములను సంగ్రహింతురు. అట్టిసిద్ధులచేవారు క్షత్తలగుదురు. గ్రామచండాలునివలె విగీతులగుదురు. నిందింపబడుదురు. అయినను బరమార్థతః వారియందును శివరూపముండును. అందుచేవారు నమస్కరింపబడుచున్నారు.

103, 104. నామములు:- "నమస్తక్షభ్యో రథకారేభ్యః"

లౌకిక సిద్ధినందినయోగభ్రష్టులలో గొందఱు తక్షులు అనగా కఱ్ఱలను చెక్కుకొని కఱ్ఱవస్తువులను దయారుచేసెడి కంసాలులై రథాదులను నిర్మించుచున్నారు. అటులనే సత్తాములైనయోగులు దేహరూపరథమును దివ్యరూపమున మార్చుచున్నారు. యోగులశరీషాదులకు (మలాదులకు) దివ్య

గంధత్వము ప్రసిద్ధమైయున్నదికదా! కావున శివాంశగలవారు నమస్కరింప బడుచున్నారు.

105. 106, నామములు:- "నమఃకులాలేభ్యఃకర్మారేభ్యశ్చ''

కులాలుడు, కర్మారుడు మన్నగువారు వట్టి, లోహము మున్నగు సామగ్రులబలముతో ఘటములు. కత్తులు మున్నగువానిని నిర్మింతురు. అటులనే మనస్సుమాత్రమే సామగ్రిగాగల యోగియును మనస్సుతో నానావిధ దేహములను నిర్మించుచున్నాడు. సూక్ష్మభూతముతో సమ్మిళితమైన మనోభావమునే ఉపాదానకారణముగా గావించి, యోగాభ్యాసముకలవారు బహురూపులు అగుచున్నారు ఈవిషయమునకు "శక్త్యనుసంధానే శరీరోత్పత్తిః" అను యోగసూత్రము ఆధారము. ఎట్లు ? పంచభూతాత్మ కేంద్రియములను మనస్సుతో జోడించియోగాభ్యాసమున కుండలినీ శక్తితో అనుసంధించినచో నానావిధ శరీరోత్పత్తి జరుగును; అని పైసూత్రముబోధించుచున్నది. భూత సూక్ష్మములైన మనోవృత్తులే ఇచటగలశక్తులు. పంచభూతముల సంస్కారము గల మనసుతో ఆయాయింద్రియములనుజోడించి, బాహ్యదేహములతో తాదాత్మ్యమును భావించుటయే శక్తియను సంధానము. అట్టి అను సంధానము జరిగినచో అసంకల్పితములును దివ్యాంగనాదిరూపములును అగు శరీరముల ఉత్పత్తికాని యథాభిలషితములు అనగా సకల్పితములైన శరీరముల యుత్పత్తి గాని జరుగునని పైసూత్రమువలన దెలియుచున్నది.

అందువలననే "ఏకధాభవతి, ద్విధాభవతి" అద్వితీయమైన ఏకఃస్తు గ అగుచున్నాడు అతడే ఒకప్పుడు రెండువిధములుగా అగుచున్నాడు; మున్నగు శ్రుతులు సంకల్పితములును అభిలషితములునగు నానావిధశరీరములయుత్పత్తిని జూపుచున్నవి. అసంకల్పితశరీరములయుత్పత్తియును జరుగుచున్నదని "స్థాన్యుపనిమంత్రణే సంగస్మయాకరణం, పునరనిష్టప్రసంగాత్'' మున్నగు సూత్రముచే పతంజలియునుబోధించినాడు పైసూత్రార్థమువినుడు?

స్థానములుగల౯స్థానులు. అవియే యోగవిభ్రంశమునుగావించు దేవతా విశేషములు స్థాని = స్థానములుగల దేవతావిశేషములచే, ఉపనిమంత్రణే సతి = ఆహ్వానముజరుగగా,సంగస్మయయోః = అయాదేవతావిశేషసంబంధము యొక్కయు, గర్వముయొక్కయు, అకరణం = చేయకుండుట జరుగవలెను. అనగాదేవతావిశేషములతో సంబంధముపెట్టుకొనరాదు;వానితోగూడ గర్వింపరాదని తెలిసికొనవలెను. ఇచట నొకవిషయము తెలిసికొనవలసియున్నది.

యోగము నభ్యసించు పురుషునకు బుద్ధి సత్వవైశారద్యము, అనగా శుద్ధసమాధిస్థితికి అనుకూలమగుసన్నివేశము వీర్పడు సమయమున దానిని సహింపలేని క్షుద్రదేవతలు యోగవిభ్రంశకారకులు స్థానిదేవతలు వానిచెంత బ్రత్యక్షమై ఆయోగినిలోభపఱచిపాడుచేయదలంతురు. ఎట్లన?

ఓ ఆయుష్మంతుడా! ఈ విమానమును అధిష్ఠింపుము. సకల సంపదలతో నిండిన సుఖనిలయమైన స్వర్గమునకు త్వరితముగారమ్ము. ఈవనితలు బాలయందకత్తెలు. ఈయమృతము, చక్కగా ద్రావదగినది. ఇవిగో కల్పవృక్షములు. ఈసమస్తమును అనుభవింతువుగాక; అనిలోభపఱచెదరు. ఆ క్షుద్రదేవతా సంబంధమునొందివారివచనములకు, లోబడితిరేని యోగభ్రంశముతప్పదు కావున వారిసంబంధము పరిత్యాజ్యము. ఈక్షుద్రదేవతలు ఎటనుండి ఆవిర్భవింతురో? ఎట్టిరూపముకలవారో? ఈమంత్రములందు జెప్పగలము. పైన బేర్కొన్నదేవతల సంబంధమునుజేకూర్చువారే ఈమంత్రములందు జెప్పెశికర్మారాదులు వారును రుద్రరూపులే. కావునవారు నమస్కరింపబడుచున్నారు.

107, 108. నామములు: పుంజీభవించియుండువారు పుంజిష్ఠులు; జీవన్ముక్తులు ఒకప్పుడు ఉత్థానసమయమున వృత్తికదంబముతోగూడకలిసియుందురు ఒకప్పుడు ఊరకనేయుందురు. శివాంశసంపన్నులైన వారికి నమస్కారము.

109, 110. నామములు:- "నమ ఇషుకృద్భ్యో ధన్వకృద్భ్యశ్చ"

సమాధిస్థితి మున్నగువానిలో సాక్షిమాత్రస్వరూపములైనను వ్యుత్థాన దశలో స్వంపదార్థమైన ఆత్మవస్తువుయొక్క అభాసతో వ్యవహారమునను న్న జీవులే ఇషువులు. కాలాత్మకులే ధన్వులు. పైరెండింటిని కేయువారికి నమస్సులు సమర్పింపబడుచున్నవి. పరమాత్మ వ్యవహారదశలలో జీవతాదాత్మ్యమును పొంది కాలాద్యధీనులవలెనుందురు. కావున అవన్నియును నమస్కరింపబడు చున్నవి.

111, 112. నామములు:- "నమో మృగయుభ్యః శ్వనిభ్యశ్చ"

మృగయులు అనగా వ్యాధులు. మృగయులవలె బాహ్యముగా క్రూర స్వరూపులును; లోనశ్వనులు అనగా శీతలులును అయియుండుటచే జీవులకు మృగయులు, శ్వనులు అను నామములేర్పడును. వారిరూపమున బరమేశ్వరు డుండునుగాన వారు నమస్కరింపబడుచున్నారు.

113, 114. నామములు:- "నమః శ్వభ్యః శ్వపతిభ్యశ్చ"

అహంశబ్దవాచ్యుడైన పరమాత్మకు పాదములునాల్గు, పుచ్ఛమొకటియు గలవు. అందుచేతనే "పంచవృత్తికుడు"గా జెప్పబడుచున్నాడు. అహం, తువ = నేను, నాది, అని మమకారమును దెల్పునవి రెండును కర్ణములు. ఈరెండును పుచ్ఛమును పరమాత్మయొక్క శక్తియైన అవిద్యకు జెందును. పరాశక్తి అవిద్యా రూపయైయున్నది. అట్టి అవిద్యారూపము కామకర్మాది కలుష స్వభావము కలది. మహతీ, అవిద్యా మున్నగునవి శక్తియొక్క నామములు అవిద్యారూపి ణికి అపరపర్యాయమైన అజ్ఞానము శ్వశబ్దముచే చెప్పబడుచున్నది. అజ్ఞాన ప్రకాశకులును సాక్షులునైనవారే శ్వపతిశబ్దవాచ్యులు. శక్తిశక్తిమంతులకు భేదములేదు; కావున రుద్రులు శ్వశ్వపతి రూపులన్నమాట. అందుచే వారికిని నమస్కారములు సమర్పింపబడుచున్నవి.

విష్ణుసూరి భాష్యముతోగూడిన శ్రీ రుద్రప్రశ్నమున తృతీయ చతుర్థానువాకములు సమాప్తములు

## -: పంచమానువాకము :-

115. వ. నామము:- "నమోభవాయచ"

చతుర్థము మున్నగు అనువాకములందున్న బహువచనములచే ప్రతి దేహమును సాక్షిచైతన్యమేయనితెలియుచున్నది. "ప్రమాతృచైతన్యముకంటె సాక్షులు భిన్నులు" అను ఆశంకను దిరస్కరించుచు, సాక్షిఒక్కడే కాని తద్భేదముకాదు; అను ఆశయమునే "నమోభవాయ" మున్నగుమంత్రములతో జెప్పుచున్నాడు.

అయ్యా! మహాశిల్పులకును నిర్మింపశక్యము కాని ఈజగన్నిర్మాణమునకు జెందిన కౌశలముఎవనిబుద్ధిలో స్ఫురించుచున్నది? బ్రహ్మాదితృణపర్యన్తముగల ఈజీవులను నియమించుబుద్ధి ఎట్టిస్వరూపముకల్గియున్నది? ఎవరిని ఎఱిగిన ఈకైవల్యసంపద అవిర్భవించుచున్నది? ఈదృశుడైనదేవుడుఎవడు? అను ప్రశ్నలకు సమాధానము "నమోభవాయచ" అను దానిచే జెప్పబడు చున్నది. అదేమన? "ఏకోదేవస్సర్వభూతేషుగూఢః" ఒకేదేవుడు సకల భూతములందునుగలడు; అను శ్రుతిచే స్వయముగా స్ఫురించుపరమాత్మయే దేవుడని తెలియుచున్నది. అతడే సర్వ స్వరూపుడగుచున్నాడనిభావము.

"ఆత్మావాఇదమగ్రఆసీత్" అనుదానితో ఉపక్రమించి, "సఏవాత్మానంద్వేధాఽఽపాతయత్; తతఃపతిశ్చపతిశ్చ అభవత్" అనువరకుగలశ్రుతిలో ద్వైవిషయమేకలదు. ఈజగత్తు అంతయు పూర్వము ఆత్మయే ఆయెను. అయాత్మకంటె భిన్నముగా ఈజగత్తు ఏమియునులేదు. పిమ్మటను అదేవుడు తనయాత్మను రెండువిధములుగాజేసెను. అకారణముచే "పతి, పత్ని" అను వ్యవహారమునకు అప్పరమాత్మ అస్పదమాయెను; అనునదియే పైమంత్రము యొక్క అర్థము. విచిత్రశక్తిగల పరమాత్మకంటె వేరుగా మాయ అను నామముగల శక్తియేలేదు; అని ఆశయము.

ఇట్లు విచారణచేయుగా విశుద్ధ సత్వప్రధానమైన శక్తియేమాయయని యును, ప్రకాశకుడైయున్న ఆత్మయేదేవుడనియును దెలియుచున్నది. తాదృశమైన మాయకంటె భ్రమప్రమావిలక్షణమైనదొకటికలదు. అదియే నిర్వికల్పికమైనవృత్తి దానియందె జగన్నిర్మాణకౌశలము స్ఫురించుచున్నది. అటులనేకదా! ఈ జీవులన్నియును నియమింపబడుచున్నవి.

ఈవిధమైన సర్వజ్ఞబుద్ధి (అంతయుదెలియుననుబుద్ధి)యున్నచో అపక్షమున ప్రమాత్రుబుద్ధిగలసాక్షిచే నీఁబొందబడదన్నచో భ్రమప్రమాది లక్షణమగుటవలననే పొందబడలేదనిచెప్పుదుము సుషుప్తిలో జీవుడను భవించు సుఖాదులకు అవకరకముగా మూడువృత్తులుకలవు. అవి ఉన్నను జాగ్రత్స్వప్నములనెడి ఉభయముకంటె విలక్షణమగుటవలన సుషుప్తిలో సుఖాద్యనుభవముగోచరింపదు అట్టిదియే ఈజగత్సృష్టికార్యముకూడ; అనిచెప్పవలసియున్నది. ఇంకేమన్న? జీవిసుప్తుడైనను (నిద్రనొందినను) సుప్తినుండిలేచిన తోడనే సుప్తిలోని విషయములను బరామర్శించినచో అవిషయములు ఊహింపబడినట్లే ఇచటనుగూడ ఈమాయకును జగత్కార్యములకుఁ జెందిన ఊహసంభవించును.

అయ్యా! అట్లైనచో ప్రమ, భ్రమ, తదుభయవిలక్షణమైన జ్ఞానమును భిన్నములే అగునందురేని ఎవడుకాదనును. పరికింపుడు పైవిషయముయుక్తమే అను సూక్తిచే "ద్వేహిమాయాశక్తి విక్షేపఆవరణంచేతి" విక్షేపము, ఆవరణము, అని మాయాశక్తులురెండున్నట్లు తెలియుచున్నది. వానిలో మొదటిదగు విక్షేపశక్తి, లింగశరీరము మొదలు బ్రహ్మాండాంతముగగల జగత్తును జనింపజేయుచున్నది. అందుగల లింగశరీరమే "ప్రమ" అని తెలిసికొనవలెను. మలినసత్వప్రధానమై అంతటికిని ఆవరణమై అవిద్యాశబ్దముచే చెప్పదగినదే "భ్రమ" యని తెలిసికొనవలెను. ఇది సుషుప్తిలో భ్రమప్రమావిలక్షణమగుటచే అనుభవింపబడుచున్నది జ్ఞాన మాయకంటె భిన్నముగా

లేదు. మూడవదియును స్వీకరింపబడుచున్నది. అదిమాయయే; అని ముందు గానే చెప్పబడినదికదా! పైవానిలో లింగశరీరము, ఆవరణము; అని చెప్ప బడుద్వయమును సమ్యక్ భేదములేక ఉన్నదై జీవునకు ఉపాధియగుచున్నది. ఇదియును జాగ్రదవస్థలో మొదటను బాధ్యబాధకభావముతోనున్నది. సుప్తిలో (నిద్రలో) దానినిదొంగించి అది తూష్ణీభావమయేఉన్నది. భ్రమ ప్రమావిలక్షణయగుచు ఉపాదానమైనమాయ, యేదికలదో అదిపరమేశ్వరుని యొక్క ఉపాధి అది కేవలము జగన్మాత్రోత్పత్త్యాదులకు హేతువుమాత్రమే కాదు. ఇకేమన? జీవోపాధికిని హేతువే. జగత్తునకువలె జీవోపాధికినిత న్నియ మ్యత్వముకలదు. అనగా జీవోపాధినిసైతము నియమించునది అదియే అని తెలిసికొనవలెను. మాయజడముకదా! జడమునకు జగన్నియంతృత్వము ఎట్లు ఏర్పడును; అనవీ ‍లేదు. జగత్తునందువలె జడోపాదియందును చిదా భాసకలదు అని అంగీకరించితిమికదా! జీవుడు ప్రధానము. జీవోపాధి విశేష ణము. అనగా అప్రధానము. విశేషణమైన ఉపాధికి విక్షేపావరణశక్తులవలె అజ్ఞానముకూడ ఉపలక్షణమే. అందుచే, "చైతన్యమైన" చిత్తునకును విక్షే పము ఆవరణము, అజ్ఞానము అని త్రైవిధ్యముకలదు నీలఘటము, రక్త ఘటము అనుచో ఘటము ప్రధానము; దాని నాశ్రయించియున్న నీలత్వము, రక్తత్వము, (నల్లదనము, ఎఱ్ఱదనము) అనునవి విశేషణములు, ఘటము నందువలె ఘటేతరములందును నీలాదులు ఉండును. అట్టినీలాదులు విశేషణములు ఘటాదులందలి నీలాదులకువలె విశేషణధర్మాశ్రయత్వమున్న ప్పుడు సాక్షాత్తుగానుండువ్యావర్తకత్వమే విశేషణత్వమని ఎఱుగవలెను. అనగా ఈవిశేషణములు వస్తువులందుండి, ధర్మాశ్రయములై తమకు ఆశ్రయ మైనవస్తువును, ఇతరవస్తువులకంటె విభిన్నమైనదనిచెప్పును. అదియే విశేష ణములకుగల వ్యావర్తకత్వము. పై విషయమునుబట్టి అజ్ఞానవిశిష్టయైన చిచ్ఛక్తియే జీవుడనిచెప్పబడుచున్నది. ఉపాధియనగానేమందురా? ఎఱుగుడు. విశేష్యవృత్తియైన వస్తువుయొక్క ధర్మమునకు ఆశ్రయమై సాక్షాత్తుగా ఆ వస్తు ను ఇతరవస్తువుకంటె భిన్నమైనదని తెలియజేయుటయే వ్యావర్తకత్వము.

అట్లు వ్యావర్తకమైనదేశోపాధి శ్రోత్రాదులందలికర్ణశష్కుల్యాదులే ఉపాధులు కర్ణశష్కులియనగా కర్ణరంధ్రము (లేక) కర్ణశ్రవణము అని అర్థము. శ్రవణజ్ఞానము నేత్రాదులకంటె కర్ణము భిన్నమైనదని తెలియజేయును కాన శ్రవణము కర్ణమునకు ఉపాధి అటిఉపాధితోగూడిన చిచ్ఛక్తియే ఈశ్వరుడు; అను జ్ఞానము సిద్ధించుచున్నది విశేష్యవృత్తియైనవస్తువుయొక్కధర్మమునకు ఆశ్రయమై పరంపరయావ్యావర్తకమైనదానిని ఉపలక్షణము అందురు. చంద్రాదులకు శాఖాదులు ఉపలక్షణములు ఎట్లు? ఇతర గ్రహనక్షత్రాదులనుండి దృష్టినినివారించుటకును, శుక్లద్వితీయ చంద్రునిజూపుటకును శాఖనుపయోగించి శాఖాసంబంధముచే శాఖకుతిన్నగా అంతరిక్షమునగల చంద్రుని జూడుమని చెప్పుదురు. అపుడు చంద్రునిగుర్తించుటకు శాఖఉపలక్షణమగును. ఈశాఖాచంద్రన్యాయమననుసరించి అజ్ఞానోపలక్షితమైన చిచ్ఛక్తియే సాక్షీభూతమైనచైతన్యము. అను ఈవిషయము "తమేవభాంతమనుభాతిసర్వమ్" (స్వయంప్రకాశమైనసాక్షిచైతన్యముననుసరించియే సర్వమును ప్రకాశించుచున్నది.) మున్నగుశ్రుతులలో ప్రసిద్ధమైయున్నది. ఇదియే తత్తదుపాధులందు ప్రతిబింబించుటచే "తత్, త్వమ్" అనుపదముల వాచ్యార్థములై విభిన్నులైన జీవేశ్వరులయొక్క పారమార్థిక స్వరూపమైనదని వేదాన్తులచే భావింపబడుచున్నది; అని నిశ్చయించుకొనవలసియున్నది. ఇవ్విధమైనసాక్షి చైతన్యమొక్కటే; ఇదియే సర్వసాధారణముగా ప్రతీయమానమగుచున్నది. ఇదియే "మమాయంసాక్షీ" నాకు ఈతడుసాక్షి; అని తత్తదభిమాన విషయమగుటచేతను, "జీవసాక్షి, ఈశ్వరసాక్షి" అని కొన్నివేదాన్తములందు వ్యవహరింపబడుచున్నది. కాని అసంగమును. (సంగరహితమును) అద్వితీయమునగు అభేదకోపాధియే చంద్రాదులవలె ఆకాశకుసుమముఅగుటచే అవ్యవహారము యథార్థముకాదు. ఎట్లనగా? ఎందుచేతననగా? పరికింపుడు. "మమైవోపరిచంద్రః; మయాసాకంపలాయతే" నాపైభాగమున చంద్రుడు కలడు; అతడు నాతోడపఱుగిడుచున్నాడు; అని బాలురిలో వ్యవహారము కలదు అయినను వాస్తవముగా చంద్రుడు పఱుగిడలేదు. చంద్రుడు ఒకేదేశ

మున నివసింపలేదు ఆ చంద్రుడు అంతటను అందఱుకను ప్రకాశకుడై, ప్రకాశించుటచే పైవ్యవహారమువాస్తవముకాదని తెలియుచున్నది. ఆటులనే దేశకాలానవచ్ఛిన్నుడును పరంజ్యోతి స్స్వరూపుడును సాక్షియునగు ఈశ్వరుడు సర్వత్రసర్వులకును ఆత్మీయుడుగానే ప్రతీయమానుడు అగుచున్నాడు.

"వ్యాపృతేష్వింద్రియేష్వాత్మా వ్యాపారీవావివేకినాం।
దృశ్యతేఽభ్రేషుధావత్సుధావత్సుధావన్నివయథాశశీ"॥

అను సూక్తిలో బైవిషయమే చెప్పబడెను.

మేఘాలు పరువులిడునపుడు చంద్రుడును పఱుగిడుచున్నవానివలె అగపడును. ఆటులనే ఇంద్రియములు ఆయాకర్మలందు ప్రవర్తించునపుడు ఆత్మయును ఏదోయొకవ్యాపారముకలదానివలె అవివేకులకుగోచరించును; అని కలదు. లోకప్రతీతికిమాత్రమే అది ఉదాహరణమగుటవలన బైరీతిని జెప్పినను వైషమ్యములేదు దీనిని విషమదృష్టాన్తముగాజెప్పరాదు. ఎందువలననగా? పండ్రెండువేల యోజనములు పరిమాణముగాగల చంద్రుడు సర్వదేశవ్యాపకుడని చెప్పుటకు శక్యముకాదుకదా! ఏకదేశమునందేకదా చంద్రుడుండును, అనావృతమైనస్థితికలవాడగుటచే నక్షత్రాదులవలె చంద్రుడు అందఱికిని, అంతటను ఉపలభ్యమానుడు అగుచున్నాడు. చంద్రాపేక్షయా నక్షత్రాదులు అల్పపరిమాణులే అయినను అనావృతత్వకారణమున సర్వత్ర కానవచ్చుచున్నవికదా! ఆటులనే చంద్రోపలంభమును జరుగుచున్నది. ఆత్మ, చంద్రనక్షత్రాదు వంటిదికాదు ఆత్మ సర్వగతమనిచెప్పగా అందుఱును వినుచున్నారుకదా! అందుచే ఆత్మవిషయమున ఇట్లుచెప్పనలవికాదు. లోకప్రతీతిమాత్రముచే చంద్రదృదాహరణము చెప్పబడెను. సర్వత్ర ప్రతీయమానమగుటకు మాత్రమే చంద్రాదులు దృష్టాన్తములుగా జెప్పబడినవి. వివక్షింపబడినవి. కావున దోషములేదు.

"నభాతి, న స్తికూటస్థః" కూటస్థుడు చంద్రాదులవలె అంతటను భాసించలేదు కానరాడు; మున్నుగుర్తించుఖజెప్పబడు ఆవరణరూపభ్రమయు,

భ్రమకంటె విపరీతజ్ఞానమే ఆత్మగాగల భ్రమయును జీవునకుజెందినవే కావున "బంధము, మోక్షము" మున్నగు వ్యవస్థయును జీవునియందేకలదు. కాని ఈశ్వరునివిషయమై ఇట్టి వ్యవస్థలేదు. ఆవరణము, విక్షేపము, బంధము, మోక్షము, మున్నగునవి ఈశ్వరునియందుగానరావు. ఈశ్వరునకు లేవు అయినచో జగత్సర్గనాదికర్తృత్వము ఎట్లు సరిపడును? అందురేని, చెప్పెదను. వరికింపుడు. ప్రాతీతికమును (జనప్రతీతిలోగలట్టియు) వ్యావహారికమునగు జగత్తునకు దోషప్రయుక్తమై ప్రకాశించుటయేలక్షణము. స్వప్నగతమై స్వప్నప్రతీతిలోగల జగత్తునకు నిద్రారూపమైనదోషముకలదు. స్వప్నమున జగత్తునిద్రాయుక్తమై ప్రకాశించుచుండునుగదా! అయినచో స్వప్నమునకు జెందినసృష్టి ఈశ్వరకల్పితమా? లేక జీవకల్పితమా? అని శంకింతురేని, ఈశ్వరకల్పితమేయని చెప్పినచో తప్పువిమికలదు? వీని ప్రమాదము ప్రాప్తించును? "యఏషసుప్తేషు జాగర్తి, కామం కామంపురుషో నిర్మిమాణః" పురుషుడు (అనగా) ఈశ్వరుడు. అతడు జీవులు సుప్తులగునపుడు మెలకువగానుండును. స్వప్నప్రపంచమును అనేక కామములతో నిండినట్లునిర్మించును. ఇట్టియర్థముగల శ్రుతులను బరిశీలించినచో స్వప్నసృష్టి ఈశ్వరకల్పితమని గోచరించును. అంతేకాదు.

శ్లో॥ "యదాకర్మసుకామ్యేషుస్త్రియం స్వప్నేషుపశ్యతి।
సమృద్ధింతత్రజానీయాత్ తస్మిన్ స్వప్ననిదర్శనే॥

ప్రాణికామ్యకర్మలందువలె స్వప్నములందు స్త్రీని జూచుచున్నాడు. ఆ స్వప్నని దర్శనమునందే కామసమృద్ధినొందినట్లు తెలిసికొనుచున్నాడు

"అథపురుషంకృష్ణంకృష్ణదన్తంపశ్యతి। సఏవైనంహన్తి" పురుషుడైన పరమాత్మ జీవులను దనలోనికిగొనుచు కృష్ణుడగుచున్నాడు. అప్పురుషుని స్వప్నమున జీవుడు కృష్ణదన్తునిగాజూచుచున్నాడు. అతడే ఈ జీవుని సంహరించి

నట్లు తెలిసికొనుచున్నాడు. ఇట్టియర్థముగలసూక్తులెన్నియోకలవు. వీనిని బరిశీలించినచో శుభాశుభసూచకుడు సర్వజ్ఞుడైన ఈశ్వరుడే. ఈశ్వరుడు వినా మఱెవ్వనికి స్వప్నసృష్టికావించుట సంభవింపదు. జీవునకు భవిష్యత్ జ్ఞానము లేదుకదా! ఇంతేకాదు. స్వప్నావృతుడైన మానవుని వ్యాఘ్రముభయపెట్టును. పిశాచాదులును భయముగొల్పును. అపుడు అతడు ఏడ్చును. ఏమియును జేయలేడు. ఈపరిస్థితి ఈశ్వరకృతమేకాని జీవకర్తృకము (జీవకృతము) కాదు ఇట్లే స్వప్నమున. మంత్రోపదేశముకూడ ప్రతీయమానమగును.

శ్లో॥ నృసింహార్కవరాహాణాంప్రాసాదశ్రవణస్యచ।
స్వప్నలబ్ధేస్త్రియాదత్తేమాలామంత్రేచపార్వతి।
వైదికేషుచసర్వేషుసిద్ధాదీన్నైవశోధయేత్॥"

అను సూక్తినిబరిశీలించినచో నైవిషయము తెలియును. ఎట్లన? మానవుడు ఉపాసకుడై స్వప్నావస్థలోనుండగా అందొకవనితవచ్చి, మాలామంత్రము నుపదేశింపగా, అతడు నరులను, సింహములను, సూర్యుని, వరాహమును గావించినట్లును, వానియుడ్డంకులను దొలగించుకొనినట్లును, దూరశ్రవణశక్తిని బొందినట్లును, అనుభవముపొందుచున్నాడు. సర్వవైదికకార్యములందును సిద్ధి నొందుచున్నాడు. అణిమాదిసిద్ధులనుబొందుచున్నాడా? లేదా? అనిశోధింప నవసరములేదు; అని పార్వతితో శివుడు చెప్పినట్లుకలదు ఈవిధమైన ఈశాస్త్రశరీరము ఈశ్వరుడు వినాఎవరిచేతను బ్రాప్తించదు. అందువలన ఈశ్వరుడే జాగ్రత్స్వప్నాద్యవస్థలందు బ్రకృతిని బ్రేరేపించి, ఆమెచే జేయించుచున్నాడు. జీవులకు జెందిన భూతభవిష్యద్వర్తమాన కర్మలకును, సంస్కారములకును, దనప్రకృతినే ఆశ్రయముగా జేయుచున్నాడు. ఈశ్వరుడే వర్తమాన స్వప్నప్రపంచమును సైతము నిర్మింపదలంచుచున్నాడు. స్వప్నప్రపంచము ఈశ్వరకృతమే అనవీలులేదు; అందుచేని వినుడు.

"యత్రైషస్వప్నమాచరతి," ఇత్యుపక్రమ్య, స్వేశరీరేయథాకామం పరివర్తతే" అను శ్రుతిచే నిద్రావస్థలో ఈశ్వరుడు స్వప్నముకూర్చుచు, దన శరీరములో యథేష్టముగా బ్రవర్తించుచున్నట్లు తెలియుచున్నది.

"నేత్రేజాగరణం, విద్యాత్కంఠేస్వప్నంవినిర్దిశేత్"
అను శ్రుతిచే మనోబుద్ధులు నేత్రప్రపంచముననున్న జాగ్రదవస్థగా ఎఱుంగవలెను కంఠముననున్నచో స్వప్నముగా ఎఱుగుము.; అని నిర్దేశించినట్లు తెలియుచున్నది. దీనిచే శరీరాంతరమున, స్వప్నపదార్థోత్పత్తిని జూపుచున్నట్లు తెలియుచున్నది. అంతేకాదు. స్వప్న ప్రపంచమున, రథములుకాని. రథయోగములైన మార్గములుకాని సంభవింపవు. "అథరాథాన్ రథయోగాన్పథఃసృజతి, సహితస్యకర్తా" అను శ్రుతిచే రథములను, రథయోగములైన మార్గములను సృజించుచున్నవాడు జీవుడే, అని తెలియుచున్నది. ఇట్లు చెప్పుటచే పూర్వోక్తవిషయమునకు, అనగా ఈశ్వరుడే స్వప్నప్రపంచకర్త, అను దానికి అనుపపత్తిలేదు. అదిసోపపత్తికమే; యుక్తమే; అనితోచున్నది. ఎట్లన? జీవులుచేయు జాగరణస్వప్నాది కర్మలు ఇష్టప్రదములుఅనియు, అనిష్టప్రదములు అనియును, రెండు విధములుగాగలవు. అవియే, జీవులకు జెందిన సంస్కారములు. వానిలో శాస్త్ర విహితకర్మలచేగల్గిన సంస్కారములు ఇష్టములు. వానికి వ్యతిరేకముగానున్న సంస్కారములు అనిష్టములు. అవన్నియును జీవోపాధియైన అంతఃకరణమునందేకలవు సంస్కారరూపములైన సకల కర్మలకును, జీవుడే కర్తగానున్నాడుకదా! అతడు పరమాత్మకు ప్రతిబింబుడుకదా! అందుచే జీవునిచే అనుష్ఠింపబడినట్టియును, పాపపుణ్యాత్మకకర్మలుగానున్నట్టి సంస్కారములకు కాలాంతరమున జీవరూపముననున్న పరమాత్మయే భోక్తయగును. అంతమాత్రాన ఈశ్వరుడు అన్యథాసిద్ధుడేకాని. స్వయంప్రభవుడుకాడని చెప్పరాదు ఏమన? సంస్కారములను ఉద్బోధించునది కాలము అట్టికాలము శక్తిస్వరూపము. అట్టిశక్తిని బ్రవర్తింపజేయువాడు పరమాత్మ కావున బర

మాత్మ అన్యథాసిద్ధుడు కాడు స్వయంభువుడే. పైనచెప్పిన కాలము మాయయే అనగా శక్తియే.

అట్టి సంస్కారనియంత్రీకాలశక్తి కాకున్నచో అపక్షమున సంస్కారములు స్వతంత్రముగా అవిచ్ఛేదముగా స్వప్నమును ప్రవర్తింపజేయును. ఆసంస్కారములు సదాస్వప్నావస్థనువలె జాగ్రదవస్థనుగూడ ప్రవర్తింపజేయునని అందురేని అదికుదురదు సంస్కారములు జాగ్రత్స్వప్నప్రవర్తకములగుట పొసగుటలేదు ఇంకేమన! ఒకవ్యవస్థచేతనే జాగ్రత్స్వప్నసుషుప్తులనెడి అవస్థలు జనించుచున్నవని చెప్పవలసియున్నది. పైయవస్థలయొక్క బోధప్రతిబంధములు కానవచ్చుచున్నవి. అవి సంస్కారముచే జరుగవు. ఇందువలనను సైతము సంస్కారములకు స్వాతంత్ర్యములేదని చెప్పవలసియున్నది.

సత్యసంకల్పుడైన ఈశ్వరుడు తన నధిష్ఠించియున్న కాలశక్తిచే జీవునకు స్వప్నమున్నంతకాలము సూక్ష్మవిషయములకుజెందిన భోగములను, వానినొసంగు కర్మలకుజెందిన సంస్కారములను ఉద్బోధింపజేయును. దీనినే స్వప్నావస్థయందురు. స్వప్నభోగములను వానికిజెందిన కర్మసంస్కారములను ఈశ్వరుడు జీవులకు గలుగనీయక ప్రతిబంధించును. అట్లు ప్రతిబంధించుటనే జాగ్రదవస్థయందురు. జాగ్రత్స్వప్నములకుజెందిన ఉద్బోధప్రతిబంధములు జరుగుటనే వ్యవస్థయందురు ఈవ్యవస్థ ఈశ్వరనిర్ణీతము. బాహ్యప్రపంచమువలె స్వప్నప్రపంచమేర్పడుటకును ఈశ్వరుడే సాధారణకారణము అయ్యీశ్వరుడు జీవులను అధిష్ఠించి యుండునపుడు పైయవస్థలు జరుగగా సామాన్యులు ఆయవస్థను జీవకల్పితములుగా భావించుచున్నారు. ముమ్మాటికిని జాగ్రత్స్వప్నావస్థలు ఈశ్వరాధిష్ఠానముచేతనే జరుగును; అని మేము చెప్పుచున్నాము. ఏదియేజ్ఞానముచే నివర్తించునో అది అజ్ఞానముచేతనే కల్పింపబడును. వ్యవహారములోనున్నజీవుడే బుద్ధిలోప్రతిఫలించును.

భావింపబడును. వ్యవహారములోనున్నజీవుడే బుద్ధిలో ప్రతిఫలించినవుడు ప్రాతీతికజీవుడగును. అందుచే వ్యావహారికజీవజ్ఞానమువలన ప్రాతీతిక జీవ జగత్తు నివర్తించును. ఆజీవజగత్తు స్వప్నావస్థలో ఆజీవునకు జెందిననిద్రాదోష ముచే కల్పింపబడును.

అయ్యా! అపక్షమున స్వప్నప్రపంచము నిద్రాకల్పితమే అగుగాక. జీవకల్పితమని ఏల జెప్పవలెననరాదు. నిద్రాకల్పితము స్వప్నప్రపంచమని చెప్పినవుడును నిద్రాసహిత జీవుడే స్వప్నవ్యవహారమనను-డుననుట ఉచి తము. ఈశ్వరుడువలె జీవుడను ఉపాధిలేకయే స్వయముగా గల్పింపలేడు. స్వతఃకర్తృత్వము జీవునకులేదు సర్వాధారుడుఅగుటచే ఈశ్వరునకే కేవలము స్వప్నప్రపంచాధిష్ఠానత్వముకలదనరాదు. అట్లైనచో, బాహ్యప్రపంచమువలె స్వప్నప్రపంచమును సర్వసాధారణముకావలసివచ్చును. బాహ్యప్రపంచము ఏకరూపముగానే సర్వులకునుగోచరించును. స్వప్నప్రపంచము అట్లు ఏకరూప ముగా సర్వులకునుగోచరింపదు జీవులలోగల భేదముననుసరించి, స్వప్న ప్రపంచములో భేదము కానవచ్చుచున్నందున ఏకరూపత్వము గోచరింపదు కదా! మనోఽవచ్ఛిన్నజీవచైతన్యమునందే స్వప్నప్రపంచాధిష్ఠానత్వము సిద్ధ మగుటవలన మనఃకల్పితమే. స్వప్నప్రపంచమని చెప్పవలసియున్నది. ఇష్టము అనిష్టము మున్నగువానికి జెందిన సంస్కారము ఏదోయొకటి మనసునంటు కొనియుండును. ఏయేసంస్కారముతో మనస్సుబాగుగాగూడియుండునో వానికి జెందిన భూతసూక్ష్మములను స్వప్నమున సృష్టించును. అవి వానికిజెందిన సంస్కారముచే దివ్యస్త్రీలు, దివ్యపురుషులు, వ్యాఘ్రములు, పిశాచములు మున్నగువానికిజెందిన ఆకారమును స్వప్నమున బ్రదర్శించుచుండును. అటు లనే స్వప్నమున మనస్సుచే మంత్రాధిలాభప్రయోజకమగు అదృష్టసంస్కా రము ఉద్బుద్ధమగును. అపుడు అట్టి మంత్రాదులకుజెందిన ఉపదేశముకూడ సంభవించును. ఇంతేకాదు. పరికింపుడు. పైనజెప్పిన సంస్కారము భ్రమ ప్రమావిలక్షణమైనవృత్తి విశేషమై సంభవించును. తదుపరి భూతసూక్ష్మము

అకారసంకల్పనము జరుగును. అట్టి సంకల్పనమందును జీవచైతన్యమునకే అయాస్వప్నవస్తువులతో తాదాత్మ్యము సంభవించును. అపుడు తదనన్తరా భానము జరుగును. అయ్యా! జడములైన భూతసూక్ష్మములు స్వప్నదర్శితా కారములను ఎట్లు సమర్పించును? అంతురేని వినుడు పైన జెప్పిన భూత సూక్ష్మములు పైన జెప్పిన వస్తువులుగా మనః ప్రభావముచే ఉజ్జ్వలితములై అభాసించును; కాన జరుగునని చెప్పుదుము కార్యములైన భూతసూక్ష్మ ములు వ్యష్టిప్రపంచమునందువలె సమిష్టిప్రపంచమందును జీవులకు ఉపాధులు అగునని నిర్ణయించుటచే పైన జెప్పిన అభాసజరుగును. ఈశ్వరో పాధి అవ్యాకృతమేకాన అట్లు చెప్పితిమి. స్వప్నప్రపంచమువలెనే బాహ్య ప్రపంచము సైతము అవిద్యాదోషప్రయుక్తమై భాసించును. కాన బాహ్య ప్రపంచముకూడ మిథ్యయే అను విషయము సిద్ధమైనది. వాస్తవికముగా దీనిని అవధరింపవలెను.

"సద్యోజాతంప్రపద్యామి సద్యోజాతాయవైనమోనమః" మున్నగు ఐదు మంత్రములందును (1) సద్యోజాతుడు (2) వామదేవుడు (3) అఘో రుడు, (4) తత్పురుషుడు (5) ఈశానుడు అను సంజ్ఞలుకల బ్రహ్మలైదుగురు కలరు. వారిలో సద్యోజాతుడు శిశువువలె ప్రతీతివిషయుడగుటచే స్వప్న కాలీనుడైన తైజసజీవుడుగా సద్యోజాతశబ్దముచే చెప్పబడుచున్నాడు. వానికిం జెందిన ఘట కుడ్యాదిసర్వజగంబును ప్రాతీతికమే అగును. అతైజసజీవుడు జాగ్రదవస్థలోగానరానందున అల్పకాలావస్థాయియగును. వసు = ధనము స్రక్ = పూలదండ, చందనము, వనితలు మున్నగు విలాసవస్తుజాతము వామపదముచే జెప్పబడుచున్నది. అట్టి వామపదముచే, దీవ్యతి = ప్రకా శించును, కాన మహాదేవుడు వామదేవుడుగా జెప్పబడుచున్నాడు. "వామ దేవాయనమః" అను మంత్రమున జెప్పబడు బ్రహ్మ ఈతడే. ఈతడు జాగ్ర దవస్థలోనుండును. విశ్వతైజసప్రాజ్ఞులలో వామదేవుడు విశ్వజీవుడు. పృథి వ్యాకాశాది సర్వమును వామ దేవునకుజెందినదే. అతడు వ్యవహారక్షముడు కాన వ్యావహారికుడుగా జెప్పబడుచున్నాడు ఈవిశ్వతైజసులు పరస్పరము

అను సంధాతవ్యానుసంధాతృరూపులు అగుటచే నియమ్యనియంతృభావము వారియందుగలదు. అనగా వారిలోనొకరు నియన్తలు; వేరొకరు నియమ్యలు = నియమింపదగినవారన్నమాట ఒకరు అను సంధాతలు; వేరొకరు అను సంధాతవ్యులన్నమాట. జాగ్రదవస్థలో మాత్రము వారికిగల నియన్తృ నియమ్యభావము ఏమియునులేదు

విశ్వతైజసప్రాజ్ఞులలో ప్రాజ్ఞుడైన జీవుడు అఘోరశబ్దముచే జెప్పబడు చున్నాడు పైవారివలెనే సుషుప్తిలో సంశయము, విపర్యాసము మున్నగు క్లేశములులేని కారణమున అఘోరుడు శాంతుడై ఉండును. క్లేశములుపొందిన వాడు లోకమున వివశుడైయుండుటచే, వరూరుడై = వేశ్యాజీవనుడై నింద్య కర్ముడగును. ప్రాజ్ఞుడువరూరుడుకాడు. "అఘోరేభ్యో" అను మంత్రమున జెప్పబడువాడు ఈతడే. ఈతడు విశ్వజీవునియొక్క అవస్థావిశేషమడే అగుటచే వానికంటె అతిరిక్తుడుకాడు. ఇట్లు విశ్వతైజసప్రాజ్ఞులు ముప్వురును ప్రతిబింబ రూపులగుటచే మృషాభూతులే; అసత్యులే అగుచున్నారు. "తత్పురుషాయ విద్మహే" అను మంత్రమున జెప్పబడిన బ్రహ్మపై ముప్వురికిని బింబస్థానీ యుడు బింబముగానున్నవాడన్నమాట. అతడు అసంగుడు. అద్వితీయుడు. స్వయంప్రకాశుడు. పరమానంద రూపుడు. అతడే సాక్షి; ప్రత్యగాత్మ; అను నామములతో జెప్పబడును.

"తంత్వౌపనిషదం పురుషంపృచ్ఛామి" "తమాహురగ్ర్యం పురుషం మహాన్తమ్" "తమేవచాద్యం పురుషంప్రపద్యే;" మున్నగుశ్రుతులందును స్మృతులందును సాక్షిచైతన్యముగూర్చియేచెప్పబడెను. సాక్షిచైతన్యమే ఉపని షత్తులలో పేర్కొనబడిన పురుషుడు అతడే; అగ్ర్యుడై మహత్పదవాచ్యుడైన పురుషుడాయెను. "సచాసౌపురుషశ్చేతత్పురుషః" అను కర్మధారయ సమాస మున జెప్పబడిన పురుషుడు తత్పదవాచ్యుడుగా ప్రసిద్ధుడైయున్నాడు. అతడే పరాత్పరుడైన పురుషుడనియర్థము అతడే విశుద్ధ సత్త్వప్రధానుడును, మాయో

పాధికుడునగుటచే ఈశుడుగా జెప్పబడుచున్నాడు. అధ్యారోపవాదము ననుస రించి అయాజీవులందు ఆరోపింపబడుచున్నాడు. పారమార్థికుడైన జీవుడు అగు చున్నాడు; అని పెద్దలచే జెప్పబడుచున్నది. అయాసాక్షిస్వరూపుడు ఒక్కడే కాని నానావిధరూపములనున్నవాడుకాడు. ఈసాక్షిచైతన్యమునకుజెందిన ఉపాధికూడ ఏకరూపమే. అట్లగుటచే ఒకనికి ముక్తికల్గిన అందఱికిని ముక్తి కల్గునని ప్రసంగింపవీలులేదు. ఆపరాత్పరుడే ఆవరణశక్తి సహాకృతుడై ఆయాలింగశరీరములతోగూడియుండుటచే లోకవ్యవహారమున భిన్నదేహుడై అనేకరూపములగోచరించుచున్నాడు కాన వ్యావహారిక భేదస్వీకారానుపపత్తి లేదు. బింబభావము పూర్ణచైతన్యమునకులేదు పూర్ణచైతన్యము బింబభావానా క్రాంతమును, అనుపహితమునగునపుడు పరమాత్మయగును. అప్పరమాత్మయే "ఈశానస్సర్వవిద్యానాం" అను మంత్రమున ఈశానశబ్దముచే జెప్పబడు చున్నాడు. అప్పరమాత్మయే మాయాసహితుడు అగునపుడు ప్రత్యగాత్మ నామకుడగును. ఈ ప్రత్యగాత్మపరమాత్మలకు నామమాత్రభేదమేకాని స్వరూపతః భేదములేదని ఇంతకుముందే చెప్పితిమికదా! ఇదియే ఇటగల ప్రక్రియ స్వయంప్రకాశమానుడును, ఆనందరూపుడునగు పూర్ణచైతన్యము యొక్క ఏకదేశముచే (ఒకభాగముచే) ఒకప్పుడు కల్పింపబడినదియే మాయానామమున ప్రసిద్ధమైనశక్తి. అదియును విశుద్ధసత్వప్రధానమే. అట్టి మాయాశక్తిచే ఆవృతమైన పూర్ణచైతన్యమే ప్రత్యగాత్మగా జెప్పబడుచున్నది. మాయచే అనావృతమైన (ఆవరింపబడని) చైతన్యమే పరమాత్మగా జెప్పబడు చున్నది. ఇదియే పరమాత్మకు ప్రత్యగాత్మకునుగలభేదము. అట్టిమాయనుండి స్థూలసూక్ష్మశరీరములతో ఉత్పాదింపబడినది ఒకటి విక్షేపశక్తిగా జెప్పబడు చున్నది. సాక్షిచైతన్యము, దృక్ = సకలమును జూచునది, జగత్తు, దృశ్యము = చూడదగినది. ఈదృగ్దృశ్యములైన సాక్షిజగత్తులకు బహిర్గతమై యుండునదే పరాశక్తి. అదియే ఆవరణశక్తిగా ప్రసిద్ధమైయున్నది ఈయావ రణశక్తికి, సాక్షిజగత్తులకును భేదమున్నను అరెంటికిని భేదములేదు.

"బ్రహ్మసత్యమ్, జగత్మిథ్యమ్" అను భేదబుద్ధిని వమర్పించును, ఈసాక్షి జగత్తులకు రెంటికిని నియన్త్రియైన ఆవరణశక్తియే స్వరూపముగా కాలశక్తి రూపమగుచున్నది ఈకాలశక్తియే ప్రథమమున మహత్తత్త్వము అను నామమును స్వీకరించి, ఆవిర్భవించుచున్నది. ఈ మహత్తత్త్వముకంటె బహిర్గతమైనది అహంకారరూపము దానికంటె బహిర్గతమైనది మనోరూపము. దానికంటె బహిర్గతమైనది ఇంద్రియాదిరూపము; అని ఈవిధముగా శ్రుతియే చెప్పెను. ఎట్లన?

"ఇంద్రియేభ్యః పరాహ్యర్థాః అర్థేభ్యశ్చపరంమనః।
మనసస్తు పరాబుద్ధిః బుద్ధేరాత్మామహాన్‌పరః।
మహతఃపరమవ్యక్తం అవ్యక్తాత్ పురుషఃపరః।
పురుషాన్నపరంకించిత్, సాకాష్ఠాసాపరాగతిః॥"

కరచరణాదీంద్రియములకంటె, అర్థములు ఇంద్రియవాసనలు గొప్పవి. అయ్యర్థములకంటె మనస్సుగొప్పది. మనస్సుకంటె బుద్ధిగొప్పది బుద్ధికంటె మహత్తైన ఆత్మగొప్పది. మహత్తైన ఆత్మకంటె అవ్యక్తముగొప్పది. అవ్యక్తముకంటె పురుషుడు గొప్పవాడు. పురుషునకంటెగొప్పది వేరొకటివీమియును లేదు. అదియే పరాకాష్ఠ అదియే పరాగతి; అనిచెప్పబడెను. ఈవిధముగా ఆరోపాపవాద సిద్ధాంతముల ననుసరించిప్రత్యగాత్మయైన సాక్షియందు అంతఃకరణాదులను ఆరోపించుటచేతను, అపవదించుటచేతను సాక్షిచైతన్యమునకు జీవత్వమును ఈశ్వరత్వమును సిద్ధించుచున్నవి. జీవత్వమును ఈశ్వరత్వమును అపవాదముచేయుటచే శుద్ధచైతన్యము సిద్ధించుచున్నది. "బ్రహ్మవిత్ బ్రహ్మైవభవతి" బ్రహ్మవేత్త బ్రహ్మయేయగును. "భూయశ్చాన్తే విశ్వమాయానివృత్తిః" బ్రహ్మవేత్తయగుచో అంతమునవానిలోగల విశ్వమాయతొలగును. "తథావిద్వాన్‌నామరూపాద్విముక్తః" ఇట్లుచేయుటచే, విద్వాంసుడు నామరూపములతో విముక్తుడగును. పరాత్పరంపురుషముపైతిదివ్యమ్" బ్రహ్మవేత్తపరాత్పరుడైన దివ్యపురుషునిబొందును. పైశ్రుతులచే శుద్ధ చైతన్యము సిద్ధించుచున్నది.

అయ్యా! మోక్షమున విశేషజ్ఞానముకలదా? లేదా? అందురేని పరికింపుడు మోక్షమున విశేషజ్ఞానము; కలదందురేని విషయవాసనాలంపటులగుట సంభవించును. విశేషజ్ఞానములేదను ద్వితీయపక్షమంగీకరింతురేని సార్వజ్ఞభంగము (సర్వముతెలియకుండుట) సంభవించును; అసవీలులేదు; మోక్షస్థితిలోకరణములు (ఇంద్రియములు) ఉండవు అయ్యింద్రియములతో యోగములేనప్పటికిని, విశేషజ్ఞానమునశింపదుకదా! ఇంద్రియములలో మనస్సు ఆరవఇంద్రియము. సాధనములైన ఇంద్రియములు మనస్సుతో గూడినవై, తమతమ స్థానములందుండి విశేషజ్ఞానమును జనింపజేయుచు, ఆయా విషయమును జ్ఞానికి దెలియజేయుచున్నవికదా! అందుచే మోక్షమున జీవుడు సవిషయుడైనను విశేషజ్ఞానము నొందును. విశేషజ్ఞానము నిర్విషయ జ్ఞానరూపమగుటవలన, ఇంద్రియాభావమువలన, స్వతసిద్ధ = తనంతటతనకే ఆత్మకు అజ్ఞానము నశింపదు. అట్లుచెప్పినను, అట్లు జరిగినను సర్వజ్ఞత్వము నశింపదు. ఆత్మసదాస్వప్రకాశత్వముకలది. కాన (తనంతటకానే ప్రకాశించునదికాన) సకలావభాసకము (సకలమునుగోచరింపజేయునది) అగును.

అయ్యా! మీరు చెప్పిన పక్షమును అంగీకరించినచో సుషుప్తినొందిన వానికంటె మోక్షముననున్నవానికిగల విశేషమేమి? అందురేని .అపరిచ్ఛిన్నత్వమే వానిలోగల విశేషము. అనగా ముక్తుడు ఆత్మస్వరూపుడు కాన నామరూపాదులతో గూడినవాడుకాడు. చిచ్ఛక్తి అనగా జీవచైతన్యము దీపాదులవంటిది. అది ఆయాఉపాధులతో గూడియుండును. తత్తదవచ్ఛేదకము అనగా ఆయాధర్మములతో గూడియున్నది. కాన పరిచ్ఛిన్నమే. సర్వమును ప్రకాశింపజేయలేదు కాన సర్వజ్ఞముకాదు. ఘటాదులందుగల దీపము దానిలోపలి భాగమునుమాత్రమే ప్రకాశింపజేయును. కుడ్యాదులతో గూడినదేశమందుంచబడిన దీపముకుడ్యాదులను మాత్రమే ప్రకాశింపజేయును. అంతకంటె విశాల ప్రదేశమున ఉంచబడినదీపము, బాహ్యప్రదేశముననగల వానిని మాత్రమే ప్రకాశింపజేయును. అటులనే చిన్మయమైన ఆత్మయును. వ్యష్టిదేహమున

నున్నచో దానిని మాత్రమే ఎఱుగును. వ్యష్టిదేహము, గళితముకాగానే దానితోగూడని కారణమున "నేనేవిరాట్టునైయుంటిని" అని తలంచును. వ్యష్టిదేహమున, లీనమైనపుడు "సూత్రాత్మహిరణ్యగర్భుడు అని పిలువబడును. పరిచ్ఛేదకమైన ఉపాధిలేనపుడు "ఈశోఽస్మి" ఈశుడనగుచున్నాను; అని భావించును. ఆయుపాధిలేనపుడు స్వాధ్యస్తమైన సర్వమును (కార్య కారణాత్మకమైన) జగత్తును అవభాసింపజేయును. అందుచే అపరిచ్ఛిన్నమై యుండుటయే సుషుప్తముకంటెగల విశేషమని ఎఱుగవలెను.

అయినచో అయ్యా! ఆపక్షమున మోక్షమున సుఖము తెలియబడుచున్నదా? లేదా? అందురేనివినుడు, వీనిలో మొదటిపక్షమున సవిశేషత్వము ప్రాప్తించును రెండవపక్షమున పురుషార్థములేకుండటయే ప్రాప్తించును; అనవీలు లేదు చిత్తునకు స్వాతిరిక్తమైన జ్ఞానము అన్తరము లేకుండ అపేక్షింపబడదు. ఆలోచింపగా చిత్తుబాహ్యవిజ్ఞానమున కరణములను ఇంద్రియాది సాధనములను అపేక్షించును, అయినను స్వానందానుభవమున అపేక్షయే యుండదు. చిత్తుస్వతస్సిద్ధముగా స్ఫురించురూపము కల్గియుండును. అట్లు కానిచో ప్రస్తరాదులతో సమానమే అగును. ప్రస్తరాదులకంటె విశేషమే లేకుండును. అయ్యా! అట్లైనచో జ్ఞాత, జ్ఞేయము, అనుభావము దుష్పరిహారమే అగును; అనవీలు లేదు. అంతయును స్వరూపానతిరేకమే. అనగా అంతయును చిద్రూపమే అన్నమాట, చిత్తుసౌరాలోకమువంటిది. సూర్యకాంతి ప్రసారము వంటిది. సూర్యాదితేజస్సునకు, సత్త, ప్రకాశము, ఆనందము అనునవి, దానిస్వరూపములేకాని దానికంటె అతిరిక్తములైయుండవు. కాకున్నచో సూర్యాదులనే చిత్తునకు దృష్టాన్తముగా స్వీకరింపవచ్చును. సూర్యుడుకలడు. సూర్యుడు ప్రకాశించుచున్నాడు. సూర్యుడు ప్రియుడు. (ఆనందకరుడు); అనునట్లే, చిత్తుకలదు; ప్రకాశించుచున్నది; ప్రియమైనది; అను మూడును సూర్యాదులకువలె చిత్తునకునుగలవు. ప్రకాశము. ఉష్ణము, కిరణములు. అను మూడును సూర్యునికంటె భిన్నములుకానట్లే, సత్త, ప్రకాశము,

ఆనందము, అను మూడును జ్ఞానమాత్రస్వరూపుడైన పరబ్రహ్మయొక్క స్వరూపములేకాని బ్రహ్మకంటె భిన్నములుకావు. అందుచే చిత్తైన బ్రహ్మ విషయమై, జ్ఞాత, జ్ఞేయము; అను భావము అంగీకరింపబడదు. అవి చిత్తు కంటె అతిరిక్తములుకావు.

ఇట్లు కొందఱు చెప్పుచున్నారు. ఏమనగ? బ్రహ్మపదార్థము నిర్విశేష జ్ఞానరూపము. సత్తు, ప్రకాశము, ఆనందము. అనుమూడును బ్రహ్మయొక్క ధర్మములు. వానిలో ఆనందరూపధర్మమొక్కటే నిఖిలజగదాకారముగా పరిణమించుచున్నది. అందువలన, బ్రహ్మ, ధర్మిమూడు, ధర్మములు కలవాడు; అనితెలియుచున్నది ఆమూడుధర్మములలో ఏకదేశమైన ఆనందమే సకల జగత్తుగా పరిణమించుచున్నది. దానిచేతనే సర్వములభించుచున్నది. కాన బ్రహ్మకంటె భిన్నముగా ప్రకృతికలదు. అప్రకృతియే బ్రహ్మాండముగా పరిణమించుచున్నది. అని కల్పించిచెప్పనేల? అనుచున్నారు.

బ్రహ్మపదార్థము నిర్విశేషణము, అని వినుటవలన బ్రహ్మపదార్థము నందు ధర్మధర్మిభావములేదని పరులు చెప్పుచున్నారు. ఇంకేమనగ? బ్రహ్మ పదార్థమునందు అధ్యస్తమైనది అనాది భావరూపయైన అవిద్య. అదియే, సత్తు, ప్రకాశము అను రెండింటికిని ఉపజీవ్యము. అయ్యవిద్య బ్రహ్మపదార్థమునకు జెందిన ఆనందాంశమును మాత్రము ఆవరించి విచిత్రమగు ఇంద్రజాలమును బ్రహ్మాండరూపమున జనింపజేయుచున్నది. విద్యచే అవిద్యను మఱుగు పఱపగా ఆనందరూపము అనావృతము (మాయావృతము) కానిది అగు చున్నది. అపుడు స్వతస్సిద్ధముగానే బ్రహ్మపదార్థము విరాజిల్లుచుండునని చెప్పిరి. కేవలపక్షము, పరపక్షము అనురెండింటిలో మంచిదేది? గొప్పదేది? అని ప్రశ్నింతురేని పరికింపుడు. బ్రహ్మపదార్థమునకు సహజముగా జ్ఞాతృత్వము లేదు. జీవుడు అవిద్యకుడు; అనగా అవిద్యావృతుడు; కాన బ్రహ్మకంటె

పూర్వముండదు. కావున బ్రహ్మయందు అవిద్యను అధిష్ఠింపజేయునది ఏది? అన్నచో అవిద్యయే స్వపరాధ్యాసమున కారణము కావున అదియే స్వయముగా బ్రహ్మను అధిష్ఠించియుండుననియును, ఆరోపింపబడుననియును జెప్పుదుము. పిమ్మట ఈవిషయమునగల విచారక్రమమును బరికింపుడు.

లోకవ్యవహారమునగల జీవునకు విశ్వమనునది అపరపర్యాయపదము. దానిని సైతము బ్రహ్మము అందురు. దానికి ఉపాధియైనబుద్ధియే మూలప్రకృతి. సూక్ష్మభోగములనొసంగు అదృష్టము అజ్ఞాయమానమై (తెలియబడనిదై) బుద్ధియందు సంస్కారరూపముననుండును. అట్టి అదృష్టము ఫలోన్ముఖమగునపుడు ప్రథమమున నిద్రారూపమైన ఆవరణమును జనింపజేయును. నిద్రారూపమగు ఆయావరణముచే జీవునియొక్క పూర్వరూపము విస్మరింపబడును. అపుడు అయ్యుభయమునకును విస్మరణాదర్శనములు కల్గుచుండును. ఆవరణము వినా విక్షేపము సంభవింపదుకదా! నిద్రారూపమగు ఆవరణము సంభవించిన పిమ్మట, భూతభవిష్యద్వర్తమానకాలములకు జెందిన సంస్కారరూపమగు అదృష్టము, స్వప్నజగత్తుయొక్క ఆకారముగా బరిణమించును. అపుడు పూర్వాను సంధానము తొలంగును. అందుచే వ్యావహారికుడైన జీవుడు, పైన జెప్పిన అదృష్టముచే బ్రాప్తించిన స్వాప్నశరీరమును, తద్భోగ్యవిషయాదికమును మాత్రము అనుసంధించువాడై తనను సూక్ష్మవిషయభోక్తయగు తైజసపురుషునిగానే తలంచును. అందువలన అంతటను భ్రమించును. పైన జెప్పిననిద్రాదోషము నివృత్తముకాగానే పూర్వానుసంధానమును గూర్చుకొనువాడై, స్వరూపముతోడనే రాజిల్లుచుండును. ప్రతిబుద్ధుడుకానివానికి అనగా జాగ్రదవస్థనొందనివానికి బ్రకృష్టమగు నిద్రయు, గాఢమగు స్వప్నమును బహ్వనర్థములను జేకూర్చును. ప్రకృష్టము స్వాపమే ప్రతిబుద్ధుడైనవానికి మోహమును జేకూర్పలేదు; అను విషయము

శ్లో॥ "యథాహ్యప్రతిబుద్ధస్యప్రస్వాపోబహ్వనర్థభృత్।
ససీవప్రతిబుద్ధస్యనైవమోహాయకల్పతే''
అను సూక్తివలన దెలియుచున్నది.

కర్మక్షయముకాని. ప్రకృష్టమగు ప్రయత్నముకాని, నిద్రాదోషపు నివృత్తికి గారణమగును. మహత్తత్త్వమను పేరుగల బుద్ధిమూఃప్రకృతి అది "ఏవమస్మి" ఈ విధముగా బరమాత్మనగుచున్నాను. అనెడి ప్రత్యగభిన్నమైన పరమాత్మయొక్క అను సంధానముకల్గియుండును. అట్టిస్థితిలో ఒక అదృష్టము జనించును. అయ్యదృష్టము స్థూలశరీరవిషయిక భోగమును ఒసంగును. అట్టి భోగమునొసగుట తెలియబడకయే జరుగును. అయదృష్టము బుద్ధిలో సంస్కారరూపమున నున్నదై ఫలోన్ముఖమగుచునే ఒకయావరణ మును జనింపజేయును. అయ్యావరణము అసత్వాపాదకమనియు, అభానా పాదకమనియును ద్వివిధముగానుండును. ద్వివిధమైన అయ్యావరణము ప్రత్యగాత్మ పరమాత్మ అను రెంటియందునుండును. అందువలన అయ్యావర ణమే భూతభవిష్యద్వర్తమానసంస్కారరూపమగు అదృష్టమై జాగ్రజ్జగదా కారమున బరిణమించును. అందువలన పైన జెప్పిన బుద్ధితోగూడిన ప్రత్య గాత్మయును బూర్వపు సంధానమును వీడినవాడై పూర్వజన్మకర్మచే ఉపస్థాపిత మగు ఒకానొక స్థూలసూక్ష్మ శరీరమునే అను సంధించువాడై పర్యావర్తమైన అనగా వెనుకవచ్చుచు, మఱల మఱల జన్మనొపంగు సంసారమున పరి భ్రమించుచున్నాడు. పిమ్మటను ఒకానొకప్పుడు గురువు మున్నగువారి ప్రయ త్నముచేగాని, కర్మక్షయముచేగాని తాదృశమైన ఆవరణము నివృత్తమగును, అపుడు ప్రత్యగాత్మతో అభిన్నమైన పరమాత్మయొక్క సాక్షాత్కారము కలవాడై గొప్పదగు తన మహిమయందే మహాత్ముడైయుండును. అపుడు అట్టి యోగి జీవన్ముక్తుడగును.

శ్లో॥ అనాదిమాయయాసుప్తోయదా జీవఃప్రబుధ్యతే।
అజమనిద్రమస్వప్నమాత్మానం బుధ్యతేతదా॥"

అనాదియైన మాయచే సుప్తినొందిన జీవుడు ప్రబుద్ధుడు అనగా ప్రజ్ఞానియగుచో జన్మరహితమును, నిద్రాశూన్యమును, స్వప్నరహితమునగు ఆత్మను ఎఱుగుచున్నాడు; అని అభియుక్తులైన పెద్దలు చెప్పుచున్నారు.

బ్రసూః- "తదధిగమ ఉత్తరపూర్వాఘయోరశ్లేషవినాశౌ। తద్వ్యపదేశాత్"
తదధిగమేసతి = బ్రహ్మసాక్షాత్కారము జరుగగా, ఉత్తరపూర్వాఘయోః = ఆగామియు, సంచితమునగుపాపము యొక్క అశ్లేషః = సంబంధములేకుండుట జరుగును ఆగామిసంచితపాపములు నశించును. అనగా సంచితమైనపాపము నశించును ఆగామియైన పాపముతో సంబంధమేఉండదు. అటులనే సంచిత పుణ్యమునశించును. ఆగామిపుణ్యముతో సంబంధమేయుండదు. అనగా సంసారబంధహేతువులైన అగామి సంచితపుణ్యపాపములు జ్ఞానికి ఉండవన్నమాట.

బ్ర. సూః- "యథాపుష్కరపలాశ ఆపోనశ్లిష్యంతే।
యథైషీకాతూలమగ్నౌప్రోతం ప్రదూయతే॥"

అను సూత్రములవలన పైవిషయము తెలియుచున్నది. తామరాకునకు నీరు అంటనట్లు జ్ఞానికి ఆగామిపుణ్యపాపములు అంటవు. అగ్నియందుబడినదూది పింజవలె సంచితపుణ్యపాపములు నశించును. ప్రారబ్ధమైన పుణ్యపాప ఫలమును జ్ఞాని అనుభవింపనక్కఱలేదు. అది వాని శత్రువులందు సంక్రమించును.

పైన జెప్పిన బ్రహ్మసూత్రములచే జీవన్ముక్తుడైన వానికి సంచితమును క్రియమాణమునగు పాపముతో సంబంధము సంభవింపదని తెలియుచున్నది. దేహారంభముకలవాడును అనగా జన్మించినవాడును తత్త్వజ్ఞానముకల్గుటచే

వినాశములేక ముక్తుడగుననితెలియుచున్నది. జీవన్ముక్తుడైనను కర్మక్షయము కానినాడు జననమరణరూపసంసారమును బొందును. కావున కర్మక్షయ పర్యన్తము జీవన్ముక్తునకును బాధితములు అనువరించును గాన సంసారిత్వము సంభవించుచున్నది.

"నతస్యప్రాణాహ్యుత్క్రామన్తి" అను శ్రుతిచే కర్మక్షయము జరిగినచో ప్రాణములుతొలగవు అనగా నశింపడని తెలియుచున్నది. మనోబుద్ధిచిత్తాహంకారములనెడి అన్తఃకరణమును, దాని సంస్కారములును గల్గియున్నను కర్మనాశము కల్గిననాడు యోగి అఖండమును స్వప్రకాశమునగు పరమానందముతో విరాజిల్లుచుండును. అంతేగాని మఱలవెనుకకు అనగా సంసారమునకు మఱలడని, "నపునరావర్తతే" మున్నగు శ్రుతులవలన దెలియుచున్నది.

అయ్యా! స్వప్నప్రపంచము జీవకల్పితమైనను బాహ్య ప్రపంచము అట్టిదికాదనవీలులేదు. ఈబాహ్యప్రపంచమును ఈశ్వరుడు తానే స్వయముగా స్వరూపముతో గల్పించినను వ్యవహారాస్పదముమాత్రము జీవకల్పితమే. ఏమన? ఈశ్వరకల్పితమైన ఒకే స్త్రీ పిండమునకు భార్య, మాత, కన్యఅను వ్యవహారము ఆయాజీవులచే కల్పింపబడియున్నదికదా! అందుచే వ్యవహార ప్రపంచము జీవకల్పితమనవచ్చును.

ఈ విధముగా జీవునకును, ఈశ్వరునకును విశేషములేదు. అయినను మావంటి జీవులు ఈశ్వరకల్పితబుద్ధులై అధికారికులై మహానుభావులైయుండియును బ్రహ్మాదులచే వేదశాస్త్రాదులందు విధింపబడిన విధినిషేధములను పాటించుచున్నారు. విజ్ఞానులచే ఉపపాదింపబడిన పద్ధతి ననుసరించి చూచినచో జీవేశులకు భేదములేదని తెలియుచున్నది. అవాంతరవిశేషములు ఊహ్యములే. కావున విస్తరించి చెప్పనవసరములేదు. ప్రకృతమును అనుసరింతుము "భవతిపద్య ఇతిభవః" తత్క్షణమే బ్రహ్మాండమునవున్నవాడు కాన శివుడు భవుడాయెను.

116. నామము:- "నమోరుద్రాయచ"

ఈభవుడే స్వప్నావస్థాభిమానియైన తైజసపురుషుడు అతడే జీవులను సంసారక్లేశములచే వీడిపించుచున్నకారణమున రుద్రుడాయెను. ఈరుద్రుడే జాగ్రదవస్థాభిమానియైన విశ్వపురుషుడు.

"అనీశయాశోచతిముహ్యమానః" అను శ్రుతిచే పరమాత్మయైన మహాదేవుడు సమష్టివ్యష్టి చైతన్యములందుబడి ముహ్యమానుడై దీనుడువలెశోకించుచున్నాడు; శోకింపజేయుచున్నాడని తెలియుచున్నది. అట్టి విశ్వతైజసరూపములకు రెంటికిని నమస్కారములు,

117, 118. నామములు:- "నమశ్శర్వాయచ పశుపతయేచ"

మహాదేవుని శక్తిమలినవస్తువులందునుగలదు. కావున మహాదేవుడు మలినోపాధియై క్రౌర్యమంది క్రూరులను హింసించుచున్నాడు, అమాలిన్యము తొలగినతోడనే ప్రాజ్ఞుడై సుషుప్త్యభిమానియగుచున్నాడు. అతడే అవిద్యావృతుడగుచో బశుస్థానీయులైన జీవులకు బతియై ప్రకాశకుడగుచున్నాడు. పరమేశ్వరుడు జీవకృత్యములకు సాక్షియగునపుడు అప్రత్యగాత్మయై పశుపతిగా బేర్కొనబడుచున్నాడు. అందుచే శర్వుడు పశుపతియనునామములతో మహాదేవుడు స్తుతింపబడి నమస్కరింపబడుచున్నాడు.

119, 120. నామములు:- "నమోనీలగ్రీవాయచ" శితికంఠాయచ"

వ్యష్టిదేహాభిమానిగా జెప్పినపిమ్మట ఈ యజుస్సున శివుని సమిష్ట్యభిమానిగా బేర్కొని చెప్పుచున్నాడు. తమః ప్రధానమగు వి క్షేప శక్తికి అభిమానియగుటవలన విరాట్ అగు శివుడు నీలగ్రీవుడు అగుచున్నాడు.

అందుచే ఆతనికి నమస్కారము అర్పింపబడెను లింగశరీరమునకు హేతువైన శక్తి మలిన సత్వప్రధానయగుచో తదభిమానియగు సూత్రాత్ముడు శితికంఠుడు అగుచున్నాడు. అందుచే ఆతనికి నమస్కారము అర్పింపబడెను.

121. నామము:- "నమఃకపర్దినేచ"

కపర్ది అనగా తపస్వి, హిరణ్యగర్భుడు. శివుడు హిరణ్యగర్భుడై బ్రహ్మాండమును ఆవరించెను. కావున ఆతనికి నమస్కారము.

122. నామము:- "నమోవ్యుప్తకేశాయచ"

వ్యుప్తములు అనగా .వికీర్ణములు; చెదిరినవి. ఇట కేశపదముచే తెలిసికొనదగినవి కేశస్థానీయములైన స్థిరచరవస్తువులు. అవి విద్యాశక్తి ప్రాధాన్యముచే వికీర్ణములైనవి. అట్టి చెదిరిన కేశములు స్థిరచరములు కలవాడు పరమేశ్వరుడు. అతనికి నమస్కారము. అంతేకాదు. "ఏతస్మిన్నుఖల్వక్షరేగార్గ్యాకాశ ఓతఃప్రోతశ్చ" అను శ్రుతిలో మాయోపాధిపరముగా ఆకాశశబ్దము ప్రయోగింపబడెను. అయ్యాకాశశబ్దము ప్రకృతియైన మాయను బోధించును. ఆమాయయే అక్షరబ్రహ్మయందు ఓతప్రోతములుగా (పడుగుపేకలుగా) అల్లుకొనియున్నది. అవియే స్థిరచరములు. అందుచేతనే శివునకు వ్యోమకేశనామము ఏర్పడెను. ఆయాకాశము సర్వత్ర కేశరూపమున బ్రసరించియున్నది. కావున వ్యుప్తకేశపదము చెదిరిన ఆకాశరూపకేశములుకలవాడు; అను నర్థమున శివపరముగా ప్రయోగింపబడెను.

123 నామము:- "నమస్సహస్రాక్షాయచ"

ఏకవస్తువైన పరమాత్మకు విరాట్, విశ్వాదిరూపములు ఎట్లువచ్చెనో ఈ క్రింది మంత్రములందు జెప్పబడెను.

వృత్తులు అక్షరబ్రహ్మస్థానమునందుగలవు. వానికి విశదముగా నుండుట, మలినముగానుండుట, అనువానికిజెందిన తారతమ్యముకలదు. పై తారతమ్యముతోగూడిన చిత్పదార్థమునకును బైరీతిని వ్యవహారముకలదు. అందుచే చిచ్ఛక్తిసహితునకు "సహస్రాక్షుడు మున్నగు నామములేర్పడినవి.

124. నామము:- "నమోశ్శతధన్వనేచ"

ధన్వపదముచే, క్షణము, లవముమున్నగుకాలరూపములు చెప్పబడు చున్నవి. శతాధికములైన కాలరూపములు పరమాత్మకుజెందినవే. అవి కల వాడు కావున శివుడు శతధన్వయై నమస్కరింపబడుచున్నాడు.

125. నామము:- "నమోగిరిశాయచ"

గిరియందు అనగా ప్రపంచమున జీవేశాదిరూపమున శయనించు పరమేశ్వరునకు నమస్కారము.

126. నామము:- "నమశ్శిపివిష్టాయచ"

"శిపయః = జీవాః, తదను సంఘాతాశిపివిష్టః" అను సూక్తిచే సర్వ సాక్షియైనరుద్రుడు, శిపులలో = జీవులలో, విష్టుడై = చేరినవాడై సకల కర్మ లందును వానిని జేర్చుచున్నాడు. కావున శిపివిష్టుడైన శివునకు నమస్సులు అర్పింపబడుచున్నవి.

127. నామము:- "నమోమీఢుష్టమాయ"

ఈశ్వరుడు జీవులను కర్మానురూపముగా శాసించువాడు అగుటచే, మీఢుష్టముడు = కామసేచకుడు, ఆయెను.

128. నామము "నమఇషుమతే"

ఇషువులకు = జీవులకు ఆశ్రయుడు అగుటచే మహాశివుడు ఇషుమంతుడు అయెను.

129, 130. నామములు:- "నమో హ్రస్వాయచ"

"వామనాయచ" ఈయెనిమిదవయజుస్సునందలి, "హ్రస్వ" అనునది మొదలు పదునొకండవ యజుస్సునందలి "ప్రథమ" అనువరకును 8 నామములుకలవు. (1) హ్రస్వుడు, (2) వామనుడు, (3) బృహత్తు, (4) వర్షీయసుడు, (5) వృద్ధుడు, (6) సంవృధ్వనుడు, (7) అగ్రియుడు, (8) ప్రథముడు; అను ఈయెనిమిదినామములను సాక్షియైన శివునకు, ఉపాధి ధర్మముల ననుసరించి, నామధేయములుగా వ్యపదేశింపబడెను. వామనుడన్నను శివుడే. "ప్రథముడు" అను నామముయొక్క వివరణసందర్భమున ఈ విషయము విపులముగా జెప్పబడును.

131, 132, 133, 134. నామములు:-

బృహత్తు, వర్షీయసుడు. వృద్ధుడు సంవృధ్వనుడు అగ్రియుడు, అనునవి ఉపాధివశమున శివునకుగల నామములు అయెను.

135, 136. నామములు:- "నమో అగ్రియాయచ"

"నమః ప్రథమాయచ"

మంత్రము:- "బుద్ధేర్గుణే నాత్మగుణేనచైవ।
హారో౽గ్రమాత్రో హ్యవరో౽పిదృష్టః॥
అణోరణీయాన్ మహతోమహీయాన్॥"

అను శ్రుతులలో మహాదేవుడు, అగ్రియుడుగా, అణువుగా, మహత్తుగా పేర్కొనబడెను. మహాశివుడు సాక్షిస్వరూపుడను విషయము "సంవృధ్వనేచ" అను నామాంతమున నిరూపింపబడెను. ఇందు పరమపదము ఆరోహించు యోగియొక్క భూమికారోహక్రమము చెప్పబడుచున్నది. సంసారజీవులు పెక్కురిలో అగ్రభాగమున సంచరించుటచే, పురోగామియగుటచే శివుడు అగ్రియుడాయెను. శివుడు సంసారులందుగల వాత్సల్యముచే వారికుపదేశించుటకు వారి యగ్రమున

నుండును. మోక్షేచ్ఛగలవాడు అగ్రే = సద్గురు సమీపమున స్వాత్మలాభము నకై, యాతి = వెళ్ళును. కాన అతడును అగ్రియుడే అగును. అందుచే మోక్షకామియైన జ్ఞానిశివుడగునని తెలియుచున్నది. "తద్విజ్ఞానార్థం సగురు మేవాభి గచ్ఛేత్" పరమాత్మకు చెందిన విజ్ఞానముకొఱకు, జ్ఞానిగురువుచెంతకువీగును; అని శ్రుతివలన దెలియుచున్నది. అతడు గురూపదేశముపొంది, పిమ్మట ప్రథమ భూమికను జయింప ఉపక్రమించును. అపుడు ప్రథముడని చెప్ప బడుచున్నాడు. శమదమాదిషడ్గుణసంపన్నుడగు యోగి, రహస్యప్రదేశమున స్థిరాసనము నధిష్ఠించినవాడై ప్రాణాయామపురస్సరముగా గురువుచెప్పిన సంధానక్రియచే స్థూలదేహసంబంధములేక, మనస్సును బహిర్గతముగావించి అనగా ఊర్ధ్వముఖముచేసి, పాదాదిజాను పర్యన్తమైన భూస్థానమున ధరించుచు నీహారమును మాత్రము చూచుచుండును. పాదాదిజానుపర్యన్తమైన అంగమును తిరోహితమైన దానినివలెచూడడు. పిమ్మట అధరభాగము లుప్త మగుటచే జానూపరిదేహము నీహారమగ్నమగుటచే, కలదా? లేదా? అని సందిగ్ధమై విపర్యాసమందినట్లు ప్రతీయమానమగును. అపుడు ఆయాయోగి భూమింజయుడగును. ఇట్లాయోగి జాన్వాదిపర్యన్తమైన జలస్థానమున "చిత్త మును" ధరించినవాడై ధూమమును మాత్రముచూచును. అపుడు అధోభాగము తిరోధానమందును. పిమ్మట, పాయువుతో మొదలగు ఊర్ధ్వభాగము మాత్రము ధూమధూసరమైనదివలె అభాసించును. ఇట్లే మిగిలిన దేహ భాగముగూర్చి తెలిసికొనవలసియున్నది.

ఈవిషయమునే భగవంతుడైన యాజ్ఞవల్క్యుడు ఇట్లు చెప్పెను.

1. శ్లో॥ పాదాదిజానుపర్యంతం పృథివీస్థానముచ్యతే।
అజానోః పాయుపర్యన్తమపాంస్థానంప్రకీర్తితమ్॥

తాత్పర్యము:-

పాదములుమొదలు జానువులువరకునుగల దేహభాగము పృథివీస్థానమని చెప్పబడినది. జానువులు మొదలు పాయుస్థానమువరకుగల భాగము జలస్థానముగా జెప్పబడెను.

2\. శ్లో॥ అపాయోర్హృదయాంతం యద్వహ్నిస్థానం తదుచ్యతే।
హృన్మధ్యాత్తు భ్రువోర్మధ్యం యావద్వాయుకులం భవేత్॥

తాత్పర్యము:-

పాయువు మొదలు హృదయాంతముగల దేహభాగము వహ్నిస్థానముగా జెప్పబడుచున్నది. హృదయమధ్యమునుండి భ్రూమధ్యమువరకుగల భాగము వాయుస్థానము అగును

3 శ్లో॥ ఆభ్రూమధ్యాత్తు మూర్ధాన్తమాకాశమితి చోచ్యతే।
పృథివ్యాం వాయుమాస్థాయ లకారేణ సమన్వితమ్॥

4 శ్లో॥ ధ్యాయన్ చతుర్ముఖాకారం బ్రహ్మాణం సృష్టికారణం।
ధారయేత్ పంచఘటికాః పృథివీజయమాప్నుయాత్॥

తాత్పర్యము:-

భ్రూమధ్యమునుండి మూర్ధాన్తముగల భాగము ఆకాశముగా జెప్పబడుచున్నది పృథివియందు వాయువును నిల్పి లకారముతో గూడినట్టియును, చతుర్ముఖములు ఆకారముగాగల్గినట్టియు, సృష్టికారణమైన బ్రహ్మను ధ్యానించుచు ఐదుఘడియల కాలము వాయుధారణము చేసినచో పృథివీజయమును బొందును. ఇందలి లకారము పృథివికి చిహ్నము.

5 శ్లో॥ వారుణే వాయుమారోప్య వకారేణ సమన్వితం।
స్మరన్నారాయణం దేవం చతుర్బాహుం శుచిస్మితమ్॥

6 శ్లో॥ శుద్ధస్ఫటికసంకాశం పీతవాసనమచ్యుతం।
ధారయేత్ పంచఘటికాః సర్వరోగైః ప్రముచ్యతే॥

తాత్పర్యము :-

వరుణదేవసంబంధముగల జలస్థానమునవాయువు నారోపింపవకార సహితుడైన నారాయణునిస్మరింపవలెను ఆదేవుడు చతుర్భుజుడు శుద్ధస్ఫటికము (తెల్లనిచలువరాయి) కలవాడు పరిశుద్ధమైనస్ఫటికముతో సమానమైన ఛాయ కలవాడు. పీతవస్త్రధారి. (పసుపురంగుపట్టునంచుదాల్చినవాడు) అయ్యచ్యుతుని ఐదుఘడియలకాలము ధ్యానించినచో సర్వరోగములుతొలగిపోవును. వకారమువాయుచిహ్నము.)

7. శ్లో॥ వహ్నావనిలమారోప్య రేఫాక్షరసమన్వితం।
త్ర్యక్షంవరప్రదం రుద్రం తరుణాదిత్యసన్నిభమ్॥

8. శ్లో॥ భస్మోద్ధూళిత సర్వాంగం సుప్రసన్నమనుస్మరేత్।
ధారయేత్ ఘటికాఃపంచవహ్నినాఽసౌనదహ్యతే॥

తాత్పర్యము:-

వహ్నిస్థానమునందువాయువును బంధించి అను నక్షరముతో గూడినట్టియును, త్రినేత్రుడును, వరములొసంగువాడును, మధ్యాహ్న సూర్యునితో సమానుడును, భస్మముతో బూయబడిన సకలదేహముకలవాడును, మిక్కిలి యనుగ్రహముకలవాడునగు రుద్రునిధ్యానింపవలెను. ధ్యానసమయమున ఏదుఘడియలువాయువును బూరించియుంచవలెను. అట్లుచేసినవాడు వహ్నిచే దహింపబడడు.

9. శ్లో॥ మారుతం మరుతాంస్థానేవర్ణదేవసమన్వితం।
ధారయేత్ పంచఘటికాఃవాయువత్ వ్యోమగోభవేత్॥

తాత్పర్యము:-

వాయు స్థానమున యకారముతోడను, ఈశ్వరునితోడను గూడినవాయువును ధ్యానించుచు, ఐదుఘడియలు వాయువును బంధించినచో, వాయువు వలెనే ఆకాశమున సంచరించువాడగును.

10. శ్లో॥ ఆకాశే వాయుమారోప్య హకారోపరిశంకరం।
బిందురూపం మహాదేవం వ్యోమాకారం సదాశివమ్॥

తాత్పర్యము:-

ఆకాశస్థానమున వాయువును ఆరోపించి, హకారముతో గూడినట్టియును బిందురూపుడును, సుఖకరుడును, ఆకాశాకారుడును, సదాశివుడునగు మహాదేవుని చిత్తమున ధ్యానింపవలెను. స్వచ్ఛుడైన రుద్రుని ధ్యానించుచు ముహూర్తకాలమువాయువును బంధింపవలెను. పంచభూతములను జయింపగలవాడగును.

మంత్రము:- "పృథివ్యప్తేజోఽనిలఖే సముత్థితే।
పంచాత్మకే యోగగుణే ప్రవృత్తే।
నతస్యరోగో, నజరా, నమృత్యుః॥
ప్రాప్తస్యయోగాగ్నిమయంశరీరమ్॥"

అను శ్రుతిలో ఈవిషయమేకలదు భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశము, అనువానికిజెందిన దేహభాగములందు యోగాభ్యాసమునర్ద్రాడువలెనుండు నట్టియును, పంచభూతాత్మకమునగు కుండలినీశక్తిని ప్రసరింపజేసి, భగవంతుని ధ్యానించువానికిరోగములుండవు. ముసలితనముండదు. మృత్యువుండదు. వానిశరీరము యోగాగ్నిమయమగును; అని.

ఇదియే పంచభూతజయాత్మికయగు ప్రథమభూమి. దీనిచేతనే ప్రాణజయము జరుగును. పైనజెప్పినట్లుచేసినవానికి ఆకలిదప్పికలుతొలగును.

ఇదియే విశ్వామిత్రుడు శ్రీరామలక్ష్మణుల కుపదేశించిన బలాతి బలవిద్య దాని నభ్యసించినవానికి ఆకాశగమనము పరకాయప్రవేశమును మున్నగునవి సిద్ధించును. ఇంతేకాదు. ఈభూమిని జయింపగా, వశిష్టానర్థానాఖ్యమగు అనగా విశేషించికానరాకుండుట అను సిద్ధిసంభవించును ఎట్లు ?

(1) సమీపములోనున్నను యోగికానరాడు. (2) సమీపమునుండి మాటాడుచున్నను వానికి వినబడదు. (3) గంధమంతటను వ్యాపించినను అఘ్రాణింపబడదు. శరీరముతోగూడియున్నను స్పృశింపబడదు రసముతో గూడియున్నను అస్వాదింపబడదు యోగాభ్యాససహిమచే ఇంద్రియజయము లభించునుగాన, శ్రవణాఘ్రాణస్పర్శాస్వాదములు అయోగికి పొందవు. అతని మనస్సు పరమాత్మలో లీనమగునన్నమాట ఇట్టి శక్తి శివునిచే లభించును. కావున ప్రథమభూమికను అధిష్ఠించియున్న పరమశివునకును పరమశివతా దాత్మ్యముపొందినవానికిని నమస్సులు సమర్పింపబడును.

136. నామము:- ప్రథముడు అను నామముయొక్క అర్థముపైన వివరింప బడెను.

137, 138. నామములు:- "నమఆశవేచ, అజిరాయచ"

ఈయజుస్సున దశేంద్రియవిజయాత్మికమైన ద్వితీయ భూమిని అధిష్ఠించినవానిని గూర్చిచెప్పదొడగెను. "అన్యత్రమనా అభూవమ్; నాశ్రుణవమ్" "మనస్సు ఇతర విషయమునమున్నచో జెవికి ఏమియువినబడదు;"

అను నర్థముగల శ్రుతిచే మనస్సు ఆయాయింద్రియములతోగూడి సావధాన మయిననాడే శ్రోత్రాదీంద్రియములు తమ తమ విషయములందు శక్తికల్గి యుండును. కాని మనస్సుపనిచేయనప్పుడు శ్రోత్రాదులు వీపనినిజేయలేవు; అని తెలియుచున్నది. మనసుతోగూడియేకన్నుచూచుచున్నది. చెవి వినుచున్నది. మిగిలిన ఇంద్రియములును మనసుతోగూడియున్నపుడేవాని పనులనుజేయును.

మంత్రము:- "యద్ధిమనసాధ్యాయతి, తద్వాచావదతి"

మనస్సుతో ధ్యానించినదానినే వాక్కువల్కుచున్నది. అను ఇతర శ్రుతిచే సైతము వాగాదీంద్రియములను మనస్సేనియమించునని తెలియుచున్నది. ఇంద్రియములు మనోఽధీనములను విషయము సిద్ధముకాగా, మనోమాత్రభావనాదార్ఢ్యముచే, మనస్సుప్రవర్తించు విషయములందు మనోఽధీనములైన ఇంద్రియములుపడుచున్నవి. అవి ఆయావిషయములను దెలిసికొనుచున్నవి. మనోబలముచే దూరదేశదర్శనము, దూరశ్రవణము, మున్నగు సిద్ధులు యోగులకు సంభవించుచున్నవి. కావున "ఆశువు" అగుయోగివ్యాపకుడగును. సన్నిహితమైన దేశమందును, లబ్ధవృత్తియైనవాడు, "అజిరుడు" అగును. ఆశువువలె అజిరుడును భగవద్విభూతిమే. అందుచే ఆశురూపుడును, అజిరరూపుడునగు శివుని నమస్కరించుచున్నారు. ఇందు ఆశువు, అజిరుడు, అను నామముల యర్థము వివరింపబడెను.

139, 140. నామములు:- "నమశ్శీఘ్రియాయచ" "శీభ్యాయచ"

మనోజయమే తృతీయభూమిక. అదిసిద్ధించినచో మనోగతిసిద్ధించుననువిషయము శీఘ్రియ శీభ్యనామములందు సూచింపబడెను.

"ఆత్మా బుద్ధ్యా సమేత్యార్థాన్ మనో యుంక్తే వివక్షయా" ఆత్మ బుద్ధితో గూడి ఇంద్రియార్థములను గూర్చి మనస్సును నియోగించును; అను [illegible]చే పై సూక్తిలో జెప్పినట్లు మనస్సు కరణము (సాధనమని) తెలియుచున్నది. అట్టి మనస్సును ప్రమాతృనియమ్యత్వము కలదిగా నిశ్చయించి చెప్పుటచే తన్మాత్ర భావనమేర్పడును. అపుడు యోగిబాలమూకాదులవలె నుండును. అట్టి స్థితిలో నిర్మనస్కత్వము స్వతస్సిద్ధముగానే కల్గును. అదియే మనోజయము. అహంకారావచ్ఛిన్నమైన చైతన్యమే ప్రమాతయని పూర్వము చెప్పబడెను. ఈ మనోజయము పంచభూతజయము కలవానికే జరుగును. మహాత్ముగా ప్రథమ ద్వితీయ భూములను ఉల్లంఘించి, ప్రకృతభూమిని అధిరోహించినవానికి మనోగత్యాదులు సిద్ధించవని మొదటనే తెలిసికొనవలెను.

ఈ శీఘ్రియ, శీభ్య నామములు రెండును మనోజయమును సూచించును.

141. నామము:- "నమ ఊర్మ్యాయ చ"

అహంకారము ద్వివిధమైయున్నది (1) సామాన్యరూపము (2) విశేష రూపము. నేనే పరమాత్మనైయున్నాను; అను విశ్వాసము కలది అహంకారము యొక్క సామాన్యరూపము. ఇదంతయు నాది; నేనే అంతయును; అనెడి విశేషముతో గోచరించునది అహంకారము యొక్క విశేషరూపము. వానిలో విశిష్టమైన అహంకారమును జయించుటయే మధుమతియను ప్రసిద్ధి కల భూమి. మధుమతీభూమి విజయమునే విశేషరూపాహంకార విజయమునుగా తెలిసికొనవలసియున్నది.

"స్థాన్యుపనిమంత్రణే సంగస్మయాకరణం, పునరనిష్టప్రసంగాత్" అను సూత్రమున పతంజలి మధుమతీభూమి విజయమును గూర్చి చెప్పెను. ఆయా స్థానములందుండు దేవులను అనగా ఇంద్రియములను స్థానులు అందురు. వానిని అరికట్టుటయే స్థాన్యుపనిమంత్రణము. ఆ పని జరిగినపుడు లోక సంగముకాని, గర్వముకాని, కల్గియుండరాదని పై సూత్రముయొక్క అర్థము.

అయ్యో! మహానుభావులైనవారు తనవారినిగాభావించి, మనుష్యులనేల పిలుచుచున్నారు? అందులేని పైకిబేర్కొన్న అదృష్టమే మహానుభావులచే మనుష్యులను విలిపించుచున్నదనిచెప్పుదుము. పరికింపగా అదియుక్తమేకదా! వారి వారి శక్తులైన సరస్వత్యాదులతో బ్రహ్మవిష్ణుమహేశ్వరులు వినాఇంద్రాది పిపీలికాంతముగల జీవులకు పుణ్యపాపమయమైన అదృష్టముకలదుకదా! అది స్థూలదేహాశ్రయమునుమాత్రము పొసంగును. సుఖదుఃఖముల నొసంగుటకు సమర్థముకాదు అందుచే అది ప్రాతీతికము, వ్యావహారికమునగు శరీరములలో ఏదోయొకదానిని అపేక్షించును; అనుదానికిగల దృష్టాన్తమును గమనింపుడు. ఇంద్రుడు వృత్రాసురధ్వంసకుడగుటచేవానికి బ్రహ్మహత్యాదోషమువాటిల్లెను. అదోషమువానికి దుఃఖమునొసంగదలచినదై, పండిన కేశములుకలదియును, రక్తవస్త్రముకలదియును మిక్కిలి భీభత్సమునగు వనితాదిశరీరమును ఆశ్రయించినది. అట్టిదేహమును ఇంద్రునకు అంటగట్టినది

ఇంకొకదృష్టాన్తమేమన? స్వప్నాదులలో దుఃఖప్రదమైన అదృష్టము, పిశాచాదివనితలరూపమును ఆశ్రయించి జీవుని గొగలించుకొనుచున్నది. అది సుఖప్రదమైనను స్థూలశరీరమునేకదా ఆశ్రయించినది.

"యదాకర్మసుకామ్యేషు స్త్రియం స్వప్నేషుపశ్యతి।
సమృద్ధింతత్రజానీయాత్ తస్మిన్ స్వప్ననిదర్శనే॥"

అను అర్యోక్తిచే పైవిషయము తెలియుచున్నది. చూడుడు. మానవుడు స్వప్నములందు కామ్యకర్మలవిషయమైవనితను జూచుచున్నాడు ఆ స్వప్ననిదర్శనమందుగల సమృద్ధినెఱుగుము; అని భావము.

ఇంద్రాదిదేవతలు ఆజీవుల సత్త్వోత్కర్షను సహింపనివారై ఉపనిమంత్రణముచేయుచున్నారు. ఇదిగో వీరుచక్కనివనితలు జరామృత్యువులను దొలగించు అమృతమిదిగో. ఇదిగో ఈయపూర్వమైన దేవయానమును

(దివ్యవిమానమును) ఆయుష్మన్తులైన మీరు అధిరోహింపుడు; అనిలోభముకలుగు జెప్పెదరు. జీవులుగావించిన పుణ్యరూపమగు అదృష్టముయొక్క పరిణామ విశేషములే ఉపనిమంత్రముచేయబడుచున్న ఆయాదేవులని యైనను జెప్ప వచ్చును. అయ్యా! ముందుగానే వారికి సిద్ధవిమానాదులు ఎందువలన లభించు చున్నవి? అందురేని, అవన్నియును అదృష్టముచే గల్పింపబడినవే, యని చెప్పుదుము. స్వర్గముకూడ అట్టి నవ్యమైనదేయని యెఱుగుడు.

"త్రసరేణావరేఽపీంద్రః పశ్యతిస్మ జగత్త్రియమ్"

త్రసరేణువులోనుండియు ఇంద్రుడు త్రిజగంబులను జూచుచున్నాడు; అను యోగవాసిష్ఠవచనమున నైవిషయము చెప్పబడెను అందువలన నైన జెప్పిన విశిష్టాహంకారమే ఈమంత్రమందలి ఊర్మిశబ్దముచే జెప్పబడెను.

"అహంకారోర్మయో భూయః ఉత్పద్యన్తేఽవివేకినః"

వివేకహీనునిలో అహంకారోర్మ్ములు మఱలపుట్టుచున్నవి; అనెడి వచన ముచే అహంకారమనే ఊర్మిగా దెకిసికొనవలసియున్నది. అయ్యూర్మిని జయించినవాడే ఊర్మ్యుడు; శివస్వరూపుడు. అతనికి నమస్కారము.

142. నామము:- "నమఃఅవన్యాయచ"

"నిర్మాణచిత్తాన్యస్మితామాత్రాత్" నేను అన్నియునగుచున్నాను; అని యోగిచిత్తనిరోధమున భావించును. అపుడు మూలకారణమును, అస్మితా మాత్రమును అహంకారపూర్ణమునగు మనస్సుజయింపబడును. అందువలన యోగి, వ్యస్మితకాయములందు అగ్నికణములవలె సంచరించును; అనెడి పాతంజలిసూత్రమును పరిశీలించినచో, మనోజయమువలనయోగి, బహు కాయములను నిర్మించుసామర్థ్యమును, అందు ప్రవేశించుశక్తినిపొందునని తెలియుచున్నది. "ప్రదీపవదావేశః తథాహిదర్శయతి" అనెడి శారీరిక సూత్రము ఈవిషయమునేచెప్పుచున్నది. ఎట్లు?! ఒకేదీపము అనేకమైన వస్తువులందును, పెక్కువత్తులందును ప్రవేశించును. అటులనే విద్వాంసుడు

యోగసామర్థ్యముచే శుద్ధ సత్త్వపరిణామరూపములైన అనేక శరీరములందు ప్రవేశించును. అందువలన అస్మితామాత్రమును అనుసంధించువానికి, విక్షేపావరణశక్తులుతొలగుటచే నిశ్చలస్థానమువలె ఏకాగ్రతకల్గును ఈవిషయమే "అవస్వన్య" నామముచే జెప్పబడుచున్నది. పరమేశ్వరుడు స్థిరజలము నందువలె జీవస్వరూపమునఉండును. అందుచే అవస్వన్యుడగుచున్నాడు. కావున నమస్కరింపబడుచున్నాడు.

**143. నామము:- "నమస్స్రోతస్యాయచ"**

"సలిలఏకోద్రష్టాఽద్వైతోభవతి" పరమాత్మ సలిలరూపుడై అద్వైతుడై సృష్టినిజూచుచున్నాడు; అని యర్థము. చిదాత్మయైన పరబ్రహ్మసలిలతుల్యుడు అని పైమంత్రమువలన దెలియుచున్నది. పరమాత్మ స్రోతస్సువలె ప్రవహించుసంసారమున జీవరూపముననుండును. కావున స్రోతస్యనామకుడై నమస్కరింపబడుచున్నాడు.

**144. నామము:- "నమోద్వీప్యాయచ"**

సమష్టి మాయోపాధియైన బ్రహ్మాండముద్వీపమువంటిది. అందు ఈశ్వరరూపమున బరమాత్మకలడు. కావున పరమేశ్వరుడు ద్వీప్యనామకుడై నమస్కరింపబడుచున్నాడు.

పంచమానువాకము సమాప్తము

## -: షష్ఠానువాకము :-

**145. నామము:- "నమోజ్యేష్ఠాయచ"**

గడిచినయనువాకమున పంచవిధభూమికావిజయము చెప్పబడెను. ఇపుడు ఇందు ప్రత్యగాత్మస్వరూపము చెప్పబడుచున్నది. ఒకే పరమాత్మను విశుద్ధసత్త్వమైనమాయ, ఉపాధిగాగల్గియున్నపుడు, ఈశ్వరుడని స్తుతిచేయుచున్నారు

ఆ పరమాత్మనే మలినసత్వప్రధా మైన లింగశరీరము ఉపాధిగాగల్గి యున్నపుడు జీవుడని చెప్పుచున్నారు. ఈ రెండు ఉపాధులకును ఒకే చైతన్యముసాక్షీమాత్రమైయున్నది. ఆసాక్షీచైతన్యమునే ప్రత్యగాత్మ, పరమాత్మ అనుపదములతో జెప్పుచున్నారు ప్రజ్ఞయనునది అరవభూమిక. దివ్యపద్ధతిని. దివ్యసత్యమును భరించుటయే ఆరవభూమిక యొక్కలక్షణము. దానినే ఋతంభరయందురు. అట్టి ప్రజ్ఞాభూమికలోనున్నయాతడు సాక్షియైన ప్రత్యగాత్మ. అతడే జాగ్రత్, స్వప్న, సుషుప్తులనెడి అవస్థాత్రయమునకును సాక్షిగానున్నాడు. అతడే అధ్యాత్మప్రకాశకుడని, నిర్విచార వైశారద్యము కల వాడని బుద్ధిమంతులు విచారించి తెలిసికొనుచున్నారు. అట్టి ప్రత్యగాత్మయే, విద్య, ఐశ్వర్యము మున్నగువానిచే అధికుడై జ్యేష్ఠనామకుడగుచున్నాడు. ఆతనికి నమస్కారము.

146 నామము:- "నమః కనిష్ఠాయచ"

సాక్షియైన ప్రత్యగాత్మయే విస్మృత స్వరూపుడై, భ్రాంతుడువలె, సంసారివలె ప్రవర్తించువాడై, కనిష్ఠుడగుచున్నాడు నమస్కరింప బడుచున్నాడు.

147. నామము:- "నమః పూర్వజాయచ"

"సతోబంధుమసతినిరవిందన్" అను శ్రుతిలో జెప్పినట్లు పరమాత్మ ముందు సత్స్వరూపుడై జన్మించి పిమ్మట అసత్తుతో బంధమేర్పఱచు కొనెను. కావున పూర్వజుడాయెనని తెలియుచున్నది. ఆలోచింపగా అతడు దేహముకంటెముందుగానే ప్రసిద్ధుడైయుండెను

143. నామము:- "నమో౽పరజాయచ"

జీవులకు దేహాదులు జనించిన తర్వాతను మహాదేవుడు వారికి బాల్య యౌవనకౌమార, వార్ధకావస్థలను బొందించును అందుచే ఆతనికి అపరజ నామమేర్పడెను ఆనామముతో మహాదేవుడు నమస్కరింపబడుచుండెను.

149. నామము:- "నమో మధ్యమాయచ"

మహాదేవుడు తరుణావస్థా సాక్షియగుటచే మధ్యముడాయెను. ఆతనికి నమస్కారము.

150. నామము:- "నమో ఽపగల్భాయచ"

మహాదేవుడు బాల్యావస్థాసాక్షియైనకారణమున అపగల్భనామకుడాయెను. ఆతనికి నమస్కారము.

151. నామము:- "నమో జఘన్యాయచ"

లోకమున వృద్ధావస్థను అంద ఱునునిందింతురు అందుచే దానికి జఘన్యమని పేరు అట్టి వార్ధక్యమునకు పరమేశ్వరుడే సాక్షి కావున జఘన్య పదముచే మహేశ్వరుడు స్తుతింపబడుచున్నాడు.

152. నామము:- "నమో బుధ్నియాయచ"

సంసారమునకు మూలకారణమైన అవిద్యను బుధ్నము అందురు. దానిని ప్రకాశింపజేయువాడు మహాశివుడే. కావున అతడు బుధ్నియనామకుడై నమస్కరింపబడుచున్నాడు.

153 నామము:- "నమస్సోభ్యాయచ"

సంసారియనగా జీవరూపుడు. మహాశివుడు జీవరూపుడై పుణ్యపాపములనెడి ఉభయములతోగూడి మెఱగుచున్నాడు. కావున సోభ్యనామకుడై నమస్కరింపబడుచున్నాడు.

154 నామము:- "నమః ప్రతిసర్యాయచ"

ప్రతిసరము అనగా కంకణము. దానిరూపమునందు అన్తర్హితుడైయుండి జీవులతోగూడి మెలగుటచే మహాశివుడు ప్రతిసర్యుడాయెను. అంతేకాదు. జీవరూపమున నున్నందున శివుడు జీవుడువలె బుద్ధియుక్తుడు కాక కృతవివాహుని వలె నున్నవాడు కావున ప్రతిసర్యనామకుడై నమస్కరింపబడుచున్నాడు.

**155. నామము:- "నమోయామ్యాయచ"**

పరమేశ్వరుడు జీవరూపధారియైపాపములు బనర్చి, తత్ఫలమనుభవించ యమలోకము చేరనర్హుడైయుండెను. అందుచే యామ్యుడాయెను.

**156. నామము:- "నమఃక్షేమ్యాయచ"**

పరమశివుడు "బహూస్యాంప్రజాయేయేతి" అను శ్రుతిలో జెప్పినట్లు బహురూపజీవరూపుడై, బహుజన్మార్జితపుణ్యవశమున క్షేమమును (మోక్షమును) బొందనర్హుడై క్షేమ్యనామకుడై నమస్కరింపబడెను.

**157. నామము:- "నమఉర్వర్యాయచ"**

సర్వసస్యాఢ్యయైన ఉర్వర, శక్తియైన మాయయే. అట్టిమాయాశక్తిని ప్రకాశింపజేయువాడు ఉర్వర్యుడు అగును. అతడు పరమశివుడే కావున నమస్కారార్హుడని తెలియుచున్నది.

**158. నామము- "నమఃఖల్యాయచ"**

ఖలులైన కామక్రోధాదులను ప్రకాశింపజేయువాడు ఖల్యుడు. అతడు శివుడే కాన నమస్కారార్హుడు అయెను.

**159. నామము- "నమశ్శ్లోక్యాయచ"**

శ్లోకములనగా వేదమంత్రములు. వానిచే ప్రతిపాదింపబడు మహిమ కలవాడు కాన పరమశివుడు శ్లోక్యుడై నమస్కరింపబడుచున్నాడు.

**160. నామము- "నమోఽవసాన్యాయచ"**

అవసానమనగా చివరిభాగము, వేదముల అవసానములు చివరలు ఉపనిషత్తులు. వానియందు శివునిమహిమ ప్రతిపాదింపబడును. అందుచే

అతడు అవసాన్యుడాయెను. అతడే కర్మకాండలో కర్మకర్తగా ప్రమాతగా పేర్కొనబడెను. అతడే ఉపనిషత్తులచే అసంగిగా (లోకసంబంధములేనివాడుగా) అసంసారిగా జెప్పబడెను. అందుచే అవసాన్యుడుగా అవసానములందు ఉండువాడుగా పేర్కొనబడి నమస్కరింపబడుచున్నాడు.

161. నామము:- "నమోవన్యాయచ"

దుస్తరమగు సంసారమేవనము. అందు జీవరూపమునను౦డు అర్హుడు అగుటచే శివుడు వన్యుడై నమస్కరింపబడుచున్నాడు.

162. నామము:- "నమఃకక్ష్యాయచ"

కక్షమనగా పాపపుణ్యసమూహము. పరమశివుడు జీవరూపుడై పాప పుణ్యసమూహమును బొందనర్హుడైయుండెను. అందుచే కక్ష్యనామకుడై నమస్కరింపబడుచున్నాడు.

163 నామము:- "నమశ్శ్రవాయచ"

పరా, పశ్యన్తీ, మధ్యమా, వైఖరీ అనెడి వాక్కులు శ్రవములే శబ్ద ములే. వానిని ప్రకాశింపజేయువాడు పరమశివుడు కాన శ్రవనామకుడై నమస్కరింపబడుచున్నాడు.

164. నామము:- "నమఃప్రతిశ్రవాయచ"

విశేషముగా వినబడువైఖరీవాగ్రూపము, వైఖరీవాక్ప్రాప్తియు శివుడే కాన అతడు ప్రతిశ్రవనామకుడాయెనని తెలియుచున్నది.

165. నామము:- "నమఆశుషేణాయ"

మహాదేవుడు జీవరూపుడుకూడ. కావున ఆశుగామినియైన వేగముగాఁ బ్రకృతిలోఁ బ్రసరించు ఇంద్రియరూపసేనకలవాడుఅయెను. అందుచే ఆశు షేణనామకుడై నమస్కరింపబడుచున్నాడు.

166. నామము:- "నమఆశురథాయచ"

భగవంతుడైన పరమశివునియొక్క రథము అనగా దేహరూపరథము ఆశువు (అతిశీఘ్రముగాబోవునది), కావున మహాదేవుడు ఆశురథుడై నమస్క రింపబడుచున్నాడు.

167. నామము:- "నమ శూరాయచ"

శ్లో॥ వికారహేతౌసతి విక్రియంతే। యేషాంనచేతాంసితఏవధీరాః"

అను సూక్తితో జెప్పినట్లు మనోవికారహేతువగు త్రిపురసుందరి వామ భాగ మునయున్నను శివుని చిత్తము చలింపలేదు. అందుచే శివుడు శూరుడు ధైర్య వంతుడు అయి నమస్కరింపబడుచున్నాడు.

168 నామము:- "నమోఽవభిందతేచ"

జీవరూపుడైన శివుడు వివేకముగల బుద్ధితో కామక్రోధాదిశత్రువులను భేదించును. తనవలెదన భక్తులను సైతము కామాదివిజేతలను గావించును, కావున "అవభిందన్" నామకుడై శివుడు నమస్కరింపబడుచున్నాడు

169. నామము:- "నమోవర్మిణేచ"

జీవరూప శివుడు. వర్మ = ఆవరణము కల్గియుండెను. కాన వర్మిఅయెను

170. నామము:- "నమోవరూథినేచ"

హృదయమనెడి రథగుప్తిస్థానమున నివసించువాడు కావున పరమేశ్వ రుడు వరూథిఆయెను.

171. నామము:- "నమోబిల్మినేచ"

హృదయమునగల నూటయొక్కనాడులకు బిల్మాలనిపేరు. వానిని ప్రకాశింపజేయు పరమశివునకు బిల్మియను నామము కలదు. ఆతనికి నమస్కారము.

T. T. D. GIFT BOOK



172. నామము:- "నమఃకవచినేచ"

పంచమహాభూతావరణరూపమైన కవచములుకలవాఁడు పరమశివుడు. కాన అతడు కవచిఅయ్యెను. జీవరూపశివుడు భూతకంచుకీ విముక్తుడై మఱల శతివముడైపరుఁడైయుండెను. పంచభూతాత్మకకంచుక నిర్ముక్తుడైన జీవుడు పరాశక్తికి బతివముడైయుండెను. అందుచే గవచియాయెనని తెలియుచున్నది.

173. నామము:- "నమశ్శ్రుతాయచ"

వేదములందు దఱచుగా మహాదేవుడే, వినబడుచున్నాడు. కాన శ్రుతుడాయెను.

174. నామము:- "నమశ్శ్రుతసేనాయచ"

శక్తిసహిత శివకేశవస్వరూపుడు పరమాత్మ వారిసేనయు శ్రుతము ప్రసిద్ధము, సకల జీవుల ఇంద్రియములు శివకేశవసేనలే వానిప్రభావము ఎల్లరకును శ్రుతమే. కాన బరమాత్మ శ్రుతసేనుడై నమస్కరింపబడుచున్నాడు.

-: షష్ఠానువాకము సమాప్తము :-

## -: సప్తమానువాకము :-

175. నామము:- "నమోదుందుభ్యాయచ"

ఆరవయనువాకమునఁ బ్రత్యగాత్మస్వరూపుడైన రుద్రుడు, ప్రమాత, సాక్షి అనెడి ఉభయస్వరూపములతోఁ జెప్పఁబడెను. పిమ్మటను ఇప్పుడు ఈ యేడవయనువాకమున జగత్సృష్టి మున్నగు వానికి గర్తమైనట్టియు, మాయోపాధికుడునగు ఈశ్వరునియొక్క స్వరూపము ఇందుఁ జెప్పబడుచున్నది దీనిని సావధానముగాఁ దెలిసికొనవలెను.

ప్రమాతయొక్క బుద్ధియందుండు నిద్ర "ఆవరణము, విక్షేపము" అను రెండు శక్తులు కల్గియున్నది. అది ప్రమాతనావరించి, వానియందుఁ గ్రొత్తగా జీవేశ్వరులను నిర్మించుచున్నది. స్వప్నమున్నంతకాలము ఆజీవేశ్వరులు వరుసగా "నియమ్యుడు, నియన్త" అను భావముతోనున్నప్పటికిని ప్రమాతకు స్వస్వరూపజ్ఞానముకలుగగానే ఆక్షణముననే వారిద్దఱును నశించుచున్నారు. ఆ జీవేశ్వరులు నూతనకల్పితులుకాన మృషాత్వము(అసత్యత్వము) వారియందుఁగలదు. అందుచే వారు నశించుచున్నారు. అధిష్ఠానమైన ప్రమాతృచైతన్యముమాత్రము నశింపదు. విక్షేపావరణశక్తులు రెండును గల్గినట్టియును, ప్రత్యగాత్మ నిష్ఠయునగు మాయయుఁ ప్రమాతృచైతన్యమువలె సత్యమేయగుటవలన, ఈ సుషుప్త్యావస్థయందును ప్రత్యగాత్మను ఆవరించి, వానియందు క్రొత్తగాజీవేశ్వరులను నియమ్యనియన్తృభావముతోనున్నట్లు నిర్మించి, వారికి లోకవ్యవహారము జరుగుటకుగాను జగత్తునుగూడ సృష్టించుచున్నది. జీవస్వరూపుడైన ప్రత్యగాత్మకు అవబోధము (జ్ఞానము) కల్గిన సమయమునందే నూతనులైన జీవేశ్వరులు ఇరువురును జగత్తుతో సహా విలీనులు అగుచున్నారు మృషాభూతుడైనను ఆయీశ్వరుడు సంసారమున్నంత పర్యంతము జీవునితోఁగూడియే ఉండుచున్నాడు.

అయ్యా! స్వరూపస్థితుడైన ఒకే జీవునితో విలీనుడైన ఈశ్వరుడు ఇతరులైన బద్ధజీవులను ఎట్లునియమించఁగలడు? అనవీలులేదు. ముక్తజీవుని దృష్ట్యావాని లయము జరిగినను ఇతరదృష్టితోఁ జూచినపుడు ఆయీశ్వరుడున్నాడని అంగీకరింపవచ్చును ఒక బుద్ధజీవునిదృష్టిచే స్వప్నమందలి ఈశ్వరుడు విలీనుడైనను సుప్తుడైన ఇతరునిదృష్ట్యా, వానిలయము కుదురదు కదా! అటులనే ఇచటను జరుగును. దీనినుద్దేశించియే వాచస్పతిమిశ్రులు ప్రతిజీవునకును స్వప్నాదిప్రపంచభేదమును కలదనియు. ఆ భేదముచేతనే ఈశ్వరభేదమునుగలదను ప్రత్యభిజ్ఞను అతిసాదృశ్యముచే నిర్ణయించెరి యథార్థము చెప్పవలెనన్న! భూమిగర్భమునన్నను, నిధియున్నగుహానిని, సంధిని

గనుగొను అంజనములేనిదే చక్షుష్మంతుడైనను ఎవ్వడును జూడలేడు అటులనే ఈ జగత్తునందును ప్రాక్సిద్ధుడైన ఈశ్వరుని విద్యయనెడి (జ్ఞానమనెడి) అంజనములేనిదే ఎవ్వడను జూడలేడు అందువలన జగత్తును అయీశ్వరుని జూచుటకు విద్యయే అంజనముగానున్నది. ప్రాతిభాసికుడైన అయీశ్వరుని జూచుటలో నిద్ర అంజనముగానున్నదికదా! అందుచే ముక్తలక్షణుడైన ఈశ్వరుని యొక్క ప్రభావాతిశయమును ఇట్లుచెప్పెను.

యోగమున యోగిచెవులను మూసికొని దశవిధధ్వనులను వినుచున్నాడు వానిలో 'చిణ్'' అనునది మొదటిది. చిణీ చిణ్ అనునది ద్వితీయము ఘంటానాదము తృతీయము శంఖనాదము చతుర్థము. తంత్రీనాదము పంచమము. తాళనాదము షష్ఠము వేణునాదము సప్తమము. మృదంగనాదము అష్టమము. భేరీనాదము నవమము. మేఘనాదము దశమము. అని యీ విషయము హంసోపనిషత్తులో జెప్పబడినది. యోగమున యోగి, మనస్సు మున్నగు ఇంద్రియములను ఏకాగ్రస్థితిలోనుంచి, ఆ సమాధిస్థితిలో యథాక్రమముగా శబ్దములను వినుచున్నవాడై, తొమ్మిదవదగు భేరీనాదమును విననప్పుడు శుద్ధసత్త్వోపాధికుడగు వాసుదేవుని సాక్షాత్కరింపజేసికొనుచున్నాడు. పిమ్మట, పదవదగు దుందుభినాదమును అభివ్యంజింపజేయుమహాదేవుని సాక్షాత్కారమును బొందుచున్నాడు. కాన దుందుభ్యుడైన మహాశివునకు నమస్కారము.

### *176.* నామము- "నమఆహనన్యాయచ"

"ఆహన్యతే అనేనేతి ఆహనః = ఇచ్ఛాదండః" అను వ్యుత్పత్తిచే ఆహనము ఇచ్ఛాదండమని తెలియుచున్నది. అదికుండలినీశక్తిని ఉత్థాపనచేసి, ధ్వనిని అభివ్యంజింపజేయును. కావున మహాదేవుడు ఆహనన్యనామకుడై నమస్కరింపబడుచున్నాడు

*177.* నామము:- "నమోధృష్ణవేచ"

భీషాస్మాద్వాతః పవతే, భీషోదేతిసూర్యః అను శ్రుతిచే వాయువు, సూర్యుడును మహాదేవునిచెంత భీతులై మెలగుచున్నారని తెలియుచున్నది. అందుచే శివుడు వాయువుకంటె, సూర్యునికంటెను ధైర్యశాలియై నమస్కరింపబడుచున్నాడని తెలియుచున్నది.

*178.* నామము:- "నమః ప్రమృశాయచ"

"యస్యజ్ఞానమయంతపః" అను శ్రుతిచే శివునితపస్సుజ్ఞానమయమని తెలియుచున్నది. అతడు జ్ఞానదృష్టితో జీవులను విమర్శించి రక్షించెను; కావున, పరమేశ్వరుడు ప్రమృశనామకుడై నమస్కరింపఁబడుచున్నాడు.

*179.* నామము:- "నమోదూతాయచ"

"అగ్నిందూతంవృణీమహే" అను శ్రుతిచే అగ్ని, దేవదూతయని తెలియుచున్నది. "రుద్రోవాఏషయదగ్నిః" అను శ్రుతిచే రుద్రుడు అగ్నిరూపుడని తెలియుచున్నది. రుద్రుడు అగ్నియై దేవదూతయై దేవకార్యము తీర్చుటచే దూతనామకుడై నమస్కరింపఁబడుచున్నాడు.

*180.* నామము:- "నమః ప్రహితాయచ"

మహాదేవుడు మిత్రరూపుడై అనగా సూర్యస్వరూపుడై లోకమునకు ప్రకర్షముగా హితుడాయెను. "ద్యావుపశ్యానయుజానఖాయో" అను శ్రుతిచే ఆ విషయము తెలియును. కాన అతడు ప్రహితుడై నమస్కరింపఁబడుచున్నాడు.

*181, 182.* నామములు:- "నమోనిషంగిణే"

"నమఇషుధిమతేచ" అను ఈ రెండు నామముల యర్థమును ఇంతకు మున్నే వివరింపఁబడెను.

**183. నామము:- "నమస్తీక్ష్ణేషవేచ"**

కామక్రోధాదులు అన్నియును శివునిచే జీవులపైఁ జిమ్మఁబడు తీక్ష్ణేషువులాయెను. కావున శివుడు తీక్ష్ణేషువాయెను. నమస్కరింపఁబడెను.

**184. నామము:- "నమఆయుధినేచ"**

ఆసమన్తాత్ అనగా భూమ్యాకాశజలగోళములందంతటను ఉండి యుద్ధముచేయువాడు కావున శివుడు ఆయుధినామకుడై నమస్కరింపబడు చున్నాడు.

**185. నామము:- "నమస్స్వాయుధాయచ"**

ధర్మార్థకామమోక్షములనెడి నాల్గును (1) నిషంగము, (2) ఇషుధి (3) ఆయుధము (4) ధన్వ అను నాల్గురూపములతోనుండెను. అందుచేఁ జతుర్విధరూపుడు పరమేశ్వరుడు. సగుణమూర్తియైన భగవంతుడు శివుడు. అతడు లోకరక్షణకే, జీవరక్షణకే పైనాల్గు ఆయుధములతోఁగూడియుండెను అను విషయము

మంత్రః- అహిరివభోగైఃపర్యేతిబాహుం।
జ్యాయాహేతిం పరిబాధమానః।
హస్తఘ్నోవిశ్వావయునానివిద్వాన్।
పుమాన్పుమాంసంపరిపాతు విశ్వతః"

అను శ్రుతివలనఁ దెలియుచున్నది. సర్పముభోగములతో (పడగలతో)గూడియున్నట్లు పరమేశ్వరుడుచేతిలో హేతియైనశూలముతోఁగూడియున్నాడు. నారితోఁగూడినవిల్లుకల్గియున్నాడు. అవి జ్ఞానవైరాగ్యాదిరూపములు కల్గియున్నవి. అందుచే శోభనమైనవి. అతడు విద్వాంసుడు కాన వానితోవిశ్వములను రక్షించుచున్నాడు; అని పై శ్రుతితెల్పుచున్నది. అందుచే శివుడు స్వాయుధుడై నమస్కరింపబడుచున్నాడు.

### 186. నామము:- "నమస్సుధన్వనేచ"

క్రోధమే శివునికి నిషంగము. కర్మసముదాయమే ఇషుధి. (బాణము లుండునంబి) కామక్రోధాదులే ఇషువులు. ఈ ఇషువులు చక్కగాఁ గలవాడు కావున శివుడు సుధన్వుఁడాయెను. అతని ధనుస్సు బుద్ధిరూపము. వీనితో శివుడు జ్ఞానులను రక్షించుచు, అజ్ఞానులను సంసారమునఁ ద్రోయుచున్నాడు. సర్వాంతర్యామియగునాతడు సుధన్వనామకుడాయెను.

### 187. నామము:- "నమస్స్రుత్యాయచ"

*మంత్ర:- "దక్షిణేనపథార్యమ్ణః పితృలోకం వ్రజన్తి"*

అను శ్రుతిలో సూర్యమండలము భేదించుకొని పితృలోకమునకేగువారు దక్షిణమార్గమునఁ బోవుదురని తెలియుచున్నది. అదియే స్రుతి అనగా స్వల్పమైన దేవమార్గము. అందుండువాడు కాన శివుడు స్రుత్యనామకుడై నమస్కరింపబడుచున్నాడు.

### 188. నామము:- "నమః పథ్యాయచ"

"పంథాః" అనగా బ్రహ్మలోకమార్గము. అది "తేఽర్చిరభిసంభవన్తి" అను శ్రుతిలోఁ బ్రసిద్ధమైయున్నది. దానిలో జీవులను బ్రవర్తింపజేయును. కావున మహాదేవుడు పథ్యనామకుడై నమస్కరింపఁబడుచున్నాడు.

### 189. నామము:- "నమః కాట్యాయచ"

దుష్కర్మఫలానుభవమునకై జీవులు కట అనగఁ గుత్సితమైన నరకాది మార్గమున ఈ మహాదేవుని ప్రేరణచే, అటనిట తిరుగుచున్నారు. నిషిద్ధాచరణమార్గమును బ్రవర్తింపఁజేయువాడు కావున "కాట్య" నామకుడై శివుడు నమస్కరింపఁబడుచున్నాడు.

## 190. నామము:- "నమోనీప్యాయచ"

నీపపదముచే మణిద్వీపము ఉపలక్షింపఁబడును. అందుండు దేవతలను ఉపాసించుమార్గమునఁ బ్రవర్తింపజేయువాడు పరమేశ్వరుడే కావున నీప్యనామకుడాయెను.

శ్లో॥ "స్వతంత్రంతేతంత్రం క్షితితల మవా తీతరమిదమ్"
అను సూక్తిలో భగవత్పూజ్యపాదుడు ఉపాసనామార్గప్రవర్తకుడు పరమేశ్వరుడే అని చెప్పెను.

## 191. నామము:- "నమస్సూద్యాయచ"

సూదులవలె (వంటవారివలె) కర్మకారులైన జీవులు మెలగెడి మార్గము సంసారము. అట్టి సంసారమార్గమును బ్రవర్తింపఁజేయువాడు మహాదేవుడే. కాన అతడు సూద్యనామకుడై నమస్కరింపఁబడుచున్నాడు.

## 192. నామము:- "నమస్సరస్యాయచ"

సర్వమార్గములందును సరసమైన మోక్షమార్గమును బ్రవర్తింపఁజేయువాడు కావున మహాదేవునకు సరస్యనామమువాటిల్లెను.

మంత్ర- "రసో వైసః రసగ్ హ్యేవాయంలబ్ధ్వానందీభవతి"
అను శ్రుతిలోఁ జివాత్మయైన శివుడు రసరూపుడనియును వానితోఁగూడియున్నజీవుడు సర్వకామములనుబొందుచున్నాడనియును దెలియుచున్నది.

మంత్రః- ఈ విషయమునే "సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహబ్రహ్మణా విపశ్చితా" అను శ్రుతితెలియఁజేయుచున్నది.

## 193. నామము:- "నమోనాద్యాయచ"

"ఇడాపింగళాసుషుమ్నా నాడులుమూడును శరీరమందలినదులు. వర్ణసామ్యముచే క్రమముగా అవి గంగాయమునా సరస్వతీతుల్యములైయున్నవి. వానిలో గోచరించువాడు కావున శివుడు నాద్యుడై నమస్కరింపఁబడుచున్నాడు.

*194. నామము:- "నమో వైశంతాయచ"*

వేశంతమువలె అనగా అల్పసరస్సువలె శివుడు అర్ధప్రకాశుడై యుండెను. అందుఁ బ్రకాశమానుడగుటచే శివుని వైశంతనామమున స్తుతించి నమస్కరించుచున్నారు.

*195. నామము:- "నమః కూప్యాయచ"*

సూ:- "కంఠకూపే క్షుత్పిపాసానివృత్తిః" అనెడి పాతంజలిసూక్తిచే (గంఠ కూపమునకు "కూప" మనుసంజ్ఞకలదు; అని తెలియుచున్నది. అందు అమృతరూపముననున్న శివుడు కూప్యనామకుడై నమస్కరింపఁబడుచున్నాడు.

*196. నామము:- "నమో ఽవట్యాయచ"*

అవటమనగా ఆధారచక్రము. అందు "కుండలినీరూపముననుండి, విరాజమానుఁడగుటచే మహాదేవుని అవట్యుఁడందురు.

197. నామము:- "నమో వర్ష్యాయచ"

మహాశివుడు చంద్రకుండలినీరూపమున అమృతమును వర్షించుటచే వర్ష్యనామకుడై నమస్కరింపఁబడుచున్నాడు.

198. నామము:- "నమో ఽవర్ష్యాయచ"

మహాదేవుడు అగ్నికుండలినీరూపమునను సూర్యకుండలినీరూపమున నుండి, జలశోషకుడగుటచే అవర్ష్యనామకుడై నమస్కరింపఁబడుచున్నాడు.

199. నామము:- "నమో మేఘ్యాయచ"

జీవుల శరీరములందలినాడులు మేఘసదృశములు. వానియందు జలాగ్నివాయురూపముననుండుటచే శివుడు మేఘ్యనామకుడై నమస్కరింపఁ బడుచున్నాడు.

200. నామము:- "నమోవిద్యుత్యాయచ"

శ్లో॥ "అహంవైశ్వానరోభూత్వాప్రాణినాందేహమాశ్రితః"

అను గీతాసూక్తిచే ప్రాణులదేహమునఁ బరమాత్మవైశ్వానరరూపమున (అగ్ని రూపమున) నున్నట్లు తెలియుచున్నది. అదియే జఠరాగ్ని. అదియే విద్యుత్తు. దాని రూపముననుండుటచే మహాశివుడు విద్యుత్యనామకుడై నమస్కరింపఁ బడుచున్నాడు.

201. నామము:- "నమఈధ్రియాయచ"

ఈధ్రమును అనగా నిర్మలమై ప్రకాశించు శుద్ధసత్త్వమును బ్రకాశింపఁ జేయువాడై, కారణోపాధియైయుండుటచే, శివుడు ఈధ్రియనామకుడై నమస్క రింపఁబడుచున్నాడు.

202. నామము:- "నమఆతప్యాయచ"

రజఃప్రధానమైన ఆవరణశక్తియే ఆతపము. దానితోఁగూడి హిరణ్య గర్భరూపముననున్నవాడగుటచే శివుడు ఆతప్యనామకుడై నమస్కరింపబడు చున్నాడు.

203. నామము:- "నమోవాత్యాయచ"

వాతావరణోపలక్షితమైన విశ్వసమూహమేతపస్సు. అదియే వాత్యుడైన విరాట్టు. కావున శివుడు వాత్యనామకుడై స్తుతింపబడెను.

204. నామము:- "నమోరేష్మియాయచ"

శర్కరాపాషాణాదులవలె జంతువులకుకామకర్మాదులు దుస్తరములు. అట్టికామాదులతోనిండిన అవిద్యాశరీరమును రేష్మమందురు. ప్రకృతియగు అయవిద్యలోనుండి పరమేశ్వరుడు సకలజీవులను సంసారమునఁ బ్రవర్తింప జేసి నశింపజేయును. కావునఁ బరమశివుడు ఆరేష్మలోనుండుటచేరేష్మియ నామకుడై నమస్కరింపబడుచున్నాడు.

**205. నామము:-** "నమోవాస్తవ్యాయచ"

తర్కశాస్త్రమునఁ జెప్పినట్లు శబ్దాదులువస్తువులగును వానిరూపమున నుండుటచే శివుడు నమస్కరింపఁబడుచున్నాడు.

**206. నామము:-** "నమోవాస్తుపాయచ"

జీవుల శరీరము గృహము. అదియే వాస్తువు దానిలోనుండి దానిని రక్షించుటచే శివుడు వాస్తుపనామకుడై నమస్కరింపఁబడుచున్నాడు.

## షష్ఠ, సప్తమానువాకములు సమాప్తము

## -: అష్టమానువాకః :-

**207. నామము:-** "ఓం నమస్సోమాయచ"

సప్తమానువాకమున ఈశ్వరుడు, జీవుడు, ఇరువురును మాయా విద్యోపాధినులైయుండిరని చెప్పఁబడెను. ఇపుడు ఈయష్టమానువాకమున జీవేశ్వరులకు ఆశ్రయమైనది ఉపాధిహీనమైన పూర్ణచైతన్యమేయని చెప్పఁబడుచున్నది.

"నమస్సోమాయచ" అను ఈ యనువాకమున ఈ విషయవిచారము కలదు. దీనికి బీజమేమన? శుద్ధ చిన్మాత్రను ఆశ్రయించినది మాయ దాని యొక్క అవాంతరశక్తులు అవిద్యలు "మాయ, అవిద్య" అను రెండును జీవేశ్వరులకు ఉపాధులని వేదాన్తులయొక్క ప్రక్రియ.

అయ్యా! మాయావిద్యలయొక్క ప్రతిబింబములే జీవేశ్వరులని చెప్పి నచో, వారియు పాధులు ప్రతిబింబపక్షపాతులగుటచే బింబమైన చిదాత్మ ఉపాధిలేనిదిఅగును. అపుడు ఆచిదాత్మకుఁ గాలత్రయమందును సంసారము లేదన్నమాట. ఓమితిచేత్ = అలాగుననేకానిండు; అందు రేని ప్రతిబింబమైన

జీవేశ్వరులు మృషలగుటచే వారియొక్క స్వరూపహానియే మోక్షమనుస్థితి సంభవించును. అంతేకాదు. మాయోపాధి, కర్మజ = కర్మచేఁగల్గినది, కానందున, నిత్యమగుటవలన దానితో సంక్రాంతికల ఈశ్వరునకు దాటస్థ్యమే కల్గును. అందువలన "క్లేశకర్మవిపాకాశయై రపరామృష్టః పురుషవిశేష ఈశ్వరః" అనుయోగమతము తదవస్థమే (తాటస్థ్యమే) అగును. దానినెవ్వ రంగీకరింపరు. తదవస్థమగుటయు నిషేధింపఁబడుచున్నది. పైయోగ సూత్రార్థమేమన?

"క్లేశాః = అవిద్యాదులు; కర్మాణి = కుశలాకుశలములు; విపాకః = కర్మఫలము. ఆశయాః = తదనుగుణమైనవాసనలు. పైనాల్గును మనస్సు నందేయుండినను, పురుషునియందు, వ్యపదిశ్యమానములు = సంక్రమింపఁ జేయఁబడుచున్నవి అగుచున్నవి. ఎట్లనె? యోధులకుఁజెందిన జయ పరాజయ ములు, స్వామియైనరాజునకు సంక్రమింపఁజేయ బడుచున్నవికదా! అట్లే కాని పురుషవిశేషః = విశేషపురుషుడైన, ఈశ్వరః = ఈశ్వరుడు, క్లేశ కర్మవిపాకాశయములచే, అపరామృష్టః = పరామర్శింపబడనివాడే, అనగా వానితో సంబంధములేనివాడేయగును. పరికింపగా "త్రివిధకర్మబంధచ్ఛేద ముచే కైవల్యముపొందుట, జీవునకేకాని, ఈశ్వరునకు అట్టిస్థితిలేదు. ప్రకృతి లీనునకే ముక్తునకే ఉత్తబంధకోటి సంభావన జరుగును. కాని ఈశ్వరునకు అట్టి సంభావనలేదు. ఈశ్వరుడు సదాముక్తుడే. అదియే ఈశ్వరునకుఁగల పురుషవిశేషత్వము పురుషవిశేషుడైన ఈశ్వరునకు దాటస్థ్యపద్ధతి నిషేధింప బడినదికదా!

మఱల ఉపాధ్యవచ్ఛిన్నులైనను ఆ జీవేశ్వరులు, ఘటాకాశమహాకాశ ములవలె ఉందురు. అప్పుడును మహాకాశమునకువలెఁ బరిపూర్ణుడైన చిదాత్మ కును ఉపాధితోసహా, అచ్చటచ్చటకు వెళ్ళుట వచ్చుట అనెడి చలనము సంభవింపదు. ఈశ్వరుడు అచలుడును అఖండుడును అగుటచే అతనికి జలనములేదు.

నిద్రించినవాడు స్వప్నమున అచ్చటచ్చటకుఁ బోవుచు, మఱలవచ్చుచుండును. అటులనే అచలుడైన ఈశ్వరుడును ఉపాధి ప్రతిబింబియగుటచే అచ్చటచ్చటకు బోవుచువచ్చుచుండును; అని అంగీకరించితిరేని అప్పుడును నిద్రించినవాడు శయనస్థానముననుండియే దేశాంతరగతుడైనట్లు ఈశ్వరుడును మాయా శయనమునుండియే దేశాంతరగతుడగును. మాయాశయము ననుండి ఉద్బుద్ధుడైన తోడనే ఆయీశ్వరుని యొక్కస్థానము అన్యమే. అదియే దేశాంతరముగా ఉపలభ్యమగుచున్నది. అంతేకాదు. అపుడు "బింబచైతన్యస్యైవసంసారస్తన్మోక్షశ్చేతి "ప్రకాశ దివచ్చవైశేష్యాదితి" బింబమైన చైతన్యమునకే, సంసారమును సంసారవిముక్తియు సంభవించును. సూర్యప్రకాశమునకు,అంగుళ్యాదివస్తువులు అడ్డువచ్చినపుడు వక్రముగాఁబ్రసరించుట, అడ్డులేకున్నచోఁ దిన్నగాఁబ్రసరించుట జరుగును. అటులనే బింబచైతన్యమునకును ఉపాధిసహితమగుట యను విశేషముచే, సంసారతన్మోక్షములు సంభవించును; అనెడి శారీరకసూత్రములతో విరోధమువాటిల్లుననుటకును వీలులేదు. ఏమన? శుద్ధచైతన్యమునకే ఆయాయుపాధులతోఁగూడియుండుట, కూడకుండుట అనువానిచే ఉభయరూపములు కల్గియుండుట సంభవించును; అని పెద్దలు అంగీకరించిరి. అందుచేఁ బైనఁజెప్పిన సూత్రవిరోధమనెడి దోషములేదు. ఎట్లన? గమనింపుడు చూపరులకు సూర్యుడు వెళ్ళుచు, వచ్చుచున్నట్లు కనబడును. బ్రహ్మాండమున సంచరించుచున్నట్లు కనబడును. నిజమునకు సూర్యుడు సంచరించలేదు. పృథివియనెడి గ్రహమే ప్రతిదినము గోళాకారమున భ్రమించుచు, సంవత్సరాంతమువరకును సూర్యునే ప్రదక్షిణించుచున్నది. సూర్యుడు మాత్రము చలింపలేదు. ఇట్లు చెప్పుటచేఁ బురాణమత విరోధముకూడ వాటిల్లదు. "అద్ధయోవావిశప్రాతరుదేతి అపస్సాయంప్రవిశతి" అను సూక్తిలో సూర్యుడు ప్రాతఃకాలమున ఉదయించి, సాయంసమయమున జలమునఁ బ్రవేశించుచున్నాడు; అని చెప్పఁబడెను. అటులనే లోకదృష్టితో "సూర్యుడు మేరువునకుఁ బ్రదక్షిణము చేయుచున్నాడు; అని పురాణములలో వర్ణింపఁబడినది. అందుచే బురాణవిరోధమున్నట్లు కనబడుచున్నది. ఉపాధి

యైనమాయచే ఆవరింపబడినపుడే శుద్ధచైతన్యమునకుఁ జలమును, సంసారమును ఉన్నట్లు కనబడును. అది భ్రమయేకాని సత్యము కాదు. సూర్యగమనము వంటిదే; అని ఇట్లు చెప్పునపుడు సర్వత్రవాటిల్లిన విరోధము తొలగింపఁదగియుండును.

ప్రకృత విషయమున గ్రహింపఁదగినదేమో గుర్తింపుడు. చిదాత్మ అచలుడైనను అఖండుడైనను ప్రాతిభాసిక శరీరాధ్యాసముచే అనగా మాయావరణచే జీవశరీరము ఆరోపింపఁబడిన కారణమున అట్లుగోచరించును. జాగ్రదవస్థకలజీవుడు స్వప్నావస్థలో దూరదేశమునకు వీగినట్లు కనబడినను. అది యథార్థముకాదుకదా! అటులనే చిదాత్మయందు వ్యావహారికలింగశరీరాధ్యాసముచే అనగా లింగశరీరారోపణచే, అచిదాత్మ స్వర్గనరకయాతాయాతకుడైనట్లు ఆభాసించును. కాని అది యథార్థముకాదు చిదాత్మకు అట్టి యాతాయాతములు సహజముగాలేవు. అవి భ్రమజనితములే. ఎట్లన? ధూమశకటమునఁగాని నౌకలోఁగాని ప్రయాణముచేయునపుడు అందుండువ్యక్తికి దూరమునఁగల వృక్షశైలాదులు వడిగాఁబోవుచున్నట్లు గోచరించును. నేలమీదనున్నవారికి సూర్యుడు పయనించుచున్నట్లు గోచరించును. శయనించినవానికి స్వప్నమున ఎటకోపోయినట్లు గోచరించును. అటులనే ఆత్మయే మాయావృతమైనపుడు ఎటకోవెళ్ళుచున్నట్లుగోచరించును. అవన్నియును భ్రమప్రమాదముచే వాటిల్లినవే కాని యథార్థములుకావు. అజ్ఞాని తననెత్తిపైనున్న చంద్రుడు తనతోఁబాటు నడుచుచున్నట్లును బరుగిడుచున్నట్లును భావించును. ఆత్మగమనముకూడ అట్టిదియే. యథార్థముకాదు.

ఇట్లు పరిశోధనచేసినచో స్వప్నభ్రమతొలఁగును అపుడు జీవుడు కలలుగన్నను శయన ప్రదేశమందేయుండును; కాని ఎచటకునుబోవడు. జాగ్రత్ప్రపంచమున జీవుడు స్వరూపమునందేయుండును; అని తెలిసికొనఁగలడు. యోధునిజయాపజయములు, స్వస్వామిసంబంధముచే రాజునకుఁ జెందినట్లు సన్నికర్షచే అనగా జీవసంబంధముచే ఈశ్వరునకును సంసారి

యగుట సంభవించును. అది భ్రమప్రసంగమేకాని యథార్థముకాదనియే శారీరకసూత్రముకూడ చెప్పుచున్నది. మహాకాశమునకు ఘటము మున్నగువానిలో గోచరించినమాత్రాన అల్పత్వాదులుకాని, చలనముకాని సంభవింపవు. ఇది ఘటాకాశము ఇది మహాకాశము అందురు. ఇదియే ఘటాకాశమహాకాశ వ్యవహారము. ఈ వ్యవహారమువలెనే ఒకే ఆత్మకు మాయ అవిద్య అనెడి ఉపాధులబంటచే "పరమాత్మ ప్రత్యగాత్మ అనెడి వ్యవహారము సిద్ధించుచున్నది. అయినను ఆత్మకుఁగల విశేషము ప్రత్యేకత ఎప్పుడునుగలదు. ఈశ్వరుడు అనాదికాలమునుండియు సర్వజ్ఞుడగుటచే నిత్యముక్తుడే. జీవుడు అవిద్యాశ్లిష్టుడగుటచే గించిజ్ఞుడే. సంసారియే. పరమేశ్వరప్రసాదముచే జీవుడు ముక్తుడగునని, నిశ్చితమైనది.

విష్ణుసూరి:- "నమస్సోమాయచ" స+ఉమ = సోమః

ఉమ అనగా విద్యాశక్తి అను విషయము

మంత్ర:- "తస్మిన్నేవాకాశేస్త్రియమాజగామ, బహుశోభమానాముమాం హైమవతీంతాంహోవాచకిమేతద్యక్షమితి"

అనెడి కేనోపనిషన్మంత్రముచే దెలియుచున్నది. హైమవతియే ఉమాదేవి. ఆమెయే విద్యాశక్తి. ఆమెతోఁగూడినవాడు కాన రుద్రుడు సోముడై నమస్కరింపబడుచున్నాడు.

**208. నామము:- "నమోరుద్రాయచ"**

అను దానిలోగల రుద్రనామముయొక్క అర్థము ఇంతకముందే వివరింపఁబడెను.

**209, 210. నామములు:- "నమస్తామ్రాయచారుణాయచ"**

తామ్ర, అరుణనామముల యర్థము శివవిష్ణు బీజాక్షరసంపుటి పరముగా ఇంతకుమున్నే వివరింపబడెను. విష్ణుసూరిభాష్యానుసారమైన అర్థము ఈ క్రిందను వివరింపబడుచున్నది.

సత్వరజస్తమోగుణములలో విశేషములేకున్నను, మోహింపఁజేయుట, ఆవరించికానరాకుండఁజేయుట. మున్నగుపనులుచేయుటచే రజోగుణమునకే ప్రాథమ్యముకలదు. మాయాస్వరూపిణియైన ఆదిశక్తి తనయందలి రజస్సుతో జీవులనుముందుగా ఆవరించియుండును. పిమ్మట దనలోఁగల తమోగుణముతో జీవులను విక్షేపించును. పలువిధములైన పనులుచేయుటకు ప్రోత్సహించును. ఆవరించుటలేనిదే విక్షేపించుట జరుగదుకదా!

*మంత్ర:-"పరోరజసిసావదోమ్"; పరోరజసేత్యేషత్తద్యత్పరో రజాఇతి; ఏషవావ సపరోరజా ఇతి హోవాచ"*

మున్నగుశ్రుతులచే పరమాత్మ రజోగుణాతీతుడైయుండి, రజోగుణరూపియైన తన శక్తిని జీవులపై బ్రసరింపఁజేయుచున్నాడు. అని తెలియుచున్నది. సచ = ఆపరమాత్మ, సావదోం = చక్కగా జెప్పుటకు శక్యమైనదియును, చెప్పుటకు అశక్యమైనదియునగు ఓంకారముయొక్కరూపమున బ్రహ్మాండమునఁ బ్రకాశించెను.

"వేదైశ్చసర్వైరహమేవవేద్యః" పరమాత్మ సగుణుడుగానున్నపుడు సత్వరజస్తమోగుణములతో సర్వవేదములచేఁ దెలిసికొనఁదగియున్నాడు. "యతోవాచోనివర్తన్తే" అప్పరమాత్మ నిర్గుణుడై సత్వరజస్తమో గుణహీనుడై యున్నపుడు, అతని మహిమను దెలుపలేక, వేదములను వెనుకకు మఱలు చున్నవట. అనగా వేదవాక్కులచేనైనఁ జెప్పుటకుఁగాని, మనస్సుచే నూహించుటకుఁగాని శక్యుడుకానివాడు పరమాత్మయని తెలియుచున్నది. అందువలన తాదృశరజోగుణరూపిణియైనశక్తితోఁగూడియున్నపుడు తాప్రమపర్ణుడై తాప్రమ నామమునఁ జెప్పఁబడుచున్నాడని తెలియుచున్నది. కాన అతనికి నమస్కారము ఆశక్తియే మహాలక్ష్మిగా మార్కండేయపురాణమున

"సర్వస్యాద్యా మహాలక్ష్మీః" అను సూక్తిలోఁ బేర్కొనఁబడినది. దాని ప్రాధాన్యము అరుణనామమునఁజెప్పబడెను. ఆమహాదేవుడు పీతవర్ణయనిపేరు గలట్టియు. దమోగుణరూపిణియైన శక్తితో సహప్రవర్తించినపుడు "అరుణ" నామకుడైయుండెను. అందుచే నాతడు ఈషద్రక్తవర్ణుడైయున్నట్లు తెలియుచున్నది. ఇయ్యావరణవిశేషశక్తులందు అభిమానియైన ఆభగవంతుడు క్రమముగా ఉపాసనలో బ్రహ్మగావిష్ణువుగాఁబేర్కొనఁబడి చెప్పబడుచున్నాడు. అయ్యా! అట్లైనచో విష్ణువునకుఁ దామసత్వమెట్లు ప్రాప్తించెనందురా? లోకరక్షణస్థితియును దామసాంతర్గతమేకానఁ దత్కర్తృత్వముచే దామసత్వము వచ్చెనని తెలిసికొనవలెను. అందువలననే "ఏషాసావైష్ణవీ శక్తిర్మహాకాళీ దురత్యయా" అయీవైష్ణవశక్తియే మహాకాళియై దురత్యయ (అతిక్రమింపరానిదై) యున్నదనిచెప్పి ఉపసంహరింపఁబడెను.

అందుచే రజస్తమోద్రేకమున్నంతకాలము జననమరణప్రవాహము దుర్నివారమేయని తెలియుచున్నది. సత్వగుణోద్రేకము జరిగినపుడు సర్వప్రపంచోపసంహారము జరుగునని జ్ఞానిలోకమున బ్రసిద్ధమైయున్నది. అందుచే రజోగుణమే సృష్టించునది తమోగుణమేస్థితికారకమైనది సత్వగుణమే ఉపసంహారకమని, నిశ్చయించుకొనవచ్చును.

మిగిలినదంతయునుభాక్తమే.

### 211. నామము:- "నమశ్శంగాయచ"

శుద్ధసత్త్వప్రధానుడై ఉమానామక విద్యాసహితుడై, మోక్షదాతయైన మహాదేవునకు నమస్కారము.

### 212. నామము:- "నమఃపశుపతయేచ"

అను నామముయొక్క అర్థము ఇంతకుమున్నే వివరింపఁబడెను.

### 213. నామము:- "నమఉగ్రాయచ"

కామక్రోధలోభమోహమదమాత్సర్యములు జీవులచే బాపకర్మలను జేయించును. అందుచే భక్తరక్షకుడైన రుద్రుడు అంతశ్శత్రువులైన ఆకామాదులను నశింపఁజేయుటకై ఉగ్రరూపుడైయుండెను.

## 214. నామము:- "నమోభీమాయచ"

శ్లో॥ "అదృష్టపూర్వంహృషితోఽస్మిదృష్ట్వాభయేనచ ప్రవ్యథితం మనోమే"

అను గీతాసూక్తిచే అర్జునుడంతటివానికిఁ గృష్ణునివిశ్వరూపము భయంకరమై మనస్సునుగలవఱపఱచినదని తెలియుచున్నది. కావున శివకేశవాభేదము లేని పరమాత్మ దర్శనమాత్రముచే భయము కల్గించువాడై భీమనామకుడాయె నని తెలియుచున్నది.

## 215. నామము:- "నమోఅగ్రేవధాయచ"

మహాదేవుడు అగ్రవర్తియైన అవిద్యాదోషమును వధించును. అనగా ధ్వంసముచేయును. కావున అగ్రేవధ నామకుడాయెను.

## 216. నామము- "నమోదూరేవధాయచ"

అవిద్యాకార్యములే రాగద్వేషాదులు అవియెంతదూరముననున్నను మహేశ్వరుడు వానినివధింపఁగలడు. రాగాసక్తుడై తాను సృష్టించిన సరస్వతిని దానే ప్రేమించిన కారణమున బ్రహ్మను వెనుదఱిమి మృగరూపధరుడైన వానిని జేతఁదాల్చెను. అదియే మృగశీర్షానక్షత్రమందురు. భగవంతునకు దూరము, దగ్గరలేదు. కావున అతడు దూరమందున్నవానిని సైతము వధించి దూరేవధుడుగా స్తుతింపబడి నమస్కరింపబడుచున్నాడు.

## 217. నామము:- "నమోహన్త్రేచ"

పరమేశ్వరుడు దుర్ధరులైనవారినెల్ల స్వయముగా సంహరించెను. అందులకు వృత్రాసురవధయేతార్కాణము. కానఁ బరమశివుడు హన్తృనామకుడై స్తుతింపఁబడుచున్నాడు.

### *218. నామము:- "నమోహనీయసేచ"*

ముక్తికి విఘాతుకులైన బాహ్యాంతరశత్రువులనెల్ల నశింపఁజేసి, సర్వులకు శివుడే ముక్తిదాతయగుచు, హనీయాన్ అను నామమునఁ గొనియాడఁబడు చున్నాడు.

### *219, 220. నామములు:- "నమోవృక్షేభ్యో,హరికేశేభ్యః"*

"ఊర్ధ్వమూలోఽవాక్‌శాఖ ఏషోఽశ్వత్థస్సనాతనః" అను శ్రుతిలో సంసారవృక్షముగూర్చికలదు. "శ్వఃశిష్ఠతీతిశ్వత్థః = రేపటికుండునది. న+శ్వత్థః = అశ్వత్థః = శ్వత్థముకానిది అశ్వత్థము = రేపటికి ఉండనిది; అనగా అశాశ్వతమైనది. కొలదికాలముననే నశించునదన్నమాట సంసారవృక్షము ప్రత్యేకముగాఁ బ్రతిజీవునకును సంబంధించికలదు. జీవులు అనన్తకోటి సంఖ్యాకులు, అని తెల్పుటకే "వృక్షేభ్యః" అని బహువచనము పేర్కొనఁబడెను. అందువలననే, గణతనూజుడు మహాశిలపై అవృక్షమును త్రైలోక్యరాజ్యముగా, మనస్సుతో గల్పించుకొని, చిరకాలమనుభవించెనట. అని ఈవిషయము త్రిపురారహస్యమున జ్ఞానకాండలో స్మరింపఁబడెను. పేర్కొనబడెను.

యోగవాసిష్ఠమునందును "త్రసరేణూదరేఽపీంద్రః పశ్యతిస్మజగత్త్రియమ్" మున్నగు విషయములు చెప్పఁబడెను. త్రసరేణువు అనగా అణువు. అది చిన్నకన్నమునుండి ప్రసరించు సూర్యకిరణకాంతిలోఁగానవచ్చును. అట్టి అణువుయొక్క ఉదరమునందునను ఇంద్రుడు ముల్లోకములనుగాంచెనట. అట్టి జీవవృక్షములే ఇందు హరికేశశబ్దముచేఁ జెప్పఁబడెను. హరులు అనగా వేదములు. వేదములనెడికేశములే వృక్షములందుఁ బర్ణములుగా అకులుగా నున్నవి. "ఛందాంసియస్యపర్ణాని" అను గీతాసూక్తిలో వేదములే అశ్వత్థమునందు = సంసారవృక్షమునందు పర్ణములుగానున్నట్లు చెప్పఁబడెను. మహాశివుడు వృక్షములందును జీవులందును గలడని పూర్వనామములందుఁ బేర్కొనబడెను. కావున హరికేశవృక్షరూపుడైన శివుడు నమస్కరింపబడు చున్నాడు.

**221. నామము:-** "నమస్తారాయ"

ఈనామమునకు శివవిష్ణుపరముగా వ్రాయబడిన యర్థమే విష్ణుసూరిగారిచే వ్రాయబడెను. కాన ఆ యర్థములనే ఇచట గమనించవలెను.

**220. నామము:-** "నమశ్శంభవేచ"

శ్లో॥ ఆదిత్యచంద్రావనిలోఽనలశ్చ, ద్యౌర్భూమిరాపో హృదయంయమశ్చ।
అహశ్చరాత్రిశ్చఉభేచసంధ్యే ధర్మశ్చజానాతినరస్యవృత్తమ్"

అను శ్లోకమునఁ జెప్పబడిన పదునల్వురుసాక్షులును శివస్వరూపులే వారు జీవులలోనుండి వారాచరించుకృత్యములను దర్శించుచుందురు. వారిరూపమున దర్శించుటచే మహాశివుడు ఉపద్రష్టయాయెను. ఇట్లు సాక్షియు నుపద్రష్టయునగు మహాదేవుడు "స్వానందభునక్తి" అనువ్యుత్పత్తిననుసరించి సమాధినిష్ఠుడై స్వానందమును అనుభవించుచున్నాడు అందుచే శంభునామకుడాయెనని తెలియుచున్నది.

223 నామము:- "నమోమయోభవేచ"

మయమును అనగా వైషయికసుఖమును (ఇంద్రియసుఖమును) జీవరూపముననుండి ద్రష్టయైశివుడు అనభవించుచున్నాడు. కావున జీవులచే నమస్కరింపఁబడుచున్నాడు మయోభూనామకుడైనాడు. ఈరెండు నామములందును వ్యష్టిచైతన్యము చెప్పఁబడెను

224. నామము:- "నమశ్శంకరాయచ"

శివుడు సాక్షిచైతన్యముగానుండి జీవులకుఁ బరమానందమును జేకూర్చుచున్నాడు. కావున శంకరనామకుడాయెను.

225. నామము:- "నమోమయస్కరాయచ"

పరమశివుడు తల్లిదండ్రులరూపమున జీవులకు లౌకిక సుఖమును శేకూర్చుటచే మయస్కరనామకుడాయెను

**226. నామము:- "నమశ్శివాయచ"**

సాక్షిచైతన్యముచే నాక్రమింపఁబడినట్టియును, శుద్ధమునగు ప్రత్యక్ చైతన్యమును శివుడు అందురు. "ప్రత్యగాత్మానమైచ్ఛదావృత్త చక్షురమృతత్వ మిచ్ఛన్" అనెడి శ్రుతిలో జెప్పినట్లు అమృతత్వమును అనగా మోక్షమును గోరినవాడు లౌకిక జీవనమునుండి దృష్టిని మరల్చి ఈ ప్రత్యగాత్మనే పొంద గోరును.

**227. నామము:- "నమశ్శివతరాయచ"**

ఈశసాక్షిత్వముతో అక్రమింపబడని శుద్ధపరమాత్మనే శివతరుడు అందురు.

**228. నామము:- "నమస్తీర్థ్యాయచ"**

తీర్థము అనగా గురువు. పరమశివుడు గురు స్వరూపుడు:

శ్లో॥ "ఉపద్రష్టానుమంతాచభర్తాభోక్తామహేశ్వరః।
పరమాత్మేతిచాప్యుక్తోదేహేఽస్మిన్ పురుషఃపరః"

అను సూక్తితో జీవులదేహమునఁ బరమపురుషుడు (1) ఉపద్రష్ట (2) అను మంత (3) భర్త (4) భోక్త (5) మహేశ్వరుడు (6) పరమాత్మ అని షడ్విధములనుండునని చెప్పఁబడెను. ఈ షడ్విధచైతన్యము సమష్టిగతము వ్యష్టిగతమునైయున్నది అతని మాహాత్మ్యమే ఇందు అతిశయముగా అవిష్కరింపఁబడెను.

**229. నామము:- "నమఃకూల్యాయచ"**

మహాశివుడు సంసారసముద్రకూలమున నుండుటచేఁ గూల్యనామకుడాయెను.

**230. నామము:- "నమః పార్యాయచ"**

"అంభస్యపారే భువనస్యమధ్యే" అను శ్రుతిలో చెప్పినట్లు వ్యయముగా సంసారికాని పరమేశ్వరుడు, పారమందుండి పరతీర్ణులైన ముక్తులను దనలో జేర్చుకొన్నను. కాన శివుడు పార్యనామకుడాయెను.

**231. నామము:- "నమోఽవార్యాయచ"**

సంసారసముద్రముయొక్క అవలితీరమందుండు ముముక్షువులను గాపాడుకారణమున మహాదేవుడు అవార్యనామకుడాయెనని తెలియుచున్నది.

**232. నామము- "నమః ప్రతరణాయచ"**

భగవంతుడైన శివుడు కేవలము ముక్తులను ముముక్షువులనేకాదు. సంసార సముద్రమగ్నులను సైతముకాపాడును. కాన ప్రతరణనామకుడై నమస్కరింపబడుచున్నాడు.

**233. నామము- "నమఉత్తరణాయచ"**

పరమశివుడు సంసారులను బలువిధములైన కష్టములనుండి తొలగించి కాపాడును. కావున ఉత్తరణనామకుడాయెను.

**234. నామము:- "నమఆతార్యాయచ"**

"ఆతరస్తరపణ్యంస్యాత్" అనెడి అమరసూక్తిచే ఆతరము అనగా దెప్పచే దాటించుటకు ఒసంగుధనమని తెలియుచున్నది. మహాదేవుడు జీవులను సంసారసముద్రమునుండి దరిచేర్చుటకు ఆతరముగానుండ సర్హుడై ఆతార్యనామకుడాయెనని తెలియుచున్నది.

**235. నామము:- "నమోఽలాద్యాయచ"**

వ్యాకరణశాస్త్రమున రేఫ-లకారములు సవర్ణములు. అందుచే "అరం, అలమ్" అను రెండుపదములును సమానార్థకములే. అరం = శీఘ్రముగా,

అలం = సంపూర్ణముగా, అదాః = భక్షించినవారుకాన శివులు అలాదులు. వారిలో ముఖ్యుడుకాన మహేశ్వరుడు అలాద్యుడాయెను. అతడు భక్తులు తెచ్చి యిచ్చిన వస్తువులను, వేగముగా సంపూర్ణముగా స్వీకరించి ఆరగించును. "తదహంభక్త్యుపహృతమశ్నామిప్రయతాత్మనః" అను గీతాసూక్తిలో భగవంతుడు భక్తితో సమర్పించినవస్తువులను ప్రేమతో స్వీకరించును; అనికలదు. కావున మహాదేవుడు అలాద్యనామకుడాయెను.

236 నామము:- "నమశ్శష్ప్యాయచ"

శివుడు వినాయకస్వరూపుడై దూర్వాది తృణములైన శష్పములపూజకు అర్హుడైయున్నాడు, అక్కారణమున శష్ప్యనామకుడై పూజింపబడుచున్నాడు.

237. నామము:- "నమఃఫేన్యాయచ"

ఫేనోపలక్షితమైన క్షీరమునకు అర్హుడైయుండు సూర్యుడు ఫేన్యుడు. అట్టి సూర్యనిరూపమునసుండుటచే శివుడు ఫేన్యనామకుడాయెను. "ఆదిత్యోహిసఫేనక్షీరేణప్రసీదతి" ఆదిత్యుడు ఫేనసహితక్షీరముచే ప్రసీదుడై యుండునని ప్రసిద్ధికలదు. ఫేనమనగా నీటినురగ.

238. నామము:- నమస్సికత్యాయచ"

శివుడు భద్రకాళీస్వరూపుడై రథసప్తమినాడు సికతామయమూర్తిలో ఆవిర్భవించును. సికతమనగా ఇసుక. "అనర్చుర్పృపసైకతీమ్" అను భాగవతాదిసూక్తులచే, సైకతరూపుడైన శివుని బూజించినట్లు తెలియుచున్నది. సైకతీరూపశక్తిస్వరూపుడే శివుడు. చంద్రచంద్రికలకువలె (చంద్రునకు వెన్నెలకునువలె) శక్తిశివులకు భేదములేదని

శ్లో॥ "యధాశివస్తథా దేవీ, యథా దేవీతథాశివః।
నానయోరంతరంకించిత్ చంద్రచంద్రికయోరివ॥"

అను సూక్తిచేఁ దెలియుచున్నది కావున శివుడు సికత్యనామకుడై నమస్క రింపఁబడుచున్నాడు.

239. నామము:- "నమఃప్రవాహ్యాయచ"

ప్రవాహమునందు జలపూరమునందు విష్ణువు పూజ్యుడుగాగలడు. విష్ణుస్వరూపుడే శివుడు "ఆపో నారాఇతిప్రోక్తాః" అను స్మృతివచనముచే విష్ణువు జలస్వరూపుడని తెలియుచున్నది. శివకేశవులకు అభేదము కావున విష్ణువవలె శివుడును ప్రవాహ్యనామకుడై నమస్కరింపఁబడుచున్నాడు.

## అష్టమానువాకము సమాప్తము

## -: నవమానువాకము :-

240. నామము:- "నమఃఇరిణ్యాయచ"

నిరుపాధికమైన పూర్ణచైతన్యమునుగూర్చి అష్టమానువాకమునఁ జెప్పెను. అట్టి చైతన్యమే సర్వత్రకలదని ఈనవమానువాకమునఁ జెప్ప నారంభించెను.

మంత్రః:- "సయశ్చాయంపురుషే। యశ్చాసావాదిత్యేసఏకః॥ సయఏవంవిత్"
అను శ్రుతిలోఁ బరమాత్మ పురుషునియందును. ఆదిత్యునియందునుగలడు. అతడనిర్వాచ్యుడు. అతడే సృష్టిలో అంతటను వ్యాపించి, సకలము ఎఱిగి యున్నాడు. అని చెప్పెను. "తత్సృష్ట్వాతదేవానుప్రవిశత్" పరమాత్మ తాను సృష్టించిన దానిలోనే తాను ప్రవేశించెను. అని చెప్పఁబడెను.

దీనిచేఁ బరమాత్మయే ఆయాయుపాధులలోఁ జేరియుండునపుడు, జీవుడు ఈశ్వరుడు," మున్నగు సంజ్ఞలను బొందెనని తెలియుచున్నది. సర్వజ్ఞత్వాది ధర్మముచే భిన్నుడైనట్లు ఏపరమాత్మ అభాసించుచున్నాడో. అతడే ఉపాధి విబంధనుడు అగుచున్నాడు ఇట ఉపాధియే ధర్మము అయ్యుపాధిలోఁబడిన దశలో ఆ చిదాత్మకే జీవుడని, ఈశ్వరుడని వ్యవహారమునట్లు తెలియు చున్నది.

సంప్రజ్ఞాతసమాధిలో ఉదాసీనజ్ఞానరూపుడుగానున్నపుడు ఈవిషయము స్పష్టముగా అనుభవింపఁబడుచున్నది "కారణోపాధిః కార్యోపాధింనియచ్ఛతి" కారణమైన ఉపాధికార్యమైన ఉపాధినొవంగి అందు నియోగించుచున్నది; అను సూత్రముచే; జెప్పిన మాత్రాన, జిన్మాత్రమైనవస్తువునకు నియన్తృత్వము కాని నియమ్యత్వముకానికలదనవీలు లేదు. దీనివలన "కార్యోపాధియనగా జీవుడనియును, కారణోపాధియనగా ఈశ్వరుడనియును దెలియుచున్నది.

"కార్యకారణతాంహిత్వాపూర్ణబోధోఽవశిష్యతే"

అను పంచదశసూక్తిలోఁ బరమాత్మ, కార్యకారణరూపములనువీడి, పూర్ణ జ్ఞానుడుగా నిలుచున్నాడని చెప్పఁబడెను. దీనివలనఁ గార్యము కారణము అనెడి ఉపాధులకే. జీవుడు, ఈశ్వరుడు, అను వ్యవహారమున్నట్లు తెలియు చున్నది తాను ఉపాధిగానున్న అంతఃకరణమును ఆయాకార్యములందు నియ మించుట జీవునిచే, ఎట్లు అనుభవింపబడుచున్నదో అట్లనే కారణోపాధిగా నున్నపుడు నియంతృత్వము ఏల అనుభవింపఁబడదపచ్చో జెప్పెదను వినుడు.

కన్నులు కలవాడైనను దనముఖమునందుఁగల తిలకాదికమగు చిహ్న మను దర్పణము (అద్దము) మున్నగు ఉపాధులున్నపుడే చక్కగాఁ జూడఁ గలడు. కాని దర్పణాద్యుపాధులులేకున్నచో ముఖమునందేయున్నను తిలకాదిక

ము నూ జొరలేదుకదా! ఇటులనే, కారణమనెడి యుపాధికలవాడును, బింబ స్థానమునందున్నవాడును, సాక్షియునగు పరమాత్మ తన నియంతృత్వమును తనయందెంతమాత్రమును బొందలేదు ఇకేమన? దర్పణస్థానముగానున్న లింగశరీరమునందే స్వనియంతృత్వమును బొందును. బింబోపాధియైన సాక్షి చైతన్యమునందును భక్షితవ్యానుసారముగా సంసారములు కల్గుచున్నవి. ఆ సంస్కారములే స్థూలీభూతములై వాసనారూపమున అంతఃకరణోపాధియందు అనుభవింపఁబడుచున్నవి. సూక్ష్మమైనవాసన ఉపనేత్రమహిమచే (మానసిక మహిమచే స్థూలమైగోచరించుచున్నదను విషయము ప్రసిద్ధము. అయ్యా! అపక్షమున సర్వజ్ఞత్వమునకుఁ జెందిన యనుభవముఁ డదేమి? అన్నచో (ఓమ్) అంగీకారమే అట్టే అగుగాక యని వలుకుదుము.

"సంస్కారాణాంపరోక్షత్వాత్ సర్వజ్ఞత్వంనహీయతె" సంస్కారములు పరోక్షములగుటచే సాక్షికిగల సర్వజ్ఞత్వమునశింపదు; అని అభియుక్త చరణులు (పెద్దలు) పల్కుచున్నారు. అయ్యా! అపక్షమున "యస్సర్వజ్ఞస్స సర్వవిత్" ఎవడు సర్వజ్ఞుడో వాడు సర్వమెఱిగినవాడు. అను శ్రుతివచనము ఎట్లు పొసగునందురేని, అసర్వజ్ఞత్వము అనుమానికము; అనగా అనుమాన ప్రమాణసిద్ధమని చెప్పుదుము. అది యుక్తమేకదా! ఈశ్వరుడు సర్వసాక్షి, సర్వసాధారణుడు, తదుపాధియును సర్వసాధారణమే. అయినను ఆయాయి అంతఃకరణములతోఁగూడియుండుటచే సంసారములలో భేదము సంభవించు చున్నది. అట్టి భేదమున్నను భక్షితవ్యానుసారముచే ఈశ్వరునకు తత్తజ్జీవనియా మకత్వము సంఘటించుచున్నది జీవోపాధులు దేహభేదముచే భిన్నములైనను నియమ్యములే వానినీశ్వరుడు నియమించుచున్నాడు.

"యోఽస్యాధ్యక్షః పరమేవ్యోమన్, సోఽప్యంగవేద యదివానవేద; యదివానవేద" మహాకాశమునఁగల పరమాత్మ ఈ జీవప్రపంచమునకు అధ్య క్షుడు. అతడు ఈజీవప్రపంచమును ఎఱుగునా? ఎఱుగడా? అను శ్రుతిలో

శివులకధ్యక్షుడై నియమించువాడు పరమాత్మయే, యని చెప్పఁబడెను. అందు వలననే పరమాత్మకుఁగల సర్వజ్ఞత్వము అనుమానప్రమాణసిద్ధమే; అని చెప్పెను. ఇట్లు చెప్పినచో సాంఖ్యమతప్రవేశమగునేమో? యననక్కఱలేదు. చిదాత్మతో విశిష్టమైన ప్రకృతికే సర్వజ్ఞత్వము అంగీకరింపఁబడెను. విశుద్ధ సత్త్వప్రధానయైనమాయ, శరీరాన్తర్వర్తియైన సంస్కారములను ప్రకాశింపఁ జేయునదైకలదు. అయినను చిదాత్మకు స్వయముగా జ్ఞాతృత్వము (సర్వమెఱుగుట) లేకున్నను అంతఃకరణవైశిష్ట్యమగుటచే జీవప్రపంచమును సమస్తమును దెలిసికొనుచున్నది. అయ్యంతఃకరణమునకును ప్రవర్తకుడు స్వయముగాఁ దానే; అన్యుడుకాడు; అనియన్నను అది ఎవరిదోషమునుగానేరదు. ఈవిధముగా విమర్శించి తెలిసికొన్నదేమన? "ఈశ్వరుడే స్వరూపవిస్మృతిచే జీవుడు అగుచున్నాడు. అనునది నిర్వివాదము. అందుచే ఆయీశ్వరుడు జీవదేహమున ప్రవేశించి, జీవత్వమునెట్లు పొందుచున్నాడో ఈయనువాకమున జెప్పఁబడెను.

*విష్ణుసూరి:- "నమఇరిణ్యాయచ"*

ఇరిణము అనగా బ్రహ్మరంధ్రము. అచట ప్రకాశించువాడు కాన బరమశివుడు ఇరిణ్యనామకుడై నమస్కరింపఁబడుచున్నాడు.

## *241. నామము:- "నమఃప్రపథ్యాయచ"*

"శతంచైకాచహృదయస్యనాడ్యః। తాసాంమూర్ధానమభినిస్సృతైకా॥"

అను శ్రుతిలో హృదయమునకుఁ జెందిననాడులు 101 అని చెప్పబడెను. ఈనాడీమార్గములందు మహాశివుడు జీవరూపమున ప్రకృష్టముగా సంచరించుచునుగాన ప్రపథ్యనామకుడాయెను. అతనికి నమస్కారము. ఈశ్వరుడు అజ్ఞానావృతుడై ప్రథమమున బ్రహ్మరంధ్రమున ప్రవేశించును. పిమ్మట హృదయనాడులందు బ్రవేశించును.

*మంత్ర:- సపీతమేవసీమానం విదార్యైహృదయమేహన్వేవక్రామతి* అను శ్రుతిలో బరమపురుషుడు. బ్రహ్మరంధ్రమును భేదించుకొని హృదయము నాక్రమింపనేగునని చెప్పబడెను.

***242.* నామము:- *"నమఃకిగ్ంశిలాయచ"***

నానావాసనాత్మకమైనరజస్సును, గింశిలయందురు. దానితోఁగూడి యున్నకారణమున శివుడు కింశిల నామకుడాయెను.

243 నామము:- "నమఃక్షయణాయచ"

మహాశివుడు దేహరూపనివాసమున "నేను, నాది" యనెడి యభిమానముతో నివసించుచునుగాన క్షయణనామకుడై నమస్కరింపఁబడెను.

244 నామము:- "నమఃకపర్దినేచ"

మహాదేవుడు కేశాదులవలె సూక్ష్మతమములైన వాసనల సమూహమును గల్గియున్నాడు కావున కపర్దినామకుడై నమస్కరింపబడుచున్నాడు.

245 నామము:- "నమఃపులస్తయేచ"

రేఫలకారములకుభేదములేని కారణమున పురస్తిపదము పులస్తియగును పరమశివుడు పురోవర్తులైన శ్రౌతస్మార్తలౌకికకర్మల నెల్లస్యాయతి = ప్రవర్తింపఁజేయువాడు కావున పులస్తినామకుడాయెను.

246. నామము:- "నమోగోష్ఠ్యాయచ"

జీవభావముపొందిన శివునిస్థానవిశేషములను బేర్కొనుచున్నాడు. శ్రుతులు అనగా వేదములు, గోవులు. వానియొక్కస్థానము మనోమయకోశము. అందు బ్రకాశించువాడు కావున శివుడు గోష్ఠ్యనామకుడాయెను. మనోమయకోశము వేదమయము. అందుందు పరమాత్మకు యజుర్వేదమే శిరస్సు. ఋగ్వేదము దక్షిణపక్షము. సామవేదము ఉత్తరపక్షము. ఆదేశము ఆత్మ, అథర్వాంగిరసము పుచ్ఛము అను విషయము

శ్రుతి:- "తస్యయజురేవశిరః। ఋగ్దక్షిణః పక్షః। సామోత్తరః పక్షః।
ఆదేశ ఆత్మా। అథర్వాంగిరసః పుచ్ఛం ప్రతిష్ఠా" అను శ్రుతిలో గలదు.

## 247. నామము:- "నమోగృహ్యాయచ"

గృహము గృహిణీస్థానము. విజ్ఞానమయకోశమైన బుద్ధియే గృహిణి. అందు సంచరించుటచే శివుడు గృహ్యాడాయెను అందుచే అతనిని నమస్కరించుచున్నారు. పరమశివుడు జీవత్వముతో విజ్ఞానమయకోశమును అధిష్ఠించినవాడై విధినిషేధములను ఒనరించుచున్నాడు సకలకర్మకర్తయగుచున్నాడు. కర్తాశాస్త్రార్థవత్త్వాత్" అను సూత్రముచే శాస్త్రార్థములుకలవాడే కర్తయనితెలియుచున్నది. "విజ్ఞానంయజ్ఞంతనుతే, కర్మాణితనుతేపిచ" అను శ్రుతిలో విజ్ఞానస్వరూపుడైన పరమాత్మయే యజ్ఞములు మున్నగు కర్మలను చేయించువాడని చెప్పఁబడెను.

## 248. నామము:- "నమస్తల్ప్యాయచ"

తల్పమనగా శయనము. అది జీవులలో మోహము రూపమునను, అహంకారమురూపమునను ఉండును. అది ద్వాదశశయ్యయని, అందు భగవంతుడు ఉండునను విషయము "శయ్యామహంద్వాదశమేకమాహుః" అను భాగవతసూక్తి వలనఁ దెలియుచున్నది.

## 249. నామము- "నమోగేహ్యాయచ"

జీవునిగేహములు రెండువిధములు. ఒకటి కర్మాశయరూపమైన బుద్ధి రెండవది భావినిజింతించు చిత్తము. అది ఆరామములందుండుగేహమువలె, దేహముకంటె భిన్నమై బహిర్భాగమువలెఉండును. మహాదేవుడు అచటఁ త్రైకాలికజ్ఞానసంపన్నుడై రమించుచుండును. కావున గేహ్యానామకుడై నమస్కారములనందుచున్నాడు.

"ఆరామమస్యపశ్యన్తి నతంపశ్యతికశ్చన"

అను శ్రుతిలోఁ బరమాత్మయొక్క ఆరామమును గాంచినను. అందుండు తత్త్వరూపుని జూడలేకున్నారు. త్రైకాలికజ్ఞానసంపన్నులైనను తత్త్వవేత్తలు కాలేకున్నారు; అని చెప్పబడెను.

## 250 నామము:- "నమఃకాట్యాయచ"

మహాదేవుడు సన్న్యాసధర్మియై తృణాదినిర్మితమగు ఆసనముననుండుటచే కాట్యనామకుడై నమస్కరింపఁబడెను.

## 251. నామము:- "నమోగహ్వరేష్ఠాయచ"

మహాదేవుడు వానప్రస్థధర్మములుకలవాడై గుహయందుండును. వానప్రస్థులు అగ్నిరక్షణార్థము గుహోదులనాశ్రయించి, యుందురని ప్రసిద్ధికలదు. అగ్నిరక్షణార్థమే, అగ్నిగృహమును, పర్ణశాలను, గిరిగుహలను ఆశ్రయింతురని భాగతమునఁ జెప్పఁబడెను. కావున శివుడు గహ్వరేష్ఠుడై నమస్కరింపఁబడుచున్నాడు.

## 252. నామము- "నమోహ్రదయ్యాయచ"

మహాశివుడు గృహము ఆశ్రయముగాగలవాడు అతడు హ్రదమువలె అగాధమగు సంసారమునందుండుటచే హ్రదయ్యనామకుడై నమస్కరింపఁబడుచున్నాడు.

## 253. నామము- "నమోనివేష్ప్యాయచ"

నీతరాంవేషః అనగా కఠోరనియమములతోనడుపు బ్రహ్మచర్యము, దానిని పొంది = రక్షించువారు నివేష్టులు అట్టి కఠోరబ్రహ్మచర్యరక్షకులలో ముఖ్యుడు శివుడు కాన అతడు నివేష్ప్యనామకుడాయెను.

254 నామము - "నమఃపాంసవ్యాయచ"

'శ్యేనేనాభిచరన్ యజేత'' డేగను చంపి యజ్ఞముచేయవలెను; అను శ్రుతిలో శత్రుసంహారమునకై చేయు శ్యేనయాగముగూర్చి కలదు. అది సదోషమైనకర్మ. ఇట్టి సదోషములైనకర్మలన్నియును పాంసువులే. వానిలో ప్రవర్తించువాడు పాంసవ్యుడని తెలియుచున్నది. సంహారకులందఱిలోను శివాంశకలదు. కాన పాంసవ్యుడైన శివునకు నమస్కారము.

255. నామము:- "నమోరజస్యాయచ"

కామ్యకర్మలైన అగ్నిహోత్రాదులు రజఃప్రధానములు. వానియందుండి శివుడు జీవులకోర్కెలను దీర్చును అందుచే రజస్యునిగా భావించి, నమస్కరించుచున్నారు.

256 నామము:- "నమశ్శుష్క్యాయచ"

శుష్కమనగా శూన్యమైన శ్మశానాదికము. వానిలో భూతప్రేతపిశాచాదిరూపుడై శివుడు క్రీడించును. ఉపాధివశములేక సర్వచైతన్యరహితుడై శివుడుండునని దీనివలనఁ దెలియుచున్నది.

257. నామము:- "నమోహరిత్యాయచ"

హరితమనగా సస్యవంతమును రమ్యమునగు భూభాగము. అందు శివుడు వనదేవతాస్థదేవతా స్వరూపుడైయుండును. కాన హరిత్యుడై నమస్కరింపబడుచున్నాడు.

258. నామము:- "నమోలోప్యాయచ"

తృణాదికము మొలవఁదియును, నశించునదగు జలములోపము. అందు జలదేవతాది స్వరూపముననుండు శివునకు నమస్కారము.

**259. నామము:- "నమశ్శీలప్యాయచ"**

ఊటపములందు అనగా, లతలందు బిసమేశ్వరుడు అప్సరస రూపమున నుండి, నమస్కరింపబడుచున్నాడు.

శ్లో॥ మాలత్యాముర్వశీదేవీ, జాతౌవసతిమేనకా,
యూధికాయాంపూర్వచిత్తిర్మల్లికాయాంతిలోత్తమా,
సుకేశీమధుమాలత్యాం రంభాజూత్యాంప్రతిష్ఠితా,
బటుమల్యాంమంజుఘోషా ప్రమ్లోచామగవల్లికాం,
వాసంత్యాం వసతేరంభా, కస్తూర్యాం పుంజికాస్థలీ॥

అను కాత్యాయనీ తంత్రసూక్తిలో మాలత్యాదిలతలనాశ్రయించి, శివుడు ఊర్వశీమున్నగువారిరూపమున నున్నట్లు తెలియుచున్నది.

**260. నామము:- "నమఊర్వ్యాయచ"**

శివుడు పృధివిలో మనుష్యపశుపక్ష్యాది రూపముననుండుటచే ఊర్వ్యుడాయెను.

**261. నామము:- "నమస్సూర్మ్యాయచ"**

చక్కని ప్రవాహములను సూర్మ్యలందురు. అందు మీనకూర్మాది జలజన్తురూపుడై శివుడుండెను. ఆసూర్మ్యుడగు శివునకు నమస్కారము.

**262. నామము- "నమఃపర్ణ్యాయ**

పర్ణమనగా బాలాశవృక్షము. అది సంసార వృక్షమునకు వలక్షకము అందుండు కారణమున (జీవుడై) పరమశివుడు పర్ణ్యనామకుడాయెను.

**263. నామము- "నమఃపర్ణశద్యాయచ"**

పర్ణశద మనగా బర్ణరసము. దానిరూపముననుండి జీవులను శివుడు రక్షించును కావున బర్ణశద్యనామకుడాయెను.

**264. నామము:-** *"నమోఽవగురమాణాయ"*

వ్యాఘ్రసింహాదిరూపమున నుండుటచే శివుడు అవగురమాణుడాయెను. అందుచే దమనుహింసింపవలదని జీవులు అతనిని నమస్కరించుచున్నారు.

**265. నామము:-** *"నమోఽభిఘ్నతేచ"*

మహాదేవుడు తనకువ్యతిరేకులైన వారినెల్ల అమితముగా సంహరించెను. అందుచే అతనిని నమస్కరించుచున్నారు.

**266. నామము:-** *"నమఆఖ్ఖిదతేచ"*

శివుడు, అ=పూర్ణముగా; గర్మఫలనాశము అగువరకును, జీవులచే రోగములు, దైన్యము; మున్నగుకష్టములను, అనుభవింపజేయును. అందుచే అతనిని నమస్కరించుచున్నారు.

**267. నామము:-** *"నమః ప్రఖిదతేచ"*

మహాశివుడు మృత్యుస్వరూపుడై పాపజీవులను బాగుగా ఖేదపఱచుటచే, ప్రఖిదన్ నామకుడై నమస్కరింపబడుచున్నాడు

**268. నామము:-** *"నమఃకిరికేభ్యః"*

"దూరహేతిర్మృడయో మృత్యుర్గంధర్వః। తస్యప్రజా అప్సరసః॥" అను శ్రుతిననుసరించి దూరహేతియైన శివునియొక్క ప్రజలే అప్సరసలని తెలియుచున్నది. వారినిగూర్చి ఉపదేశించి, ఇపుడు సర్వాన్తర్యామియైన అతనిని ఉద్దేశించి, నమస్కరించుచున్నారు.

ఇటనీవిధముగా విచారణజరుగును. అదేమన? సకలజీవుల సృష్టికిని మూలబీజము మహాదేవుడే అను విషయము పూర్వమంత్రములందలి ఏకవచనముచేఁదెలియును. అయ్యేక వచనమునువీడి ఈమంత్రములందు బహువచనము ప్రయోగించుటచే, సకలాంతర్యామియైన శివుడు నానారూపధారి అయెనను విషయము ప్రతీతమగుచున్నది.

"ఏకం సంతంబహుధాకల్పయంతి; ఏకం సద్బహుధావిచారః;
ద్యావాభూమీజనయన్ దేవఏకః"

అను శ్రుతులు సత్స్వరూపుడైన ఒకే పరమాత్మకు బహుత్వముకల్పించు చున్నవి. సత్పదార్థము ఒక్కటేయైనను బహువిధముల విశేషముగా జరించు చున్నది ఆమహాదేవుడొక్కడే ద్యావాభూములను జనింపజేసెను; అని తెల్పు చున్నవి. అందువలన తత్పదార్థమైన అప్పరమాత్మకును, ఉపాధులైన అంతః కరణములకూడికచే, నానాత్వము అంగీకరించవలసియున్నది.

"అయంచసాక్షీనానా। ఏకత్వేచైత్రావగతే మైత్రస్యాప్యనుసంధానప్రసంగః"
అను వేదాన్తపరిభాషావచనముచే చైత్రునియందుగోచరించు ఏకత్వము మైత్రుని యందును అను సంధింపబడుచున్నది. కావున సాక్షియైన ఈచైతన్యమునకు నానాత్వముకలదని తెలియుచున్నది.

"దివ్యోహ్యమూర్తఃపురుషః। సబాహ్యాభ్యన్తరోహ్యజః"
మున్నగు శ్రుతులలో దివ్యపురుషుడు అమూర్తుడు అనగా ఆకారహీనుడు, అజుడు అనగా జన్మరహితుడైన అతడు బాహ్యాభ్యన్తరములందు (బ్రహ్మాండము లోపలను బైటను) నానారూపములగోచరించుచున్నాడు; అని కలదు. అందుచే స్వమహిమయందుం బ్రకృష్టముగానున్న ఒకే పరమాత్మ మాయాసంబంధ ముచే మాయావియైయున్నాడు మాయయనగా బ్రకృతి. దాని సంబంధముచే బరమాత్మయగు మహేశ్వరుడును మాయావియే; అని

"మాయాంతుప్రకృతింవిద్యాత్ మాయినంతు మహేశ్వరమ్"
అను శ్రుతిలో జెప్పబడెను ఆమాయకురెండు శక్తులుకలవు. విశుద్ధసత్త్వమే ప్రధానముగా గలమాయజగత్తులకు జెందిన సృష్టిస్థితిలయాది సంస్కారము లతోగూడియుండుటచే ఆపరమాత్మకు మాహేశ్వరత్వమును జేకూర్చెను

ఆమె ఆయాజీవులయంతఃకరణ మనెడి ఉపాధిచే జీవులందు నమ్మహేశ్వరుని బ్రతిబింబించునట్లుగావించుచున్నది. ఆయాజీవులచేఁ జేయఁబడిన శుభాశుభ కర్మలయొక్కసంస్కారమువానికిఁజెందిన ఆశయమనెడిభేదముచేనమ్మహేశ్వరునకు బింబత్వమును, అంతర్యామిత్వమును అనగా ఆయాజీవులలో నుండుటను జేకూర్చుచున్నది. నిజమునకు జీవులలో బింబస్థానమున నున్న పరమేశ్వరుడేసాక్షి, ప్రత్యగాత్మ అగుచున్నాడు ప్రతిజీవియొక్క దేహము ననుసరించి, ఆయాయంతఃకరణములును భిన్నములగును. అయ్యంతఃకరణము లందు బ్రతిఫలింపఁజేయఁబడిన జీవచైతన్యమే సాక్షియైన ప్రత్యగాత్మ. జీవుల యొక్క ప్రారబ్ధకర్మ, సంస్కారబంధముచే నప్రత్యగాత్మయు భిన్నుడువలె గోచరించుచున్నాడు ప్రేరకుడు ప్రత్యగాత్మ. ప్రేర్యుడు అనగాఁ బ్రేరేపింపఁ దగినవాడు జీవుడు. ఈప్రేర్యప్రేరకభావధర్మభేదమే ప్రత్యగాత్మ, భిన్నుడుగాఁగోచరించుటకుఁ గారణమైయున్నది. గౌడపాదాచార్యులచే జెప్పఁబడిన

"యథైకస్మిన్ ఘటాకాశే రజోధూమాదిభిర్వృతే।
ననర్వేసంప్రయుజ్యన్తేతద్వజ్జీవాసుఖాదిభిః"

అను సూక్తిలో ఈవిషయముకలదు. ఘటము అనగా కుండ. అందుఁగాన వచ్చు ఆకాశము ఘటాకాశము. ఒకఘటాకాశము ధూళిపొగమున్నగు వానితో ఆవరింపఁబడినపుడు అన్నిఘటాకాశములును అటులనే ధూమాదులతో ఆవరింపఁబడియుండవు. ఘటాకాశములు భిన్నముగా గోచరించును అటులనే ఒకజీవుడు సుఖదుఃఖాదులతోఁగూడియున్నపుడు సకల జీవులును అదే విధముగానుండరు. భిన్నులుగానుందురు. ఆరజోధూమాదులయావరణమువంటిదే ప్రారబ్ధకర్మసంస్కారము. అట్టి ప్రారబ్ధకర్మసంస్కారముచే జీవులును భిన్నములుగానేయుందురు. అపుడు ఆజీవులను ఆశ్రయించియున్న ప్రత్యగాత్మయును భిన్నముగానేయుండునని ఈభిన్నత్వముగూర్చి, పైసూక్తిలో జెప్పబడినది.

ఏ ప్రత్యగాత్మయంతఃకరణము సద్విచారణచే ఆవరణముతొలంగినదై సత్త్వగుణాధిక్యవశముచే విద్యారూపమున మార్పుచెందునో ఆసాక్షిచైతన్యము నకునకూడ సత్త్వపురుషఖ్యాతినిజేకూర్చు విద్యావృత్తిచే. సాక్ష్యమిథ్యాత్వాను సంధానము జరుగును. అందువలన సాక్షిత్వముకూడతొలంగును. అపుడా ప్రత్యగాత్మ శుద్ధ పరమాత్మ స్వరూపముననుండును. ఈవిషయముకూడ గౌడపాదాచార్యుల వారిచే—

"అనాదిమాయయాసుప్తో యదాజీవః ప్రబుధ్యతే।
అజమనిద్రమస్వప్న మాత్మానంబుధ్యతేతదా॥

అను సూక్తిలో జెప్పబడెను. అదేమన? అజ్ఞానరూపయైన మాయ అనాది. దానిచే ఆవరింపబడిన జీవుడు. ఆత్మతత్త్వమెఱుంగక సుప్తిలో (అనగా నిద్రలో) ఉన్నట్లుండి "వీడు తండ్రి; వీడు పుత్రుడు" మున్నగు విధముల సంసార బద్ధుడైయుండును. ఆ జీవుడు గురూపదేశముచే జ్ఞానియై "నేనే ఆ బ్రహ్మను" అని తెలిసికొని, ప్రబుద్ధుడగును. అపుడు ఆ జీవము ఆత్మపదార్థము, అజము = జన్మరహితము; అనిద్రము = అవిద్యారూపనిద్రలేనిది. స్వప్నము వంటి భ్రాంతి జ్ఞానములేనిది. అద్వైతము = ద్వైతభావములేని తురీయము; అని తెలియుచున్నది. పై విచారణచే ఈశ్వరత్వము ద్వివిధమని తెలియుచున్నది. ఒకటి అంతఃకరణమును మాత్రమే ప్రేరేపించునది. రెండవది భూమి, సూర్యుడు, మున్నగు సకల జగత్తును ప్రేరేపించునది. వానిలో మొదటిది "నేను దీనిని ప్రేరేపించుచున్నాను" అని సాక్షికి బ్రతీతము అగుటచే స్వాను భవ గోచరమై యున్నది. పరప్రతీతికి గోచరించునది రెండవది. ఇట్టినిశ్చయ జ్ఞానము (లేమిచే) ముక్తియందును జగత్తు భాసించుట తటస్థించును.

"అవిజ్ఞాతానుకూలాచమాయాద్వైతంకథంభవేత్"

అను సూక్తిలో అవిషయమును జెప్పితిమి. అదేమన? మాయ చక్కగా దెలిసికొనబడినదికాదు. అనుకూలముగానున్నచో అదిద్వైతమెట్లు అగును.

అని పై విషయమును బ్రహ్మమే చెప్పితిని అందువలన అంతఃకరణము నకును సాక్షికిని ఉపాధితోఁగూడియుండుటచే భేదజ్ఞానము కలుగుచున్నది అట్టి సాక్షిచైతన్యమునకు భిన్నత్వము నిరూపించుటకే పైమంత్రమున "నమోవః" అనుచోట "వః" అని బహువచనము పేర్కొనఁబడెను. దేవానాం = జీవులయొక్క, హృదయేభ్యః = అంతర్యామిక్యః = వానిలో నుండు సాక్షిచైతన్యములకు నమః = నమస్కారము. అట్టి చైతన్యములు జీవులకు శుభాశుభ వాసనలను, సుఖదుఃఖములను వర్షించును కాన "కిరికలు" అగుచున్నవి ఈ క్రిందను "దైవీహ్యేషాగుణమయీమమమాయాదురత్యయా" యన్నగు సూక్తులో "దేవీమాయయనియు, నామాయయనియు", మాయకుఁ గలభేదము పేర్కొనఁబడెను. మంత్రమందలి దేవశబ్దము జీవులనుదెల్పును.

## 269. నామము- "నమోవిక్షీణకేభ్యః

మహాదేవుడు భోక్తృరూపుడై జీవులతో బాటు అనుభవించు. సుఖదుఃఖము లను విశేషముగా నశింపజేయును. కావున అతడు విక్షీణకుడాయెను అతని శక్తులు విక్షీణకములాయెను.

## 270. నామము:- "నమోవిచిన్వత్కేభ్యః"

విశేషముగా ధర్మాధర్మములను జూచువాడు కావున శివులను, శివ శక్తులను విచిన్వత్కములాయెను. వానికి నమస్కారము

## 271. నామము:- "నమఆనిర్హతేభ్యః

ధర్మాధర్మసంస్కారులను సంపూర్ణముగా రక్షించి, అధర్మమును బైటికి వ్యక్తముకానీయక అధర్ములనందఱిని సంహరించుటచే మహాశివుడు సర్వజ్ఞుడై నమస్కరింపఁడెను.

## 272. నామము:- "నమఆమీవత్కేభ్యః"

అమీవమనాత్మకుడు అనగా సంపూర్ణహింసాత్మకుడు శివుడు. జీవుల యందు శివుని ఆరోపించినను శివత్వము కానరాకుండుటయే అవహ్నావము.

అదియే పాపము. అట్టిపాపముకల జీవులు శివజ్యారోపణచే అమీవత్కులై నమస్కరింపఁబడుచున్నారు. అట్టిపాపముతోఁగూడియే(శ్రే)యస్సు ఇటునిర్ధారణ చేసికొనవలసిన విషయమొకటికలదు జీవారోపిత శివుడు సంపూర్ణముగా దెలిసికొనదగినవాడు ఆతనియంతఃకరణము మనోబుద్ధి చిత్తాహంకారాజ్ఞాన భేదముచేఁ బంచవిధములఁగలదు. జీవుడు పైనఁజెప్పినట్లు పంచవిధోపాధులు కలవాడు; అను విషయము

"మనోబుద్ధిరహంకారశ్చిత్తమజ్ఞానమేవచ।" అంతఃకరణ భేదాస్స్యుః జీవస్తుకదుపాధిమాన్" అనెడి త్రిపురరహస్యోక్తివలన దెలియుచున్నది. అట నానావిషయముల ననుభవించుటచే గల్గిన సంస్కారమును సంగ్రహించునది మనస్సు అట్టి మనస్సు ఉపాధిగాఁగలవే విచిక్త్వత్కములు. ఆయావిషయముల ననుభవించుటచే గల్గిన ప్రౌఢత్వమును బుద్ధికీణింపజేయును. అట్టి బుద్ధిఉపాధిగాగలవే వికీణకములు. అహంకారము మాత్రము మాటిమాటికిని దుఃఖము అను వర్షించును. అట్టి యహంకారము ఉపాధిగాఁగలవి, వికిరికములు. శరత్కాలమునందలి జలములోఁగల పంకమువలెఁ జిత్తము భుక్తములైన అనుభవింపఁబడిన సంస్కారములను గానరానీయక కప్పివేయును. అట్టి చిత్తము ఉపాధిగాఁగలవే అసిర్హతములు. అనాత్మలందు అనగా ఆత్మలుకాని జీవులందు శివుని ఆరోపించుటయే అధ్యాసము. అధ్యస్తుడైన శివుని, అజ్ఞానము కానరానీయక కప్పివేయును. అట్లు కప్పివేయుటయే అపహ్నవము. ఇట్లు అపహ్నవముచేయు అజ్ఞానము ఉపాధిగాగలవి. అమీవత్కములు. అని ఈవిధమైన వివేకముతో శివుని నమస్కరింపవలెను.

-: నవమానవాకమునకు శ్రీ విష్ణుసూరిగారు వ్రాసిన భాష్యము సంపూర్ణము :-

## -: దశమానువాకము :-

విష్ణుసూరి:-

273, 274, 275, 276. నామములు:-

తొమ్మిదవ యనువాకమున మహాశివుడు సర్వాంతర్యామియనియును, అతనికి ఉపాధి సహితుడగుటచే నానాత్వముకలదనియును, నిరూపింపఁ బడెను. ఈపదవ యనువాకమున మహాదేవుడు సమష్టిస్వరూపుడనియును, సర్వాంతర్యామియనియును పరమేశ్వరుడనియును స్తుతింపఁబడుచుండెను. ఉపాధియనగా ఆయా వస్తువులకుఁ జెందిన శరీరము. అయ్యా! ఈమహా శివుడు నిరుపాధికుడై స్తుతింపఁబడుచున్నాడా? లేక, సోపాధికుడై స్తుతింపఁ బడుచున్నాడా? అద్యుడైన నిరుపాధికుడు స్తుతింపఁబడలేదు. ఏమన? అతడు మనోవేగమునకు, విషయమైనవాడు కావున స్తుతిగోచరుడుకాడు. సోపాధికు డైనచో జీవుడు స్తుతింపఁబడుచున్నాడా? లేక ఈశ్వరుడు స్తుతింపఁబడు చున్నాడా? అద్యుడైన జీవుడు స్తుతింపఁబడలేదు. జీవుడు కర్మకు అనగా క్రియకు ఆశ్రయుడు కానికర్తకాడు. క్రియాశ్రయుడు అని చెప్పినచో కర్మ కర్తృవిరోధము సంభవించును. అనగా గర్మగా నుండదగినవానిని గర్తగాఁ జెప్పినచో విరోధము సంభవించును అందుచే కర్మయైన జీవుడు స్తుతింపఁ బడడు ఈశ్వరుడే స్తుతింపఁబడును. అని ద్వితీయపక్షమును జెప్పినచో, త్రినేత్రుడును శశిశేఖరుడును, కైలాసవాసియును, విశేషవ్యక్తియునగు శ్రీరుద్రుడు స్తుతింపబడునా? లేక విశుద్ధ సత్త్వప్రధానుడై, మాయఉపాధిగాఁ గల ఈశ్వరుడు స్తుతింపఁబడునా? అను సందేహముకల్గును వా:లో చంద్ర శేఖరుడే స్తుతింపబడుననవీలులేదు ఈశ్వరపదము విన్నమాత్రాన చంద్ర

శేఖరుడే ప్రతీయమానుఁడైనను, అధ్యాత్మపరము ఈశ్వరపదము అనుయోజన చేయునపుడు, "త్రినేత్రుడే ఈశ్వరుడు" అను ప్రతీతిగలుగదు. "ఏకంసంతం బహుధాకల్పయంతి" వత్పదార్థమైన ఒకే పరమాత్మకు బహువిధముల రూపములను గల్పించుచున్నారు; మున్నగు శ్రుతులతో మాయఉపాధిగాఁగల ఈశ్వరునే సర్వులకును స్తుతింపఁదగినవాడనిమూర్ధాభిషిక్తునిగా బ్రతిపాదించుచున్నారు. కావున మాయోపాధికుడైన ఈశ్వరుడే స్తుతింపఁదగినవాడని స్వీకరింపబడెను.

ఇఁకమంత్రార్థమును గమనింపుడు సంసారమునందలి దుఃఖములను, ద్రావయతి = తొలగించుచున్నాడు. కావున మహాదేవుడు ద్రాపినామకుడాయెను. అందుచే, "హేద్రాపే = దుఃఖాలను దొలగించి ముక్తినొసంగు మహాదేవుడా!" అని సంబోధింపబడెను. అన్నమే కామములను గల్గించును. అట్టి యన్నమునొసంగి దానికిఁ బతియగుటచే మహాదేవుడు అంధసస్పతే = కామప్రదుడా! అని ప్రార్థింపబడెను. దరి = దారిద్ర్యమును దొలగించుటచే, దరిద్రన్నామకుడవైన మహాశివ! నీవు కంఠమున నీలుడవై, వామభాగమున ఎఱ్ఱనివాడవై ధర్మప్రదుడవగుచున్నావు. నీవు ఒసగు ధర్మము, కామ్యమనియు, నిత్యమనియును, ద్వివిధముగానున్నది. అందుచే శివ! నీవు చతుర్విధ పురుషార్థప్రదుడవగుచున్నావు. ప్రతిశివ నామమునకును యథాశ్రుతమైన అర్థమునుపీడి, అధ్యాత్మపరముగాఁ జెప్పుటకష్టమే. అయినను అందలి ప్రయోజనమును జెప్పెదను వినుడు.

"స్తేనానాం, స్తాయూనాం, అరణ్యానాం, మష్ణతాం, ప్రకృంతానాం, కులుంచానాంపతయేనమః" మున్నగు నామములకు యథాశ్రుతమైన అర్థము నే చెప్పితిరేని రుద్రునిలోఁగల మహత్త్వము స్వారస్యమును నశింపును. అంతేకాదు. ఉపాసకులకుఁగల్గు ఆనందము కూడ నశించిపోవును. అటులనే "ఆస్యద్భ్యః విధ్యద్భ్యః, ఆసీనేభ్యః, శయానేభ్యః స్వపద్భ్యః, ధావద్భ్యః" మున్నగు నామములు స్వభావమును మాత్రమే అనుకరించునవగుటచేతను, "తక్షద్భ్యః, రథకారేభ్యః, కులాలేభ్యః, కర్మారేభ్యః" అను నామములు ఆయాజాతులను బోధించునవగుటచేతను ఈనామములతో మహాశివుని స్తుతించుచున్నారా? లేక నిందించుచున్నారా? అను సందేహము కూడఁగల్గును. శివుడు సర్వాత్మకుడని, సర్వాత్మమును మాత్రమే వర్ణించుటచే దోషము లేదనవీలుపడదు. సత్యమేకదా! సర్వాత్మకుడని వర్ణించిచెప్పుట సామాన్య వచనమే యగునుగదా! పృథివిపైనున్నాడనుటచే పృథివిలోపలను సైతము ఉన్నాడనుట సామాన్యముగా సిద్ధించునుగదా! ఏమనఁ? మహాదేవుడు వృక్ష స్వరూపుడని చెప్పినపుడు, వృక్షఫలాదిరూపుడును అగునన్నవిషయము. ఆ అర్థముచేతనే వ్యక్తమగును అంతేకాదు. "వృక్షేభ్యోహరికేశేభ్యః" అని చెప్పి, మఱల "పర్ణేభ్యః, పర్ణశద్యేభ్యః" అని విశేషించిచెప్పుట (అనర్థకముగా) నిష్ప్రయోజనముగా గోచరించును. "యథార్థము అయథార్థము" అని స్తుతి రెండువిధములు. స్తుతింపఁదగినవస్తువులో గానవచ్చు గుణములనే వర్ణించుట యథార్థస్తుతి. "యోరుద్రోఅగ్నౌ, యోఅప్సు, యఓషధీషు, యోరుద్రోవిశ్వాభువనావివేశతస్మైరుద్రాయనమోఽస్తు"; యస్సర్వజ్ఞస్సర్వవిత్; యస్యజ్ఞానమయంతపః" రుద్రుడే అగ్నిలోన జలమందును, ఓషధులందును, గలడు. రుద్రుడేసకలవిశ్వములను బ్రవేశించినాడు; అట్టి రుద్రునకు నమస్కారము. సర్వమెఱిగినశివుడే సర్వజ్ఞుడు జ్ఞానమయమైన తపస్సు రుద్రమయము; అను నర్థముగల మంత్రమందలిస్తుతి యథార్థస్తుతి.

అవిద్యమానములు అనగా గానరాని గుణములవర్ణనము అయథార్థస్తుతి. రాజునుగాంచి, కవిచేసినస్తుతిని దీనికి ఉదాహరణముగా గ్రహింపుడు. "ఇంద్రోపమోఽసి, వరుణోఽసి హుతాశనోఽసి;" రాజా నీవు ఇంద్రుడు ఉపమగాగలవాడవు; వరుణుడవైయున్నావు; అగ్నివైయున్నావు; అనిచేసినవర్ణన యథాస్తుతిగా దెలిసికొనవలెను. ఈవిషయమెఱిగిన పిమ్మట నిందింపరాని పరమేశ్వరుని విషయములో తస్కరాదిధర్మములు స్తుతిగోచరములుగా ఉపయోగింపబడవుకదా! ఇంతేకాదు. ఉపాధికి జెందిన ధర్మములు ఉపాధి సహితునియందును ఉపయోగింపబడి చో అపుడది, లేనిదానిని ఆరోపించుటయే అగును. కాని స్తుతికాదు అదిమాకు ఇష్టమే అందురేని చాలతప్పిదమే అగును. అపుడు అధ్యారోపప్రక్రియు, అపవాదప్రక్రియయును జరుగుటచే శతరుద్రీయము అధ్యాత్మపరమేఅగును. అంతేకాదు, సకలవేదములును అధ్యాత్మపరములే; అని చెప్పుము మీమాంసకులు భ్రమజ్ఞానముకలవారై భ్రాంతులై వేదములను గర్మపరములుగా వర్ణించుచున్నారు. యథార్థమునకు కర్మకాండ అంతయును అధ్యాత్మపరమే అగును.

"పంచవా ఏతేఽగ్నయః; యచ్చితయః" అను మంత్రములను అనుసరించి, చిత్యాగ్నులందు విధింపబడిన పశుయాగములు (1) అజమేధము, (2) అశ్వమేధము, (3) రాసభమేధము, (4) గోమేధము, (5) నరమేధము అనునవి ఐదే అని తెలియుచున్నది అవి అధ్యాత్మపరములే కామము, క్రోధము లోభము, మోహము, మదము, అనునవి వరుసగా పైనజెప్పబడిన పంచ యాగములకును జెందిన పశువులే; అని యెఱుంగవలెను. (1) అజమేధము. అజుడు జన్మలేని పరబ్రహ్మము; అజము అనగా మేక; అని అజపదమునకు రెండర్థములుకలవు. ఆ యాగములో అజముమేకపోతు స్వయముగా కంటకాదులతో బొట్టనుబోషించుకొనుచు యజ్ఞదీక్షితునికి ఉపకరించుచున్నది. ఇటులనే ధనమునుగూడ బెట్టులోభిస్వయముగా దైన్యముతో మెలగుచు, మరణానంతరమున ఎవనికో ఇతరునకు ఆధనమును ఒసగును. ఇటులోభి

అజముతో సరిపోల్చబడుటచే వానికి అజత్వము ప్రాప్తించును. లోభమును జయించుటవలన (వీడుటవలన) వానికి త్రికాలజ్ఞానము లభించును. అదియే అజమేధము దానిఫలము ఇటులనే క్రోధముకలవాడు కణికిచీకటిని బోలిన అజ్ఞానమునఁ బ్రవేశించినవానివలె అవివేకియై తల్లినో తండ్రినో సంహరించును. కావున గ్రోధముకలవాడు రాసభముతో = గాడిదతో సమానుడగును. క్రోధమును వీడినవాడు అయుర్దాయమును విద్యను బొందును. ఇదియే రాసభమేధము. కాముకుడు అశ్వముతో సమానుడు అశ్వమునకే నరత్వప్రసిద్ధికలదు. అనగా అశ్వము నరుదువంటిదన్నమాట. కామమును జయించినవాడు బ్రహ్మ విద్యనుబొందును. అపుడువాడుచేసిన బ్రహ్మహత్యాపావము తొలగును. ఇదియే అశ్వమేధము. దానిఫలము "తరతిబ్రహ్మహత్యాం,యోఽశ్వమేధేన యజతే, యఉచైనమేవంవేద" అను శ్రుతిలో అశ్వమేధముచేసినవాడు బ్రహ్మ విద్యనుబొంది బ్రహ్మహత్యాపాపమును బోగొట్టుకొనును; అని కలదు. "ఆవృతంజ్ఞానమేతేనజ్ఞానినో నిత్యవైరిణా" అను గీతాసూక్తిలో శాశ్వత శత్రువైన ఈకామముచే జ్ఞానియొక్క జ్ఞానము అవరింపఁబడును; అతడు అజ్ఞానియగును; అని కలదు. కావున కామము ప్రధానముగా బ్రహ్మజ్ఞానమునకు ప్రతిబంధకము; ఈకామముచేతనే విశ్వామిత్రుడు, వేగముగా బ్రహ్మ ఋషికాజాలకుండెను. కామత్యాగముచే బ్రహ్మఋషియాయెను; అని తెలియుచున్నది.

"ఏవంబుద్ధేఃపరంబుద్ధ్వా సంస్తభ్యాఽత్మానమాత్మనా।
జహిశత్రుం మహాబాహోకామరూపం దురాసదమ్"

మహానుభావుడవైన అర్జునుడా! బుద్ధికంటె ఆత్మగొప్పది; అని ఎఱింగి ఆత్మతో ఆత్మను బంధించి, పొందరానిదైన కామరూపశత్రువును వీడుమని గీతలో జెప్పఁబడెను. ఇట్టు భావించి కామమును ఉపసంహరించుకొనుటయే బ్రహ్మమేధము.

"ఇడేరంతేదితే సరస్వతిప్రియేప్రేయసిమహి విశ్రుతేతాని తే అఘ్ని యేనామాని"
అను శ్రుతిలో "ఇడా, రంతా, అదితి, సరస్వతి, ప్రియా, ప్రేయసి" అను
నవి వాక్కునకు జెందిననామములు; అని చెప్పబడెను. గోవువాగ్రూపిణి.
పరోక్షవాదముచే అది మగ్గులను మోహింపజేయుచున్నది. గోవుమోహరూప.
నగ్నయైనవధువువలె = విగతవస్త్రయైన స్త్రీవలె. సకలవిద్యలను మోహముచే
ఆవరించి, అడంచి, ప్రకాశింపనీయదు. అందుచే మోహమునువీడితిమేని,
ఆగోవు బుద్ధిలో సకలమును ప్రకాశింపజేయును. ఇదియే గోమేధము.
"జాయేవపత్యఉశతీసువాసాః" అను శ్రుతిలో ఉశతి అనగా అకల్యాణమైన
వాక్కు పతిచెంతనిల్చిన భార్యవలెమోహరూపమైన చక్కని వస్త్రము కల్గి
యుండును కల్యాణియైన వాక్కు మోహరూపవస్త్రము లేకయుండును; అని
చెప్పబడెను. ఇటులనే మదము అనగా అహంకారము దీనికి బురుషుడు ఉపాధి;
కావున అహంకారము పురుషోపాధిక ము ఈ పురుషునకుజెందిన యాగము
పురుషమేధము. ఈపురుషమేధమున బురుషుడు స్వయముగా ప్రత్యగాత్మ
స్వరూపమున అవిర్భవించుచున్నాడు ఆత్మబింబము. ప్రత్యగాత్మదానికి ప్రతి
బింబము ఆటులనే పురుషమేధమున అహంకారమునకు ప్రతిబింబము పురుష
దన్నమాట "అన్యజీవత్వమారోపాత్ సాక్షిణ్యప్యవభాసతే।

అవృత్తౌతు వినష్టాయాంభేదే భాతేప్రయాతితత్॥"

ఇది ఆచార్యులవారిమాట. ఇందు బైవిషయమేకలదు. ఎట్లనగా? అస్య = ఇదం
శబ్దవాచ్యుడైన పరమాత్మకు జీవత్వమును ఆరోపించుటచే సాక్షిచైతన్యము
నందును అజీవత్వమే భాసిల్లుచున్నది. అట్లు భాసించుటకు మాయ అవరణ
ముగాగలదు ఆమాయయేభేదజ్ఞానము ఆవరణమైన మాయతొలగినతోడనే
ప్రధానమైన ఆత్మభాసించును. జీవుడువేరు; ఆత్మవేరు; అనెడి భేదబుద్ధి
యున్నంతకాలము తత్పదార్థమైన పరమాత్మ అనెడి జ్ఞానముతొలగును
ఈభావముగల ఆచార్యవచనముచే బైవిషయమే తెలియుచున్నది ఇటులనే
పైమంత్రములందలి వాస్తవమైన అర్థమును ఆధ్యాత్మరీత్యాతెలిసికొనక;
యథాశ్రుతమైన బాహ్యార్థమును మాత్రమే స్వీకరించినచో వానికి ఆత్మజ్ఞానము
కలుగదు. అపుడు వానికి నరకమే ప్రాప్తించును కాన వ్యంగరూపమున
నున్న ఆధ్యాత్మపరమగు అర్థమును దెలిసికొనవలెను. ఇక ప్రకృతమును
అను సరించెదముగాక.

ఓ భగవంతుడా! జీవులైన ఈ పురుషులకును, పురుషునిచే ప్రవర్తింపజేయబడిన పశురూపజీవులకును, మనస్సు మున్నగు ఇంద్రియములకును, మాభేః = భయముకల్గింపకుము మారః = నశింపజేయకుము మామయత్ = రోగములను బొందింపకుము. ఇట్లు ఇంద్రియనాశము జరిగినచో జీవనాశము ఏర్పడును. దేహనాశము జరిగినచో ఇంద్రియనాశమేర్పడును. అట్లు జరుగనీయకుము.

"అపాణిపాదో జవనో గ్రహీతా, పశ్యత్యచక్షుః. సశృణోత్యకర్ణః" అను శ్రుతిని పరిశీలించినచో పాణిపాదములులేకున్నను, ప్రవర్తకమైన మనస్సుచే జీవుడు జవనుడే; అనగా వేగముగాపోవువాడే; అన్నిటిని గ్రహించువాడే అగును. అచక్షుః = నేత్రములులేనివాడైనను, మనః ప్రేరణచే సర్వమును జూచుచున్నాడు. అకర్ణః = చెవులులేనివాడైనను మనఃప్రేరణచే సర్వమును వినుచున్నాడు. కావున మహాదేవుడు మనస్సుద్వారా సర్వమును ప్రేరేపించుచున్నాడు. అందుచే మనోనాశముకలుగరాదు. మనస్సు నశించినచో సర్వమును నశించును. అట్లు నశింపనీయకుము తండ్రీ!.

2. వ. ఋక్కు:-

విష్ణుసూరి:- "యాతే రుద్ర శివా తనూః"

పరమేశ్వరుని శరీరములు రెండింటిలో రక్షించుటచే ఒకదానికి "శివ" అనిపేరు. సంహారకమగుటచే రెండవదానికి "ఘోర" అని పేరు. ఓరుద్రా! శుద్ధ సత్త్వము ఉపాధిగాగల "శివ" యను నీశరీరము మోక్షమొసగునది. అది సంసారరోగముచే బాధపడువారికి సర్వదినములందును ఔషధమువంటిదై తక్షణమే రోగములను నివారించును నీ రెండవ శరీరము "ఘోర" యనగా గ్రామములచే గర్హితమైనదైనను, విషయవాంఛలుగలవారికిని స్వర్గాదిఫలమునొసంగుటచే "శివ" మైనది అది మనస్సునకు రెండవ వైద్యము,

దుఃఖము మున్నగురోగములను సైతము, నివారించును. అందుచేతనే అది యును, భేషజియగుచున్నది. పుణ్యనాశముచే స్వర్గాద్యైశ్వర్యముతొలగగా, మరలరోగముప్రాప్తించుటచే బూర్ణముగా రోగనివర్తకముకాలేదు. అందువలన దానికిగల ఘోరత్వము పూర్తిగా నశింపలేదు కావున బరమశివా! విశ్వాహ భేషజియైన అశరీరముచే మమ్ములను జీవింపజేయుము; అని ప్రార్థించు చున్నాము.

లి. వ. ఋక్కు:-

విష్ణుసూరి:- "ఇమాగ్ం రుద్రాయతవసే కపర్దినే
క్షయద్వీరాయప్రభరామహేమతీమ్।"

మహాదేవ! "ఆగామిసంచితము, ప్రారబ్ధము" అనెడి కర్మచే కర్మాను రూపముగా ఫలమొసంగువాడవు; కావున తవసే = తపీయసుడవైన నీకు నమస్కారము. "యస్యజ్ఞానమయంతపః" అను శ్రుతిచే కపర్దమనగా జ్ఞాన రూపమైన తపస్సు; అని తెలియుచున్నది. కపర్దినే = అట్టితపస్సుకల నీకు నమస్కారము కామక్రోధాదివీరులు జీవులను బాధించువారు, నీవలననాశ మందినారు. కాన నీకు నమస్కారము. పరమశివా! నమస్కారస్తుతి సహిత యైన మాబుద్ధిని సమర్పించుచున్నాము విద్యావిద్యలుద్విపాత్తులు కావున నీవు, విద్య, అవిద్య అనురూపములతోగూడిన మాకారణశరీరమునకు సుఖము చేకూర్చు ట్లొనరింపుము. మనోబుద్ధిచిత్తాహంకారములే చతుష్పాత్తులు. ఇవియే సూక్ష్మశరీరములు. వీనినే అంతఃకరణచతుష్టయమందురు. ఈమాయంతః కరణమునకు సుఖముచేకూర్పుము; అనగా అవిద్యనుదొలగించి, చక్కని విద్యనొసంగియును, అంతఃకరణమును సన్మార్గమునమంచియును, కాపా డుము తండ్రీ! ఈమాశరీరమేగ్రామము ఈమాఇంద్రియప్రాణాదులే విశ్వము నిన్నుధ్యానించు మాయొక్కదేహమునకును, ఇంద్రియాదులకును సర్వశక్తు లతోగూడియుండుటయనుపుష్టిని ఒసంగుము; అనాతురముగా అనగా సకల

కార్యాచరణ సమర్థముగాఁ జేయుము; అని భక్తులు ప్రార్థించుచున్నారు.

4. వ. ఋక్కు

విష్ణుసూరి:- “మృడానోరుద్రోతనోమయస్కృధి”

ఓ మృడ! ఓ రుద్ర! మాకు సుఖముచేకూర్పుము. ఘోర, అఘోర, అను శివుని శరీరముల నుద్దేశించి "మృడ, రుద్ర" అని సంబోధించుట జఱిగెను. కేవలము ఉపాధులకేకాక, వానియందు అభిమానముగలమాకును, సుఖము చేకూర్పుము. నీవు వీరులను నాశనముచేయఁగలవాఁడవు కాన నీకు నమస్కరించి, సేవచేయుదుము. మాతండ్రి మనువు కావున మేము మానవులమైతిమి నీసేవచేయుటచే మాకు సుఖము చేకూరును. మాపూర్వజన్మకర్మలను బోగొట్టి మాకుమోక్షమొసంగుము.! అని నిన్ను బ్రార్థించుచున్నాము. "శ్రోతవ్యో మంతవ్యః" అను శ్రుతిననుసరించి, ఆత్మ, అనాత్మ (ఆత్మకానిది) ఏమో విచారించుచున్నాము. అందుచే మమ్ములను మంచిమార్గమునకు మరల్చి రక్షింపుము; అనినిన్ను బ్రార్థించుచున్నాము.

5 వ. ఋక్కు:-

విష్ణుసూరి:- “మనో మహాన్తముత మానో అర్భకమ్”

“సవా ఏషమహానజ ఆత్మా” అను శ్రుతివలన, జన్మరహితుడగు పరమాత్మ మాలోఁగలఁడు. అతడే మహచ్ఛబ్దవాచ్యుడు; అతడే తచ్ఛబ్దవాచ్యుడు; అని తెలియుచున్నది. అప్పరమాత్మయే సామర్థ్యముగల మహాపురుషుడు. అవిద్యాదోషముచే అతనిని గానరాకుండఁజేయకుము, మహాదేవ! ఈమా దేహము అన్నమాత్రముచే జీవించు బాలునివలె పరాధీనము రోగాదులచే దానిని హింసింపకుము. చిదాభాసరూపమైన వీర్యమును సేవనచేయువాడు సాక్షి. అతడు మాలోగలజీవి. అతనిని హింసింపకుము.

“సాక్షిణః పురతో భాతం లింగదేహేన సంయుతం।
చితిచ్ఛాయాసమావేశాజ్జీవః స్యాద్వ్యావహారికః॥”

అను ఉక్తిచే సాక్షియెదుటను లింగదేహముతోఁగూడి భాసించువాడే చితిచ్ఛాయ యొక్క సమావేశముచే లోకవ్యవహారమునఁగల జీవుఁడాయెనని తెలియు

చున్నది. నీలీతుడనగా జిదాభాసుడు. అతనిని హింసింపకుము. మాకుఁదండ్రి యైన ప్రాణమును తల్లియైన అపానమును హింసింపకుము.

"యేదేవా మనోజాతాః మనోయుజః సుదక్షాః దక్షపితరః"

అను శ్రుతిలో మనోజాతులు, మనస్సహితులు, దాఁనేర్పరులైన దేవతలు దక్షుడు తండ్రిగాఁగల్గియున్నారని చెప్పఁబడెను. అదక్షుడే ప్రాణమన్నమాట. "ప్రాణోవై దక్షః" అనెడి మఱొక శ్రుతియు ప్రాణమునకు దక్షుడనునామ మున్నట్లు తెలియఁజేయుచున్నది. ప్రాణముతండ్రియైనపుడు, ప్రాణేతరమైన అపానము మాతయని తెలియుచున్నది. కావున ప్రాణాపానములు జీవునకు తల్లిదండ్రులని తెలియుచున్నది, ఓరుద్ర! ప్రియమైన మాశరీరములు శమము దమము మున్నగు వృత్తులు, వానినిగామాదిదోషములచే గానరాకుండ జేయకు మని ప్రార్థించిరి.

6, వ ఋక్కు:- విష్ణుసూక్తి:- "మానస్తోకే తనయే మాన ఆయుషి"

పరమశివా! గురుప్రసాదమువలన ఇపుడే మాలో జ్ఞానాంకురము మొలకెత్తినది అది అత్యల్పబాలునివలెనున్నది. దానిని దొలగించి హింసింప కుము మాయొక్కబుద్ధితత్త్వము ఆయువువలె పర్వతఃరక్షకమైయున్నది. దానిని నశింపఁజేయకుము. అటులనే మాగోవులను వాక్కులను నీచముగా జేయకుము మామనస్సులు అశ్వములవలె అంతటను సంచరించుచున్నవి. వానిని బాధచేయకుము ఓశివ! నీకు గోపమువచ్చినను వీరులను అనగా పరమబలవంతులైన వైరాగ్యాదులను మానుండి తొలగింపకుము. నీకుమేము శ్రవణము, మననము, ధ్యానము మున్నగురూపమైన హవిస్సును సమర్పించుచు నమస్కరించుచున్నాము. సేవించుచున్నాము. కోపమొందిన వాడైనను నమస్కారముతో శాంతించునుగదా! "రుద్రోవాఏషయదగ్నిః, సయథావ్యాఘ్రః" "ఇత్యుపక్రమ్య నమస్కారైరేవైనగం శమయతి" అను మంత్రార్థమును బరిశీలించినచో రుద్రుడు అగ్నిస్వరూపుడు. వ్యాఘ్రమువలె దుష్టులను బీడించును. అయినను నమస్కారములతో అతనిని శాంతింపఁ జేయవచ్చునని తెలియుచున్నది.

7. వ. ఋక్కు:-

విష్ణుసూరి:- "ఆరాత్తే గోఘ్నఉత పూరుషఘ్నే"

ఇందు అభీష్టఫలమునొసంగు పరమేశ్వరుని స్వయముగా స్తుతించిన వాడై వేదపురుషుడు అన్యవిషయమును గూడ ఉపదేశించుచున్నాడు. ఓనరుడా! పరమదయావంతుడుగా ప్రసిద్ధుడైన శివుని స్తుతింపుము "గుహాహితంగహ్వరేష్ఠంపురాణమ్" అను శ్రుతిలో జెప్పినట్లు, ఆపరమేశ్వరుడు జీవులహృదయగుహలలో గలడు. అతడు నిత్యమును యువకుడే అగుటచే ముసలితనములేనివాడు. వ్యాఘ్రమువలె భయంకరుడు; అగుటచే పాపము చేసి అజ్ఞానులైనవారికి భయమొసంగును. తత్త్వజ్ఞానములేని పురుషులు జననమరణములు పొందుదురు. అదియే వారికిగల క్లేశము, ఇట్టి జ్ఞానశూన్యులను మరల మరలపుట్టించి, నశింపజేయుటచేవారిపట్ల శివుడు ఉగ్రుడైయుండును. కావున రుద్రా! నిన్ను బురాణపురుషుడవని స్తోత్రముచేయునన్ను రక్షింపుము. మానవులకు గల్గుసంశయము, మార్పు, దోషము, మున్నగునవన్నియును పరమశివా! నీసేనలే. వానిని భక్తుడనగు నాయొద్దకుబంపి నన్ను బాధింపకుము ఆసీసేనలను ఆత్మజ్ఞానములేనివారిపైపంపి, శిక్షింపుము; అని నేను ప్రార్థించుచున్నాను.

8, 9. ఋక్కులు:- విష్ణుసూరి:-

స్తుహిశ్రుతంగర్తసదమ్, "పరిణోరుద్రస్య హేతిర్వృణక్తు"

మహారుద్రునియొక్క హేతి (ఆయుధము) అవిద్య, అది జీవులకు మరల మరల జననమరణాదిదుఃఖములను గల్గించును. అట్టి అవిద్య మమ్ములను బూర్ణముగా విడిచిపెట్టునుగాక. మహాశివుడు క్రోధమందినపుడు "త్వేష" డగును. పాపములను జేయించునపుడు "అఘాయువు" అగును. జీవులపై ఆగ్రహించి, వారిచే బాపములను జేయించునట్టి శివునియొక్క దుర్మతియే

అహంబుద్ధి, అనగా అహంకారము. అది జీవులను విడుచునుగాక. ఆశివుని అహంకారము జీవులనుండి తొలగినపుడు జీవులు పాపములుచేయరు. అజ్ఞానముచే ఆవరింపఁబడినవాడై కోపనుడైనపుడే, జీవుడు పాపములుచేయుచున్నాడు. అందుచే అట్టి "దుర్మతి" పరమశివా! మాకులేకుండునుగాక. యజ్ఞయాగాదులనాచరించుచు హవిర్దానముచేయు యజమానులకు స్థిరబుద్ధి చేకూర్పుము తామచేయుసర్వకర్మలను భగవంతునకు సమర్పించుటయే జీవులుచేయు హవిర్దానము. "యత్కరోషి, యదశ్నాసి. యజ్జుహోషి, దదాసియత్" అనుగీతాసూక్తిలో జీవుడు తానుజేయుకర్మలను, తాను భుజించుపదార్థమును, తానుజేయుహోమమును తానుజేయుదానమును భగవదర్పితముచేయవలెననికలదు. అందుచే పరమేశ్వరుడు మాపట్ల ప్రసన్నుడై మాబుద్ధిని తనయందేస్థిరముగాఉంచునుగాక. మాపుత్రపౌత్రాదులను రక్షించునుగాక.

అయ్యా! ఈశ్వరుడననెవడు? ఇచట మాటిమాటికిని స్తుతిగోచరుడగువాడెవడు? అని అడుగుదురేనివినుడు ఈశ్వరుడు అనిశ్చితస్వరూపుడు. అనేకులు అనేకవిధములుగా ఊహించి శివస్వరూపమును గల్పించుచున్నారు. శృంగగ్రాహికన్యాయముచే శివస్వరూపముచూపిచెప్పుటకు ఏరికినిశక్యము కాదు. శృంగమును అనగా ఊదెడికొమ్మును జేతపట్టుకొని, ఏగెడివారలే జీలకఱ్ఱ అమ్మెడివారు; అని చెప్పునట్లు శివస్వరూపము ఇది అని ఎవ్వరును చెప్పఁజాలరు దీనినే సింగినాదము జీలకఱ్ఱ అందురు. మాండూక్యాదులగు ఉపనిషత్తులలో ఉపన్యసింపబడిన శివస్వరూపము సౌషుప్తము. సుషుప్త్యవస్థలో జూడఁబడినదన్నమాట. అట్లు యోగనిద్రలో సుషుప్తిలో జూడబడిన ప్రాజ్ఞుడే శివుడని కొందఱు చెప్పుచున్నారు. విశ్వతైజసప్రాజ్ఞులనెడి ముగ్గురిలో ప్రాజ్ఞుడే శివుడని కొందఱి మతము.

*"యదనేనకృతం విశ్వంతదన్యథ యితుంపుమాన్।*
*నకోఽపిశక్త స్తేనాయం సర్వేశ్వరఇతీరితః॥*
*సంస్కారాణాంపరోక్షత్వాత్ సర్వజ్ఞత్వంనహీయతే"*

మున్నగు గ్రంథములందుఁ జెప్పిన సందర్భముచే మహాదేవునకు సర్వజ్ఞత్వమును, సర్వేశ్వరత్వమును సాధించుచున్నారు. పరమేశ్వరునిచే నిర్మింపబడిన విశ్వమును ఏమానవుఁడును ఇంకొకవిధముగామార్చ జాలఁడు అందుచేతనే శివుడు సర్వేశ్వరుడాయెను శివకృత సంస్కారములు పరోక్షములగుచే శివునకుగల సర్వజ్ఞత్వము క్షీణింపదు. జీవునియొక్క లింగశరీరమే ఈశ్వరునకును విశుద్ధ సత్త్వప్రధానమైన మాయారూపమని అన్యులు అనుచున్నారు. ఇట్లు అనిర్వాచ్యమైన కారణశరీరమును సమస్తమునకును నియన్తగా గల్పించి, దానిని సాక్షియైన వానిని పరమాత్మగాను, జీవునకు సాక్షియైనవానిని ప్రత్యగాత్మగాను బల్కుచున్నారు. పరమాత్మ ప్రత్యగాత్మలు స్వంపదార్థము ఉపాధిగాగలవి. ఈదశలోఁ బరమాత్మ నియన్తగాను, ప్రత్యగాత్మనియమ్యుఁడుగాను ఉన్నారు. ఈస్వోపాధిదశతొలగినతోడనే పరమాత్మ ప్రత్యగాత్మలు ఉదాసీనరూపుడుగాను, బోధరూపుడుగానుండి ఉపాధిప్రచారదర్శినులై ఘటాకాశ మహాకాశములవలె అభిన్నులుగా గోచరించుచున్నారు. అనగా ఒకే ఆకాశము ఘటమునందు ఘటాకాశముగాను బైటమహాకాశముగాను గోచరించును. అటులనే జీవులలో ప్రత్యగాత్మగాను, బైటపరమాత్మగాను గోచరించువాడు ఒక్కడే అని తెలిసికొనవలసియున్నది. ఈపక్షమున కారణోపాధియైన పరమాత్మ, కార్యోపాధియైన ప్రత్మగాత్మను నియమించును. అపుడు సాక్షులైన పరమాత్మ ప్రత్యగాత్మలందు స్వారోపమమాత్రమేజరుగును. అనగా పరమాత్మయందు కారణమును, ప్రత్యగాత్మయందు కార్యమును ఆరోపింతురు. దీనినే ఆరోపవాదమందురు. మనముచూచుచున్న జగత్తుయొక్క ఈప్రాగవస్థ, అనగా జగత్తునకు ముందుగానున్న అవస్థ ఈశ్వరాధీనమని పరులు పల్కుచున్నారు. అవశ్యముగా దానిని అంగీకరించవలసినదే ఈశ్వరుడులేనిచే జగద్వ్యాపారమే

సంభవింపదుకదా! ఈవిధమైన విచారణచే పరబ్రహ్మము అఖండమైన సచ్చిదానందస్వరూపమనియు, అదియే సమస్త జగత్తునకును ఉపాదానకారణమనియును వర్ణించుచున్నారు.

"ప్రకృతిశ్చప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్"

అను బ్రహ్మసూత్రమును బరిశీలించినచో బ్రహ్మపదార్థము సమస్తమునకును ఉపాదానకారణమైనట్లు నిమిత్తకారణమును అగును పరమాత్మ జ్ఞానముచే సకలజ్ఞానమునుకల్గును. అశ్రుతము కూడ శ్రుతమే అగును; అనెడి ప్రతిజ్ఞావచనముచే బరమాత్మ సకలమునకును ఉపాదానకారణమని తెలియును. "యథా సోమ్యైకేనమృత్పిండేన" అను దృష్టాన్తమునను సరించి, ఒకమృత్పిండముచే సర్వమును మృణ్మయమే (మట్టివికారమే) అని తెలియును; అనెడి దృష్టాన్తముచే బరమాత్మ నిమిత్తకారణముకూడ అగును. అని తెలియుచున్నది. "ద్యావాభూమీజనయన్ దేవఏకః" అను శ్రుతిలో ఒకేదేవుడు భూమ్యాకాశములను సృష్టించుచున్నాడు; అని చెప్పఁబడెను. దీనిచే బ్రహ్మాండసృష్టికి దేవుడైన పరమాత్మ ఉపాదానకారణము, నిమిత్తకారణమును అగునని తెలియుచున్నది.

"ఏకఏవహిభూతాత్మాభూతే భూతే వ్యవస్థితః।
ఏకధాబహుధాచైవదృశ్యతే జలచంద్రవత్॥"

అనిర్వాచ్యుడైన పరమాత్మయే భూతాత్మయై (పంచభూతాత్మకుడై) సకలప్రాణులందును గలడు. ఒకేచంద్రుడు వాపీకూపతటాకాదులందలి జలములందుఁ బ్రతిబింబించి, అనేక చంద్రులుగాగోచరించునట్లు, ఒకేపరమాత్మ, ఆయాభూతములందున్నపుడు బహురూపుడుగాగోచరించును. ఇట్టి శ్రుతులననుసరించి, మఱికొందఱు ఒకే పరమాత్మను, మాయ ఉపాధిగాఁగాగలవానిని బింబరూపునిగా గల్పించిరి. ఆపరమాత్మనే అదరమునందు (అద్దమునందు) బ్రతిఫలించు ప్రతిబింబమువలె ఆయాజీవులందు లింగశరీరముతోనుండుటచే బ్రతిబింబముగాఁ జెప్పుచున్నారు.

ఇట్లు లింగరూపప్రతిబింబాత్మతోఁగూడిన జీవులనే జ్ఞానముచే బంధమోక్షము నొందినవారినిగాఁ గల్పించుచున్నారు. బింబాత్ముడైన పరమాత్మను మాత్రము సర్వజ్ఞుడుగా నిత్యముక్తుడుగా తలంచుచున్నారు. అన్నివిధముల ఈశ్వరుడు సర్వజ్ఞుడు, స్వతంత్రుడును అగును. జీవుడు మాత్రముకించిత్జ్ఞుడే అనునది సర్వసమ్మతమైన విషయము యథార్థము చెప్పవలెనన్న పరిపూర్ణుడును చిన్మాత్మ స్వరూపుడునగు పరమేశ్వరునకు మాయ ఉపాధిగానున్నపుడు "దీనినిపుడు సృష్టించవలెను; దీనినిపుడు సంహరింపవలెను; దీనికిది కర; దీనికిది కర్మ;" అనెడి తలంపులు కల్గును. అవియే మాయఉపాధిగాగల పరమేశ్వరునకుగల్గువృత్తివిశేషములని, తెలిసికొనవలెను. ఆవృత్తివిశేషములు పరమేశ్వరునిలో మనకు ఉపలభ్యమానములుకావు. కార్యములైన సృష్టియందే ఉపలభ్యమానములగుచున్నవి. ప్రతిమానవుడు, తనముఖాదులందుఁగల శుభాశుభలక్షణములను దానుస్వయముగా జూపలేడు అద్దమునందుగనఁబడు ప్రతిబింబములైన ముఖాదులందే ఆలక్షణములను జూడఁగలడు. అటులనే పైన జెప్పిన వృత్తివిశేషములు బింబమైన పరమేశ్వరునిలో గానరాక, ప్రతిబింబములైన జీవులందే కనబడును. అందుచే నేను ఈశ్వరుడను; నేనే ఈ సర్వమును నియోగించుచున్నాను. అని అనుభవించు ఈశ్వరుడు మాత్రము మానవదృష్టిలో లేడు; అను విషయము సిద్ధమగుచున్నది ఇప్పటి ఇంకొకరహస్యవిషయమును మనము నిర్ధారణచేసికొనవలసియున్నది. సకల జీవుల లింగశరీరములకు గర్తలొక్కడే వానికర్తలు పరస్పరము విరుద్ధులుకారు. వారి అభిప్రాయములు సమానములు ఇట్లు పరిశీలించినచో సకల జీవుల లింగశరీరములకుఁ జెందిన సమదృష్టియే మాయ అని తెలియును. ప్రతివృక్షమునకు జెందిన బీజమునందును (విత్తునందును) ఆవృక్షముగా నిర్మించుటకు ఒకశక్తియుండును. అన్నిబీజములందునుగల వృక్షనిర్మాణశక్తి సమానమే అటులనే ప్రతిలింగశరీరమునందునుగల జగన్నిర్మాణశక్తియును సమానమే; అని తెలిసికొనవలసియున్నది. అందువలన అజీవులకెల్ల సాక్షిగానున్నట్టియును, జీవులకంటెఁ ప్రత్యేకముగానున్నట్టి ఆత్మయే ఈశ్వరుడని చెప్పవలసియున్నది సమాన

శక్తితోగూడియుండుటచేతను, అత్యంతము సాదృశ్యముండుటచేతను, సకల జగత్తులందునుగల ఈశ్వరుడొక్కడే. అందుచే జగద్భేదము ప్రతీయమానమాము కాదు. అందువలననే కానవచ్చుజీవులందఱును మాయాశమనమువలన జ్ఞానులగుదురు అపుడు తమను దాము ఈశ్వరునిగా దలందురు. "అహమన్న మహమన్నమ్" అను శ్రుతిలో నేనే బ్రహ్మాండమునకుగావలసిన యన్నమును బ్రహ్మాండమును నాలోనికి దీసికొను అన్నమును (బ్రహ్మను) అయి యున్నాను "అహమ్శ్లోకకృత్" నేనే అన్నసంఘమునకును అన్నాదుల సంఘమునకును గర్తను. కర్తయైన బ్రహ్మను; అని పైశ్రుతిద్వారాజ్ఞానియే బ్రహ్మయని, భృగువుచెప్పినాడు. "అహంవృక్షస్యరేరివ" సంసారవృక్షము లోపలనుండి, జీవుని సంసారమునకై ప్రేరేపించు బ్రహ్మను నేనే; అనిజ్ఞాని చెప్పినట్లు త్రిశంకుడు భావించుచున్నాడు. "అహంమనురభవమ్" నేను (జ్ఞాని) సృష్టికారకుడైన మనుష్యనైతిని అని వామదేవుడు పల్కెను.

"ఈశ్వరోఽన్యోఽహమప్యన్య ఇతివిచ్ఛేదకారిణీం।
వ్యాఖ్యాపివిద్యయావిద్యామీశ్వరోఽహమితిస్మృతిః॥"

ఈశ్వరుడువేరు; నేనువేరు; అని జీవేశ్వరభేదము చేయునది విచ్ఛేదశక్తి. అదియే అవిద్య అట్టి అవిద్యను విద్యచేఁదొలగించి, జ్ఞానముకల్గుటచే నేనే ఈశ్వరుడనను స్మృతికల్గును; అని ఆచార్యులవారుపల్కిరి. పైప్రమాణ వాక్యములచే మాయచే ఆవరింపబడని జ్ఞానముకలవాడు ఈశ్వరుడే అని స్తుతింపఁబడెను. అందుచేతనే రామకృష్ణాదులు ఈశ్వరులైరి. సత్త్వగుణాధిక్యముచేగాని, పుణ్యాధిక్యముచేగాని అతిమానుషకర్మలనాచరించినవారు ఈశ్వరులే; అని చెప్పుటలో అనుపపత్తిలేదు; అనుటకు ఇదియే ప్రమాణము; అని చెప్పిరి. అందువలననే విశిష్టశక్తికలవాడెల్ల "త్వంబ్రహ్మా త్వంవిష్ణుః, త్వంసూర్యఆత్మా జగతస్తస్థుషశ్చ" అని శ్రుతిలోఁజెప్పినట్లు నీవే బ్రహ్మవు; నీవే విష్ణువవు; నీవేస్థావరజంగమాత్మక జగత్తునకు ఆత్మయైన సూర్యుడవు;

అని స్తుతింపబడుచున్నాడు "ఇంద్రియాతో ఽవసితస్య రాజా" అను శ్రుతిలో గూడ, విశిష్టశక్తికలరాజు ఇంద్రుడే; అని చెప్పబడెను. పై శ్రుతులచే ఈశ్వరుడుగా స్తుతింపబడువాడెవడో తెలియుచున్నది. ఈ హేతువుచేతనే వాచస్పతి మిశ్రులు "ప్రతిజీవం ప్రపంచభేదః, ప్రత్యభిజ్ఞా చాతిసాదృశ్యాత్" అను సూత్రమననుసరించి, ప్రతిజీవునియందును, ప్రతిలింగశరీరమునందును, ఒక్కొక్క ప్రపంచమును ఉత్పాదించు శక్తికలదని తెలియుచున్నది. కావుననే వినాయకుడు వరేణ్యునకును, శ్రీకృష్ణుడు అర్జునునకును, దాత్తాత్రేయుడు పరశురామునకును, దేవి త్రిపురమభారతికిని శుంభునకును, విశ్వరూపమును జూపించుట యుక్తముగానున్నది. అందుచే వినాయకాదులు ఈశ్వరులైరి కావుననే మేమును తత్త్వజ్ఞానముకల్గితిమేని మాలో గ్రహముగా సకలశక్తులు ఆవిర్భవించును. మేమును విశ్వరూపదర్శకులము కాగలమని తెలియుచున్నది. అందువలన శ్రుతిస్మృతిపురాణేతిహాసాదులందు వినబడుచున్న దేవతలు పరమేశ్వరత్వముపొంది ఎట్లు స్తుతింపదగియున్నారో తెలిసికొంటిరి. అది యుక్తముగానున్నదికదా! ఇట్లనే శ్రీరుద్రుడును సాక్షాత్తుగ పరమేశ్వరుడగుటచే స్తుతింపబడుచున్నాడు. అందు జీవులకుగల లింగశరీరము శుభాశుభవాసనలు గలదగుటచే ద్వివిధమైయున్నది. వానిలో అశుభవాసనలు ఉపాధిగాంగల లింగశరీరము అశివమనియు, శుభవాసనలు ఉపాధిగాగల లింగశరీరము శివమనియును, జెప్పబడుచున్నది. వానిలో అశివమూర్తియైన ఘోరశరీరుని ప్రసాదము సంపాదించి, ఇపుడు శివమూర్తిని భక్తుడు ప్రార్థించుచున్నాడు.

*10.* వ. ఋక్కు:-

విష్ణుసూరి:- "మీఢుష్టమశివతమ శివో నస్సుమనా భవ"

జీవులకు సకలాభీష్టములనొసంగు దేవ! నీవు మాకు మంగళకరుడవు కమ్ము. నీవు శివుడవైతివేని మాకు సదాశివమే (శుభమే) జరుగును. ఇట్లనే

నీవు మాకు సుమనస్కుడవుకమ్ము. నీవు సుమనస్కుడవు అనగా జ్ఞాన దాతవు అయితివేని, మాకు అజ్ఞానముచే, గల్గిన సంశయమును ఖేదమును తొలగిపోవును. అందుచే మేము సదాసుమనస్కులము జ్ఞానులము అగుదుము ఇట్లు ప్రార్థించుటయేలయనవినుడు. శస్త్రాస్త్రములు ధరించిన నిన్నుజూచి, మేము భయపడుచున్నాము. "వటవిటపిసమీపేభూమిభాగానిషణ్ణమ్" అనెడి దక్షిణామూర్తిస్తోత్రసూక్తిలో జెప్పినట్లు నీవు వీవృక్షచ్ఛాయలో సదాకూర్చుండి యుంటివో ఆమహావృక్షమునందే శస్త్రాస్త్రాది నిఖిలాయుధజాలమునుంచి, వ్యాఘ్రచర్మవసనుడవగుచు, ఎటనో ఒకచోట సంచరింపుము. ఇటకురాఁ గోరితివేని, వింటిత్రాటినిబాణమును దీసివైచి, కేవల పినాకమును దాల్చుచు రమ్ము. నిజమరసితిమేని ఇటసరసారమే మహావృక్షము. కాలమే ఆయుధము. కాలరూపమైన ఆయాయుధమును సంసారవృక్షముననుంచి వైరాగ్యమనెడి చర్మమును ధరించువాడవై ప్రణవస్వరూపమైన పినాకధనుస్సును జేతఁ దాల్చుము. అనగాఁబ్రణవమునే నిత్యముచ్చరించుచునుండుము. మహాదేవ! నీవు సద్గురురూపమునవచ్చి, సంసారవృక్షమును ఛేదించి, తత్త్వోపదేశ మొసఁగి, భక్తులమగుమమ్ములను గృతార్థులజేయుము; అని భక్తులు ప్రార్థించిరి

*11. వ. ఋక్కు:-*

*విష్ణుసూరి:- "వికిరిదవిలోహితనమస్తేఅస్తుభగవః"*

పరమశివుడు పర్జన్యుడై విశేషముగా లోకములకు నీటిని ఒసంగు చున్నాడు. ఆతడు సూర్యస్వరూపుడగుటచే, ఎఱుపు లేక తెలుపుగల్గి ప్రకాశించుచుండెను. ఆతడు అదిత్యుడై వర్షముకురిపించుచున్నాడన్న విషయము "ఆదిత్యాజ్జాయతేవృష్టిః"అను స్మృతిచే దెలియుచున్నది. పర్జన్యాదిత్యరూపుడా! భగవంతుడా! పరమశివా! నీకునమస్కారమని భక్తులు ప్రార్థింతురు.

మహాశివుడు ఆదిత్యుడు. కాన జీవులకు ప్రాణముగానుండి, అక్కడే చంద్రరూపుడై కుండలినీశక్తితో గూడి, కంఠకూపమున అమృతమును వర్షించుచున్నాడను విషయము "కంఠకూపే క్షుత్పిపాసానివృత్తిః" అను యోగ సూత్రముచే దెలియుచున్నది. కంఠకూపమునుండి చంద్రరూపమున అమృతము వర్షించి, జీవుల ఆకలిదప్పికలను దొలగించుచున్నాడని పైసూత్రముయొక్క అర్థము. ఇట్లు జీవులకుపయోగపడుచున్న శివా! నీచేతులందు వేలకొలదిగానున్న ఆయుధములను మాశత్రువులపై జిమ్ముము; వానిని సంహరింపుము; అని కోరిరి.

12. వ. ఋక్కు:-

విష్ణుసూరి:- "సహస్రాణి సహస్రధా బాహువో స్తవ హేతయః"

ఓ భగవంతుడా! నీబాహువులు విధినిషేధరూపములు. వానికి జెందిన ఆజ్ఞలే నీహేతులు = ఆయుధములు. అవి వేలకొలదిగా గలవు. ఆయాయుధముల ముఖములను మాపట్ల వర్తింపనీయకుము. వానిని నిర్మించినకర్తవు నీవే కదా! "అస్య మహతో భూతస్య నిశ్వసితమేతత్, యదృగ్వేదో యజుర్వేదః" అను శ్రుతివలన, నీవే మహాభూతమవు. నీనిట్టూర్పులే ఋగ్వేదయజుర్వేదములు. వానినుండేకదా! ఈవిధినిషేధములు వెలసినవి. కావున నీవు భక్తులకు తత్త్వము నుపదేశించి, వారిని విధినిషేధాతీతులుగాం జేయుము.

-: దశమానువాకము సమాప్తము :-

-: ఏకాదశానువాకము :-

ప్రథమ ఋక్కు:-

విష్ణుసూరి:- "సహస్రాణి సహస్రశో యే రుద్రాః"

సర్వాన్తర్యామియైన పరమేశ్వరుడు స్తోత్రముచేసినచో గానవచ్చునని 10 వ. అనువాకమునఁ జెప్పఁబడెను పిమ్మట ఈ 11. వ. అనువాకమున ప్రత్యేకముగా ఈమహాదేవునకు సర్వాధిపత్యము సంపూర్ణముగాఁగలదని చెప్పఁబడును. దానినే ఈమంత్రములందు విశదపఱచుచున్నాడు.

ప్రథమ ఋక్కు:- "సహస్రాణి సహస్రశః"

ఈసృష్టిలో భూమిమీదను, అంతరిక్షమునందును, పాతాళమునందును, స్వర్గమునందుననుగల విశేషజీవులన్నియును రుద్రులే; సర్వాధిపతులే; సర్వశక్తులుగలవారే; అని చెప్పఁబడుచున్నది.

అయ్యా! జీవులు సర్వశక్తిమంతులుకారుకదా! మీదమీరు చెప్పిన ఈవిషయమువిట్లుయుక్తమగును. పరమేశ్వరానుగ్రహముచేఁగాని తపోబలము వలనగాని కొందఱేసర్వశక్తిమంతులగుట, లోకానుభవమునఁగలదు. అందఱును అన్నిశక్తులను గల్గియుండరుకదా! అందురేని సత్యమే. లింగశరీరము ఉపాధిగాగల జీవులందును సర్వశక్తులుకలవే అవి మిక్కిలి అజ్ఞానావృతులగుటచే గానరానట్లు భాసిల్లుచున్నవి. పరమేశ్వరుని ప్రసాదమువలన జ్ఞానమొందిరేని జ్ఞానులైన ఆజీవులలో సర్వశక్తులు కల్గియుండుట అవిర్భవించుచున్నది. ఆలోచింపగా సర్వజీవులందును సర్వవిద్యలును సర్వశక్తులునుగలవు. యథార్థమే. అజీవులందుగల అజ్ఞానముతొలఁగినచో అదియే విద్యగా ప్రకాశించును. లోకమునన్నైయాయికుకు అనగా తర్కశాస్త్రముతెలిసినవానికి, వ్యాకరణశాస్త్రజ్ఞానముండదు. అటులనే వ్యాకరణశాస్త్రము తెలిసినవానికి తర్కశాస్త్రజ్ఞానముండదు. నిజమే. అందువలననే సర్వులును సర్వజ్ఞులు (సర్వమెఱిగినవారు) కారు; అను పెద్దలమాటయును బొసగుచున్నది. అటులనే శక్తిప్రతిబంధము అనగా జ్ఞానమునకు అడ్డుగానున్న అజ్ఞానము నివృత్తమైనచో అదియే జ్ఞానముగా అవిర్భవించును. అందువలననే మహానుభావులయొక్క ప్రభావమువలన అనేకులకు అనేకములైన అంధబధిరాదులు తొలఁగిపోయి, దృష్టి, వినికిడి,

మున్నగుశక్తులు లభించుచున్నవి; అని చెప్పెడి పురాణేతిహాసాదులవచనము యథార్థముగా స్మరింపబడుచున్నది. "నిమిత్తాపాయేనైమిత్తికస్యాపాయః" అను న్యాయమువలన అంధత్వము (గ్రుడ్డితనము) బధిరత్వము (చెముడు) మున్నగునవి ప్రాప్తించుటకు గారణమైన దుష్కృతనకు(గలజ్ఞానముచేఁ దొలగినతోడనే, నైమిత్తికములైన అనగా దుష్కర్మఫలములైన అంధత్వబధిరత్వాదులు తొలగిపోవును అందువలన ఏయేజీవుడు, ఏయేకోరిక నుద్దేశించి, చిరకాలము మనస్సున జింతించునో, ఆకోరికపొందుటకుఁ బ్రతిబంధకమైన దుష్కర్మబలముతక్కువైనచో ఆ కోరి క ను అల్పకాలముననేపొందును. పరికింపగాఁ బ్రతిబంధకమైనకర్మ నశించుటకు గారణము జ్ఞానమేయని తెలియుచున్నది.

"తథాన్తర్యామ్యయంయత్రయథావాసనయాయథా।
విక్రియేత, తథావశ్యంభవత్యేవననంశయః॥"

అను పంచదశసూక్తిలో ఈవిషయము చెప్పఁబడెను. ఎట్లు? వాసనయనగా బూర్వజన్మలోని కర్మవాసన. అది అంతర్యామిగానుండును. అట్టి కర్మవాసన జ్ఞానముచే నశింపగానే మనోభీష్టము తప్పక జరుగును. సంశయములేదు; అని చెప్పఁబడెను. కర్మవాసన నశించుటకుఁ బరమాత్మను, మనసాచింతించుట యనెడి తపస్సెసాధనము "మనసశ్చేంద్రియాణాంచ ఐకాగ్ర్యంపరమంతపః" అను సూక్తిలో మనస్సుతో ఇంద్రియములను జోడించి ఏకాగ్రతతోనుండుటయే తపస్సు; అని చెప్పబడెను. పైనఁజెప్పిన ప్రతిబంధము జీవుని ఉపాధిలోనున్నట్లు, ఈశ్వరుని ఉపాధియందును గలదు. ఈశ్వరోపాధిలో సైతము ప్రతిబంధముండుటచేతనే, అతివృష్టి; అనావృష్టి మున్నగు ఈతిబాధలుకల్గుచున్నవి; అని తెలిసికొనవలసియున్నది ఈచర్చను ఇట్లుంచి, ప్రకృతమును అనుసరింతముగాక. పైమంత్రవిషయమేమన? అసంఖ్యాకముగా భూమినధిష్ఠించియున్నవస్తువులన్నియును రుద్రాంశకల్గియుండుటచే రుద్రులేయగుచున్నవి. రుద్రాంశకలవారు కర్మఫలానుకూలముగా

హింసింతురు కాన వారిధనుస్సులను జీవులున్నచోటునకు గొన్నివేలయోజనన్ని ములుగలదేశమునయుంచవలెను. అధనుస్సులను భయములేకుండుటకుగాను వింటిత్రాడులేనివిగాజేసి యుంచవలెను. జీవులలో వాసనగాయున్నక్రౌర్యమును నశింపజేసి, వానికి సద్వాసన కల్గియున్నట్లుచేయుము; అని ప్రార్థించు చున్నాము. ఇదియే ఇందలి ప్రధానవిషయము,

2. వ. ఋక్కు:-

విష్ణుసూరి:- "అస్మిన్ మహత్యర్ణవే౽న్తరిక్షే భవా అధి"

మహాదేవుడు బ్రహ్మాండమునందు జీవరూపమునగలడు అతడు కర్మ ఫలానుభవమునకు సముద్రమువంటి సంసారమున అనేకజన్మలనందు చున్నాడు అతడే అంతరిక్షమునందు పక్షిరూపమునగలడు. అవన్నియును భవములే శివరూపములే; అని ఇందు జెప్పబడెను.

3. వ. ఋక్కు:-

విష్ణుసూరి:- "నీలగ్రీవాశ్శితికంఠాశ్శర్వా అధః క్షమాచరాః"

మహాసముద్రమునందును అంతరిక్షమునందునుగల జీవులు, (పక్షులు మున్నగునవెల్ల) నీలగ్రీవములు అనగా తమోమయములును,జ్ఞానహీనములునై యున్నవి. ప్రసిద్ధ శివరూపములును, పాతాళచరములునై హింసాత్మకము లుగానున్నవి. అవి మాకు దూరములుగానుండుగాక.

4 వ. ఋక్కు:-

విష్ణుసూరి:- "నీలగ్రీవాశ్శితికంఠా దివగ్ం రుద్రా ఉపశ్రితాః"

తమోగుణస్వరూపులును ప్రసిద్ధ శివస్వరూపులునగు జీవులలో మహా దేవుడు ప్రవేశించెను. కాన జీవులందఱును రుద్రులే, "తత్సృష్ట్వా తదేవాను ప్రావిశత్" అను శ్రుతిలో మహాదేవుడే స్రష్టయై, సృష్టిగావించి, అందుతాను ప్రవేశించినట్లు చెప్పబడెను. "సయశ్చాయంపురుషే, యశ్చాసావాదిత్యే, సఏకః" అను శ్రుతివలన ఆదిత్యునిలోగల అనిర్వాచ్యుడైన పరమాత్మయే, జీవులలోనున్నట్లు తెలియుచున్నది.

"తత్త్వమసి" తత్పదవాచ్యుడైన పరమాత్మవు నీవే; అనీవే త్వంపదార్థ మైన జీవుడవగుచున్నావు; అని పై శ్రుతివలన తెలియుచున్నది ఈ శ్రుతులను పరిశీలించినచో జీవునకు ఈశ్వరునకును భేదములేదని తెలియుచున్నది. "సర్వం ఖల్విదం బ్రహ్మ, నేహనానాస్తికించన" అను శ్రుతిలో కానవచ్చు సర్వమును బ్రహ్మపదార్థమే; కాని నానాశబ్దముచే చెప్పబడు బ్రహ్మేతర మేదియును ఇచటలేదని చెప్పబడెను పై శ్రుతులను పరిశీలించుటచే జడముగా గోచరించు ఈ బ్రహ్మాండమంతయును బ్రహ్మకంటె అతిరిక్తము (భిన్నము) కాదని తెలియుచున్నది బ్రహ్మాండము చేతనాచేతన వస్తుసంపూర్ణము. కాన చేతనులైన జీవులు బ్రహ్మరూపులే; అని తెలియుచున్నది.

౫ వ. ఋక్కు:-

విష్ణుసూరి:- "యేవృక్షేషుసస్పింజరానీలగ్రీవా విలోహితాః"

హింసాత్మకములైన చేతనాచేతనములన్నియును శివశక్తికలవే సంచిత ప్రారబ్ధకర్మఫలములను అనుభవింపజేయుటకే జీవులను శిక్షింపదలచి, మహాశివుడు బ్రహ్మరాక్షసాదులందును ప్రవేశించినాడు అతడు వృక్షము లందు బ్రహ్మరాక్షసాదిరూపమున గలడు. ఆబ్రహ్మరాక్షసాదులు పింజర రూపులై తృణాదులందు పిశాచరూపమున నున్నారు. కావున వృక్షములు రుద్రులాయెను. అప్పరమేశ్వరుడే, మయూరాదినానాపక్షి రూపమును దాల్చినవాడై కలడు. కావుననే, మయూరాదిపక్షులు నీలగ్రీవములాయెను. అవియే శివాంశగల భూతవిశేషములు. "ఇక్షాదులూక అపతత్ హిరణ్యాక్షో అయోముఖః రక్షసాందూతఅగతః" అను శ్రుతిలో పేర్కొనిన ఉలూకము (గుడ్లగూబ) శివశక్తి కలది; అని తెలియుచున్నది. గుడ్లగూబహిరణ్యాక్షము. అనగా బంగారురంగుతో నిండినకన్నులు కలది. దాని ముఖము ఇనుముతో జేయబడినది; అనగా అంతగట్టిగానుండునన్నమాట. అది రాక్షసులకుదూత. అందుచే రాత్రులందు సంచరించుచు పక్షులను హింసించుటకై ఇట్లువచ్చిపడెను అని శ్రుత్యర్థము. గుడ్లగూబ, గ్రద్ధ, రాబందుమున్నగు పక్షులు శివశక్తిగల రాక్షసస్వరూపములు. వానిలో భూతములు ఆవేశించియుండును ఇవి ఇంద్ర

పైని ఎప్పటనైనను వ్రాలినచో అరిష్టమువాటిల్లును. ఆబాధతొలగుటకై "దేవింవాచమజనయంతదేవాః" అను దైవీవాక్కుగలమంత్రమును బఠింతురు ఉల్కాక పిశాచములు శ్మశానాదిస్థానములందుండును అవి లోహితములు. శివరూపములు. వైనానివలన బాధవాటిల్లకుండుటకై రుద్రపారాయణ చేయవలెను.

6. వ ఋక్కు:-

విష్ణుసూరి:- "యేభూతానామధిపతయోవిశిఖాసఃకపర్దినః"

భూతప్రేతపిశాచభేతాళభైరవాది గణములు భూతగణములు. వాని ప్రభువులు రుద్రాంశకల్గియుండుటచే రుద్రులే. వారిలోగొందఱు శిఖారహితులు కొందఱు జటాజూటముకలవారు అట్టివారు ప్రజలను హింసింపకుందురుగాక.

7. వ. ఋక్కు:-

విష్ణుసూరి:- "యేఅన్నేషువివిధ్యన్తిపాత్రేషుపిబతోజనాన్"

అన్నములను పానీయములను పప్పులను భక్షించు జీవులను అయ్యన్నాదులందుండి మహాదేవుడు మరణమును జేకూర్చును. అందుచే అతనిని రక్షింపుమని ప్రార్థింతురు.

8. వ. ఋక్కు:-

విష్ణుసూరి:- "యేపథాంపథిరక్షయ ఐలబృదాయవ్యుధః"

పథిరక్షయః అనగా దొంగలు మున్నగువారుత్రోవపోవు బాటసారులను జంపుదురు. నేలమీదనున్న కన్నమును ఐలము అందురు. దానిలోనుండి అడ్డగించి, సంహరించువారు ఐలబృధులు. అంతరిక్షమునసుండి, అందు సంచరించు పక్షులు మున్నగువానిని సంహరించువారు యవ్యుధులు. ఇందలి యకారము అంతరిక్షమును దెల్పును. మహాదేవ! పథిరక్షులు, ఐలబృధులు, యవ్యుధులు అనెడివారినుండి పర్వులను రక్షింపుము. అందరికిని శాంతిని జేకూర్పుము. అన్నము నొసంగి అందఱిని గాపాడుము. శత్రువులతో యుద్ధము చేయువారిని గాపాడుము అని ప్రార్థించిరి.

9. వ. యజుస్సు:-

విష్ణుసూరి:- "యేతీర్థాని ప్రచరన్తి సృకావంతో నిషంగిణః"

సృకము అనగా సంసారవృక్షము. దానిని ఛేదించు శస్త్రము వైరాగ్యము. శుద్ధసత్త్వమనెడి ఉపాధియే జ్ఞానరూపశరమును దాల్చి అమ్ములపొది పైన బేర్కొనిన శస్త్రమును అమ్ములపొదినిదాల్చినరుద్రులు జ్ఞానవైరాగ్య సంపన్నులై సాధురూపులై పరోపకారమొనర్చుటకు తీర్థములందు సంచరించుచు అట్టి రుద్రులకు నమస్కారము.

10. వ. యజుస్సు:-

విష్ణుసూరి:- "యవీతావంతశ్చభూయాగ్ంసశ్చదిశో రుద్రావితస్థిరే"

సృష్టికాలము మొదలు వేదప్రామాణ్యముచే రుద్రాంశకల వశిష్ఠవామదేవభృగ్వాదులు ఎందఱుకలరో లెక్కింపజాలము అనుహానుభావులు ఇటు పైని ఎందఱుందురో ఊహింపజాలము. వారందఱును బ్రహ్మవేత్తలును రుద్రులనగు జీవులే వారుదిక్కులు ఉపదిక్కులు మున్నగుచోట్ల అంతటను గలరు. వారికి నమస్కారము.

11. వ. యజుస్సు:-

విష్ణుసూరి:- "నమోరుద్రేభ్యో యేపృథివ్యాం, యేఽన్తరిక్షే యేదివి ——— తంవోజంభేదధామి.

ఈమంత్రమున పరమేశ్వరుడు విశ్వతైజసప్రాజ్ఞరూపుడుగా భావింపబడియు, వ్యష్టి సమష్టిరూపుడుగాఁ దలంచబడియు నమస్కరింపబడుచున్నాడు.

విరాట్, హిరణ్యగర్భ, అవ్యాకృతరూపుడైన పరమాత్మయే పరుసగా విశ్వతైజసప్రాజ్ఞరూపములనొందియున్నాడు. అతడే బ్రహ్మ విష్ణుమహేశ్వరరూపములను దాల్చియున్నాడు వారిలో విరాట్ స్వరూపుడును, విశ్వుడునగు

పరమాత్మ పృధివీభూతమునకు జెందిన శరీరమున అభిమానముగలవాడగు టచే పృధివియందున్నాడు హిరణ్యగర్భుడను తైజసుడనగు అతడు పార్థివ శరీరాభిమానశూన్యుడగుటచే అంతరిక్షమునందేఉన్నాడు. "బహిష్కులాయాదమృతశ్చరిత్వా" అను శ్రుతిలో కులాయమునుండి పృధివీరూపమైన గూటినుండి, బహిర్గతుడై అమృతుడై అంతరిక్షమున తైజసపురుషుడున్నాడని చెప్పబడెను. ఈశ్వరుడను ప్రాజ్ఞుడనగునాతడు అవ్యాకృతనామకుడు పృధివ్యంతరిక్షరహితుడగుటవలన దివియందేఉన్నాడు. ఈవిషయము యోగులకు ప్రత్యక్షము. యోగరత్నావళి యనుగ్రంధమున ఇట్లే చెప్పబడెను. చూడుడు.

1. శ్లో॥ అనాదిసిద్ధమజ్ఞానంప్రాజ్ఞమావృత్యతిష్ఠతి।
ఏతత్ప్రాజ్ఞస్య(పార్థత్వం) ప్రాధ్వత్వం స్వరూపాజ్ఞానయోగతః॥"

తాత్పర్యము:- ప్రకృతిపురుషునివలె అనాది దానివలన గల్గినది అజ్ఞానము ఆయజ్ఞానము ప్రాజ్ఞుని ఆవరించియున్నది. స్వరూపమైన అజ్ఞానముయొక్క సంబంధముచే ప్రాజ్ఞుడైన పురుషునకు పృధివీ సంబంధము ఏర్పడినది.

2 శ్లో॥ బహుజన్మాంతరాభ్యాసాత్ ఈశ్వరానుగ్రహాదపి।
యదావిమర్శజావిద్యానమ్యుదేతి విశుద్ధిపి॥

తాత్పర్యము:. బహుజన్మలలో జేసిన అభ్యాసమువలనను ఈశ్వరానుగ్రహము వలనను ప్రకృతి పురుషవిమర్శించుశక్తియేర్పడును. అట్టి విమర్శచే జ్ఞానము కల్గును. అపుడు విశ్వపురుషుడు విశుద్ధజ్ఞానుడైతరించును.

3. శ్లో॥ "తిరస్కృత్యక్షణాత్స్వస్యాऽऽవరకంతిమిరంపృథు।
విశుద్ధసత్త్వరూపేణ ప్రత్యగాత్మనితిష్ఠతి॥"

తాత్పర్యము:- స్వశక్తిముచేదెలియు పరమాత్మనుక్షణములో దిరస్కరించి, ఆవరించి, దృఢమైన తిమిరము అనగా అంధకారమువంటి అజ్ఞానముకలదు. అపుడు అప్పరమాత్మ, విశుద్ధమైన సత్త్వరూపముతో ప్రత్యగాత్మయైన జీవుని యందుండును

4. శ్లో॥ ప్రాజ్ఞసంజ్ఞాంవిహాయాసౌ౽ఖతేప్రత్యగాత్మతాం।
అథతస్యామవస్థాయాంనదేహోనజగత్క్వచిత్॥"

తాత్పర్యము:- అసౌ = ఈపరమాత్మప్రాజ్ఞుడను సంజ్ఞనువిడిచి, జీవత్వమును బొందుచున్నాడు. పిమ్మట ఆయవస్థలో దేహము ఁడదు. జగత్తుకూడ ఉండదు.

5. శ్లో॥ భావతేనచసన్వప్నో, నమనస్తదుపాధికం॥
కేవలానందసందోహః పరమాత్మైవదృశ్యతే॥"

తాత్పర్యము:- పైనజెప్పిన అవస్థలో అస్వప్నముభాసించదు మాయ ఉపాధిగాగల మనస్సుకూడ ఉండదు. కేవలము ఆనందసందోహముగల పరమాత్మయే చూడఁబడుచుండును.

6. శ్లో॥ సంప్రజ్ఞాతసమాధౌతు, నానైశ్వర్యప్రదర్శనాత్।
తమేవస్వర్గమిత్యాహుః తద్జ్ఞాఆరుణికాఃశ్రుతౌ॥"

తాత్పర్యము:- సంప్రజ్ఞాతసమాధిలో నానావిధమైన ఐశ్వర్యము కానవచ్చుట వలన, ఆపరమాత్మనెఱిగిన ఆరుణికులు అనుమహర్షులు దానినే స్వర్గమని చెప్పిరి. అదివినికిడిలోగలదు పరమాత్మ పృథివిలో విశ్వరూపుడుగాగలడని మొదటిరెండు శ్లోకములందును జెప్పబడెను అతడు తైజసరూపుడై అంతరిక్షముననున్నట్లు, 3, 4; శ్లోకములందుఁజెప్పబడెను ఆతడే ఈశ్వరరూపుడై దివియందున్నట్లు 5, 6, శ్లోకములందు జెప్పబడెను. జైమినిమహర్షియు సంప్రజ్ఞాతసమాధిలో బరమైశ్వర్యముఁగూర్చి, పైవిషయమునే ప్రదర్శించెను. "సో౽శ్నుతేసర్వాన్కామాన్సహ" అను శ్రుతియును "పరమాత్మమాయతో సహ సర్వకామములను బొందెనను విషయమునే అవిష్కరించెను. అటు పిమ్మట" "క్షుత్కలువై మనుష్యస్యభ్రాతృవ్యః" అను శ్రుతిమనుష్యునకు అకలి శత్రువైచంపుచున్నదనిచెప్పెను. అకలిరూపముతోనున్న శత్రువును సంహరించుటకు, అన్నమేబాణము. కావున అవిశ్వనామకజీవులు, అన్నేషువులైరి. తైజసపురుషులు దేహరక్షణకు హితమును బ్రాణవాయువును స్థాపించి, దేహమునుండి బైటకు దొలగుచున్నారు. కావున వారు వాతేషువులైరి. సుప్తిలో (నిద్రావస్థలో) బ్రాణవాయువు ఉచ్చైర్ధ్వనిచేయుటచే (గుఱ్ఱుపెట్టు

ఉంచే) దేహాపాయముగావించు సర్పాదులు దూరముగా జరుగెత్తుచున్నవి. ఈవిధముగానే వర్షము సోమకుండలినుండి స్రవించుచున్నది. అదియే అమృతస్రావము. అదియును ఆకలిదప్పికలను దొలగించుచు జరామృత్యువులను నశింపజేయుచున్నదని యోగశాస్త్రమున ప్రసిద్ధమైయున్నది. ఆవర్షమే ఇషుస్థానమునగల సాధనము. అట్టి వర్షము ఇషువుగాఁగల ప్రాజ్ఞులు వర్షేషువులు అగుచున్నారన్నదే పైమంత్రవిషయము తూర్పునకు చివరలుంచి పదివ్రేళ్ళను జోడించిచేసిన నమస్కారములు దశప్రాచులగును. ఇట్టి "దశదక్షిణాః, దశప్రతీచీః, దశోదీచీః దశోర్ధ్వాః" అను వానికిని అర్థముచెప్పుకోవలెను. ఇట్లు చెప్పుటచే జీవుడు యథార్థముగా ఏయేదిక్కునకు అభిముఖముగాఏగునో ఆజీవునియొక్క కరకర్ణాదులగు దశేంద్రియములును ఆయాదిక్కులకు అభిముఖములు అగును. అందుచే తూర్పున స్వర్గలోకము, దక్షిణమున యమలోకము నరకమును, పడమటను అసురలోకము, ఉత్తరమున, ఊర్ధ్వదిక్కునను బ్రహ్మలోకమును గలవని తెలిసికొనవలెను. అందువలన కర్మవశముచేగాని, జ్ఞానవశముచేగాని జీవుడు ఆయాలోకములకు ఏగునపుడు ఆదశేంద్రియములును జీవునితోసహా ఆయాలోకమునకేగునని తెలియుచున్నది. "నతస్య ప్రాణా ఉత్క్రామన్తి" అను శ్రుతిచే నమస్కారదశలో బ్రాహ్మణుల ప్రాణములు ఉత్క్రాంతినిబొందవు; అనగా బ్రహ్మైక్యమునుబొందవని తెలియును. అందుచే జీవుడు ఆయాలోకములందలి రుద్రులు అందఱిని నమస్కరింతురు. ఓ రుద్రులారా! అజ్ఞులమైనను, బ్రహ్మవేత్తలమైనమాకు మీరు సుఖమొనరింపుడు శత్రువులు రెండువిధములుగాగలరు: (1) మాచేద్వేషింపబడినవారు; (2) బుద్ధిపూర్వకముగామమ్ములను ద్వేషించువారు. ఆరెండువిధములైన శత్రువులను తెలియుంచిన మీవదనమున స్థాపించుచున్నాము రోగాదులు ఆయువునకు విఘాతముచేసి, యోగభ్రంశముచేయును; కాన అవి 1. వ. రకమునకు జెందినశత్రువులు. వానిని మేము ద్వేషింతుము. అట్టి వారుకొందఱు బాహ్యశత్రువులును ఉందురు కామ, క్రోధ లోభ, మోహ, మద, మాత్సర్యములు మమ్ములను ద్వేషించుచునే ఉండును. అవి రెండవరకమునకుజెందిన శత్రు

వులు. అవి మమ్ములను యోగమునుండి భ్రష్టులను జేయుచుండును. అందుచే వానిని ద్వేషింతుము. "ఆవృతంజ్ఞానమేతేనజ్ఞానినో నిత్యవైరిణా" అను గీతా సూక్తిలో కామాదిశత్రువులకు మూలము కామము; ఆదిజ్ఞానియొక్క జ్ఞానమును, ధూమము అగ్నినివలెను, మలినము అద్దమునువలెను, మాయయను మార, గర్భమునువలెను ఆవరించి కప్పివేయును. కావున అది (కామము) జ్ఞానికి నిత్యశత్రువు; అని చెప్పబడెను. పైరెండువిధములైన శత్రువులను మీయంభమునందు అనగా, తెలుపబడినవోరువలెనున్న జ్ఞానాగ్నిలో బడవైచుచున్నాము. "జ్ఞానాగ్నిస్సర్వకర్మాణిభస్మసాత్కురుతేఽర్జున" అను గీతాసూక్తిచే జ్ఞానమనెడి అగ్నిసర్వకర్మలను భస్మముచేయునని తెలియుచున్నది. అందుచే రుద్రులారా! మేము మాబాహ్యాన్తశ్శత్రువులనందరిని జ్ఞానాగ్నిలో ద్రోసివేయుదుము. మీరు వారిని భస్మముచేయుదురుగాకయని భక్తులు ప్రార్థించిరి. ఈవిష్ణుసూరికృతభాష్యార్థమును బక్కగా నాకలించినవారికి అజ్ఞానముతొలగును. జ్ఞానముకల్గును. సంసారకష్టములను వారుతొలగించుకొనగలరు జ్ఞానులైనకారణమును ఈశాక్తాద్వైతపరమగు రుద్రభాష్యార్థమును సులభముగాఁ దెలిసికొని జననమరణకారణమగుకర్మబంధమును దొలగించుకొనఁగలరు. అరిషడ్వర్గమును దొలగించుకొని నిర్మలమనస్కులై ఇడాపింగళారూపములును చంద్రసూర్యంశగల మనోబుద్ధులను వశమొనర్చుకొని, యోగనిష్ఠాతులై ముక్తుకాగలరని తెలియుచున్నది. కావున జ్ఞానికాఁదలచిన మానవుడు ఆంధ్రీకరింపఁబడిన ఈనమకచమకములందలి శాక్తాద్వైతమును బక్కగా గ్రహించి, శివకేశవులైన అగ్నావిష్ణువుల కరుణకు పాత్రుడై ముక్తుడగుననుట నిర్వివాదము

-: ఏకాదశానువాకము సమాప్తము :-


-: కౌండిన్య సగోత్రోద్భవుడును, లక్ష్మీకాంతాకామేశ్వరాఖ్యులైన పుణ్యదంపతులపుత్రుడును. తెలికిచెర్లో పన్వయసంజాతుడునగు రాజేశ్వరశర్మచే ఆంధ్రీకరింపబడిన విష్ణుసూరి విరచిత నమక భాష్యము సమాప్తము :-

..... )(.)( ...

## —: గ్రంథోద్ధారకులు :—




శ్రీ టి. రాధాకృష్ణన్
అరుణా స్ట్రక్చరల్స్
మద్రాసు.



శ్రీ తనికెళ్ళ రామశేషాద్రిగారు
చీఫ్ ఇంజనీర్ - షిప్‌యార్డు
విశాఖపట్టణం.

---





శ్రీ యస్. కరుప్పయ్యా, శ్రీమతి అన్‌బరసి కరుప్పయ్యా
ఎల్‌మెచ్ ఇండస్ట్రీస్ - మద్రాసు.

# తప్పొప్పుల పట్టిక

| తప్పు | ఒప్పు | పేజీ | పంక్తి |
|---|---|---|---|
| ఫలమన్నుతఇతి | ఫలమశ్నుతఇతి | 8 | 20 |
| ప్రోక్త | ప్రోక్త | 11 | 3 |
| పవేశించును | ప్రవేశించును | 12 | 20 |
| లోగాత్ | రోగాత్ | 12 | 20 |
| రాధేన | రోధేన | 13 | 4 |
| శుంఖుడు | శంఖుడు | 13 | 19 |
| ఆరంభవమున | ఆరంభమున | 24 | 6 |
| రుతి | రుతిం | 25 | 11 |
| సాపా | సాపాలు | 27 | 16 |
| ధాయేద్దేవం | ధ్యాయేద్దేవం | 32 | 4 |
| అన్నాత్ | అన్నాత్ | 35 | 11, 12 |
| అపామార్ద | అపామార్గ | 37 | 15 |
| యున్నగి | యున్నది | 43 | 12 |
| పర్షన్యోవర్షతి | పర్జన్యోవర్షతి | 43 | 14 |
| ఇఘం | అఘం | 48 | 16 |
| కార్యంతమున | కార్యాంతమున | 50 | 10 |
| కంఠికి | కందటికి | 51 | 23 |
| సమయముచే | సమయమున | 53 | 19 |
| గృహ్ణోతి | గృహ్ణాతి | 53 | 21 |
| దుర్గణములే | దుర్గుణులే | 55 | 19 |
| రక్షింత | రక్షింప | 56 | 6 |
| మార్వాలను | దూర్వాలను | 56 | 7 |
| మశ్రిత | మిశ్రిత | 56 | 9 |

| తప్పు | ఒప్పు | పేజీ | పంక్తి |
|---|---|---|---|
| మానాకి | మాసికి | 56 | 13 |
| విస్త్రరం | విస్తరం | 56 | 14 |
| హోమానన్తమన | హోమాంతమున | 57 | 2 |
| దైవ్య | దైవ్య | 58 | 4 |
| తరరుద్రులు | రుద్రులు | 59 | 2 |
| యద్రాత్యా | యద్రాత్ర్యా | 62 | 13 |
| సూర్యోజ్యోతిషి | సూర్యేజ్యోతిషి | 62 | 15 |
| తోక | లోక | 65 | 7 |
| నరించిన | నర్థించిన | 74 | 7 |
| భ్రదముగా | భద్రముగా | 75 | 4 |
| ధనస్సు | ధనుస్సు | 86 | 3 |
| గుద్ధుడు | గ్రుద్ధుడు | 86 | 9 |
| నిర్యకారుడు | నిత్యకారుడు | 97 | 14 |
| మాయెను | యూయెను | 103 | 12 |
| పూర్మకము | పూర్వకము | 104 | 12 |
| గథ | గద | 105 | 19 |
| ధవిమున | విధమున | 105 | 23 |
| ఉపయోగింపుము | ఉపసంహరింపుము | 108 | 13 |
| సాదనము | సాధనము | 115 | 13 |
| వర్ణమువై | వర్ణములై | 117 | 11 |
| ఒదలించుట | ఒదవించుట | 125 | 3 |
| శీర్ష్ణోద్రాశ | శీర్ష్ణోద్యా | 128 | 15 |
| కలవు | కలదు | 134 | 19 |
| శేష్ఠుడు | శ్రేష్ఠుడు | 135 | 5 |
| ఇవురికిని | ఇరువురికిని | 137 | 14 |
| కపర్ద్రీ | కపర్ద్రి | 157 | 17 |

| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| జటాజటా | జటాజూట | 157 | 19 |
| ఉత్కృష్ణుడు | ఉత్కృష్టుడు | 162 | 14 |
| విషువు | విష్ణువు | 165 | 21 |
| ప్రహోద | ప్రహ్లోద | 167 | 8 |
| పోతున | పోతన | 169 | 14 |
| గల్లు | గల్గు | 170 | 9 |
| యై | యైన | 184 | 1 |
| డిగ్దౌశ | డిగ్దేశ | 191 | 7 |
| ఃంచిన | గావించిన | 191 | 1 |
| జన | జన్య | 194 | 2 |
| కేశవులు | కేశములు | 195 | 20 |
| సుగుణ | సగుణ | 203 | 19 |
| ఙబ్బు | ఙఘ్ణ | 208 | 2, 7 |
| ప్రయాణము | ప్రమాణము | 211 | 14 |
| పఱుగులెతై | పఱుగులెత్తై | 218 | 7 |
| విషు | విష్ణు | 219 | 13 |
| సిధి | సిద్ధి | 232 | 10 |
| నశ్యడని | నశక్యుడని | 241 | 6 |
| ప్రషువు | ప్రభువు | 247 | 4 |
| ధాన్యము | ధ్యానము | 248 | 12 |
| మునల | మునుల | 260 | 23 |
| సూక్తిలలో | సూక్తులలో | 265 | 17 |
| స్థఃష్ణో | స్థఃష్టో | 270 | 17 |
| ఖామి | భూమి | 270 | 23 |
| పుట్టుట్ల | పుట్టుట | 274 | 9 |
| పరి | పత్తిరి | 286 | 15 |

| తప్పు | ఒప్పు | పేజీ | పంక్తి |
|---|---|---|---|
| ప్రమథులకు | ప్రమథులను | 287 | 8 |
| విహ్వములు | జిహ్వములు | 288 | 12 |
| ఉపాసింనువారు | ఉపాసించువారు | 288 | 15 |
| వరగును | వరకును | 289 | 7 |
| అనపదనిలో | అనగా(దనలో | 292 | 6 |
| దక్రవర్తి | చక్రవర్తి | 295 | 16 |
| వృక్షముదట | వృక్షముమొదట | 298 | 17 |
| సన్నారమునకు | సన్మార్గమునకు | 301 | 12 |
| ఢూమిని | భూమిని | 301 | 19 |
| పారసత్వ | సారస్వత | 302 | 9 |
| అవ్యాధినీ | అవ్యాధినీ | 303 | 17 |
| వానియము | వనియము | 304 | 7 |
| పద్ధ = గౌతా | పద్ధ = గతా | 310 | 15 |
| అయిను | అయినను | 311 | 4 |
| గజ్జి | గడ్డి | 312 | 5 |
| వదూలలో | వనాదులలో | 316 | 17 |
| వక | వకల | 317 | 24 |
| విడజేసి | విడదీసి | 321 | 12 |
| బ్రహ్మలను | బ్రహ్మలకును | 323 | 10 |
| భక్తులు | భక్తులను | 324 | 10 |
| వ్యాపింత | వ్యాపింప | 329 | 12 |
| అకారము | అకారముతో | 332 | 8 |
| నకారమున | నకారమునకు | 332 | 5 |
| మార్జించు | ధనమార్జించు | 339 | 6 |
| ఉవాంచు | ఉపాపించు | 346 | 5 |
| వ్యాకము | వాక్యము | 347 | 13 |

| తప్పు | ఒప్పు | పేజీ | పంక్తి |
|---|---|---|---|
| సప్తఋతు | సప్తవాయు | 348 | 15 |
| భూమ్యగ్నాదులచే | భూమ్యగ్న్యాదులచే | 351 | 22 |
| కాంతేయ | కౌంతేయ | 364 | 4 |
| అగమాది | అగామ్యాది | 366 | 4 |
| ప్రణముగా | ప్రణవముగా | 368 | 16 |
| దేవతామైన | దేవతాకమైన | 372 | 12 |
| కవర్దాంతో | కపర్దాంతో | 374 | 21 |
| కోమలం | కోమలః | 374 | 21 |
| యాశము | యంశము | 376 | 25 |
| బ్రహ్మ | బ్రాహ్మి | 381 | 16 |
| మహేశ్వరి | మాహేశ్వరి | 381 | 16 |
| వారాలి | వారాహి | 381 | 16 |
| కాపాడుదురు | కాపాడుకొందురు | 384 | 1 |
| వకాది | వక్త్రాది | 389 | 2 |
| అష్ఠై | అష్టై | 391 | 15 |
| నిరుణో | నిర్గుణో | 392 | 17 |
| మహాను | మహాన్ | 392 | 18 |
| విజయములు | విజయులు | 393 | 4 |
| రథిభోధ్యేరభ్య | రథిభ్యోఽరథేభ్యః | 394 | 13 |
| రథేపేభ్యః | రథేభ్యః | 397 | 1 |
| అఛేముడగు | అఛేయుడగు | 397 | 3 |
| వరశివుని | పరమశివుని | 397 | 4 |
| వేదాశస్త్రిషస్త్రింశస్ | వేదాశ్చత్రయస్త్రింశత్ | 397 | 11 |
| ధార్యాది | ధైర్యాది | 400 | 11 |
| అతడునేక | అతడనేక | 401 | 14 |

| తప్పు | ఒప్పు | పేజీ | పంక్తి |
|---|---|---|---|
| శిల్మి | శిల్పి | 403 | 10 |
| లహా | లోహా | 404 | 8 |
| పర్వములు | స్వరములు | 409 | 25 |
| శంభ | శంఖ | 418 | 11 |
| యుతహార్ధం | యుతంహారం | 419 | 2 |
| విష్ణుజరము | విష్ణుపరము | 421 | 17 |
| వాయనాయ | వామనాయ | 435 | 3 |
| అణుర్హత్ | అణుర్బృహత్ | 436 | 5 |
| వరీయాన్ | వర్షీయాన్ | 440 | 10 |
| అశవే | అశవే | 446, 18 | 447, 6 |
| అకావత్ | అకాశవత్ | 449 | 22 |
| ధాతువులను | పద్ధాతువులను | 450 | 3 |
| రూపాగ్ని | రూపాగ్నివి | 450 | 8 |
| శిశిశర్వరీ | శిశిర | 450 | 23 |
| పదారము | పదార్థములు | 451 | 3 |
| కలదు | కలది | 459 | 9 |
| పరసాయస్మి | పరసామస్మి | 453 | 14 |
| జ్యేషుడు | జ్యేష్ఠుడు | 453 | 7 |
| శ్రేషుడు | శ్రేష్ఠుడు | 458 | 7 |
| కనిషుడు | కనిష్ఠుడు | 459 | 3 |
| సావి | సావిత్రీ | 459 | 17 |
| అవజరజాయ | అవరజాయ | 460 | 3 |
| కాలాగ్నిది | కాలాగ్న్యాది | 460 | 9 |
| కశ్చిటీరుః | కశ్చిద్ధీరుః | 460 | 13 |
| నాకకుడు | నాయకుడు | 463 | 8 |
| అప్రగల్భుడు | అపగల్భుడు | 464 | 12 |

| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| బుధియాాయ | బుద్ధియాాయ | 467 | 1 |
| పోఖ్యాయ | సోఖ్యాయ | 468 | 2 |
| షేమాయ | షేమ్యాయ | 470 | 18 |
| గుపి | గుప్తి | 471 | 23 |
| మంతముచే | మంత్రముచే | 473 | 14 |
| సూర్యయాః | సూర్యయోః | 475 | 8 |
| ళయకాలము | ప్రళయకాలము | 477 | 18 |
| యీాశక్తి | ఈశక్తి | 478 | 6 |
| అశ్ధ | అశ్వత్థ | 479 | 11 |
| వాయగ్నుల | వాయ్వగ్నుల | 485 | 4 |
| అవబిందతే | అవభిందతే | 486 | 9 |
| విధాగు | విధాగ్నుల | 488 | 11 |
| యంత్ర | యంత్రములతో | 489 | 7 |
| సరూపుడునై | స్వరూపుడునై | 490 | 22 |
| బ్రహ్మాండము | బ్రహ్మాండము | 493 | 15 |
| బలరు | బలరూప | 499 | 19 |
| వృశించుట | స్పృశించుట | 501 | 12 |
| ఇషుధిమదేచ | ఇషుధిమతేచ | 505 | 7 |
| లోకనాక | లోకనాశక | 505 | 10 |
| శివునగు | శివునకు | 505 | 25 |
| విషువునకు | విష్ణువునకు | 507 | 12 |
| సోభన | శోభన | 508 | 12 |
| ప్రౌఢ | ప్రౌఢ | 510 | 4 |
| నిన్మగ్భావమున | నిమ్నభాగమున | 512 | 18 |
| కటియందు | కటమందు | 513 | 7 |
| సరరస్సు | సరస్సు | 517 | 5 |

| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| పంచాగులను | పంచాగ్నులను | 521 | 7 |
| ధనేశ్వరహ | ధనేశ్వరః | 524 | 13 |
| అవర్ష | అవర్ష్య | 524 | 13 |
| డంచ | పంచ | 526 | 3 |
| విశేషణ | విశేషేణ | 526 | 21 |
| తెలియుసున్నది | తెలియుచున్నది | 527 | 3 |
| ఈ్ద్రినామకుడు | ఈద్రియనామకుడు | 528 | 7 |
| అజ్వార్వ్యం | అజ్వార్వ్యక | 529 | 10 |
| వాష్తో | వ్యాష్తో | 531 | 5 |
| భూతది | భూతాది | 534 | 6 |
| మొదలించి | మొదవించి | 541 | 13 |
| వ్వవాపకుడు | సర్వవ్యాపకుడు | 544 | 8 |
| నమోస్తు యేన్తషే | నమోఽస్తు యేఽన్తరిక్షే | 544 | 14 |
| దివియడు | దివియందు | 544 | 16 |
| ఖండాంత | ఖండాంతర | 546 | 11 |
| దురే | దూరే | 546 | 15 |
| "నమోహస్త్రేచ" | | 548 | 1 |
| కశపో | కశ్యపో | 548 | 10 |
| అరుణా | అజిరా | 548 | 12 |
| హనీయచ | హనీయసేచ | 549 | 14 |
| వలను | వలనను | 554 | 19 |
| అసుఖ | సుఖ | 554 | 21 |
| మయడు | మయుడు | 555 | 24 |
| అష్టే | అష్టై | 556 | 5 |

| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| వజ్జ | వజ్జన | 559 | 14 |
| లబి | లబ్ధ | 566 | 5 |
| యున్నవి | యున్నది | 568 | 15 |
| నామడై | నామకుడై | 570 | 11 |
| శవము | శష్పము | 572 | 10 |
| సికతా | సికత్యా | 575 | 7 |
| విషువు | విష్ణువు | 576 | 2 |
| మహాత్మ్యము | మాహాత్మ్యము | 578 | 1 |
| బుయ్యెన | బొయ్యెన | 579 | 4 |
| వైశ్వనర | వైశ్వానర | 579 | 10 |
| దుషులను | దుష్టులను | 579 | 25 |
| క్షపణాయ | క్షయణాయ | 581 | 6 |
| నుతన | నూతన | 583 | 10 |
| దుమా | దుర్గమా | 592 | 4 |
| గిగుహా | గిరిగుహా | 592 | 4 |
| ధాన్యలక్ష్మిసమృద్ధిని | | 599 | 10 |
| టొగొట్ట | బోగొట్ట | 602 | 16 |
| స్వార్మాయచ | స్వార్మ్యాయచ | 604 | 1 |
| ధాన్యము | ధ్యానము | 613 | 20 |
| విశేములు | విశేషములు | 616 | 3 |
| వరహామై | వరాహామై | 617 | 5 |
| విక్షీణకేభ్యః | ప్రక్షీణకేభ్యః | 618 | 1 |
| విక్షీణ | ప్రక్షీణ | 618 | 5 |
| తమా | తనూ | 632 | 2 |
| నంది | నందిన | 634 | 4 |
| నమః | నః | 638 | 14 |

| తప్పు | ఒప్పు | పేజీ | పంక్తి |
|---|---|---|---|
| ధాన్యము | ధ్యానము | 639 | 1 |
| ఖరము | ఖలము | 640 | 9 |
| సర్వజ్ఞు | సర్వజ్ఞుడైనను | 643 | 10 |
| దుఃఖము | దుఃఖము | 643 | 9 |
| గడు | గలడు | 645 | 9 |
| రీరము | శరీరము | 645 | 11 |
| షాడశ | షోడశ | 647 | 12 |
| అట్లైనవో | అట్లైనచో | 648 | 13 |
| తృపిని | తృప్తిని | 651 | 18 |
| నేతితో 8 వేలో | | 652 | 9 |
| అచంవవలెను | అచరింవవలెను | 652 | 12 |
| ప్రత్యర్ధా | ప్రత్యార్ధ్రా | 652 | 12 |
| చేసిచో | చేసినచో | 652 | 17 |
| ఖోటియె | ఖోటియై | 652 | 28 |
| స్తుతి | స్తుహి | 653 | 9 |
| వైయాఘ్రుడు | వైయాఘ్రుడు | 654 | 11 |
| హృదయాభ్యన్తర | హృదయాభ్యన్తర | 654 | 19 |
| వటాశత్థాది | వటాశ్వత్థాది | 660 | 9 |
| చట్టున | చుట్టును | 661 | 1 |
| కృతిని | కృత్తిని | 661 | 7 |
| యెత్రని | యెఱ్ఱని | 662 | 10 |
| కవితా | కలికా | 663 | 1 |
| విరకిద | వికిరిద | 663 | 10 |
| ఖండిచు | ఖండించు | 663 | 21 |
| వితాహితుడు | వితోహితుడు | 665 | 3 |
| ధాయేత్ | ధ్యాయేత్ | 665 | 21 |

| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| వాసిక | దాసిక | 670 | 21 |
| బోధముగా | ప్రౌఢముగా | 672 | 10 |
| వ్యష్ఠ | వ్యష్టి | 679 | 24 |
| గోతిగా | గోపతిగా | 679 | 25 |
| లోవాసులు | లోకవాసులు | 684 | 20 |
| ఊర్ధ | ఊర్ధ్వ | 687 | 3 |
| వాక్యలు | వాక్కులు | 694 | 4 |
| నన్ను | నున్న | 695 | 23 |
| ద్వంద | ద్వంద్వ | 696 | 4 |
| పబోషసే | పజోషసే | 696 | 22 |
| రూపడైప | రూపుడైన | 698 | 4 |
| గాబాడుటచే | గాపాడుటచే | 698 | 9 |
| బంధిచు | బంధించు | 699 | 10 |
| ప్రవిక్తము | ప్రవిపిక్తము | 700 | 2 |
| వావ్నోతి | వాప్నోతి | 702 | 17 |
| వృతా | వృత్రా | 702 | 17 |
| యోగికి | యోగి | 702 | 19 |
| యాధోగమున | యాధోభాగమున | 705 | 4 |
| వొటి | వొకటి | 706 | 6 |
| మత్యపానమ్ | యత్యపానమ్ | 707 | 2 |
| జేకూరుదు | జేకూర్పుడు | 715 | 15 |
| ప్రాపోంసి | ప్రాప్తోంసి | 715 | 13 |
| వృద్ధి | వృద్ధిశ్చ | 724 | 4 |
| దేవాన్య | దేవాస్య | 726 | 2 |
| వ్మ్వతిచే | వ్మృతిచే | 726 | 11 16 |
| క్రీడ | క్రీడా | 727 | 17 |

| తప్పు | ఒప్పు | పేజీ | పంక్తి |
|---|---|---|---|
| మంత్రములదు | మంత్రములందు | 729 | 1 |
| అకగా | అనగా | 730 | 4 |
| ప్రత్య | ప్రత్య | 730 | 7 |
| బుద్ధియే | బుద్ధిచే | 734 | 8 |
| ముక్యాలము | ముక్కాలము | 735 | 21 |
| దాన | ధ్యాన | 738 | 4 |
| | ఏ. సూరి | 740 | 1 |
| హ్రీయతేఒర్ఘాత్ | హ్రీయతేఒర్థాత్ | 740 | 14 |
| మరణము | ప్రపణము | 742 | 11 |
| ధరగా | ధర్తగా | 743 | 12 |
| పూలను | పూజను | 745 | 4 |
| మానవుడను | మానవుడును | 746 | 21 |
| దవను | దనునుగా | 746 | 22 |
| అయెను | అమెను | 748 | 24 |
| వగ | మగ | 748 | 1 |
| చేరు | చేర | 749 | 17 |
| బిబ్బలు | బిబ్బులు | 751 | 9 |
| వారివలన | వానివలన | 753 | 6 |
| కుప | క్షప్త | 754 | 7 |
| వద్దేహా | మందేహా | 755 | 7 |
| దీపోత్యః | దీప్తోత్యః | 758 | 17 |
| ఓషధలు | ఓషధులు | 759 | 18 |
| బంద వుల | బంధువుల | 759 | 22 |
| బంధ | బందు | 760 | 2 |
| మత్యములు | మత్స్యములు | 762 | 14 |
| ధ్యాన | ధాన్య | 765 | 2 |

| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| సైహితుడు | స్నేహితుడు | 765 | 18 |
| పూర్ణము | పూర్ణముచేయుడు | 766 | 18 |
| వరించి | అవరించి | 769 | 14 |
| వరమె | వరమే | 770 | 20 |
| వృదిః | వృద్ధిః | 771 | 4 |
| హర్వే | హర్షే | 771 | 10 |
| త్రవువు | త్రపువు | 778 | 12 |
| సౌంధవ | సైంధవ | 778 | 18 |
| యున్నాడు | యున్నది | 787 | 16 |
| మగ్ని | మగ్నిం | 787 | 17 |
| నరీర | శరీర | 788 | 21 |
| లేశము | దేశము | 788 | 23 |
| వష్ఠవాన్ | పుష్పవాన్ | 789 | 17 |
| తెలియుచు | తెలయుచున్నది | 791 | 7 |
| ఇంద్రః | ఇంద్రః | 792 | 16 |
| ధాతు | ధాత | 796 | 14 |
| వస్వ్య | వస్వ | 799 | 7 |
| మేచేమే | యేచేమే | 799 | 8 |
| దని | దనియర్థము | 801 | 21 |
| స్వర్గము | స్వర్గము | 808 | 2 |
| సౌఖ | సౌఖ్య | 808 | 17 |
| ప్రాణోత్కాంతి | ప్రాణోత్క్రాంతి | 811 | 18 |
| నావంగుము | నాకొపంగుము | 811 | 19 |
| వాయవను | వాయువమను | | |
| వస్థానశ్చ | ప్రస్థానశ్చ | 813 | 3 |
| చెవ్పన | చెప్పిన | 814 | 16 |

| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| వైదేము | వైశ్వదేవము | 817 | 10 |
| వానికి | వారికి | 818 | 12 |
| మనుష | మనుష్య | 822 | 3 |
| దేవయును | దేవమును | 822 | 5 |
| సూకిలో | సూక్తిలో | 825 | 17 |
| శకి | శక్తి | 826 | 14 |
| కిరణ | కిరణముల | 826 | 14 |
| వ్రతము | వతము | 827 | 11 |
| సాశ్రములో | సాశ్రమములో | 828 | 6 |
| హాతమొనర్చి | హూతమొనర్చి | 828 | 17 |
| సానము | స్థానము | 830 | 21 |
| మధే | మధ్యే | 831 | 2 |
| గానుటకు | గొనుటకు | 832 | 14 |
| కల్గించిలచో | కల్గించినచో | 832 | 17 |
| యుక్తయులగు | యుక్తములగు | 838 | 2 |
| మార్గలతో | మార్గములలో | 838 | 11 |
| శాలొదులను | శాలాదులను | 840 | 16 |
| మందుచే | మందురు | 840 | 1 |
| శ్రదా | శ్రద్ధా | 841 | 3 |
| యజాంగ | యజ్ఞాంగ | 841 | 7 |
| విశ్వయార్థమన | విశ్వయార్థమున | 843 | 2 |
| అవల్భృథ | అవభృథ | 843 | 15 |
| భృత్ | భృత్ | 843 | 18 |
| అద్ది | అది | 844 | 7 |
| తృవుతే | తృప్తులై | 844 | 15 |
| పగా | త్వగా | 844 | 24 |

| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| ము గల | మునగల | 845 | 4 |
| వష్టి శేహా ద్రైన | వ్యష్టి దేహా ద్రైన | 846 | 2 |
| అధిష్ఠాదేను | అధిష్ఠానుదేను | 846 | 17 |
| శాశ్వ | శాశ్వత | 853 | 13 |
| అనులముగా | అనుకూలముగా | 853 | 14 |
| వేదాభ్యనము | వేదాఖ్యానము | 857 | 4 |
| యందురు | అందురు | 859 | 9 |
| అచారింప | ఆచరింప | 859 | 20 |
| యనియనియును | యనియును | 861 | 10 |
| పృథియు | పృథివియును | 865 | 2 |
| దేవా | దేవ | 865 | 7 |
| పగములజర్థము | పదములయర్థము | 869 | 3 |
| చతుర్వ్యజ్ఞేన | చతుర్యజ్ఞేన | 871 | 21 |
| త్రిసః | తిస్రః | 875 | 14 |
| విస్మృతి | విస్తృతి | 876 | 2 |
| పత్యాంశ | సత్యాంశ | 877 | 1 |
| మూడుగురు | ముగ్గురు | 879 | 24 |
| చున్నది | చున్నవి | 880 | 4 |
| సువ | సువశ్చ | 883 | 11 |
| పమర్థములు | పమర్థములు | 884 | 7 |
| అందు కేని | అందు రేని | 884 | 13 |
| పూర్వోక | పూర్వోక్త | 886 | 22 |
| మండలాంతరత | మండలాంతర్గతమగు | 887 | 13 |
| జేనను | జేర్చినను | 891 | 19 |
| బత్యగాత్మ | ప్రత్యగాత్మ | 892 | 6 |
| జుక్కని | జొక్కని | 893 | |

| తప్పు | ఒప్పు | పేజీ | పంక్తి |
|---|---|---|---|
| నెసర్గికత్వము | నైసర్గికత్వము | 893 | 6 |
| పురుషం | పురుషం | 893 | 20 |
| నిరసింకున్నచో | నిరసింపకున్నచో | 894 | 10 |
| మొదలినది | మొదవినది | 896 | 16 |
| హోమో | హోమే | 896 | 17 |
| కావచ్చు | కానవచ్చు | 896 | 17 |
| వ్యకులచే | వ్యక్తులచే | 897 | 4 |
| టోదగ్గ | పటోదగ్గ | 897 | 19 |
| మేక్తసూవచ | సూక్తమేవచ | 898 | 1 |
| దాకుద్భ్యః | ధావద్భ్యః | 900 | 11 |
| అదారోపమే | అధ్యారోపమే | 901 | 16 |
| విపక్షమును | విపక్షమున | 905 | 8 |
| జానము | జ్ఞానము | 905 | 18 |
| జగత్కర్వత్వాదికము | జగత్కర్తృత్వాదికము | 908 | 17 |
| హితుడైన | రహితుడైన | 911 | 4 |
| రూపముఅల | రూపములు | 911 | 14 |
| ఇపుడుది | ఇపుడిది | 911 | 19 |
| అవమష్టి | అనమష్టి | 912 | 3 |
| ప్రసిద్ధయే | ప్రసిద్ధయై | 912 | 20 |
| వచేతన | అచేతన | 913 | 2 |
| అందల | వందల | 913 | 5 |
| మగయాది | మృగయాది | 913 | 10 |
| పశీలకులు | పరిశీలకులు | 913 | 17 |
| నైఱిగిన | నెఱిగిన | 914 | 22 |
| జ్ఞానలను | జ్ఞానులను | 915 | 1 15 |
| అపదవాదము | అపవాదము | 918 | 14 |

T. T. D. GIFT BOOK



| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| అవిర్వాచ్యుడే | అనిర్వాచ్యుడే | 918 | 20 |
| కలదు | కలది | 919 | 3 |
| బుద్ధిలందును | బుద్ధులందును | 919 | 5 |
| జానము | జ్ఞానము | 919 | 23 |
| వ్యత్పు | వ్యష్టి | 919 | 26 |
| విరద్ధ | విరుద్ధ | 920 | 6 |
| బొవగుదు | బొసగదు | 920 | 11 |
| జ్ఞానయుందును | జ్ఞానముందును | 927 | 17 |
| బాతి | ఖాతి | 927 | 18 |
| బావ | ఖావ | 927 | 19 |
| విశుద్ధతత్త్వప్రధానము | విశుద్ధసత్త్వప్రధానము | 928 | 19 |
| త్రాముడు | తామ్రుడు | 930 | 14 |
| అచరించి | ఆవరించి | 930 | 19 |
| ముకి | ముక్తి | 931 | 16 |
| అఎద్యా | అవిద్యా | 932 | 8 |
| చైత్యనమునకు | చైతన్యమునకు | 933 | 4 |
| గర్భన | గర్భమున | 933 | 22 |
| దుర్భృత్యులు | భృత్యులు | 935 | 1 |
| గారూపమైన | గాలరూపమైన | 937 | 4 |
| జేనవుడు | జేసినపుడు | 940 | 6 |
| మైమూడు | పైమూడు | 943 | 2 |
| నాఖ్యాముపరి | నాభ్యాముపరి | 946 | 2 |
| మంత్రము | మతము | 947 | 19 |
| వంత్రి | మంత్రి | 948 | 4 |
| మాయామూర్తి | మాయమూర్తి | 951 | 3 |
| కోటలో | కోటిలో | 953 | 4 |

| తప్పు | ఒప్పు | పే. | పం. |
|---|---|---|---|
| భిన్నములై | భిన్నములై | 953 | 8 |
| క్షమున | పక్షమున | 954 | 3 |
| పూమే | పూర్వమే | 954 | 5 |
| మహన్ | మహత్ | 954 | 7 |
| ఒబ | ఒక | 955 | 23 |
| అతలికి | అతనికి | 959 | 11 |
| మానవులి | మానవుల | 959 | 20 |
| అమము | అనామము | 961 | 9 |
| ఉష్ణషన్ | ఉష్ణీషన్ | 962 | 4 |
| అవరించు | అపహరించు | 962 | 21 |
| పాయూవస్థలు | పాయూవస్థలు | 962 | 22 |
| గూచి | గూర్చి | 963 | 4 |
| దంచు | ధరించు | 964 | 6 |
| శేభమ్ | శేషమ్ | 965 | 3 |
| తిష్ఠనులు | తిష్ఠన్తులు | 956 | 7 |
| నియన్వ | నియన్తృ | 967 | 8 |
| నిశ్చయత్మికా | నిశ్చయాత్మికా | 967 | 21 |
| గృత్సలకు | గృత్సులకు | 968 | 4 |
| అచిత్య | అచింత్య | 969 | 14 |
| రూత్వము | రూపత్వము | 970 | 2 |
| నింవసించు | సంవసించు | 970 | 11 |
| వారు | వారుఅను | 970 | 16 |
| ఆష్టే | నష్టే | 971 | 9 |
| నన్నొక్కనిశే | నన్నొకక్కనిశే | 973 | 4 |
| గలదన్న | గలదన్నమాట | 973 | 22 |
| ష్ఠమ్ | నిష్ఠమ్ | 976 | 11 |

| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| దృష | దృష్ట | 976 | 23 |
| బ్రహ్మాద్యా | బ్రహ్మవిద్యా | 978 | 1 |
| అనులంభమే | అనుపలంభమే | 979 | 3 |
| కౌశల | కౌశలము | 984 | 4 |
| స్ఫుంచు | స్ఫురించు | 984 | 4 |
| జాగ్రత్వప్న | జాగ్రత్స్వప్న | 984 | 9 |
| ఖేము | భేదము | 985 | 3 |
| భూయ | భూత | 985 | 5 |
| వీపడును | వీర్పడును | 985 | 11 |
| వీలేదు | వీలులేదు | 985 | 11 |
| దావత్సు | ధావత్సు | 987 | 6 |
| బంధమ | బంధము | 988 | 4 |
| సుప్తుగు | సుప్తులగు | 988 | 13 |
| శ్యతి | పశ్యతి | 988 | 17 |
| పిశాబాదులు | పిశాచాదులు | 989 | 5 |
| గావించి | గాంచి | 989 | 14 |
| అనుభము | అనుభవము | 989 | 15 |
| భవ్య | భవిష్య | 989 | 20 |
| ఊశ్వరుడు | ఈశ్వరుడు | 991 | 10 |
| అధిష్ఠానత్వము | అధిష్ఠానత్వము | 992 | 10 |
| జీవుడను | జీవుడను | 992 | 8 |
| ప్రయకమై | ప్రయుక్తమై | 993 | 10 |
| పురుషనకంటె | పురుషునికంటె | 996 | 15 |
| జ్ఞాకి | జ్ఞానికి | 997 | 9 |
| జ్ఞాము | జ్ఞానము | 997 | 12 |
| తతదవచ్ఛేదకము | తత్తదవచ్ఛేదకము | 997 | 19 |

| తప్పు | ఒప్పు | పేజీ | పంక్తి |
|---|---|---|---|
| జేయులేదు | జేయలేదు | 997 | 21 |
| దృష్టానము | దృష్టాంతము | 998 | 21 |
| జానమాత్ర | జ్ఞానమాత్ర | 999 | 1 |
| జ్ఞాయము | జ్ఞేయము | 999 | 3 |
| అధ్యవమైనది | అధ్యస్తమైనది | 999 | 15 |
| దేహామానిగా | దేహాభిమానిగా | 1004 | 18 |
| ఔతప్రోతములుగా | ఓతప్రోతములుగా | 1005 | 14 |
| ఋద్గీరణే | ఉద్గీరణే | 1007 | 15 |
| జాలు | జాను | 1008 | 21 |
| అపాయో | అపాయో | 1089 | 1 |
| మాసాయ | మాస్థాయ | 1009 | 8 |
| భసోద్ధూళిత | భస్మోద్ధూళిత | 1010 | 10 |
| సంచంచు | సంచరించు | 1011 | 8 |
| ఖేనమత్థితే | ఖేనమథితే | 1011 | 12 |
| అదెట్ల | అదెట్లన | 1012 | 4 |
| స్థూశరీర | స్థూలశరీర | 1015 | 15 |
| నిమంత్రము | నిమంత్రణము | 1016 | 3 |
| ఊశబ్దముచే | ఊర్మిశబ్దముచే | 1016 | 10 |
| ప్రథామైన | ప్రధానమైన | 1018 | 1 |
| బాల్యాస్థా | బాల్యావస్థా | 1019 | 5 |
| ఉండుఅర్హుడు | ఉండునర్హుడు | 1021 | 6 |
| నమశూరాయ | నమశ్శూరాయ | 1022 | 5 |
| వికాహేతా | వికారహేతా | 1022 | 6 |
| గర్తమైనట్టియు | గర్తమైనట్టియు | 1023 | 19 |
| స్వరూ | స్వరూప | 1024 | 17 |
| దెనను | దైనను | 1024 | 21 |

| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| పిర్ణయించెరి | నిర్ణయించిరి | 1024 | 24 |
| 1025 పేజీనుండి 1082 పేజీవరకును సప్తమానువాకము | | | |
| సిషిద్ధాచణ | సిషిద్ధాచరణ | 1028 | 20 |
| సమాప్తము | సమాప్తములు | 1032 | 7 |
| పిద్యోపాధిను లై | పిద్యోపాధికులై | 1032 | 11 |
| శయమునసుండి | శయనమునసుండి | 1034 | 5 |
| జలమును | జలనమును | 1035 | 1 |
| రూపిణైన | రూపిణియైన | 1037 | 9 |
| స్వానందఘనక్తి | స్వానందంఘనక్తి | 1041 | 10 17 |
| సష్టిచైతన్యము | వ్యష్టిచైతన్యము | 1041 | 17 |
| రేఖకారములు | రేఖలకారములు | 1043 | 21 |
| సూక్తుచే | సూక్తులచే | 1044 | 18 |
| గలదు | గలదు | 1045 | 6 |
| కార్యకారణవాం | కార్యకారణతాం | 1046 | 13 |
| వ్యవహామున్నట్లు | వ్యవహారమున్నట్లు | 1046 | 16 |
| బిబోపాధి | బింబోపాధి | 1047 | 4 |
| అనుమానికము | అనుమానకము | 1047 | 15 |
| దైవీహేషా | దైవీహ్యేషా | 1058 | 8 |
| పిక్షీణములాయెను | పిక్షీణకములాయెను | 1058 | 14 |
| సంహాంచుటచే | సంహరించుటచే | 1058 | 20 |
| మనోవేగమునకు | మనోవాక్కులకు | 1060 | 11 |
| కావున | కాదుకావున | 1060 | 12 |
| 1. వ ఋక్కు:- | ద్రాపేఅంధసస్పతే | 1061 | 8 |
| మష్టకాం | ముష్టకాం | 1062 | 1 |
| సర్వాత్మమును | సర్వాత్మత్వమును | 1062 | 10 |
| మణానంతరము | మరణానంతరమున | 1063 | 25 |

... LIBRARY ... 7671

| తప్పు | ఒప్పు | పేజీ | పంక్తి |
|---|---|---|---|
| తానితే | తానితే | 1065 | 1 |
| జాయేవత్య | జాయేవవత్య | 1065 | 8 |
| వ్యగ్రారి | వ్యగ్రాది | 1066 | 23 |
| మనోమహాస్తముత | మానోమహాస్తముత | 1068 | 15 |
| ధాన్యము | ధ్యానము | 1969 | 20 |
| ప్రసిదుడైన | ప్రసిద్ధుడైన | 1070 | 5 |
| దానిని | దానికి | 1072 | 11 |
| పరమాత్మ | ఈపరమాత్మ | 1072 | 12 |
| దర్పినులై | దర్శినులై | 1072 | 15 |
| జానము | జ్ఞానము | 1073 | 6 |
| ఆదరమునందు | అధర్మమునందు | 1072 | 23 |
| జిన్మాత్మ | జిన్మాత్ర | 1074 | 6 |
| భవిచు | భవించు | 1074 | 16 |
| నించుటకు | నిర్మించుటకు | 1074 | 22 |
| వసి | వలసి | 1074 | 26 |
| స్తుతింబడు | స్తుతింపబడు | 1076 | 1 |
| లదని | కలదని | 1076 | 6 |
| ఖాగా | ఖాగే | 1077 | 5 |
| సరసారమే | సంసారమే | 1077 | 10 |
| మొన | మొనర్పి | 1077 | 15 |
| జేయుడు | జేయుము | 1078 | 17 |
| జానమునకు | జ్ఞానమునకు | 1079 | 22 |
| అంధబధిరాదులు | అంధత్వబధిరత్వాదులు | 1079 | 24 |
| రుద్కాంశ | రుద్రాంశ | 1080 | 25 |
| గల | దూరముగాఁగల | 1081 | 1 |
| వసుంపూర్ణము | వస్తుసంపూర్ణము | 1082 | 8 |

| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| చేతచేతన | చేతనాచేతన | 1082 | 13 |
| ఫలను | ఫలములను | 1082 | 16 |
| తృణాదూదు | తృణాదులందు | 1082 | 17 |
| పక్ష | పక్షుల | 1082 | 17 |
| హిసించుటకై | హింసించుటకై | 1082 | 24 |
| రాస్వరూపములు | రాక్షసస్వరూపములు | 1082 | 26 |
| వైవాని | పైవాని | 1083 | 4 |
| క్షయ | రక్షయ | 1083 | 18 |
| వ్యథః | వ్యధః | 1083 | 20 |
| శేమీద | శేలమీద | 1083 | 20 |
| తీర్థానిప్రవచన్తి | తీర్థానిప్రవచర్న్తి | 1084 | 2 |
| నంసార | సంసార | 1084 | 3 |
| లదు | లందు | 1084 | 6 |
| శ్చృత్వా | శ్చరిత్వా | 1085 | 4 |
| జానము | జ్ఞానము | 1085 | 12 |
| విమర్శజా | విమర్శజా | 1085 | 15 |
| విశుద్ధీపి | విశుద్ధధీః | 1085 | 15 |
| ముడదు | ముండదు | 1086 | 4 |
| ఐశ్యము | ఐశ్వర్యము | 1086 | 12 |
| శుత్కలు | శుక్తలు | 1086 | 21 |
| ఉచ్చైర్ధని | ఉచ్చైర్ధ్వని | 1086 | 26 |
| తూనకు | తూర్పునకు | 1087 | 6 |
| దశోర్ధాః | దశోర్ధ్వాః | 1087 | 8 |
| అర్ధ | అర్ధము | 1087 | 18 |
| భ్రష్టలు | భ్రష్టులు | 1083 | 1 |
| నసస్కలై | మనస్కలై | 1088 | 16 |

| తప్పు | ఒప్పు | పేజి | పంక్తి |
|---|---|---|---|
| ముక్తకాగల | ముక్తులుకాఁగల | 1088 | 18 |
| చెర్లోపన్వయ | చెర్లాన్వయ | 1088 | 23 |
| విషసూచకముగా | విషయసూచకముగా | 5 | |
| లేశ | లేశము | 10 | |
| మితాది | మిత్రాది | 15 | |
| వసువుల | వస్తువుల | 15 | |
| శౌందర్య | శౌండీర్య | 19 | |
| ఒహోప్తవేషు | బహూస్థలేషు | 21 | |

నివేదనలో

| తప్పు | ఒప్పు | పేజి |
|---|---|---|
| గ్రంథమును | గ్రంధములను | 4 |
| రావారి | రాజావారి | 7 |
| బారాయణపదారము | పారాయణపదార్థము | 9 |

| | | | | |
|---|---|---|---|---|
| 33 | పే | 158 | బఖశాయ | బఖశాయ |
| 37 | పే | 256 | వ్యకావిర్య్యః | వృకావిర్య్యః |
| 39 | పే | 1 శ్లో॥ | అబ్జకాత | అబ్జజాత |
| | | 2 శ్లో॥ | సూర్య | స్పూర్య |
| | | | బాక్ | ఖాక్ |
| 40 | పే | 9 శ్లో॥ | ప్రథిదో | ప్రథితో |
| | | | బాగస్య | భాగస్య |
| | | 19 శ్లో॥ | రబికా | రచిత |
| | | | రాజ్ఞయం | రాజ్ఞయా |

# శ్రీ రుద్రాభిషేక మాహాత్మ్య గ్రంథముద్రణ సహాయకనామావళి

## శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యగ్రంథోద్ధారకులు

| నెం. | పేరు | విరాళము |
|---|---|---|
| 1. | శ్రీ తిరుమలతిరుపతి దేవస్థానము<br>Shri Tirumala Tiripathi<br>Devasthanam | 1. వ. భాగమునకు<br>రూ. 5000<br>2. వ. భాగమునకు<br>రూ. 5000 |
| 2. | శ్రీ తణికెళ్ళ రామశేషాద్రిగారు<br>Chief Engineer Hindustan Shipyard<br>Visakhapatnam. | రూ. 1116 |
| 3. | శ్రీ టి. రాధాకృష్ణన్<br>Aruna Structrals 213- St. Mary's Road,<br>Madras 600 028 | ,, 1116 |
| 4. | శ్రీ యమ్. కె. రామచందాని<br>Managing Partner<br>Furnace & Foundry Equipment Co.,<br>Saki Vihar Road, Bombay-72 | ,, 1116 |
| 5. | శ్రీ బుక్కపట్నం తిరుమల<br>అనందరామాచార్యులు<br>Purchase Officer, Sriharikota<br>Nellore Dist. (A. P.) | ,, 1116 |
| 6 | ఎల్ మెచ్ ఇన్డస్ట్రీస్<br>C-44-Industrial Estate -Guindy<br>Madras-600032 | ,, 1001 |

## మహారాజపోషకులు విరాళము రూ. 516 11.

## అంతకు తక్కువగా ఇచ్చినవారు 12.

13.

1. శ్రీ జయలక్ష్మి పేపర్ ఏజన్సీస్
SHRI JAYALAKSHMI PAPER AGENCIES
Law College Road, Nellore. 14.

2. చిత్రం అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
M/s. CHITRAM & CO., (P) Ltd.,
Rayapuram. Madras-13 15.

3. డెల్టాన్ సేల్స్ లిమిటెడ్ 16.
M/s. DELTANSALES (P) Ltd., 17.
Mahadevapura, Bangalore-48

4. మాక్ మాట్స్ 18.
M/s. MACMATS
Ambattur, Madras-58

5. లక్ష్మిమెటల్ కార్పొరేషన్ 19
M/s. LAXMIMETAL CAPR.
46 C. P. Tank Road, Bombay-400004

6. జ్యోతి మెటల్ డిస్ట్రిబ్యూటర్స్
M/s. JYOTHI METAL DISTRIBUTARS
64 C. P. Tank Road, Bombay-400004

7. శ్రీ వి. రామకృష్ణారావుగారు, ఫేస్-II, 1083 1.
శ్రీహరికోట

8. పర్‌ఫెక్ట్ హార్డ్‌వేర్ మార్ట్
M/s. PERFECT HARDWARE MART 2.
II Mooker Nallamuthu St, Madras-1

9. కర్నాటక యాసిడ్స్ అండ్ కెమికల్స్
M/s. KARNATAKA ACIDS & CHEMICALS
Uothacamund

10. శ్రీ శ్రీరంగం వీరభద్రరావు, జిల్లా మేనేజర్.
ప్రవ్‌కార్పొరేషన్, శ్రీకాకుళము

శ్రీ జి గోవిందరాజులు, బస్ ప్రొప్రైటర్, శ్రీకాకుళము
M. S. బలరామ్ అండుకో కంపెనీ, వైజాగ్
చి. నారాయణశెట్టి, సత్యనారాయణ ఐరన్‌షాప్
శ్రీకాకుళము
శ్రీ నాగవరపు కామేశ్వరీ సూర్యనారాయణులు,
రిటైర్డ్ కోవరేటివ్ బేంకి సెక్రెటరీ తల్లిదండ్రుల స్మారకముగా
బరంపురము
శ్రీ జి. నిఖిలేశబాబు, వైజాగ్
శ్రీ పి ఎల్. రాజా, వైజాగ్
శ్రీ జి వి. డి మల్లికార్జునరావు, వైజాగ్
శ్రీ వి అలగిరిస్వామిచెట్టి కార్టింగ్ కంట్రాక్టర్స్
నెం 57, (ఓల్డ్ 79) సూర్యనారాయణచెట్టి స్ట్రీట్
రాయపురమ్. మద్రాస్-600013
అమ్‌జో ఇండస్ట్రీస్
AMJO INDUSTRIES
Structural & Mechenical Engineers
138, T. H. Road, Madras-600081

## *రాజపోషకులు విరాళము రూ. 116*

యూనివర్సల్ డ్రగ్‌హౌస్, 1. టౌన్ విజయవాడ
M/s UNIVERSAL DRUG HOUSE
1 Town, Vijayavada
శ్రీ కృష్ణా పెయింట్ ఇండస్ట్రీస్, యూనియన్ బ్యాంక్‌రోడ్
గుంటూరు-3
M/s. KRISHNA PAINT INDUSTRIES
Union Bank Road, Guntur-3
శ్రీ పద్మనాభా మెడికల్ స్టోర్స్, జిన్నాటవర్, గుంటూరు
M/s. PADMANABHA MEDICAL STORES.
Jinnatower, Guntur.

4. విక్రమ్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్, అడయార్, మద్రాసు-20

M/s. VIKRAMA ENG. CO. LITD.
Adayar, Madras-20

5. ప్రసూన్ ఇంజనీరింగ్ కంపెనీ, 56 డి. మిర్జాగాలిబ్ వీధి
కలకత్తా-16

M/s. PRASUN ENG. CO CALCUTTA

6. బర్డ్‌మన్ కెమింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 12కామెక్స్ వీధి
కలకత్తా-17

M/s. BIRDMAN CHEMING PRIVATE LTD.,
13 Camacs St, Calcutta-17

7. జె. హనుమయ్యశెట్టి అండ్ కంపెనీ
27 | 28 రాసప్పశెట్టివీధి, మద్రాసు 3

M/s. J. HANUMAIH CHETTY & CO.,
27/28 Rasappachetty St. Madras-3

8. శ్రీమతి మాడభూషి వసంతమ్మ, ఆర్. అగ్రహారమ్, గుంటూరు-3

Smt MADABHUSHI VASANTHAMMA
R. Agraharam, Guntur-3

| | | | | |
|---|---|---|---|---|
| 9. | శ్రీ | D. రాజారెడ్డి | ఫేస్-1 | శ్రీహరికోట |
| 10. | శ్రీ | పి. రామకృష్ణారావు (Engineer) | 2 | ,, |
| 11. | ,, | బి. వెంకటేశ్వర్లుగారు | ,, | ,, |
| 12. | ,, | బి. మద్దుకృష్ణ | ,, | ,, |
| 13. | ,, | వి. వెంకటసుబ్బయ్యగారు (Rtd. Teacher) | ,, | ,, |
| 14. | ,, | వై. సుబ్బారావుగారు (I. H. A.) | 1 | ,, |
| 15. | ,, | కె. గణపతిరావుగారు (Engineer) | 2 | ,, |
| 16. | ,, | కె. నరసింహంగారు (Rtd. Manager) | 2 | ,, |
| 17. | ,, | ఒ. చిరంజీవిగారు (Engineer) | 1 | ,, |
| 18. | ,, | పి. వి. రమణరావుగారు (Rtd. Teacher) | Q. Ch | ,, |
| 19. | ,, | పి. రాఘవయ్యగారు | 2 | |

20. ,, W. S. విశ్వనాథంగారు 2 ,,
(Head Purchase Officer)
21. ,, కె. సి. శాస్త్రిగారు (Accounts Officer) 2 ,,
22. ,, M. L. N. శర్మగారు (Stores Officer) 2 ,,
23. ,, ఒ. విశ్వనాథంశాస్త్రిగారు
సైంటిఫిక్ అసిస్టెంటు 'సి' Q. Ch ,,
24. ,, చిరంజీవి దుర్గా రఘు రామారావు
N. S Officer Varangal
25. ,, చి. అల్లంసెట్టి కృష్ణారావు
డిప్యూటీ ఎకౌంటెంటుజెనరల్, బాక్రానంగాల్
26. చి. తామ్వాడ భాస్కరరావు Asst Dicrector of N. C. C. Sykindrabad.
27. చి. మల్లారెడ్డి రంగారావు కోరమాండల్ వైజాగ్
(సీనియర్ టెక్నిషియన్)
28 RAVI CONSTRUCTIONS ,,
29. చి. D. N. మూర్తిగారు (A. S. W.) ,,
30. శ్రీ వి. లక్ష్మినారాయణరావు ,,
31. ,, డి. రామచంద్రరాజు ,,
32. ,, కుదుపూడి చిట్టిబ్బాయిగారు ,,
33. ,, బి. తాతారావుగారు ,,
34. ,, మగటపల్లి నరసింహమూర్తిగారి స్మారకంగా
వీరి కుమారుడు కామేశ్వరరావు Iron. Merchant Srikakulam
35. చిరంజీవి వేమూరి రామగోవిందశాస్త్రి
(సీనియర్ ప్లానింగ్ ఆఫీసర్) వైజాగ్
36. శ్రీ పుల్లెల సీతారామయ్యపంతులుగారు శ్రీకాకుళం
(ప్రసిద్ధన్యాయవాదులు)
37. శ్రీ న్యాయపతి బాలకృష్ణమూర్తి పంతులుగారు
ప్రసిద్ధన్యాయవాదులు ,,

38. చిరంజీవి ఎస్. ఎమ్. రత్నమ్ (ఇన్‌కమ్ టేక్స్ ప్రాక్టీషనర్) ,,
39. చి. బరాటం లక్ష్మణరావు B. A, B.Ed. Teacher ,,
40. శ్రీ మాటూరి రామారావుగారి స్మారకంగా
చి. M. రామకృష్ణారావు Vice Chairman ,,
41. చి. అంధవరపు వరాహనరసింహమ్ Chairman ,,
42. చి. వీరవిల్లి లక్ష్మణరావు మురళీటాకీస్ ,,
43. చి. నాగవరపు రామారావు (General L. I C. Inspector) ,,
44. శ్రీ M. A. రహూఫ్‌గారి స్మారకముగా చి. M. హసనుజ్జమ ,,
45. శ్రీ బరాటం నీలకంఠ స్వామిగారు (శశిగారు) ,,
46. చి. తెలికిచెర్ల సత్యకామేశ్వరరావు (Asst Engineer) ,,
47. చి. మాచెర్ల మహేశ్వరరావు ,,
48. L. I. C. Office union ,,
49. శ్రీ గంటి సత్యనారాయణమూర్తిగారు Income tax Officer ,,
50. చి. M. N. అప్పారావు ఆముదాలవలస
51. శ్రీ బాలాజీఏజెన్సీస్ అండ్ ఇండస్ట్రీస్ డిస్ట్రిబ్యూటర్సు నెల్లూరు
52. శ్రీ కొల్లి వెంకురెడ్డిగారు బాలాజీనగర్ నెల్లూరు

-: పోషకులు :-

*రూ. 116 కు తక్కువ*

1. శ్రీ P. S. ప్రకాశరావుగారు ఫేస్-2 శ్రీహరికోట
2. Sri R. B. Singh garu (Engineer) 2 ,,
3. ,, P. Soma garu ,, ,,
4. ,, B. L. N. Raju garu ,, ,, ,,
5. ,, S. Rajagopalarao garu ,, Q.Cn ,,
6. చి. డి. మురళీకృష్ణ ఫేస్-2 ,,
7. ,, డి. చంద్రమోహన్ ,, ,, ,,
8. శ్రీ ఎన్. చక్రరావుగారు Purchase Officer ,, ,,

| | | | | |
|---|---|---|---|---|
| 9. | ,, | పి. శేషగిరిరావు | ,, | ,, |
| 10. | ,, | కె. శ్రీనివాసులు | ,, | ,, |
| 11. | ,, | వి. సత్యనారాయణ | ,, | ,, |
| 12. | ,, | పి. నరసింహారావు | ,, | ,, |
| 13. | ,, | పి. సూర్యనారాయణగారు | 1 | ,, |
| 14. | ,, | ఇ. సత్యంగారు | 2 | ,, |
| 15. | ,, | కె. ఎస్. ఎస్. మూర్తి | ,, | ,, |
| 16. | చిరంజీవి | కవిరాయని కామేశ్వరరావు | | |
| | | (సివిల్ లెక్చరర్ ఇంజనీరింగ్ కాలేజీ | | వైజాగ్ |
| 17. | ,, | పి. శ్యామసుందరశాస్త్రి A.A.O; L.I.C. | | ,, |
| 18. | ,, | ఉప్పాడ సుధాకరరావు R.T.C. Manager | | ,, |
| 19. | శ్రీ | ఎమ్. వి. రమణగారు | | ,, |
| 20. | ,, | G. George | | ,, |
| 21. | ,, | G. Santhanakrishna | | ,, |
| 22. | ,, | B. Ramachandra Rao garu | | ,, |
| 23. | ,, | M. V. V. సత్యనారాయణరెడ్డిగారు | | ,, |
| 24. | ,, | కె. రామకృష్ణంరాజుగారు | | ,, |
| 25. | ,, | మిన్నల సుబ్బారావుగారు Rtd. D. C.T.O. | | ఎలమంచిలి |
| 26. | చిరంజీవి | M. M. M. పట్నాయిక్ ఇంజనీర్ (J.S.A.C.) | | బెంగుళూరు |
| 27. | ,, | తామ్మాడ రాజేశ్వరరావు | ఆంధ్రాబ్యాంక్ | వరంగల్ |
| 28. | ,, | నారంవెంకటరావు | సీనియర్ D.T.I. | చక్రధరపూరు |
| 29. | శ్రీ | దువ్వూరి సుభద్రమ్మగారు | | శ్రీకాకుళము |
| 30. | ,, | వాడపల్లి హనుమంతరావుగారు Rtd. Khadi Officer | | ,, |
| 31. | ,, | పట్నాల కృష్ణమూర్తిగారు | | ,, |
| 32. | ,, | తోలేటి రాధాకృష్ణ Manager (P.B.D.) State Bank | | ,, |
| 33. | ,, | సేనాపతి చలపతిరావు | వసంతవిహార్ | ,, |
| 34. | ,, | బర్గాటం సూర్యనారాయణగారు | | ,, |
| 35. | ,, | కందికుప్ప శ్రీరామమూర్తిగారు Radha Agency | | ,, |

36. ,, జి. ఎస్. జగదానందంగారు Advocate ,,

37. ,, మగటపల్లి సాంబమూర్తిగారు ,,

38. ,, కొల్లూరుసుబ్రహ్మణ్యం సోదరులు Advocotes ,,
(తల్లిదండ్రులస్మారకముగా)

39. ,, V. N. పంతులుగారు Advacate ,,

40. ,, పేర్ల గోవిందరావు Gold Shop ,,

41. ,, పి. సోమసుందరరావుగారు L. M. E; E. E; D. E.O. ,,

42. ,, టి. గోవిందరావు Bus Owner ,,

43. ,, P. L. N. శర్మగారు Advocate ,,

44. ,, వి. హనుమంతరావుగారు పాండ్రంగివీధి ,,

45. ,, కుమారం సత్యనారాయణమూర్తిగారు కిన్నెరవాడ ,,

46. ,, పంతుల సూర్యనారాయణగారు వైద్యులు ,,

47. ,, పుల్లెల లక్ష్మీనారాయణగారు హోటల్ ,,

48. ,, దేవరసెట్టి త్రినాధంగారు జి. జి. షాపు ,,

49. ,, డాక్టర్. సేనాపతి చిట్టిబాబు ,,

50. ,, సుంకరి రామారావుగారు ,,

51. ,, బలభద్రుని నానాజీగారు ,,

52. చిరంజీవి అంధవరపులక్ష్మణరావు(తల్లిగారిస్మారకముగా) ,,

53. చి. అంధవరపు నాగభూషణరావు (B.Sc;) గుజరాతీపేట ! ,,

54. ,, పొడుగు రామారావు State Bank ,,

55. ,, పుల్లెల మణినాగేశ్వరరావు డాక్టర్ ,,

56. ,, బరాటం గోవిందరావు పి. జి. కాలేజి ,,

57. ,, నక్కా విజయగోపాలరావు ,,

58. ,, సేనాపతి రాంబాబు గుజరాతీపేట ,,

59. ,, నెమలిపురి కె. రావు ,,

60. ,, మండా వెంకటసత్యనారాయణమూర్తి L.I.C. Officer ,,
(తండ్రిగారిస్మారకంగా)

61. చిరంజీవి ఏరమల్లి సూర్యప్రకాశరావు Advocate ,,

62. ,, బొడ్డాన జగన్నాధరావు (బాబూరావు) ,,

63. ,, పేర్ల వాసుదేవరావు Gold Merchent ,,

64. ,, బరాటం నాగభూషణరావు ,,

65. ,, బరాటం వైకుంఠరావు ,,

66. ,, రాజాపంతుల సుబ్బారావు ,,

67. ,, నల్లాన నరసింగరావు Canara Bank ,,

68. ,, గొర్తి లక్ష్మీనరసింహంశాస్త్రి
Field Officer State Bank ,,

69. ,, V. V. S. రామలింగేశ్వరరావు L. I. C. Officer ,,

70. ,, ఎస్. రామచంద్రరావు M. S; M. D; Sargon ,,

71. ,, కింతలి జనార్ధనరావు Charted Accountant ,,

72. ,, పి. సంజీవరావు Grd I Officer State Bank ,,

73. ,, మద్దుల వి. సత్యనారాయణమూర్తి L. I. C. Officer ,,

74. ,, కిల్లంసెట్టి గురునాధరావు State Bank ,,

75. ,, గొండు అప్పలసూర్యనారాయణ అరసవిల్లి ,,

76. ,, సీతారామటాకీస్ ,,

77. చిరంజీవి తెన్నేటి నరసింగరావు జ్యోతిష్కుడు ,,

78. శ్రీ గొలివి ఆదినారాయణగారు Teacher ,,

79. ,, కింతలి జగన్నాధంగారు ,, ,,

80. ,, బి సచ్చిదానందరావుగారు Headmaster ,,

81. ,, గుమ్మా పేరయ్యశాస్త్రిగారు Rtd. B. E. D. Teacher ,,

82. ,, బొంతా రమణమూర్తిగారు B. A; B. E. D. ,, ,,

83. ,, D. V. నారాయణరావుగారు B. A; B. E. D. ,, ,,

84 ,, మల్లిక శివనారాయణగారు B. A; B. E. D. ,, ,,

85. ,, కె. శ్రీరాములుగారు B. A; B. E. D. ,, ,,

86 ,, కె మోహనరావుగారు B. Sc; B. E. D. ,, ,,

87 శ్రీ ఇప్పిలి వెంకటరమణగారు Gr I Telugu Pandit ,,

88 ,, అంగర నరసింగరావుగారు

(శ్రీ A. సుబ్బారావుగారి స్మారకముగా) Headmaster ,,

89 చిరంజీవి బి. నరసయ్యశర్మ Gr I Telugu Pandit ,,

90 ,, తెలికిచెర్ల నారాయణమూర్తి B A; B. E. D. ,,

91. శ్రీ సూరపరాజు వెంకటనరసింహారావుగారు

బిల్డింగ్ సర్వేయర్ నెల్లూరు ,,

92. శ్రీ మల్లాజొస్యుల రామశర్మ (రిటైర్డ్ స్టేషన్‌మాస్టరు) వైజాగ్